# దేవుని ఒడిలో

మౌలానా వహీదుద్దీన్ ఖాన్

# దేవుని ఒడిలో

మూలం

మౌలానా వహీదుద్దీన్ ఖాన్

First published in urdu 1986
First published in Telugu 2024

This book is copyright free

This book is a Telugu translation of moulana wahiduddin khan's urdu book "ALLAHU AKBAR." titled "LIVING IN GODS GLORY" in English.

Goodword Books A-21, Sector 4, Noida-201301, Delhi NCR, India
Tel. +91 120 4131448, Mob. +91 8588822672
email: info@goodwordbooks.com
www.goodwordbooks.com

CPS International Centre for Peace and Spirituality International
1, Nizamuddin West Market, New Delhi-110 013, India
Mob. +91-9999944119
e-mail: info@cpsglobal.org
www.cpsglobal.org

Center for Peace and Spirituality USA 2665 Byberry Road, Bensalem, PA 19020, USA
Cell: 617-960-7156
email: kkaleemuddin@gmail.com

http://cpstelugu.com/

93940 03049 | 95735 22690

Printed in India

# విషయ సూచిక

## 1వ భాగం : దేవుని ఉనికి

1. దైవాన్ని పొందేవాడు ....................................................02
2. దైవం ఉన్నాడు ....................................................03
3. వింత అద్భుతము ....................................................05
4. దైవ విశ్వాసం ....................................................07
5. దైవమే సర్వస్వం ....................................................08
6. దివ్యదర్శనానికి ఉపమానం ....................................................10
7. దేవుని నిరూపణ ....................................................12
8. విశ్వ యంత్రాంగం ....................................................14
9. సృష్టికర్త ఒక్కడే ....................................................15
10. మనస్సాక్షి ఘోష ....................................................17
11. ఈ విశ్వం యాంత్రికం కాదు ....................................................19
12. దైవ ధ్యాస ....................................................21
13. దైవాన్వేషణ ....................................................22
14. మూఢనమ్మకాలు ....................................................24
15. ఈ విశ్వ కర్మాగారానికి ఒక అర్థం ఉన్నాడు ....................................................26
16. దైవదాసుడు ....................................................28
17. ప్రకృతి మహిమలు ....................................................29
18. దైవిక నిదర్శనాలు ....................................................31
19. అంతరిక్ష జీవితం ....................................................33
20. వీరు నిపుణులేనా? ....................................................35
21. వెలకట్టలేని వాత్సల్యం ....................................................36
22. దివ్యదృష్టి ....................................................38

23. జాతి నాయకుడు ........................................................................40
24. స్వభావిక అన్వేషణ ....................................................................42
25. ఈ మనిషి ....................................................................................43

## 2వ భాగం : దేవుని ఔన్నత్యం

1. షిర్క్ మరియు అహంభావం ..........................................................47
2. దైవ విశ్వాసం ...............................................................................48
3. దైవిక ఔన్నత్యం ............................................................................50
4. విశ్వ కర్మాగారం ............................................................................52
5. దైవభీతి అంటే? ............................................................................54
6. సమస్యకు మూలం ..........................................................................56
7. దైవాన్ని విస్మరించేవారు ...............................................................58
8. ఈ వైరుధ్యం ఎక్కువ కాలం కొనసాగదు ..........................................60
9. దైవ సంకేతాలు ..............................................................................61
10. ప్రకృతి రమణీయత ........................................................................63
11. దేవుని అనుగ్రహాలకు అర్హులు .......................................................65
12. మృత్యు కౌగిట్లో ..........................................................................66
13. బూటకపు బడాయి .........................................................................68
14. దైవిక సూచనలు ...........................................................................70
15. దేవుని ఔదార్యం ...........................................................................71

## 3వ భాగం : ప్రకృతి దేవుని ప్రతీక

1. ప్రకృతి సహజ ధర్మం ......................................................................74
2. విశ్వ వాస్తవికత ..............................................................................75
3. నిస్పహాయతకు మారుపేరు మానవుడు ...............................................77
4. మానవ అన్వేషణ ............................................................................78
5. మనిషి కర్మల ఫలితం ....................................................................80

6. నేరంలోనూ నిజాయితీ ....................................................................82
7. దౌర్భాగ్యులు ఎవరు ....................................................................84
8. దేవుని కారుణ్యం అనన్యమైనది ....................................................................85
9. వేడుకోలు వృథా కాదు ....................................................................87
10. విశ్వ వ్యవస్థ ....................................................................89
11. మనస్సాక్షికి వ్యతిరేకంగా ....................................................................91
12. కొండచిలువ సైతం ....................................................................93
13. దైవభక్తి ....................................................................94
14. జీవిత సమస్య ....................................................................96
15. స్వర్గమే మహదానుగ్రహం ....................................................................97

## 4వ భాగం : దైవసాక్షాత్కారం

1. దైవాన్ని కనుగొనడం ....................................................................101
2. దైవ సాక్షాత్కారము ....................................................................102
3. విశ్వాసి ఎవరు? ....................................................................104
4. సత్యాన్వేషి ....................................................................106
5. విజ్ఞులకు ప్రతిదీ అద్భుతమే ....................................................................107
6. దైవంతో సంబంధం ....................................................................109
7. సత్యాన్ని గుర్తించడం ....................................................................111
8. సహనం ఓ సకారాత్మక ప్రక్రియ ....................................................................113
9. అన్వేషణా అనుభూతి ....................................................................115
10. సత్యాన్వేషి ....................................................................117
11. వర్గప్రీతి ....................................................................119
12. సత్యాన్ని పొందడం ....................................................................120
13. దైవ సామిప్యాన్ని పొందేవారు ....................................................................122
14. దివ్య దృష్టి ....................................................................124

15. విశ్వాసం మాధుర్యం ....................126
16. అంతా అద్భుతమే ....................127
17. ప్రతికూలతలే ప్రగతికి సోపానాలు ....................129
18. దైవ స్మరణ ....................131
19. పోగొట్టుకున్న వాడు పొందకపోడు ....................133

## 5వ భాగం : దేవుని తీర్పు

1. దేవుని న్యాయస్థానం ....................136
2. స్వేచ్ఛ అంటే ఇష్టా రాజ్యం కాదు ....................138
3. సంపద సర్వస్వం కాదు ....................139
4. నష్టపోయే వారెవరు? ....................141
5. మానవుని దౌర్భాగ్యం ....................143
6. మృత్యువు నేర్పే గుణపాఠం ....................145
7. 5 సెకండ్ల వ్యవధిలో ....................147
8. అసంపూర్ణమైన జీవితం ....................148
9. శాశ్వతమైన జీవితాన్ని స్మరించుకోండి ....................150
10. మృత్యువు కవలించిన వేళ ....................152
11. 60 కిలోమీటర్లు ....................154
12. పుట్టుక గిట్టుట కొరకే ....................156
13. కఠోరమైన వాస్తవం ....................157
14. మృత్యు కౌగిట్లో ....................159
15. మృత్యు ఘంటికలు ....................161
16. మృత్యువు అన్నింటినీ నిర్వీర్యం చేస్తుంది. ....................163
17. రాబోయే రేపటిని గుర్తించండి ....................166
18. ద్వంద స్వభావి ....................168
19. నోళ్లకు నీళ్ళు పడనున్నాయి ....................169

20. దైన్య స్థితిలో ..........171
21. సత్యం బహిర్గతమయ్యాక ..........173

## 6వ భాగం : పరలోక ప్రస్థానం

1. ఈ నిర్మాణాలన్నీ వీడేందుకే ..........176
2. ఎక్కడినుండి ఎక్కడ వరకు ..........178
3. దగ్గర కానీ దూరం ..........180
4. ప్రాపంచిక వాస్తవికత ..........181
5. అలక్ష్యం తగదు ..........183
6. మనిషి బాధ్యతాయుతుడైన జీవి ..........185
7. విషాదకరమైన ముగింపు ..........187
8. 40 ఏళ్ల తర్వాత ..........189
9. 31 రోజుల కోసం ..........190
10. అతి పెద్ద వార్త ..........192
11. మీరు రేపటిని గుర్తించండి ..........194
12. రాబోయే తుఫాను కై అప్రమత్తంగా ఉండండి ..........196
13. ప్రళయ విలయం ..........198
14. భవిష్యత్తు అగమ్య గోచరమే ..........200
15. వ్యతిరేక దిశలో ..........201
16. కేవలం నైపుణ్యం సరిపోదు ..........203
17. ప్రపంచం - పరలోకం ..........205
18. ఏది పనికిరాదు..........207
19. మోసపూరిత ప్రపంచం ..........209
20. విజయాల జాబితా ..........210
21. కూలిన పైకప్పు ..........212

## 7వ భాగం : దేవుని ప్రపంచం

1. దేవుని ప్రపంచం ....................................................................215
2. మనం దేవుని దేశంలో ఉన్నాం ....................................................217
3. మృత్యువుకు కూతవేటు దూరంలో ...............................................218
4. జీవిత ముగింపు ........................................................................220
5. ఎక్కడి నుండి ఎక్కడి వరకు .......................................................222
6. ఈ ప్రపంచం మూగ కళా ఖండాల మ్యూజియం కాదు ......................233
7. అతి సున్నితమైన విషయం ........................................................226
8. దైవానికి భయపడండి ...............................................................227
9. విశ్వ సాక్ష్యం ...........................................................................229
10. కడు శోచనీయమైన స్థితి .........................................................231
11. అందరూ నిష్క్రమించారు .........................................................233
12. 21వ నిమిషం .........................................................................235
13. ఆశయాల లోకం .......................................................................236
14. గ్రహించే వారికి ప్రతిదీ గుణపాఠమే ..............................................238
15. దానం వృధా కాదు ...................................................................240
16. ముసుగులు తొలగిన వేళ ..........................................................242
17. కుహనా ప్రతిష్ట .........................................................................244

## 8వ భాగం : దైవం - మానవుడు

1. సత్యం ఆవిష్కృతం అయ్యే రోజు ..................................................247
2. అరుదైన స్మారకం ....................................................................248
3. నిదుర మత్తు వీడండి ................................................................250
4. దైవం - మానవుడు ....................................................................252
5. మానవుని తప్పిదం ...................................................................253
6. మానవునిలో అన్వేషణ స్ఫూర్తి ......................................................255

7. రెండు రకాల జీవులు ....................................................................257
8. స్వీకృతి పొందిన దాసులు ..........................................................259
9. దృక్పథమే సర్వస్వం ....................................................................261
10. అల్పునిగా భావించండి ..............................................................262
11. దైవ ధిక్కార ధోరణి ....................................................................264
12. యోగ్యత ....................................................................................266
13. అన్నీ ఉన్నా వీడని దౌర్భాగ్యం ....................................................267
14. పరీక్షా స్థలం .............................................................................271
15. శాసనాంగ పరిధి .......................................................................272
16. వాదం - వ్యక్తిత్వం ....................................................................274
17. వడ్డించిన విస్తరి .......................................................................276
18. కేవలం "చేస్తే" సరిపోదు .............................................................278
19. మాటలకు అందని మహిమలు ......................................................280
20 అజమాయిషి ..............................................................................261
21. ఎలాంటి వ్యత్యాసం లేదు .............................................................283
22. 55 ఏళ్ల తర్వాత .........................................................................285

## 9వ భాగం : దైవ దాస్యం

1. భక్తి ప్రపత్తులు అంటే ...............................................................289
2. దైవానికి భయపడే వారు ...............................................................290
3. ధర్మ పారాయణత .......................................................................293
4. ఇంద్రియ వాదం .........................................................................294
5. దైవ సమర్పణకు కొలమానం .........................................................296
6. దైవ సహాయం ...........................................................................298
7. మానసిక ప్రశాంతత ....................................................................300
8. కృతజ్ఞతా భావం .........................................................................301

9. దేవుని స్మరణ ....................................................................................303
10. విశ్వాసి మనస్తత్వం ........................................................................305
11. దేవుని కర్మాగారం ..........................................................................306
12. సహనానికి ప్రతిఫలం ......................................................................308
13. స్వర్గంలో వికసించే కుసుమాలు ..................................................309
14. ఆత్మ ప్రక్షాళన ..................................................................................311
15. పుణ్యఫలం ......................................................................................313
16. నకిలీ దైవభక్తి ................................................................................315
17. సజీవ స్మశానం ..............................................................................316
18. ఇస్మే ఆజం అంటే? ........................................................................318
19. బూటకపు కీర్తి ..................................................................................321
20. సూక్ష్మ అనుభవాలు ........................................................................322
21. వేడుకోలు ........................................................................................324

## 10వ భాగం : దైవ నైతికత

1. విశ్వ రాజనీతి ..................................................................................327
2. సత్ప్రవర్తన ......................................................................................328
3. పచ్చని వృక్షంలో ఎదగండి ..............................................................330
4. మానవుడు పశుపక్షాదులు ..............................................................332
5. సహనం స్వర్గానికి ఆవల ఉంది ......................................................334
6. ఆత్మ లేనిది అంతా వృధానే ............................................................335
7. ప్లాస్టిక్ పువ్వులు, పండ్లు ..................................................................337
8. ఇద్దరూ ఒకే స్థాయిలో ....................................................................339
9. పశువు కన్నా హీనంగా ..................................................................341
10. పరీక్షా స్థలం ..................................................................................342
11. ఆచరణా శూన్యం ............................................................................344

12. లోక హితం కోసం పాటుపడేవారు ..........................................348
13. మనిషి స్వభావానికి సంకేతం ..............................................347
14. రెండు రకాల మనుషులు ....................................................349
15. ఆపరేషన్ ..................................................................................351
16. నరక యాత్రికులు ..............................................................353
17. ద్వితీయ శ్రేణిలో ................................................................354
18. రెండు రకాల ఆహారాలు ....................................................357
19. దైవ శక్తి ....................................................................................359

## 11వ భాగం : దైవం వైపు ప్రయాణం

1. మృత్యు ఘంటికలు మోగే వేళ ..............................................363
2. 25వ గంట ..................................................................................364
3. తుది గమ్యం ..............................................................................366
4. మృత్యువుకి ఆవల ....................................................................369
5. పరలోకానికి వెళ్లాల్సి ఉంది .........................................................371
6. మృత్యువు వైపు ..........................................................................373
7. మృత్యువుకి సమీపంగా .............................................................375
8. సమాధి కాదది పరలోక వారధి ...................................................378
9. మృత్యు గుణపాఠం ....................................................................380
10. జీవిత ప్రయాణం ........................................................................382
11. అంతా చిత్రమే ..............................................................................384
12. జనాజాను చూసి .........................................................................385
13. రూపాయి నుంచి బూడిద అయ్యేదాకా ......................................387
14. పొంచి ఉన్న నరక ప్రమాదం .....................................................389
15. గొయ్యిలో కాలు .........................................................................391
16. అతి గంభీరమైన విషయం .........................................................392

17. మాటలు మూగబోయాయి ....................................394
18. రాంగ్ నెట్వర్కింగ్ ....................................396

## 12వ భాగం : దైవ శాసనం

1. చట్టం నుండి తప్పించుకునేందుకు ....................................399
2. మనిషి చేసే అతిపెద్ద తప్పు ....................................400
3. లెక్క తీసుకోబడక ముందే లెక్కించుకోండి ....................................402
4. చేసుకున్న వారికి చేసుకున్నంత ....................................404
5. ప్రస్తుత ప్రపంచం సరిపోదు ....................................405
6. పరలోక విశ్వాసం ....................................408
7. బూడిద ఇచ్చిన సాక్ష్యం ....................................409
8. మనిషి యొక్క విషాదం ....................................411
9. మృత్యువు ముంగిట ....................................413
10. బుద్ధి జీవి ఎవరు ....................................414
11. వైఫల్యాల మృత్యువు ....................................416
12. ఎవరూ కాపాడలేరు ....................................418
13. రేయి తర్వాత పగలు ....................................420
14. అతి పెద్ద నయవంచన ....................................422
15. మరణాంతర జీవితం లేకుండా ....................................423
16. వృద్ధాప్యం ఓ వ్యధాభరిత జీవితం ....................................425
17. అజమాయిషీ శాసనం ....................................427
18. మృత్యువు ఆవరిస్తే ....................................429
19. విలువ లేని జీవి ....................................431

## 13వ భాగం: దైవ ప్రణాళిక

1. దైవ ప్రణాళిక ....................................434
2. భవిష్యత్తుపై నమ్మకం ....................................435

3. మానవ వాస్తవికత ....................................................................437
4. ఈ వైరుధ్యం దేనికి ..................................................................439
5. విశ్వ ప్రణాళికా రచన ..............................................................440
6. సృష్టిలోని ఔచిత్యం ................................................................442
7. జీవిత వేదిక ..........................................................................444
8. తమస్సు తొలిగిపోతుంది ............................................................445
9. అంధకార ప్రయాణం ...................................................................447
10. ఇద్దరూ ఒకే స్థాయిలో ...............................................................449
11. ఈ ప్రమాదాలు ఎందుకు జరుగుతాయి .........................................451
12. వాస్తవం పట్ల ఏమరపాటు ........................................................452
13. లోక భ్రాంతి ...........................................................................454
14. ఆలోచన వైరుధ్యం ...................................................................456
15. ఈ విశ్వాన్ని చదవండి ...............................................................458
16. ప్రామాణిక ప్రపంచం ................................................................460
17. దుర్వినియోగానికి పాల్పడితే ........................................................462
18. విజయవంతమైన జీవితం ............................................................464
19. పరీక్ష ....................................................................................465
20. రెండు రకాల విత్తనాలు .............................................................467
21. తదుపరి పేరాగ్రాఫ్ ..................................................................469

## 14వ భాగం : దేవుని పిలుపు

1. దైవ సందేశాకర్త ......................................................................472
2. కర్తవ్య నిర్వహణ .......................................................................473
3. ఆదరణలో దాగి ఉన్న రహస్యం ...................................................475
4. సందేశ కర్త ఎవరు ...................................................................477
5. సందేశాత్మక నడవడి అవసరం ....................................................479

6. మార్గదర్శకుని అవసరం ..........................................................481
7. దైవ సందేశకర్త ....................................................................482
8. అపార్థం చేసుకోకండి ..............................................................484
9. సత్య సందేశ పిలుపు ..............................................................486
10. పరలోక పిలుపు ....................................................................488
11. ఓ సున్నితమైన ప్రశ్న ..............................................................489
12. సంతోషకర్తగా మారెందుకు .....................................................491
13. సత్యం యొక్క పిలుపు ............................................................493
14. మనిషి ఎంత నిర్లక్ష్య జీవి .......................................................494

# ముందుమాట

దేవుడు అపరిమితమైన విశ్వాన్ని సృష్టించాడు. ఈ విశ్వం యొక్క విశాలత దేవుని అనంతమైన విశాలతకు నిదర్శనం. మానవుని ఉనికి దేవుని ఉనికికి రుజువు. దేవుడు మానవునికి తన సృష్టి యొక్క విశాలతను చూడగలిగే శక్తి మరియు సాంకేతికతను కూడా ఇచ్చాడు. ఆయన మానవుడు తనను తాను మరియు తన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని చూసి తన ప్రభువు ముఖం యొక్క ప్రతిబింబాన్ని చూడాలని కోరుతాడు. ఆయన, మానవుడు ఈ సృష్టికి సంబంధించిన ప్రశ్నలకు సమాధానాలు కనుగొని తన సృష్టికర్తను తెలుసుకోవాలని కోరుతున్నాడు.

ఒక మనిషి తన చుట్టూ ఉన్న దేవుని సంకేతాలకు తన మనస్సు తెరిస్తే, విశ్వం దేవుని వైభవం యొక్క వ్యక్తీకరణగా మారుతుంది. వాటిని పరిశీలించడం ద్వారా అతను తన ప్రభువును కనుగొంటాడు. భూమిపై నివసిస్తూ కూడా అతను భగవంతుని ఘనతను అనుభూతి చెందుతాడు. సర్వస్వము భగవంతునిదని అతను గుర్తిస్తాడు. ఈ లోకంలో తనకు శక్తి లేదని తెలుసుకున్న మనిషి సహాయం మరియు రక్షణ కోసం దేవుని వైపు చూస్తాడు. ఈ ప్రపంచం యొక్క అందం అతనికి దేవుని అందాన్ని గుర్తు చేస్తుంది. సహజ దృగ్విషయాల గొప్పతనం, వాటిని సృష్టించిన భగవంతుని గొప్పతనానికి మనిషిని ప్రభావితమయ్యేలా చేస్తుంది. అతడు దేవుని మహిమలో ఎంతగా లీనమవుతాడంటే, అతడు భగవంతుడిని స్తుతిస్తూ, తన సమయాన్ని గడపడం తప్ప మరేమీ ఇష్టపడడు.

భగవంతుడిని విశ్వసించడమంటే కనిపించే వస్తువుల వెనుక ఉన్న అదృశ్య శక్తిని చూడటమే. దీనికి ప్రత్యేక దృష్టి అవసరం, ఇది వ్యక్తులను ఉపరితల రూపాలను చొచ్చుకొనిపోయి, అంతిమ వాస్తవికతను గ్రహించేలా చేస్తుంది. అటువంటి దృష్టితో అనుగ్రహించబడిన వ్యక్తి ప్రతిచోటా దేవుని గొప్పతనాన్ని చూస్తాడు. అతను దేవుడిని మాత్రమే గొప్పగా చూస్తాడు. అతను పూర్తిగా దేవునికి విధేయత చూపి, ఆయనపై మాత్రమే ఆధారపడతారు. భగవంతుని అపారమైన గొప్పతనంలో అతను ఎంతగా నిమగ్నం అవుతాడు అంటే, తనతో సహా అన్ని ప్రాపంచిక జీవులు అతని దృష్టిలో నిస్సత్తువగా మారతాయి. ఈ విశ్వంలో నేటికీ బహిర్గతమవ్వని గొప్ప వాస్తవికతలు ఉన్నాయని నమ్మడమూ, ఈ విశ్వం యొక్క పరమార్థాన్ని విశ్వసించటమే ధర్మం యొక్క సారం.

ప్రతి మానవునికి దేవుడు అవకాశాలు ఇచ్చాడు. కొందరు వాటిని ప్రపంచాన్ని సంపాదించడానికి ఉపయోగిస్తే, మరికొందరు నిత్యజీవాన్ని పొందడానికి ఉపయోగిస్తారు. అవకాశాలను దేవుని బహుమతులుగా భావించి, దేవుని సేవలో వాటిని ఉపయోగించడం ద్వారా మనిషికి శాశ్వత ఉద్యానవనాలు లభిస్తాయి. వారు పరలోకంలో స్వర్గాన్ని పొందుతారు. మనిషి ఈ లోకంలో తీసుకునే ప్రతి అడుగు అతన్ని నిరంతరం రెండు చరమలలో ఒక దాని వైపు నడిపిస్తుంది. అదే స్వర్గం లేదా నరకం. ప్రతి ఒక్కరూ ప్రళయ దినాన దేవుని వినయపూర్వక సేవకులలో లెక్కించబడాలని కోరుకుంటారు. ఆ సౌకర్యం ఆ రోజు రాకముందే, దైవ ఆమోదానికి అర్హులుగా తమను తాము నిరూపించుకున్న వారికే ఉంటుంది. స్వర్గానికి అర్హులుగా

గుర్తించబడేవారు ఆ పవిత్ర ఆత్మలే.

భగవంతుని శాశ్వతమైన ఘనత గురించిన స్పృహలో జీవించే అద్భుతమైన ఆత్మల కోసమే స్వర్గం ఉన్నది. సజీవ విశ్వాసం ఉన్నవారికే స్వర్గం. భగవంతునిపై సజీవ విశ్వాసం అంటే భగవంతుడు అపరిమితమైన శక్తులు కలవాడుగా గుర్తించడం. అటువంటి భగవంతుడిని కనుగొన్న వ్యక్తి ఆ అనుభవాన్ని పొందక ముందు ఎలా ఉన్నాడో, ఆ తరువాత అలా ఉండడు. విశ్వాసం పరాకాష్టకు చేరుకున్నప్పుడు, అది సందేశ కార్యంగా మార్చబడుతుంది. అంటే విశ్వం యొక్క నిశబ్ద స్వర కీర్తనకి పదాలు అందివ్వడం. సందేశ కార్యం అంటే దేవుని భూమిపై దేవుని ప్రతినిధిగా వ్యవహరించడం. ఒక సందేశ దాత లేదా ప్రజలను దేవుని వైపుకు పిలిచే వ్యక్తి, నిజానికి దేవుని నిశ్శబ్ద సంభాషణను వినగలిగేదిగా మార్చే వ్యక్తి. అతను సృష్టికర్త నుండి సందేశాన్ని విని ప్రజలకు అందజేస్తాడు.

వహీదుద్దీన్ ఖాన్

జనవరి 2021

న్యూఢిల్లీ, ఇండియా

# 1వ భాగం

# దేవుని ఉనికి

# 1. దైవాన్ని పొందేవాడు

దైవాన్ని గుర్తించడం అంటే అతి పెద్ద వాస్తవాన్ని గుర్తించినట్లే. మనిషి దైవాన్ని పొందినప్పుడు అది అతని యావత్తు జీవితాన్ని ప్రభావిత పరిచే ఓ ప్రకంపనం లాంటిది.

అతను అనిర్వచనీయమైన దివ్య కాంతిలో స్నానమాడుతాడు. ఓ కొత్త మనిషిగా మారిపోతాడు అతని ఆలోచనలు క్రొంగొత్త దిశలో మరలిపోతాయి. అంతేగాక అతని ఆచరణా ప్రక్రియలన్నీ మారిపోతాయి. అతని కార్యాచరణలన్నీ దైవ ప్రత్యక్షము కాకముందే దైవాన్ని చూసేటటువంటి వ్యక్తి మాదిరిగా మారిపోతాయి. ప్రళయఘుంటిక రాకముందే ప్రళయ దిన ప్రమాణాలకు సరితూగే వ్యక్తిగా మారిపోతాడు.

విశ్వాసి అవిశ్వాసి మధ్య ఉన్న వ్యత్యాసం ఏమిటంటే, అవిశ్వాసిపై ప్రళయంలో జరగబోయేదంతా విశ్వాసికి ఈ ప్రపంచంలోనే అనుభవమవుతుంది. అవిశ్వాసి పార లౌకిక ప్రపంచంలో చూడబోయేదంతా విశ్వాసి ఈ ప్రపంచంలోనే చవిచూస్తాడు. అవిశ్వాసి రాబోయే తీర్పుదినాన అవాంఛనీయంగా అంగీకరించేదంతా విశ్వాసి ఈరోజే ఎలాంటి బలవత్తరం లేకుండానే అంగీకరిస్తాడు

# 2. దైవం ఉన్నాడు

స్వతహాగా మనిషి ఉనికే దేవుని ఉనికికి అతిపెద్ద సాక్ష్యం. దైవం ఉన్నాడని నమ్మడం ఎంత కష్టమో మానవ ఉనికిని నమ్మడమూ అంతే పెద్ద కష్టతరమైన విషయం. మనం ఒక మనిషి ఉనికిని అంగీకరిస్తున్నామంటే, ఒక దైవాన్ని అంగీకరించడంలో మనకు ఎలాంటి ఆపేక్ష ఉండకూడదు.

దైవం మనిషి దేహంలో తన ఆత్మను ఊదానని దివ్య ఖురాన్ లో ప్రస్తావించడం జరిగింది. (15:29) అంటే మానవుడు దైవిక గుణ గణాలకు ఒక మానవీయ నమూనా. అతని ఉనికి, జీవితం, జ్ఞాన సంపత్తి, సకల సంకల్ప శక్తులూ, ఇతరత్రా మహోన్నత గుణ గణాలన్నీటికి వాస్తవీయ ప్రత్యక్షము కేవలము దేవునిలో ఉన్నాయి. ఈ గుణాలకు ఒక ప్రతిబింబము (భాగం కాదు) మానవుడిలో కూడా కనిపిస్తుంది. మనిషి ఏ విధంగానూ దేవునిలో భాగం కాజాలడు. కానీ దైవాన్ని అగోచరంగా అంగీకరించే ఆజ్ఞ ఏదైతే అతనికి ఇవ్వబడిందో అతని లో దాగివున్న విశిష్ట గుణాలన్నీ ఆ సజీవ సాక్షానికి తార్కాణాలే .

మనిషి ఒక నిశ్చల జీవి. అతనికి చూసే, చెప్పే, వినే సామర్థ్యాలున్నాయి. అతను తర్జనభర్జనలు చేస్తాడు. ప్రణాళికలు రూపొందిస్తాతాడు. తన స్వానుభవం ప్రకారం ముందడుగు వేస్తాడు.అతను జన్యువును జనజీవన స్రవంతి గా మార్చగలడు. అంతే కాకుండా రిమోట్ కంట్రోల్ సిస్టం ద్వారా అంతరిక్ష నౌకలను సైతం నడప గలడు 'తాను ఉన్నాననే' తన ఉనికిని గ్రహించగలడు. దైవం

అంటే ఈ గుణ గుణాల సంపూర్ణ మేళవింపే కదా మరి...

మనిషికీ దైవానికి మధ్య ఉన్న వ్యత్యాసం ఏమంటే మనిషి ఉనికి అవాస్తవమైనది దైవిక ఉనికి వాస్తవమైనది. ఇతడు సృష్టి రాశి, అతడు సృష్టికర్త. ఇతడు పరిమితుడు, అతడు అపరిమితుడు. ఇతడు అశక్తుడు, అతడు సర్వశక్తిమంతుడు. ఇతడు మర్త్యుడు, అతడు అమర్త్యుడు. మనిషి దగ్గర ఉన్న దంతా దైవ ప్రసాదితం కానీ దైవం వద్ద ఉన్న సర్వస్వమూ అతనిదే.ఇతరుల ప్రసాదితం ఎంత మాత్రం కాదు.

నిస్సందేహంగా మనిషిని అంగీకరించడం అపోలీకగా ఓ "చిన్న దైవాన్ని" అంగీకరించినట్లే. మరి అలాంటప్పుడు అంత "గొప్ప దైవాన్ని" అంగీకరించక పోవడానికి కారణం ఏమై ఉంటుంది. దైవాన్ని అంగీకరించని ప్రతి వ్యక్తి అవశ్యంగా తనను తాను అంగీకరిస్తాడు. మానవీయ ఉనికిని అంగీకరిస్తాడు. మరి మనిషిని అంగీకరించిన వ్యక్తి దైవాన్ని అంగీకరించక పోవడమేమిటి? మనిషి తన ఉనికిని అంగీకరించాడంటే అతను దైవాన్ని అంగీకరించినట్లే... ఆ విషయాన్ని తన నోటి ద్వారా అభివ్యక్తం చేసినా చేయకపోయినా...

వాస్తవానికి దైవాన్ని తిరస్కరించడం అంటే తనను తాను తిరస్కరించుకున్నట్లే. ఏ వ్యక్తి అయినా తనను తాను ఎలా తిరస్కరించగలడు.

# 3. వింత అద్భుతము

మానవ శరీరం కొన్ని ముడి పదార్థాలు నీరు, కార్బన్, ఆక్సిజన్, మరికొన్ని ఇతర రసాయన మూలకాలతో కలగలసిన సమాహారం. సగటు విశ్లేషణ ప్రకారం మానవుడు ఈ కొన్ని మూలకాల సమాహారమే. అయితే రాబర్ట్ పిటిషన్ (R.pattison) మానవ శరీరంలోని ఈ మూలకాలను లెక్కిస్తే మార్కెట్ రేటు ప్రకారం వాటి మొత్తం విలువ ఆరున్నర డాలర్లయింది. అంటే భారత కరెన్సీ ప్రకారం దాదాపు 70 రూపాయలు..

కానీ 70 రూపాయల సామగ్రితో దైవం ఎంతటి అమూల్యమైన వ్యక్తిని సృష్టించాడంటే, దాన్ని మనం నాణాలలో వెల కట్టలేము సరి కదా! 70 వేల కోట్ల రూపాయలు కూడా మనిషి వెలకట్టడానికి సరిపోలవు.

మానవుడు ఎంత అమూల్యమైన వస్తువో, అంచనా వేసేందుకు అతని శరీరంలో ఉన్న ఒక్క అవయవం అతని నుండి వేరైతే చాలు. మనిషి ఒక చేయి విరిగి అతని నుండి వేరై పోతే మిలియన్ డాలర్లు వెచ్చించినప్పటికీ తిరిగి అలాంటి సహజమైన చేయిని పొందలేడు. ఒక మనిషి కన్ను కాంతిహీనంగా మారితే మొత్తం ప్రపంచ సంపద ను కూడబెట్టినా కూడా అతను చూడగలిగే ఆ కంటిని తిరిగి పొందలేడు. మనిషి నోటి మాట పడిపోతే ఎంత వెలకట్టినప్పటికీ మార్కెట్ నుండి అతను మాట్లాడే, తన భావాలను వ్యక్తపరిచే మరో సహజమైన సాధనాన్ని సంతరించుకోలేడు.

దేవుని నిర్మాణ నైపుణ్యం ఎంత అద్భుతం.. అతను పనికిమాలిన వస్తువులను అమూల్యమైన వస్తువులుగా తీర్చిదిద్దుతాడు. మృత

వస్తువులను సజీవ శక్తులుగా మార్చుతాడు. ఆచేతనమైన జన్యుపదార్థం ద్వారా సచేతన సృష్టి రాశిని ఉనికిలోకి తెస్తాడు. ఏదీ లేని వాటిలో నుండి ఉన్న వాటిని సృష్టిస్తాడు .

మంత్రగాడి మంత్రదండం నుండి రాయి శబ్దం చేయగా ప్రజలందరూ దానిని చూసి సంభ్రమాశ్చర్యాలకు గురవుతారు. కానీ దైవం అసంఖ్యాకమైన మానవులను కేవలం ఒక్క మిశ్రమ బిందువు ద్వారా సజీవంగా నిలబెట్టగలుగుతున్నాడు. వారు అత్యంత అద్భుతమైన రీతిలో అనర్గళంగా మాట్లాడగలుగుతున్నారు. కానీ ఇలాంటి మహిమలను చూసి కూడా వారు ఎటువంటి ఆశ్చర్యానికి లోను కారు. ఎంతటి గుడ్డివారు వీరు! మంత్రగాళ్ళ మాయలను చూసి మోసపోతున్నారే... దైవిక అద్భుతాలు, మహిమల ను కానేలేకపోతున్నారు. ఎంతటి అవివేకులు వీరు! బూటకపు అద్భుతాలతో మైమరపించే మాయగాళ్లకు దాసోహం అయిపోతారే కానీ వాస్తవ మహిమలను చూపే ఆ సృష్టికర్త పట్ల వారిలో ఎటువంటి ప్రేమైక భావన జనించదు.

అసలు విషయం ఏమంటే మనిషి దైవాన్ని పొందినట్లయితే అతని దివ్య కాంతిలో కాంతులీనే అద్భుతాలలో కనుమరుగైపోతాడు. దైవం తప్ప అతనికి మరే ఇతరత్రా ధ్యాసైనా సోకదు.

# 4. దైవ విశ్వాసం

నేను న్యూఢిల్లీలోని గేటాఫ్ ఇండియా ముందు నిలబడి ఉన్నాను. గేట్ ఆఫ్ ఇండియా తన నిర్మాణం రీత్యా ఆర్కిటెక్చర్, దాని రాతి పనికి అద్భుతమైన నిదర్శనం. అది మనిషి కి ఉన్న అద్వితీయమైన ప్రతిభా పాటవాలకు ప్రతీక గా కనబడుతోంది. మనిషి గేట్ ఆఫ్ ఇండియా లాంటి నిర్మాణాల గురించి ముందు ఆలోచిస్తాడు. ఆ పై ప్రణాళిక రచిస్తాడు. ఆ తర్వాత ఆచరణాత్మకంగా దాన్ని తీర్చిదిద్దుతాడు.

దాన్ని చూసి నక్షత్రాలు, గ్రహాలు, చెట్లు, చేమలు, పశుపక్షాదులను ఒక్క గేట్ ఆఫ్ ఇండియా నిర్మించమని కోరితే వారంతా కలిసి కూడా అలాంటి భవనాన్ని నిర్మించలేవేమో అనే ఆలోచనలు నా మదిలో తొణికిసలాడాయి.

ఈ విషయం మానవ సంఘటనలన్నిటికీ వర్తిస్తుంది. మనిషి ఏ పని చేసినా అది అత్యంత అరుదైన విశిష్టత కలిగి ఉంటుంది. మనం నివసించే ఈ ప్రపంచంలో మనిషి తన బుద్ధీ జ్ఞానాలు, చేతులు కాళ్లను వినియోగించి చేసే ప్రతి పనిని ఏ ఇతర జీవరాసులు నిర్వర్తించ జాలవు. అది గేట్ ఆఫ్ ఇండియా అయినా, సంక్లిష్టమైన యంత్రాంగాన్ని నడపడమైనా సరే .

మనిషి తన బుద్ధీ వివేకాలతో దైవాన్ని గుర్తించి, దైవిక జ్ఞానాన్ని (మారిఫత్తు) తన హృదయాంతరాళ్ళలో పాదు కొల్పాలనేదే పరమ ప్రదాత అసలు ఉద్దేశం. అందుకే మనిషి కి ఇంతటి విశిష్టమైన సృజన ను ప్రసాదించాడు. యావత్తు జగతిలో మనిషి ఉనికి ఎంత విశిష్టమైనదో

మనిషితో పోల్చితే అంతే విశిష్టమైన ఉనికి దైవానిదీను. మనిషి ఈ విశ్వానికీ తనకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని పరిగణ లోకి తీసుకుంటే తనకూ, దైవానికీ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ఇట్టే గ్రహించ గలడు. తనకూ ఈ విశ్వానికి మధ్య ఉన్న వైశిష్టమైన వ్యత్యాసానికి మారుపేరే ఆ విశ్వ ప్రభువు.... తనను తాను అర్థం చేసుకోవడం ఎంత సులభమో దైవాన్ని గ్రహించడమూ అంతే సులభము.

నిజానికి దేవుడిని నమ్మడం అంటే ఒక నమ్మిన విషయాన్ని నమ్మడమే, దైవాన్ని చూడడం అంటే కళ్ళ ముందు కదలాడే ఒక వస్తువును చూడడమే. మనిషి పొందే అనుభూతి అనుభవాలు,ఆయా సంఘటనల విస్తృతమైన రూపమే దైవిక విశ్వాసమంటే ...మనిషి ఈ విశ్వంలో "ఫుల్ స్టాప్" కాదు. ఈ విశాలమైన విశ్వానికి ముందు మనిషి కంటూ స్థాయి - స్థానాలు సాధ్యమైనప్పుడు, మనిషి ముందు దేవుని స్థాయి - స్థానాలు ఎందుకు సాధ్యపడవు...

## 5. దైవమే సర్వస్వం

ప్రముఖ గణిత శాస్త్రజ్ఞుడు సర్ మైకేల్ ఫ్రాన్స్ అతియా ఇటీవల ముంబై వచ్చారు .ఆయన దేవుడు గణిత శాస్త్రజ్ఞుడనే విషయాన్ని ప్రస్తావించారు. దైవాన్ని గణిత శాస్త్రజ్ఞుడిగా ప్రకటించే సిద్ధాంతం కొత్తదేమీ కాదు. దాదాపు 50 సంవత్సరాల క్రితం ఫర్ జేమ్స్ జీనస్ ఈ విశ్వమంతా ఓ గణిత శాస్త్రజ్ఞుడి ప్రక్రియనేనని ఉద్ఘాటించాడు. శతాబ్దాల క్రితమే, అన్ని విషయాలు వాస్తవానికి సంఖ్యా కలయికలే నని ఫెతాగోరస్ చెప్పుకొచ్చాడు. పికాసో దృష్టిలో దైవం ఒక కళాకారుడు. నిజంగా దైవం

ద్వితీయ కళాకారుడు, అతను జిరాఫీని ఆవిష్కరించాడు. ఏనుగులు సృష్టించాడు. పిల్లి జాతిని సృష్టించాడు. దైవం మృదుస్వభావి అని, అతను ఎవరికీ హాని తలపెట్టడనీ, కానీ అతను చాలా తెలివిగల వాడని ఐన్స్టీన్ చెప్పుకొచ్చాడు.

The distinguish mathematician , Sir Michael Francis athiya who was recently in Bombay said that "God was a mathematician the idea of God being a mathematician is not new. about 50 years ago Sir James jeans suggested that the universe was the handi work of a mathematician and centuries before him Pythagoras said all things are members. To Picasso god was an artist. god is really another artist," he said. "he invented the giraffe ,the elephant and the cat." Einstein has said that the lord is subtle and, though not malicious, very clever.

విశ్వాన్ని లోతుగా విశ్లేషించే ఏ వ్యక్తికైనా ఒక విషయం కచ్చితంగా బోధపడుతుంది. తనకన్నా అందరికన్నా గొప్పవాడు ఒకడున్నాడనీ.. గణిత శాస్త్రజ్ఞుడు తన సొంత గణితాన్ని మరిచిపోయేంత ఉన్నతమైన గణితాన్ని విశ్వంలో చూస్తాడు. దేవుడు గొప్ప గణిత శాస్త్రజ్ఞుడని మరీ ఘోషిస్తాడు. ఒక కళాకారుడు తన నయనాల తో విశ్వ స్వరూపాన్ని చూసినప్పుడు, తన కళను కోల్పోయేంత ఉన్నతమైన కళ ఇక్కడ గోచరిస్తుందతనికి. అతను అసంకల్పితంగానే దేవుడు గొప్ప కళాకారుడని అంగీకరిస్తాడు. ఒక బుద్ధి జీవి విశ్వ ఔచిత్యాల పై దృష్టి సారించినప్పుడు, అన్ని జ్ఞానాల కంటే తెలివైన జ్ఞాని ఎవరో ఉన్నాడని ఆశ్చర్య చకితుడవుతాడు.

వాస్తవమేమంటే దేవుడు గొప్ప గణిత శాస్త్రజ్ఞుడు, గొప్ప కళాకారుడు, గొప్ప జ్ఞాని ఇంకా మరెన్నో... విశ్వంలో విస్తృతంగా కాన వచ్చే దైవ సూచనలను గ్రహించలేని వ్యక్తి కళ్ళున్న కబోది... చూసి కూడా విధేయత చూపని వ్యక్తి బుద్ధిహీనుడు ...

# 6. దివ్యదర్శనానికి ఉపమానం

‘‘అపోలో 15-లో చంద్ర మండలాన్ని దర్శించిన ముగ్గురు అమెరికన్ వ్యోమగాములలో కల్నల్ జేమ్స్ ఇర్విన్ ఒకరు. ఆయన ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆగస్టు 1972 న నేను చంద్రుని ఉపరితలంపై అడుగుపెట్టినప్పుడు, ఆ క్షణాలు అత్యంత అద్భుతంగా తోచాయి. అక్కడ నేను (God's presence) భగవంతుని అనుభూతిని పొందాను.ఆ సమయంలో నా ఆత్మ ఒక పారవశ్య స్థితికి లోనయిందని, దైవ సామీప్యతా భావానికి లోనయ్యానని చెప్పుకొచ్చాడు... ‘‘దేవుని ఔన్నత్యాన్ని నేను కళ్ళారా చూశాను, చంద్రమండల ప్రయాణం నాకు ఒక శాస్త్రీయ ప్రయాణమే కాదు, ఒక ఆధ్యాత్మిక అనుభవాన్ని ఇచ్చింది. (ట్రిబ్యున్, 27 అక్టోబర్ 1972)

కల్నల్ జేమ్స్ ఇర్విన్ కి కలిగిన అనుభవం వింత అనుభవమేమీ కాదు. వాస్తవానికి దైవం సృష్టించినది ప్రతిదీ ఎంత అద్భుతంగా గోచరిస్తుందంటే దాన్ని చూసిన వ్యక్తి సృష్టికర్త సృజనా మహిమలలో మునిగితేలుతాడు.. అణువణువునా అతనికి సృష్టికర్త స్వరూపం ప్రతిబింబిస్తోంది. కానీ చిన్నప్పటి నుండి మనం చుట్టూ ఉన్న ప్రపంచాన్ని చూడటానికి అలవాటు పడిపోతాం కనుక దాని ప్రత్యేకతను

గుర్తించలేనంతగా దానితో మమేకమైపోతాము. నింగి, నీరు, గాలి, చెట్టు, చీమ ఈ ప్రపంచంలోని ప్రతిదీ అత్యద్భుతమే. ప్రతిదీ తన సృష్టికర్త సృష్టికి నిదర్శనమే. వాటితో మనం మమేకమై పోయినందున వాటి అద్భుతాలను గ్రహించ లేకపోతున్నాము. కానీ ఒక వ్యక్తి అకస్మాత్తుగా చంద్రునిపై దిగినప్పుడు దాని సృష్టికర్త అనుభూతి చెందకుండా ఉండలేకపోయాడు. సృష్టికార్యంలో తన సృష్టికర్త ఉన్నాడని కనుగొన్నాడు. మనం జీవిస్తున్న వర్తమాన ప్రపంచంలో కల్నల్ ఇర్విన్ చంద్రునిపై చేరి పొందిన అనుభవాన్ని ఇక్కడా పొందవచ్చు. కానీ ప్రజలు చంద్రమండలానికి ప్రయాణించిన ఓ కొత్త ప్రయాణికుడు చంద్రుని పై చూసి వచ్చిన ఆ అద్భుతాలను, తమ దైనందిన ప్రపంచంలో చూడలేక పోవడం ఎంత విచిత్రం. మనం ఉండే ఈ ప్రపంచాన్ని ఆ దృక్కోణం తో చూస్తే, అనుక్షణం మన దగ్గర దేవుడు ఉన్నాడనే అనుభూతిని పొందగలం . మనం దేవుని ఇరుగుపొరుగునే నివసిస్తున్నామనీ, అనుక్షణం ఆయన మన కళ్ళ ముందే కదలాడుతున్నాడనే విషయాన్ని గ్రహించగలుగుతాం..

ఒక హై లెవెల్ మెషిన్ ను మనం మొదటిసారి చూసినప్పుడు, వెంటనే దాన్ని తయారుచేసిన ఇంజనీరు ఉనికిని ఊహించుకుంటాం. అలాగే ఈ ప్రపంచాన్ని ,అందులోని వస్తువులను నిశితంగా పరిశీలించినట్లయితే అక్కడ దేవుని ఉనికిని గ్రహించగలుగుతాం. అంతేగాక సృష్టికర్త, దాని సృష్టిని ఒకదానికొకటి వేరు చేయలేని విధంగా ఆయన మనకు కనిపిస్తాడు.

ప్రస్తుత ప్రపంచంలో మనిషి గొప్ప ఆవిష్కరణ ఏమంటే, భగవంతుడిని చూడగలగడం.తన లో భగవంతుని అనుభూతిని పొందడం.మనిషి మనస్సాక్షి మేల్కొని ఉంటే దేదీప్యమానంగా వెలిగే సూర్య కిరణాల లో కూడా దేవుని దివ్యకాంతిని చూస్తాడు. పచ్చని పైరు పంటల్లో ప్రకృతి మనోహరమైన దృశ్యాలలో సృష్టి స్వరూపాన్ని చూస్తాడు. తాకే లేలేత చిరుగాలి చెక్కిళ్ళ లో దైవాన్ని తలుచుకుంటాడు. తన అరచేతులను, నుదుటిని నేలపై తాకుతూ తన ప్రభువు పాదాల చెంతనే ఉన్నట్లు పరవశించి పోతాడు. మనిషికి చూసే దృష్టి అలవడాలే కాని దైవం ఎక్కడ లేడు.ప్రతి చోటా కనిపిస్తాడు...

# 7. దేవుని నిరూపణ

మనిషి ఉనికి ఉన్నప్పుడు దేవుడి ఉనికి ఎందుకు ఉండదు? నింగి, నీరు చెట్టు చీమ గాలి వాన రాళ్లు రప్పలు నక్షత్ర సూర్య చంద్ర గ్రహాలు ఉన్నట్లయితే వాటిని సృష్టించిన వాని ఉనికి ఎందుకు ఉండకూడదు. సృష్టి ఉనికి అనేది సృష్టి కార్యానికి నిదర్శనం. మానవుని ఉనికి ''చూసే, వినే, ఆలోచించే, ప్రకృతిని నడిపించే సృష్టికర్త'' కూడా ఉన్నాడనేందుకు నిదర్శనం,...

అయితే భగవంతుడు కంటికి కనిపించని అతీంద్రియ శక్తి అనేది వాస్తవం. ఈ లోకంలో ఏదీ బాహ్య నేత్రాలకు అందదనడంలో సందేహమే లేదు. మరి అలాంటప్పుడు దేవుడిని నమ్మేందుకు అతనిని చూడడం అవసరమా?

ఆకాశంలో మెరిసే నక్షత్రాలను చూసి ఓ సగటు మనిషి తాను

నక్షత్రాలనే నేరుగా చూస్తున్నాడని అనుకుంటాడు. అయితే శాస్త్రీయ దృక్కోణం నుండి చూస్తే ఇది సరైనది కాదు. మనం నక్షత్రాలను చూసినప్పుడు నేరుగా నక్షత్రాలను చూడడం లేదు. బదులుగా నక్షత్రాల నుండి వేరు చేయబడిన మిలియన్ల సంవత్సరాల తర్వాత మన కళ్ళకు చేరుకున్న వాటి ప్రభావాలను మాత్రమే చూస్తున్నాం.

మిగతా అన్ని విషయాల్లోనూ ఇదే పరిస్థితి. ఈ ప్రపంచంలో మనిషి చూస్తున్నదంతా పరోక్షంగా నే చూస్తున్నాడు. నేరుగా దేనినీ చూడలేడు. తనకున్న పరిమిత జ్ఞానం తప్ప ఎప్పటికీ దేన్నీ చూడలేడు కూడాను.

ఇతర విషయాలన్నిటి ఉనికిని పరోక్ష వాదన ఆధారంగా అంగీకరించినప్పుడు దేవుని ఉనికిని పరోక్షంగా ఎందుకు అంగీకరించకూడదు.

వాస్తవం ఏమిటంటే, ఈ ప్రపంచంలో అన్నిటికన్నా ఎక్కువగా నిరూపితమైన విషయం దేవుడున్నాడనేదే .ఈ ప్రపంచంలోని ప్రతిదీ పరోక్ష వాదనల ఆధారంగా నిరూపితం అవుతుంది. ప్రతిదీ తన ప్రభావాల ద్వారా తెలుస్తుంది. దేవుడు ఉన్నాడనే దానికి ఆ ఆధారమే నిదర్శనం.

దేవుడు ప్రత్యక్షంగా మన నేత్రాలకు అందడు. కానీ తన నిదర్శనాల ద్వారా ప్రతి చోటా గోచరిస్తూనే ఉంటాడు. నిస్సందేహంగా దేవుడన్నాడని వైజ్ఞానికంగా నిరూపించేందుకు ఈ వాదన చాలు.

# 8. విశ్వ యంత్రాంగం

1965లో రెండు దేశాల మధ్య యుద్ధం జరిగింది. ఒకరి వద్ద నాసిరకం ఆయుధాలున్నాయి మరొకరి వద్ద మెరుగైన ఆయుధాలున్నాయి. బ్రిటిష్ నిర్మిత పాటర్న్ ట్యాంకు మరొకరి విజయంత్ ట్యాంకు కంటే గొప్ప శక్తి యుతంగా ఉన్నది. ఓవైపు సాధారణ నెట్ షిప్లు, మరో వైపు ఎక్కువ శక్తితో కొట్టగల సామర్థ్యం ఉన్న ఫ్రెంచ్ క్రూజర్ జట్లున్నాయి. కానీ మొదటి దానితో తలపడి రెండవదే ఓడిపోయింది.

దానికి కారణమేమంటే, మొదటి ప్రస్తావిత దేశం ఆయుధాలు తన సొంతంగా తయారు చేసినవి. వాటిని ఉపయోగించడంలో కూడా దానికి మంచి ప్రావీణ్యం ఉంది. కాగా రెండవ వర్గం వారి ఆయుధాలను విదేశాలు తయారు చేశాయి. అందువల్ల రెండవ పేర్కొన్న దేశ సైనికులు వాటిని నైపుణ్యంగా ఉపయోగించుకోలేక ఓడిపోయారు. ఓ యుద్ధ వ్యాఖ్యాత దాన్ని విశ్లేషిస్తూ ఇలా రాశాడు:

> Even the most sophisticated technology of warfare is handle ultimately by men engaged in the profession of soldiering its use in compared depends therefore greatly and their skill, training, morale and ingenuity the doctrine of the supermecy of the man behind the gun dthus remains valid even in this age of push- button wars.

యుద్ధానికి సంబంధించిన అత్యంత సంక్లిష్టమైన యంత్రాంగాన్ని కూడా అంతిమంగా సంబంధిత సైనికులు నిర్వహిస్తారు. అందుకే యుద్ధం వారి నైపుణ్యం, శిక్షణా చాతుర్యం, ధైర్య సంకల్పాలు, వ్యూహరచనలపై ఆధారపడి ఉంటుంది. ప్రాచీన సూత్రం ప్రకారం,

నేటి అత్యాధునిక యుగంలో కూడా తుపాకీ వినియోగించే వ్యక్తి యొక్క ప్రాధాన్యత ఏమాత్రం తగ్గలేదు. (టైమ్స్ ఆఫ్ ఇండియా, ఫిబ్రవరి 2 1984)

విశ్వం యొక్క యాంత్రిక వివరణలను ఖండించేందుకు పైన పేర్కొన్న ఈ సంఘటనలు చాలు. మన యంత్రాలను ఆపరేట్ చేసేందుకు తరచూ ఒక వ్యక్తి అవసరం ఉంటుంది. అలాంటప్పుడు విశ్వంలోని ఇంత గొప్ప యంత్రాంగం ఏ ఆపరేటర్ లేకుండానే నడుస్తుందంటే ఊహించగలమా. ఆ ఊహకు ఎలాంటి ఆధారం లేదు. ఒక శాస్త్రవేత్త మాటలలోఈ విశ్వం ఓ గొప్ప యంత్రాంగమని అనుకుంటే, అప్పుడు కూడా దాన్ని నడిపేందుకు ఓ “గొప్ప మేధస్సు” కావాలి. మనిషి దైవాన్ని నమ్మి తీరాల్సిన అవసరం ఉంది. తన మతపరమైన భాషలో ప్రభువు పాలకునిగానైనా, లేదా శాస్త్రీయ భాషలో ఓ విశ్వ యంత్రాంగాన్ని నడిపించే నిర్మాణ కర్త ఇంజనీరుగానైనా...

## 9. సృష్టికర్త ఒక్కడే

విశ్వమంతటా ఒకే కేంద్రం చుట్టూ తిరుగుతుందని విశ్వ అధ్యయనం ద్వారా తెలుస్తుంది. పరమాణువుకు ఒక కేంద్రం ఉంది. అణువు యొక్క నిర్మాణం ఈ కేంద్రకం చుట్టూ తిరుగుతుంది. సౌర వ్యవస్థ కేంద్రం సూర్యుడు కనుక దాని గ్రహాలు,గ్రహ శకలాలు నిరంతరం దాని చుట్టూనే తిరుగుతూ ఉంటాయి. అదేవిధంగా గెలాక్సీ కేంద్రం ఉంది . గెలాక్సీ లోని బిలియన్ల నక్షత్రాలు ఈ కేంద్రం చుట్టూనే తిరుగుతూ ఉంటాయి. అంతే కాదు, మొత్తం విశ్వానికి ఒక కేంద్రం ఉంది.

విస్తృతమైన ఈ విశ్వం తన ఉప కదలికల ద్వారా ఈ అంతిమ కేంద్రం చుట్టూ తిరుగుతూ ఉంది.

అయితే ఈ విశ్వ కేంద్రం ఏదో ఒక రోజు తన చుట్టూ ఉన్న ప్రతి దానిని లాగడం ప్రారంభిస్తుందని, ఈ అంతులేని విశాలమైన విశ్వం దాని కేంద్రం వైపుకు కుంచించుకుపోతుందని, చివరికి విశ్వ యంత్రాలన్నీ దానిలో కూలిపోయే సమయం వస్తుందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. చెల్లాచెదురుగా పడి ఉన్న మేకుల మధ్య అయస్కాంతాన్ని పెట్టి అన్నిటినీ ఒకే చోటికి చేర్చినట్లు, అవన్నీ ఒకే కేంద్రీక గోళపు రూపాన్ని సంతరించుకుంటాయి. మేము మొదట్లో సృష్టిని చేసినట్లే మళ్లీ దానిని చేస్తాము. (20 : 104)

ఈ విధంగా విశ్వమంతటా ఏకేశ్వరోపాసనకు ఆచరణాత్మక ప్రతీకగా కనబడుతోంది . మనిషి జీవితం ఎలా ఉండాలో అది తన ఆచరణా భాషలో చెబుతుతోంది. మనిషి జీవిత కార్యకలాపాలన్నీ ఒకే విషయానికి కేంద్రీకృతమై ఉండాలి. ఒకే దేవుడు ఉండాలి. మనిషి ఆశలు, ఆశయాలు, అతని కార్యాచరణలన్నీ ఆ దేవుని చుట్టే తిరుగుతూ ఉండాలి.

ఒకవేళ మనిషి తన స్వార్థాన్నే తన జీవిత కేంద్రంగా మార్చుకుంటే విశ్వం తన స్వభావం రీత్యా అతన్ని తిరస్కరిస్తుంది. అలాగే తన స్వయానికి అతీతంగా ఇతరులపై తన దృష్టిని కేంద్రీకరిస్తే, అప్పుడు కూడా ప్రపంచంలో అతను తిరస్కరించబడతాడు. ప్రస్తుత ప్రపంచపు స్వరూపం ఒకే దైవాన్ని కాకుండా ఇతరేతర కేంద్రకాలను అంగీకరించేందుకు ఆమోదించదు.

ఈ విశ్వ వ్యవస్థ మీకు “ఒకదానిపై” దృష్టి పెట్టమని చెబుతోంది తప్ప ఒకరిని వదిలి “అనేకులను” కాదు.

# 10. మనస్సాక్షి ఘోష

బెర్ట్రాండ్ రస్సెల్ ఒక ఆంగ్ల మేధావి. అతను ఆధునిక యుగపు అతిపెద్ద నాస్తికుడిగా పరిగణించబడతాడు. మనిషి ఎంత పెద్ద నాస్తికుడైనప్పటికీ, దైవిక స్వభావానికి అతీతుడు కాలేడనే విషయాన్ని అతని ఆత్మకథే నిరూపిస్తుంది.

బెర్ట్రాండ్ రస్సెల్ 1952 లో గ్రీస్ వెళ్ళాడు .తాను వెళ్లొచ్చిన ఆ పర్యటన గురించి ప్రస్తావిస్తూ, తన ఆత్మ కథలో ఇలా రాసుకున్నాడు:

ఇది నా తొలి గ్రీసు పర్యటన, అక్కడ చూసిందంతా నా హృదయాన్ని ఆకట్టుకుంది. ఓ విధంగా నాకే ఆశ్చర్యం కలిగింది. గొప్ప,ఘనమైన విజయాలను చూసి ప్రతి వ్యక్తి ఎలా ప్రభావితుడవుతాడో నేనూ అలాగే ప్రభావితుడయ్యాను. ముందు ఓ చిన్న చర్చిలోకి వెళ్లాను. అది గ్రీసు బైజాంటైన్ సామ్రాజ్యంలో భాగమైనప్పటి స్మారక చిహ్నం. క్రైస్తవ పురాతన స్మారక చిహ్నాలను చూసి, అక్కడ నేను ఓ దివ్యమైన అనుభూతికి లోనవ్వడాన్ని చూసి స్వయంగా నేనే విస్తుపోయాను. నేను ఊహించిన దానికంటే కూడా క్రైస్తవ దృక్పథ ప్రభావం నాపై ఎక్కువగా ఉందని తెలిసింది. అయితే ఈ ప్రభావం నా విశ్వాసాలపై కాదు నా మనోభావాలపై పడింది.

> To my astonishment, I felt more at home in this little Church than I did in the parthenon or in any of the other Greek buildings of pagan times. I realised then that the Christian Outlook had a firmer hold upon me than I had imagined .The hold was not upon my belief ,but up on my feelings (p.561)

నా ఆశ్చర్యానికి కారణం, నేను పార్థినన్ లో లేదా అన్యమత కాలంలోని ఇతర గ్రీకు భవనాల్లో చూసిన దానికంటే ఈ చిన్న చర్చిలో ఎక్కువ అనుభూతిని పొందాను. నేను ఊహించిన దాని కన్నా క్రైస్తవ దృక్పథం నాపై దృఢమైన ప్రభావాన్ని కలిగి ఉందని గ్రహించాను. అయితే ఆ ప్రభావం నా నమ్మకాలపై కాదు నా భావాలపై ఉంది.

ఈ మాటలు అతని నాస్తిక పుస్తకాలలో ఒకటిగా పేరు గాంచిన"నేను క్రిష్టియన్ ఎందుకు కాను" (Why I am not a Christian) అనే పుస్తకంలోనివి. వాస్తవమేమంటే బెర్ట్రాండ్ రస్సెల్ చెప్పిన ఈ మాటలు అతని మనస్సాక్షి నుండి వెలువడినవి.

ప్రతి మనిషి స్వభావంలో దైవం, మత చైతన్యపు మకుటాలు శాశ్వతంగా ఇమిడి ఉన్నాయి. అతను ఎంత కోరుకున్నప్పటికీ వాటిని తన హృదయాంతరాల నుండి తొలగించలేడు. ఆ కారణంగానే పెద్ద పెద్ద నాస్తికులు, అవిశ్వాసులు పైకి ఎంత తిరస్కార వైఖరిని అవలంబించినా, లోపలి నుండి తమ నాస్తికత్వ వైఖరిపై అసంతృప్తి గానే ఉంటారు. కొన్ని ప్రత్యేక సమయాల్లో దేన్నయితే వారు తిరస్కరిస్తారో వాటి వైపే అత్యంత ఆతృతగా పరుగెడుతారు.

# 11. ఈ విశ్వం యాంత్రికం కాదు

ఆధునిక యుగంలో యాంత్రిక మానవులు తయారు చేయబడ్డారు. వీటిని సాధారణంగా మనం రోబోట్లు (Robot) అంటాం. రోబోటు చూడడానికి మనిషి రూపంలోనే ఉంటుంది. అది నడుస్తుంది, మాట్లాడుతుంది, పనిచేస్తుంది, కానీ వాస్తవానికి అది ఒక యంత్రం మాత్రమే. అందులో ఎలాంటి మేధస్సు లేదు. మానవ నిర్మిత యంత్రాల మాదిరిగానే అది కూడా యాంత్రిక పద్ధతిలో పనిచేస్తుంది.

ఆఫీస్ బాయ్ గా పని చేసేందుకు లండన్ లోని ఓ కార్యాలయంలో ఓ రోబోను ఉంచారు .ఈ రోబో ఆఫీసు కి వచ్చినప్పుడు ఆఫీసులో పని చేసే మహిళా సెక్రెటరీ జెన్నీ సెఫ్ (jennie seff) దానికి ట్రయల్ రన్ చేయించాలనుకుంది. ఆమె రోబోటు బ్యాటరీని తనిఖీ చేస్తుండగా, అకస్మాత్తుగా రోబో కదులుతూ ఆ సెక్రెటరీ వెనుక నడవ సాగింది. ఇక లేడీస్ సెక్రటరీ ముందుకు పరిగెత్తడం, ఆమె వెనుక ఆ ఇనుప యంత్రం ఆమెను అనుసరించడం, ఎంతకీ అదుపులోకి రాకుండా వ్యవహరించ సాగింది. ఈ ఉరుకు పరుగులలో ఓ కొత్త టైపు రైటర్ని ఢీకొని నేలపై పడి విరిగిపోయింది . చివరికి చాలా కష్టంతో ఆ రోబోటు అదుపులోకి వచ్చింది. (హిందుస్థాన్ టైమ్స్ ఆఫ్ ఇండియా, జూన్ 30 1981)

ఆధునిక యుగంలో దైవాన్ని నమ్మని వారు, ఈ విశ్వం కూడా ఓ భారీ యంత్రం తప్ప మరొకటి కాదనీ, ఒక "రోబోటు"మాదిరిగా యాంత్రికంగా నడుస్తోందని వాదిస్తారు. అయితే ఈ విశ్వం మిలియన్ల సంవత్సరాలుగా అత్యంత క్రమ పద్ధతిలో అదే స్థితిలో నడవడాన్ని చూస్తే

ఈ వాదన ఖండించదగ్గదని ఇట్టే అర్థం అవుతుంది . విశ్వమంతా కేవలం రోబో లాంటి ఒక యంత్రమే అయితే లండన్ ఆఫీసులో ప్రస్తుతం జరిగిన సంఘటన మాదిరిగా పదేపదే అందులో ఘర్షణ జరిగేది.

దివ్య ఖురాన్ లో ప్రస్తావించబడింది: **సూర్యుడు ఒక నిర్దిష్టమైన కక్షలో తిరుగుతున్నాడు. ఇది మహాశక్తిమంతుడూ, గొప్ప జ్ఞాని అయిన దేవుడు నిర్దేశించిన నియమావళి. ఇక చంద్రుడు, అతని కొరకు మేము దశలను నిర్దేశించాము. వాటిని దాటుకుంటూ వెళ్లి చివరకు అతడు మళ్ళీ ఎండిన ఖర్జూరపు కొమ్మ మాదిరిగా మారిపోతాడు. చంద్రుని పట్టుకోవడం సూర్యుని తరం కాదు అదే విధంగా రాత్రి పగలును దాటిపోజాలదు. అవన్నీ వేర్వేరు కక్షలలో తేలియాడుతూ ఉన్నాయి. (38-40)**

దివ్య ఖురాన్ చేసిన ఈ ప్రకటన ప్రస్తుత యుగంలో నిరూపితమైన మానవ పరిశీలన కు నిదర్శనం. ఇక్కడ మొత్తం విశ్వ యంత్రాంగాన్ని నియంత్రించే ఓ చేతన జీవి ఉందని, అదే గనక లేకపోతే విశ్వం లో ఈ క్రమబద్ధ వ్యవస్థ,ఇంత సంపూర్ణమైన రూపంలో కొనసాగటం సుసాధ్యం కాదనే విషయాన్ని నిరూపించేందుకు ఈ ఒక్క సంఘటన చాలు.

# 12. దైవ ధ్యాస

ఆగస్టు 1962 న రష్యన్ అంతరిక్ష యాత్రికుడు ఆండ్రియన్ నికోలైవ్ అంతరిక్షంలో తన ప్రయాణం నుండి భూమికి తిరిగి వచ్చినప్పుడు, అతను మాస్కోలో విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ ఇలా అన్నాడు:

**నేను భూమి పైకి వచ్చినప్పుడు దాన్ని ముద్దాడాలనిపించింది.**

మానవుని వంటి సృష్టి రాశి కొరకు భువిపై ఏ అసంఖ్యాక సానుకూల సామాగ్రులు సమకూరి ఉన్నాయో, అటువంటివి ఈ విశ్వంలో మరెక్కడా లేవు. నికోలైవ్ అంతరిక్షంలో చాలా దూరం ప్రయాణించినప్పుడు అతను విస్తుపోయాడు. అక్కడ మనిషికి స్వాంతన చేకూర్చే, సౌఖ్యాన్ని అందించగలిగే ఎటువంటి సదుపాయం లేదు కదా. ఆ అనుభవాన్ని పొందిన తరువాత అతను భూమి పై అడుగు పెట్టినప్పుడు, భూగ్రహం యొక్క విలువను గ్రహించాడు. ఎలాగైతే ఒక వ్యక్తికి తీవ్రమైన దాహం వేసిన తర్వాత మంచినీటి విలువ తెలుస్తుందో... సమస్త అనుకూలమైన అవకాశాలతో భూగ్రహం అతనికి ఎంత ప్రియప్రదంగా తోచిందంటే దాన్ని మనసారా కౌగిలించుకొని దాని పై తన ప్రేమామృత వర్షాన్ని కురిపించాలనుకున్నాడు...

దీన్నే షరియా పరిభాషలో దైవంగా చేసుకోవడం అనబడింది. మనిషి తన సృష్టికర్తను ప్రత్యక్షంగా చూడడు కనుక అతను సృష్టితాలను తన దైవం గా చేసుకుంటాడు. బాహ్య విషయాల ద్వారా అంతర్గత వాస్తవాలను చేరుకునే వాడే నిజమైన విశ్వాసి. భూమిపై కనిపించేదంతా

ఒక అదృశ్య శక్తి చే సృష్టించబడ్డాయని గ్రహించేవాడే అసలైన విశ్వాసి. సృష్టితాలను చూసి సృష్టికర్తను గ్రహిస్తూ ఆయన్నే తన సర్వస్వంగా భావించి తన ఆశలు ఆశయాలన్నిటినీ ఆయనకే అంకితం చేసిన వాడే సిసలైన విశ్వాసి.

రష్యన్ వ్యోమగామి తాను తిరిగి భూమికి చేరినప్పుడు, కలిగిన ఆనందానుభూతులే మనిషి దైవాన్ని గ్రహించినప్పుడు మరింత వృద్ధితో కలగాలి. సూర్యుడ్ని చూసినప్పుడు అందులో భగవంతుని దివ్య కాంతిని చూసే వాడే దైవ విశ్వాసి. అనంతమైన ఆకాశంలో అనంతుడైన దైవాన్ని గ్రహించే వాడే అసలు విశ్వాసి. పువ్వుల్లో దివ్య పరిమళాన్ని ఆస్వాదించినవాడే విశ్వాసి. నదీ ప్రవాహంలో దైవ కారుణ్యాన్ని కనుగొన్నవాడే విశ్వాసి. విశ్వాసి కి అవిశ్వాసి కీ మధ్య ఉండే వ్యత్యాసం ఏమంటే, అవిశ్వాసి దృష్టి సృష్టితాలకే పరిమితం అవుతుంది. విశ్వాసి సృష్టితాలను దాటి సృష్టికర్త వరకూ చేరుకుంటాడు. అవిశ్వాసి సృష్టితాల సౌందర్యాన్ని చూసి దాన్నే సర్వస్వంగా భావించి అందులోనే మునిగి తేలుతాడు. కానీ విశ్వాసి సృష్టితాల సౌందర్యంలో సృష్టికర్త సృజనాత్మక మహిమలను చూస్తాడు. తద్వారా తనను తాను సృష్టి కర్త కు అంకితం చేస్తాడు. అవిశ్వాసి వస్తువులకు సాష్టాంగ ప్రణామం చేస్తే విశ్వాసి వస్తువులను సృష్టించే సృష్టికర్త ముందు సాష్టాంగ పడతాడు.

## 13. దైవాన్వేషణ

అత్యంత తెలివితేటలు గల ఒక వ్యక్తి ఉండేవాడు. అతనికి జీవితంలో నా నిజమైన స్థానాన్ని కనుగొనలేకపోయాననే భావన

నిరంతరం వెంటాడేది. చివరికి తాను ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే అతను తన సూసైడ్ నోట్లో రాసిన మాటలు ఈ విధంగా ఉన్నాయి:

నేను నా జీవితాన్ని ముగించుకుంటున్నాను. ఎందుకంటే బహుశా నేను నా లక్ష్యబద్ధమైన మార్గాన్ని కాకుండా వేరేతర ప్రపంచంలో అడుగు పెట్టానేమో...

సహజంగానే అసాధారణమైన తెలివి తేటలు గల వారిని ఈ అసమర్థ భావన తరచూ వెంటాడుతుంది. వారు నిరాశ నిస్పృహల జీవితాన్ని గడిపి చివరాఖరికి సహజమైన మృత్యువును చాలించుతారు లేక ఆత్మహత్య చేసుకుంటారు. కానీ అసాధారణమైన మేధో సంపత్తి గల వ్యక్తిత్వాలలో కూడా, సంతృప్తికర జీవితాన్ని పొందడంలో విజయం సాధించిన వ్యక్తులు బహు అరుదు గానే కనిపిస్తారు.

దీనికి కారణం మానవ ప్రమాణాలే. ప్రతి మనిషి సహజంగా పరిపూర్ణత కోసం తహతహలాడుతూ ఉంటాడు. కానీ ప్రస్తుత ప్రపంచంలో పరిపూర్ణతను సాధించడం ఎంత కష్టం అనిపిస్తుందంటే మనం పరిపూర్ణతను ఎప్పటికీ సాధించలేమనేది ఒక లోకోక్తిగా మిగిలిపోయింది.

"Ideal cannot be achieved"

ఇక్కడ ఇబ్బంది ఏమిటంటే తగిన మేధోశక్తి లేని వారిలో పెద్ద చైతన్యం ఏమీ కానరాదు. ఏది ఆదర్శమో ఏది కాదో అనే దాన్ని వారు సరిగ్గా గుర్తించలేరు. వారి అభిరుచులను సరిగ్గా అర్థం చేసుకోని కారణంగా కొన్నిసార్లు వారికి తగని దాన్ని కూడా ఆదర్శంగా తీసుకొని

అందులోనే లీనమైపోతారు. కానీ మిక్కిలి తెలివితేటలు గలవారు వారికి ఏది ఆదర్శమో ఏది కాదోననే వ్యత్యాసాన్ని ఇట్టే గ్రహించగలుగుతారు. అందువల్లే తమకు ఆదర్శం కాని దాని పట్ల అంతగా ఆసక్తి చూపరు.

మనిషికి ఆదర్శం, పరిపూర్ణతలు ఒకే చోట లభిస్తాయి అది అతని ప్రభువు పాదాల చెంతనే... ఉన్నత మనస్తత్వం గల వ్యక్తులు దేన్నయితే వెతుకుతున్నారో అది దైవాన్వేషణ తప్ప మరొకటి కాజాలదు. మన పరిపూర్ణతా ప్రమాణాలన్నీ దైవిక ఉనికిలోనే దాగి ఉన్నాయి. మనల్ని మనం దైవ అన్వేషణలో నిమగ్నం చేసుకోవడం ద్వారానే మన స్వయాన్ని సంతృప్తి పరచగల, మన మానసిక ప్రమాణాలను పరిపూర్తి గావించగల వాటిని చేరుకోగలం.

మనిషి కి ఆదర్శం అతని దైవమే. అయినప్పటికీ అతను మిధ్యా దైవాలనులో తన ఆదర్శాన్ని పరిపూర్ణతను అన్వేషించడం ఎంతటి దౌర్భాగ్యకరమైన విషయం.

## 14. మూఢనమ్మకాలు

అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ అస్తమానం తన జేబులో చిన్న బంగారు వంకీ ఉంచుకుంటారని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ అమెరికాకు చెందిన మంత్రి మిస్టర్ సెయిలర్ చెప్పుకొచ్చారు. ఈ వంకీ ఆయన అధ్యక్షుడు కాక ఐదు సంవత్సరాలకు ముందు ఆయన స్నేహితుడిచ్చాడట. అయితే రోనాల్డ్ రీగన్ కు ఆ బంగారు వంకీ లో మహత్తరమైన శక్తి దాగుందని, అది అతని కి ఎలాంటి ఆపద నుండైనా కాపాడగలదనే గట్టి నమ్మకం. అందువల్లనే మార్చి 1981లో తాను

హత్యకు గురైనప్పుడు తన ప్రాణాలు దక్కింది ఆ వంకీ వల్లనే అన్న దృఢమైన అభిప్రాయం ఏర్పడింది అతనికి.

ఆ వంకీ ఎప్పుడూ రీగన్ తో పాటే ఉంటుంది. జూన్ 1981లో జరిగిన ఓ సమావేశంలో,ఆ వంకీ ఇప్పుడు కూడా మీ జేబులోనే ఉందా? అనడిగాడు రీగన్ ను మిస్టర్ సెయిలర్. అవును, జేబులోనే ఉంది. ''I sure do'' అంటూ తన ఎడమ జేబులో చెయ్యి పెట్టి, దాన్ని తీసి చూపించాడు రీగన్. (టైమ్స్ ఆఫ్ ఇండియా, జూన్ 24 198)

నిస్సందేహంగా ముమ్మాటికి ఇది మూఢనమ్మకమే (superstition). అయితే ఈ మూఢనమ్మకానికి ఒక కారణం ఉంది. అదేమంటే ప్రస్తుత ప్రపంచంలో మనిషి కి ఎదురయ్యే సంఘటనలు అవి ఎందుకు జరుగుతాయో ఎలా జరుగుతాయో కూడా అతనికి కారణ భూతం లేని రహస్యంలా మిగిలిపోతాయి . మొత్తానికి మనిషికి విజయం చేకూర్చాలన్నా, పరాజయం పాలు చేయాలన్నా దాని వెనుక ఎన్నో అంతర్లీన అంశాలు దాగి ఉంటాయనే విషయం బోధపడుతుంది.

ఒక వ్యక్తికి ఓ ఫలితంవస్తే మరో వ్యక్తికి మరో విధమైన అనుభవం ఎదురవుతుంది. అయితే వారిద్దరిలో ఏ ఒక్కరూ తాము చవి చూసిన పర్యవసానాల అనుభవాలను సరైన విధంగా అంచనా వేయలేరు. ఒకసారి నేను ఓ పెద్ద వ్యాపారవేత్తను, వ్యాపార విజయ రహస్యం ఏమిటని అడిగాను. అతను కొంత సేపు ఆలోచించి చివరికి ఇలా అన్నాడు. ఏమీ లేదు అదంతా అదృష్ట ఫలితమే...

ఎవరైనా దానికి మూడు కారణాలను కనిపెడితే నేను అదృష్టం, అదృష్టం, అదృష్టం అని అంటాను అన్నాడు....

ఈ నిగూఢత్వం ఎందుకంటే అన్నీ చేసేవాడు ఆ పై వాడే కనుక. అయితే మనిషి ఆ కనిపించని దైవాన్ని చూడలేడు కాబట్టి తనకు కనిపించే ఏదో ఒక వస్తువును తన దైవంగా చేసుకుంటాడు. అది బంగారపు వంకీనైనా లేదా రాతి ఉంగరమైనా .

మనిషి ఏదో ఒక దాన్ని తన దైవంగా చేసుకోవడం అతని అవసరం.అది నిజమైన దైవమైనా లేదా మరే మిథ్యా దైవం అయినా సరే...

## 15. ఈ విశ్వకర్మ గారానికి ఓ కర్త ఉన్నాడు!

జూలై 1983లో యూఎస్ నేవీ సైనిక విన్యాసాలు నిర్వహించింది. శాన్ ఫ్రాన్సిస్కో తీరంలో ఈ సైనిక విన్యాసాలు జరిగాయి. అయితే ఈ ప్రక్రియ అంతా కంప్యూటర్ల ద్వారానే జరిగింది . ఈ క్రమంలో నావికాదళ ఫిరంగిసాల పై కాల్పులు జరపాల్సి ఉంది. కాల్పుల సమయంలో కంప్యూటర్ లో కొంత సాంకేతిక లోపం ఏర్పడింది. కంప్యూటర్ దాని వెనుక నుండి కాల్పులు జరపనారంభించింది. అంటే కాల్పులు నిర్దేశించిన మార్గానికి సరిగ్గా వ్యతిరేక దిశలో జరిగాయన్నమాట.

ప్రాథమిక ప్రణాళిక ప్రకారం, ఈ ప్రాక్టీస్ షెల్లింగ్ లో యూఎస్ నేవీ ఫిరంగి బుల్లెట్లు చాలా దూరంగా సముద్రంలో పడాల్సింది.దిశ తలక్రిందులయిన కారణంగా ఆ ఫిరంగి బుల్లెట్లు మెక్సికన్ కార్గో షిప్ దగ్గర పడడం ప్రారంభించాయి.

కంప్యూటర్ లో ఇలాంటి ప్రహసనాలు తరచూ జరుగుతూనే ఉంటాయి. వాటి వార్తలు అస్తమానం వార్తాపత్రికలు మ్యాగజైన్లలో

వస్తుంటాయి. కంప్యూటర్ ప్రక్రియలో ఇలాంటి లోపాలు ఎందుకు జరుగుతాయనేందుకు ఒక్కటే కారణం. కంప్యూటర్ అనేది మెటీరియల్ మిషన్ మాత్రమే, దానికి ఆలోచనా సామర్థ్యం ఉండదు. కనుక నేటి ఆధునిక నాస్తిక వాదుల ప్రకారం ఈ విశ్వం ఒక భౌతిక యంత్రాంగమే అయితే, అది అంత పరిపూర్ణంగా నడవాజాలదనే విషయాన్ని ఈ సంఘటన నుండి గ్రహించవచ్చు. ఈ పరిస్థితిలో భూకంపం సంభవించిన తరువాత భూకంపం సంభవించిన ప్రదేశంలో ఆయా భూమి, అలాగే భూవాసులంతా నాశనమైపోయేవారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా విశ్వమంతా నాశనమైపోయి ఉండేది. దాంతోపాటే ఈ విశ్వమంతా యాంత్రికమైన పదార్థమని వివరణలు ఇచ్చే ప్రయత్నం చేసేటటువంటి మానవుడు కూడా నశించిపోయి ఉండేవాడు.

ఈ “విశ్వానికి ఎలాంటి దేవుడు లేడు. అది కేవలం ఒక భౌతిక యంత్రాంగం మాత్రమే” అనే ఈ వాక్యం వ్యాకరణ పరంగా సరైనది కావచ్చు. కానీ వాస్తవంగా మాత్రం పూర్తిగా తప్పు. దీనికి ప్రధాన కారణం, అందులో అంతర్గత వైరుధ్య స్వభావం ఉంది కాబట్టి.

ఏ తయారీదారుడు లేకుండా, ఏ ఆపరేటర్ లేకుండా పనిచేసే టటువంటి భౌతిక యంత్రం ఏదైనా ఉంటే అప్పుడు ఈ వాక్యం నిజమయ్యేది. కానీ దైనందిన జీవితంలో మనకు తెలిసినటువంటి యంత్రాలను తయారు చేసేది, వాటిని నడిపించేది “మనుషులే” అయినప్పటికీ ఆయా యంత్రాలన్నీ లోపాలకు అతీతమేమీ కావు. మరి అలాంటప్పుడు విశ్వం వంటి ఇంత పెద్ద లోప రహితమైన కర్మాగారం తనంతట తానే ఉనికిలోకి వచ్చి, తనంతట తానే అతి సవ్యమైన దిశలో నిరంతరం కొనసాగటం సుసాధ్యమేనా?

# 16. దైవ దాసుడు

ఒక విద్యుత్ బల్బును విద్యుత్ పవర్ హౌస్ తో కనెక్ట్ చేయడం అనేది సాధారణ విషయమేమీ కాదు. ఇది ఒక కాంతి రహిత వస్తువును ఇతర వస్తువులను కాంతివంతంగా మార్చేఅసాధారణ శక్తి గల వస్తువుతో అనుసంధానించడం. దాని తక్షణ ఫలితం ఏమిటంటే ఓ "నిర్జీవ బల్బు" ఒక "సజీవ బల్బు"గా మారుతుంది. కటిక చీకటి గల ఓ బల్బులో కాంతి కిరణాలు వెలువడతాయి. దైవానికీ, దైవ దాసునికి మధ్య ఉన్న సంబంధం కూడా ఇలాంటిదే.

ఈ ప్రపంచంలో అతిపెద్ద వాస్తవం ఆ దైవమే. మరి ఆ దైవాన్ని పొందడం ఆషామాషీ విషయం ఏమీ కాదు. అది మనిషి మానసిక లోకంలో సంభవించే అతిపెద్ద మార్పు. ఒక విధంగా చెప్పాలంటే మనిషి ఉనికినే ఉక్కిరిబిక్కిరి చేసేటటువంటి భూకంప ప్రకంపన లాంటిది. మనిషి వ్యక్తిత్వమంతటా ముంచెత్తే ఓ వరద ప్రవాహం లాంటిది. దైవాన్ని పొందిన తర్వాత ఒక వ్యక్తి, ఆయన్ని పొందక ముందు ఉన్నట్లు ఉండలేడు. ఆ తర్వాత ఓ కొత్త వ్యక్తిగా మారిపోవడమే దైవం పట్ల విశ్వాసం అంటే.

దైవాన్ని పొందడాన్ని షరియా పరిభాషలో ఈమాన్ (విశ్వాసం) అంటాం. అది మనిషి జీవితపు అతిపెద్ద అనుభూతి. దైవం పట్ల విశ్వాసం అంటే అతని జీవితమంతా సర్వస్వం ఆయన కే అంకితమైపోవాలి. విశ్వాసం అతని ఉనికినంతా ప్రజ్వలింప చేసే జ్యోతి అయిపోవాలి. జీవితపు వ్యవహారాలంతా ఆయన రంగుల్లో రంగరించిపోవాలి.

దైవమున్నాడని నమ్మడానికి మారుపేరే విశ్వాసం. మనిషి భగవంతుని మహిమలలో మునిగిపోవాలి. భగవంతుని భావనలలో లీనమైపోవాలి. మనిషి భావోద్వేగాలు భగవంతుని ప్రస్తుతి లో పరవశించి పోవాలి. ఈ లోకంలో ఉంటూనే భగవంతుని వరకు చేరుకోగలగాలి.

దేవుని దివ్య సాక్షాత్కారం ద్వారా మనిషి మదిలో పరివర్తనపు ప్రకంపనలు పుట్టుకు రావడమే విశ్వాసం అంటే. దైవ కారుణ్యాలను పొందడం ద్వారా మనిషి మదిలో ప్రవహించే వరద లాంటిది విశ్వాసం. దైవాన్ని పొందడం అంటే విశ్వమంతటినీ పొందినట్లే. విశ్వాసం అంటే అదే. భగవంతుని పొందిన మనిషికి ఈ ప్రపంచంలో పొందనిది మరేమై ఉంటుంది?

# 17. ప్రకృతి మహిమలు

''రాయి, కలపని కలిపి గ్రైండ్ చేస్తే పెట్రోల్ ఉత్పత్తి అవుతుంది.''వినటానికి ఈ విషయం హాస్యాస్పదంగా అనిపించినా, నిజానికి మనిషి వల్ల జరిగే పని అయితే కాదిది. ఈ ప్రపంచంలో ప్రతి రోజూ ఇలాంటి అద్భుతాలే జరుగుతూ ఉంటాయి. ప్రకృతి కెమిస్ట్రీ ప్రతిరోజూ లెక్కలేనన్ని వింతలను తెరపైకి తీసుకొస్తుంది. మనిషికి అంతు చిక్కని అద్భుతాలివన్నీ.

ఆక్సిజన్ హైడ్రోజన్ రెండు వేర్వేరు వాయువులు. వాటిని ఒక నిర్దిష్ట నిష్పత్తిలో కలిపితే, వాటి కలయిక తెల్లటి నీటి ద్రవ రూపంగా మారుతుంది. కార్బన్ మరియు హైడ్రోజన్ కొన్ని పరిస్థితులలో కలిస్తే వాటి ద్వారా చమురు తయారవుతుంది. కార్బన్ తో పాటు లవణాలు

ఖనిజాలు సమీకృతం అవుతే మనిషి జీవితం ఏర్పడుతుంది.

అయస్కాంత క్షేత్రం, చలనాన్ని ఒకే చోట చేర్చితే విద్యుత్ వంటి అద్భుతమైన శక్తి ఉత్పత్తి అవుతుంది. అదేవిధంగా ఒక అయస్కాంత క్షేత్రం, విద్యుత్తును కలగలిపితే అందులో చాలా వేగంగా చలనం ఏర్పడుతుంది. ఒక విత్తనాన్ని మట్టిలో కలిపితే దాని నుండి చెట్టు, దానికి ఆకులు, పువ్వులు పండ్లు ఏర్పడతాయి.

ప్రకృతిలో అనుక్షణం ఇలాంటి అసంఖ్యాకమైన అద్భుతాలు జరుగుతూనే ఉంటాయి. మనిషి వాటిని చూసి ఆశ్చర్యచకితుడవుతాడు. వాటంతటవే ఉనికిలోకి రాగల శక్తి వాటికి లేదు. ఏ మనిషిలోనూ వాటిని సృష్టించగల సామర్థ్యం లేదనే విషయాన్ని ఒప్పుకుంటాడు. మరైతే "ఇదంతా ఎలా జరుగుతుందన్న ప్రశ్నకు సమాధానంగా అదంతా దేవుడి దైవాంశ అని, నిజానికి ఆ దేవుడే అసంఖ్యాకమైన రూపాలలో ప్రస్ఫుటమవుతున్నాడని అంటాడు.

దివ్య ఖురాన్ ఈ విధమైన జవాబును తప్పని ఖండిస్తోంది. దివ్య ఖురాన్ ప్రకారం ఇవన్నీ దైవాంశ కావు, దేవుని ఆజ్ఞలని స్పష్టమవుతుంది. దైవం తన అద్భుతమైన శక్తియుక్తులతో వాటిని సృష్టించాడు. అంతే తప్ప, దేవుడే వాటి రూపంలో కనిపించాడని ఎంత మాత్రం కాదు.

నక్షత్రాలు అనాది కాలంగా కవుల అందమైన ఊహలకు కేంద్రబిందువులుగా ఉన్నాయి. మనిషి చంద్రున్ని దైవం రూపంలో చూస్తున్నాడు.

వాస్తవం అందుకు విరుద్ధంగా ఉంది. నక్షత్రాలు శక్తివంతమైన

అగ్నిజ్వాలలు. చంద్రుడు మరియు ఇతర గ్రహాలు కేవలం ఎడారి ప్రాంతాలు. రాళ్ళు రప్పలు తప్ప వాటిపై చెట్లు చేమలు, నీటి జాడ ఏమాత్రం లేదు. ఈ విశ్వ ఖగోళం ఎంతో విశాలమైనప్పటికీ మానవ జీవులకు అననుకూలమైనది. ఈ విశాలమైన విశ్వంలోమనిషి జీవించి, తద్వారా ఒక సమాజాన్ని నిర్మించగలిగే ప్రదేశం ఒక్క భూగోళం తప్ప మరేదీ కాదు. ఈ విశ్వంలో అరుదైన ఈ భూగోళంలో అసాధారణ పరిస్థితులను సృష్టించిన ఒక అద్భుతమైన శక్తి ఉందనే విషయం ఇట్టే తేలిపోతుంది.

## 18. దైవిక నిదర్శనాలు

అది సెప్టెంబర్, 7 1982 వ తేది. నేను ఆఫ్రికాలోని ఒక పర్వత ప్రాంతంలో ఓ చెట్టు ముందు నిలబడి ఉన్నాను. ఈ చెట్టు నాకు కొత్త. ఇలాంటి చెట్టును నేనెప్పుడూ చూసి ఉండను.

చెట్టు తన నిర్మాణం లో దైవిక నిదర్శనంగా గోచరిస్తుంది. దానిలోని ప్రతి ఒక్కటి నా దృష్టికి వింతగా అనిపించింది. సున్నితమైన పువ్వులు, చెక్కిళ్ల మాదిరిగా తయారైన ఫలాలు, గణిత నిర్మాణము ను తలపిస్తున్న దాని ఆకులు, అన్నీ తమంతట తాముగా ఎదగలేదని, ఓ పనిమంతుడు తన ప్రావీణ్యాన్ని చూపించుకున్నాడని చెప్పకనే చెప్పేస్తున్నాయి. ఈ ప్రపంచంలోని ప్రతి చెట్టు దేవుని నైపుణ్యానికి నమూనాయే. కానీ ప్రస్తావన కు వచ్చిన చెట్టును నేను మొదటిసారిగా చూశాను కనుక అది నాకు ప్రత్యేకంగా ప్రభావితం చేసిందని చెప్పగలను.

ఆఫ్రికా లోని అందమైన అద్భుతమైన చెట్టును చూడగానే, నా నోటి నుండి అసంకల్పితంగా వెలువడిన మాటలు ఇవి-

దేవుడు ఈ ప్రపంచంలో సృష్టించిన ప్రతి దానిపై ఇలా రాసినట్లు అనిపిస్తుంది.

Made by God

దేవునిచే సృష్టించబడింది.

దేవుడు వస్తువులపై ఇలా వ్రాసి ప్రజల దృష్టి నుండి దాక్కున్నాడు. తద్వారా ప్రజలు సృష్టితాలను చూసి సృష్టికర్తను గుర్తించాలని, దైవం అగుపించని శక్తి అయినప్పటికీ ప్రజలు ఈ ప్రపంచంలోనే దైవాన్ని పొందాలనీ..

యంత్రాలలో నిష్ణాతుడైన వ్యక్తి ఒక యంత్రాన్ని చూసి, ఇది రష్యన్ మేడ్, అమెరికన్ మేడ్, బ్రిటిష్ మేడ్, జపనీస్ మేడ్ ఫలానా ఫలానా అని చెప్పగలడు. ప్రపంచంలోని అన్ని విషయాల పరిస్థితి ఇంచుమించు ఇంతే.

లెక్కలేనన్ని సహజమైన యంత్రాలున్న ప్రపంచంలో మనం జీవనం సాగిస్తున్నాము. ప్రతిదీ నిరంతరం తన పని తాను చేసుకుంటూ పోతుంది. ఈ యంత్రాలు పైకి చూడడానికి ఎక్కడా వాటి నిర్మాణపు ఛాయలు కానరావు. కానీ అసాధారణమైన నిర్మాణం, అనిర్వచనీయమైన వాటి పనితీరు, వాటి వైశిష్ట్యం రీత్యాను వాటి రూపకల్పనకు ఆయా వస్తువులే తమ నిపుణుల నైపుణ్యానికి నిదర్శనాలుగా మారాయి.

విశ్వంలోని ఏ వస్తువుపై దాన్ని తయారు చేసిన వాని పేరు

పదాలలో వ్రాయబడి ఉండదు. కానీ ప్రతిదీ ఓ అర్థవంతమైన బలమైన భావనను మనకు చేరవేస్తుంది. మనిషికి దివ్య దృష్టి ఏర్పడితే ప్రతి వస్తువును చూసి, నిస్సందేహంగా ఇది దైవ సృష్టితమే అనీ, దైవం తప్ప మరెవరూ దీన్ని సృజించలేరనే విషయాన్ని నమ్మితీరుతాడు

# 19. అంతరిక్ష జీవితం

పాశ్చాత్య ప్రపంచం గత 20 సంవత్సరాల నుండి ఒక ప్రత్యేకమైన పరిశోధనలో నిమగ్నమై ఉంది. అదే అంతరిక్షంలో జీవుల స్వరాన్ని వినడం.

Listening for life in space

సాధారణంగా ప్రతి పరిశోధనకు ప్రేరణ ఆధునిక మేధావుల తాత్విక పరికల్పనే అయి వుంటుంది. దీన్ని పరిణామ క్రమం లేదా అభివృద్ధి అని నామకరణం చేశారు. పాశ్చాత్య మేధావులు జీవన పరిణామ క్రమాన్ని వివరించిన తీరు ప్రకారం: భూగోళంపై మానవ ఉనికి ఉన్నట్లే, అనంతమైన అంతరిక్షంలో ఇతర ప్రదేశాలలో కూడా జీవజాతులు ఉన్నాయనేదే. అంతరిక్ష ప్రయాణ అసలు ఉద్దేశ్యం వాటిని కనుగొనడమే. ఈ తాత్వికతపై వారికి ఎంత నమ్మకం ఉందంటే దానికి గ్రహాంతర జీవితం (extra terrestrial civilization) అని ఓ ప్రత్యేక పేరును కూడా ప్రతిపాదించడం జరిగింది.

అంతేకాకుండా అమెరికా ఇతర అభివృద్ధి చెందిన దేశాలలో ప్రత్యేకమైన పెద్ద పెద్ద యాంటినాలను ఏర్పాటు చేశారు. వాటిని సాధారణ భాష లో రేడియో చెవులు (Radio ears) అంటారు. ఈ మెషిన్ల

ద్వారా అంతరిక్షంలో సిగ్నల్లు పంపించబడతాయి. అత్యంత సున్నితమైన సాధనాలు పై నుండి వచ్చే సిగ్నల్ లను అందుకునేందుకు నిత్యం సిద్ధంగా ఉంటాయి.

ఈ ప్రయత్నాలపై వ్యాఖ్యానించిన (టైం మ్యాగజైన్, మార్చ్ 21 1983) ఓ విశ్లేషకుడు దాని వాస్తవాన్ని ముక్తసరిగా ఇలా వివరించాడు:

మీరు నిజంగా అక్కడ ఉంటే మీ స్నేహితులతో మాట్లాడి చూడండి.

If your are really there, please call your friends.

భూమిపై జీవన ప్రమాణాలు ఈ విశాలమైన విశ్వంలో ఓ అరుదైన అద్భుతమైన అవకాశం లాంటివి. అయితే ఈ జీవన స్పృహ అనేది దానికదే ఉనికిలోకి రాలేదు. మనిషి సౌకర్యవంతమైన జీవితం గడిపేందుకు ఓ పెద్ద మొత్తంలో నిధి ఉందని, అదే భూమిపై నివసించేందుకు అతిపెద్ద సాధనమనే విషయం అర్థమవుతుంది. వాస్తవం ఏమంటే ఒక సజీవమైన వ్యక్తి ఉనికి ఈ భూమిపై ఉందంటే, అది ఒక సజీవమైన దేవుని ఉనికికి సజీవ తార్కాణమది. ఆధునిక మనిషి ఈ అద్భుతమైన అవకాశాన్ని పరోక్షంగా అంగీకరిస్తున్నాడు. అయితే ఈ ఉనికిని అంతరిక్ష జీవితమని ప్రకటిస్తూ అది కూడా మనలాంటి ఒక ఉనికేనని మనకన్నా గొప్ప ఉనికి ఏమీ కాదని, అది ఒక శూన్య సంస్కృతి అని అక్కడ దేవుడు ధర్మం ఏమీ లేవని కొట్టి పారేస్తున్నారు.

# 20. వీరూ నిపుణులేనా?

ప్రొఫెసర్ రాజ్ కృష్ణ (1925- 1985) భారత దేశంలోని 50 మంది మేధావులలో ఒకరుగా పరిగణించబడతారు.

ఆర్థిక శాస్త్రంలో తనకున్న అసాధారణమైన నైపుణ్యం కారణంగా అంతర్జాతీయ ఖ్యాతిని పొందారు. ఆయన దేశంలో ప్రధానమైన ఆర్థిక బాధ్యతలను కూడా నిర్వర్తించారు. తన జీవిత చరమాంకంలో ఆయన F.A.O (ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్స్) ప్రాజెక్టు కింద మూడు నెలల పాటు ఇటలీ వెళ్ళారు. మే 21 1985న అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారు. మరణించినప్పుడు ఆయన వయసు కేవలం 59 సంవత్సరాలే (టైమ్స్ ఆఫ్ ఇండియా, మే 22 1985)

ప్రొఫెసర్ రాజ్ కృష్ణ ఆర్థిక శాస్త్రంలో పేరు గాంచిన నిపుణుడు. అతను మూడవ ప్రపంచ పేదరికంపై ,అదే విధంగా పేదరిక వాతావరణంలో ఉపాధి సమస్యను ఎలా అధిగమించాలనే విషయమై అధ్యయనం చేశాడు.

> He was an acknowledged expert in agricultural economics and had specialised in the study of employment conditions of poverty in the third world.

తమ స్వీయ సమస్యలపై అవగాహన లేని నిపుణులు ప్రాపంచిక సమస్యలను ఎలా పరిష్కరించ గలరు. మనిషి పరిస్థితి మరీ విచిత్రంగా ఉంది. అతను తన రేపటి గురించి తెలుసుకోలేడు. ఇతరుల భవిష్యత్తుపై పరిశోధనలు చేస్తాడట.

మానసిక దారిద్ర్యం లో మునిగి తేలుతున్న అతను ఆర్థిక దారిద్ర్యం పై ప్రసంగాలు దంచుతాడు. ప్రాపంచిక సమస్యల పరిష్కార మార్గాల పై పెద్దపెద్ద ఉపన్యాసాలు ఇస్తాడు కానీ క్షుణ్ణంగా చూస్తే తన తక్షణ సమస్య గురించి కూడా అవగాహన లేని అసమర్థత అతనిది....... మనిషి జ్ఞానానికి ఆశ్చర్య పడాలో,అతని అజ్ఞానం పై ఆవేదన చెందాలో అర్థం కాని వింత పరిస్థితి...

## 21. వెలకట్టలేని వాత్సల్యం

**కొందరు దైవాన్ని కాదని ఇతరులను ఆయనకు సమానులుగా ప్రత్యర్థులుగా భావిస్తారు. వారు దేవుని పట్ల కలిగి ఉండవలసిన ప్రేమతో వారిని ప్రేమిస్తారు. కానీ విశ్వాసులు అన్నిటికంటే అధికంగా దైవాన్నే ప్రేమిస్తారు. సర్వశక్తులు, సర్వాధికారాలు దేవుని గుప్పెట్లో ఉన్నాయనీ, ఇంకా శిక్షించడంలో కూడా ఆయన చాలా కఠినుడనీ, ఈ దుర్మార్గులకు మున్ముందు ఘోర శిక్షను ప్రత్యక్షంగా చూసిన తరువాత బోధపడే బదులు ఇప్పుడే బోధపడితే ఎంత బాగుంటుంది. (2:165)**

మనిషి తన స్వభావం, పరిస్థితుల రీత్యా ఎల్లప్పుడూ బాహ్యసహాయాన్ని కోరుకుంటాడు. తనలోపాలను పూడ్చే ఆత్మవిశ్వాసానికి ఆలంబనగా ఉండేటటువంటి అస్తిత్వాన్ని జీవితంలోకి స్వాగతించడం అంటే అతన్ని తన దైవంగా చేసుకోవడమే. మనిషి ఏదైనా అస్తిత్వాన్ని తన దైవంగా చేసుకున్నప్పుడు ప్రేమ, వాత్సల్యం, భక్తి భావాలు ఆయనకే ప్రియతమమైపోతాయి. స్వతహాగా మనిషి తన స్వభావం

రీత్యాను, మరొకరిపట్ల గాఢమైన ప్రేమకు లోనవుతాడు. అలా మరొకరిని గాఢంగా ప్రేమిస్తున్నట్లయితే ఆ అస్తిత్వం అతని దైవమే అయి ఉండాలి.

ప్రస్తుత ప్రపంచంలో దేవుడు కనిపించడు. కాబట్టి భౌతిక వాది అయిన మనిషి సహజంగా కనిపించేటటువంటి అస్తిత్వాల లో మరొకరిని ఈ భగవంతునికి ఇవ్వాల్సిన ఆ స్థానాన్ని ఇచ్చేస్తాడు. అయితే ఆయా ఆస్థిత్వాలు తరచూ జాతి ప్రధాన నాయకులు అయి ఉంటాయి వీరిని మనిషి మొదట "గొప్పగా" భావిస్తాడు ఆ తర్వాత ప్రజల దృష్టి వారిపైనే కేంద్రీకృతమైపోతుంది. దైవానికి దాసోహం అయ్యేంతగా, ప్రజలు ఆయా నాయకులకు దాసోహం అయిపోతారు.మనిషి స్వభావంలో ఉన్న ఆంతర్యాన్ని దైవంతో నింపాల్సింది పోయి, దైవేతర శక్తులకు స్థానం ఇవ్వడం జరుగుతుంది.

మనిషి మరొకరికి ఇవ్వగలిగే గొప్పదనం ప్రేమే కదా. అలాంటప్పుడు అద్వితీయమైన శక్తియుక్తులు గల ఆ దైవాన్ని పొంది ఆయనకు సమర్పించుకునే ప్రేమ తక్కువ స్థాయి గలదై ఉండడం సమంజసమేనా? దైవ సన్నిధిలో దేవునిపై అచంచలమైన ప్రేమ కంటే అత్యల్ప స్థాయి గలది సమర్పించుకోవడం మనిషికీ శోభించదు. దైవమూ దాన్ని ఆమోదించడు తన సంపద నుండి అతి తక్కువ విలువ గల బహుమతి దైవానికి సమర్పించడం అంటే దాని అర్థం మనిషి దైవ ఔన్నత్యాన్ని గ్రహించాల్సిన విధంగా గ్రహించలేదనే కదా!

# 22. దివ్య దృష్టి

నేను పాట పాడాను. నువ్వు నృత్యం చేయలేదు. అనే సూక్తి బైబిల్లోనిది... ఈ విశ్వం ఒక ప్రదర్శనశాల అంతేకాదు, అఖండ బ్రహ్మాండమైన సృష్టికర్త ఔన్నత్యం ఔచిత్యాల అగాధం అంటే అతిశయోక్తి కాదేమో. దాని అందం అనిర్వచనీయం. దేవుని మహిమలతో మైమరిపించేటటువంటి మహోన్నతమైన కళాఖండమిది. అయితే నాకు తెలిసినంతవరకు ఈ విశ్వ రమణీయతను మనోజ్ఞత ను మనసారా ఆస్వాదించే, దాని అద్భుతాలపై స్తుతి గీతాలు ఆలపించే జీవి కేవలం ఒక్క మానవుడే. విశ్వంలోని అపారమైన ఖండాలను చూడడానికి, వాటి పట్ల తాదాత్మ్యం పొందేందుకు దేవుడు తన ప్రత్యేక నైపుణ్యం తో నఖ శిఖ పర్యంతం తీర్చిదిద్దిన ఏకైక జీవి కూడా ఈ మానవుడే. కానీ వైచిత్యం ఏమిటంటే అన్నిటికన్నా అతనే వైముఖ్యాన్ని ప్రదర్శిస్తాడు. మనిషి అన్నీ చేస్తాడు కానీ అసలు చేయాల్సింది చేయడు.

**సృష్టి రాశులన్నింటిలో కేవలం మనిషినే శ్రేష్ఠమైన జీవిగా మలచడం వెనుక దాగి ఉన్న ఉద్దేశం, దైవం మనిషి ద్వారా ఏమి ఆశించగోరుతున్నాడనేదే గమనించ దగిన అసలు విషయం. మానవుడు ఈ ప్రపంచంలో ప్రకృతి రస్యాలను, భగవంతుని మహిమలను చూసి దివ్యానుభూతికి లోనౌతాడు. దేవుడు ఎంతో శుభప్రదుడు, సృజన కారులందరిలోకెల్లా ఉత్తమ సృజన కారుడు అని అప్రయత్నంగానే పలుకుతాడు. (23: 16)**

అదే మనిషి నిజమైన గొప్పదనం. ఒకవేళ అతను అలా చెయ్యకపోతే ఈ ప్రపంచంలో తనకు తాను విలువ లేకుండా తన ఉనికికే అర్థం లేకుండా చేసుకుంటున్నాడని అర్థం. దేవుడు ఓ గొప్ప సార్వత్రిక వేదికను అలంకరించాడు అందులో తన అందాల ఆవిష్కరణలతో ప్రస్ఫుటమయ్యాడు. అయితే ఇదంతా చేసింది మనిషి అననబడే జీవి కోసమే కదా. మరి అలాంటప్పుడు ఓ వ్యక్తి వాటిని గ్రహించకుండా కళ్ళు లేని కబోదిగా, తన స్తుతి కీర్తనలు ప్రకటించకపోతే మహా పాపం. అతను పాల్పడే ఆ విశ్వాస ఘాతుకానికి ఏ శిక్ష విధించినా తక్కువే.

దేవుడు సృష్టించిన ఈ అందాల ప్రపంచం ఓ సువిశాల స్వర్గధామం . దేవుని ఔన్నత్యం అద్భుతాలకు ప్రతీక అయినటువంటి ఈ ప్రపంచాన్ని,దాని సౌందర్యాన్ని మనిషి మాత్రం చూడలేకపోతున్నాడు. నరక కూప ఛాయలు అతని కళ్ళను కప్పి పెట్టాయి. ఈ విశ్వంలో ఉన్న స్వర్గీయ సౌందర్యాన్ని తిలకించాలంటే మనిషి తాను కప్పుకున్న అబద్ధపు తెరల నుండి బయటికి రావాలి. అతను మానవ ప్రపంచం నుండి మరింత ముందుకు పోయి, దైవిక ప్రపంచంలో కి తొంగి చూడగలగాలి. మనిషి తన స్వీయ చట్రం నుండి బయటికి వచ్చేందుకు ఇష్టపడడం లేదు కనుకనే దేవుని ప్రపంచాన్ని దివ్య దృష్టితో చూడలేకపోతున్నాడు.

అన్ని చూసే వస్తువుల కన్నా అత్యంత ఎక్కువగా విశ్వాన్ని చూడగలిగే వ్యక్తే సిసలైన వ్యక్తి. ఈ విశ్వ ప్రతిబింబంలో అతనికి దేవుని ప్రతిబింబం కనపడాలి. ఏ వ్యక్తి అయితే ఈ విధమైన దివ్యానుభూతికి

లోనవుతాడో అతని పరిస్థితిని మానవ మాటల్లో వర్ణించ లేము. అతని పెదవులు నిత్యం దైవ కీర్తనలతో తడిసి పోతాయి

చివరికి అతను దేవుని దివ్య కాంతిలో మునిగిపోతాడు. మాట్లాడేందుకు అతని నోట మాటలురావు. అతని భావోద్వేగాలకు ఊరట నిచ్చేందుకు అశ్రునయనాలే మార్గమవుతాయి. అతని ఉనికి ఆద్యంతం దైవాన్ని ప్రసన్నం చేసుకోవడంలోనే పరితపిస్తుంది.

మనిషి తనలో తాను ఎంతగా నిమగ్నమైపోయాడంటే దేవుని ఔన్నత్యపు ధ్యాసే లేదతనికి. తన కృత్రిమ నిర్మాణాలలో ఎంతగా తల క్రిందులైపోయాడంటే దేవుని నిర్మాణపు నైపుణ్యాల పై దృష్టి సారించే తీరికే లేదతనికి. తన ఆవిష్కరణలలో ఎంతగా లీనమైపోయాడంటే దేవుని అద్భుతాలు అతని కళ్ళకు కానరావడం లేదు. ఇంతకు మించి మనిషి దౌర్భాగ్యం మరేముంటుంది. ఈ ప్రపంచంలోనే దౌర్భాగ్యానికి గురైన వ్యక్తి పారలౌకిక ప్రపంచంలో ఎలా అదృష్టాన్ని వశం చేసుకోగలడు.

## 23. జాతి నాయకుడు

ఓ ముస్లిం బిఎస్సీ విద్యార్థి అలీగడ్ ముస్లిం యూనివర్సిటీలోని ధార్మిక విభాగ కార్యాలయంలోకి ప్రవేశించాడు. ఎంతో ఉద్వేగ భరితంగా, ఇది ముస్లిం యూనివర్సిటీ, ఇక్కడ మీరు ధార్మిక వ్యవహారాల బాధ్యులు కనుక నేను ఒక విషయాన్ని మీ దృష్టికి తీసుకురాదలిచాను: ఇక్కడి ఆజాద్ లైబ్రరీలో ఓ ఆంగ్ల పుస్తకం పై మన ప్రవక్త (సం) గారి చిత్రం ఉంది. మీరు తక్షణమే దాన్ని లైబ్రరీ నుండి తొలగించాలి లేకపోతే తీవ్రమైన పరిణామాలుంటాయి...

దానికి ధార్మిక విభాగపు డీన్ ఇలా అన్నారు: "మీకు తెలియనిది ఏముంది. ఆజాద్ లైబ్రరీ ఎంతో పెద్ద లైబ్రరీ, ఇక్కడ ప్రపంచంలోని పలు సంస్థల నుండి పలు విధాల పుస్తకాలు వస్తూ ఉంటాయి. అటువంటి పరిస్థితిలో ధర్మాన్ని అవమానపరిచే పుస్తకాలు కూడా రావచ్చు అలాంటప్పుడు మీరు ఈ తరహా పుస్తకాలు చూసినప్పుడల్లా ఉద్వేగానికి లోనవుతుంటారా"?

దానికి జవాబుగా ఆ విద్యార్థి, సార్ !దైవం అందరివాడు. కానీ ప్రవక్త మన ప్రవక్త కదా! (ఇహ్తిసాబ్ అలీగడ్, మే 15 1984) అన్నాడు.

ముస్లిం విద్యార్థికి దైవం అందరివాడు కానీ ప్రవక్త కొందరి వాడని ఎలా బోధపడింది. దానికి కారణం అతను తన ప్రవక్తను తన జాతి నాయకునిగా భావించాడు. ప్రతి జాతికి ఇతర జాతులకు ప్రతిగా తమ సొంత నాయకుడు ఒకడుంటాడు. ఆ జాతి అతనిపై గర్వాతిశయానికి పోతుంది. దైవంలో భాగస్వామ్యం సమంజసమే కానీ జాతి నాయకుడిలో భాగస్వామ్యం సమంజసం కాదు. ఈ తరహా జాతితత్వ మనస్తత్వం కారణంగానే ముస్లిం విద్యార్థి దైవ వ్యతిరేక సంభాషణ పై మండి పడలేదు కానీ ప్రవక్తకు వ్యతిరేకమైన విషయాన్ని చూసి తీవ్రంగా మండిపడ్డాడు.

పైన పేర్కొన్న విద్యార్థి సంఘటన నేటి మొత్తం ముస్లిం సమాజానికి వర్తిస్తుంది. ప్రస్తుత ముస్లింలు "దేవుని మహోత్సవాల"ను ఎప్పుడూ జరుపుకోరు. కానీ ప్రవక్త జయంతి వేడుకలను ఘనంగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. ఆ జాతిపరమైన మనస్తత్వం కారణం చేతనే వారికి దైవం పట్ల ఎలాంటి ఆసక్తి ఉండదు. ఎందుకంటే దైవం పట్ల గర్వాతి

శయంతో ఉవ్విళ్ళూరే ఎలాంటి విషయాన్ని అక్కడ కానలేరు. కానీ ప్రవక్త ముహమ్మద్ చారిత్రాత్మకంగా వారి జాతిపితగా, జాతికి గర్వకారణంగా నిలిచారు కనుక వారి జాతితత్వ భావాలను సంతృప్త పరచుకునేందుకు వారి పేరు ప్రతిష్టలను ఆకాశానికి ఎత్తుతారు.

# 24. స్వాభావిక అన్వేషణ

అధికార పదవులు, అష్ట ఐశ్వర్యాలు గల వ్యక్తుల చుట్టూ ఆడంబరపు సామాగ్రి అంతా పోగవుతుంది. బయటి నుండి చూసే వ్యక్తులకు అతను ఎంతో గొప్పగా కనిపిస్తాడు. కానీ అతని అంతరంగం లోకి తొంగి చూస్తే అంతా భిన్నంగా ఉంటుంది. అతను ఏకాంత సమయాల్లో ఉన్నప్పుడు తనను తాను ఇతరుల మాదిరిగా ఒక బలహీన వ్యక్తిగా తలచుకుంటాడు.

అమెరికాకు చెందిన ప్రముఖ ఫోర్డ్ కంపెనీ ప్రస్తుత వారసుడు మిస్టర్ ఆల్ఫ్రెడ్ ఫోర్డ్ (34) అపారమైన సంపదకు యజమాని. కానీ అతని ఆత్మ మరేదో సాధించాలనే తపనలో ఉండేది. ఆ సమయంలో అతను అమెరికా, ఇతర పాశ్చాత్య దేశాలలో ఆధ్యాత్మిక కేంద్రాలను కలిగి ఉన్న హరే కృష్ణ ఉద్యమానికి పరిచయం అయ్యాడు. తన ఆత్మకు ఇక్కడే ప్రశాంతత లభిస్తుందని భావించి అందులో పాల్గొన్నాడు. 27 డిసెంబర్ 1984 న మిస్టర్ ఫోర్ట్ కృష్ణ ఉద్యమానికి చెందిన షర్మిల భట్టాచార్య (39) అనే హిందూ అమ్మాయిని వివాహం చేసుకున్నాడు.

ఈ వివాహ వేడుక ఆస్ట్రేలియా లోని హరే కృష్ణ మూమెంట్ సెంటర్లో జరిగింది. (టైమ్స్ ఆఫ్ ఇండియా, 1 జనవరి 1985) నుండి

ఒక ఛాయా చిత్రంలో మిస్టర్ ఫోర్డ్ సాధువుల మాదిరిగా కుట్టని వస్త్రాలను ధరించి కనిపించారు. దీనికి సంబంధించి ఏపీ రిపోర్టర్ ఇచ్చిన నివేదిక ప్రకారం ఇలా ఉంది:

Mr. Alfred ford said he was only a ford by name. "Iam not a car. Iam a spiritual soul. just like anyone else," he said.

మిస్టర్ ఫోర్డ్ ఇలా అన్నాడు: నేను పేరుకు మాత్రమే ఫోర్డ్ ని. నేను కారును కాదు. ఇతర వ్యక్తుల మాదిరిగానే ఓ ఆధ్యాత్మిక జీవిని.( హిందుస్థాన్ టైమ్స్, డిసెంబర్ 28 1984)

మనిషి ఎన్ని సిరిసంపదలు, అధికార పదవులను అలంకరించినా, అది అతని ఉనికిలో భాగం కాజాలవు. భౌతిక భోగలాలసాల గుంపులో అతను తనను తాను ఒంటరిజీవి గా,నిస్సహాయునిగా భావిస్తాడు. అయినప్పటికీ అతను తనతో పాటు తన జీవితంలో చేరిపోయే దానికోసం, తన అంతరంగంలో తనదిగా నిలిచే దానికోసం, అహరహం అన్వేషిస్తూ ఉంటాడు. ఈ శోధనకు సంపూర్ణమైన సమాధానం మనిషిని సృష్టించిన ఆ ప్రభువు పరిపాలకుడే. కానీ మనిషి ఆ వాస్తవికమైన దైవాన్ని పొందలేకపోయినప్పుడు, అవాస్తవమైన దైవేతర శక్తులలో నిమగ్నమైపోతాడు.

## 25. ఈ మనిషి

మీరు ప్రజలను తరచి చూస్తే, కొందరు ముస్లిం సమాజ స్థితిగతులపై సమస్యల పైన మాట్లాడుతూ కనిపిస్తారు. లేదా అంతకన్నా ఎక్కువ వారి ధర్మంలోని బాహ్య అంశాలపై మాట్లాడుతారు. అంతరంగిక

అంశాలపై మాట్లాడేవారు బహు అరుదు గానే కనిపిస్తారు. దానికి కారణం ఏమంటే, మనిషి కనిపించే వాటిపైన మాత్రమే తన దృష్టిని సారిస్తాడు కనిపించని వాటిపై దృష్టిని సారించడం అతనికి అతి కష్టమైన పని. గతంలోనూ నేడు కూడాను.

మనిషి తనకు కనిపించే వాటిని తన దేవుడిగా చేసుకుంటాడు. కనిపించిన వాటిని దేవునిగా ఎలా మార్చుకోవాలో అతనికి అర్థం కాని విషయం. అతను కనిపించే పనులలో సులభంగా పాల్గొంటాడు, అతనికి కనిపించని పనులలో ఎలా నిమగ్నమవ్వాలో తెలియని పరిస్థితి. తన కళ్ళ ముందు కదలాడుతూ ఉండే ప్రతి దాని ప్రాధాన్యతను బాగా కానగలుగుతాడు కానీ తన ముందు కనిపించని వాటిని తనకు తెలియనట్లు విస్మరిస్తాడు.

కనిపించే వాటిని దైవంగా చేసుకొని, కొన్ని కనబడని వాటిని కూడా దైవంగా చేసుకునేవాడు బహు దైవారాధకుడు. తనకు కనపడని దైవాన్ని ససేమిరా తిరస్కరించేవాడు నాస్తికుడు. ఇది తీవ్రమైన మార్గభ్రష్టతకు నిదర్శనం.

కానీ ఇక్కడ మరో విషయం ఉంది. అది తన పర్యవసానం రీత్యా అంత ప్రాధాన్యత లేని విషయమేమీ కాదు. అదేమంటే విశ్వాసం ఉన్నప్పటికీ ఆ విశ్వాసపు ప్రభావం కనబడకపోవడం. ఒక వ్యక్తి దైవాన్ని విశ్వసించినప్పటికీ, ఆ దైవాన్ని చూడలేక పోయినప్పుడు ఇలా జరుగుతుంది. దైవాన్ని నమ్మినప్పటికీ అతన్ని లోతుగా అర్థం చేసుకోలేనప్పుడు ఇలా జరుగుతుంది. దైవం పట్ల భక్తి భావాలు ఉన్నప్పటికీ గోచరించే అస్తిత్వాలకు అతీతంగా అగోచర శక్తి అయిన

తన దైవాన్ని తన కేంద్ర బిందువుగా చేసుకోలేనప్పుడు అలా జరుగుతుంది.

ఇంకా అగోచర దైవాన్ని పొందలేకపోవడం అంటే దైవంలో దాగి ఉన్న పరమార్ధాలను గ్రహించకపోవడమే. అలాంటి వ్యక్తి తమ చుట్టూ భౌతిక సామాగ్రిని పోగు చేసుకున్న మనుషులనే గుర్తించగలుగుతాడు. తనలో పరమార్ధాల నిధులు నింపుకొని ఉన్న వ్యక్తిని అతను గుర్తించలేదు. దైవాన్ని కోల్పోయేవాడు చివరాఖరికి ఆ దేవుని దివ్య అనుభూతులను కూడా కోల్పోతాడు.

## 2వ భాగం

# దేవుని ఔన్నత్యం

# 1. షిర్క్ మరియు అహంభావం

**దేవుడు క్షమించనిది కేవలం దైవేతరుల ఆరాధనను మాత్రమే. అది తప్ప ఏ పాపాన్ని అయినా ఆయన తాను ఇష్టపడిన వారి కొరకు క్షమిస్తాడు. ఇతరులను దేవునికి భాగస్వాములుగా చేసేవాడు ఎంతో ఘోరమైన అబద్ధాన్ని కల్పించాడన్నమాట. ఎంతో తీవ్రమైన పాపపు మాట అన్నాడన్నమాట.**

**(4:48)**

హజరత్ అబ్దుల్లాహ్ ఇబ్నె మసూద్ ఉల్లేఖనం ప్రకారం: కారుణ్యమూర్తి ప్రవక్త ఇలా అన్నారు: ఏ వ్యక్తి హృదయంలో నైతే రవ్వంత అహంభావం ఉంటుందో, అతను స్వర్గంలో ప్రవేశించజాలడు. కిబ్ర్ (అహం భావం) అంటే ఏమిటని అడగ్గా, దానికి ప్రవక్త ఇలా సెలవిచ్చారు: సత్యాన్ని విస్మరించడం, లోకులను హీనంగా చూడడం .(ముస్లిం)

ఈ ప్రపంచంలో అత్యంత అసంబద్ధమైన విషయం ఏమంటే దైవాన్ని తప్ప మరొకరి పవిత్రతను కొనియాడడం. దైవం దృష్టిలో ఇది అతి పెద్ద ఘోరమైన పాపం. మనిషి తనను తాను గొప్పగా భావిస్తే అది అహంభావం అవుతుంది. మరొకరిని గొప్పగా ప్రకటిస్తే అది దైవేతరుల ఆరాధన అవుతుంది.

దైవ ఔన్నత్యం, ఇతరత్రా పెద్దరికాలను పటాపంచలు చేస్తుంది. స్వయంగా మనిషి గొప్పతనపు గోపురాలనూ కూల్చి వేస్తుంది. భగవంతుడిని మినహాయించి ఇతరుల ఔనత్యాన్ని అంగీకరించడమే

దైవేతరుల ఆరాధన (షిర్క్). మనిషి తన ఔనత్యాన్నిఅంగీకరించడమే అహంకారం.

ఈ ప్రపంచము పరీక్షా స్థలం. అందుకే అన్ని వర్గాల వారికి ఇక్కడ అవకాశాలు మెండుగా ఉంటాయి. పరలోక ప్రపంచం పరిపూర్ణమైన ప్రపంచం. ప్రస్తుత పరీక్షా కాలంలో వాస్తవిక స్థాయిలో జీవించే సామర్థ్యం గలవారే రేపు పరలోక దినాన గౌరవప్రదమైన స్థానాన్ని పొందుతారు. ఎవరైనా దైవేతరుల ఆరాధనకు, అహంభావానికి దిగజారి జీవిస్తారో వారు పరలోకంలో శాశ్వతమైన జీవితానికి అనర్హులుగా ప్రకటించబడతారు.

దేవుని ఔన్నత్యాన్ని అంగీకరిస్తూ జీవించే ఉన్నతశ్రేణి గల వ్యక్తులకే స్వర్గం లభిస్తుంది. దైవేతర శక్తులకు మోకరిల్లి, వారి గొప్పదనపు గోపురాల కింద ఆశ్రయం పొందేవారి శాశ్వత నివాసం నరకం తప్ప మరేమై ఉంటుంది.

## 2. దైవ విశ్వాసం

పులిని చూసేందుకు ఓ మార్గం మ్యూజియంలో చనిపోయిన పులులను చూడడమైతే, మరో మార్గం అరణ్యంలో చూడడం.. మృత జంతువుల మ్యూజియంలో, చనిపోయిన పులి చర్మం లోపల బూడిదను నింపి దాన్ని నించోబెడతారు. అది చూడడానికి పులి మాదిరిగా కనిపించినా కేవలం పులి రూపమే. అది అసలు పులి అయితే కాదు. అలాంటి పులి లేక సింహాన్ని ప్రజలు వినోదానికే చూస్తారు. దానికి భయపడాల్సిన అవసరం ఎవరికీ ఉండదు.

కానీ అడవి పులి మాత్రం సజీవమైనది. అజేయమైన శక్తికి మారుపేరది. అది నడిస్తే అడవి మొత్తం దద్దరిల్లిపోతుంది. గర్జిస్తే జంతువులన్నీ భీతుల్లుతాయి. మనిషి వనంలో సజీవంగా ఉన్న పులిని చూస్తే, తల నుండి పాదాల వరకు గజ గజ వణికి పోతాడు. అతని పాదాల కింద నుండి భూమి కదిలిపోయి , చేష్టలుడిగి చూస్తుండి పోతాడు.

ఈ ఉపమానం ద్వారా దేవుని విశ్వాస రహస్యాన్ని అర్థం చేసుకోవచ్చు. దైవిక విశ్వాసానికి రెండు రూపాలున్నాయి. ఒకటి అనుకరణా విశ్వాసం, రెండవది అచంచలమైన విశ్వాసం.

అనుకరణా విశ్వాసము నిర్జీవమైన విశ్వాసం. ఈ విధమైన విశ్వాసం మనిషి ఆత్మను స్ఫురించదు. అతని అణవణువునా విద్యుత్తు ప్రవాహమై ప్రవహించదు.

మనిషిలో ఎలాంటి కదలికలను కలిగించదు. ఇలాంటి అనుకరణా విశ్వాసంలో దైవాన్ని కేవలం నమ్మితే సరిపోతుంది భయపడాల్సిన అవసరం ఉండదు.

కానీ అచంచలమైన విశ్వాసపు వ్యవహారం దానికి భిన్నంగా ఉంటుంది. అచంచలమైన విశ్వాసంలో దైవాన్ని అతని మస్తిష్కపు లోతుల్లో నుండి గ్రహించాల్సిన అవసరం ఉంటుంది. ఎవరైతే ఈ విధమైన దైవ సామీప్యాన్ని పొందుతాడో, ఆ పొందిన తరువాత పొందక ముందున్నట్లుగా ఉండలేడు. దేవుని దివ్య దృష్టి అనుగ్రహించిన తరువాత అతని ఉనికిలో ఓ పెద్ద విప్లవం మొదలవుతుంది . అతని అణువణువు దైవభీతితో తల్లడిల్లి పోతుంది. అతని మస్తిష్కంలో ఉన్నటువంటి

సమస్యలన్నీ మటుమాయమైపోతాయి కేవలం ఒకే ఒక సమస్య మిగిలి ఉంటుంది అదే ఆ దేవుని సమస్య.

దైవ భీతికీ, దైవం పై అచంచలమైన విశ్వాసానికి అవినాభావ సంబంధం ఉంది. వాటిని పరస్పరం వేరు వేరు చేసి చూడలేము. ఎక్కడైతే వాటి పరస్పర సంబంధం తెగిపోతుందో అక్కడ అచంచలమైన విశ్వాసానికి బదులు కేవలం ఎలాంటి విలువ లేని అనుకరణా విశ్వాసమే మిగిలి ఉంటుంది.

# 3. దైవిక ఔన్నత్యం

ప్రతి వ్యక్తి వద్ద తన గొప్పతనపు గాథలు ఎన్నో ఉన్నాయి. దేవుని ఔన్నత్యపు గాథలు మాత్రం ఎవరి దగ్గరా లేవు. ఒక వ్యక్తి తనకు ప్రియప్రదమైన వ్యక్తిత్వానికి అనుకూలంగా భక్తి భావంతో ఎన్నెన్నో పెద్ద గేయాలు పాడుతూ ఉంటాడు : మహోన్నతమైన మీ వ్యక్తిత్వపు కిరణాలతో నలుమూలలూ ప్రకాశిస్తున్నాయి అంటూ..

కీర్తి గీతాలు ఆలపిస్తుంటాడు కానీ ఆ సుదీర్ఘ వచనంలో ఎక్కడా దేవుని ఘనతను కీర్తించే ప్రస్తుతాలాపనలు కానరావు. విశ్వ ప్రభువుని అనంతమైన అద్భుతాలను చూసి ఆశ్చర్యపడేటటువంటి ఆనవాళ్లు ఎక్కడా కానరావు. కానీ చివరాఖరికి మాత్రం ఏమాత్రం పొసగనటువంటి “సర్వలోక ప్రభువగు దేవునికే సకల స్తోత్రాలు” అంటూ ఓ పదం చేర్చుతారు.

మొత్తం ప్రసంగపు సారాంశాన్ని చూస్తే ఆ చివరకి చెప్పే పదం ఏమాత్రం పొసగని పదంలా తోచుతుంది. ఏ ప్రసంగంలోనైతే మనిషి

గొప్పదనపు జలధారలు జాలు వారుతున్నాయో "అక్కడ సర్వ స్తోత్రములు దేవుని కొరకే" అనేటటువంటి పదానికి అర్థం ఏమై ఉంటుంది. ఈ విధమైన పదాలు ఎప్పుడూ సాంప్రదాయకంగానే మనగలుగుతాయి తప్ప దాని వాస్తవికతకు ఎలాంటి విలువ లేదు. మనిషి గొప్పదనపు సుదీర్ఘమైన గేయాలు పాడిన తర్వాత ముక్తసరిగా పఠించే తుది పలుకులు దేవుని ప్రస్తుతికి ప్రతీకగా కాక కేవలం సంభాషణ చివరిలో మతసాంప్రదాయక పదాలుగా ఉచ్చరిస్తుంటారు. ఆ విషయంలో హిందూ ముస్లింలకు ఎలాంటి తేడా లేదు. ఇరువురు చూడడానికి కొంచెం భిన్నంగా కనిపించినా ఒకరిది ఇస్లామీయ పద బంధమైతే మరొకరిది ఇస్లామేతర పదబంధం అయి ఉంటుంది. కానీ వారు పఠించే నేపథ్యం ప్రకారం ఇద్దరూ ఒకే కోణానికి చెందిన వారై ఉంటారు . అంతర్గతంగా ఆ రెండిటి మధ్య తేడా ఏమీ ఉండదు. ఒకరు తమ సాంప్రదాయ అభిరుచిని అభివ్యక్తం చేసేందుకు ఉచ్చరిస్తే మరొకరు మరే ఇస్లామే తర పదాన్ని వాడుతారు.

తాము చేస్తున్న ఈ కార్యాలపై సంతసించేవారు దాన్ని ఒక గొప్ప ఘన కార్యంగా భావిస్తారు. కానీ వారి ఈ కార్యకలాపాలకు దేవుని దృష్టిలో ఎలాంటి స్థానం లేదని, మట్టి కుప్పలో పాకే ఓ చీమ కు ఉన్నంత విలువ కూడా లేదనే విషయాన్ని అతి త్వరలోనే గ్రహిస్తారు. ఈ భూమి ఏ మేధావుల మహిమలకు ప్రతీక కాదు. ఇది దైవిక అద్భుతాలకు అద్దం పట్టే పుడమి. ఇలాంటి అద్భుతమైన పుడమి పై దైవం తప్ప మరొకరి స్తుతి గీతాన్ని ఆలపిస్తే అంతకన్నా అసత్యవాది మరొకడు ఉండగలడా..

మానవ గొప్పదనపు గేయాలు పాడినప్పుడు భూమ్యాకాశాలన్నీ ఆ పాడే వారిపై వినే వారిపై శపిస్తాయి.

కానీ దేవుని ఔన్నత్యపు గీతాలు ఆలపించినప్పుడు భూమ్యాకాశాలు కూడా వాటితో స్వరం కలుపుతాయి. మనిషి గొప్పదనపు గేయాలు అబద్ధపు నోటి ద్వారా వెలువడుతాయి. అసత్యపుచెవులే వాటిని వింటాయి. కానీ ఎవరికైతే దైవ ఔన్నత్యాన్ని వర్ణించే అవకాశం లభిస్తుందో అది దేవతామూర్తుల సాంగత్యంలో పెల్లుబికే లావాలా మారిపోతుంది. ఒక వ్యక్తి గొప్పతనాన్ని చూసి మనసు పారేసుకునేవారు అతని కీర్తనల సముద్రాలను ప్రవహింప చేస్తారు. కానీ దేవుని అద్భుతాలను చూసి ఔరా అనే వాడు కూడా మిన్నకుండిపోతాడు. మనిషి గొప్పదనపు చర్చలు గొప్ప గొప్ప సమావేశాలలో అలంకారప్రాయమైన కాగితపు పేపర్లలో జరుగుతాయి. కానీ దేవుని ఔన్నత్యపు చర్చలు మనిషి హృదయంలో జరుగుతాయి. అతని ఏకాంతపు సమయాలలో వాటిని చూసే వినేటటువంటి అదృష్టం అతనికి లభిస్తుంది. దేవుని ఔన్నత్యాన్ని ఆస్వాదించే వారిలో, మనిషి గొప్పదనపు గోపురాల కింద ఆశ్రయం పొందే వారిలో మనిషికీ దైవానికి ఉన్నంత వ్యత్యాసం ఉంటుంది మరి...

# 4. విశ్వ కర్మాగారం

మీరు మానవ నిర్మిత కర్మాగారం లోకి వెళితే, అక్కడ ప్రతి వస్తువు గురించి వివరణనివ్వడాన్ని చూస్తారు. ప్రతి విభాగంలో పరిచయ ఫలకాలు పెట్టి ఉంటాయి. మీ ప్రతి ప్రశ్నకు పూర్తి సమాధానం చెప్పే వ్యక్తి అక్కడ ప్రతి చోటా నిలబడి ఉంటాడు. ఆ కర్మాగారం తరపు

నుండి అవసరమైన అదనపు సమాచారాన్ని సూచించే ఓ పరిచయ కరపత్రాన్ని కూడా మీకు అందిస్తారు.

అనంతమైన ఈ విశ్వం అన్ని కర్మాగారాల కంటే అతిపెద్ద కర్మాగారం. కానీ ఎక్కడా పరిచయ బోర్డు లేదా ఎలాంటి గైడ్ లేదు. ఇక్కడ నిర్మాణాలతో పాటు ప్రణాళికా రచన ఉంది. ఇక్కడ ఉత్పత్తి ఉంది ప్యాకింగ్ , సరఫరా సౌలభ్యాలున్నాయి. ఇక్కడ సరఫరా డిమాండ్ల సగటు నిష్పత్తిని కూడా పరిగణనలోకి తీసుకుంటారు. పారిశ్రామిక వ్యర్థాలను తిరిగి ఉపయోగించే నిర్వహణ కూడా ఉంది. ఇక్కడ తనిఖీలు నిల్వల వ్యవస్థ, ముడి పదార్థాల నిరంతర సరఫరా కోసం సదుపాయం కూడా ఉంది. ఇవన్నీ ఉన్నా ప్రకటన చేసేవాడు కానీ చెప్పేవాడు కానీ ఎవరూ ఉండరు.

పర్వత శిఖరాలు విశ్వవేదిక ను తలపిస్తున్నాయి కానీ మాట్లాడటానికి ఎవరూ లేరు. పక్షులు కిలకిలలాడుతుంటే అవి ఏదో సమాచారం ఇస్తున్నాయేమోననే అనుమానం కలుగుతుంది కానీ వాటి మాటలు అర్థం కావడం లేదు. మెరుపులు మెరిస్తూ, మేఘాలు ఉరుముతుంటే బహుశా ఇది విశ్వం యొక్క సాధనం ఏమో దీని ద్వారా ఏదో ప్రకటించబడుతుందనీ కానీ దాని మాటలు మనిషికి అర్థం కావడం లేదేమో అనిపిస్తుంది.

విశ్వాసం ఒక వ్యక్తిలో ఉండే ఆ శూన్యతనే నింపుతుంది. అది మనిషిని విశ్వ రహస్యాల అంతరంగికుడిగా మార్చుతుంది. విశ్వాసి ఓ విధమైన శాస్త్రవేత్త. ఒక శాస్త్రవేత్త ఈ అనంత విశ్వంలో సౌర వ్యవస్థను కనుగొంటాడు. అతను పదార్థంలో దాగి ఉన్న శక్తిని కనుగొంటాడు.

అతను చలనం లేని లోహంలో కదిలే యంత్రాన్ని చూస్తాడు. అదేవిధంగా విశ్వాసి తన దృష్టికి గోచరించే ప్రపంచంలో అగోచరమైన ప్రపంచాన్ని చూస్తాడు. అతను సృష్టి రాశులలో తన సృష్టికర్తను కనుగొంటాడు. అతను వ్యవస్థను చూసి వ్యవస్థాపకుడి ని కనుగొంటాడు.

విశ్వాసం తన చివరి దశకు చేరుకున్నప్పుడు అది సందేశం గా మారిపోతుంది. సందేశాన్ని మరో మాటలో చెప్పాలంటే విశ్వంలోని పదబంధం లేని గేయాన్ని పదాల ఆకృతిని ఇవ్వడమే. సత్య సందేశకుడు దేవుని నిశ్శబ్దపు ప్రసారాలను బహిరంగ ప్రకటన గా మారుస్తాడు. అతను దైవ సందేశాన్ని విని దాన్ని మానవుల కు అందజేస్తాడు. సందేశం అంటే దేవుని భూమిపై దైవ ప్రాతినిధ్యాన్ని వహించడమే...

## 5. దైవభీతి అంటే?

హిట్లర్ ప్రభుత్వ హయాంలో జర్మనీలో యూదులను అరెస్టు చేసినప్పుడు ఎన్నో జోకులు చోటు చేసుకున్నాయి. అందులో ఒక జోకు ఏమిటంటే, నగరంలోని ఓ రహదారిపై ఓ యూదుడు పారిపోతున్నాడట. అతన్ని చూసి మరో యూదుడు ఎందుకు పరిగెత్తుతున్నావని అడిగాడు. దానికతను,''నువ్వు కూడా పరిగెత్తు''అన్నాడట. అతను మళ్లీ ఎందుకు అని అడిగితే ఆ పారిపోయే యూద వ్యక్తి ఇలా సమాధానం ఇచ్చాడట! జంతువుల జూ నుండి ఓ తోడేలు తప్పించుకుందట. దాన్ని కాల్చమని ఆదేశం వచ్చింది. రెండవ యూదుడు ఆశ్చర్యంతో, అయితే మనకెందుకు భయం,?మనం తోడేళ్లం కాదు కదా, మనం ఎందుకు పారిపోవాలి. దానికి మొదటి యూదుడు, మనం తోడేళ్లు కాదని ఎలా నిరూపించగలం అన్నాడట!

ఈ ఉదాహరణ ద్వారా తెలిసేదేమంటే భయపడే మనస్తత్వం గల వ్యక్తి ఎలా ఉంటాడంటే ప్రతీ సమస్యను తన సమస్యగానే భావిస్తాడు. ఎందుకంటే దానివల్ల ఎక్కడో చోట పట్టుబడతాడేమోనని భయపడతాడు. మనిషి ఎవరికైనా భయపడితే దానర్థం అతన్ని చూసి తనను తాను బలహీనంగా భావిస్తున్నాడనే కదా.అతను నిర్ణయాధికారాలు ఇతరుల చేతుల్లో ఉన్నాయని భావిస్తాడు. నిర్ణయాధికారాలు మరొకరి చేతుల్లో ఉన్నప్పుడల్లా ప్రతీసారి తను భయాందోళనలకు గురవుతూనే ఉంటాడు. నేను నేరస్థుడిగా పట్టుబడతానేమోననే భయం అస్తమానం ఉంటుందతనికి.ఓ మేక పిల్ల నాకు ఎంతో దూరంగా ఉన్న ఫరాత్ ఒడ్డున చనిపోయినప్పటికీ, దాని మరణానికి బాధ్యత నాపై మోపితే నా సమాధానం ఏమిటి? నేను నిర్దోషినని ఎలా నిరూపించుకోగలను అని ఆలోచిస్తుంటాడు.

దైవం అన్ని శక్తుల కంటే అత్యంత శక్తివంతుడు. నిర్ణయాలన్నీ అతని చేతుల్లోనే ఉంటాయి. అటువంటి మనఃస్థితిలో ఉన్న వ్యక్తి దేవుడిని పొందినప్పుడు, ఆ దేవుని గురించి నిత్యం భయాందోళనలకు గురవుతుంటాడు. ప్రతి విషయంలోనూ దేవుని న్యాయస్థానంలో నేను బాధ్యత వహించకూడదని ఆలోచించడం ప్రారంభిస్తాడు. తనను తాను కాపాడుకునే ఆ తపన అతన్ని వ్యక్తులతో వ్యవహరించే విషయంలో కడు జాగ్రత్తగా ఉండాలనీ, ఎల్లప్పుడూ వ్యక్తులతో ఉదారంగా వ్యవహరించాలనీ, వారికి అర్హత కంటే ఎక్కువ ఇవ్వాలని అతన్ని బలవంత పెడుతుంది. తన సహోద్యోగులు లేదా అతని కింది స్థాయి ఉద్యోగులు ఎవరైనా ఏదైనా తప్పు చేస్తే అతను ప్రళయ దినాన తనకే

ప్రమాదం అని భావిస్తాడు. ఎందుకంటే నీ సంరక్షణలో ఉండడం వల్లే తనకు ఇంత ధైర్యం వచ్చిందని దేవుడు ప్రళయ దినాన అడిగితే అప్పుడు నా వద్ద చెప్పేందుకు సమాధానం ఏముంటుందని భయపడతాడు. అతనికి తెలియకుండా ఒక్క అన్యాయం జరిగినా తల్లడిల్లి పోతుంటాడు. ప్రజా నాయకుడిగా ఉండి నీకు అంత మాత్రం ఆ విషయం తెలిసి రాలేదా అంటే అప్పుడు దైవానికి నేనేమి సమాధానం చెప్పుకోగలను. అతని పరిధిలో ఎవరైనా మరొకరిని హాని చేస్తే తాను బాధపడతాడు. ఎందుకంటే మీరు మీ చర్యల ద్వారా సృష్టించిన వాతావరణం వల్లనే అలాంటి సంఘటన సాధ్యమైందని దేవుడు చెబితే నేను నిర్దోషిత్వాన్ని ఎలా నిరూపించుకోగలను. ఎవరైనా అతన్ని సహాయం కొరకు పిలిస్తే అతను ఏదో ఒక సాకు చెప్పి ముందుకు వెళ్ళిపోతే దానికి అతను భయకంపితుడవుతాడు. ఎందుకంటే ప్రళయ దినాన దైవం అతన్ని నువ్వు ఏ పని సాకు చెప్పి, నా దాసునికి సహాయం చేయకుండా ముందుకు వెళ్లిపోయావు. దాన్ని వదిలి ఈ పని చేస్తే నేడు ముక్తి పొందే వాడివి కదా అంటే అప్పుడు నేను ఏ సమాధానం చెప్పుకోగలననే ఆలోచనలు అతన్ని కలచి వేస్తూ ఉంటాయి.

# 6. సమస్యకు మూలం

ప్రతి వ్యక్తీ సత్యం సత్యం అని పదేపదే వల్లిస్తున్నప్పటికీ ప్రపంచంలో ఎక్కడ చూసినా అవినీతే ఎందుకు కనిపిస్తుంది. దానికి కారణం దివ్య ఖురాన్ యొక్క వాక్యాలలో మార్గభ్రష్టత (విచలనం) అని ఉంది. అంటే విషయాన్ని సరైన దిశ నుండి తప్పుదారి పట్టించడం.

ప్రస్తుత కాలంలో మార్గభ్రష్టతకు మరో రూపం సర్వసాధారణం గా మారింది. అదేమిటంటే వ్యక్తిగత ఆదేశాలను సంఘటిత రూపం ఇవ్వడం. ఒక ఆజ్ఞ యొుక్క సంబోధన మనిషి స్వీయానికి సంబంధించినదయితే ఇతరులను దాని సంబోధితులుగా చేయడం. ఉదాహరణకు దివ్య ఖురాన్ లో ఇలా ఉంది. (నీ ప్రభువు ఘనతను చాటి చెప్పు, నీ దుస్తులను శుభ్రంగా ఉంచుకో) అక్కడ ఇతరుల నైతికత అనే అర్థం తీసుకుంటే మొత్తం విషయం తారుమారు అవుతుంది. వ్యక్తిగత సంస్కరణా పాఠాలు బోధించే వాక్యం కేవలం ఇతరులపై తిరుగుబాటుకు పర్యాయపదంగా మారుతుంది .

అన్ని ఆదేశాల పరిస్థితి ఇంచుమించు ఇలాగే ఉంటుంది. భగవంతునిచే ఇవ్వబడిన ప్రతి ఆజ్ఞ కు మొదటి సంబోధన తన స్వీయానికి సంబంధించిందై ఉంటుంది. కానీ ప్రస్తుత కాలంలోని విప్లవాత్మక మతవాదులు ఆయా ఆదేశాల దిశను ఇతరుల వైపు మళ్ళించారు. కనుకనే మతం పేరుతో ఎన్ని అల్లర్లు జరిగినా సంస్కరణలు జరగక పోవడానికి ఇదే మూల కారణం.

అన్ని రకాల సంస్కరణలు అన్ని రకాల వక్రీకరణల సారాంశం ఈ విధంగా ఉంటుంది.

1.దేవుడు గొప్పవాడు కాబట్టి నేను గొప్ప వాడను కాను

2. దేవుడు గొప్పవాడు కాబట్టి మీరు గొప్పవారు కాదు.

మొదటి వాక్యంలో ''అల్లాహు అక్బర్'' పదాన్ని సరైన దిశలో తీసుకోవడం జరిగింది. రెండవ వాక్యంలో ''అల్లాహు అక్బర్'' యొుక్క

పదాన్ని తప్పుడు దిశలో తీసుకోవడం జరిగింది. దేవుడు గొప్పవాడు అందుచేత నేను గొప్ప వాడను కాను అని మీరు చెబితే మీలో స్వీయ బాధ్యతా భావం పుడుతుంది. అంతేగాక మీలో గర్వాతిశయాలు తొలగిపోయి, స్వీయ సంస్కరణా స్ఫూర్తి పెంపొందుతుంది. మీలో వినయం వినమ్రతా భావం ఏర్పడుతుంది. అది అన్ని మంచి కార్యాలకు మూలం అవుతుంది.

దీనికి విరుద్ధంగా దేవుడు గొప్పవాడు కాబట్టి మీరు గొప్పవారు కాదు అనే విషయం ద్వారా అహంభావపు మనస్తత్వం ఏర్పడుతుంది. సంస్కరణల పేరుతో ఇతరులకు వ్యతిరేకంగా రాజకీయాలు చేసే స్వభావం ఏర్పడుతుంది. సంస్కరణల పేరిట ఆగని అల్లకల్లోలపు వాతావరణం ఏర్పడుతుంది.

# 7. దైవాన్ని విస్మరించేవారు

ఒక వ్యక్తిని మీరు అతని ప్రియతమ తనయుని గురించి అడగండి. తన కొడుకు గురించి లెక్కలేనన్ని విషయాలు చెప్పగలడు. కానీ అదే వ్యక్తిని భగవంతుని గురించి అడగండి. దేవుని గురించి చెప్పడానికి ఏమీ లేనట్లుగా, అసలు అతనికేమీ తెలియనట్లుగా మిన్నకుండిపోతాడు.

ఒక వ్యక్తికి అతని కుటుంబ పితామహుని గురించి అడగండి. తన అంతర్గత భావాలన్నీ ఒక్కసారిగా వెల్లోకొన్నట్లు ఎంతో ఉత్సాహభరితంగా మాట్లాడుతాడు కానీ అదే వ్యక్తి ముందు దేవుని గురించి ప్రస్తావిస్తే మాత్రం భగవంతుని గురించి అతనిలో ఎలాంటి భావోద్వేగాలు ఉవ్విళ్ళూరకపోవడమే గాక ఏమీ తెలియనట్లు నటిస్తాడు.

ఒక వ్యక్తి ముందు అతని సంఘ నాయకుడి పేరు తీసుకోండి. అకస్మాత్తుగా అతని నోటి నుండి పదాల నదులు ప్రవహిస్తాయి. మీరు జోక్యం చేసుకొని విషయాన్ని మార్చే వరకు అతను తన మాటను ముగించడు. మీరు అదే వ్యక్తి ముందు దేవుని పేరును ప్రస్తావిస్తే అతనిలో ఎటువంటి ఉత్సాహం తలెత్తదు. ఆపై అతని దగ్గర దేవుడి గురించి చెప్పడానికి ఏమీ ఉండనే ఉండదు.

ఒక వ్యక్తి ముందు అతని జాతి నాయకుడి గురించి చర్చించండి. అకస్మాత్తుగా అతను అనర్గళమైన ప్రసంగీకుడిగా మారిపోతాడు కానీ అదే వ్యక్తి ముందు దైవం గురించి మాట్లాడండి. ఆ దేవుని పేరు వినగానే ఇతరులను మంత్రముగ్ధులను చేసేటటువంటి ఎలాంటి మాటలు అతని దగ్గర ఉండవు.

అహ్! ఎలాంటి వ్యక్తులు వీరు! వీరి వద్ద మనుషుల కీర్తి ప్రస్తుతులకు లెక్కలేనన్ని పదాలున్నాయి కానీ దేవుని స్తోత్రానికై ఎలాంటి పదాలు లేవు. మనుషుల గురించి ఓ పెద్ద సమాచార నిధి ఉంది కనీసం దేవుని గురించి చెప్పేందుకు, వారి కలంతో రాసేందుకు ఎలాంటి సమాచారం లేదు. వీరి హృదయాలలో విశ్వాసపు ఊటలు వట్టి పోయాయా ఏమిటీ?

ప్రజలకు వివరించాల్సిన దేవుని గొప్పదనాన్ని వీరు గ్రహించలేదా? ఆ దైవిక అద్భుతాలను వీరు చూడలేదా? ఎంత విచిత్రం! వీరికి జీవరాశు ల గురించి తెలుసు, కానీ ఆ జీవరాసులను సృష్టించిన సర్వశక్తి మంతుడైన సృష్టికర్త గురించి తెలియ రాలేదు.

# 8. ఈ వైరుధ్యం ఎక్కువ కాలం కొనసాగదు

నేను జనావాసాలకు దూరంగా ఓ పర్వతం ముందు నిలబడి ఉన్నాను, నా ముందు పచ్చని చెట్లు విస్తరించి ఉన్నాయి. పక్షుల కిలకిలా రావాలు చెవులకింపుగా వినిపిస్తున్నాయి . విభిన్న రకాల జంతువులు అక్కడ సంచరిస్తున్నాయి. అదంతా చూసి నాకు ఓ వింత అనుభూతి కలిగింది... ఇంత విశాలమైన ప్రపంచాన్ని సృష్టించడమే కాక తన ప్రణాళిక ప్రకారమే దానిని పనిచేసేలా చేసిన ఆ దేవుడు ఎంత గొప్పవాడు...

ఈ ప్రపంచం ఎంత మనోజ్ఞంగా మరెంత అద్భుతంగా ఉంది. ఇక్కడ పక్షులు వాటి సృష్టికర్త నేర్పిన పలుకులనే పలుకుతున్నాయి. పశుపక్ష్యాదులు తమ కోసం నిర్ణయించబడిన ప్రకృతి సహజమైన ఆహారాన్నే భుజిస్తున్నాయి. చెట్లు పూర్తిగా తమ ప్రభువు వారి కోసం నిర్ణయించిన నమూనాకు అనుగుణంగానే పెరుగుతున్నాయి. నదీనదాలు తమ ప్రభువు ఆజ్ఞానుసారమే ప్రవహిస్తున్నాయి. విశ్వ ప్రభువు సృష్టించిన ఈ సువిశాలమైన విశ్వం అత్యంత ఆజ్ఞాబద్ధంగా ఏ చిన్న వైముఖ్యం లేకుండా దైవ విధేయతకు అనుగుణంగా నడుస్తుంది.

కానీ మానవుని పరిస్థితి దానికి పూర్తి భిన్నంగా ఉంది. ఒక వ్యక్తి తన నోటి నుండి తన ప్రభువు అనుమతించని మాటలు పలుకుతాడు. దైవం అనుమతించని జీవనోపాధిని సైతం తన ఆహారంగా చేసుకుంటాడు. దేవుడు తనకు హద్దులు దాటవద్దని ప్రకటించినా, తన జీవిత గమనంలో అవే మలుపులు తీసుకుంటాడు. భగవంతుని

సృష్టిలో మానవుడు అతి చిన్న భాగం, కానీ అతను ఈ సువిశాల విశ్వంలోని సామూహిక వ్యవస్థపై తిరుగుబాటు చేస్తాడు. దేవుని ఈ వ్యవస్థీకృత ప్రపంచంలో కలహాలు సృష్టిస్తాడు.

ఇదంతా అసమతౌల్యతకు అతీతమైన విశ్వంలో వైరుధ్యాలను జొప్పించడమే. శ్రావ్యమైన ఈ సృష్టిలో అసమ్మతి జ్వాలలను రగిలించడమే. అందమైన ఈ ప్రపంచ చిత్రంలో వికృత రూపాలను గీయడమే. సంపూర్ణమైన ఈ ప్రపంచంలో లోపభూయిష్టమైన విషయాలను జొప్పించడమే. దేవతలు నడిచే ఈ నేలపై దెయ్యాలకు అవకాశం కల్పించడం లాంటిదే ఇదంతా..

అనుక్షణం విశ్వమంతా వ్యాపించి ఉన్న దేవుని ఆధిపత్య, ఔన్నత్యాలు ఈ పరిస్థితి ఎప్పుడూ ఇలాగే కొనసాగనీ, వైరుధ్యం అంతమయ్యే రోజు రానుందని ప్రకటిస్తున్నాయి . దైవిక శక్తి ఖచ్చితంగా ఇక్కడ దుర్మార్గాలకు అనుమతి నివ్వకపోవడమే కాక ఆయన ఔన్నత్యం, ఉక్రోషాలు దాన్ని ససేమిరా సహించబోవు. కనుక విశ్వంలోని ఈ వైరుధ్యం అంతమయ్యే రోజు రానుంది. భగవంతుని సంకల్పం ఇతర ప్రపంచాల్లో నెరవేరినట్లుగానే మానవ ప్రపంచంలో  కూడా నెరవేరే ఆ సమయం త్వరలోనే రానుంది.

# 9. దైవ సంకేతాలు

ప్రకృతిలో విద్యుదయస్కాంత పరస్పర చర్య నియమాలను గణిత సమీకరణాలలో విజయవంతంగా వివరించిన వ్యక్తి మాక్స్వెల్. గొప్ప జర్మన్ శాస్త్రవేత్త బోల్ట్స్ మ్యాన్ దానిని చూసినప్పుడు ఈ సంకేతాలను

రాసిన ఆ దేవుడు ఎవరని ఆశ్చర్యపోయాడు.

Maxwell put the laws of electromagnetic interactions into equations so marvelous that when the great German physicist, boltsmann saw them he exclaimed, 'who was the God who wrote these signs?'

ఈ విశ్వాన్ని అధ్యయనం చేసే ప్రతి విద్యార్థికి విచిత్రంగా తోచే విషయం ఏమంటే, ప్రతి అధ్యయనం చివరికి ఎంతో రహస్యతా యుతంగా విజ్ఞానంతో కూడినదై ఉంటుంది. విశ్వం దాని అంతిమ విశ్లేషణలో, అత్యంత వ్యవస్థీకృత వాస్తవంగా, ఎక్కడా ఎలాంటి అపసవ్యత లేకుండా నియమబద్ధంగా కనిపిస్తుంది. ఈ విశ్వ వ్యవస్థ వెనుక అసాధారణమైన మేధస్సు పనిచేస్తుందనే వాస్తవాన్ని విశ్లేషకులకు తెలిసేలా చాటి చెబుతుంది.

ఐన్‌స్టీన్ స్వచ్ఛమైన శాస్త్రీయమైన స్వభావాన్ని కలిగి ఉన్న వ్యక్తి అయినప్పటికీ ,నేను భౌతిక శాస్త్రవేత్త కంటే తత్వవేత్త ను కూడానని, ఎందుకంటే మన వెలుపల కూడా ఒక వాస్తవం ఉందనే విషయాన్ని నేను గట్టిగా నమ్ముతున్నాని అంగీకరించాడు.

I am more a philosopher than a physicist, for I believe there is a reality outside of us The World As I See It.

ఐన్‌స్టీన్ తన మేధస్సు కారణంగా, ఈ కోణంలో కూడా నేను పరిణతి చెందిన మతస్తుడిని అని చెప్పుకుంటాడు:

In the sense I belong to the ranks of devoultly religious men

ఈ విశ్వం దేవుని సంకేతం. ఇది సృష్టితాల రూపంలో సృష్టికర్త

ను చూపిస్తుంది. ఎవరైతే సాధుస్వభావంతో ఈ విశ్వాన్ని చూస్తాడో, దాని లోపల అతను భగవంతుణ్ణి కనుగొంటాడు. ఎవరైతే వంకర బుద్ధి గలవారో, వారు వెలుగులో ఉన్నప్పటికీ కటిక చీకటినే చూస్తారు వారు భగవంతుడికి దగ్గరగా నిలబడినా అతనికి దూరంగానే ఉంటారు.

# 10. ప్రకృతి రమణీయత

మిస్టర్ యూకే మోఖాపాధ్యాయ్ లండన్ వెళ్లారు. అక్కడ ఆయన ఓ వృద్ధ ఆంగ్లేయుడిని కలుసుకున్నారు.ఆయన 50 సంవత్సరాల క్రితం బ్రిటిష్ పాలకుల హయాంలో రాయల్ ఎయిర్ ఫోర్స్ అధికారిగా భారతదేశంలో నివసించిన వ్యక్తి . అతను ఎంతో ఆసక్తిగా భారతదేశ పరిస్థితుల గురించి శ్రీ మోఖా పాధ్యాయ్ను అడిగాడు. తాను ఎక్కువగా ముంబై పూణేలలో ఉండేవాడినని చెప్పుకొచ్చాడు. ముంబై పూనా మధ్య రైలు ప్రయాణం తనకు చాలా ఇష్టమని, ఈ ప్రయాణమంతా నదులు , దట్టమైన అడవి ప్రాంతాలు, ప్రకృతి దృశ్యమాలికల మధ్య జరుగుతుందని అద్భుతంగా వివరించాడు. ఆ సన్నివేశాలను ఆస్వాదించడానికి తాను మళ్ళీ భారతదేశం వెళ్లాలనుకుంటున్నానని చెప్పుకొచ్చాడు.

మాటల మధ్య మిస్టర్ మోఖాపాధ్యాయ్ మరిన్ని విశేషాలు చెబుతూ ఇప్పుడు పూనా మునుపటిలా లేదు దాన్ని పూణే అంటారు. మునుపటి కన్నా ఇప్పుడు దాని జనాభా 10 రెట్లు పెరిగింది. కొత్త కొత్త రహదారులు అతిపెద్ద లైట్లు ఈ ప్రాంతంలో ప్రకృతి సహజ దృశ్యాల కన్నా పారిశ్రామిక వాతావరణాన్ని తలపిస్తున్నాయని అన్నాడు. ఇదంతా

విన్న ఆంగ్లేయుని ఆసక్తి అంతా మటుమాయమై ఈ పోయింది. తాను ఇలా అన్నాడు:

No, I don't think I will go to India my India my India probably does not exist.

అయితే నాకు ఇప్పుడు భారతదేశం వెళ్లాలని లేదు .నా ఇండియా బహుశా ఇప్పుడు లేదేమో! (టైమ్స్ ఆఫ్ ఇండియా ఫిబ్రవరి 3 1984)

యాంత్రిక దృశ్యాలను చూస్తే "మనిషి" గుర్తుకొస్తాడు.

ప్రకృతి రమణీయ దృశ్యాలను చూస్తే "దైవం" గుర్తుకొస్తాడు. యాంత్రిక దృశ్యాలలో మనిషి నైపుణ్యం కానవస్తుంది. ప్రకృతి దృశ్యాలలో దేవుని నైపుణ్యాన్ని గ్రహించవచ్చు. యాంత్రిక దృశ్యాలు మనిషిని మనిషితో కలుపుతాయి. ప్రకృతి దృశ్యమాలికలు మనిషిని దైవంతో కలుపుతాయి. మరి అలాంటప్పుడు ప్రకృతి రమణీయతను రసాస్వాదించే మనిషికి యాంత్రిక దృశ్యాలలో తృప్తి ప్రశాంతత ఎలా చేకూరుతుంది.

ప్రకృతి సహజ దృశ్యాలు భగవంతుని గుణాలకు అద్దం పడతాయి. అనంతమైన ఆకాశం అనంతుడైన దైవాన్ని పరిచయం చేస్తుంది. ఆదిత్యుడు దేవుని అనుపమాన ప్రకాశానికి అద్దం పడుతున్నాడు. నదీ ప్రవాహాలు దైవ కారుణ్య కడలిని తలపిస్తాయి. సుకుమార పువ్వుల పరిమళం దేవుని సౌందర్య సదృశ్యానికి చిహ్నం లాంటిది. చూసే దృష్టి దివ్య దృష్టి అయి ఉండాలే కాని ప్రకృతి దృశ్యాలన్నింటిలో దైవిక స్వారస్యమే గోచరిస్తుంది.

# 11. దేవుని అనుగ్రహాలకు అర్హులు

ఓ పల్లెటూరి పిల్లోడు నగరానికి వచ్చాడు. ఒక వీధిలో నడుస్తూ ఓ పాఠశాల భవనం గుండా వెళ్ళాడు. ఆ రోజు స్కూల్లో ఫంక్షన్ ఏదో జరుగుతుంది. పాఠశాల విద్యార్థులు కిటికీ వెలుపల క్యూ కట్టి ఉన్నారు. విషయం ఏమిటా అని పల్లెటూరి అబ్బాయి దగ్గరికి వెళ్ళాడు. విద్యార్థులకు మిఠాయిలు పంచడాన్ని గమనించాడు... అంతే ...అతను కూడా క్యూ లైను లో నిలుచున్నాడు.

క్యూ లైను కదులుతున్నప్పుడు అతను కూడా ఇతర పిల్లల మాదిరిగానే త్వరలో నేను కూడా స్వీట్లు తింటానని సంబరపడుతూ ముందుకు సాగాడు.

కాసేపటికి ఆ కుర్రాడి వంతు వచ్చింది. ఎంతో ఆనందంతో కిటికీ వైపు చేయి చాచాడు. అప్పుడతనికి కిటికీ వెనుక నుండి మీ ‘‘గుర్తింపు కార్డు’’ అని వినిపించింది. ఆ పిల్లవాని దగ్గర ఎలాంటి కార్డూ లేదు కనుక అక్కడి నుండి వెళ్ళిపోవాలని కోరారు... స్వీట్లు కేవలం పాఠశాలలో ఒక సంవత్సరం మొత్తం గడిపిన విద్యార్థులకు మాత్రమే ఇస్తున్నారని, దారిన వెళ్ళే బాటసారులకు కాదనే విషయం అతనికి బోధపడింది.

సరిగ్గా పరలోకంలో కూడా ఇలాంటి వ్యవహారమే జరుగనుంది... పరలోకం దేవుని తీర్పు దినం. ఆ రోజు అందరూ ఒకేచోట దేవుని న్యాయస్థానంలో నిలబడతారు .అవార్డులు పంపిణీ చేయబడతాయి కానీ ‘‘గుర్తింపు కార్డు తో’’ వచ్చిన వారే వాటిని పొందగలరు.ఆ రోజు

రాక మునుపే తమను తాము అర్హులుగా మార్చుకున్నవారే వాటిని స్వీకరించగలరు.

తమ ప్రభువు దర్శనం చేసుకునే భాగ్యం లభించే ఆ రోజు రాబోతుంది. మనిషి కి తన ప్రభువు ముందు సాష్టాంగ ప్రణామం చేసే, సాధ్యమైనంత గొప్ప గౌరవాన్ని అనుభవించ గలిగే ఆరోజు తప్పకుండా వస్తుంది. అయితే ఇదంతా, అది రాకముందే భగవంతుని అనుగ్రహాల కు అర్హులని నిరూపించుకున్న వారికి మాత్రమే ఉంటుంది. మిగిలిన వారి అలక్ష్యం దైవానికీ వారికీ మధ్య అవరోధంగా మారుతుంది.వారు భగవంతుని లోకాన్ని చేరినప్పటికీ ఆ భగవంతుని దర్శనం చేసుకునే మహా భాగ్యం కలగదు .ఆ రోజు ను పొంది కూడా ఏమీ పొందలేని అనర్హుల జాబితాలో నే చేరిపోతారు...

# 12. మృత్యు కౌగిట్లో

అది మార్చి 30 1981. అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ ఎంతో ఆత్మవిశ్వాసంతో తన అధ్యక్ష భవనం వైట్ హౌస్ నుండి కాలు బయట పెట్టారు. అతని తోపాటు ఇతర కాన్వాయ్లు వాషింగ్టన్ హిల్టన్ హొటల్ వైపు వెళ్లాయి. తన షెడ్యూల్ ప్రకారం ఆయన హొటల్ హాలులో ప్రసంగించారు. పెద్ద ఎత్తున శ్రోతల చప్పట్ల మధ్యన అతని ప్రసంగం ముగిసిన అనంతరం ప్రజల మధ్య లో నుండి నవ్వుతూ హొటల్ బయటికి వచ్చాడు. చుట్టూ జన సందోహం. తన బుల్లెట్ ప్రూఫ్ లిమోసిన్ కారు నుండి కొద్ది దూరంలో ఉండగా, అకస్మాత్తుగా జనం మధ్య నుండి కాల్పుల మోత వినిపించింది. జాన్ హింక్లీ అనే యువకుడు కేవలం రెండు సెకండ్ల వ్యవధిలో అతని పై ఆరు బుల్లెట్లు పేల్చాడు.

ఒక బుల్లెట్ మిస్టర్ రీగన్ ఛాతి లోకి దూసుకెల్లడంతో విపరీతంగా రక్తస్రావం జరిగింది వెంటనే ఆసుపత్రికి తరలించారు. బుల్లెట్ తగిలిన తర్వాత అతని పరిస్థితి ఎలా మారిపోయిందో,ఓ వార్తా విలేఖరి ఈ కింది మాటలలో వివరించాడు.

Mr Regan appeared Stunned .the smile faded from his lips...

మిస్టర్ రీగన్ నిర్ఘాంత పోయాడు, అతని పెదవుల నుండి చిరునవ్వు మాయమైంది. (టైమ్స్ ఆఫ్ ఇండియా మార్చి 30 1981) ఈ వాక్యాలు అతనిపై హత్యాయత్నం సమయం లో ఆ వ్యక్తి గురైన పరిస్థితికి అద్దం పట్టే విధంగా ఉన్నాయి.

ఇక్కడ ఈ ప్రపంచంలో ఒక వ్యక్తి తాను స్వేచ్ఛగా ఉన్నానని అనుకుంటాడు. ఎలాంటి జంకు లేకుండా తనకు నచ్చినది చెబుతాడు చేస్తాడు. సంపద చేజిక్కితే తన భవిష్యత్తు సురక్షితమని భావిస్తాడు. అధికారం లభిస్తే దాన్ని తన నుండి లాక్కునేవాడు ఎవడూ లేడనే విధంగా ప్రవర్తిస్తాడు... ప్రతి వ్యక్తి అత్యంత ఆత్మవిశ్వాసంతో నవ్వుతూ తన లిమోసిన్ వైపుకు నడుస్తున్నాడు. అయితే ఆకస్మాత్తుగా అతని భౌతిక తెర ఎత్తి వేయబడుతుంది. మృత్యుదూత అతన్ని ఈ లోకం నుండి మరో లోకానికి చేర్చుతాడు.

ప్రతి వ్యక్తి జీవితంలో ఇదొక భయానకమైన క్షణం. ఆ క్షణం ఆసన్నమైనప్పుడు ఎవరూ ఊహించని పరిణామాలను ఎదుర్కోవడంతో మనిషి భయాందోళనలకు లోనవుతాడు. ఇంతకాలం ఈ ప్రపంచంలో తాను నిజమని నమ్మిందంతా బూటకమని అందులో ఎలాంటి వాస్తవం లేదన్న విషయాన్ని గ్రహిస్తాడు. తాను స్వేచ్ఛగా బతుకుతున్నానని

అనుకున్నాడు కానీ ఇప్పుడు అత్యంత నిస్సహాయుడినని తెలిసింది. తాను ఐశ్వర్యవంతుడినని అనుకున్నాడు కానీ ఇప్పుడు ఒట్టి చేతులతో ఉన్నాడని రూఢీ అయ్యింది. అత్యంత శక్తివంతుడినని అనుకున్నాడు కానీ దేవుని ఈ ప్రపంచంలో ఈగలు దోమల కన్నా అల్పుడని అర్థమైంది. తన వెంట ఎంతో మంది ఉన్నారనే భ్రమలో ఉన్నాడు కానీ ఇప్పుడు కేవలం ఒంటరిగా ఉన్నాడని తెలిసి వచ్చింది.

అహ్!అన్నిటికీ మించి తప్పకుండా తెలుసుకోవాల్సిన విషయమే తెలుసుకోలేకపోతున్నాడు మనిషి.

## 13. బూటకపు బడాయి

ఓ సారి ఉమర్ మదీనాలో ప్రసంగిస్తుండగా, ఒక వ్యక్తి లేచి నిలబడి ఇలా అంటాడు: దేవుని సాక్షిగా! మేము మీలో ఎలాంటి వక్రతను చూసినా దాన్ని మా ఖడ్గాలతో సరి చేస్తాము. చూడడానికి ఇది ఎంతో కఠినమైన విమర్శ ,అవమానకరమైన విషయం. అయినప్పటికీ ఉమర్ దాన్ని ఏమాత్రం తప్పు పట్టలేదు. సరి కదా మొత్తం సమూహంలో నుండి ఏ ఒక్కరు కూడా లేచి మీరు ఎందుకు అలా మాట్లాడారు అని అభ్యంతరం తెలపలేదు. ఈ విధమైన విమర్శనాత్మక ఘటనలు సహాబాల మధ్య నిత్యం జరుగుతూనే ఉండేవి. సహాబాల తరువాత కాలంలో కూడా ఈ పరిస్థితి కొనసాగింది కానీ ఎప్పుడూ ఎవరు ఎవరిని తప్పు పట్టలేదు. ఒకవేళ ప్రతిస్పందించినా కేవలం ఇలా అనేవారు: ఏదైనా మాట్లాడితే నిజా నిజాలు తెలుసుకొని ఆచితూచి మాట్లాడండి. అవాస్తవాలను విని ఒకరిపట్ల మరొకరు భేదాభిప్రాయానికి గురికాకండి.

దీనికి కారణం వారు మానవ గొప్పదనపు గోపురాల కింద కాకుండా, దైవిక గొప్పదనంలో జీవించేవారు. ఎవరైనా విమర్శ చేసినప్పటికీ ఎలాంటి ప్రభావం వారిపై ఉండేది కాదు. ఎందుకంటే కీర్తి ఘనతలన్నీ ఆ దైవానికి కట్టబెట్టారు కాబట్టి. మనుషులను విమర్శిస్తే దేవుని గొప్పదనం ఘనతలపై ఎలాంటి ప్రభావం ఉండదు.

దానికి విరుద్ధంగా ప్రస్తుత కాలంలో మీరు ఒక వ్యక్తిని విమర్శిస్తే, అది జ్ఞానపరమైన పరిశోధనా పరమైన విమర్శ అయినప్పటికీ అతని అనుయాయులు మరుక్షణమే ఆగ్రహావేశాలతో ఊగిపోతారు. కారణం కీర్తి ఘనతలను వారు ఆయా మనుషులకే ప్రత్యేకించారు అలాంటప్పుడు వారి గొప్పదనపు గోపురాలు కూలిపోతే వారు ఎలా తట్టుకోగలరు. ప్రజల పరిస్థితి కూడా ఎంత విచిత్రంగా ఉంది .నమాజ్ అజాన్లలో అల్లాహు అక్బర్ (దేవుడు గొప్పవాడు) అంటూ దేవుని ఔన్నత్యాన్ని చాటుకుంటారు అయితే అవి కేవలం వారి నోటి మాటలే నిజానికి వారు గొప్పగా భావిస్తుంది దేవున్ని కాదు మనుషులను మాత్రమే.

కీర్తి ఘనతలను దైవేతర శక్తులకు కట్టబెట్టేవారు అది పరీక్షా కాలం ముగిసే వరకు కొంతకాలం మాత్రమే కొనసాగుతుందని తెలుసుకోవాలి. ఆ తర్వాత పరీక్షా ఘడియలు ముగియగానే ఆ అవకాశాలు సమసి పోతాయి. మనుషుల బూటకపు బడాయిని చాటుతూ దానికి అలవాటు పడిన వారు ఏ నీడా దక్కని ఆ పరలోక ప్రస్థానంలో ఎవరి కీర్తి ఘనతలను చాటుతారు. అక్కడ కేవలం దేవుని ఘనత కీర్తి గానాలే తప్ప మరో విషయం కానరాదు.

# 14. దైవిక సూచనలు

దివ్యఖురాన్ లోని 45వ అధ్యాయంలో 3వ వాక్యంలో ఇలా ఉంది:

వాస్తవంగానే విశ్వాసుల కొరకు ఆకాశంలోనూ,భూమిలోనూ, అసంఖ్యాకమైన సూచనలు ఉన్నాయి. మిమ్మల్ని సృష్టించడంలోనూ, దేవుడు భూమిలో వ్యాపింప చేస్తూ ఉన్నటువంటి జంతువులలోనూ, నమ్మే వారి కొరకు గొప్ప సూచనలు ఉన్నాయి. రేయింబవళ్ల మధ్య ఉన్న వ్యత్యాసంలో ,వ్యతిరేకతలో, ఆకాశం నుండి దేవుడు అవతరింపజేస్తున్న ఆహారంలో, దాని ద్వారా ఆయన మృత భూమిని బ్రతికిస్తాడు. వాయువుల పరిభ్రమణంలో, బుద్ధిని ఉపయోగించే వారికి ఎన్నో సూచనలు ఉన్నాయి.

ఆలోచించేవారికి విశ్వంలో అసంఖ్యాకమైన సంకేతాలు ఉన్నాయని దివ్యఖురాన్ లోని అనేక వాక్యాలు తెలుపుతున్నాయి. దానర్థం ఏమిటంటే దైవం మనిషిని ఏ వాస్తవాలను విశ్వసించమని ఆజ్ఞాపిస్తున్నాడో వాటి భౌతిక ఉపమానాలన్నీ ఈ విశాలమైనటువంటి విశ్వంలో స్థాపించాడనీ, తద్వారా మనిషి ఆ వాస్తవాలను అర్థం చేసుకోవడం సులభం అవుతుందని, వాటి ద్వారా కనిపించే వస్తువుల ప్రతిబింబాలలో తన కళ్ళ కు కానరాని వస్తువులను చూడగలడు.

సూర్యచంద్రులు దేవుని జ్యోతిర్మయ ఉనికికి ఉన్నతమైన నిదర్శనాలు. జంతువులు, పశుపక్షాదులు దేవుని దైవత్వానికి ప్రతీకలు. ఆకాశం దేవుని ఔన్నత్యానికి ప్రతీతి. గాలి, నీరు దేవుని కారుణ్యపు

కొలమానాలు. చెట్టూ చేమలు, పర్వత శిఖరాలు దేవుని అనంతమైన సౌందర్యానికి సంకేతాలు. ఈ ప్రపంచంలో మనిషి మనో మస్తిష్కాల కవాటాలు తెరువబడి, దేదీప్యమానమైన ఈ దృశ్యమాలికలను చూసినట్లయితే యావత్తు విశ్వం అతనికి భగవంతుని శృతి గీతాలాపనగా గోచరిస్తుంది. అతను ప్రతి వస్తువులో దేవుని దివ్య కాంతిని పొందుతాడు. ప్రతి వస్తువులో దేవుని ఔన్నత్యాలను అన్వేషిస్తాడు. చివరికి ఈ ప్రపంచమంతా తాను జలకాలాడే దైవ కారుణ్యపు కడలిగా మారిపోతుంది. భూమ్యాకాశాలు తాను తన ప్రభువును కలుసుకునే జ్యోతిర్మయ ప్రస్థానాలుగా మారిపోతాయి.

# 15 దేవుని ఔదార్యం

ఇంతకుముందు మా ఇంట్లో సాధారణ మీటర్ బ్యాండ్ ట్రాన్సిస్టర్ ఉండేది. అది కేవలం ఢిల్లీ రేడియో స్టేషన్ కి మాత్రమే కనెక్ట్ అయ్యేది. మేము దాని ద్వారా ఢిల్లీ వార్తలు వినేవాళ్ళం. ఇతర దేశాల ప్రసారాలు వినడం సాధ్యమయ్యేది కాదు. చాలా సంవత్సరాల దాకా ఈ చిన్న ట్రాన్సిస్టర్ ప్రసారం చేసే రేడియో వార్తలనే వినేవాళ్ళం.

ఆ తర్వాత మేము నాలుగు మీటర్ల బ్యాండ్ రేడియో సెట్ ను కొన్నాము. ఈ రేడియో సెట్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న పలు దేశాల రేడియో స్టేషన్లకు కనెక్ట్ అయ్యేది దాని ద్వారా మేము బీబీసీ, ఇతర విదేశీ స్టేషన్ల వార్తా ప్రసారాలను కూడా వినగలినప్పుడు అర్థమయింది ఇన్ని రోజులూ ఎంత పెద్ద ప్రయోజనాన్ని కోల్పోయామోనని. ప్రతిరోజూ వివిధ దేశాలు విలువైన కార్యక్రమాలను ప్రసారం చేస్తాయి. వాటిని

వినడం వల్ల అపూర్వమైన సమాచారం లభించడమే కాక, అపారమైన మేధో జ్ఞానం వృద్ధి చెందేది. కానీ ఇంత పెద్ద రేడియో సెట్ ను కొనకపోతే ఈ మేధో ప్రయోజనాన్ని పొందడం మాకు సాధ్యమయ్యేది కాదు.

దైవం, దైవదాసుని వ్యవహారం కూడా ఇంచుమించు ఇలాంటిదే. దైవానుగ్రహం ఒక అనంతమైన ప్రసారం లాంటిది దాని ద్వారా అనుక్షణం దైవ కారుణ్యపు వర్షం కురుస్తూ ఉంటుంది. కానీ మీరు దాన్ని ఎంతవరకు పొందారనేది ఆ "రేడియో సెట్" పై ఆధారపడి ఉంటుంది. మీ "రేడియో సెట్" చిన్నదైతే మీరు అతి కొద్ది అనుగ్రహాలనే పొందగలరు. కానీ మీ "రేడియో సెట్" మరింత పెద్దదైతే దాన్నుండి మీరు అపారమైన దైవిక అనుగ్రహాలను పొందగలరు. ఎంతగానంటే మీరు దేవుని అనుగ్రహాల కారుణ్య కడలిలో స్నానమాడినట్లు భావించేంతగా...

నేడు ప్రతి వ్యక్తి సంకుచిత స్వభావానికి గురై ఉన్నాడు. ఒక వ్యక్తి వర్గ ప్రీతికి పరిమితమైతే, మరో వ్యక్తి తన స్వార్థ ప్రయోజనాలలో మునిగిపోయాడు. అతనికి తన ముందూ వెనుక ఉన్న విషయాల గురించి కూడా కనీస అవగాహన ఉండట్లేదు. ఒకతని స్థూల దృష్టి సంపూర్ణమైన జ్ఞానాన్ని పొందేందుకు ఆటంకంగా మారితే మరొకరి సంకుచిత స్వభావం సంపూర్ణమైన అవగాహనను సాధించేందుకు అవరోధంగా మారుతుంది.

తలుపులు మూసి ఉన్న గదిలో సూర్యకాంతి ప్రసరించడం ఎంత అసంభవమో, సంకుచిత మనస్కులు దైవానుగ్రహాలను పొందడం అంతే అసంభవమైన విషయం. విశాలమైన మనస్తత్వాన్ని అలవర్చుకునేందుకు అలవడిన వారే దేవుని అపారమైన ఔదార్యాలను పొందగలరు.

# 3వ భాగం

# ప్రకృతి దేవుని ప్రతీక

# 1. ప్రకృతి సహజ ధర్మం

మనిషి నీటి లో ప్రయాణించాల్సి వస్తే, నేలపై నడిచే విధంగా తన కాళ్లపై నడుస్తూ సముద్రంలో స్వారీ చేయలేడు అందుకోసం ఓ పడవను తయారుచేసి ఆ పడవలో కూర్చుని సముద్రంలో మరీ ప్రయాణాన్ని కొనసాగిస్తాడు.

ఒక వ్యక్తి ఈ విధంగా చేస్తున్నాడంటే అతను తాను సృష్టించిన ప్రపంచంలో లేడని, దైవం సృష్టించిన ప్రపంచంలో ఉన్నాడు కనుక దైవిక నియమాలకు కట్టుబడి ఉన్నానని అంగీకరిస్తున్నాడన్నమాట. దైవం సృష్టించిన ఈ బాహ్య ప్రపంచంతో సామరస్య పూర్వకంగా జీవించడం అతని అవసరం. మనిషి ఈ ప్రపంచాన్ని తాను సృష్టించిన ప్రపంచమని భావిస్తే అతను నీటిలో కూడా నేలపై నడిచినట్లే నడవ గలడు.

ప్రకృతి పరిసరాలతో మిళితమయ్యే ఈ విధానం మానవులంతా తమ జీవితంలో 50% వరకు అవలంబిస్తున్నారు. ఇందు లో ఎక్కడా ఎలాంటి వైముఖ్యాన్ని చూపరు. మిగిలిన 50 శాతం జీవితంలో దాన్ని విడనాడారు. మనిషి జీవితపు ద్వితీయార్థాన్ని కూడా తన జీవితపు ప్రథమార్థంలో ఆచరణాత్మకంగా అవలంబించిన విధానాన్నే అవలంబించాలనేదే ఇస్లాం ఇచ్చేటటువంటి విశ్వజనీనమైన సందేశం..

మనిషి జీవితానికి రెండు రూపాలున్నాయి. ఒకటి భౌతిక రూపం మరొకటి నైతిక రూపం. మనిషి తన భౌతిక జీవితంలో కూడా ఇతర వస్తువులు సంపూర్ణమైన విధేయతను చూపే మాదిరిగా ,అతనూ అదే

విధేయత చూపుతాడు. కానీ నైతిక విషయానికి వచ్చేసరికి దైవాజ్ఞలను విడిచిపెట్టి తన మనోకాంక్షలను అనుసరిస్తాడు. ఇస్లాం ను ఆచరించడం అంటే దానర్థం మనిషి తన జీవితంలోని ఈ వైరుధ్యాన్ని విడనాడి 100% దైవ విధేయుడిగా మారిపోవాలనేదే.

ఈ భౌతిక ప్రపంచంలో ప్రకృతి సహజ నియమాలను విస్మరిస్తే దాని ఫలితం తక్షణమే కనిపిస్తుంది. కనుక మనిషి భౌతిక నియమాలకు తిలోదకాలు ఇవ్వడు కానీ నైతిక ప్రమాణాల పర్యవసానాలు తక్షణమే ఇక్కడ కానరావు కనుక మనిషి వాటిని విడనాడుతాడు.

ఓ రైతు పంట విత్తును నాటే సమయంలో వ్యవసాయ నియమాలను ఉల్లంఘిస్తే పంట చేతికందే సమయానికి అతను దాని ఫలితాలను అనుభవించలేడు. అలాగే ప్రస్తుత ప్రపంచంలో ఎవరైతే నైతిక నియమాలను ఉల్లంఘిస్తారో పరలోక దినాన వారు అపహాస్యం పాలవటమే కాక అనర్హులుగా కూడాను ప్రకటించబడతారు.

## 2. విశ్వ వాస్తవికత

ఆర్థర్ కౌన్సిలర్ ఆల్బర్ట్ ఐన్స్టీన్ చెప్పిన ఓ సూక్తిని ఉటంకించారు:

సైన్స్ పరిశోధనలో అత్యంత శక్తివంతమైన స్ఫూర్తిదాయకమైన విషయం ఏదైనా ఉంటే అది విశ్వ వాస్తవికతత్వమే. ఓ సమకాలీన శాస్త్రవేత్త కూడా సరైన విషయాన్ని చెప్పాడు. మనం జీవించే ఈ భౌతిక ప్రపంచంలో నిశితమైన వైజ్ఞానిక పరిశోధన చేసేవాడు ఎవడంటే అతను లోతైన మతపరమైన వ్యక్తి అయి ఉంటాడు. (టైమ్స్ ఆఫ్ ఇండియా, అక్టోబర్ 5 1980).

I maintain that cosmic religiousness is the strongest and most noble driving force of scientific research. a contemporary has said not unwritely that the serious research scholar in our generally materialistic age is the only deeply religious human being.
(Einstein as quoted by koestler in Janus).

ప్రస్తావిత వాక్యం లో మతపరమైనది అంటే కనిపించని వాస్తవాలను నమ్మడం. ఓ శాస్త్రవేత్త తన అన్వేషణను ప్రారంభించినప్పుడు, ఆ సమయంలో అతనికి మార్గదర్శకంగా మారేది ఈ విశ్వంలో ఐక్యత మరియు వాస్తవికతలు దాగి ఉన్నాయనే నమ్మకమే అతనికి ఆధారమవుతుంది. ఈ నమ్మకమే అతనికి లేకపోతే అతను అన్వేషణలో తన పట్టుదలను కోల్పోతాడు.

వాస్తవంగా ఓ శాస్త్రవేత్తలో, ఓ మతపరమైన వ్యక్తి లో ఎలాంటి తేడా లేదు. మతపరమైన మనిషి కొన్ని ఆచరణలు పాటిస్తాడు. ఆయా ఆచరణల ప్రధాన ఉద్దేశం తన దైవాన్ని ప్రసన్నం చేసుకోవడమో లేక పరలోక ప్రపంచంలో దాని బహుమానాలను పొందడమో అయి ఉంటుంది. మతపరమైన వ్యక్తి దైవాన్ని చూడలేడు కానీ పారలౌకిక ప్రపంచాన్ని చూస్తాడు. అత్యంత శ్రద్ధగా తన కార్యాల్లో నిమగ్నమై ఉంటాడు. ఈ నిమగ్నత కు కారణం అగోచరమైన విషయాలపై అతనికి పూర్తి విశ్వాసం ఉంటుంది కాబట్టి. సరిగ్గా ఇదే పరిస్థితి ఒక శాస్త్రవేత్తది కూడా. అతను జీవితమంతా ఓ వాస్తవాన్ని అన్వేషిస్తుంటాడు. అయితే ఈ వాస్తవం తనకు తెలియని ప్రపంచంలో దాగి ఉంటుంది. అయినప్పటికీ శాస్త్రవేత్త ముందస్తుగానే, తాను ఏదైతే కోరుకుంటున్నాడో అది తనకు తెలియని ప్రపంచంలో దాగి ఉందనీ, అయితే ఇప్పటివరకు

అది తనకి తెలియ రాలేదని గట్టిగా నమ్ముతాడు.

మతం అంటే విశ్వ వాస్తవికతను అర్థం చేసుకోవడమే. ఆ వాస్తవం సాధారణంగా మన కళ్ళకు కనపడనిదై ఉంటుంది. శాస్త్రీయ పరిశోధన యొక్క స్వభావం కూడా దాని అసలు వాస్తవికత పై ఆధారపడి ఉంటుంది. ఈ ప్రపంచంలో ఒక శాస్త్రవేత్త కూడా సరిగ్గా అదే స్థానంలో నిలిచాడు ఎక్కడైతే మతపరమైన వ్యక్తి నిలబడి ఉన్నాడో. ఈ ప్రపంచంలో ఉన్న వాస్తవాలన్నీ దాగి ఉన్న వాస్తవాలే. అందువల్ల కనపడని వాస్తవాన్ని విశ్వసించే వ్యక్తి మరింత గంభీరంగా ఉన్నతమైన పరిశోధనలో నిమగ్నమై ఉంటాడు.

## 3. నిస్సహాయతకు మారు పేరు మానవుడు

బంగ్లాదేశ్ అనేక చిన్న చిన్న దీవుల సమూహం. అక్కడ తరచూ తీవ్రమైన సముద్ర తుఫానులు సంభవిస్తాయి. మానవ జనాభాకు అపారమైన నష్టాన్ని కలిగిస్తాయి. ఇప్పటివరకు ఉన్న రికార్డు ప్రకారం 1976లో ఇక్కడ అత్యంత బలమైన తుఫాను సంభవించింది. అందులో దాదాపు 3 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. అంతేగాక దాని అనేకమైన దుష్ప్రభావాలు కూడా పడ్డాయి.

మే 1985లో ఇక్కడ మరో తుఫాను వచ్చింది గంటకు 150 కిలోమీటర్ల వేగంతో తుఫాను గాలులు దీవుల ప్రాంతాల్లోకి ప్రవేశించాయి. మరోవైపు నాలుగు మీటర్లకు పైగా అలలు ఎగిసిపడడంతో దీవులన్నీ మునిగిపోయాయి దాదాపు ఒక లక్ష మంది అత్యంత నిస్సహాయ స్థితిలో మరణించారు. తుఫాను అలలకు వందలాది

గ్రామాలు తుడుచుకుపోయాయి. ఒక వార్తాపత్రిక విలేకరి తన ప్రత్యక్ష పరిశీలన ను ఈ మాటలలో వివరించాడు.

> Your char..... Looks like it has been bombed relentlessly. Not a single structure save the concrete forest office stands erect. in fact So fierce has been the force of the gale and tidal waves that not only the houses. but even the building materials were washed away leaving behind just mounds.

ఆంగ్ల వార్తాపత్రిక (మార్చి 29 1985) ప్రకృతి ఆగ్రహాన్ని ఎదుర్కొనే మనిషి యొక్క నిస్సహాయతను బహిర్గతం చేసే ఘోరమైన తుఫానుగా దీన్ని వ్యాఖ్యానించింది.

> Murderous cyclones which expose man's helplessness before nature's fury.

ప్రకృతి ప్రమాదాలు జీవిత వాస్తవాలను గుర్తుచేస్తాయి. భగవంతుని అపారమైన శక్తి ముందు మనిషి ఎంత అశక్తుడో తెలియజేస్తాయి. ఈరోజు మనిషిని పట్టుకున్నట్లే రేపు ప్రళయ దినాన కూడా దైవం మనిషిని పట్టుకుంటాడని చాటి చెబుతాయి. ఈ ప్రపంచంలో మనిషి తన నిస్సహాయతను అనుభవించినట్లే, పరలోకపు శాశ్వత ప్రపంచంలో కూడా తన పాపాల పర్యవసాలను అనుభవించడం ఎంత దుర్భరమైన విషయం!

# 4. మానవ అన్వేషణ

ఫిలిప్ జాన్ బేయర్ (Philip John Bayer) అమెరికాలోని ఓ గొప్ప వ్యాపారవేత్త. అతను Quaker state refining company వ్యవస్థాపకుడు. అతనికి ఒకే ఒక మగ సంతానం. అతను కూడా చనిపోయాడు. అతనికి

కూడా ఎలీనా రిచ్చీ అనే ఒకే ఒక కూతురు ఉండేది.

ఎలీనా రిచ్చీకి అపారమైన సంపద ఉంది. కానీ ఆమెకు మనుషులంటే ఎంతో ద్వేషం కనుకనే తను పెళ్లి చేసుకోలేదు జీవితమంతా ఒంటరిగానే ఉండిపోయింది. అక్టోబర్ 14 1968న ఆమె మరణించి నప్పుడు ఆమె వయసు 58 సంవత్సరాలు. మనుషుల పట్ల తనకున్న ద్వేషం కారణంగా తన ఆసక్తి కోసం విచిత్రమైన అలవాట్లను అలవర్చుకుంది. ఉదాహరణకు, ఆమె తరచూ చెప్పులు కొనుక్కునేది. ఒక జత ఒక్కసారి మాత్రమే వాడేది కనుక మరణించిన తర్వాత ఆమె నివాసంలో 1707 జతల చెప్పులు పడి ఉన్నాయి. అలాగే ఆమె ఇంట్లో 1224 పుస్తకాలు దొరికాయి.

అన్నిటికన్నా ఎక్కువగా ఆమెకు కుక్కలు అంటే అమితమైన ఇష్టం. ఆమె కారులోంచి బయటికి వచ్చి వీధి కుక్కలను చూస్తే వెంటనే వాటిని పట్టుకొని తన ఇంటికి తీసుకెళ్ళి ఎంతో ప్రత్యేకంగా పెంచేది. ఈ విధంగా ఆమె వద్ద 150 కుక్కలు గుమ్మిగూడాయి. కుక్కల అంత పెద్ద సమూహానికి తన ఇల్లు సరిపడదని తెలుసుకొని ముందు ఓ పన్నెండు ఎకరాలు ,ఆ తర్వాత ఏకంగా 180 ఎకరాల భూమిని కొనుగోలు చేసి అక్కడ కుక్కలకు ప్రత్యేకమైన సౌకర్యాలు కల్పించి పెంచసాగింది.

ఎలీనా రిచ్చీ తన మరణానికి ముందు ఓ వీలునామా తయారు చేసింది. అందులో నా సంపద అంతా నా పెంపుడు కుక్కలకే అంకితం అని రాసింది. కుక్కలన్నీ ఒక్కొక్కటిగా చనిపోయినప్పుడు ఆ సంపద మొత్తాన్ని అమెరికాలోని అలబామా పశువుల పాఠశాల (School of veterinary science) కు ఇవ్వాలని రాసింది. ఇప్పుడు ఆమె చివరి కుక్క

మాత్రమే మిగిలి ఉంది దాని పేరు మస్కటీర్ (maskiteer). 23 ఏళ్ల ఈ కుక్క చాలా బలహీనమైపోయింది. అది నడిచేటప్పుడు వణుకుతుంది తుమ్మేటప్పుడు నేలపై పడిపోతుంది. అతి త్వరలోనే అది కూడా చనిపోతుంది. ఆ తర్వాత 12 మిలియన్ డాలర్ల ఆ సంపద అంతా జంతువుల పాఠశాల పరమవుతుంది. (టైమ్స్ ఆఫ్ ఇండియా జనవరి 2 1984)

మనిషికి ఆదర్శవంతమైన మనిషి కానరాక పోతే, అతను ఆదర్శమైన సిద్ధాంతాన్ని అన్వేషించాలి. ఒకవేళ ఎలీనా రిచ్చీ (Eleano Ritchy)గనక అటువంటి దృక్పథాన్ని అలవర్చుకుని ఉంటే ఆమె మనిషిని ప్రేమ పూర్వక అంశంగా భావించి ఉండేదే తప్ప ద్వేషపూరిత అంశంగా కాదు.

## 5. మనిషి కర్మల ఫలితం

దివ్యఖురాన్ లోని 46వ అధ్యాయంలో 20వ వాక్యంలో ఈ విధంగా ఉంది:

**తరువాత ఈ ఆ అవిశ్వాసులను అగ్ని ముందుకు తీసుకువచ్చి నిలబెట్టినప్పుడు, వారితో ఇలా అనడం జరుగుతుంది. మీరు మీ వంతు వరాలను మీ ప్రాపంచిక జీవితంలో పొందారు. వాటి ద్వారా ఆనందాన్ని మీరు అక్కడే అనుభవించారు. ఇక ఏ హక్కు అర్హత లేకుండా మీరు భూమిపై ప్రదర్శిస్తూ ఉండిన దురహంకారానికి, మీ అవిధేయతా చేష్టలకు పర్యవసానంగా, ఈరోజు మీకు అవమానకరమైన శిక్ష విధించబడుతుంది.**

ఈ ప్రపంచంలో మనిషికి లభించిన శారీరక శక్తి, సంపద, తెలివితేటలు, పదవీ హెూదాలు ఇతర ప్రాపంచిక వనరులన్నీ దైవం నుండి లభించినవే. అవన్నీ, మనిషి వాటిని తనకోసం ఉపయోగించు కోవాలని ఇవ్వబడతాయి.

ఇక్కడ కర్మలు అంటే మనిషి మానసిక కర్మలని అర్థం వాటిలో రెండు రకాలు ఉన్నాయి. ఒక దాన్ని ఈ వాక్యంలో కిబ్ర్ ,ఫిస్? అని చెప్పడం జరిగింది . అంటే గర్వం తలబిరుసుతనం అని అర్థం. రెండవ ఆచరణ దానికి వ్యతిరేకమైనది అదే వినయ వినమ్రత, కృతజ్ఞతా భావాలు. మనిషి ఆయా వరాలు, వనరులను పొంది అహంభావంలో మునిగితేలితే, అధికారాన్ని పొంది వాటి దుర్వినియోగానికి పాల్పడితే, కీర్తి ప్రతిష్టలు, నాయకత్వాన్ని పొందేందుకు మార్గాలుగా వాడుకుంటే, అతను తనకు లభించిన అవకాశాలన్నిటినీ దుర్వినియోగం చేసుకున్నట్లే. మనిషికి ఇవ్వబడిన ఆచరణా వ్యవధిని అతను ఈ ప్రపంచంలోనే చేజార్చుకున్నాడు కనుక ఇక పరలోకంలో అలాంటి వారికి వినాశనం తప్ప మరేమీ లభించదు.

ఇక రెండవ వ్యక్తి విషయానికొస్తే, అతనికి లభించిన జీవన వనరులను దైవిక అప్పగింతలుగా భావించి, తన నిస్సహాయతను అంగీకరించి, వాటిని భగవంతుని బహుమతులుగా భావించి దైవానికి కృతజ్ఞతలు అర్పించుకున్నాడు. తనకు లభించిన ఆయా వనరులను వరాలను తన స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించకుండా దేవుని మార్గంలో ఉపయోగించుకున్నాడు. ఈ విధమైన ఆచరణ ద్వారా తనకోసం ముందస్తుగానే పారలౌకిక సామగ్రిని సమకూర్చుకున్నాడు.

తన ప్రాపంచిక ఆచరణ ద్వారా పరలోకాన్ని సంపాదించుకున్నాడు. అలాంటి వ్యక్తి మరణం తర్వాత తన ఉత్తమమైన ఫలితాన్ని పొందుతాడు. తన సంపాదనకు బదులుగా శాశ్వతమైన స్వర్గ వనాల రూపంలో అతని ప్రతిఫలం ఇవ్వబడుతుంది. ప్రస్తుత ప్రపంచంలో ప్రతి మనిషికి సమానమైన అవకాశాలు ఇవ్వబడ్డాయి. అయితే ఆ అవకాశాల ద్వారా కొందరు ఐహికమైన సంపదను పొందుతుంటే, మరికొందరు పరలోక ప్రతిఫలాలను పొందుతున్నారు.

# 6. నేరంలోనూ నిజాయితి

దేవి సింగ్ ఓ పేరు మోసిన బందిపోటు దొంగ. అతను జనవరి 1984 లో పోలీసుల ఎన్కౌంటర్లో మరణించాడు. సెవ్రా గ్రామంలో శ్రీమతి అమృత్ ప్రియతమ్ ఈ దొంగతో అకస్మాత్తుగా ములాఖాత్ అయింది. ఈ సందర్భంగా ఇద్దరి మధ్య జరిగిన సంభాషణకు సంబంధించిన ఆసక్తికరమైన కథనం హిందుస్థాన్ టైమ్స్ ,జనవరి 22 1984లో ప్రచురితమైంది.

దేవి సింగ్ చెప్పిన మాటలివి:నేను ఇప్పటివరకూ దాదాపు ఓ 100 దోపిడీ దొంగతనాల కు పాల్పడ్డాను అయితే మేము బందిపోటు దొంగలం ఎంత మాత్రం కాము. మేము ప్రభుత్వ తిరుగుబాటుదారులం. మేము ఆస్తులు దోచుకుంటాం కానీ ఇప్పటివరకు ఏ యువతి మానాన్ని దోచలేదు. మాకు ఓ కఠినమైన ప్రవర్తనా నియమావళి ఉంది. మా మనుషుల్లో ఎవరైనా దాన్ని వ్యతిరేకిస్తే మేము వెంటనే అతన్ని కాల్చి చంపేస్తాం.

అమృత్ ప్రియతమ్ అతనితో : దేవి సింగ్ జి! మీ గ్యాంగ్ లో మొత్తం ఎంతమంది ఉన్నారో చెప్పండి. దానికి దేవి సింగ్, ఏడుగురు పురుషులు ఎనిమిదవ వ్యక్తి దేవుడు అన్నాడు.

seven men and the eight God

చూడడానికి ఈ వాక్యం కొద్దిపాటి తేడాలతో దివ్య ఖురాన్ లోని ఓ ఆయతులా కనిపిస్తుంది. మీలో ఐదు మంది ఎక్కడ ఉంటారో అక్కడ, ఆరవ వ్యక్తి దేవుడు ఉంటాడు (58వ అధ్యాయం). అని చెప్పే ఖురాన్ లో వచ్చిన వాక్యంలోని వివరణ లాగే కనిపిస్తుంది. అయితే సహజంగా రెండిటి మధ్య భావ సారూప్యత ఉన్నప్పటికీ రెండూ ఒకటైతే కాదు.

అయితే ఆ దొంగ ఏ కోణంలో ఈ విషయాన్ని ప్రస్తావించాడనేది స్వయంగా ఆ ఇంటర్వ్యూలోనే దాని వివరణ ఉంది. అతను చెప్పింది ఏమిటంటే దోపిడీ ద్వారా మాకు లభించిన వాటిని మా గ్రూపులో పంచుకుంటామనీ,ఉదాహరణకు నా గ్యాంగ్ లో ఏడుగురు వ్యక్తులు ఉన్నారు కాబట్టి మేము దోపిడీలో 8 భాగాలను చేస్తాము ఏడు భాగాలు మా కోసం, ఎనిమిదవ భాగం దేవుని కోసం. దేవునికి చెందాల్సిన భాగాన్ని పేదవాడికి ఇచ్చేస్తాం. ఆదాయంలోని ఓ భాగం మతం పేరిట దేవునికి అర్పించడమనేది దోపిడీదారుల విధానం.

దివ్యఖురాన్ ప్రకటించే దేవుడు మనుషులలో దైవ భీతిని పురి గొలుపుతాడు. ఈ దోపిడీ దారుల దేవుడు నిర్భీతిని పెంపొందుతాడు. మనిషి ఏ పాపం చేయకుండా నిరోధించడానికి దేవుడున్నాడు కానీ దొంగలు అతని భాగాన్ని తీసి అతన్ని తమ దోపిడీకి కాపలాదారునిగా

చేసుకొన్నారు. అంటే ఆ ఏడుగురి గ్యాంగ్ కలిసి దోపిడీ చేస్తున్నప్పుడు దేవుడు ఎనిమిదవ వ్యక్తిగా వారిని కాపలా కాసేందుకు ఉంటాడన్న మాట.

# 7. దౌర్భాగ్యులు ఎవరు?

ఫ్రాన్స్ లో జ్యోతిష్యం వేగంగా వ్యాప్తి చెందుతుంది. 1984లో మాంత్రికులు జ్యోతిష్యులను ఆశ్రయించిన ఫ్రాన్స్ పౌరుల సంఖ్య సుమారు 8 మిలియన్లని అంచనా వేయడం జరిగింది. అంటే ఫ్రాన్స్ లోని ప్రతి నలుగురిలో ఒకడు అని చెప్పవచ్చు.

ఫ్రాన్స్ లో జ్యోతిష్యం, భవిష్యవాణి సర్వ సాధారణ వ్యాపారాలుగా మారాయి. ఇన్కమ్ ట్యాక్స్ డిపార్ట్మెంట్ ప్రకారం 50 వేల మంది క్రమం తప్పకుండా టాక్స్ డిపార్ట్మెంట్లో నమోదు చేయబడుతున్నారు. ఈ సంఖ్య ఫ్రాన్స్ లోని పూజారులు వైద్యుల సంఖ్య కంటే ఎక్కువగా ఉంది. వీరి ఆదాయం సంవత్సరానికి 500 మిలియన్ల నుండి 600 మిలియన్ డాలర్లు వరకు ఉంటుందంటే నమ్మశక్యం కాదేమో!

AFP పారిస్ నుండి నివేదించిన వార్తలో ఈ విధంగా ఉంది.

With the deepening economic recession, more and more people are turning to the occult for relief for the physical and psychological elements.

తీవ్రమైన ఆర్థిక సంక్షోభం కారణంగా ఎక్కువ మంది ప్రజలు తమ శారీరక మానసిక రుగ్మతలకు చికిత్స కోసం జ్యోతిష్యులను ఆశ్రయిస్తున్నారు. (టైమ్స్ ఆఫ్ ఇండియా, మార్చ్ 5 1985)

ప్రాపంచిక భౌతిక సాధనాలు మనిషిని సంతృప్తి పరచలేవు అనే విషయం పదేపదే మనిషికి వస్తుంది.తెలిసిన కారణాలవల్ల నిరాశ చెందినప్పుడు మనిషి తెలియని కారణాల వైపు పరిగెత్తుతాడు. అయితే ఆ తెలియని కారణాల అన్వేషణలో మనిషి మరో మనిషి సహాయాన్ని అర్థించడం అతని అజ్ఞానానికి ఆనవాలు అంటే అతిశయోక్తి కాదు . తనకు సహాయం చేసే శక్తి లేని సాధనాన్ని నమ్ముకోవడం అతని అవివేకతకు నిదర్శనమే మరి.

మనిషికి ఒకే ఒక్క దేవుని సహాయం తప్ప ఇతర ఏ సహాయాలు తోడ్పాటునందించలేవు. మనిషి దైవం వైపు మొగ్గు చూపాలనే, భౌతిక సాధనాల కొరత ఏర్పడుతుంది. కానీ ఆ భౌతిక సాధనాల కొరత అతన్ని మరొక అసహాయుడిని ఆశ్రయించేలా చేస్తుంది. వాస్తవాన్ని కనుగొన్న తరువాత మనిషి తిరిగి దాన్ని చేజార్చుకోవడం అంటే అతని దౌర్భాగ్యానికి దైన్యమైన స్థితికాక మరేమిటి?

# 8. దేవుని కారుణ్యం అనన్యమైనది

ఓ బాబు తన చిట్టి చేతులతో తల్లిపై చేయి చేసుకున్నాడు. తల్లి వెంటనే అతన్ని ఎత్తుకొని తన హృదయానికి హత్తుకుంది. అంటే దాని అర్థం ఏమిటి? తనపై చేయి చేసుకున్న వ్యవహారాన్ని తల్లి ప్రేమ వ్యవహారంగా మార్చేసింది. ఆమె అతని అసభ్యమైన ప్రవర్తనని సభ్యంగా మార్చింది. ఒక శిక్షార్హమైన విషయాన్ని బహుమానప్రదంగా మలిచింది. సాధారణంగా ప్రతి ఇంటిలో జరిగే ఇలాంటి విషయాలు దేవుని అద్భుతమైన గుణ గణాల ప్రతీకలని అనడం లో సందేహం లేదు.

అది తల్లి ప్రవర్తనా విధానం లో చూపబడింది. దైవం తన అద్భుతమైన కరుణాకటాక్షాలను ఈ ప్రపంచంలో ఎలా పరివ్యాప్తపరిచాడో చెప్పేందుకు మచ్చుక ఇది. తల్లి కనబరిచే ఈ విచిత్రమైన వాత్సల్యం తల్లి సృష్టించినది కాదు, దైవం సృష్టించినది. మరి ఈ లక్షణం దాన్ని సృష్టించిన వానిలో పరిపూర్ణ స్థాయిలో ఉంటుందనటంలో అతిశయోక్తి ఏముంది .

మనిషి అగోచరమైన వాస్తవాలను కానలేడు. కనుకనే ఇహలోక జీవితంలో తాను రకరకాల నష్టాలను చవిచూడాల్సి వస్తుంది. ఆపై అతని సంకల్ప శక్తి కూడా బలహీనతలకు అతీతం కాదు కాబట్టి అతను మిడిమిడి అభిరుచులకు పొంగిపోయి, అతి పెద్ద తప్పిదాలు చేస్తుంటాడు. మనిషి వనరులు పరిమితమైనవి కనుక బాహ్య కారకాలను అధిగమించలేక పోతాడు. ఇలాంటి విషయాలు ప్రపంచంలో మానవ జీవితాన్ని దుర్భరంగా మార్చేశాయి. కోటల్లో నివసించే వాడు, గుడిసెలో జీవనం సాగించే వాడు ,భూమిపై నడిచే ప్రతి వ్యక్తీ తాను అనుకున్నది సాధించలేకపోయాననే అసంతృప్తికి గురవుతున్నాడు. ఇక్కడ ప్రతి మనిషి ఎంత దేహదారుఢ్యాన్ని కలిగి ఉన్నా, తన ముఖారవిందంతో ఎంతో నవ్వుతూ కనిపించినప్పటికీ అతను లోలోపల ఎంతో కుమిలిపోతున్నాడు.

మరి ఈ విషాదాన్ని ఉత్సాహంగా, ఆనందభరితంగా మార్చ లేమా? మన అపజయాలే విజయాలుగా మారే దిశ గా జీవిత గమ్యాన్ని చేరుకొని మనం చేసే తప్పిదాలను బహుమానాలుగా మార్చుకోవడం మన వల్ల కాదా??

తల్లి జీవితంలో దేవుని గుణాల ఆ ప్రతిబింబం ఏదైతే కనపడుతుందో అదే ఈ ప్రశ్నకు సానుకూలమైన సమాధానం కాగలుగుతుంది. ఒక తల్లి తన బిడ్డపై అతి సాధారణంగా చూపించే ప్రేమ పూర్వక వైఖరిని దేవుడు తన దాసుల పై అత్యున్నతమైన స్థాయిలో చూపించగలడు. భగవంతుడు ఈ ప్రపంచంలో తల్లి రూపంలో పెట్టిన ప్రేమ పూర్వకమైన వైఖరి కారణంగానే తాను అడిగే వ్యక్తికి "లేదు" అన్న విషయం నుండి "అవును" అన్న స్థాయికి చేర్చి, అద్భుతమైన బహుమానాలు కూడా ప్రసాదిస్తాడు. అయితే ఇలాంటి బహుమాన ప్రదానాలు దైవానికి తన "తల్లి" స్థానం ఇచ్చి అతని "తనయుడి"గా మారిపోయిన ధన్యజీవి కే లభిస్తాయి.

# 9. వేడుకోలు వృధా కాదు

దైవం సర్వశక్తిమంతుడు, మనిషి కేవలం నిమిత్తమాత్రుడు. దైవం ఎక్కువ ఆధిపత్య శక్తి గలవాడా? లేదా మనిషి ఎక్కువ ఆధిపత్యం గలవాడా అనేది కాదు అసలు విషయం. ఆధిపత్యపు అధికారాలు దేవునిలో ఉన్నాయా లేక మానవునిలో ఉన్నాయా అనేదే చూడాల్సింది.సర్వాధికారాలు ఆ దైవానికే చెందుతాయి. అద్వితీయమైన ఆ దైవం ముందు మానవుడు బహు అశక్తుడు.

మనిషికి వాస్తవంగా ఎలాంటి అధికారిక శక్తులు లభించనటువంటి ఈ సృజన దేనికి అని ఎవరైనా అనొచ్చు. అసలు మనిషికి తనపై తనకు అధికారం లేకుండా, తాను నివసించే పరిసరాలపై తన పట్టు లేకుండా,అంత నిస్సహాయునిగా సృష్టించడమే దేనికని తన అభ్యంతరం తెలపవచ్చు.

మనిషి నిస్సహాయతకు ఆసరా అయ్యే సహాయక సాధనమే ఈ ప్రశ్నకు సరైన సమాధానం అవుతుంది. అతని నిస్సహాయతను సహాయంగా మార్చి వేసే సాధనమే ఈ ప్రశ్నకు సరైన సమాధానం కాగలదు. అంటే మనిషి నిస్సహాయత దానంతట అదే అతని అసహాయతను పూడ్చేదై ఉండాలి.

ఈ ప్రశ్నకు సమాధానం దివ్య ఖురాన్‌లో ప్రవక్త ప్రబోధనలలో మనకు వివరనాత్మకంగా లభిస్తుంది. అడిగినవానికి ఇచ్చేందుకు ఆ దైవ కారుణ్యం అనుక్షణం నిరీక్షణలో ఉంది. మనిషి వాస్తవంగా దైవాన్ని అర్థించేవాడై ఉంటే, తప్పకుండా పొందే వాడు కూడా కాగలడు. మనిషికి తనపై తనకు అధికారం లేనప్పుడు మరొకరు ఇచ్చినప్పుడే దాన్ని పొందగలడు. కనుక దేవుడు అతనికి దాన్ని తన తరపు నుండి ఇచ్చి వేశాడు. దైవాన్ని వేడుకోవడంలోనే అతని స్వీకృతి దాగి ఉందనే సత్యం దానికి సజీవ తార్కాణం.

హదీసులో ఇదే విషయాన్ని ఈ పదాలలో చెప్పడం జరిగింది. ''నిజానికి దాసుడు తన దైవాన్ని వేడుకుంటే అతని వేడుకోలు ఎప్పటికీ వృథా కాదు''. గురువైన ఏసు క్రీస్తు ఇదే విషయాన్ని ఈ విధంగా ఉచ్చరించారు.

మీరు అడిగితే ఇవ్వబడుతుంది, అన్వేషిస్తే పొందుతారు, దేవుని తలుపు తడితే అది మీ కొరకు తెరవబడుతుంది. ఎందుకంటే ఎవరైతే అడుగుతాడో అతనికి ఇవ్వబడుతుంది. ఎవరైతే కోరుకుంటాడో అతను పొందుతాడు. దేవుని తలుపు తడితే అతని కోసం తెరవబడుతుంది. మీలో ఏ వ్యక్తి అయినా తన కొడుకు అతన్ని రొట్టె అడిగితే రాయి

ఇవ్వగలడా, అతన్ని చేపని అడిగితే సర్పాన్ని ఇవ్వగలడా. మీరు పాపాత్ములై కూడా తమ పిల్లలకు మంచి వస్తువులు ఇవ్వడాన్ని ఇష్టపడినప్పుడు, ఆకాశం పైన ఉన్న మీ తండ్రి తనని అర్థించే వారికి అనన్యమైన వస్తువులను ఎందుకు అందివ్వలేడు.(మత్తయి:7:11)

# 10. విశ్వ వ్యవస్థ

ఎమర్సన్ సూక్తి ప్రకారం:"అందరూ ప్రతి ఒక్కరి కోసం, ప్రతి ఒక్కరూ అందరి కోసం" అనే ఈ నియమాన్ని ప్రకృతి అనుసరిస్తుంది.

Nature works on a method of 'all for each, and each for all'

ఈ ఒక్క వాక్యంలో విశ్వ వ్యవస్థకు సంబంధించిన సమగ్రమైన వివరణ ఉంది. విశ్వంలో లెక్కలేనన్ని వస్తువులు ఉన్నాయి. అయినప్పటికీ వాటి పనితీరు ఎంతో నియమబద్ధంగా ఉంటుంది. వాటిలోని ప్రతిదీ ఇతర వస్తువులతో సంపూర్ణంగా సమన్వయం చెందే విధంగా పనిచేస్తుంది. అదేవిధంగా అన్నీ పరస్పరం సంపూర్ణమైన సామరస్యపు వాతావరణాన్ని కలిగి ఉండే విధంగా పనిచేస్తాయి.

ఇది దైవం ఈ ప్రపంచంలో ఏర్పాటుచేసిన ఒక ఆదర్శ నమూనా వంటిది. మనిషి కూడా ఇదే విధమైన ఆదర్శ విధానాన్నే అవలంబించాలి. మానవ సమాజ వ్యవస్థ కూడా ఎలా ఉండాలంటే,ప్రతి వ్యక్తి ఇతరులకు ప్రయోజనం చేకూర్చే విధంగా జీవించాలి. మొత్తం మానవాళి కార్యరంగ విధి విధానాలు, వారి కార్యాచరణ వ్యక్తిగత అభివృద్ధి, వ్యక్తిగత విజయానికి సోపానంగా మారాలి.మొత్తానికి వ్యక్తి సమాజానికి అనుకూలంగా ఉండాలి. సమాజం వ్యక్తికి అనుకూలంగా ఉండాలి.

విశ్వం రూపంలో దేవుడు ప్రతి రోజూ ప్రజలు ఎలా ఉండాలో, ఎలా ఉండకూడదో సూచించే జీవన నమూనాను ఏర్పాటు చేశాడు. ఏ వ్యక్తి దైవ సన్నిధిలో స్వీకృతి పొందగలడో, ఎవరు దైవ దర్బారులో అనర్హుడిగా ప్రకటించబడతాడో వాటి నమూనాలను కూడా ఈ ప్రపంచంలోనే ఏర్పాటు చేశాడు.

ఉదాహరణకు విశ్వం వృక్షం యొక్క దృష్టాంతాన్ని తీసుకోండి: విశ్వంలో గాలి, నీరు, ఆకర్షణ, వేడి ఉష్ణోగ్రత మొదలైనవన్నీ ఉన్నాయి. ఇవ్వన్నీ ఓ వృక్షం ఎదిగేందుకు దోహదపడే విషయాలకు అనుగుణమైనవే. అతి చిన్న సూక్ష్మ జీవి నుండి అతి పెద్ద సూర్య గ్రహం వరకు విశ్వంలోని వస్తువులన్నీ ఒక వృక్షం కోసం వడ్డించిన విస్తరి వంటివే. వృక్షానికి సహజసిద్ధమైన విధంగా ఏమేమి కావాలో అవన్నీ దానికి లభిస్తున్నాయి.

మరోవైపు వృక్షపు వ్యవహారాన్ని పరిశీలిస్తే, ఓ చెట్టు ఈ ప్రపంచంలోని ఏ వస్తువుతోనూ వైరుధ్యానికి గురి కాకుండా అభివృద్ధి పథంలో తన ప్రయాణాన్ని కొనసాగిస్తుంది. దాని మోడు, ఆకు, సౌకుమార్యపు పువ్వులు ఫలాదులన్నీ ఈ ప్రపంచానికి ప్రయోజనకరంగా మారుతాయి. అంతేగాక కార్బన్ పీల్చుకోవడం ఆక్సిజన్ విడుదల చేయడం, ఇవన్నీ బాహ్య ప్రపంచానికి అనుగుణంగానే జరుగుతాయి. విశ్వానికి విశ్వవ్యవస్థ కు మధ్య ఎంత సమన్వయం ఉందో వ్యక్తికి సమూహానికి మధ్య అంతే సామరస్య పూర్వకమైన వాతావరణం ఉండాలి. అదే గనక లేకపోతే మనిషి తన మార్గంలో ఎలాంటి విజయాన్ని సాధించ లేడు.

# 11. మనస్సాక్షికి వ్యతిరేకంగా

ప్రముఖ బ్రిటిష్ చరిత్రకారుడు ఆర్నాల్డ్ టైన్బీ (1889-1975) తన జీవిత చరమాంకంలో ఓసారి ఇలా అన్నాడు.

యూదులు పాలస్తీనా తమ చరిత్రాత్మక మాతృభూమి అనే హక్కును ప్రకటించడం, రెడ్ ఇండియన్ తెగలు కెనడా తిరిగి రావాలని డిమాండ్ చేయడం లాంటిదే... యూదులు నాజీల దురాగతాలపై లెక్కలేనన్ని పుస్తకాలు రాశారు. కానీ స్వయంగా యూదులు పాలస్తీనా అరబ్బుల పట్ల, నాజీల మాదిరిగా అత్యంత అమానుషంగా ప్రవర్తిస్తున్నారని అతను మండి పడ్డాడు.

టైన్బీ ఈ విషయాన్ని కెనడాలో ప్రకటించారు. ఆ సమయంలో కెనడాలో ఇజ్రాయిల్ ప్రభుత్వ రాయబారి మిస్టర్ హర్జుక్ ఉన్నాడు. ఆయన బ్రిటిష్ చరిత్రకారుడిని ఈ విషయమై తన తో చర్చించడానికి రమ్మని ఆహ్వానించాడు. దానికి టైన్బీ అంగీకరించాడు. ఆ తర్వాత మాంట్రియల్ లోని మెక్గిల్ విశ్వవిద్యాలయంలోని ఓ వేడుకలో ఇద్దరూ సమావేశమయ్యారు. Mr Hurrug అన్నాడు: జర్మనీ నాజీలు లక్షలాది యూదులను చంపారు. దాంతో పోలిస్తే పాలస్తీనాలో నిర్వాసితులైన అరబ్బుల సంఖ్య అతి తక్కువ. మరి ఈ రెండూ ఒకటేనని మీరు ఎలా చెప్పారు? ఆర్నాల్డ్ టైన్బీ దానికి స్పందిస్తూ, నాజీలు, ఇజ్రాయిలీల దురాగతాలు ఒకేలా ఉన్నాయని నేను చెప్పినప్పుడు, నేరం యొక్క స్వభావాన్ని ప్రస్తావించానే తప్ప నేర సంఖ్యను ఎంత మాత్రం కాదు. ఒక వ్యక్తి 100% కన్నా చెడ్డవాడు కాలేడు. హంతకుడు కావడానికి ఒక

వ్యక్తిని చంపితే చాలు.. మీరు నా మాటను విని ఎందుకు అంత కంగారు పడుతున్నారో నాకర్థం కావడం లేదు. మీ మనస్సాక్షి ఏం చెబుతుందో అదే విషయాన్ని నేనూ చెప్పాను.

ఒక వ్యక్తి సత్యాన్ని తిరస్కరించినప్పుడు, ముందు తనను తాను తిరస్కరించుకుంటాడు. సత్యం ప్రతి వ్యక్తి మనస్సాక్షి కి మారుపేరు. కానీ మనిషి దాన్ని అంగీకరించేందుకు అతని అహం అడ్డొస్తుంది. తన మాటలను సమర్థించుకోవడానికి తన మనస్సాక్షికి వ్యతిరేకమైన, వాస్తవానికి అతీతమైన విషయాలు మాట్లాడుతుంటాడు.

మనిషి తన మనస్సాక్షిని అంగీకరించకపోవడం అతని అతిపెద్ద దౌర్భాగ్యం. వివక్ష, విద్వేషం, అహంకారాలకు దాసోహమై తన మనస్సాక్షిని సైతం లెక్కచేయకుండా దుర్మార్గాన నడవడం అతని దురదృష్టానికి సంకేతం కాక పోతే మరేమిటి... తనను తాను తిరస్కరించడం, తన చేతులారా వినాశనం కోరుకోవడమంటే ఇదే . తానే నేరస్తుడినని స్వయంగా అంగీకరించడ మంటే ఇదేనేమో..

ఎంతటి దౌర్భాగ్యకరమైన విషయం ఇది... మనిషిలో నిర్లిప్తతా ఉదాసీనతలు పెరిగిపోతే తన దౌర్భాగ్యాన్నే మహాభాగ్యంగా భావిస్తాడు. తన స్వయాన్ని నాశనం చేసుకుంటూ తానే విజేతననీ విర్రవీగుతుంటాడు....

# 12. కొండచిలువ సైతం

కొండచిలువ పదం వినగానే ఓ ప్రమాదకరమైన క్రూర జంతువు చిత్రం గుర్తుకు వస్తుంది. కొండచిలువల్లో పలు రకాలున్నాయి. భారతదేశంలోని వన్య ప్రాణుల్లో కనిపించే ఈ భయానకమైన పాము జాతిని జంతు శాస్త్రవేత్తలు పైథాన్ మొలురస్ (python molurus) అని పిలుస్తారు. ఇది 20 అడుగుల పొడవు, 200 పౌండ్ల బరువు ఉంటుంది దాని పొడవు పూర్తయ్యేసరికి.

అయితే ఇతర వన్య మృగాల మాదిరిగా కొండచిలువ ప్రమాదకరమైన జంతువేమీ కాదు. అది మనిషి పై నైనా ఏదైనా జంతువు పైనయినా కేవలం రెండు సందర్భాల్లో మాత్రమే దాడి చేస్తుంది. ఆకలిగా ఉన్నప్పుడు లేదా, దాని కి హాని చేసినప్పుడు. సాధారణ పరిస్థితుల్లో అది ఎలాంటి హాని చేయని, చలనం లేని జంతువు లా పడి ఉంటుంది. ఓ జంతు శాస్త్రవేత్త కొండ చిలువపై సుదీర్ఘమైన అధ్యయనం తర్వాత ఈ విధంగా రాశాడు:

> A python however large it may be, is nervous by nature and like all other snakes will never attack deliberately nor will it become aggressive unless provoked.it returns by hising are disappears if encountered in the wild but doesn't stand and fight as on might imagine .

కొండచిలువ ఎంత పెద్దదైనా, స్వతహాగా భయానకంగా ఉంటుంది అది ఇతర పాము జాతుల మాదిరిగానే ఉద్దేశపూర్వకంగా ఎప్పుడూ దాడి చేయదు. లేదా రెచ్చగొట్టే వరకు హానికరంగా మారదు.

అడవిలో అది ఎదురైనప్పుడు వింత శబ్దాలు చేస్తూ భయపెడుతుంది లేదా అదృశ్యమైపోతుంది. అంతే తప్ప సాధారణంగా అందరూ ఊహించినట్లుగా అది అమాంతం నిలబడి ఎప్పుడూ పోరాడదు. (హిందుస్థాన్ టైమ్స్ అక్టోబర్ 19 1984)

కొండచిలువలో ఉండే ఈ లక్షణం యాదృచ్ఛికమైనది ఎంత మాత్రం కాదు. ఇది ఈ విశ్వ సృష్టికర్త ప్రణాళిక లోని ఓ భాగమే. కొండచిలువ ప్రకృతి యొక్క నిశ్శబ్ద సందేశానికి నిదర్శనం. అది మనిషికి ఆచరణాత్మకమైన సందేశం ఇస్తుంది :అదేమంటే మీరు కొండచిలువంత బలం పుంజుకున్నప్పటికీ ఎవ్వరినీ హాని చేయకండి. అధికార శక్తి యుక్తులలో మరొకరి ని అధిగమించినప్పటికీ ఇతరులను హింసించకండి.

అత్యంత క్రూర మృగాలైనటువంటి జంతు జాతులు సైతం జాలి చూపుతున్న ఈ ప్రపంచంలో మనిషి మరో మనిషిపై దౌర్జన్యాన్ని చలాయించడం ఎంత దిగ్భ్రాంతి కరమైన విషయం.

# 13. దైవభక్తి

ప్రస్తుత ప్రపంచంలో మనిషి జీవన విధానానికి రెండు కోణాలు ఉన్నాయి. ఒకటి, స్వార్థ జీవితం (self oriented) రెండవది, దైవానికి అంకితమైన జీవితం (God oriented).

ఒక వ్యక్తి స్వార్థపరుడై ఉంటాడు లేక దైవభీతిపరుడైనా అయి ఉంటాడు. స్వీయ కేంద్రికమైన జీవితం, లేక దైవానికి అంకితమైన జీవితమో గడుపుతాడు.తన సొంత మార్గాన నడుస్తాడు లేదా దేవుని

మార్గాన. జీవితానికి ఈ రెండు మార్గాలు తప్ప మరో మూడవ మార్గం లేదు.

స్వీయ కేంద్రిత జీవితం అంటే మనిషి దృష్టి తనపై మాత్రమే కేంద్రీకృతమై ఉంటుంది. కేవలం తనలో తానే జీవిస్తాడు తన వనరులన్నిటినీ తన స్వీయ పరిపూర్ణతకై వెచ్చిస్తాడు. దీన్ని తాత్విక భాషలో స్వీయ కేంద్రీకృత ఆలోచన (self-centred thinking) అంటారు. దీన్ని నైతిక భాషలో స్వార్థం, నిబద్ధతారాహిత్యం, స్వార్థ ప్రయోజనాలు మనోకాంక్షల దాస్యమని అంటారు. అలాంటి వ్యక్తి చూడడానికి మనిషిగా కనిపించినప్పటికీ లోపల మాత్రం పాశవిక లక్షణాలు దాగి ఉంటాయి. అతని జీవితానికీ మృగాల జీవితానికి ఎలాంటి తేడా ఉండదు.

దైవ కేంద్రిత జీవితం అంటే మనిషి దృష్టి కేవలం భగవంతునిపైనే ఉంటుంది. అతను దైవాన్ని గొప్పవాడిగా భావిస్తాడు. ఆ తర్వాత తన స్వయాన్ని ఆ దైవానికి అంకితం చేసి అతని దృష్టిలో అల్పుడైపోతాడు. అతను స్మరిస్తే, దైవాన్నే స్మరిస్తాడు. అతను భయపడితే ఆ దైవానికే భయపడతాడు. అతని దృష్టిలో అన్నీ భగవంతుడే అయిపోతాడు. అతని ఆశలు ఆకాంక్షలన్నీ ఆ దైవానికే అంకితమై పోతాయి. ఒక్క మాటలో చెప్పాలంటే అతని అస్తిత్వమంతా ఆ దైవంలో అంతర్లీనమైపోతుంది.

ఈ రెండవ వ్యక్తి దైవభక్తిపరుడు. అతను విశ్వంలోని సమస్త వ్యవస్థతో పూర్తిగా అనుకూలమైన విధానాన్ని అనుసరించినందున అతన్ని వాస్తవిక వాది అనొచ్చు. ఆ మార్గాన నడిచేవాడే నిజమైన గమ్యాన్ని చేరవేసే సరైన దిశను కనుగొన్నాడు. ఆ గమ్యం తప్ప ఈ ప్రపంచంలో మరో సాఫల్య మార్గం లేదు.

మనిషి తుది మజిలీ దేవుడే. ఇంతకు మించినదేదీ అతని గమ్యం కాజాలదు.

# 14. జీవిత సమస్య

బ్రెజిల్ అట్లాంటిక్ తీరంలో ఉన్న ఒక దక్షిణ అమెరికా దేశం. 11 మిలియన్ల జనాభా గల దేశమిది. వీరిలో ఎక్కువ మంది రోమన్ క్యాథలిక్కులు. బ్రెజిల్ లో 1964 నుండి సైనిక ప్రభుత్వం ఉంది. సైనిక ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించిన ప్రజాస్వామ్య నాయకులలో ప్రముఖ వ్యక్తిత్వం టాంకర్డ్ నేవిస్. మిస్టర్ నేవిస్ 21 ఏళ్ల పాటు కష్టపడి ఎట్టకేలకు దేశ ప్రజలను ప్రభుత్వానికి వ్యతిరేకంగా సంఘటితం పరచడంలో విజయం సాధించాడు. సైనిక అధికారులు దేశంలో సాధారణ ఎన్నికలను నిర్వహించాల్సి వచ్చింది.

1985 జనవరిలో ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో మిస్టర్ నేవిస్ భారీ మెజారిటీతో గెలుపొంది, అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. వార్తాపత్రికలు, రేడియోలు ఆయన విజయోత్సవాలను ఘనంగా జరుపుకున్నాయి. ఒక వ్యక్తి దాదాపు 50 సంవత్సరాల రాజకీయ జీవితానికి పరిపూర్ణ రూపం అని ఒక వార్తాపత్రిక వ్యాఖ్యానించింది.

He is victory capped a political career spanning nearly 50 years

మార్చి 10 1985న మిస్టరీ నేవిస్ ప్రెసిడెన్షియల్ ప్యాలెస్ లో ప్రమాణస్వీకారం చేయవలసి ఉంది. కానీ ఆ రోజుకు కొన్ని గంటలకు ముందు ఆయన తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆయన్ని ఆసుపత్రికి తరలించడం జరిగింది. దేశంలోని అత్యుత్తమ ఆసుపత్రిలో నెల రోజులపాటు నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో ఉన్నాడు. ఆ సమయంలో అతనికి ఏడు ఆపరేషన్లు జరిగాయి కానీ అన్ని ప్రయత్నాలు

విఫలమయ్యాయి. ఏప్రిల్ 21 1985 న మిస్టర్ నేవిస్ కన్నుమూశాడు. అప్పటికి ఆయన వయస్సు 75 ఏళ్లు.

మానవుడు ఎంత ప్రయత్నించినా దాని ఫలితం లభించకపోవడం ఏమిటి? అతని కోసం విజయ కిరీటం సిద్ధమయ్యింది కానీ దాన్ని అలంకరించుకోవడం తనకు సాధ్యం కాలేకపోయింది. తన ప్రయత్నాల ఫలితం వచ్చేసరికి ఏకంగా అతని వినాశపు ద్వారాలే తెరుచుకున్నాయి.

ప్రపంచం కేవలం కార్యక్షేత్రం మాత్రమేననీ, అది సాధించే స్థలం కాదని, తమ కార్యాలకు తగిన ప్రతిఫలం పొందే స్థలం మరొకటి ఉందనే విషయాన్ని ఇలాంటి సంఘటనలు రుజువు చేస్తున్నాయి.

# 15. స్వర్గమే మహదానుగ్రహం

దేవుని స్వర్గం ఎంత స్వచ్ఛమైనదో అంతే అమూల్యమైనది. ఆ అమూల్యమైన ధనము వెచ్చించడానికి ఇష్టపడేటటువంటి ధైర్యవంతులైన వారికే అది దక్కుతుంది. అయితే స్వర్గాన్ని పొందేందుకు మనిషి ఎన్నో క్లిష్టతరమైన దశలను దాటవలసి ఉంటుంది. దాన్నే మానవ భాషలో ప్రకంపన లాంటి పదాన్ని వాడుతారు.

మనిషి శాశ్వతమైనటువంటి స్వర్గాన్ని పొందగోరితే అతను అన్నిటికన్నా ముందు తన హృదయాంతరాళ్ళలో ఆ ప్రకంపనను పుట్టించుకోవాలి. పరమాణువుల సంగ్రహంలో అపారమైన శక్తి దాగి ఉన్నట్లే ప్రతి మనిషిలో ఒక దివ్యమైన శక్తి దాగి ఉంటుంది... ఆ పరమాణువు విస్ఫోటనం చెందినప్పుడే దాని అసలు శక్తి బహిర్గతం అవుతుంది. మనిషి పరిస్థితి ఇంచుమించు ఇంతే.

ఈ ఆజమాయిషీ ప్రపంచంలో మనిషి అసలు పని ఏమిటంటే అతను తనలో దాగి ఉన్న మానవుడిని బహిర్గతం చేయాలంటే, అతని స్వీయ స్వభావంలో ఒక విస్ఫోటనం జరగాలి.

ప్రతి మానవుడు జన్మతః ప్రకృతి సహజ స్వభావంతోనే పుడతాడు కానీ అతని పరిసరాలు, సంప్రదాయాలు, ఆశలు ఆకాంక్షలు ఇతరత్రా కారణాల వల్ల అతని సహజ స్వభావం పై కృత్రిమ తెరలు ఏర్పడి, సహజ స్వభావం క్రమేణా కనుమరుగైపోతుంది. మనిషి ఒక కృత్రిమ చక్రంలో చిక్కుకొని, తద్వారా అదే ఆలోచన చేస్తాడు. దాని కనుగుణంగానే జీవిస్తాడు... ఆ కృతిమ తెరను చీల్చుకొని బయటకు రావడంలోనే మనిషి అభివృద్ధి యొక్క అసలు రహస్యం దాగి ఉంది. మనిషికి తన మానసిక మూసను తెంచి వేయడం నిజానికి ఈ ప్రపంచంలోనే అతి కష్టమైన పని. కానీ అత్యంత కష్టమైన పనిలోనే దేవుడు మానవ సౌభాగ్యానికి సంబంధించిన రహస్యాలన్నిటినీ దాచి పెట్టాడు.

దివ్య ఖురాన్ వాక్యాలలో మనిషి తన విధానాన్ని విడనాడితే అతని జీవన విధానం దేవుని విధానానికి ప్రతీకగా మారుతుంది. అతని దివ్య దృష్టి మేల్కొంటుంది అతను నేరుగా దైవానుగ్రహాలకు అర్హుడవుతాడు. తన అశాశ్వతమైన ప్రపంచం నుండి శాశ్వత ప్రపంచంలోకి ప్రవేశిస్తాడు. అతని దృష్టి దైవదృష్టిగా మారిపోతుంది. అతని నైతికతా భావనలు దేవుని నైతికతా దృక్పథంలో రంగరించిపోతాయి. విత్తులో ఓ పచ్చని పైరును తలపించే వృక్షం దాగి ఉంటుంది కానీ ఆ విత్తు విస్పోటనం చెంది తనను తాను నాశనం

చేసుకోవడానికి సిద్ధపడినప్పుడే ఆ వృక్షం ఉనికిలోకి వస్తుంది. అదే విధంగా ప్రతి వ్యక్తిలో ఓ దివ్య ఆత్మ దాగి ఉంటుంది. అది సుందరమైన స్వర్గధామానికి వారధి అవుతుంది. కానీ ఆ దాగి ఉన్న దివ్య ఆత్మ ఆవిర్భావంలోకి రావాలంటే మనిషి తన జీవితంలో పరివర్తన దిశగా సిద్ధపడాలి. అతని హృదయాంతరాల్లో ఆ ప్రకంపనలు ప్రస్ఫుటమవ్వాలి. తన సౌకర్యాలు స్వార్థ ప్రయోజనాలు తనకు ప్రీతిపాత్రమైన విషయాలన్నిటినీ త్యాగం చేసినప్పుడే అతని కోసం ఆ స్వర్గపు ద్వారాలు తెరుచుకుంటాయి. అయితే ఈ వాస్తవం ప్రతి ఒక్కరికీ అంత త్వరగా ఒంట బట్టదు.

## 4వ భాగం

# దైవ సాక్షాత్కారం

# 1. దైవాన్ని కనుగొనడం

దివ్యఖురాన్ లోని 39 వ అధ్యాయంలో 67వ వచనంలో ఈ విధంగా సెలవియ్యబడింది:

**వారు దైవాన్ని ఏ విధంగా గౌరవించాలో, ఆ విధంగా గౌరవించనే లేదు. (ఆయన శక్తి సామర్థ్యాలు, ఎలాంటివంటే) ప్రళయం నాడు యావత్తు భూమండలం ఆయన పిడికిలి లో ఉంటుంది. ఆకాశాలు ఆయన కుడి చేతిలో చుట్టబడి ఉంటాయి. వారు చేస్తున్న దైవేతరుల అరాధనకు ఆయన అతీతుడు, పరిశుద్ధుడు.**

ఈ అంశానికి సంబంధించి విభిన్న ఉల్లేఖనాలలో విభిన్నమైన పదాలతో ఓ ప్రవచనం ఉంది. ఇమామ్ అహ్మద్ అబ్దుల్లా ఇబ్నె ఉమర్ ఉల్లేఖనాన్ని ఉటంకిస్తూ, దైవ ప్రవక్త మెంబర్ పై జుమర్ సూరా లోని ఈ కింది ఆయతులను పఠించారన్నారు:

దైవ ప్రవక్త తన చేతులను కదిలించసాగారు. ఆయన ముందుకు వెనుకకు ఊగుతున్నారు. "దేవుడు తన ఔన్నత్యాన్ని ప్రకటిస్తాడు-

నేను ఆధిక్యుడినీ, ఔన్నత్యుడినీ, ఈ విశ్వానికి రారాజును, అత్యంత దయగలవాడను సర్వశక్తిమంతుడునూ-ఎక్కడున్నారు ఈ భూలోకపు మారాజులు గర్జిస్తాడు" అంటూ మహా ప్రవక్త (సం) ఎంతగా ఉద్వేగానికి లోనయ్యారంటే, ఆయన మెంబరు పై నుండి కింద పడిపోతారేమో అని అనుకున్నాము.

మనిషి దేవుని వాస్తవాన్ని గ్రహిస్తే అతని పరిస్థితి, పైన పేర్కొన్న

దైవ ప్రవక్త (సం) ప్రవచనం మాదిరిగా మారిపోతుంది. దైవ ప్రవక్త (సం) ఆ సమయంలో దైవాన్ని ఇంద్రియ జ్ఞానంతో చూడలేదు కేవలం సంభావితంగా చూస్తుండి పోయారు. కానీ దేవుని ఔన్నత్యం గొప్పదనాన్ని వివరిస్తూ ఆయన శరీరం కంపన కు గురైంది. చూసేవారికి ఆయన నేలపై కూలబడిపోయారా అన్నట్లు అనిపించింది.

మారిఫత్ అంటే అదే. దైవాన్ని కనుగొనడం అంటే ఈ విశ్వ సృష్టికర్తను కనుగొనడమే. ఆయన అందరికన్నా గొప్పవాడు, సర్వశక్తిమంతుడు. అటువంటి దైవాన్ని పొందడం అంత సులువైన విషయమేమీ కాదు. ఆ దేవుని దివ్యజ్ఞానం మనిషిని ఆవహించినప్పుడు అతని వ్యక్తిత్వాన్ని ఆసాంతం కదలింప చేస్తుంది. మనిషిలో అసాధారణమైన మార్పులకు గురిచేస్తుంది. దేవుని దివ్య దృష్టి ఏర్పడడం అంటే అతన్ని చూడకుండానే ఆ దైవాన్ని గ్రహించగలగడం. దైవం భూమ్యాకాశాల తెరను చీల్చివేసి కనపడక ముందే, అతని కారుణ్య స్వరూపం ముందు కూలబడిపోవడమే.

## 2. దైవ సాక్షాత్కారము

భారతదేశ సుప్రసిద్ధ శాస్త్రవేత్త డాక్టర్ సి.వి రామన్ తో ఎవరో అన్నారట! శాస్త్రవేత్తలు కనుగొన్న విషయాలలో వారి స్వంత ప్రత్యేక విజయాలు ఏమీ లేవనీ, ఈ ఆవిష్కరణలన్నీ ఎక్కువగా యాదృచ్ఛికమైన ఫలితాలేననీ... దానికి సమాధానంగా డాక్టర్ రామన్ ఈ "యాదృచ్ఛికం శాస్త్రవేత్తలకు మాత్రమే జరుగుతుంది" అని బదులిచ్చారు.

అన్వేషణ నిజానికి మనిషి ఏకాగ్రత (concentration of mind)కు

మూలం. ఒక మనిషి తన మనసును ఒక నిర్దిష్టమైన విషయంపై పూర్తిగా కేంద్రీకరించినప్పుడు, అతను ఆ విషయం గురించి ప్రత్యేక అవగాహనను పొందుతాడు. నిద్రలేచినప్పుడల్లా అతని మనసు అందులోనే నిమగ్నమై ఉంటుంది. ఆ విధంగా ఆ విషయం తో అతనికి ఎంతో దగ్గరి సంబంధం ఏర్పడిపోతుంది.

శాస్త్రీయ ఆవిష్కరణలు తరచూ ఈ రకమైన ఏకాగ్రతతో కూడుకున్న ఫలితాలే అయి వుంటాయి. ఒక వ్యక్తి ఏదైనా ఒక దానిపై తనను తాను ఇతోధికంగా లగ్నం చేసుకున్నప్పుడు ఆ విషయం గురించి అతనికి ఒక ప్రత్యేక పరిజ్ఞానం ఏర్పడుతుంది. దానికి సంబంధించిన కాస్తంత సూచనను చూడగానే అతను మొత్తం విషయాన్ని ఇట్టే అవగాహన చేసుకోగలుగుతాడు. అన్వేషణ అనేది చాలా సందర్భాల్లో పాక్షికం నుండి పరిపూర్ణతకు చేరుకునే తదుపరి దశ పేరే . ఇలాంటి అనుభవం ఎల్లప్పుడూ ముందస్తుగానే ఓ అంశంపై అవగాహన ఉన్నవారికే సాధ్యమవుతుంది.

ఈ విషయం శాస్త్రీయ పరిజ్ఞానానికి ఎంత వర్తిస్తుందో, ధార్మిక పరిజ్ఞానానికీ అంతే వర్తిస్తుంది. దైవం కూడా మనిషి కొరకు ఒక అన్వేషణా ఫలితమే. అయితే తనలో భగవంతున్ని చేర్చుకున్న వ్యక్తికే ఈ అన్వేషణా ఫలితం సాధ్యమవుతుంది.

ఒక వ్యక్తి తన మనసును దైవం పై లగ్నం చేసినప్పుడు అతను దేవుడిని దివ్య దృష్టితో చూస్తాడు. అతని చెవులతో వింటాడు .అన్ని విషయాలకూ విముఖుడై దైవం పట్ల ఏకోన్ముఖుడౌతాడు. ఒక వ్యక్తి ఈ విధమైన జీవితాన్ని గడిపినప్పుడు అతనికి పదే పదే దైవసాక్షాత్కారపు

సంఘటనలు పునరావృత్తమవుతుంటాయి. ప్రపంచంలోని విషయాలను గమనిస్తూ, మానవ చరిత్రను అధ్యయనం చేస్తూ, తన స్థితిగతులపై నిత్యం ఆలోచిస్తూ అతని మనసు పదేపదే ఉన్నతమైన వాస్తవికతవైపు మరలుతూ ఉంటుంది. అతను అనుక్షణం దైవిక ద్యోతకాలను కనుగొంటుంటాడు. దైవాన్ని తెలుసుకోవడం అనేది దైవంలో జీవించే వారు చెల్లించుకునే మూల్యం. ఎవరైతే భగవంతునిలో జీవిస్తారో వారికే ఈ మూల్యం లభిస్తుంది. తమ మనసును ఇతరత్రా విషయాలపై లగ్నం చేసుకొని జీవించే వారికి, ఎప్పటికీ దైవ సాక్షాత్కారపు వరాలు లభించ జాలవు.

## 3. విశ్వాసి ఎవరు?

ప్రస్తుత ప్రపంచంలో జీవించడానికి మనిషికి ఏదో ఒక ఆసరా కావాలి. ప్రతి మనిషి ఏదో ఒక గొప్పతనంలో జీవిస్తుంటాడు .విశ్వాసి భగవంతుని గొప్పతనాన్ని కొనియాడుతాడు, అవిశ్వాసి దైవేతర శక్తుల కీర్తిని చాటుతుంటాడు.

ప్రాచీన కాలంలో దైవేతరుల ఆరాధనకి పాల్పడే వ్యక్తి సూర్యచంద్ర గ్రహాల గొప్పతనాన్ని కొనియాడేవాడు. ప్రస్తుత కాలపు పదార్థ పూజారి అయిన మానవుడు పదార్థాల గొప్పదనాన్ని కొనియాడుతున్నాడు. కొందరు సంపదనే పరమావధిగా భావించి అందులోనే తమ పరిపూర్ణతను గావిస్తున్నారు. కొందరు మానవ వ్యక్తిత్వాల గొప్పతనాన్ని చాటుకుంటూ తమ సహజమైన అభిరుచులను సంతృప్తి పరుచుకుంటారు.

ఇవన్నీ బహు దైవోపాసనకు ప్రతిరూపాలే. ఇవి సత్యాన్వేషణకు కృత్రిమమైన మార్గాలు. పైపైన కాన వచ్చే పటాటోపాలలో ఇరుక్కోకుండా, బాహ్య విషయాల గుండా వెళుతూ అంతిమ వాస్తవాన్ని ఛేదించి, సత్యాన్వేషణలో సత్య పథాన్ని కనుగొన్న వాడే సిసలైన విశ్వాసి.

ఒక విశ్వాసి విషయాలను చూసినప్పుడు వాటి బాహ్య పటాటోపాలను చూసి మోసపోడు. అవన్నీ అతనికి కేవలం అల్పప్రాణులు గానే కనిపిస్తాయి. తాను ఎక్కడ నిలబడ్డాడో అదే నిస్సహాయతా స్థానంలో అవీ కనిపిస్తాయి. విశ్వాసి ఆ విషయాలను చూసి ఎక్కడా ఆగకుండా తన ప్రయాణాన్ని కొనసాగిస్తాడు. తుదకు తన దైవాన్ని చేరుకుంటాడు. అతను సృష్టితాలను దాటుకుంటూ సృష్టికర్తను చేరుకుంటాడు.

తన ఆస్తులన్నిటినీ దేవుని బహుమానాలుగా భావించేవాడు, దైవ సన్నిధిలో తన నిస్సహాయతను చాటుకునేవాడు,రసవంతమైన ఈ భూలోకంలో దేవుని అనంతమైన స్వారస్యాన్ని ఆస్వాదించేవాడు, ఔరా అనిపించే ఈ విశ్వాన్ని చూసి దేవుని ఔన్నత్యాన్ని కొనియాడే వాడు, అన్ని గొప్పతనపు గోపురాలను దేవుని గొప్పతనపు ప్రతీకగా భావించేవాడు. దేవుని అద్భుతాలలో అంతర్లీనమైపోయి దేవుని స్తుతిగీతాన్నే అతని ఆసక్తికర వ్యాపకంగా చేసుకునేవాడే అసలైన విశ్వాసి అంటే.

విశ్వాసం అంటే వర్తమానంలో కనిపించని వాటిని కానగలగటం. ఎదురుగా ఉన్న వాటిలో దాగి ఉన్న విషయాలను చూడగలగడం. ఎవరికైతే ఈ దివ్య దృష్టి లభిస్తుందో అతను తన చుట్టూ దేవుని మహాత్యాలను మాత్రమే చూస్తాడు. దేవుని గొప్పతనంలో ఎలా మునిగితేలుతాడంటే, అతనిలో తన కీర్తి ప్రతిష్టలు, ఇతరుల పేరు

ప్రతిష్టల ఊసే కానరాదు.

# 4. సత్యాన్వేషి

లండన్ నుండి ఓ పుస్తకం ప్రచురితమైంది. దానికి పేరు "అన్వేషకులు" అని పెట్టి ఉంది:

The discoverers:A history of mans search to know his world and himself by Daniel boorstin, random house p.745

రచయిత ఈ పుస్తకంలో ఆవిష్కరణల చరిత్రలను కనుగొన్నాడు. విజ్ఞాన రంగంలో సరికొత్త విషయాలు, సరికొత్త దృక్పథాలను కనుగొన్న రచయితలు అతని ప్రత్యేక దృష్టిని ఆకర్షించారు. ఆవిష్కర్తల వ్యక్తిత్వాన్ని రచయిత ఎంతగానో ఆకట్టుకున్నాడు. ఎంతగానంటే ఆవిష్కరణలు చేసే వ్యక్తి "నా హీరో" గా అభివర్ణించాడు:

My hero is man the discoverer

ఈ విషయం కేవలం ఆ రచయితకే వర్తించదు. ఇది సాధారణ మానవ స్వభావానికి సంబంధించిన విషయం. ఆవిష్కరణ అనేది ప్రతి వ్యక్తికి అత్యంత ఇష్టపూర్వకమైన అంశం అనేది వాస్తవం. ఎవరైనా ఓ కొత్త విషయాన్ని కనుగొంటే, అతను ప్రజల దృష్టిలో అత్యున్నతమైన వ్యక్తి హెూదాను పొందుతాడు.

సత్య సందేశకుడు కూడా ఒక విధంగా అన్వేషకుడే (discover). అతను అసత్యానికి వ్యతిరేకంగా సత్యాన్ని కనుగొంటాడు. ప్రజలకు తెలియని విషయాన్ని కనిపెట్టి దాన్ని ప్రజల ముందు ఉంచుతాడు.

అన్వేషణ అనేది నిజానికి మనుషుల్లో దాగి ఉన్న మానసిక

ఉత్సాహానికి మారుపేరు. communication (సమాచార సాధనాల) ను అభివృద్ధి చేయాలనే కోరిక ప్రజల మనోభావాల్లో దాగి ఉంది. కనుక ఒక వ్యక్తి వాయువేగ ప్రయాణ సాధనాన్ని కనుగొంటే, వేల సంవత్సరాల నుండి ప్రజల్లో దాగి ఉన్న ఆకాంక్షను నెరవేర్చాడు కాబట్టే అతను ప్రజల హృదయాల్లో చిరకాలం నిలిచిపోతాడు.

సత్యం యొక్క దృష్టాంతం కూడా అంతే: ప్రతి యుగంలో దేవుని అనేక దాసులు ఏది సత్యమో, ఏది అసత్యమో, ఏది వాస్తవమో, ఏది అవాస్తవమో అనే అన్వేషణలో ఉన్నారు. ఇప్పుడొక వ్యక్తి స్వయంగా తాను సత్యాన్వేషణలో ఉండి సంపూర్ణమైన స్థాయిలో సత్యాన్ని గ్రహించి, ప్రజల ముందు దాన్ని బహిర్గతపరిస్తే అది ప్రజల మనోభావాలలో దాగి ఉన్న ప్రశ్నకు సమాధానమైపోతుంది. అటువంటి వ్యక్తి ఉద్భవించినప్పుడు సహజంగానే అతను ఎవరెవరినైతే ఆ అన్వేషణా ఊబి నుండి బయటకి లాగాడో వారందరి "హీరో" గా కీర్తి గడిస్తాడు. ఒక అన్వేషకుడు ప్రజల దృష్టి లో ఎలా హీరో గా మారిపోతాడో, సత్యాన్వేషి కూడా అంతే.

# 5. విజ్ఞులకు ప్రతిదీ అద్భుతమే

1957లో రష్యా తన మొదటి స్పుత్నిక్ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపింది. 1981 ఏప్రిల్ 12 న అమెరికా తన మొదటి స్పేస్ షటిల్ కొలంబియాను ఇద్దరు వ్యక్తులతో అంతరిక్షంలోకి పంపింది. దాదాపు 100 అంతరిక్ష యాత్రలకు ఉపయోగపడే విధంగా దీన్ని తయారు చేశారు.

కొలంబియా బరువు 75 టన్నులు. దీనికి పది బిలియన్ డాలర్ల ఖర్చయింది. దీని నిర్మాణానికి 9 ఏళ్ళు పట్టింది. కొలంబియా తన ఇద్దరు ప్రయాణికులతో గంటకు 26 వేల మైళ్ళ వేగంతో అంతరిక్షంలో ప్రయాణించి 54 గంటలు అంతరిక్షంలో ఉండి, భూమి చుట్టూ 36 సార్లు చక్కర్లు కొట్టి మొత్తం 10 లక్షల మైళ్ళ ప్రయాణం చేసి తిరిగి ఏప్రిల్ 16న భూమి పై చేరింది. భూమికి తిరిగి వచ్చే సమయంలో ప్రత్యేక రాడార్లు రాకెట్ల ద్వారా గంటకు 345 మైళ్ళ మేర దాని వేగాన్ని తగ్గించారు.అది వాతావరణం లోకి ప్రవేశించినప్పుడు భూమి గురుత్వాకర్షణ శక్తికి గాలి రాపిడితో వేడెక్కి ఎర్రటి ఇటుకలా మారింది. ఆ సమయంలో దాని బాహ్య ఉష్ణోగ్రత 11,500 డిగ్రీల సెల్సియస్. కాని కొలంబియా రెండు వైపులా 31 వేల హీట్ షీల్డను కలిగి ఉంది కనుక దాని కారణంగా అందులో ఉన్న ఇద్దరు ప్రయాణికులు సురక్షితంగా ఉన్నారు.

నిర్ణీత సమయానికి కేవలం 10 సెకండ్ల తేడాతో కొలంబియా కాలిఫోర్నియాలోని ఎడారిలో ఎయిర్ ఫీల్డ్ లో ల్యాండ్ అయ్యింది. దాని లాండింగ్ ను చూసేందుకు దాదాపు రెండు కోట్ల మంది జనం గుమి గూడారు.అంతే కాకుండా లక్షలాదిమంది టెలివిజన్లో ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. కాలిఫోర్నియాలోని 20 ట్రక్కులు, అనేక విమానాలు ఇతర పరికరాలు కొలంబియా అవసరాలను తీర్చేందుకు సిద్ధంగా ఉన్నాయి. కొలంబియా రాకెట్టులా నిలువుగా ఎగిరింది. అది ఒక ఉపగ్రహంలా భూమి చుట్టూ తిరుగుతూ తర్వాత విమానంలా నేలపై ల్యాండ్ అయింది.

అందులో ఉన్న ఇద్దరు వ్యక్తులలో ఒకరు, మిస్టర్ యంగ్ ( jhon young). ఆయన వయసు 50 ఏళ్లు. 54 గంటలు బరువు లేని స్థితిలో

ఉండి ఈ అద్భుతమైన అంతరిక్ష ప్రయాణం నుండి తిరిగి వచ్చినప్పుడు ఆయన నోటి నుండి ఆకస్మికంగా వెలువడిన మాటలివి...

What a way to come to California....

ఎంత అద్భుతంగా ఉంది ఈ విధంగా కాలిఫోర్నియా రావడం

మిస్టర్ యంగ్ కు అంతరిక్ష ప్రయాణం చేసి కొలంబియా ద్వారా కాలిఫోర్నియా దిగడం ఎంతో అద్భుతంగా తోచింది... కానీ వాస్తవమేమంటే ఈ విశ్వంలోని ప్రతిదీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఏ ప్రయాణమైనా కాలినడకైనా, వాహనంలో నైనా అంతరిక్ష నౌక లోనైనా అందులో అనేక ప్రకృతి మూలాలు దాగి ఉంటాయి. మనిషి దాని గురించి ఆలోచిస్తే ఒక సాధారణ ప్రయాణం కూడా అతన్ని ఆశ్చర్యానికి లోను చేస్తుందన్న విషయాన్ని కొట్టి పారేయలేం. కాలినడకన ఒక ప్రదేశం నుండి మరో ప్రదేశానికి వెళ్లడం కూడా అంతరిక్షంలో ప్రయాణించినంత ఆశ్చర్యకరంగా ఉందనే విషయాన్ని అంగీకరిస్తాడు. సాధారణ వ్యక్తి ఒక అసాధారణమైన సంఘటనలోని అద్భుతాలనే చూడగలడు. సాధారణ సంఘటనలలో సయితం అదే అద్భుతాన్ని చూడగలిగే వ్యక్తే సిసలైన వివేకి ....

# 6. దైవంతో సంబంధం

ఓ పెద్దాయన ఫజర్ నమాజ్ సమయంలో తన ఇంటి నుండి బయలుదేరి మసీదు వైపునకు వడివడిగా అడుగులు వేసుకుంటూ వెళ్ళాడు. కానీ మసీద్ లోపలికి ప్రవేశించిన తరువాత అతని అడుగులు మందగించాయి. ఆ సమయంలో మొదటి వరుసలో తగినంత స్థలం

ఉన్నప్పటికీ, అతను వెనుక వరుసలోనే ఉండిపోయాడు. మస్జిద్లోని ఓ మూలన కూర్చుని నమాజ్ కోసం వేచి చూస్తున్నాడు. నమాజ్ తర్వాత ఓ వ్యక్తి ఆయనతో, ఏమిటీ పెద్దాయన! ఈరోజు మీకు ఏమయింది? మసీదు వైపు వడివడిగా అడుగులు వేసుకుంటూ వచ్చారు, కానీ మసీదు లోపలికి రాగానే ముందు వరుసలో కూర్చోకుండా వెనుక వరుసలో మూలన కూర్చుండిపోయారు అన్నాడు.

దానికి ఆ పెద్దాయన జవాబిస్తూ, నేను మసీదుకు వెళ్దామని ఇంటి నుండి బయలుదేరినప్పుడు, దేవుని అనన్యమైన అనుగ్రహాలు అందిపుచ్చుకునే చోటికి వెళ్తున్నానని, ఆ సమయంలో త్వరగా అక్కడికి చేరుకోవాలనే ఆత్రుత ఆవహించిందని, కానీ లోపలికి ప్రవేశించినప్పుడు దేవుని ఔన్నత్యానికి ప్రతిగా నా అసహాయతా భావం నన్ను నిలువరించింది. నా అడుగుల వేగం ఒక్కసారిగా నెమ్మదించిందని చెప్పుకొచ్చాడా ఆ పెద్దాయన.

మీరు నెమ్మది పాటి అడుగులతోనైనా మొదటి వరుసలోకి వెళ్ళవచ్చు కదా అని మరోమారు అడిగాడా వ్యక్తి. దానికాయన, అవును. మీరు చెప్పేది నిజమే,కానీ దేవుని దయాదాక్షిణ్యాలు, కరుణాకటాక్షాల ఆ నిధి ఎప్పటికీ తరగనిదని నాకు ఆ సమయంలో తెలిసొచ్చింది. వెనుక వరుసలో కూర్చున్నప్పటికీ, ఆ కారుణ్యపు వర్షం ఇక్కడా కురుస్తుంది కదా!! అందుకే ఎక్కడైతేనేమి అని ఇక్కడే కూర్చుండి పోయాను.

ఆ తర్వాత ఆ వృద్ధ వ్యక్తి అన్నాడు: భగవంతుని గుణగణాలను ఆకలింపు చేసుకోవడం పైనే దాసుని మోక్షమార్గం ఆధారపడి ఉందని,

దేవునికి దాసునికి గల సంబంధం అతని గుణాత్మకమైన సౌందర్యం ద్వారానే ఏర్పడుతుందని, ఏ వ్యక్తి అయితే దేవుని గుణ విశేషాలలో ఏ ఒక్క గుణాన్నైనా గ్రహిస్తాడో, తను ఆ దైవానికి అంకితమైపోతాడు. సూర్యకిరణాల ముందు నిలబడితేనే కదా సూర్యుని నుండి సూర్యరశ్మి పొందగలిగేది, అలాగే దాసుడు దైవిక గుణగణాలను గ్రహించగలిగినప్పుడే కదా అతనికి దివ్యదృష్టి ఏర్పడగలిగేది.

పెద్దాయన మసీదుకు వెళ్ళినప్పుడు దైవం అనుగ్రహించే వాడని, ఆయన తప్ప మరెవ్వరూ ఏదీ ప్రసాదించ లేరనే వాస్తవాన్ని గుర్తించాడు. అతను మసీదులో ప్రవేశించినప్పుడు దేవుని ఔన్నత్యాన్ని గ్రహించాడు. అతని ముందు తాను నిస్సహాయుడనే నిజాన్ని నమ్మి తీరాడు. మొదటి దశలో తన ఔదార్యాన్ని అనుగ్రహించే అస్తిత్వంగా దైవంతో అర్థవంతమైన సంబంధాన్ని ఏర్పరచుకొని, రెండవ దశలో దేవుని ఔన్నత్యాన్ని గొప్పతనాన్ని గ్రహించి భగవంతునితో సత్సంబంధాన్ని నెలకొల్పుకున్నాడు.

## 7. సత్యాన్ని గుర్తించడం

శ్రీరామ్ రతన్ కప్లా ఢిల్లీలో రిఫ్రిజిరేటర్ల వ్యాపారి. శ్రీ మోతీ రామ్ ఢిల్లీలో బంగారు వెండి నగల వ్యాపారి. ఇద్దరూ చాలా స్నేహపూర్వకంగా ఉంటారు. తరచూ ఇద్దరూ కలిసి ఉదయం పూట వాకింగ్ కి వెళతారు. ఇద్దరూ కలిసి తిరిగి వస్తారు.

ఓ రోజు ఇద్దరూ నడుచుకుంటూ వెళుతున్నారు. శ్రీరామ్ రతన్ కప్లా కు దారిలో ఓ చోట మూలన ఏదో మెరిసే వస్తువు కనపడింది. ఆయన దాన్ని గ్లాసు ముక్క అనుకొని ఆటవిడుపుగా చేతిలోకి తీసుకున్నాడు.

వాకింగ్ చేసిన తర్వాత ఇద్దరూ తిరిగి ఇంటికి వచ్చారు. శ్రీ రామ్ రతన్ వాష్ బేసిన్ లో చేతులు కడుక్కుంటూ ఆ ముక్కను అజాగ్రత్తగా ఓవైపు పడ వేశాడు.

ఆ తర్వాత శ్రీ మోతీ రామ్ చేతులు కడుక్కునేందుకు వాష్ బేసిన్ వద్దకు వచ్చాడు. అతని దృష్టి ఆ ముక్కపై పడింది. దాని మెరుపును చూసి వెంటనే అది వజ్రమని పసిగట్టాడు. దాన్ని కడిగి శ్రీరామ రతన్ కప్లా వద్దకు తీసుకెళ్లి ,దాన్ని చూపి అది వజ్రమని చెప్పగా శ్రీరామ్ రతన్ కప్లా ఆశ్చర్యానికి గురయ్యాడు. నేను దాన్ని ఓ సాధారణ గ్లాసు ముక్కగా భావించానని, ఇంకా మంచిది, ఎక్కడా పారెయ్యలేదని నిట్టూర్చాడు.

శ్రీరామ్ రతన్ కు వజ్రం గురించి అంత గా అవగాహన లేదు. అతని ఇంట్లో డైమండ్ నెక్లెస్ ఉంది. దాన్నతను ఎంతో జాగ్రత్తగా ఓ ప్రత్యేకమైన గదిలో ఉంచాడు. కానీ రహదారిలో పడి ఉన్న వజ్రాన్ని మాత్రం కనుగొనలేకపోయాడు.

ఇరువురు స్నేహితులకు వజ్రం గురించి తెలిసినప్పటికీ, శ్రీ మోతీ రామ్ వజ్రాల వ్యాపారి కావటాన అతను వజ్రాన్ని దాని రత్నాలను బట్టి అవలీలగా గుర్తించగలిగాడు, అది ఎక్కడ పడి ఉన్నప్పటికీనూ.. శ్రీరాం రతన్ కు కేవలం అతని నెక్లెస్ లో పొదిగి ఉన్న వజ్రం గురించి మాత్రమే తెలుసు. అతనికి తెలిసిన ఆ నెక్లెస్ తప్ప ఇతర వజ్రాలను ఎప్పుడూ ఎక్కడా చూసింది లేదు.

అయితే కేవలం తన హారంలో పొదిగి ఉన్న రత్నాన్నే గుర్తించగల వ్యక్తి రత్నాల వ్యాపారి కాజాలడు. తన హారంలో పొదిగి ఉన్న రత్నాలతో

పాటు ఇతర హారాలలో ఉన్న రత్నాలను గుర్తించగలిగే వ్యక్తే వజ్రాల వ్యాపారి అవ్వగలడు. అదేవిధంగా సత్యాన్ని ఎక్కడైనా ఎలాంటి పరిస్థితిలోనైనా గ్రహించగలిగే వ్యక్తే యదార్థవాది. అది తన సమూహం లోనైనా కావచ్చు, తన సమూహానికి వెలుపలైనా కావచ్చు .

# 8. సహనం ఓ సకారాత్మక ప్రక్రియ

ఖారూన్ పాత్ర ఖురాన్ లో వివరించబడిన పాత్రలలో ఒకటి. అతను ఇస్రాయేలీయుడు, మూసా సమకాలీనుడు కూడాను. ఈజిప్టులోని ఖిబ్తీ పరిపాలకుల పక్షం వహించి అపారమైన సంపదను పోగు చేశాడు. ఓ రోజు అంగరంగ వైభవంతో ప్రజల ముందుకు వచ్చిన అతన్ని చూసి, జాతి వాసులు కొందరు ఈర్ష కు గురయ్యారు. వారన్నారు: ఖారూను ఎంత అదృష్టవంతుడు, అతనికి లభించిన అష్టైశ్వర్యాలు మాకూ లభించితే ఎంత బాగుండును. వారి మాటలను విన్న ఇస్రాయేలీయులలో కొందరు సత్య పథగాములు అన్నారు. ఖారూనుకు సిద్ధించిన ప్రాపంచిక ఐశ్వర్యాలపై మీరు అసూయ పడకండి. వాటి వెనుక ఎలాంటి వాస్తవం లేదు. మనిషికి పరలోకపు సాఫల్యం సిద్ధించినప్పుడే అతను అసలైన అదృష్టవంతుడు. ఐహిక సిరిసంపదలకూ పరలోక సాఫల్యానికి ఎలాంటి సంబంధం లేదు. అది కేవలం సత్య సంధులైన విశ్వాసులకు, దైవాభీష్టానికి అనుగుణంగా ఆచరణ చేసిన సద్వర్తనులకు మాత్రమే వరిస్తుంది.

**సహన స్థాయిర్యాలు కనబరిచిన వారికే ఈ స్థాయే లభించేది.**

**(28:80)**

మనిషి ప్రాపంచిక కీర్తి నుండి పైకి లేచి వాస్తవాన్ని చూడగలగడమే అత్యున్నతమైన స్థాయి కి నిదర్శనం. అది ఎంతో కృషితో కూడుకున్న స్థాయి. ప్రాపంచిక వినోదాలను విస్మరించిన వారికే ఇది వశమవుతుంది. అలాంటి వారు తమ ఆశలు, ఆకాంక్షలు భౌతిక బానిసత్వానికి లోను కాకుండా, క్షణభంగురమైన ప్రాపంచిక విలాసాలలో కూరుకుపోకుండా శాశ్వతమైన పరలోకానికై కృషి చేస్తుంటారు. ప్రాపంచిక సౌఖ్యాలకు అతీతంగా పరలోక ప్రతిఫలం కోసం జీవించడమంటే మామూలు విషయం కాదు. అందుకోసం అతను త్యాగధనుడుగా మారాల్సి ఉంటుంది. అయితే అత్యున్నతమైన వాస్తవికతవైపు పయనించాలంటే అది తప్ప మార్గాంతరం లేదు. అనునిత్యం ప్రలోభాలకు గురి చేసే టటువంటి ప్రాపంచిక బారి నుండి తనను తాను తప్పించుకున్న వాడిపైనే ఈ వాస్తవమైన ప్రపంచ రహస్యం బహిర్గతమవుతుంది. కళ్ళను మిరుమిట్లు గొలిపే ప్రపంచంలో పరవశుడైన మనిషి ఎన్నడూ ఉన్నతమైన విషయాలను గ్రహించలేడు. ప్రాపంచిక జ్ఞానంతో మనిషికి గౌరవోన్నతులైతే వొసగుతాయి. కానీ ఈ ప్రాపంచిక జ్ఞానపు మాయాజాల తెర మనిషిని పరలోక పరమార్థాల నుండి దూరం చేస్తుందనేది కాదనలేని నిజం. సత్యం కోసం తన స్వార్ధ ప్రయోజనాలను త్రుణీకరించి, ప్రాపంచిక నష్టాలను చవిచూసేందుకు సిద్ధపడిన వానికే పరలోకపు జ్ఞానం వశమవుతుంది. అశాశ్వతమైనటువంటి పేరు ప్రతిష్టల కంటే శాశ్వతమైన అనామక జీవితాన్ని ఇష్టపడి, ప్రజాదరణకు భిన్నంగా ప్రజా వ్యతిరేకతకు సిద్ధపడే వారి కోసమే, తమ స్వార్ధ ప్రయోజనాలను ఫణంగా పెట్టి నష్టాలను చవిచూసిన వారికే, మానసిక తృప్తినిచ్చే మార్గాన్ని వదిలి తమ ఆత్మను అణచివేసే మార్గాన నడిచేందుకు సిద్ధపడే వారికే ఆ

జ్ఞానం సాధ్యమవుతుంది. ప్రాపంచిక ప్రలోభాలకు లోను కాకుండా ఉండడం మనిషికి అతిపెద్ద అజమాయిషి. అయితే ఆ కష్టాలన్నీ సహించి పరీక్షలో నెగ్గిన వ్యక్తి కొరకే సత్య జ్ఞానపు తలుపులు తెరవబడతాయి. ప్రాపంచిక నష్టాలను చవిచూసినప్పటికీ అసంతృప్తి జ్వాలలు రగలకుండా సహనస్థైర్యాలను ప్రదర్శించడం మనిషి అతి పెద్ద విజయానికి సోపానం. బుద్ధీ వివేకాల జ్ఞాన నిధులు సొంతం అయ్యేది అటువంటి సహనం వహించే సాహసోపేతులైన ధన్య జీవులకే..

# 9. అన్వేషణానుభూతి

సూర్యుడు మన భూమి కంటే మిలియన్ రెట్లు పెద్దవాడు. అయితే అతను భూమి నుండి తొమ్మిదిన్నర కోట్ల మైళ్ల దూరంలో ఉన్నప్పటికీ ఆ సూర్యుని కాంతి, సూర్య రశ్మి అపారమైన పరిమాణంలో మనకు చేరుతుంది. సూర్యుడు విశ్వంలో సాపేక్షంగా ఒక చిన్న నక్షత్రం. అది మనకు సమీపంగా ఉన్న కారణంగా చాలా పెద్దదిగా కనిపిస్తుంది. చాలా నక్షత్రాలు సూర్యుని కంటే చాలా పెద్దవి. సూర్యుని కంటే ఎక్కువ ప్రకాశవంతంగా ఉంటాయి. మనం నక్షత్రాలుగా పిలిచే కాంతి, వేడి కలగలసిన ఈ గ్రహాలు అంతరిక్షంలో అసంఖ్యాకంగా విస్తరించి ఉన్నాయి. బిలియన్ ట్రిలియన్ సంవత్సరాల నుండి అవి మండుతున్నప్పటికీ వాటి ఉష్ణతాపం ఎన్నటికీ తగ్గదు.

నక్షత్రాలలో ఈ అపారమైన శక్తి (energy) ఎక్కడి నుండి ఉత్పత్తి అవుతుందనే విషయమై ఖగోళ, భౌతిక శాస్త్రంలో సుదీర్ఘమైన పరిశోధన చేసిన తర్వాత హన్స్ బీటె (Hans Bethe) దాని రహస్యం కార్బన్ సైకిల్

(Carbon cycle) అని కనుగొన్నారు. ఈ పరిశోధనకు గాను ఆయనకు 1967లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది.

డాక్టర్ బీటే( జననం 1906) కార్బన్ సైకిల్ ప్రక్రియ గురించి శాస్త్రీయ అన్వేషణ చేసిన రోజు ఆ క్షణాల్లో మాటల్లో వర్ణించలేనంత ఆనందం కలిగింది ఆయనకు ....

ఆయన సతీమణి రోజ్ బీటె (Rose bethe) చెప్పుకొచ్చారు: రాత్రి సమయమది, మేము న్యూ మెక్సికోలోని ఎడారి ప్రాంతంలో ఉన్నాం. ఎడారి వాతావరణంలో ఆకాశ తారలు వింత శోభతో మెరిసిపోతున్నాయి. రోజ్ బీటె తలెత్తి చూసి ఆశ్చర్యపోయి

“ఆకాశ నక్షత్రాలు ఎంతగా మెరుస్తున్నాయో” అన్నది. దానికి జవాబుగా డాక్టర్ బీటే అన్నారు:

అవి ఎందుకు ప్రకాశిస్తాయో తెలిసిన ఏకైక మానవుడి పక్కన నువ్వు ఇప్పుడు నిలబడి ఉన్నావు...

Do you realize, just now you are standing next to the only human who knows why they shine at all...

హన్స్ బీటె యొక్క ఆవిష్కరణ నిజానికి వాస్తవం లోని ఒక చిన్న అంశం మాత్రమే... అతను నక్షత్రాలలో కార్బన్ సైకిల్ ప్రక్రియను కనుగొన్నాడు. అయితే కార్బన్ సైకిల్ ప్రక్రియ కూడా నక్షత్రాలలో ఎందుకు ఉంది అన్నది ప్రశ్న. విశ్వాసి ఈ గొప్ప రహస్యాన్ని భగవంతుని రూపంలో కనుగొంటాడు. విశ్వాసం అనే అన్వేషణ అన్ని అన్వేషణల కంటే ఎంతో గొప్పది. ఒక శాస్త్రవేత్త ఓ చిన్న అన్వేషణ చేసినప్పుడు తన

భావోద్వేగాలను అదుపు చేయలేకపోవడం ఎంత విచిత్రం. విశ్వాసులు దైవాన్ని కనుగొనడం అన్నిటికన్నా అతి గొప్ప విషయం. అయినప్పటికీ వారిలో ఎటువంటి భావోద్వేగాలు జనించవు. దేవున్ని నమ్ముతున్నామని చెప్పుకునే వారు బహుశా ఇంకా తమ దైవాన్ని కనుగొనలేదేమో....

# 10. సత్యాన్వేషి

వాస్తవాల ప్రపంచం దైవిక మహిమలతో నిండి ఉంది. దైవిక మహిమలను మానవ మాటల్లో వర్ణించడం ఎవరితరం. వాస్తవమేమంటే ఎక్కడ పదాలు పూర్తవుతాయో అక్కడ పరమార్థాలు మొదలవుతాయి. మనం ఏదేని విషయమై వివరణ నివ్వ ప్రయత్నించినప్పుడు దాన్ని కొద్దో గొప్పో తేడాలతో వివరిస్తాము. తప్ప పూర్తిగా వర్ణించడం సాధ్య పడదు. దాని వాస్తవం పదాలలోనే దాగి వుండి పోతుంది.

ఒక అర్థవంతమైన వాస్తవికతను ఏ వ్యక్తీ కేవలం పదాలతో అర్థం చేసుకోలేడు. ఒక పువ్వు ను వర్ణించడానికి మానవ భాషలోని పదాలన్నీ సేకరించినప్పటికీ, ఎవరైనా చెప్పిన దానిని బట్టి పువ్వు అంటే ఏమిటో చెప్పినంత మాత్రాన ఒక అంధ వ్యక్తి దాన్ని ఆసాంతం అర్థం చేసుకోలేడు. అదే విధంగా వాస్తవిక విషయాలను గ్రహించే సామర్థ్యాన్ని పొంద లేని వ్యక్తి ముందు నిఘంటువులోని అర్థాలన్నిటినీ వల్లె వేసినా, నిఘంటువు లోని అర్థాలన్నిటినీ ఔపోసన పట్టినా కూడా అతను అసలు అర్థాన్ని తెలుసుకోలేడు.

సన్మార్గం అనేది ప్రతి వ్యక్తీ సహజ స్వభావంలో ఇమిడి ఉంది. కానీ ఎవరైతే దాన్ని అమితంగా కోరుకుంటాడో అతనికే ఆ సద్బుద్ధి

లభిస్తుంది. సత్యాన్ని కనుగొనాలనే కోరిక ఎవరికైతే ఉంటుందో, సత్యం ఎవరి జీవిత అవసరంగా మారుతుందో, రేయింబవళ్లు తాను దేనికోసమయితే తాపత్రయ పడుతూ ఉంటాడో అతనే సత్యాన్ని పొందగలడు..

అటువంటి వ్యక్తి సత్యమార్గంలోని సగం ప్రయాణాన్ని పూర్తి చేసినట్లే. తాను తన అంతరంగంలో దాగి ఉన్న తన బాధ్యతల విషయమై సర్వాంతర్యామి స్వరాలను గ్రహించగలడు. తను వాస్తవిక విషయాలను గ్రహించే తన సహజ సామర్థ్యాలను సానపెడతాడు. ఇలాంటి వ్యక్తి భౌతిక ప్రపంచపు భోగలాలసాలను పరిత్యజించి వాస్తవిక ప్రపంచానికి ఎంత దగ్గరగా వచ్చేస్తాడంటే దేవతామూర్తుల స్వరాలనూ గోప్యంగా వినగలుగుతాడు..

ఈ సత్యాన్వేషణా మార్గంలో మనిషికి సహాయ పడేది ప్రవక్తలు మాత్రమే. ప్రవక్తల ద్వారా వాస్తవిక జ్ఞానాన్ని పొందక ముందు ఈ అనుభవాలన్నీ మనిషిలో అచేతనంగా అస్పష్టంగా ఉంటాయి. ప్రవక్త పలుకులు అతని మనోమస్తిష్కాలలో ప్రవేశించినప్పుడు అతని అంతర్గత స్వభావం పూర్తిగా మారిపోతుంది. తన అంతరంగంలో దాగి ఉన్న అస్పష్టపు సంకేతాలను స్పష్టమైన భాషాభావాల రూపంలో పొందుతాడు... దివ్యగ్రంథం, గ్రంథ పారాయణుడు, ఉభయులూ పరస్పరం ప్రతీకలుగా మారిపోతారు. అతను ఖురాన్ ప్రతిబింబంగా ఖురాన్ అతని దర్పణంగా మారిపోతుంది..

# 11. వర్గ ప్రీతి

యూదులు తౌరాత్ ను దైవ గ్రంథమని నమ్మేవారు. అదే విధంగా క్రైస్తవులు బైబిల్ ను దైవ గ్రంథం అని నమ్మేవారు కానీ దివ్య గ్రంథం ఖురాన్ వారి ముందుకు వచ్చినప్పుడు, దాన్ని దైవ గ్రంథంగా అంగీకరించేందుకు తిరస్కరించారు. దానికి కారణం వారి ఈ అంగీకారం సత్య ప్రాతిపదికన కాకుండా వర్గ ప్రాతిపదికన జరిగింది. సత్యాన్ని వర్గ ప్రాతిపదికన గుర్తించారు కానీ దాని సత్య సంధత మూలాన కాదు. అందువల్లనే వారు తమ వర్గంలో ఉన్నటువంటి వాస్తవాన్ని గుర్తించారు కానీ వర్గానికి వెలుపల ఉన్న వాస్తవాన్ని అంగీకరించేందుకు సిద్ధపడలేదు. ఇదే విషయం దివ్య ఖురాన్లో ఈ వాక్యాలలో చెప్పబడింది.

**వారితో, "దేవుడు అవతరింపజేసిన దానిని విశ్వసించండి" అని అన్నప్పుడు, "మా (ఇశ్రాయీలు)వంశంలోని వారి వద్దకు వచ్చిన దానిని మాత్రమే మేము విశ్వసిస్తాము" అని అంటారు. తమ గ్రంథం కానటువంటి ప్రతి దానిని అది సత్యమైనప్పటికీ, వారి వద్ద పూర్వం నుండే ఉన్న దానిని అది ధృవీకరిస్తున్నప్పటికీ, వారు దానిని తిరస్కరిస్తారు. (2:91)**

ఈ మనస్తత్వం కారణంగానే యూదులు క్రైస్తవులు, ఖురాన్ గ్రంథాన్ని తిరస్కరించారు. నేడు ఇదే మనస్తత్వం మొత్తం ముస్లిం సమాజంలో కానవస్తుంది. ముస్లింల పరిస్థితి కూడా ఎలా మారిందంటే, వారు కేవలం వర్గ సత్యాన్నే గుర్తిస్తున్నారు. వారు విషయాలను వర్గ ప్రాతిపదికన రీత్యా ధ్రువీకరిస్తున్నారు. తమ వర్గానికి వెలుపల ఎన్ని మంచి విషయాలు ఉన్నప్పటికీ వాటి ఊసే ఎత్తరు.

ముస్లింలు నేడు అసంఖ్యాకమైన వర్గాలలో విభజితమై ఉన్నారు. ప్రతి వర్గ పరిస్థితి ఎలా ఉందంటే, వారు కేవలం తమ వర్గానికి చెందిన విద్వాంసులనే పండితులుగా భావిస్తారు. ఇతర వర్గాలకు చెందిన పండితుల గురించి వారికి ఎలాంటి జ్ఞానం ఉండదు. ప్రతి వర్గం తన వర్గ భక్తి పరాయణుడినే దైవభీతిపరుడని భావిస్తారు. వారి దృష్టిలో వర్గానికి వెలుపల ఉన్న భక్తి పరాయణులకు ఎలాంటి విలువ ఉండదు. వారి వర్గానికి చెందిన రచయితలే రచయితలుగా మన గలుగుతారు. ఇతర రచయితలు కనపడినప్పటికీ వారిని చూసీ చూడనట్టు విస్మరిస్తారు.

దేవుని దృష్టిలో సత్యాన్ని, దాని సత్య సంధత ప్రాతిపదికన గుర్తించగలిగిన వ్యక్తికే నిజమైన గుర్తింపు లభిస్తుంది. ఎవరైతే వర్గ ప్రాతిపదికన సత్యాన్ని తరచి చూసే నైపుణ్యం సంపాదిస్తాడో, అతని విలువ కేవలం ఆ వర్గానికే పరిమితమై ఉంటుంది. దేవుని దృష్టిలో అతనికి ఎలాంటి విలువ ఉండదు.

# 12. సత్యాన్ని పొందడం

మానవ మేధస్సు సత్యానికి ప్రతిరూపం. అద్దం ముందు ఏదైనా వస్తువును పెడితే అది దాని రూపాన్ని అచ్చుగుద్దినట్లు దాని ఉపరితలంపై పెడుతుంది. దాని ఏ భాగాన్ని ఎక్కడా నిర్లక్ష్యం చెయ్యదు. మనిషి మనసు పరిస్థితి ఇంచుమించు ఇదే. నిజం తన ముందుకు వచ్చినప్పుడు దాన్ని వెంటనే గుర్తిస్తుంది. పూర్తిగా గ్రహిస్తుంది. దాన్ని చూడడంలోనూ గుర్తించడంలోనూ ఎక్కడా పొరబడదు.

మరి అలాంటప్పుడు బయ్యినాత్ (స్పష్టమైన సూచనల) ద్వారా సత్యం ప్రస్ఫుటమైనప్పటికీ అనేక మంది దాన్ని అంగీకరించేందుకు సంసిద్ధులు కారెందుకు? దానికి కారణం ఏమై ఉంటుంది అంటే: మానసిక అహం దానికి సమాధానం. అటువంటి వ్యక్తులను లోతుగా పరిశీలిస్తే వారు తిరస్కరించేందు ఎలాంటి స్పష్టమైన కారణం అంటూ ఉండదు. ఏదో ఒక అసంబద్ధమైన విషయాన్ని తాము తలచుకుని ఉంటారు.

సత్యాన్ని పొందేందుకు ఒకే ఒక తప్పనిసరి షరతు. అదేమంటే సత్యం ప్రస్ఫుటమైన తరువాత మనిషి దాన్ని అంగీకరించేందుకు మరే ఇతరత్రా విషయాలు అవరోధంగా మారకూడదు. కానీ మనిషి అనేక సందర్భాల్లో అలా చేయలేడు. అతను నిత్యం ఏదో ఒక విషయాన్ని ఆటంకంగా మార్చుకుంటాడు.

ఒక వ్యక్తి ఏదైనా వ్యక్తిత్వం లోనూ ,లేదా మరో ఆసక్తి లోనూ, లేదా ఇతరత్రా విషయాలలో ఇరుక్కొని ఉంటాడు. అయితే సత్యాన్ని అంగీకరించే ప్రతి యుగంలోనూ అసంఖ్యాకమైన వ్యక్తులను దాన్ని అవలంబించకుండా అడ్డుపడిన బలహీనత ఇదే. వారు సత్యాన్ని పొందినప్పటికీ ఆ సత్య సంధతను ఆస్వాదించలేక పోయారు.

సత్యాన్ని అంగీకరించడంలో అబూజహల్ కి అతని నాయకత్వ ప్రయోజనం అడ్డుపడింది. తాయఫ్ వాసులు సత్యాన్ని అంగీకరించక పోవడానికి కారణం, ఆ కాలపు పేరు మోసిన వ్యక్తిత్వాలకు అతీతంగా ఒక సాధారణ వ్యక్తి నోటి నుండి ఆ ప్రకటన వెలువడింది కనుక. యూదులు తిరస్కరించడానికి కారణం, వారి ఆధిపత్యపు ధోరణి

ప్రవక్తను ప్రవక్తగా అంగీకరించేందుకు అడ్డంకిగా మారింది. చక్రవర్తి హెర్క్యులస్ దాన్ని అంగీకరించకపోవడానికి కారణం, అతను అలా చేస్తే తన జాతి నుండి బహిష్కారానికి గురయ్యే ప్రమాదం ఉందని భావించాడు కనుక. ప్రతి ఒక్కరూ తమ వాదనల ముందు ఓడిపోయారు అయినప్పటికీ వారిని ఏదో ఒక విషయం దాన్ని నిరాకరించేందుకు ఉసిగొలిపింది.

దేన్నీ అంటిపెట్టుకోని వ్యక్తికే ఈ ప్రపంచంలో సత్యం, ధర్మం లభిస్తుంది. స్పష్టమైన సూచనల ద్వారా సత్యం అవగతం అవడం అంటే దాన్ని ఆసాంతం అంగీకరించడమే దానికి స్పష్టమైన నిదర్శనం.

# 13. దైవ సామీప్యాన్ని పొందిన వారు

దేవుని ఔన్నత్యాన్ని గ్రహించి, దైవ స్మరణతో తన్మయత్వం చెందే దైవ భక్తులు బహుశా ఈ భువి పై లేరేమో... ఎక్కడ చూసినా నకిలీ దైవభక్తి పూజల పొగలు కమ్ముకుంటున్నాయే తప్ప ఆరాధనా స్ఫూర్తి కానరావడం లేదంటే అతిశయోక్తి కాదు.

నేడు ప్రపంచ వ్యాప్తంగా ఇస్లాం ప్రాభవమే కానొస్తుంది. కానీ దైవభీతి తో హృదయాంతరాళాలు ప్రకంపించి, శరీరం పై రోమాలు నిక్కబడుచుకునే టటువంటి వ్యక్తిత్వాలు, దేవుని ఈ భూమిపై కానరావడం లేదు. అటువంటి సంకల్ప శుద్ధి గల వ్యక్తి ఖురాన్ ను పఠించ సాగితే, అతని ఆంతర్యం ఎలుగెత్తి చెబుతుంది. దేవా! "నా మార్గదర్శకత్వం కొరకు నీ దివ్య వచనాలను అనుగ్రహించి నాపై మహోపకారం చేశావు. లేకపోతే నేను అజ్ఞానపు చీకట్లలో తచ్చాడుతూ

ఉండేవాడిని. దైవప్రవక్త (సం) ఆచరణ (సున్నత్) ను చూడగానే “దేవుడు ఎలాంటి అసాధారణమైన ఏర్పాట్లు చేశాడు. ఆయన తన ప్రవక్తలో మార్గదర్శకత్వపు నిష్కళంకమైన ఆదర్శాన్ని నెలకొల్పడమే గాక చరిత్రలో దాన్ని శాశ్వతమైన వెలుగు స్తంభంగా భద్రపరిచాడు! అతను సజ్దా చేయబోతూ తలను నేలకు ఆన్చగానే తన ప్రభువు తనను, ఆయన కారుణ్య ఛాయలోకి తీసి చేరదీసుకున్నాడన్న అనుభూతిని పొందుతాడు. అతను ఏదైనా ఆహార పదార్థాన్ని నోట్లో వేసుకోగానే, ఆసాంతం అతని శరీరం దేవుని మహోపకారపు ప్రవాహంలో పరవళ్ళు తొక్కుతుంది. “నా జీవిత కోసం స్వాధిష్ఠమైన, రుచికరమైన ఆహారాన్ని అనుగ్రహించాడనీ, అతను మంచినీళ్ళను త్రాగుతున్నప్పుడు అతని కళ్ల గుండా ఆనందాశృవులు టప టపా రాలుతాయి. స్వామి! నువ్వే గనక నా దాహాన్ని తీర్చకపోతే నా దప్పిక తీరే దారి మరేదీ లేదని అతని అధారాలు అప్రయత్నంగా సాక్ష్యమిస్తాయి.

ప్రజలు తాము దైవసామీప్యం పొందామని భావిస్తారు కానీ వారు నిజానికి దైవానికి అత్యంత దూరంలో ఉంటారు. వారు దైవ విషయాలెన్నో చెబుతారు కానీ వారింత వరకు దైవాన్ని తెలుసుకోలేదని స్వయంగా వారి ఉనికే వారికి సాక్ష్యం ఇస్తూ ఉంటుంది. వారు దేవుని ఊసెత్తుతారు కానీ వారి నోట్లో దైవికమైన తీయదనపు పంచదార కరగదు. వారు దైవసామీప్యం పొందినట్లు పదే పదే ప్రకటించుకుంటూ ఉంటారు. అయితే వారిపై దేవుని పూవనపు సువాసన ప్రభావం పడదు. దేవుని పేరుతో వారు ఎంతో సందడి చేస్తూ ఉంటారు కానీ దేవుని కాంతివంతమైన కడలిలో స్నానమాడిన గుర్తేది వారి శరీరాలపై

గోచరించదు. స్వర్గం తమకే ప్రత్యేకమని వారు తలపోస్తూ ఉంటారు కానీ స్వర్గవనపు గాలి వారిని సోకనైనా లేదు.

ఎవరి నామస్మరణ అయితే హృదయ జగత్తులో ఎలాంటి ఆక్షేపణను రేకెత్తించదో, ఆ దేవుడు ఎంత విచిత్రమైన వాడు!

స్వర్గ ప్రవేశపు టిక్కెట్టు జేబులో పెట్టుకుని తిరుగుతూ కూడా మనిషి తన ప్రవర్తన ద్వారా తాను స్వర్గ వాసినని నిరూపించు కోలేకపోతున్నాడంటే ఆ స్వర్గం ఎంత విచిత్రమైనదై ఉంటుంది? పరలోకపు శాశ్వతమైన వారసత్వం పొంది కూడా క్షణభంగురమైన ప్రాపంచిక వస్తువుల పట్ల మోజు పడుతున్న ఆ పరలోకవాసులు ఎటువంటి వింత మనుషులు?

# 14. దివ్య దృష్టి

నికితా కృస్చేవ్ అన్న మాట: మా రాకెట్ చంద్రుడి పైకి వెళ్ళింది, కానీ దానికి ఎక్కడా దేవుడి జాడ కాన రాలేదు. కమ్యూనిస్టు రష్యా మాజీ అధ్యక్షుడు చమత్కారంగా చెప్పిన ఈ విషయం ప్రస్తుత యుగంలోని సెక్యులర్ విశ్వాసులందరికి వర్తిస్తుంది.

ప్రస్తుత యుగంలో ప్రకృతి శాస్త్రాల అధ్యయనం చాలా పెద్ద స్థాయిలో జరిగింది. లెక్కలేనంత మంది ప్రజలు భూమి నుండి ఆకాశం వరకు వివిధ విషయాల పరిశోధనలలో తలమునకలై తమ జీవితాలను గడిపారు కానీ ఈ వ్యక్తిత్వాల గ్రంథాలను మీరు చదివితే, విశ్వంలో ఎక్కడా వారు భగవంతుడిని కానలేదనిపిస్తుంది. వారు భూపరితలం నుండి గగనతలానికి ప్రయాణించారు కానీ దైవం వారికి కనుచూపు

మేరలో ఎక్కడా కాన రాలేదు. వారు నిశ్శబ్ద అలల గుండా ప్రయాణించే స్వరాలను విన్నారు, కానీ వారి చెవులు దైవిక స్వరాన్ని గుర్తించలేదు. వారి మైక్రోస్కోప్ల మనిషి కళ్ళు ఇంతకుముందు ఎన్నడూ చూడని వాటిని చూపించాయి, కానీ విశ్వంలో ప్రతి చోటా వ్యాపించి వున్న దేవుని ఆ దూతలతో వారు కరచాలనం చెయ్యనే లేదు.

విచిత్రం ఏమంటే, ప్రస్తుత కాలపు ముస్లిం మేధావులు, ఆలోచన పరులకు కూడా ఇంచుమించు ఇలాంటి పరిస్థితే ఎదురయ్యింది. సెక్యులర్ మేధావులు విశ్వం యొక్క రూపాన్ని మాత్రమే పొంది, దాని అంతర్గత వాస్తవికతను ఎలా పొందలేకపోయారో అలాగే ముస్లిం మేధావులకు కూడా కేవలం ఇస్లాం బాహ్య స్వరూపమే అవగతం అయ్యింది. కానీ వారు దాని అంతర్గత వాస్తవాన్ని, స్వభావాన్ని తెలుసుకోలేకపోయారు.

మీరు ఆ మేధావుల ప్రసంగాలను వింటే, వారి జీవిత చరిత్రలను చదివితే, వారి పుస్తకాలను అధ్యయనం చేస్తే గనుక వాటిలో మీకు ప్రతిదీ లభిస్తుంది. కానీ ఇస్లాం యొక్క సరైన స్ఫూర్తిని మీరు కానలేరు. వారి వద్ద మనుషుల సమావేశాల ప్రస్తావన ఉంటుంది. కానీ దైవంతో సమావేశమైన ప్రస్తావన గానీ, దేవుని ఔన్నత్యపు ప్రస్తావన గానీ, ఆ ప్రభావంతో వారు ఎక్కడా ప్రేరణ పొందినట్లు గాని చూడరు. వారు మానవుని కళాత్మక ఔన్నత్యం దాని ప్రభావాలకు పరవశులైపోతారు. కానీ దేవుని కళాత్మక ఔన్నత్యం, దాని ప్రభావాల ప్రవాహాలు పరవళ్ళు తొక్కుతున్నట్లు ఎక్కడా కానరాదు. వారు జాతి సమస్యలు, సామాజిక స్థితిగతులపై ఉద్వేగ భరితమైన ప్రసంగాలు చేస్తూ కనిపిస్తారు, కానీ

దైవిక ఔన్నత్యం అద్భుతాలపై ఆలోచనత్మక ప్రసంగాలు ఎక్కడా గోచరించవు. వారు తమ అద్భుతమైన అన్వేషణలను ఆవిష్కరిస్తారు కానీ అందులో ఎక్కడా వారిపై ఆవహించిన దివ్యదృష్టి గురించి కానీ, ఆ దివ్య అనుభూతి వారిలో పుట్టించిన ప్రకంపనల గురించి గానీ ఎలాంటి గుర్తులు మీకు కానరావు.

# 15. విశ్వాసం మాధుర్యం

ఓ శాస్త్రవేత్త ఇలా అభిప్రాయపడ్డాడు, ప్రకృతి అధ్యయనం నా ధర్మం. ఏ రోజైతే నేను ప్రకృతి గురించి కొత్త విషయాన్ని కనుగొనలేక పోయానో, ఆ రోజంతా నేను వృథా చేశానని అనుకుంటాను. దేవుని సృష్టి లో జీవించే వ్యక్తి పరిస్థితి ఇలా ఉంటే, మరి తన సృష్టికర్తలో జీవించే మనిషి పరిస్థితి దానికి తద్భిన్నంగా ఉండడంలో తప్పేముంది. శాస్త్రవేత్త ఏ విధంగానైతే ప్రతిరోజూ ఈ సృష్టిలో ఏదో ఓ కొత్త విషయాన్ని కనుగొనేందుకు తహతహలాడుతుంటాడు. అదే విధంగా విశ్వాసి అనుదినం తన విశ్వాసాన్ని దిగ్విణీకృతం చేసేటటువంటి, దైవానికి సంబంధించినది ఏదో ఒక విషయాన్ని కనుగొంటూ ఉండాలి. విశ్వాసి ఏ రోజైతే అలాంటి కొత్త విషయాన్ని కనుగొనలేకపోయాడో ఆ రోజును అతను వృథా చేసినట్లే. అంటే ఆ రోజు దైవంతో అతని సంబంధం బలపడలేదని అర్థం.

ఈమాన్ (విశ్వాసం) అంటే దైవ అన్వేషణకు మారుపేరు. దైవం ఒక అనంతమైన వాస్తవం. దైవ అన్వేషణ కూడా ముగింపు లేని ఒక నిరంతర ప్రక్రియే. వృద్ధి చెందని విశ్వాసం నిర్లక్ష్యానికి నిదర్శనం. అది

వాస్తవికమైన విశ్వాసం అనిపించుకోదు.

ఎవరి మనస్సు అయితే దైవం వైపు మరలుతుందో, ఎవరి హృదయం అయితే నిత్యం దైవ స్మరణలో లీనమై ఉంటుందో, అతను అనుక్షణం కొత్త కొత్త దైవిక అద్భుతాలను, దేవుని కొత్త కొత్త స్వరూపాలను సంగ్రహిస్తుంటాడు. దేవుని ఔన్నత్యం, అద్భుతాలు అంతం కానట్లే విశ్వాసి దైవ సామీప్యాన్ని పొందే ఈ ప్రయాణం ఎన్నటికీ అంతం కాదు .

ఈ అనుభూతి కొన్నిసార్లు అతనికి అంతకు ముందు పరిచయం లేని దైవిక లక్షణాల రూపంలో కలుగుతుంది. కొన్నిసార్లు ప్రార్థన వచనాల రూపంలో, అప్రయత్నంగానే అతని నోటి నుండి వెలువడుతుంది. అతను ఇంతకు ముందెన్నడూ దాని గురించి ఆలోచించి ఉండడు. కొన్నిసార్లు దేవుని ఔచిత్యాలకు సంబంధించి మునుపెన్నడూ అతనికి అర్థం కాని ఔచిత్యాల పరమార్థం తెలిసిపోతుంది. కొన్నిసార్లు అతను దైవసామీప్యపు అనుభూతిని ఎలా పొందుతాడంటే మునుపెన్నడూ అలాంటి అనుభూతి అతనికి కలిగి ఉండదు. కొన్నిసార్లు అతని మస్తిష్కాలకు తట్టని పదాల అర్థాలకు అనూహ్యమైనటువంటి అర్థాలు తెలిసిపోతాయి.

# 16. అంతా అద్భుతమే

ఇప్పుడున్న గొడుగు రకం లండన్ లో 1749లో తొలిసారిగా తయారు చేయబడింది. ఆ సమయంలో ఓ వ్యక్తి దాన్ని తన మాటల్లో ఇలా పరిచయం చేశాడు:

> When open it was like a small tent, and when shut it was all curiously jointed and would fold up to the length of a man's hand.

తెరిచినప్పుడు అది ఒక చిన్న గుడారంలా ఉంటుంది. మూసి వేయబడినప్పుడు ఆశ్చర్యాస్పదంగా అంతా కృశించిపోతుంది. పొడవులో ఓ మనిషి చెయ్యికి సమానంగా మడవబడుతుంది. (టైమ్స్ ఆఫ్ ఇండియా, మే 26 1984)

ప్రస్తుత శతాబ్ది ప్రారంభంలో భారతదేశంలోని ఓ గ్రామీణ ప్రాంతానికి చెందిన ఒక భూ యజమాని తొలిసారి గా ఒక చేతి పంపును అమర్చాడు. అది భూమి కింది నుంచి నీటిని లాగుతుంటే, ఓ గ్రామీణ మహిళ దాన్ని చూసి ఇలా అన్నది: ‘‘మనిషి కేవలం మృత్యువుతోనే ఓడిపోయేది’’.

అంటే మనిషి అన్నీ చేయగలడు ఒక్క చావు మాత్రమే అతని నిర్ణయాధికారంలో లేదు.

200 సంవత్సరాల క్రితం గొడుగు, చేతి పంపు ఒక వ్యక్తికి ఎంతో వింతగా తోచేవి. కానీ అదే గొడుగు, హ్యాండ్ పంపును నేడూ మనిషి చూస్తున్నాడు కానీ ఇప్పుడు అందులో ఆ వింతదనం లేదు. దానికి కారణం, మనిషి వాటిని చూస్తూ చూస్తూ అలవాటు పడిపోయాడు. ఏదైనా ఒక విషయం మనిషి ముందుకు పదే పదే వస్తే అది తన ప్రత్యేకతను కోల్పోతుంది. అత్యంత అద్భుతమైన విషయం కూడా సాధారణ విషయంగా మారిపోతుంది.

భగవంతుని సృష్టిది కూడా ఇంచుమించు ఇదే పరిస్థితి .ప్రస్తుత ప్రపంచంలో ఉందంతా ఎంతో వింతగా అద్భుతంగా గోచరిస్తుంది అది రాలే ఓ చిన్న ఆకైనా,అనంత క్షీర సాగరమైనా, వెలుతురు లేని కణమైనా, శోభాయమానంగా ప్రకాశించే సూర్యుడైనా సరే, మనిషి పుట్టిన వెంటనే

వాటిని చూస్తాడు. తన జీవితంలో ప్రతిరోజూ వాటిని చూస్తూనే ఉంటాడు. ఈ విధంగా నిరంతరం చూస్తున్న కారణంగా అతని దృష్టిలో ఆ అద్భుతాలు అదృశ్యమైపోతాయి. వాటిని చూస్తే మనిషికి ఎలాంటి ఆశ్చర్యం కలగదు. కానీ అందులోని ఏ వస్తువునైనా ఓ రోజు ఆకస్మికంగా తదేకంగా చూస్తే మాత్రం అతను సంభ్రమాశ్చర్యాలకు లోను కాక మానడు.

ప్రస్తుత ప్రపంచంలో మనిషికి ఇదే పరీక్ష. అతను తన ముందున్న వృక్షాన్ని, తాను మొదటిసారి ఆకస్మికంగా దాని ముందు నిలబడి ఉన్నట్లే చూడాలి. సూర్యున్ని తన ముందు మొదటి సారి ప్రకాశించినట్లుగానే చూడాలి. అదేవిధంగా పక్షుల కిలకిల రావాలను కూడా మొదటిసారి తన చెవులకింపైన స్వరాన్ని ఆలకిస్తున్నట్లే వినాలి.

## 17. ప్రతికూలతలే ప్రగతికి సోపానాలు

యేసేపు గాథను దివ్య ఖురాన్లో అహ్సనుల్ ఖసస్ (అత్యుత్తమ గాథ) అనడం జరిగింది. దానికి కారణం, దైవ సహాయం మనిషి అవరోధాలను అవకాశాలుగా ఎలా మలుస్తుందో, అసుర గాథలను ఆదర్శ గాథలుగా ఎలా మార్చుతుందో చెప్పేందుకు ఆయన జీవితం ఓ చారిత్రక నిదర్శనం.

యేసేపు శత్రువులు ఆయన్ని నూతిలో కి తోసేశారు. కానీ దైవం ఆయన్ని ఆ అంధకార నూతి నుండి తీసి ఈజిప్టు సింహాసనం పైకి చేర్చాడు. ఎక్కడినుండి అయితే ఆయన కథా కమామిషులను ముగించాలని ఆయన ప్రత్యర్థులు తలిచారో అక్కడినుండే ఆయన మహాప్రస్థానం మొదలయ్యింది.

యేసేపు అధ్యాయంలో ప్రవక్త గాథను వివరించిన తరువాత ఇలా వివరించడం జరిగింది:

**చివరకు ప్రవక్తలు ప్రజలను గురించి నిరాశ చెందినప్పుడు, ప్రజలు కూడా తమకు అబద్ధం చెప్పబడిందని భావించినప్పుడు, అకస్మాత్తుగా మా సహాయం ప్రవక్తలకు చేరింది. అటువంటి సమయం ఆసన్నమైనప్పుడు మా సంప్రదాయం ఏమిటంటే మేము కోరిన వారిని రక్షించుకుంటాము. కానీ మా శిక్షను దోషులపై పడకుండా తొలగించడం సాధ్యం కాదు.**

**(12:110)**

నిరాశ నిస్పృహల అగాధాలలోనే దేవుని సహాయం లభిస్తుందనే విషయం తెలుస్తుంది. "నైరాశ్యం" అంటే మనిషి తన సర్వస్వాన్ని ధారబోసి, వట్టి చేతులతో మిగిలిపోయి, ఇక అదనంగా అతని వద్ద ఇచ్చేందుకు ఏమీ మిగలని ఆ పరిస్థితిలో, దాసుడు తన అవధులు అంతమయ్యాయని, దేవుని సహాయం కోసం వేచి చూస్తాడు. అక్కడి నుండే దైవ సహాయం అందుతుంది. అతని అపజయం విజయానికి నాంది అవుతుంది.

విత్తనం విస్ఫోటనం చెందితేనే ఓ వృక్షం ఉనికిలోకి వచ్చేది. దైవమూ, దాసుని విషయంలో కూడా ఇదే జరుగుతుంది. మనిషి దైవం కోసం తనను తానూ, తన సర్వస్వాన్ని అర్పించుకున్నప్పుడు, అతను దైవ సహాయానికి అర్హుడైపోతాడు. ఎక్కడ అతని ఆత్మవిశ్వాసం సన్నగిల్లుతుందో, అక్కడ అతనికి దేవునిపై అపారమైన నమ్మకం ఏర్పడుతుంది.

నిస్సందేహంగా దైవం ఓ అద్భుతమైన శక్తి. కానీ ఆ దైవాన్ని పొందడం అనేది ఎల్లప్పుడూ మనిషి ఉనికిని అర్పించుకోవడంపైనే ఆధారపడి ఉంటుంది. మనిషి అవరోధాలు అసౌకర్యాలను స్వాగతించినప్పుడే దైవ అనుభూతిని పొందగలడు. ప్రతి దానికి ప్రత్యామ్నాయం ఆ దైవమే. ఆ దైవాన్ని పొందితే అన్నీ పొందినట్లే. కానీ మనిషి ఎంత అవివేకి. అనవసరమైన చోట అన్నింటినీ ధారపోస్తాడు. తనను తాను కాపాడుకునే ప్రయత్నంలో చివరాఖరికి ఆ దైవాన్నే కోల్పోతాడు.

# 18. దైవ స్మరణ

జిక్ర్ అంటే స్మరించడం అని అర్థం. జిక్రుల్లాహ్ అంటే దైవస్మరణ అనర్థం. దైవస్మరణ కృత్రిమమైనది ఎంత మాత్రం కాదు. మనిషి దైవాన్ని గ్రహించినప్పుడు అతని మనసులో అవశ్యంగా సహజంగా ఉత్పన్న మయ్యే పరిణామమే.

మనిషి దేవుని అద్భుతాలు ఔన్నత్యాలను మనసారా గ్రహించినప్పుడు అతనిలో ఒక ఆధ్యాత్మిక ప్రేరణ ఏర్పడుతుంది. ఆ తరువాత అతని ఆంతర్యం అనునిత్యం అల్లాహ్ స్మరణలో అంతర్లీనమైపోతుంది. కొన్నిసార్లు ఈ జ్ఞాపకం మనిషి గుండె సవ్వడిగా, మరి కొన్నిసార్లు అతని అధారాల నుండి అప్రయత్నంగా వెలువడే స్తుతి గీతాలాపనగా మారిపోతుంది. ఆ స్థితినే దైవస్మరణ అని పిలుస్తారు.

కొన్నిసార్లు మనిషి అనంతమైన అంతరిక్షంలో కదిలే నక్షత్రాలు గెలాక్సీలపై దృష్టి సారిస్తాడు. ఇంతటి అద్భుతమైన విశ్వకర్మ గారాన్ని

ఎంతో సవ్యంగా సమతుల్యంగా నడిపించే ఆ సృష్టికర్త ఎంత శక్తిమంతుడని అప్రకటితంగానే పలుకుతాడు. మరికొన్నిసార్లు రకరకాల చెట్లు, పర్వతాలు నదీనదుల మనోజ్ఞమైన దృశ్యాలను తిలకించి, వాటి సర్వస్వాన్ని ఆస్వాదిస్తూ మరీ నివ్వెర పోతాడు. మనిషి చుట్టుపక్కల ఉన్న విషయాలన్నీ అనునిత్యం అతన్ని తన వైపు ప్రేరేపిస్తూ ఉంటాయి. తద్వారా అతనిలో దేవుని స్మరణను మేలుకొలుపు తుంటాయి.

అదే విధంగా కొన్నిసార్లు మనిషి తన మనోస్థితిగతులపై ఆలోచిస్తాడు. తన తప్పిదాలు తన లోపాలను తెలుసుకుని, తత్తరపాటుకు గురై తన సృష్టికర్తను క్షమాభిక్షకై అర్థిస్తాడు. ఓ దేవా! నన్ను పరలోకపు శిక్ష నుండి కాపాడు. నీ కారుణ్యపు నీడ తప్ప మరే నీడ కానరాని ఆ రోజున, నీ కరుణాకటాక్షాల నీడలో నాకు ఆశ్రయం కల్పించు! మనిషి అసహాయత, బలహీనతలు అతన్ని అధిగమించినప్పుడు, అప్రకటితం గానే అతని అధారాలు ఇలా పలుకుతాయిబీ ఓ దేవా !నువ్వు సర్వశక్తిమంతుడవు, నీ శక్తి సామర్థ్యాలతో నాలోన పొడ సూపిన బలహీనతలను పూడ్చివేయి.

మనిషి మనసులో దేవుని దివ్యానుభూతి అనుభవాలు కలగడం, ఆ భావనలు భావుకతలు పదాల రూపంలో వెలువడడానికీ మారు పేరే దైవస్మరణ. మనిషి జీవితపు అతిపెద్ద వాస్తవాన్ని స్మరించడమే దైవస్మరణ అంటే. మనిషి తన జీవితంలో అన్నిటికన్నా అతిపెద్ద వాస్తవాన్ని స్మరించుకున్నప్పుడు, దాని అనుభూతి కూడా అపారంగా అపరిమితంగా ఉంటుంది. ఏ హృదయం అయితే ఇటువంటి అనుభూతిని పొందగలుగుతుందో దాన్ని పదాలలో వర్ణించడం ఎవరి తరమవును.

# 19. పోగొట్టుకున్న వాడు పొందకపోడు

మీరు ముంబైలో ఉండి కలకత్తా వెళ్లదలిస్తే, ముందు మీరు ముంబైని వీడవలసి ఉంటుంది. ఆ తర్వాతే మీరు కలకత్తాలో ఉండగలరు. దైవాన్ని అన్వేషించే వాడు ఓ విధమైన ప్రయాణికుడే. అతను తన గమ్యాన్ని చేరుకోవాలంటే, దానికి ఒకే ఒక్క తప్పని షరతు. అదేమంటే తను తన పూర్వ స్థానాన్ని వదిలేందుకు సిద్ధపడాలి. ఆ తరువాతనే తాను అనుకున్న దైవిక గమ్యాన్ని చేరుకున్న సంతృప్తిని పొందగలడు.

ప్రాపంచిక వ్యవస్థ ఎలాంటిదంటే, ఇక్కడ ఏదైనా పొందేందుకు పోగొట్టుకోవాల్సి వస్తుంది. ఆ పోగొట్టుకోవడంలోనే పొందే రహస్యం దాగి ఉంది.

మీరు ఓ లాభదాయకమైన వ్యాపారానికి యజమానిగా ఉండాలనుకుంటే, ముందు మీ పెట్టుబడిని అందులో పెట్టాల్సి ఉంటుంది. మీ పొలంలో పచ్చని పైరు పంటను చూసి దాన్ని మీ కంటి చలువగా చేసుకోవాలంటే, ముందు విత్తనాలను మట్టిలో పాతాల్సి ఉంటుంది. మీ ప్రణాళిక ప్రకారం ఒక సుదీర్ఘమైన పని చేయాలనుకుంటే తక్షణమే మీరు మీ మనోభావాలను అణచివేసేందుకు సిద్ధపడాల్సి ఉంటుంది. మీరు సంపాదనా పరులవ్వాలనుకుంటే, దుబారా ఖర్చులకు దూరంగా ఉండాల్సి ఉంటుంది.

కవచం చిరగకుండా ఉంటే అది ఎప్పటికీ అణు శక్తిగా మారదు. విత్తు తనను తాను వినాశనం చేసుకోకపోతే అది వృక్షరూపం దాల్చదు.

మనిషి తన స్వార్థ ప్రయోజనాలను ఫణంగా పెట్టకపోతే అతను సంఘ ప్రయోజనాలను సాధించిన ఘనతను పొందలేడు.

ఇదే విషయం దైవానికీ వర్తిస్తుంది. మనిషి తన ఉనికిని దైవం కోసం అర్పించినప్పుడే, అతను దైవ భక్తుడుగా మారగలడు. తన ఉనికిని అర్పించేందుకు సిద్ధం కాలేని వ్యక్తి ఎప్పటికీ దైవ సన్నిధిని చేరుకోలేడు.

దైవాన్ని పొందేందుకు తనను తాను పోగొట్టుకోవాల్సి ఉంటుంది. ఈ ఒక్క మాటలోనే దైవాన్ని పొందే రహస్యం దాగి ఉంది. ఏ వ్యక్తి అయితే తనను కూడా పొంది, దైవాన్ని కూడా పొందగోరుతాడో అతను కేవలం తననే పొందగలడు. అలాంటి వ్యక్తి ఎప్పటికీ దైవాన్ని పొందే వాడు కాజాలడు.

## 5వ భాగం

# దేవుని తీర్పు

# 1. దేవుని న్యాయస్థానం

సెప్టెంబర్ 9 1983 నాటి ఇండియన్ ఎక్స్ప్రెస్ (బెంగళూరు) ప్రచురితమైన ఓ వార్తా శీర్షిక ఇలా ఉంది:

Glitter is not gold

మెరిసే ప్రతి వస్తువు బంగారం కాదు

ఈ వార్త విశేషాల్లోకి వెళితే, బెంగళూరులోని ఆర్టిలరీ రోడ్డులో నివసిస్తున్న శ్రీమతి సైబిల్డి సల్వా (Miss Sybil D'salwa) తన ఇంట్లో ఉన్న సమయంలో సుమారు 35 ఏళ్ల వయసు గల మహిళ ఆమె వద్దకు వచ్చింది. ఆమె ఒడిలో ఆరు నెలల పాప ఉంది. తన భర్త చాలా అనారోగ్యంతో ఉన్నాడనీ,అతని చికిత్స కోసం తక్షణమే ఓ 5 వేల రూపాయలు అవసరమని ఆ మహిళ సల్వాతో చెప్పింది. తన జేబులోంచి బంగారు హారాన్ని తీసి, నేను నిన్ను అడుక్కోవడం లేదు ఈ బంగారు హారాన్ని అమ్మాలనుకుంటున్నాను. ఈ హారం నాకు చాలా ప్రియమైనది. కానీ అంతకంటే ఎక్కువ ప్రియమైనది నా భర్త ఆరోగ్యం. ఈ నెక్లెస్ ధర మార్కెట్లో పదివేల రూపాయలకు తక్కువ లేదు. నా అవసరార్ధం నీకు 5000 కే ఇస్తాను అని చెప్పుకొచ్చింది.

అయితే సల్వా ఆ హారాన్ని తీసుకునేందుకు నిరాకరించింది. అయినా ఆ స్త్రీ తన అవసరాన్ని గురించి సల్వాను ఆకట్టుకునే విధంగా పదేపదే చెప్తూనే ఉంది. చివరికి సల్వా ఆ హారాన్ని కొనుగోలు చేసింది.

మరుసటి రోజు డి సల్వా బెంగళూరులోని కమర్షియల్ స్ట్రీట్ కి వెళ్లి ఒక స్వర్ణకారునికి ఈ నెక్లెస్ ను చూపింది. ఆ స్వర్ణకారుడు హారాన్ని

తన ప్యూరిటీ మెషిన్ లో పరీక్షించాడు.దాని ప్యూరిటీ చెక్ చేసిన తర్వాత అసలు వాస్తవం బయటపడింది. సల్వా బెంగళూరు పోలీసులకు ఈ వృత్తాంతాన్ని వినిపిస్తూ ఆ స్వర్ణకారుడు ‘‘ఇది బంగారం కాదు ఇత్తడి’’ అని చెప్పుకొచ్చాడని పేర్కొన్నది.

He told me it was brass

పరలోక వ్యవహారం కూడా ఇంచుమించు ఇంతే. ఇక్కడ ప్రతి మనిషి తన పనిలో నిమగ్నమై ఉంటాడు. ప్రతి మనిషి తను చేస్తున్న పనిని బంగారంలా భావిస్తాడు. కానీ ఆ స్వర్ణకారుడి పరీక్షలో కూడా బంగారం అని తేలినప్పుడే కదా అది బంగారం అయ్యేది. పరలోక ప్రపంచంలో దేవుడు ప్రతి వ్యక్తి ఆచరణను ఆ ప్రమాణాల ఆధారంగానే పరీక్షిస్తాడు. ఎవరి దస్తావేజు అయితే ఆ పరీక్షలో బంగారం గా ధ్రువీకరించబడుతుందో అతని ఆచరణకే, అక్కడ విలువ ఉంటుంది. ఎవరి దస్తావేజు అయితే ఇత్తడిగా రుజువు అవుతుందో అతని బంగారం ఆ రోజు అతని అవమానానికి, వినాశనానికి సంకేతమవుతుంది. ఇక్కడ ఏ విషయాన్నయితే మనిషి అమూల్యమని భావించి, దాన్ని ఏ కోశానా వదిలేందుకు సిద్ధం కావడం లేదో, ఆ రోజు అదే చర్యను, తనకు దానికి ఎలాంటి సంబంధం లేదనేంతగా అసహ్యించుకుంటాడు. కానీ తీర్పు దినాన తప్పించుకోవడం అతనికి ఏ విధంగానూ సాధ్యపడదు. ఏ విషయాన్నయితే తాను గర్వకారణం గా భావించాడో అదే ఆ రోజు అతని పాలిట అవమానం అవుతుంది.

# 2. స్వేచ్ఛ అంటే ఇష్టా రాజ్యం కాదు

ఈ ప్రపంచంలోని ప్రతి వస్తువుకు యజమాని ఆ దైవమే. మనిషికి ఏది లభించినా,ఆ భగవంతుని దయవల్లనే లభిస్తుంది. ఆ భగవంతుని దయ లేనిదే ఎవరికీ ఏమి ప్రాప్తించదు. అలాంటప్పుడు కొంతమంది ఒక వ్యక్తికి ధర్మసమ్మతంగా లభించిన వస్తువును అతని నుండి లాక్కునేందుకు ప్రయత్నిస్తే అది భగవంతుడు అతనికిచ్చిన వరాన్ని లాక్కోవడమే, భగవంతుని ప్రణాళికలో తల దూర్చడంతో సమానమే అవుతుంది.

ఈ ప్రపంచంలో ఒక వ్యక్తి ఇల్లు గల వ్యక్తిని నిరాశ్రయుణ్ణి చేసేందుకు కుట్ర పన్నితే, ధర్మసమ్మతమైన జీవనోపాధిని పొందుతున్న ఒక వ్యక్తి ఆర్థిక వ్యవస్థను నాశనం చేయ పూనుకుంటే, గౌరవప్రదంగా జీవిస్తున్న ఒక వ్యక్తి జీవితాన్ని అవమానం పాలుజేయ తల పెడితే, తన మా నాన్న. తాను ప్రశాంతంగా జీవిస్తున్న వ్యక్తిని తప్పుడు కేసుల్లో ఇరికించి అతని మనశ్శాంతిని నాశనం చేయాలనుకుంటే, అది దేవుని వ్యవస్థలో జోక్యం చేసుకున్నట్లే. నిమిత్తమాత్రుడైన ఓ మానవుడు సర్వశక్తిమంతుడైన, అన్నిటిపై ఆధిపత్యాన్ని కలిగి ఉన్న ఆ ఒంటరి దేవునితో పోరాటం చేయడంతో సమానం.

ఇలాంటి వృత్తాంతాల అర్థం ఏమిటంటే- దైవం కోరుకున్నాడు, కానీ అతని దాసులకు ఆ పని జరగడం ఇష్టం లేదు. దైవం తన నిర్ణయం ప్రకారం జీవనోపాధిని సమకూర్చాడు కానీ దాసుడు దైవిక ఏర్పాటు ను సమ్మతించడం లేదనే కదా. దైవానికి వ్యతిరేకంగా దాసుల ఈ

తిరుగుబాటు ప్రస్తుత ప్రపంచంలో విజయవంతమైనట్లు కనిపిస్తుంది. కానీ ఈ విజయం కేవలం ప్రస్తుత ప్రపంచంలో ప్రజలకు పరీక్షా స్వేచ్ఛ ఉన్నందున వల్ల సాధ్యమైనప్పటికీ, ఈ పరీక్షా కాలం ముగియగానే మనిషి తనను తాను ఎంత అశక్తుడిగా భావిస్తాడంటే, ఆరోజు అతని వద్ద ఎవరికీ వ్యతిరేకంగా మాట్లాడేందుకు నోట మాటలు రావు. ఎవరి ప్రణాళికలను చిన్నా భిన్నం చేసే ఆలోచనా అతని హృదయానికి తట్టదు.

ప్రస్తుత ప్రపంచంలో మనిషికి స్వేచ్ఛ ఉంది. ఇక్కడ దైవాభిష్టాన్ని పూర్తి కాకుండా చేయడం సాధ్యపడవచ్చు . దైవ ప్రసాదితమైన మనిషి జీవనోపాధికి, అంతరాయం కల్పించేందుకు అతను చేసే ప్రయత్నం సఫలం అవ్వచ్చు. కానీ ఈ పరీక్షా స్వేచ్ఛ ముగిసిన తరువాత వారి పరిస్థితి ఏమిటి? తీర్పుదినాన మాత్రం ఆ దైవం ఏదైతే ఆశిస్తాడో అదే జరుగుతుంది. దైవాభిష్ఠానికి అతీతంగా ఏదీ జరగదు. ఆరోజు దైవం ఆసీనుడై ఇలా అంటాడు- ఈరోజు నేను ఇష్టపడే వారికే ప్రసాదిస్తాను. నా అభిష్టాన్ని రద్దు చేయుగల సత్తా ఎవరికి ఉందో ఇక్కడ చూపించుకోండి.

## 3. సంపద సర్వస్వం కాదు

జూలై 28 1984 న న్యూ స్ట్రైట్ టైమ్స్ టైమ్స్ ఆఫ్ కౌలాలంపూర్ వార్తాపత్రికలో ఒక వార్త ప్రచురితమైంది. 63 సంవత్సరాలు గల, ఒక ఇటాలియన్ జాతి అమెరికన్ కార్పెంటర్ (venero pagsno) న్యూయార్క్ సమీపంలో నివసిస్తున్నాడు. అతనికి ఎనిమిదేళ్లుగా ఉద్యోగం లేదు. యూనియన్ పెన్షన్తో తన జీవితాన్ని నెట్టుకొస్తున్నాడు. కనీసం తన ఇంటి

పక్కనే ఉన్న భూమిలో టమాటా సాగు చేసేందుకు సరిపడా డబ్బులు కూడా అతని దగ్గర లేవు.

అయితే అతను ఒక లాటరీ టికెట్ కొన్నాడు. జూలై 27 1984 న అకస్మాత్తుగా అతను ఆ లాటరిలో మొదటి బహుమతిని గెలుచుకున్నాడని తెలిసింది . ఆ బహుమతి 20 మిలియన్ల డాలర్లు. ఇది ప్రపంచవ్యాప్తంగా గెలిచిన బహుమానాలలో అతిపెద్ద పారితోషికం.

అవార్డు లభించిన వార్త తొలిసారి టెలివిజన్ పై వచ్చింది. ఆ వెంటనే ఆయన కోసం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశాడు. ఈ వార్త విని సంభ్రమాశ్చర్యాలకు గురయ్యానని విలేకరుల సమావేశంలో చెప్పుకొచ్చాడతను. నేను పదేపదే ప్రకటించబడిన నెంబర్ తో నా నెంబర్ ను చెక్ చేస్తూ ఉండిపోయాను. ఈ బహుమానం నాకు లభించిందన్న నమ్మకం ఇప్పటికీ కుదరడం లేదు. వార్త విని గదిలోకి పరిగెత్తుకుంటూ వెళ్లి భార్యను నిద్ర లేపుతూ, “మనం కోటీశ్వరులయ్యామే” అని చెప్పిన నా సంతోషానికి అవధులు లేవు. నాకు కావలసినవన్నీ సమకూరాయి. ఇల్లు వచ్చింది, టమాటాలు వచ్చేశాయి, అని విలేకరులతో తన ఆనందాన్ని వెలిబుచ్చాడు.

I got whatever I need I got my house I got my tomatoes.

ఒక వ్యక్తికి ఈ ప్రపంచంలో సంపద చేజిక్కితే అతని పనులన్నీ నెరవేరినట్లే. అందుకే మనిషి సంపదే సర్వస్వం అనుకుంటాడు. సంపద పొందితే అన్నీ పొందినట్లేనని భావిస్తాడు. అయితే ఈ ప్రపంచం తర్వాత పారలౌకిక ప్రపంచంలో దేవుని అనన్యమైన అనుగ్రహాలను పొందడమే అసలు సంపదను పొందడం అనే విషయాన్ని మనిషి మరచిపోతున్నాడు.

ఒక వ్యక్తి మరణానికి ముందు జీవితంలో ఎదుర్కొనే సమస్యలు, మరణానంతర జీవితంలో ఎదురయ్యే సమస్యలకు పూర్తి భిన్నంగా ఉంటాయి. నేడు సంపద ముఖ్యం. రేపు తీర్పు దినాన విశ్వాసం , సద్గుణ సదాచరణలే అతి ముఖ్యమైనవి. ఈరోజు వస్తువులు మార్కెట్ నుండి లభిస్తాయి కానీ ఆ రోజు వస్తువులన్నీ భగవంతుని కారుణ్యపు నిధి నుండే లభ్యమయ్యేది. నేడు ప్రాపంచిక శాసనాల ప్రకారం మనిషికి స్థాయి లభిస్తుంది. రేపు మనిషి ఏ స్థాయికి అర్హుడో, అతనికి ఏది కావాలో ఏది వద్దో, నిర్ణయించేది నైతిక శాసనాలే

# 4. నష్టపోయే వారెవరు?

దివ్య ఖురాన్లో ఈ విధమైన ప్రస్తావన ఉంది: **నష్టపోయే వారెవరో మేము మీకు తెలుపమంటారా? వారు ఎవరంటే, ప్రాపంచిక జీవితంలో వారి ప్రయత్నాలు అన్నీ రుజుమార్గం నుండి వైదొలగి ఉంటాయి. అయినా వారు తాము చేసేదంతా సవ్యంగానే ఉందని భావిస్తారు. నమ్మకుండా తిరస్కరించిన వారు ఆయన సాన్నిధ్యం లో హాజరు కావలసి ఉన్నదనే విషయాన్ని విశ్వసించని వారు. ఇందువల్ల వారి కర్మలన్నీ వృథా అయిపోయాయి. ప్రళయ దినం నాడు మేము వాటికి ఏమాత్రం విలువనీయము. (18:105)**

అన్ని దౌర్భాగ్యాలలో అది పెద్ద దౌర్భాగ్యమేమిటంటే, మనిషి కష్టపడినప్పటికీ అతనికి దాని ఫలితం లభించకపోవడం. నెలంతా కష్టపడి జీతం తీసుకోకపోవడం. వ్యాపారంలో తన పెట్టుబడినంతా పెట్టి దాని

లాభం పొందకపోవడం. ఎన్నో ఆశలతో ఒక ఇంటిని నిర్మించుకొని అందులో ప్రశాంతమైన జీవితం లభించకపోవడం.

ఒక మనిషికి ఇలాంటి అనిశ్చితమైన పరిణామాలు ఎదురైతే అతను నిరాశా నిస్పృహల్లో కూరుకుపోతాడు. అతని అవయవాలు చచ్చుబడిపోతాయి తాను పడిన కష్టానికి ప్రతిఫలం లభించకపోగా, తన కళ్ళముందే తన ఆశల సౌధం కూలిపోతుంటే చూసస్తూ ఊరుకోగలడా?

ఇది ప్రాపంచిక విషయాల పరిణామం. మరి శాశ్వతమైన పరలోకంలో మనిషి తన కర్మలను వినాశనం పాలవుతూ చూస్తే అతని పరిస్థితి ఏమిటి?

తను జీవితాంతం శ్రమించి నిర్మించిన ఓ కట్టడం తన కళ్ళముందే కూలిపోతే, తన భ్రమలకోట ఒక్క దెబ్బలో శాశ్వతంగా ధ్వంసమయిపోతే అతని పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోగలడా?

ఇహ లోకంలో తాను సంపాదించిన సంపాదనకు పరలోకంలో ఎలాంటి ప్రతిఫలం లభించకపోతే, తాను ప్రపంచంలో ప్రతిష్టించిన మహిమాన్విత గోపురం పరలోకంలో పడి పోతే, ఇహ లోకంలో సంపాదించుకున్న పేరు ప్రతిష్టలన్నీ అక్కడ ఏమాత్రం విలువ లేకుండా పోతే అతని పరిస్థితి ఏమవుతుంది?

తన శ్రమ ను, కష్టాన్నంతా ఇహలోకానికే ధారపోసిన వ్యక్తికి పరలోకంలో ఇలాంటి పరిస్థితే ఎదురవుతుంది మరి. ఇక్కడ మనిషి పరిస్థితి ఒక అభాగ్యునిగా మిగిలిపోతే ఆ దృశ్యం చూడడానికి ఎంత

దైన్యం గా ఉంటుంది. తమ విజయాల గురించి గొప్ప గొప్పగాథలు చెప్పుకునే వారు ఆ రోజు అపజయాల గొయ్యిలో పడిపోతారు. అంబరాలను చుంబించే తమ ప్రగతి వికాసాల పై ఔరా అనే వారు ఆ రోజు ఎలాంటి ప్రగతి వికాసాల పేర్లను ఎరుగనట్లు దయనీయమైన స్థితిలో కనిపిస్తారు.

## 5. మానవుని దౌర్భాగ్యం

డాక్టర్ ఉత్తం ప్రకాష్ (1928 -1982) భారతదేశంలోని ప్రఖ్యాత శస్త్ర వైద్యుడు. ఆలిండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో సర్జరీ విభాగానికి అధిపతిగా ఉన్నారు. డాక్టర్ ప్రకాశ్ కి పద్మభూషణ్ అవార్డు వరించింది. ఫిబ్రవరి 17 న ఢిల్లీలో జరగబోయే అంతర్జాతీయ సర్జరీ కాన్ఫరెన్స్ కి తను అధ్యక్షత వహించాల్సి ఉంది. అయితే ఫిబ్రవరి 14న ఆయన గుండెపోటుకు గురై ఆసుపత్రికి చేరుకునే లోపే ఊర్ధ్వ లోకాలకు చేరుకున్నారు. అప్పుడు ఆయన వయస్సు కేవలం 54 సంవత్సరాలు.

సర్జరీ పై జరగబోయే అంతర్జాతీయ కాన్ఫరెన్స్ విజయం ఆయన వ్యక్తిగత ప్రతిష్టను మరింత పెంచేదై ఉండగా, ఆ వ్యవహారాల్లో అతను అసాధారణ ఆసక్తిని కనబరిచారు. అతను రాష్ట్రపతి సంజీవరెడ్డిని కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవానికి హాజరయ్యేందుకు ఒప్పించాడు. అన్ని ఏర్పాట్లు పూర్తి కాగానే రాష్ట్రపతి భవన్ సచివాలయానికి సమాచారం అందించారు. అయితే కేంద్ర ఆరోగ్య మంత్రి కూడా హాజరైనప్పుడు మాత్రమే రాష్ట్రపతి, వారి సమావేశానికి హాజరు కాలగలరని ప్రోటోకాల్ ప్రకారం ఇది తప్పనిసరి అని తెలియపర్చడం జరిగింది.

అంతకుముందు డాక్టర్ ప్రకాష్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని ఆహ్వానించే విషయాన్ని తన ప్రణాళికలో చేర్చ లేదు. అయితే ఇప్పుడు వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కూడా సమావేశంలో పాల్గొనేందుకు ఆహ్వానించాల్సి వచ్చింది కాబట్టి డాక్టర్ ఉత్తమ్ ప్రకాష్ ఆరోగ్య శాఖ మంత్రి కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయడం ప్రారంభించారు. అయితే అక్కడ మరో ఆటంకం ఏర్పడింది. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సమావేశంలో హాజరయ్యేందుకు సుముఖత చూపలేదు. దాని తొలి కార్యక్రమంలో తనను చేర్చని సభకు హాజరవ్వడం తన ఆత్మగౌరవానికి విరుద్ధమన్నారు. ఈ విషయం డాక్టర్ ఉత్తం ప్రకాష్ కు ఎంత దిగ్భ్రాంతికి గురి చేసిందంటే, సమావేశానికి మూడు రోజుల ముందు అతను భారీ గుండెపోటుకు గురై మరణించారు. ఏ వ్యక్తి తన సమయానికి ముందు మరణించడు కానీ ఒక వార్తాపత్రిక వ్యాఖ్యాత (హిందూస్తాన్ టైమ్స్,16 ఫిబ్రవరి 1982) ఉటంకించిన మాటలు సందర్భోచితమైనవి:

మృత్యువు యొక్క సుదీర్ఘ ప్రయాణానికి బయలుదేరే ముందు ఢిల్లీ లో అందరికన్నా ఎక్కువ ఆందోళనలో కనిపించారాయన.

He was the most worried man in town before he look the long road

నేడు మనిషి తన పరువును పోగొట్టుకోవడాన్ని తట్టుకోలేక పోతున్నాడు. కానీ రేపు రాబోయే తీర్పుదినాన మనిషి పరిస్థితి ఏమిటి? ఆకలి దప్పికలయితే తినేందుకు తాగేందుకు ఏమీ దొరకని దుర్భరమైన పరిస్థితి. తీవ్రమైన ఎండలో మండుతున్నప్పటికీ ఆశ్రయం పొందేందుకు ఎలాంటి నీడా లభించని అగమ్య గోచరమైన స్థితి. శిక్ష నలువైపుల

నుండి చుట్టుముట్టినప్పుడు అతని సహాయానికై చేరుకునేందుకు ఏ సహాయకుడు కానరాని ఆ కఠినమైన సమయంలో మనిషి పరిస్థితి ఏమిటి? మనిషి ఓ చిన్న గులకరాయి గాయాన్ని తట్టుకోలేడు. రేపు అష్ట కష్టాల కడగండ్ల తుఫానును ఎలా తట్టుకోగలడు.

# 6. మృత్యువు నేర్పే గుణపాఠం

అలెగ్జాండర్ ది గ్రేట్ (క్రీ.పూ323-356) గ్రీకు రాజు ఫిలిప్ కుమారుడు. అతను సింహాసనాన్ని అధిష్టించిన పదేళ్లలోనే అప్పటికి తెలిసిన ప్రపంచ భూభాగాపు అధిక మొత్తాన్ని జయించాడు. ఈజిప్టులోని నగరమైన అలెగ్జాండ్రియా, ఇప్పటికీ అతని ఈజిప్టు విజయానికి స్వారక చిహ్నంగా ఉంది. అయితే చివరికి అతని గతి ఏమైంది అన్న విషయానికొస్తే,ఇరాక్ లోని పురాతన నగరమైన బాబిలోనియా రాజభవనంలో అత్యంత నిస్సహాయ స్థితిలో, ఒక నిరుపేద బలహీనమైన వ్యక్తి తన గుడిసెలో మరణించినట్లు తనువు చాలించాడు. తాను తన జీవితంలో ఏమేమి కోరుకున్నాడో వాటన్నిటినీ పొందాడు. అన్నీ పొందిన తర్వాత అకస్మాత్తుగా వట్టి చేతులతో ఈ లోకాన్ని వీడి పోయాడు. ఆపై తన ఏకైక కుమారుడు అతని జీవితంలోనే హత్యగావించబడినందున తన విస్తృతమైన సామ్రాజ్యాన్ని, అతని మరణానంతరం, అతని ముగ్గురు యుద్ధ వీరుల మధ్య విభజించడం జరిగింది.

అలెగ్జాండర్ ఎంత గొప్పవాడంటే, జూలియస్ సీజర్ ఒకసారి స్పెయిన్ లోని అలెగ్జాండర్ విగ్రహం ముందు నుండి వెళుతుండగా, దాన్ని చూసి,అతని ఏడుపును ఆపుకోలేకపోయాడు. పదేళ్లలో అలెగ్జాండర్

చేసిన విజయ కార్యాలలో పదో వంతును కూడా నేను చేయలేకపోయానే, అని విచారం వ్యక్తం చేశాడు.

అలెగ్జాండర్ వ్యతిరేకతను అస్సలు సహించలేడు. వ్యతిరేకత ప్రారంభమైనప్పుడు దాన్ని వెంటనే అణచివేయాలనేది అతని దృక్పథం . అలెగ్జాండర్ అసాధారణమైన విజయాలకు మెరుపు వేగమే కారణమని అందరూ చెబుతారు. అకస్మాత్తుగా వచ్చి శత్రువులపై మెరుపు వేగంతో దాడి చేయగల అతని సామర్థ్యం ప్రపంచంలోని రాజులందరి కంటే అద్భుతమైనది. కానీ మరణం అంతకంటే మెరుపు వేగమనే విషయం రుజువైంది. జూన్ 13, 323 బీసీ లో అతని పై మృత్యు దాడి చేసినప్పుడు తాను ఎంతో నిస్సహాయతతో దానికి లొంగిపోవడం తప్ప మరో మార్గం లేకపోయింది.

మనిషి దేవుని ముందు ఎంత నిస్సహాయుడో అతన్ని తెలియజేసేందుకే మరణం ఆవహిస్తుంది. ప్రతిరోజు మనిషి తన చుట్టూ జరిగే ఎన్నో మరణ సంఘటనలను చూస్తుంటాడు కానీ దాని నుండి గుణపాఠాన్ని గ్రహించడు. అతను జీవితపు ఈ అతి పెద్ద నిజాన్ని ఎప్పుడూ మరచిపోతూనే ఉంటాడు. చివరికి ఏదో ఓ రోజు అకస్మాత్తుగా మృత్యువు అతన్ని కాటేసి, అతనికి లభించిన ఆ పరీక్షా కాలపు జీవితాన్ని దోచేసుకుంటుంది. మరణం మనిషి కొరకు అతిపెద్ద గుణపాఠం. కానీ మనిషి మాత్రం అన్నీ నేర్చుకుంటున్నాడు మృత్యువు నుండి గ్రహించే ఈ గుణపాఠం తప్ప.

# 7. 5 సెకండ్ల వ్యవధిలో

జూన్ 3 1979న నేను మీరట్లో ఉన్నాను. సంధ్యాకాల సమయమది. మౌలానా షకీల్ అహ్మద్ ఖాస్మి, నేను బజారులోని ఓ వీధిలో కలిసి నడుస్తూ వెళుతున్నాము.

అప్పుడే హఠాత్తుగా ఓ సంఘటన జరిగింది. మా ముందు, ఒక ఇంటి ముందు భాగం ఒక్క సారిగా పెద్ద శబ్దంతో కూలిపోయింది. రోడ్డుపై ఇటుక రాళ్లు పేరుకుపోయాయి ఆ సమయంలో ప్రమాదం జరిగిన ప్రదేశానికి మేమిద్దరం కేవలం ఐదు సెకన్ల దూరంలో ఉన్నాము. మనం ఐదు సెకండ్లు ముందు ఉండి ఉంటే, లేదా ఐదు సెకండ్ల తరువాత ఆ ఇల్లు కూలిపోయి ఉంటే, మేమిద్దరం దాని శిథిలాల కింద ఉండే వాళ్ళం. మా ప్రయాణం మేము చేరుకునే గమ్యానికి మార్గమధ్యంలోనే ముగిసిపోయి ఉండేది.

నేను ఆలోచనలో పడిపోయాను. ఒక మనిషికి అతని మరణానికి మధ్య కేవలం ఐదు సెకండ్ల సమయం మాత్రమే ఉంటుందా అని. ఏ మనిషికైనా తన ఐదు సెకండ్ల ప్రయాణం పూర్తయి అకస్మాత్తుగా అతను మరో లోకానికి వెళ్ళిపోతాడనే భయం ఎప్పుడూ ఉంటుంది.

మనిషికి మరణానికి మధ్య కేవలం 5 సెకండ్ల వ్యవధి మాత్రమే ఉందని అర్థమైతే అతని ప్రపంచమే పూర్తిగా మారిపోతుంది. అతను మరో భిన్నమైన వ్యక్తిగా మారిపోతాడు. ఈ లోకంలో ఉంటూనే పరలోకంలో జీవిస్తాడు.

మనిషి ఎప్పుడూ మృత్యువు అంచున నిలబడి ఉన్నాడని

తెలుసుకోవడమే ఈ జీవిత అసలు రహస్యం. మృత్యువు ఆసన్నమైన తరువాత మనిషి హదీసు పదాల ప్రకారం, స్వర్గపు ఉద్యానవనాలలో ని ఒక వనంలో ప్రవేశిస్తాడు లేదా నరక కూపాలలోని ఏదో ఒక కూపంలో నెట్టివేయబడతాడు. మనిషి వేసే ప్రతి అడుగు అతన్ని రెండు విపరీతమైన పరిణామాలలో ఏదో ఒక దానికి చేరువ చేస్తుంది. అయినా మనిషి తనకేమీ తెలియనట్లు నటించడం అతని ప్రాపంచిక నైపుణ్యానికి నిదర్శనం.

ప్రజలు బూటకపు దైవభక్తి పై ఆధారపడి ఉన్నారు అయితే పరలోకంలో నిజమైన దేవుని ఆరాధన మాత్రమే ఉపయోగపడుతుంది. దేవుని యొక్క నిజమైన ఆరాధన ఏమిటంటే మనిషి దైవానికి భయపడాలి. ఆ దైవ భీతి అతని మస్తిష్కం లో అల్లుకుపోవాలి. రేయింబవళ్ళు అతని కాపలాదారునిగా మారిపోవాలి. ఏది చేసినా దాన్ని దైవం చూస్తున్నాడని, అది దైవం ముందే చేస్తున్నాడనే భావన అతని మదిలో మెదలాలి. ఇహలోకం కంటే పరలోకపు చింతన అతని మదిని తొలచివేయాలి.

# 8. అసంపూర్ణమైన జీవితం

శ్రీ పి.యన్. పాఠక్ చాలా కష్టపడి పని చేసే వ్యక్తి, అతను 1958లో న్యూఢిల్లీలోని ఆంగ్ల వార్తాపత్రిక హిందుస్థాన్ టైమ్స్ లో ఓ సాధారణ ఉద్యోగిగా చేరాడు. చివరికి దాని కంపోజింగ్ విభాగంలో డిప్యూటీ సూపరింటెండెంట్ అయ్యాడు. అతను బహుశా మరింత అభివృద్ధి చెంది ఉండే వాడేమో, కానీ డిసెంబర్ 27 1984 న గుండెపోటుతో

మరణించాడు. మరణించే నాటికి ఆయన వయసు 50 సంవత్సరాలు మాత్రమే.

హిందుస్థాన్ టైమ్స్ (డిసెంబర్ 28 1984) అతని ఆకస్మిక మరణాన్ని తెలియజేస్తూ, అతను కష్టపడి పని చేయడం ద్వారానే ఈ ప్రస్తుత స్థితికి చేరుకున్నాడని పేర్కొంది.

He rose to the present position by sheer hard work

మిస్టర్ పాఠక్ ఆలహాబాద్ లో చదువుకున్నాడు. ఆ తర్వాత కొన్నాళ్ళు టైమ్స్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఎక్స్ప్రెస్ లో ఉన్నాడు. ఆ తర్వాత 1958 లో టైమ్స్ ఆఫ్ ఇండియా సిబ్బంది గా చేరాడు. ఇక్కడ అతనికి కష్టపడి పని చేసే అవకాశం లభించింది. 25 ఏళ్లు కష్టపడి దినపత్రికలో అతిపెద్ద హోదాకు చేరుకున్నాడు కానీ ఆకస్మిక మరణ సమయం వచ్చే వరకు అతను ఈ పదవిని కూడా అనుభవించలేకపోయాడు.

వర్తమాన ప్రపంచంలో మనిషి ఎంత విషాదానికి గురవుతున్నాడో తెలిపే ఉదాహరణ ఇది. మనిషి కష్టపడి పని చేస్తాడు. తన శక్తినంతా వెచ్చించి, అభివృద్ధిలో అత్యున్నత స్థాయికి చేరుకుంటాడు. కానీ అతను తన ప్రయత్నాల ప్రయోజనాలు పొందడం ప్రారంభించేందుకు ముందే కాలం చేస్తాడు.

ఈ విధమైన జీవిత ముగింపు ఎంత విషాదకరమైనది. కానీ దీని గురించి ఏ ఒక్కరూ ఆలోచించరు. ప్రతి మనిషి తన పూర్వీకుడు అనుభవించిన ఈ విషాద గాధనే తన జీవితంలో లిఖించుకుంటాడు. అంటే మానవ జీవిత గాధ అసంపూర్ణమైనదని అర్థం. మరి ఆ జీవిత

రహస్యం ఏమిటో, ఏ మార్గాన్ని అవలంబిస్తే మనిషి జీవిత గాథ సంపూర్ణ గాథగా మారుతుందో ఆలోచించేవారు మనలో ఎంతమంది ఉన్నారు.

ప్రతి మనిషి గాథ ఈ ప్రపంచంలో ఒక అసంపూర్ణమైన గాథ. ప్రతి మనిషి తన గమ్యాన్ని చేరుకున్నట్లే కనిపిస్తాడు కానీ అతని జీవితం అగమ్య గోచరంగా మారిపోతుంది. ఈ అంతులేని జీవితం ఎంత విచిత్రం. మనిషి తన జీవిత ఆంతర్యాన్ని తెలుసుకోలేకపోవడం అంతకన్నా విచిత్రమైన విషయం.

## 9. శాశ్వతమైన జీవితాన్ని స్మరించుకోండి

తాబేలు 500 సంవత్సరాలు జీవిస్తుంది. చెట్లు 1000 సంవత్సరాలు భూమిపై నిలవగలవు. పర్వతాలు, నదులు లక్షల సంవత్సరాల వరకు తమ వైభవాన్ని నిలుపుకోగలవు. కానీ మానవ జీవితం ఓ 50, 60 ఏళ్ల కంటే ఎక్కువ కాదు. మనిషి అన్ని సృష్టితాలలో శ్రేష్టమైన జీవి అయినప్పటికీ అతను అన్ని జీవరాశుల్లో కెల్లా అతి తక్కువ జీవితం పొందాడు.

ఇంత కంటే విచిత్రమైన మరో విషయమేమంటే, ఈ చిన్ని జీవితం కూడాను ఓటమి వైఫల్యాల గాథ తప్ప మరొకటి కాదు. మనిషి జీవితం సుఖదుఃఖాల సంగమం కనుకనే అతను అనుభవించే కొద్ది క్షణాల ఆ ఆనందం అతి త్వరలోనే కనుమరుగైపోతుంది. వృద్ధాప్యం, ఆపదలు, అనారోగ్యాలు, నిరంతరం ఆశా నిరాశల మధ్య ఊగిసలాటే జీవితమంటే. ఈ దుఃఖభరితమైన దినాలను దాటుకొని ప్రతి మనిషీ ఓ రోజు మృత్యువు ముందు మోకరిల్లాల్సిందే.

పేదవాడు తనకు ఇల్లు లేదనీ, తన అవసరాలకు సరిపడా డబ్బు లేదని అసంతృప్తితో ఉన్నాడు. మరోవైపు ఉన్నవాడిని చూసి ఆ పేదవాడు అసూయపడే వ్యక్తుల పరిస్థితులూ అంతకన్నా భిన్నంగా లేవు. ఒక పేదవాడు ఎదుర్కొనే సమస్యల కంటే డబ్బు కలిగి ఉండడం ధనవంతుడికి మరింత పెద్ద సమస్యలను సృష్టిస్తుంది. నిత్యం తన చుట్టూ ప్రజలు గుమిగూడి ఉండే ప్రముఖ వ్యక్తికి కూడా రాత్రి పడుకునేటప్పుడు నిద్ర మాత్రలు వేసుకోనిదే నిద్ర పట్టని పరిస్థితి. మొత్తానికి ఈ ప్రపంచంలోని ప్రతీ వ్యక్తి సమస్యలతో సతమతమవుతూనే ఉన్నాడు. ఒకరిది ఒక సమస్య అయితే మరొకరిది మరో సమస్య...

ప్రతికూల పరిస్థితుల నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోగలిగినప్పటికీ ,ఆనందం అని పిలవబడే ఆ అదృష్టాన్ని పొందగలిగినప్పటికీ, ఆనందాల అపారమైన నిధిని కూడబెట్టు కున్నప్పటికీ అది మాత్రం ఎంత కాలం ఉంటుంది ... మహా అయితే ఒకటి రెండు రోజులు ...ఆ తర్వాత ఆకస్మాత్తుగా మృత్యుదూత మిమ్మల్ని మట్టు బెట్టేందుకు వస్తాడు. అప్పుడు మీ నగా నట్ర, సైన్యం సంపదా ఏదీ మిమ్మల్ని కాపాడలేదు. గగనతనంలో విహరించే విమాన ప్రయాణికుడైనా, గుడిసెలో జీవనం సాగించే వాడినైనా, అందమైన బంగాళాల్లో అష్టైశ్వర్యాల జీవితాన్ని ఆస్వాదించే అధికుడైనా, మృత్యువుకు ఎవ్వరూ అతీతులు కారు... మృత్యువు ప్రతి మనిషి జీవిత కఠోర వాస్తవం ..

మృత్యువు మనిషి ఈ రోజును దాటి రేపటి కొరకు ఆలోచించాలనే గుణపాఠాన్ని నేర్పుతుంది. మరణం తర్వాత శాశ్వతమైన ప్రపంచాన్ని

గుర్తుచేస్తుంది. మృత్యువు నుండి ఈ గుణపాఠాన్ని గ్రహించిన వ్యక్తి విజయాన్ని సాధిస్తాడు. గ్రహించలేని వ్యక్తి, అతని ఆనంద దీపాలు అతి త్వరలోనే ఆరిపోతాయి .తుదకు అతను గాఢాంధకార చీకటిలో కూరుకుపోయి శాశ్వతమైన శిక్షను అనుభవిస్తాడు.

# 10. మృత్యువు కబళించిన వేళ

ఫిబ్రవరి 1979లో ఇరాన్లో షా ప్రత్యర్థులు తమ శక్తిని పుంజుకున్నారు. ఆ తర్వాత రహస్యంగా విప్లవాత్మక న్యాయస్థానాలు ఏర్పడ్డాయి. పైపై విచారణ అనంతరం షా ఆదేశానికి అనుగుణంగా ప్రత్యర్థులను అణచివేసేందుకు ప్రయత్నించిన అధికారులను కాల్చి చంపారు. దీనికి సంబంధించి వచ్చిన వార్తలు గుణపాఠం గరిపే విధంగా ఉన్నాయి.

ఇరాన్ రాజకీయ నాయకుడు రబీషా పోలీసు సావాకు (Savak) లో ఉన్నతాధికారి. ఏప్రిల్ 9 1979 న తెహరాన్ లో అతన్ని కాల్చి చంపేశారు. ఇరాన్లో ఏర్పడిన కొత్త విప్లవ ప్రభుత్వంలో ఆయనపై విచారణ జరిగింది. రైటర్స్ ప్రకారం, తన ప్రకటనలో ఆయన న్యాయస్థానం లో ఇలా అభిప్రాయపడ్డారు:

> I am sorry I served somebody until it was too late to discover he was nothing

నేను ఇరాన్ అధ్యక్షుడి ఆదేశాలను పాటించినందుకు చింతిస్తున్నాను. అవన్నీ అవాస్తవమని నాకు చాలా ఆలస్యంగా తెలిసి వచ్చాయి.... ఇదే పరిస్థితి మరణ సమయంలో పెద్ద ఎత్తున

సంభవిస్తుంది. మనిషి తన కోరికల వెంట పరుగులు పెడతాడు. చివరికి మృత్యువు కబళించినప్పుడు అతను కళ్ళు తెరుస్తాడు. ఏ అందమైన పదజాల భావనలలో తాను జీవించాడో, వాటిలో ఏ మాత్రం వాస్తవం లేదని గ్రహిస్తాడు. మృత్యువు కబళించిన తరువాత అకస్మాత్తుగా అప్పుడతనికి తెలిసి వస్తుంది. కానీ అప్పుడు తెలిసి మాత్రం లాభమేమి? అది ప్రతిఫలం పొందే సమయం. ఆచరణా సమయం అయితే సమాప్తం అయిపోయింది.

అదేవిధంగా రైటర్స్ ప్రకారం, మరో నిందితుడు జనరల్ ఖాజా నూరి కోర్టు ముందు సంజాయిషీ ఇచ్చుకుంటూ ఇలా అన్నాడు.

because of the heavy censorship I was unawhere of the real situation

భారీ సెన్సార్షిప్ కారణంగా నేను వాస్తవ పరిస్థితిని గ్రహించ లేకపోయాను.

పరలోకంలో కూడా మనిషి పరిస్థితి ఇలాగే ఉంటుంది. ఒక వ్యక్తి తన ఊహా ప్రపంచంలో ఎలా మునిగిపోయి ఉంటాడంటే, అతనికి బయటి ప్రపంచపు వాస్తవాలు ఏమీ తెలిసి రావు. తన మనోకాంక్షల ఊబిలో చిక్కుకొని పదాలకు తన సొంత అర్థాలను ఆపాదిస్తాడు. వాటి ఆధారంగానే జీవిస్తుంటాడు. తన సహజ అభిరుచి ప్రకారం ఒక కల్పిత ప్రపంచాన్ని సృష్టించుకుంటాడు. అందులోనే సంతృప్తి పొందుతుంటాడు. తన అభిలాష మేరకు ప్రాపంచిక ప్రయోజనాల నిమిత్తం తన చుట్టూ ఒక కల్పిత వలయాన్ని ఏర్పరచుకుంటాడు. ఒక శాశ్వత జీవితంలో స్థిరపడిన మాదిరిగా రేయింబవళ్లు అందులోనే జీవిస్తూ ఉంటాడు. ఆ

తరహా జీవితంలోనే, చివరికి ఓ రోజు మృత్యువు అతన్ని కబళిస్తుంది. అతని భ్రమల ప్రపంచపు తెరను తొలగిస్తుంది. అతని ఆలోచనలు సిద్ధాంతాలు ఊహాజనితమేననీ, అతను రాసిన పదాలలో ఎలాంటి పరమార్థం లేదనీ అప్పుడు అతనికి తెలిసిపోతుంది. ఏ వ్యాపకాలలో నైతే అతను నిమగ్నమై ఉన్నాడో వాటికి పారలౌకిక ప్రపంచంలో ఎలాంటి స్థానం లేదని, ఏ కార్యాలనైతే దైవం, ధర్మం పేరిట చేశాడో అవి కేవలం తన స్వార్థ ప్రయోజనాలేననీ, తన అహాన్ని సంతృప్త పరిచేందుకు చేసినవేననీ, అందులో ఎటువంటి దైవ ప్రసన్నత దాగిలేదని ఇట్టే తెలిసిపోతుంది.

# 11. 60 కిలోమీటర్లు

జాబిర్ హుస్సేన్ ఓ రైల్వే గార్డు. ఆయన పదవీకాలం ముగిసింది. జులై 17 1981 న బల్లాస్పూర్ ఎక్స్ప్రెస్ లో ఇండోర్ కి ప్రయాణించారు. జూలై 18 నుండి పదవి విరమణ చేయనున్న ఆయన గార్డుగా ఇదే చివరి ప్రయాణం అతనిది. రిటైర్మెంట్ తరువాత తన శేష జీవిత ప్రణాళిక అంతా రూపొందించుకున్నాడు. ఈ ప్రణాళికను అమలుపరిచే సమయం ఆసన్నమైందని అతను అనుకున్నాడు. రైల్వే గార్డుగా తన చివరి డ్యూటీకి బయలుదేరినప్పుడు అతను తన స్నేహితులతో చెప్పిన మాటలివి:

"రేపు నా మరో జీవితం ప్రారంభమవుతుంది".

అయితే ఈ ప్రయాణం నిజంగా జాబిర్ హుస్సేన్ కు చివరి ప్రయాణం అయింది. ఆ తర్వాత అతని మలి జీవితం ప్రారంభమైంది కానీ అది తాను భావించినట్టుగా కాదు, మరొక విధంగా. ఆయన

ప్రయాణించే రైలు గమ్యస్థానికి 60కిలోమీటర్ల దూరంలో ఉండగా, వెనుక నుండి వస్తున్న కార్గో వాహనం ఆ రైలును ఢీ కొట్టింది. గార్డు ఉన్న భోగి అంతా తునాతునకలై పోయింది. జాబిర్ హుస్సేన్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. ఒక రైల్వే అధికారి ఈ ప్రమాదం పై వ్యాఖ్యానిస్తూ ఇలా అన్నాడు:

> 60 kilometres more and it would have been the end of his official journey

జాబీర్ హుస్సేన్ ఇంకా 60 కిలోమీటర్లు ప్రయాణించి ఉంటే, రైల్వే ఉద్యోగిగా అతని ప్రయాణం పూర్తయ్యేది. (ఇండియన్ ఎక్స్ప్రెస్, జూలై 18 1981)

ఈ ప్రపంచంలోని ప్రతి మనిషి పరిస్థితి ఇంతే. మనిషి తన జీవితాన్ని సుదీర్ఘమైన జీవితంగా ఊహించుకుంటాడు. తన ప్రయాణం 60 కిలోమీటర్ల తర్వాత పూర్తవుతుందని భావిస్తాడు కానీ మరణ దూత 60 కిలోమీటర్లకు ముందే అతన్ని పట్టుకుంటాడు. ప్రతి మనిషి తన "రేపటి"భవిష్యత్తు ప్రణాళికలు చేసుకుంటాడు. కానీ అకస్మాత్తుగా మృత్యువు కబళించి వేసి అతని రేపటి భవిష్యత్తు, 17 జులై, 18 జూలై ,19 జూలై ఒకదాని తర్వాత ఒకటి వచ్చే తేదీల ఈ ప్రపంచంలో ప్రారంభం కాదని, ఈ ప్రపంచ క్యాలెండర్లు చుట్టబడి, శాశ్వతమైన ప్రపంచంలో అతని రేపు ప్రారంభమవుతుందని తెలియజేస్తుంది. మనిషి ఎక్కడైతే తన ప్రయాణం ముగిసిందని భావిస్తాడో అక్కడి నుండే అతని అసలు ప్రయాణం మొదలవుతుంది.

# 12. పుట్టుక గిట్టుట కొరకే

కర్ణాటక గవర్నర్ మిస్టర్ గోవింద్ నారాయణ్ కుమార్తె అయిన నందిని సెప్టెంబర్ 4 1994 న ఢిల్లీలో మరణించినప్పుడు, ఆమె వయసు కేవలం 30 ఏళ్ళు మాత్రమే. ఆడుతూ పాడుతూ హాయిగా జీవించే ఓ జీవితం ఒక్కసారిగా మూగబోయింది.

నందిని చాలా తెలివిగల అమ్మాయి, ఆ పై ఆరోగ్యంగా ఉండే అమ్మాయి కూడా. ఆమె విద్యాభ్యాసాలన్నీ ఆంగ్ల భాషలోనే జరిగాయి. ఆ తర్వాత యూ.ఎస్ నుండి జర్నలిజం పట్టా పొందింది. ఆమె హిందుస్తాన్ టైమ్స్ లో సీనియర్ రిపోర్టర్. తన విలక్షణమైన ప్రత్యేకతల కారణంగా వార్తాపత్రిక సహోదరులలో ఎంతో పేరు గడించింది. ఆమె సహోద్యోగిని చెప్పిన మాటలో నందిని జీవిత దృక్పథాన్ని అర్థం చేసుకోవచ్చు:

She loved life to full and wanted to live it to the full

ఆమె జీవితాన్ని మనస్ఫూర్తిగా ప్రేమించింది. చివరి వరకు పరిపూర్ణంగా జీవించాలని కోరుకుంది.

నందిని మరణం పై ఆమె తోటి విలేకరులు ఒక జ్ఞాపకార్ధాన్ని (హిందుస్థాన్ టైమ్స్, సెప్టెంబర్17 1981) ప్రచురించారు. ఈ జ్ఞాపకార్ధానికి చివరిలో నందిని మృతి ప్రతి మనిషి మృత్యువుకు ఒక నిర్ణీత సమయం ఉందనే కఠినమైన వాస్తవాన్ని గుర్తుచేసిందని రాసి ఉంది.

It is a cruel reminder of the fact that there is a deadline for everyone

ఎంత విచిత్రం! ఆడుతూ పాడుతూ హాయిగా జీవించే, ఓ జీవితం హఠాత్తుగా ఆగిపోతుంది . చిరునవ్వు చిద్విలాసాలతో కూడిన జీవితం గడ్డి పోచ కన్నా హీనంగా, ఒక్కసారిగా వాడిపోతుంది. ఆశలు, ఆకాంక్షలతో అలరారే ఓ ఆత్మ ఒక్కసారిగా ఈ జగత్తు తెర నుండి కనుమరుగైపోతుంది. ఆమె ఆశలు ఆకాంక్షలతో ఎటువంటి సంబంధం లేనట్లుగా దూరంగా జరిగిపోతుంది.

జీవితం ఎంత అర్థమంతమైనది, కానీ దాని ముగింపు ఎంతో నిరర్థకంగా మారిపోతుంది. మనిషి ప్రతి విషయంలో స్వేచ్ఛగా ఉంటాడు కానీ మృత్యువు ముందు అతను ఎంత నిస్సహాయుడు. మనిషి తన కోరికలను ఆకాంక్షలను ఎంతగానో ప్రియప్రదంగా భావిస్తాడు కానీ ప్రకృతి నిర్ణయం అతని ఆశలు ఆకాంక్షలన్నిటినీ అత్యంత కర్కశంగా అణచివేస్తుంది.

మనిషి తన మృత్యువును ఎప్పుడు స్మరిస్తూ ఉంటే, అతను అవిధేయునిగా మారడు. విజయవంతమైన జీవితం యొక్క ఏకైక రహస్యం ఏమిటంటే మనిషి తన పరిమితుల్లో జీవించేందుకు ఇష్టపడాలి. నిస్సందేహంగా మరణం ఈ నిజాన్ని గుర్తుచేసే అతిపెద్ద గురువు.

# 13. కఠోరమైన వాస్తవం

మనిషి ఊహించదగిన, అనూహ్యామైన క్షణాల్లో అత్యంత తీవ్రమైన ఆ క్షణం మృత్యుక్షణమే. ఈ ప్రపంచంలో మనిషి ముందు మృత్యువు కన్నా విషాద భరితమైన సమయం మరొకటి లేదు.

మృత్యువు అనేది జీవితంలో అత్యంత కష్టతరమైన దశకు

ప్రయాణం. ఇది మనిషిని పూర్తి అశక్తత నిస్సహాయత, నైరాశ్య దశకు చేర్చేటటువంటి ఆయుధం. ఈ ప్రపంచంలో ప్రతి ఆపదకు ఒక అవధి ఉంది కానీ అవధులు లేని ఆపదల ప్రపంచంలోకి మనిషిని నెట్టేసేది మృత్యువు.

ఈ ప్రపంచంలో మనిషి వాస్తవిక పరిస్థితి అదే. మనిషి స్వతహాగా ఎంత బలహీనుడంటే, ఓ చిన్న బాధను కూడ తట్టుకోలేడు. చిన్న సూది గుచ్చుకున్నా, ఒక రోజు ఆకలి దప్పికలతో అలమటించినా, కొన్ని రోజులపాటు నిద్రాభంగం కలిగినా, అతని అస్థిత్వమంతా ఉక్కిరిబిక్కిరవుతుంది. ఈ ప్రస్తుత ప్రపంచంలో అతని అవసరాలకు అనుగుణంగా అన్ని వస్తువులున్నాయి కనుక తన నిస్సహాయతను అంతగా అర్థం చేసుకోడు. అసలు వాస్తవాన్ని మరిచిపోతుంటాడు.

నింగి, నీరు, గాలి,వెలుతురు, ఆహారం సమస్త ప్రకృతి వనరులను అతని వశం చేసి, నాగరికతను సృష్టించే అవకాశాలన్నీ ఉన్న ఈ వర్తమాన ప్రపంచాన్ని మనిషి నుండి దూరం చేస్తే, అంతరిక్షంలోని మరే ఇతర గ్రహంలోనూ తన ప్రపంచాన్ని సృష్టించుకోలేడు. ఆ తరువాత అతని పరిస్థితి అంధకార చీకటిలో చచ్చాడుతూ తిరగడం తప్ప అతను ఏమీ చేయలేని నిస్సహాయమైన స్థితి.

ప్రపంచంలో మనిషి పై కష్టాల కడగండ్ల ఆపదలు పడినప్పుడు నిట్టూర్పును విడుస్తాడు. కానీ రాబోయే రోజు గురించి అతనికి తెలిస్తే ఓ దేవా! గతించిన దానికంటే గతించబోయేది చాలా తీవ్రమైనదనే సత్యాన్ని పలుకుతాడు. మనిషి ప్రపంచంలో గౌరవాదరణలను పొందితే, గర్వంతో విర్రవీగుతాడు. ఆ రాబోయే క్షణాలను తలచుకుంటే, ఓ దేవా!

రాబోయే శాశ్వత ప్రపంచంలో ఏ మాత్రం పనికిరాని ఆ గౌరవమర్యాదలు, పేరు ప్రతిష్టలకు ఎలాంటి విలువ లేదంటూ నిట్టూర్చుతాడు.

మృత్యువు మన జీవితానికి ముగింపు కాదు. ఇది మరో కొత్త జీవితానికి నాంది. ఈ కొత్త జీవిత వేదిక కొందరికి కష్టాలు కడగండ్ల త్రోవ అయితే, మరికొందరికి శాశ్వతపు సుఖ సౌఖ్యాలను అనుభవించే వారధి అవుతుంది .

# 14. మృత్యు కౌగిట్లో:

మనిషి దాటవలసిన అత్యంత ముఖ్యమైన మజిలీ మృత్యువు. జీవితం లభించడం అనేది మన చేతుల్లో లేదు. కానీ ఆ లభించిన జీవితానికి మృత్యువు రావడం అనేది మాత్రం తథ్యం. ఈ ప్రపంచంలో జీవించే ప్రతి వ్యక్తి ఏదో ఒక రోజు చనిపోతాడు. తన కళ్ళతోచూసే, నోటితో మాట్లాడే ప్రతి వ్యక్తి ఏదో ఒక రోజు అతని కళ్ళు కాంతి హీనమవుతాయి. అతని నోటికి సీలు వేయబడుతుంది. ప్రతి మనిషి ఏదో ఓ రోజు మృత్యు కౌగిట్లోకి జారుకుంటాడు. అప్పుడతను తన వెనుక ప్రపంచాన్ని వీడి,తన ముందుండే పరలోకపు ప్రపంచంలో అడుగిడుతాడు. ఎప్పటికీ తిరిగి రాని ఈ ప్రపంచాన్ని వీడి మరెప్పటికీ అంతం కాని ఆ పరలోకాన్ని చేరుకుంటాడు. తన పరీక్షా స్థలం నుండి తన కర్మల పర్యవసానాన్ని అనుభవించే చోటికి చేరుకుంటాడు.

మనిషి జీవితం క్షణభంగురం, మృత్యువు అనివార్యం. మనం ఈ ప్రపంచంలో జీవిస్తున్నామంటే దానర్థం ఇంకా మనకు మృత్యు రాలేదనే. మరణానికి నిర్ణీత సమయం అంటూ ఏదీ లేదు. అనుక్షణం

మనం మృత్యువైపు సాగిపోతున్నాము. మనం మన జీవితం కంటే మృత్యువుకు దగ్గరగా ఉన్నామనే విషయాన్ని మరవకూడదు. ప్రజలు మనం బ్రతికే ఉన్నామనే భ్రమలో ఉన్నారు కానీ నిజానికి వారు చనిపోయి ఉన్నారు. మృత్యువుకి ఒక నిర్ణీత సమయం అంటూ లేనప్పుడు, అది ఏ క్షణంలోనైనా మనల్ని కబళించగలదన్నప్పుడు, అది మనతో పాటే ఉందనడమే, దాని గురించి మనం చెప్పే సరైన విషయం అవుతుంది. అది ఏదో ఓ రోజు రానున్నది, అనేకంటే వచ్చేసింది అనడమే మేలు. ఒక హదీసులో మృత్యు గురించి ఇలా చెప్పడం జరిగింది.

**సమాధిలోని వ్యక్తులలో మిమ్మల్ని మీరు లెక్కించుకోండి.**

మనిషి జీవితం సమాప్తం చేసే ఆ మరణం మన జీవితంలో జరిగే అతిపెద్ద భయానకమైన ఘటన. మరణం జీవితానికి ముగింపు మాత్రమే అయితే అంత భయానకమైనది అయి ఉండేది కాదు. మరణం అంటే నడిచే చూడగలిగే వినగలిగే మానవుడు భవిష్యత్తులో తన ఉనికిని కోల్పోతాడని మాత్రమే అర్థం చేసుకుంటే అది ఎంత భయానక పరిస్థితి అయినప్పటికీ, తాత్కాలికమైన ప్రమాదమే అయి ఉండినప్పటికీ, ఇంత విచారించాల్సిన అవసరం ఉండేది కాదు. కానీ అసలు సమస్య ఏమిటంటే మరణం మన జీవితానికి ముగింపు కాదు ఇది నిత్య జీవితానికి నాంది.మరణం అంటే మీరు శాశ్వతమైన ప్రపంచంలోకి ప్రవేశించారని అర్థం.

ప్రతి వ్యక్తి తన జీవితం నుండి మరణం వైపు ప్రయాణిస్తున్నాడు. కొందరి ప్రయాణం ఇహలోకం కోసం అయితే, మరికొందరి ప్రయాణం పరలోకం కోసం. కొందరు కనిపించే పదార్థాలలో జీవిస్తే, మరికొందరు

దాగి ఉన్న వాస్తవాలలో జీవిస్తున్నారు. కొందరు తమ కోరికలు, మనోకాంక్షలను సంతృప్త పరిచేందుకు జీవిస్తుంటే, కొందరు దైవభీతి, భగవంతుని ప్రేమను కానగలగటం మార్గంలో తపిస్తున్నారు. రెండు రకాల వ్యక్తులు తమ అలసటను దూరం చేసుకునేందుకు రోజు గడుపుతారు. మరుసటి రోజు మళ్లీ నిద్రలేచి, తమకు నచ్చిన ప్రపంచంలోకి అడుగు పెడతారు. ఈ ప్రపంచంలో ఇద్దరూ ఒకేలా కనిపించినప్పటికీ మృత్యువు తరువాత వచ్చే ఆ గమ్యంలో ఇద్దరి పరిస్థితి మాత్రం ఒకేలా ఉండదు. ఎవరైతే దైవ భీతి పరలోక చింతనతో జీవిస్తారో వారు తమను తాము కాపాడుకుంటారు. ఎవరైతే ప్రాపంచిక ప్రలోభాలు, మనోకాంక్షల దాస్యానికి గురై ఉన్నారో వారు తమను తాము వినాశనం పాలు చేసుకుంటున్నారు.

# 15. మృత్యు ఘంటికలు

నేడు ప్రజలు ఏ మాత్రం అలసత్వానికి గురికాకుండా అనర్గళంగా మాట్లాడే వాగ్దాటికి అలవాటుపడ్డారు. ఓ రోజు వీరి మాటలు మూగబోయే రోజు రానుంది. అక్కడ వారి ఏ ఒక్క మాటకి ఎలాంటి విలువ ఉండదు. తమ వాగ్దాటిని వినే శ్రోతలు ఉండరు. ఆ మాటలను ముద్రించే ఏ ప్రింటింగ్ ప్రెస్ ఉండదు. వారి మాటలు నలువైపులా మారు మ్రోగించే లౌడ్ స్పీకరు ఉండదు. ఆ రోజు అక్కడ వారి ఆశల సౌధం కూలిపోయి, నిరాశ నిస్పృహల చిత్ర గీతాల్లో నలువైపులా చూస్తుండి పోతారు. వారు ప్రపంచంలో సత్యాన్ని తిరస్కరించడానికి ఏ పదాలను ఉపయోగించారో వాటికి ఏమాత్రం విలువ లేదని ఆరోజు తెలిసిపోతుంది. ఈ ప్రపంచం పరీక్షా ప్రపంచం కాబట్టి ఇక్కడ మనం

ఎలాంటి మాటలను అయినా అంగీకార యోగ్యంగా మలచుకోవచ్చు. ఒక అసత్య విషయాన్ని కూడా అద్భుతమైన పదాలతో వర్ణించవచ్చు. కానీ మరణానంతరం వచ్చే ఆ ప్రపంచంలో సత్యం మాట్లాడమే సాధ్యమవుతుంది. ఎలాంటి తప్పుడు పదాలు అంగీకార యోగ్యం కావు.

ఒక హదీసులో ఇలా ఉంది: మీ సుఖాలను హరింపజేసే మృత్యువును అతిగా స్మరించండి. ఒక వ్యక్తి మరణం అనే వాస్తవాన్ని గుర్తించగలిగితే అతని కోసం ప్రపంచంలో ఉన్న పదార్థాలన్నీ అవాస్తవమైపోతాయి. ఎవరిపైన అయితే అన్యాయానికి పాల్పడి దౌర్జన్యం చెలాయిస్తాడో అతను నరకాగ్నిలో కాలే ప్రమాదాన్ని కొని తెచ్చుకున్నట్లే. ఏ సంపదనైతే మనిషి సర్వస్వం అని భావించి దాన్ని కూడ బెట్టడంలో తన శక్తినంతా ధారబోస్తాడో, దాన్ని అనుభవించక ముందే మృత్యువు అతన్ని కబళిస్తుంది. అతను సంపాదించిన ఆస్తినంతటితో అతన్ని దూరం చేసేస్తుంది. ఈ స్పష్టమైన వాస్తవాన్ని మనిషి గ్రహించినట్లయితే, సంపద వెనుక వెర్రివాడిగా పరిగెత్తడు. మనిషికి ఎవరితో నైనా భేదాభిప్రాయాలు ఏర్పడితే, అతన్ని చెరిపేసేందుకు, నాశనం చేసేందుకు సైతం పూనుకుంటాడు. కానీ తన విధ్వంసక ప్రణాళిక నెరవేరక ముందే మృత్యువు అతనికి అతని శత్రువుకి మధ్య వారధిగా నిలుస్తుంది. ఆ క్షణాన తన శత్రువును అదే స్థితిలో వదిలి ఈ లోకాన్ని విడిచి వెళతాడు. మనిషి మనసులో ఈ యదార్థం తాజాగా ఉంటే, అతను ఎవరిపైనా ఎటువంటి చర్యలు తీసుకోడు. మనిషి ముందు ఒక సత్యం ప్రస్ఫుటమైన తరువాత అతను దాన్ని అంగీకరించేందుకు సిద్ధం కాడు ఎందుకంటే తాను గనుక అంగీకరిస్తే తన స్థానాన్ని కోల్పోతాడేమోననీ, తాను

నిర్మించుకున్న కల్పితపు కలల సౌధం కూలిపోతుందేమోనని భావిస్తాడు. కానీ సత్యతిరస్కారానికి కొన్ని క్షణాలు రోజులు గడవకముందే మృత్యువు అతన్ని అతని గొప్పతనపు గోపురాన్ని కూల్చివేస్తుంది. అతని ప్రణాళికా రచనలన్నీ విచ్ఛిన్నమైపోతాయి. అతను మృత్యువుకు ముందే కొన్ని క్షణాల తరువాత అంగీకరించబోయే ఆ వాస్తవాన్ని గ్రహించి ఉన్నట్లయితే సత్యాన్ని తిరస్కరించేందుకు సాహసించి ఉండేవాడు కాదేమో.

మరుసటి రోజు కాలి బూడిద అయ్యే ఇంటిని కొనుగోలు చేసేందుకు ఎవరూ ముందుకు రాడు. మరుసటి క్షణంలో విలయతాండవాన్ని సృష్టించే నగరంలోకి ఎవరూ ప్రవేశించరు కూడాను. కానీ అతి పెద్ద భయానకమైన విలయతాండవాన్ని సృష్టించే మృత్యు విషయంలో ప్రతి వ్యక్తి ఎంత అలక్ష్యానికి గురై ఉన్నాడో ఆలోచిస్తేనే ఆవేదన కలుగుతుంది.

## 16. మృత్యువు అన్నింటినీ నిర్వీర్యం చేస్తుంది

ఈ ప్రపంచంలో ఆచరణ పేరిట చేసే ప్రతిదీ నిష్క్రియత్వానికి పరాకాష్ట అని ప్రజలకు తెలిసినప్పుడు, ఎంత ఆశ్చర్యాస్పదంగా ఉంటుంది. ప్రజలు తమ పేరు ప్రతిష్టలను ఇనుమడింప చేసుకుంటూ ఎంతో సంబరపడిపోతున్నారు, దైవాదేశాల ముందు తమను తాము సమర్పించుకోవడమే సిసలైన గొప్పదనం అనే విషయాన్ని గుర్తించడం లేదు. తాము చేసిన తప్పిదాలకు తప్పుడు వివరణలు ఇస్తూ, విజయం సాధించారనుకుంటున్నారు. కానీ తమ తప్పిదాలను మనస్ఫూర్తితో అంగీకరించడమే వారి విజయానికి నాంది అనే విషయాన్ని

మరచిపోతున్నారు. వారికి ఇవ్వబడిన పదాలు దైవ స్తోత్రములు, దేవుని ప్రస్తుతులకై ఉపయోగించుకోనేందుకైతే వారు తమ పదజాలాన్ని మానవుల గొప్పదనాన్ని కొనియాడేందుకు ఉపయోగించుకుంటున్నారు. వారిలో దైవభీతి, ప్రేమానురాగాలను దైవానికి ధారపోసేందుకు వొసగబడితే ఇతరత్రా విషయాలను తమ భావోద్వేగాలకు కేంద్రంగా మార్చుకున్నారు. సంపదను కూడబెట్టడమే గొప్ప విషయంగా భావించారు. అయితే తమ సంపదను దైవ మార్గంలో ధారబోసి తాము సంతుష్టులుగా మారడమే అన్నిటికన్నా గొప్ప విషయమని మరిచిపోతున్నారు. బలహీనులను ఆదరించడం వారి కర్తవ్యం అవ్వాల్సింది పోయి, బలహీనులను విస్మరించి బలవంతులను స్వాగతించ నారంభించారు. విశ్వ పరమార్ధాల నిశ్శబ్దపు సముద్రంలో స్నాన మాచరించడం వారికి శ్రేయోదాయకమైనది, కానీ వారు అల్లకల్లోలపు వాతావరణాన్ని సృష్టించడంలో తలమునకలై ఉన్నారు. ఆత్మ ప్రక్షాళన చేసుకోవడంలో వారి అభివృద్ధి రహస్యం దాగి ఉంది, కానీ వారు ఇతరుల తప్పులను ఎంచడంలో నిమగ్నమై ఉన్నారు. ఐహిక సంపద, ప్రాపంచిక గౌరవం దక్కితే, దాన్ని అవాస్తవంగా పరిగణించి,దానిపై తమకున్న నిరాశక్తతను చాటుకోవాల్సింది పోయి దాన్నే గొప్ప విషయంగా భావించ సాగారు.

నేటి ప్రపంచంలో ప్రజలు ఇతరుల అణచివేతను ప్రకటించడానికి ఎంతో ధీశాలురు గా మారారు. తమ అణచివేతలను తెలుసుకునేంత ధైర్యం వారికి లేదని తెలిసినప్పుడు వారి పరిస్థితి ఏమిటి? ప్రజలు మిధ్యా దైవాల ఆశ్రయాలను పొంది, వాటినే తమ బలమైన కోటలుగా

మార్చుకున్నారు. కానీ వారికి ఆశ్రయమిచ్చేందుకు దైవం తప్ప మరొక బలమైన శక్తి ఏది లేదని అర్థమైనప్పుడు, వారి పరిస్థితి ఏం కానుంది? ఏమో తమకు పాలుపోయిన మాటలు చెప్పి, ఇక్కడ నిర్దోషులుగా ప్రకటించుకుంటున్నారు, కానీ వారి దోషితత్వాన్ని నిరూపించే అసలు వాస్తవాలు వెల్లడైనప్పుడు వారి పరిస్థితి ఏమవుతుంది? ప్రజలు ప్రాపంచిక ప్రయోజనాలను సాధించి, తమకు కావలసింది అంతా పొందారని సంతృప్తికరంగా ఉన్నారు, కానీ మృత్యువు వాటన్నిటినీ నిర్వీర్యం చేసినప్పుడు, వాస్తవానికి వారు ఏమి సాధించలేదనే విషయం తెలిసినప్పుడు వారి గతి ఏం కానుంది? ప్రజలు ఇతరుల తప్పుల జాబితాను రూపొందిస్తున్నారు, కానీ దైవ దూతలు స్వయానా వారి తప్పుల జాబితాను వారి ముందు పొందుపరిచినప్పుడు వారి పరిస్థితి ఏమవునున్నది? ప్రజలు ఈ జీవితాన్ని అసలు సమస్యగా భావిస్తున్నారు, కానీ అసలు సమస్య వారి ఐహిక జీవితం కాదు, మృత్యువని తెలిసినప్పుడు వారి పరిస్థితి ఏమిటి? తమ స్వయం కల్పిత ప్రమాణాల ప్రకారం తమను తాము సత్య పథగాములుగా భావిస్తున్నారు, కానీ దైవం నిర్దేశించిన ప్రమాణాలకు సరితూగే విషయమే సత్యమని వెల్లడైనప్పుడు వారి పరిస్థితి ఏమిటి? తమను స్వాగతించే సమూహాన్ని చూసి ప్రజలు సంతోషాతిశయంతో ఉవ్విళ్లూరుతున్నారు. ఎవరినైతే దైవం, దేవుని దైవదూతలు స్వాగతించేందుకు నిరీక్షిస్తుంటారో, వారే అసలైన అదృష్టవంతులని తెలిసినప్పుడు వారి పరిస్థితి ఏమిటి? ప్రతి మనిషి తన సంతోషాల స్వీయ ప్రపంచాన్ని సృష్టించుకున్నాడు. అందులోనే అతను సంతృప్తికరంగా జీవితం కొనసాగిస్తున్నాడు. కానీ ప్రళయం అటువంటి భ్రమల ప్రపంచాన్ని బద్దలు చేస్తుంది. అప్పుడు ఎవరైతే

దైవ ''గృహాన్ని'' తన ఆశ్రయంగా చేసుకున్నాడో, దైవాన్ని తన ఆసరాగా చేసుకున్నాడో అతనే సురక్షితంగా బయటపడగలుగుతాడు.

## 17. రాబోయే "రేపటి"ని గుర్తించుకోండి

లార్డ్ కర్జన్ 1998లో భారత వైస్రాయ్ గా, ఇంగ్లాండ్ నుండి ఇక్కడికి వచ్చారు. వీరికి ఇద్దరు కుమార్తెలు. మూడవ సంతానం కలిగే సమయంలో లార్డ్ కర్జన్, లేడీ కర్జన్ ఇద్దరూ ఈ సారి పండంటి బాబు కావాలని కోరుకున్నారు. దంపతులిద్దరూ ఎన్నో ఆశలతో రాబోయే సమయం కోసం ఎదురుచూడ సాగారు. కానీ 1904 మార్చి న మూడవ సారి కూడా ముచ్చటగా అమ్మాయే పుట్టింది. ఆ సమయంలో అతను నల్దేరా లో నివసిస్తున్నాడు. కనుక తన కుమార్తెకు అలెగ్జాండర్ నల్దేరా కర్జన్ అని నామకరణం చేశాడు. లార్డ్ కర్జన్ ఆ రోజుల్లో తన భార్య పేరిట రాసిన లేఖలలో, సిమ్లా నుండి లండన్ కు పంపిన ఓ లేఖ లో, తన భార్యను ఓదార్చ ప్రయత్నిస్తూ రాసిన మాటలివి:

మనం ఈ లోకం నుండి నిష్క్రమించినప్పుడు అబ్బాయి అమ్మాయి, అయినా ఒనగుడే ప్రయోజనం ఏముంది.

After all what does sex matter after we are both of us

లార్డ్ కర్జన్ చెప్పిన ఈ వాక్యం కేవలం తన మానసిక నిరాశక్తతను తొలగించేందుకు తాను చేసిన ఓ ప్రయత్నం అని అనొచ్చు. కానీ ఇదే విషయం ఒక వ్యక్తి అంతరంగంలో చైతన్యాన్ని రగిలించ గలిగితే ప్రపంచంలోని సగం సమస్యలు పరిష్కృతమౌతాయి. సంతానం, అధికారం, అష్టైశ్వర్యాలు ఇవే మనిషి ఎక్కువగా కోరుకునేది. వాటిని

పొందేందుకు తన సర్వశక్తులూ ఒడ్డుతాడు. ఒక వ్యక్తి కొన్ని రోజుల తర్వాత దాన్ని వదిలివేయవలసి వచ్చినప్పుడు, పొందడం వల్ల ప్రయోజనం ఏమిటని ఆలోచిస్తే, అప్పుడతనిలో సంతృప్తికరమైన భావన కలుగుతుంది. ఈ ప్రపంచంలోని అక్రమాలు, అవినీతి అంతా అంతం అయిపోతాయి. ఇక్కడ పొందడంలో పోగొట్టుకోవడంలో పెద్ద తేడా ఏమీ లేదన్నది వాస్తవం. మరుసటి రోజు పోగొట్టుకునే దాన్ని పొందడంలో విలువ ఏముంటుంది. మనిషి తన ప్రయత్నమంతా సంపాదించుకోవడానికి వెచ్చించేది మరునటి క్షణం దాన్ని పోగొట్టుకోవటం కోసమే. ప్రతి ప్రాణి మృత్యువును చవిచూడాల్సిందే. మనిషి తన చుట్టూ కూడబెట్టే ప్రియప్రదమైన వస్తువులన్నిటినీ ఈ ప్రపంచంలోనే వదిలి వెళ్లిపోవాల్సి ఉంది.

మనిషి తన "రేపటి"ని మైమరచి ఈ "రోజు" లోనే జీవిస్తున్నాడు. మరుసటి రోజు అతను స్మశానానికి వెళుతున్నప్పటికీ, ఇతరుల ఇంటిని ధ్వంసం చేసి తన ఇల్లు కడుతాడు. దైవదూతలు అతన్ని దేవుని న్యాయస్థానంలో తీసుకెళ్లేందుకు నిలబడి ఉన్నప్పటికీ మరొకరిపై అబద్ధపు వ్యాజ్యాలను మోపి మానవ న్యాయస్థానానికి తీసుకువస్తాడు. మనిషి ఇతరులను విస్మరించి తన గొప్పతనపు గోపురాలలో సంతోషంగా ఉంటాడు. కానీ అతి త్వరలోనే అతని గోపురం ఒక్క ఇటుక కూడా మిగిలిపోని విధంగా కూలిపోతుందనే విషయాన్ని అతను గుర్తించడం లేదు.

# 18. ద్వంద్వ స్వభావి

దాదాపు ఒక డజను గుడ్లు ముందు పెట్టి ఉన్నాయి. అన్ని గుడ్లూ పైకి చూడడానికి ఎంతో బాగున్నాయి, కానీ వాటిని పగులపడితే ఒకదాని తర్వాత ఒకటి అన్నీ చెడిపోయి ఉన్నాయి. చివరికి అందులో ఒకటి కూడా బాగోలేదని తేలింది. బయటి నుండి చూడడానికి బాగానే కనిపించినప్పటికీ అందులోని గుడ్లన్నీ చెడిపోయినవే.

నేడు మానవుల పరిస్థితి కూడా ఇంచుమించు ఇలాగే ఉంది. మనిషి పైకి చూసేందుకు మనిషిగా ఉన్నప్పటికీ, మంచి బట్టలు వేసుకుని మహత్తరమైన మాటలు మాట్లాడుతాడు. పైనుంచి చూస్తే ప్రతి మనిషీ ఎంతో నగుమోము గా కనిపిస్తాడు. కానీ అతని లోపల దోపిడీ దుర్మార్గాల అంతులేని కథలు దాగి ఉంటాయి. మీరు అతన్ని తరచి చూసినప్పుడు, లోపల నుండి మరో విధంగా కనిపిస్తాడు. పైనుండి ఎంతో అందంగా కనబడినప్పటికీ లోపల అత్యంత హేయమైన భిన్నమైన మనిషి దాగి ఉంటాడు.

ఎవరితోనైనా లావాదేవీలు జరిపినప్పుడు, ఏమైనా ఇచ్చిపుచ్చుకునే వ్యవహారం వచ్చినా, ఏ కొద్దిపాటి అసమ్మతి జ్వాలలు రగిలినా, తన స్వార్థ ప్రయోజనాలు దెబ్బతిన్నప్పుడు తెలుస్తుంది మనిషి అసలు రూపం. లోపల ఉన్న అసలు వ్యక్తి అతను కాదని అర్థమవుతుంది. అతను వేసుకున్న అందమైన బట్టల లోపల దాగి ఉన్నది కేవలం మురికి మాత్రమేననీ... స్వార్థం, స్థూల దృష్టి, ఆడంబరం, అహంకారం అవకాశవాదం, దోపిడీ, దురభిమానం ఇవే మనుషులు తమ అందమైన దేహంలో దాచుకునేది. ప్రతి మనిషి చూడటానికి ఒక మంచి గుడ్డు

లాగే కనిపిస్తాడు. కానీ దాన్ని పగలగొట్టిన తరువాత లోపలి నుండి అంతా పరమ జుగుప్సాకరంగా ఉంటాడు.

ఇదీ నేటి మానవ ప్రపంచం. లోతుగా గమనిస్తే నేటి ప్రపంచంలో కేవలం రెండే రెండు విషయాలు కనిపిస్తున్నాయి. క్రూరత్వపు నవ్వులు లేదా దుఃఖత్వపు నిట్టూర్పులు. కొంతమంది అన్యాయానికి గురై ఆవేదనకు లోనై ఉంటే, మరి కొందరు తమ పాశవికమైన దురుద్దేశాలు పరిపూర్తి గావించి విజయ డంకా మోగిస్తున్నారు. కొందరు అస్పృశ్యం, అనిశ్చితమైన భావాలకు లోనై ఉంటే మరికొందరు ఉదాసీనపు గోతిలో పడి ఉన్నారు.

అయితే ఈ పరిస్థితి ఎక్కువ కాలం కొనసాగదు. అతి త్వరలోనే మనిషి మరొక ప్రపంచంలోకి అడుగు పెట్టబోతున్నాడు. అక్కడ నిర్ణయాధికారాలన్నీ ఆ దైవానివే. మనిషివి ఎంత మాత్రం కావు.

## 19. నోళ్లకు సీళ్ళు పడనున్నాయి

పూర్వం అరేబియాలో జమీల్ బిన్ ముఅమ్మర్ అజ్మీ అనే పేరు గల వ్యక్తి ఉండేవాడు. అతను చాలా తెలివిగలవాడు. రెండు పరస్పర విరుద్ధమైన దృక్కోణాలపై సమతౌల్యంగా మాట్లాడే వినూత్నమైన సామర్థ్యం గలవాడు కాబట్టి అతని పేరు రెండు మనసులు గలవాడు అని పడిపోయింది.

ఈ విధమైన విధానాన్ని అవలంబించేవారు చరిత్రలోని ప్రతి యుగంలో మనకు తారస పడుతూనే ఉంటారు . కానీ ఈ విధంగా రెండు రకాల మనస్తత్వాలు కలిగి ఉండడం అంటే దైవం నిర్దేశించిన

ప్రకృతి సహజమైన స్వభావాన్ని విస్మరించినట్లే అవుతుంది. ఇది ఈ విశ్వ వ్యవస్థలో కూడా అవాంఛనీయమైనది, అభిలషణీయం కాని విషయం. కనుకనే దివ్య ఖురాన్లో దైవం ఈ విషయాన్ని స్పష్టంగా వివరిస్తున్నాడు.

**అల్లా ఏ వ్యక్తి శరీరం లోనూ రెండు హృదయాలను పెట్టలేదు. (33:4)**

అంటే ఇంద్రియ పరంగా మనిషి రెండు హృదయాలతో సృజించబడనప్పుడు ఆలోచనా పరంగా, భావోద్వేగ పరంగా కూడా అతను రెండు దృక్పథాల గలవాడు కావడం అతని స్వభావానికి విరుద్ధమైన విషయం.

ప్రస్తుత ప్రపంచంలో మనిషికి స్వేచ్ఛ ఉంది కనుక ఇక్కడ మనిషి ఒక వ్యవహారంలో ఒక విధంగా ఆలోచించి, మరో వ్యవహారంలో మరో విధంగా ఆలోచించే విధానాన్ని అవలంబిస్తాడు. ఒక సభలో ఒక విధంగా, మరో సభలో మరో విధంగా ప్రసంగిస్తాడు. శారీరకంగా ఏక హృదయుడైనప్పటికీ, మానసికంగా మేధోపరంగా రెండు హృదయాలు లేదా అనేక దృక్పథాలు గల వ్యక్తిగా వ్యవహరిస్తాడు. కానీ ఈ విధమైన ప్రవర్తన దేవుని సృష్టి స్వభావానికి పూర్తి విరుద్ధమైనది. సహజ సిద్ధమైన మార్గాన్ని విస్మరించడానికి సమానమైనది. ప్రస్తుత పరీక్షా ప్రపంచంలో ఒక వ్యక్తి ఈ విధమైన విరుద్ధమైన ప్రవర్తనను అనుసరించి సఫలీకృతం కాగలడు, కానీ పార లౌకిక వాస్తవ ప్రపంచంలో ఈ విధమైన అసహజమైన ధోరణిని వ్యక్తపరచడం అతని కొరకు ఏమాత్రం సాధ్యపడదు.

ఇలాంటి విధానాన్ని అవలంబించే వ్యక్తి ప్రస్తుత ప్రపంచంలో

విజయం సాధిస్తాడు. అన్ని వర్గాల వ్యక్తులతో వారి స్వభావాలను బట్టి మాట్లాడుతాడు. అతను ఎవరితో కలిసినా, ఎక్కడికి వెళ్ళినా, ప్రతిచోట ప్రజాభీష్టానికి అనుగుణంగా మాట్లాడుతాడు. కానీ ఇటువంటి చాతుర్యం కేవలం ఈ ప్రపంచంలో నే ఉపయోగపడుతుంది. ఎందుకంటే ఈ ప్రపంచం సత్యం ప్రస్ఫుటమయ్యే చోటు కాదు. వాస్తవాలు వెల్లడయ్యే చోటు పరలోకం. అక్కడ సత్యం సత్యం రూపంలోనూ, అసత్యం అసత్యం రూపంలోనూ ప్రస్ఫుటమౌతుంది. అక్కడ జమీల్ బిన్ ముఅమర్ అజ్మీ లాంటి చాతుర్యం గల చైతన్య వంతులకు ఎలాంటి స్థానం ఉండదు. ఎంతో అనుభవం, అపూర్వ నైపుణ్యం ఉన్నప్పటికీ రేపు పరలోకంలో మాటలు రాని మూగ మనుషులుగా, రాసేందుకు ఎలాంటి వాక్యాలు లేని రచయితలుగా నిస్సహాయతకు నిదర్శనంగా కనపడతారు .

# 20. దైన్య స్థితిలో

నగరంలో రద్దీగా ఉండే ఓ రహదారి పక్కన నిలబడి ఉన్నాను. నా కళ్ళ ముందు వాహనాలు వాయువేగంతో ఒకదాని తర్వాత మరొకటి వేగంగా దూసుకుపోతున్నాయి. అవి మానవ సమూహాలను ఒక చోటి నుండి మరో చోటికి మోసుకుంటూ, తమ గమ్యం వైపు, తాము వెళ్లబోయే ప్రదేశాన్ని చేరే ఆత్రుతలో ఉన్నట్లున్నాయి.

వాటిని చూసి అవి ప్రయాణించే వాహనాలా లేక మానవులను వాయువేగంతో తమ ప్రభువు సన్నిధికి చేర్చబోయే యమ పాశ దూతలా? అన్న అనుమానం కలిగింది. ప్రజలు తమ గమ్యం వైపు వెళుతున్నారని

భావిస్తున్నారు. నిజానికి వారు మరెక్కడికో కాదు దైవ సన్నిధికి చేరుకోబోతున్నారు.

జీవితమంటే, ప్రస్తుత ప్రపంచంలో ఒక పరీక్ష కాలం తప్ప మరేమీ కాదు. మరణమంటే పరలోక ప్రపంచంలోకి బలవంతంగా ప్రవేశించడం తప్ప మరేముంది. ప్రస్తుత ప్రపంచంలో విద్యార్థి పరీక్ష హాల్లో ఉన్నట్లు, మనమూ పరీక్షా హాలులో ఉన్నాము. ఒక విద్యార్థి గంట వరకు మాత్రమే పరీక్ష హాల్లో ఉండగలడు. ఆ గంట కొట్టగానే అందులో ఉండే అర్హతను కోల్పోతాడు. అదేవిధంగా ప్రస్తుత ప్రపంచంలో మనిషి మరణం వచ్చేవరకు లేదా ప్రళయ ఘంటికలు మోగే వరకు మాత్రమే ఉండగలడు. ఆ గంట మోగిన తరువాత ప్రపంచమూ అతనిది కాదు. అతనూ ఆ ప్రపంచం వాడు కాడు.

దేవుని విశ్వవ్యవస్థలో ఉన్న మనిషి, నేను నాలోకంలోనే ఉన్నానని అనుకుంటాడు. మనిషికి ఈ లోకంలో లభించినదంతా భగవంతుని దయవల్లనే. దైవం వాటిని అతని నుండి లాక్కోదలచినపుడు, మరుక్షణమే అది అతనికి లభించకుండా పోతుంది. ఆ తరువాత ఈనాడు అతని దగ్గర ఉన్నవన్నీ, తనవి అనుకున్నవన్నీ, అతను కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుంది.

అతనికి ఆకలి దప్పికలు అయినప్పటికీ తన కడుపు నింపుకునేందుకు, దాహార్తిని తీర్చుకుని, తన గుండె మంటలను చల్లార్చుకునేందుకు ఎటువంటి అన్నపానీయాలు లభించని దౌర్భాగ్యకరమైన సమయాన్ని చవిచూసే ఓ రోజు రానున్నది. పళ్ళు కొరికే చలికాలంలో ఉష్ణోగ్రతను పొందేందుకు కప్పుకునేందుకు వెచ్చని

బట్టలు లభించని దుర్భరమైన రోజు ఒకటి రానున్నది. అతను తీవ్రమైన వేడిని ఎదుర్కొంటున్నప్పటికీ, సేద తీరేందుకు ఎటువంటి నీడ కానీ ఆశ్రయం కానీ లభించినటువంటి దైన్యమైన స్థితికి లోనయ్యే రోజు ఒకటి రానుంది.

ఆహ్ !మనిషి పై అంత విచిత్రమైన రోజు రానున్నది. అయినప్పటికీ అతను దాని నుండి ఎంత అజాగ్రత్త, అలక్ష్యానికి గురై ఉన్నాడు.

# 21. సత్యం బహిర్గతమయ్యాక

ప్రపంచంలో కొందరు వ్యక్తుల హృదయాలు దైవం వైపు మొగ్గి ఉండవు. వారు ప్రదర్శన కోసం భగవంతునికి సాష్టాంగ పడతారు. పరలోకంలో వారి పరిస్థితి ఎలా ఉంటుందంటే, వారిని అక్కడ తమ ప్రభువుకి సాష్టాంగ పడమని చెప్పబడితే వారు అక్కడ సాష్టాంగ పడలేరు. (68:42)

సాష్టాంగం కేవలం ఒక తాత్కాలికమైన, సాంప్రదాయక, శారీరక ప్రక్రియ కాదు. నిజమైన సాష్టాంగం అంటే మహోన్నత సత్యం వైపు మరలడమే. మనిషి తన పూర్తి జీవితాన్ని సత్యం మరియు నీతికి అంకితం చేయడం. ఈ కోణంలో చూస్తే, ఈ వాక్యంలో కేవలం సాష్టాంగం గురించి మాత్రమే కాకుండా, మన జీవితం గురించి ఒక ముఖ్యమైన వాస్తవాన్ని తెలియజేస్తుంది.

ఈ లోకంలో ప్రతి వ్యక్తి, ప్రతి జాతి కూడా సత్యాన్ని అంగీకరించడానికి ఇష్టపడడం లేదు. వారు తమను తాము న్యాయానికి అనుగుణంగా మార్చుకోవడం లేదు. కానీ పైకి మటుకు ప్రతి ఒక్కరూ

తాము న్యాయం పక్షపాతి అని చూపించుకుంటారు. ప్రతి ఒక్కరూ తమ మాటలతో తమ వ్యవహారం న్యాయమైనదే తప్ప దోపిడీ దౌర్జన్యాల కేసు కాదని చెప్పుకుంటారు.

కానీ ఈ రకమైన మోసాలు ఈ ప్రపంచంలో మాత్రమే సాధ్యం. ప్రళయ దినం వచ్చేసరికి పరిస్థితులు పూర్తిగా మారిపోతాయి. మార్కెట్లో నకిలీ నాణేలు చెల్లు అవుతాయి కానీ బ్యాంకులో నకిలీ నాణేలు చెల్లుబాటు కావు. అదే విధంగా ప్రళయ దినాన అబద్ధాన్ని నిజంగా చూపించడం అసాధ్యం అవుతుంది. అన్యాయాన్ని న్యాయంగా చూపించడం కూడా అసాధ్యం అవుతుంది.

ప్రళయ దినాన, పదాలు తప్పుడు అర్థాలను అంగీకరించవు. ఎవరూ అన్యాయాన్ని న్యాయం అని చెప్పలేరు లేదా అబద్ధాన్ని నిజం అని చూపించలేరు. ఆ రోజున బాహ్యం మరియు అంతరం మధ్య వ్యత్యాసం ఉండదు. ప్రతి ఒక్కరూ తమ హృదయంలో ఏముందో అదే మాట్లాడతారు. ఆ రోజున ప్రతి ఒక్కరూ తాము నిజంగా ఎవరో అదే రూపంలో కనిపిస్తారే గాని, ఇతరుల ముందు నటిస్తున్నట్లు కాదు.

మనుషులు ఇతరుల ముందు తాము సత్య సంధులమని చూపించుకోవడం ద్వారా సంతోషిస్తారు. కానీ భగవంతుని ముందు సత్యసందుడిగా నిరూపితమైన వాడే నిజమైన సత్యసంధుడు. అక్కడి పరిస్థితి ఎలా ఉంటుందంటే, అక్కడ కేవలం సత్యమే సత్యముగా నిలుస్తుంది. అదేవిధంగా అసత్యమే అసత్యముగా నిరూపితం అవుతుంది.

# 6వ భాగం

# పరలోక ప్రస్థానం

# 1. ఈ నిర్మాణాలన్నీ వీడేందుకే

బ్రిటిష్ పాలనలో కలకత్తా భారతదేశానికి రాజధానిగా ఉండేది. 1911 లో బ్రిటిష్ వారు రాజధాని కలకత్తా నుండి ఢిల్లీకి తరలించాలని నిర్ణయించుకున్నారు. (1869 -1943) కొత్త రాజధాని రూపురేఖలను రూపొందించారు. ఓల్డ్ ఢిల్లీ కి దక్షిణాన రాయ్ సేన కొండ ప్రాంతాల్లో 1913లో నిర్మాణం ప్రారంభమైంది. చివరికి ఆ అద్భుతమైన స్థావరం న్యూ ఢిల్లీ గా మారింది.

ప్రపంచవ్యాప్తంగా ఓ కొత్త రాజకీయ వాతావరణం ఉనికిలోకి వచ్చిన కాలమది. అప్పుడు జాతివాద ఉద్యమ తరంగాలు ఉధృతంగా లేచాయి. రాజకీయ విధి విధానాలలో వచ్చిన సరి కొత్త మార్పులు వలసవాద వ్యవస్థను అంతం చేయ పూనుకున్నాయి. భారతదేశంలో స్వాతంత్రోద్యమం వేగంగా వెళ్ళూనుకుంది. ఇక భారత దేశంలో బ్రిటిష్ పాలన ఎక్కువ కాలం కొనసాగదనే సంకేతాలు స్పష్టమయ్యాయి.

న్యూఢిల్లీ నిర్మాణం తర్వాత, అదే సమయంలో ఒక ఫ్రెంచ్ నాయకుడు భారతదేశాన్ని సందర్శించాడు. న్యూఢిల్లీకి వచ్చి కొత్తగా నిర్మించిన గొప్ప రాజధానిని చూసినప్పుడు, దానిపై తన అభిప్రాయాన్ని ఈ విధంగా వ్యక్తం చేశాడు : వారు విడిచిపెట్టడానికి, ఎంత అద్భుతమైన ప్రపంచాన్ని నిర్మించారు.

What a magnificent world they built to leave

ఈ కథ కేవలం బ్రిటిష్ గాథ మాత్రమే కాదు. మనుషులందరికీ వర్తించే కథ. ఎన్నో ఆశలు ఆకాంక్షలతో ప్రపంచంలోకి అడుగుపెట్టే

ప్రతి మనిషి పరిస్థితి ఇంతే. తన శక్తి యుక్తులన్నింటినీ ఉపయోగించి తనకంటూ ఒక అద్భుతమైన ఇంటిని మనిషి నిర్మించుకుంటాడు. కానీ అతని కోరికల ఆ ఇల్లు పూర్తయ్యేసరికి అకస్మాత్తుగా మృత్యుదూత అతని వద్దకు చేరుకుంటాడు. జీవితాంతం తన కష్టార్జితంతో కట్టుకున్న ఆ ఇంటిని వీడి, ఆర్థర్ కుస్లర్ unknown country అని పేరుపెట్టిన మరో అజ్ఞాత ప్రపంచానికి చేరుకుంటాడు.

ప్రతి మనిషి జీవిత గాథ కేవలం ఇంతే అయితే, ఎంత విషాదకరమైన గాథ ఇది. కానీ ప్రపంచంలోని ప్రతిదీ దాని జంటతోనే పరిపూర్తవుతుంది. అదేవిధంగా ప్రస్తుత ప్రపంచానికి కూడా పరిపూర్తి గావించే ఓ జంట లోకం ఉంది. అదే పరలోక జీవనం. ఏ వ్యక్తి అయితే పారలౌకిక ప్రపంచాన్ని మైమరచి పోతాడో, అతని జీవితంలో కచ్చితంగా విషాదం మాత్రమే మిగులుతుంది. ఎవరైతే పారలౌకిక అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రస్తుత ప్రపంచంలోని అవకాశాలను తదుపరి ప్రపంచాన్ని నిర్మించడంలో వినియోగించుకుంటాడో, అతని కొరకు వర్తమాన ప్రపంచం మరో విజయవంతమైన జీవితానికి విలువైన పునాది అవుతుంది.

పరలోకం లేకుండా మానవుని జీవితం అత్యంత విషాదకరమైనది. కానీ ఆ పరలోకాన్ని చేర్చిన తర్వాత అదే జీవితం ఒక సుఖసౌఖ్యాల స్వర్గ ధామంగా మారిపోతుంది.

# 2. ఎక్కడి నుండి ఎక్కడి వరకు

రమజాన్ 5వ తేదీ హిజ్రీ 1404 న, నేను ఢిల్లీలో ఒక అంత్యక్రియకు హాజరయ్యాను. మరణించిన తర్వాత చనిపోయిన వ్యక్తికి స్నానం చేయించి, కొత్త బట్టల కఫన్ తొడగడం జరిగింది. ప్రజలందరూ నిలబడి జనాజ నమాజ్ చేసి, మృతదేహాన్ని తమ భుజాలపై మోసుకెళ్లారు ఆ తర్వాత మృతదేహాన్ని సమాధిలో గౌరవప్రదంగా పరుండబెట్టి దానిపై మట్టి వేశారు.

అయితే ఇస్లాం ఒక మృతదేహం పట్ల ఇంత శ్రద్ధ వహించమని ఎందుకు ఆదేశించిందన్న విషయమై నేను ఆలోచించ సాగాను. మృత్యువు తరువాత మానవ శరీరం మట్టిలో కలిసిపోవడం అనేది వాస్తవం. అయినా దాన్ని సాధారణ మట్టిలా అటు ఇటు పారవేయకుండా ఎంతో గౌరవప్రదంగా ఒక సాధారణ మానవుని లా వ్యవహరించడం జరుగుతుంది. ''మట్టి''తో ''మనిషి''లా వ్యవహరించాలనే ఆదేశం చనిపోయిన వారికి కాదు జీవించే ఉన్నవారిని గుణపాఠం గరిపేందుకే. అంటే చనిపోయిన వ్యక్తులు జీవించి ఉన్న వారికి, చివరికి వారి గతి ఎలా కానుందో గుణపాఠం గరిపే ఒక దృక్కోణం. జీవించి ఉన్నవారు తమను తాము మరణాన్ని అనుభవించే వ్యక్తుల మాదిరిగా ఊహించుకోవాలని, మృత్యువు రాకముందే మరణాన్ని అనుభవించాలని ఇస్లాం కోరుతుంది.

ఒకానొక రోజు కాగితపు మానవ శరీరాన్ని తయారుచేసి, కర్మ కాండలన్నీ చేసి, మట్టి గొయ్యిలో వేసే విధంగా కూడా ఈ ప్రయోగం

సాధ్యమవుతుంది. కానీ ఈ అనుభవాన్ని నిజం చేయడానికి, ఇస్లాం నిజమైన మానవుల మృతదేహాలను ఉపయోగించింది.

ఒక మనిషి మనలాగే శ్వాస పీల్చుకునే సజీవ వ్యక్తిగా ఉన్నాడు. కానీ నడుస్తూ నడుస్తూ అతని అడుగులు అలసిపోయాయి. మాటలు మాట్లాడుతూనే అతని నోరు ఒక్కసారిగా మూగబోయింది. చూస్తుండగానే అతని కళ్ళు కాంతిహీనమయ్యాయి. ప్రజల దృష్టిలో అతనికి ఉన్న విలువ అంతా ఒక్కసారిగా పడిపోయింది. కనుక దైవం ఈ సంఘటనను ఉపయోగించి తనలాంటి ఒక మానవుని ద్వారా ప్రజలకు జీవిత గుణపాఠాన్ని గ్రహించేలా చేయ దలుచుకున్నాడు.

ప్రజలు మృతదేహాన్ని క్రమ పద్ధతిలో సిద్ధం చేసి దాన్ని తీసుకెళ్తారు. అంతిమయాత్ర పూర్తయిన తర్వాత దాన్ని ఓ సమాధి గుంతలో పాతి పెడతారు. ఆ సమయాన ప్రతి వ్యక్తి మూడుసార్లు తన చేతిలో మట్టిని తీసుకొని సమాధిలో వేస్తాడు, మొదటిసారి మట్టి వేస్తున్నప్పుడు ఈ విధంగా ''మేము మిమ్మల్ని మట్టితోనే సృజించాము'' రెండవసారి ''దానిలోనికే మేము మిమ్మల్ని తిరిగి తీసుకుపోతాము'' మూడవసారి మట్టి వేస్తూ ''దాని నుండే మళ్ళీ మేము బయటకు తీస్తాము'' అంటూ పలుకుతాడు.

ఇలా మూడు సార్లు మట్టి వేయడం ఈ పూర్తి కథకు క్లైమాక్స్ అవుతుంది. ఈ విధంగా ఒక సజీవ సంఘటన ద్వారా మనిషి అంటే అసలు ఏమిటి? అతని ముగింపు ఎలా ఉంటుందనే విషయాన్ని తెలియపరచడం జరుగుతుంది.

# 3. దగ్గర కాని దూరం

జూన్ 23 1985 న మాంట్రియల్ నుండి ఎయిర్ ఇండియా విమానం (బోయింగ్- 747) బయలుదేరింది. విమానంలో సిబ్బందితో సహా 329 మంది ఉన్నారు. అది మాంట్రియల్ నుండి లండన్ మీదుగా ఢిల్లీ రావాల్సి ఉంది. ఎప్పటిలాగే ఎంతోమంది ప్రజలు తమ అతిథులు, ప్రియమైన వారి కోసం ఢిల్లీ పాలెం ఎయిర్పోర్టులో ఎదురుచూస్తున్నారు. ఆ వచ్చే ప్రయాణికుల్లో కొందరు ఉద్యోగాలు చేసి తమ ఇళ్లకు తిరిగి వస్తున్న వారైతే, కొంతమంది అమ్మాయిలు అబ్బాయిలు భారతదేశంలో వివాహం చేసుకునేందుకు వస్తున్నారు. మరికొంతమంది తమ బంధుమిత్రులను కలిసేందుకు తమ ఇళ్లకు వెళుతున్నారు.

అయితే ఒక్కసారిగా సంతోషమంతా విషాదంగా మారింది. విమానం అట్లాంటిక్ మీదుగా వెళుతుండగా ఐర్లాండ్ సమీపంలో ప్రమాదానికి గురై సముద్రంలో పడిపోయినట్లు తెలిసింది. చనిపోయిన ప్రయాణికుల వివరాలు విమానాశ్రయంలో తగిలించ బడ్డాయి. విమానాశ్రయంలో వేచి ఉన్న ప్రజలందరూ, తమ ప్రయాణికులు బంధుమిత్రుల వివరాలను చూసేందుకు సంబంధిత బోర్డు వద్దకు చేరుకున్నారు. ఆ సమయాన ఒక ఆంగ్ల దినపత్రిక విలేకరి అక్కడి పరిస్థితి పై ఇలా వ్యాఖ్యానించాడు:

> In their moment of a stunned disbelief, each one thought "this could not be happening to me." But with merciless equality the death list shartered all their hopes.

అనిశ్చితమైన ఆ క్షణాల్లో ప్రతి ఒక్కరూ ఈ ప్రమాదం నాకైతే

జరగలేదు అనే ఆలోచనలోనే ఉన్నారు. మృత్యు జాబితా అత్యంత కర్కశంగా వారి ఆశలన్నింటి పైన నీరు గార్చేసింది. (హిందుస్థాన్ టైమ్స్, జూన్ 24 1985). ఆ జాబితాలో ఉన్న వివరాల ప్రకారం విమానంలోని మొత్తం 329 మంది ప్రయాణికులు ఆకస్మిక ప్రమాదంలో మరణించారు. అందులో ఏ ఒక్కరు కూడా తమ కోసం కళ్ళు కాయలు కాసే విధంగా ఎదురు చూస్తున్న వారిని చేరలేకపోయాడు.

ఈ ప్రపంచంలో ప్రతి రోజు లెక్కలేనంత మంది చనిపోతూ ఉంటారు. అయితే మనుషుల హృదయాలను కలచివేసేందుకు ఈ ఒక్క విషాదం సరిపోతుంది. కానీ మనిషి పరిస్థితి ఏమిటంటే, ఎవరైనా చనిపోయినప్పుడు అతన్ని చూసి ఆ మృత్యువు ఇతరులకు మాత్రమే, తనకు కాదని అనుకుంటాడు. తనను తాను మృత్యువు నుండి వేరు చేసుకునే ఈ మనస్తత్వం కారణంగానే మనిషి గుణపాఠాన్ని గ్రహించడు. తుదకు మృత్యువుకు అత్యంత సమీపంగా చేరుకున్నప్పటికీ ఆ మృత్యువు సందేశాన్ని అతను వినలేడు.

## 4. ప్రాపంచిక వాస్తవికత

భారతదేశ సైన్యంలో ని సెకండ్ లెఫ్టినెంట్ అయిన మిస్టర్ ఆర్. ఎన్. పాండే (35 సంవత్సరాలు) నవంబర్ 12 1983న జమ్మూ తావీ ఎక్స్ప్రెస్ లో ఎక్కాడు. రైలు ముందుకు కదిలినప్పుడు, తాను ఉత్కల్ ఎక్స్ప్రెస్ ఎక్కాల్సి ఉండగా, వేరే ట్రైన్ ఎక్కానని గుర్తించాడు. ఓఖ్లా స్టేషన్ రాగానే ఫస్ట్ క్లాస్ డోర్ తెరుచుకుని బయటికి దూకేశాడు. ఆ సమయంలో ట్రైన్ అత్యంత వేగంగా నడుస్తోంది అతను రైలు చక్రాల

కింద పడిపోయి, అక్కడికక్కడే ఛిద్రమై మరణించాడు.( హిందుస్థాన్ టైమ్స్, నవంబర్ 13 1983)

ఈ సంఘటన ప్రస్తుత ప్రపంచంలో మనిషి నిస్సహాయతను స్ఫురిస్తుంది. మనిషి ఒక రైలును తయారు చేస్తాడు. అతను దానిపై కూర్చున్నప్పుడు, అది అతన్ని తీసుకొని అతివేగంగా తన గమ్యస్థానానికి చేర్చేస్తుంది. కానీ మనిషిని రైలుతో పోల్చితే, మనిషి ఎంత నిస్సహాయుడు. అదే రైలు చక్రాల కింద పడిపోయి తనను తాను కాపాడుకోలేకపోయాడు.

ఒక విజయవంతమైన వ్యక్తి, తన విలాసవంతమైన జీవితానికి సంకేతంగా ఒక పెద్ద బంగళాలో నివసిస్తున్నాడు. అతని హెూదాకు తగ్గట్టు ఇంటి ముందు ఒక మోటారు కారు ఉంది. అతని అభివృద్ధి అష్టైశ్వర్యాలకు మూలమైన ఓ కర్మాగారానికి యజమాని కూడాను. దాంతోపాటు వైభవోపేత జీవితానికి చిహ్నం గా ఎంతో మంది సన్నిహితులున్నారు.

మనిషి ఐహిక పురోగతిని అంచనా వేసేందుకు ఈ కొన్ని కొలమానాలు చాలు. కానీ అవన్నీ ఒకే చోట సమీకృతమై పైనుండి మనిషి తలపై పడినట్లయితే, అతని వినాశనానికి మూలకారకవుతాయి. మనిషి పై పేరుకుపోయిన ఆ శిథిలాల కింద అతని అస్తిత్వం అంతా మటుమాయ మవుతుంది.

ప్రాపంచిక అభివృద్ధి వాస్తవమేమిటో, ఈ ఉపమానం ద్వారా అర్థం చేసుకోవచ్చు. మనిషి భ్రమల లోకంలో ఉన్నంతసేపు అభివృద్ధి భోగభాగ్యాలన్నీ అతి విలాసంగా గోచరిస్తాయి. అవి వాటి నిజరూపంలోకి రాగానే కూలిపోయిన కుప్పలాగే మారిపోతాయి. ఈ పరిణామాలెవరికైనా

స్మశాన వాటికగా మారుతాయి తప్ప అతని విజయ శిఖరాలుగా మాత్రం మారలేవు.

మనిషికి సుఖ శాంతులు లభించేది కేవలం స్వర్గం లోనే. ఈ ప్రపంచం ఒక మాయా ప్రపంచము. మనిషి చేసే తప్పిదం ఏమంటే స్వర్గంలో సాధించేవన్నీ వర్తమాన ప్రపంచంలోనే పొందాలనుకుంటాడు. ఫలితంగా ఇక్కడా, అక్కడా రెండు చోట్లా కోల్పోతాడు.

## 5. అలక్ష్యం తగదు

ఐవరీ కోస్ట్ పశ్చిమ ఆఫ్రికాలోని ఒక తీర ప్రాంత దేశం. ఇక్కడ విద్యుత్తు పుష్కలంగా ఉంటుంది. ఇళ్ళు, దుకాణాలు, నిత్యం వెలుగులు విరజిమ్మే కారణంగా దాన్ని ఆఫ్రికా షోకేసు అని అంటారు. (టైమ్స్ ఆఫ్ ఇండియా, జనవరి 4 1984)

డిసెంబర్ 1983లో అకస్మాత్తుగా ఈ దేశం ప్రజలు విలాసవంతమైన హొటళ్ళలో క్యాండిల్ లైట్లలో భోజనం చేసే దేశంగా మారిపోయింది. తమ ఇండ్లు, కార్యాలయాలను కొవ్వొత్తులతో వెలిగించేవారు. ఐవరి కోస్టో 92 శాతం విద్యుత్ వినియోగంలో ఉండేది. కానీ వర్షం కురవకపోవడంతో ఆనకట్టలన్నీ ఎండిపోయాయి. తరచూ టర్బైన్లు పనిచేయడం మానేశాయి. అందుకే గంటల తరబడి కరెంటు కోత విధించినట్లు తెలిసింది. ఫలితంగా పారిశ్రామిక అభివృద్ధి 35 శాతానికి పడిపోయింది. కంప్యూటర్లు, ఎలక్ట్రిక్ టైప్ రైటర్లు, రిఫ్రిజిరేటర్లు తరచూ విద్యుత్ తో నడిచేవన్నీ మూతపడిపోయాయి.

చాలామంది బడా వ్యాపారులు లిఫ్టులో ఇరుక్కుపోతారనే

భయంతో ఆఫీసుకు వెళ్లడం మానేశారు. ఒక వ్యాపారవేత్త న్యూయార్క్ టైమ్స్ కరస్పాండెంట్ తో మాట్లాడుతూ, చాలా సంవత్సరాలుగా, నా ఎయిర్ కండిషన్డ్ ఇంటి నుండి ఎయిర్ కండిషన్డ్ కారులో వెళ్ళి, ఆ తర్వాత ఎయిర్ కండిషన్డ్ కార్యాలయంలో ప్రవేశించే వాడిననీ, కానీ నిజానికి ఐవరీ కోస్ట్ ఎంత వేడిగా ఉంటుందో నాకు ఇప్పుడు తెలిసి వచ్చిందన్నాడు.

For years, I had gone from my air conditioned villa to my air conditioned car to my air conditioned office. I never realised just how hot it really is here.

ఆఫ్రికా వంటి అతి వేడి ప్రాంతమైన దేశంలో ఎయిర్ కండిషన్ వాతావరణంలో ఉండే ఒక వ్యాపారవేత్త ఒక కృత్రిమ ప్రపంచంలో జీవిస్తూ ఉన్నాడన్న మాట. ఎప్పుడైతే విద్యుత్ లేకుండా పోయిందో అప్పుడతనికి తెలిసి వచ్చింది అతను వాస్తవ ప్రపంచానికి ఎంత దూరంగా ఉన్నాడో.

పెద్ద ఎత్తున మానవులందరి పరిస్థితి ఇంచుమించు ఇలాగే ఉంది. మనిషి ప్రస్తుత ప్రపంచంలో తనను తాను స్వేచ్ఛా జీవిగా భావిస్తాడు. అతని వద్ద ఉన్నదంతా తాను సంపాదించిన ఆస్తి, అని అనుకుంటాడు. కానీ అకస్మాత్తుగా మృత్యువు కబళించినప్పుడు అదంతా కేవలం ఒక మాయా ప్రపంచమేననీ, అప్పుడు అర్థమవుతుంది. అతను పరీక్షా స్వేచ్ఛను పొందే స్వేచ్ఛగా భావించాడనీ, దైవ ప్రసాదితాలను తన ఆస్తిగా అనుభవించాడని తన కర్మలకు దైవం వద్ద జవాబుదారుడైనప్పటికీ, తను ఏమి చేసినా తనను అడిగేవాడెవడూ లేడనే అపార్థానికి లోనై జీవితాన్ని గడిపాడనే విషయం అర్థం అవుతుంది.

# 6. మనిషి బాధ్యతాయుతుడైన జీవి

దోస్తో విస్కీ (1821-1881) ఒక ప్రసిద్ధ రష్యన్ నవలా రచయిత. ''నేరానికి శిక్ష''అతని ప్రఖ్యాత నవలగా పేరుగాంచింది. ఆ నవలలోని హీరో ఒక కోపిష్టి, అందవిహీనమైన వృద్ధమహిళని, నిరుపయోగంగా పడి ఉన్న ఆవెు సంపదను తన ఉన్నత విద్యాభ్యాసాలకై ఉపయోగించు కోవచ్చనే నెపంతో హతమార్చుతాడు. ఆ సంఘటనలో నవలా పాత్రధారులు, పాఠకులు నేరుగా అతన్నే దోషిగా నిలబెడతారు. వేటాడిన జింకకు ఒక పులి మాంసం ఎంత ఉపయోగకరమో, ఆ వృద్ధమహిళ సంపద కూడా ఆవెు హంతకుడి కొరకు అంతే ఉపయోగకరమైనది. కానీ పులి జింకను వేటాడి అతని రక్తాన్ని తాగితే ఎవరికీ అదంత వింతగా అనిపించదు. దానికి శిక్షా స్మృతి చట్టాన్ని చేయాల్సిన అవసరం అనిపించదు. కానీ ఒక వ్యక్తి అదే విధమైన చర్య కు పాల్పడిప్పుడు మానవత్వం అంతా రోదిస్తుంది. వెంటనే హంతకునికి తగిన శిక్ష వేయాలని కోరుతుంది.

దానికీ ఒకే ఒక్క కారణం. మనిషిని బాధ్యతాయుతమైన జీవి గా భావించడం జరిగింది. కనుక అతను చేసే ప్రతి పనిని మంచి చెడుల విచక్షణల ఆధారంగానే నిర్ధారించడం జరుగుతుంది. కానీ జంతువుల లో అలాంటి నైతికత స్పృహ ఉండదు కాబట్టి వారికి ఉపయోగకరమైన నిరుపయోగకరమైన విభజన ఉంటుంది తప్ప మంచి చెడుల విచక్షణ ఉండదు. మనిషి ఒక నైతిక జీవి. పశువులలో పాశవిక లక్షణాలు తప్ప మరేముంటాయి.

ఒక మనిషికి మృగానికి మధ్య ఉండే ఈ వ్యత్యాసమే మనిషికి మృగానికి చాలా తేడా ఉందనే విషయాన్ని అవగత పరుస్తుంది. జంతువుల చర్యలకు వాటిని ఏ నైతిక న్యాయస్థానంలో నిలబెట్టడం జరగదు. ఎందుకంటే జంతువుల్లో, వారు చేసే చర్యల్లో ఎలాంటి నైతిక స్పృహ లేనప్పుడు, వాటిని నైతిక న్యాయస్థానంలో దోషులుగా ఎలా నిర్ధారించగలం. కానీ మనిషి వ్యవహారం దానికి పూర్తి భిన్నమైంది. మనిషిలో ఉన్న మంచి చెడుల విచక్షణా స్వభావమే మనిషి తన కర్మల గురించి నైతిక పరంగా జవాబుదారుడని నిరూపించేందుకు చాలు. అతని అంతర్గత మనస్సాక్షి అతన్ని ఎక్కడ నేరస్తుడిగా నిలబెడుతుందో, దానికతను బాహ్య న్యాయస్థానంలో నేరస్థుడిగా నిర్ధారించబడడమనేది సహజమైన విషయమే.

ప్రస్తుత ప్రపంచంలో ఇక్కడ మనిషిని జవాబుదారుడిగా ఉంచగల ఎటువంటి న్యాయస్థానం లేదనే విషయాన్ని మనం గమనిస్తున్నాము. ఇక్కడ ఒక వ్యక్తి తన నేర కార్యకలాపాలను అందమైన పదాలలో దాచివేస్తాడు. అతను చట్టపరమైన లొసుగుల ద్వారా తనను తాను న్యాయస్థానానికి చిక్కకుండా కాపాడుకుంటాడు. తన బుద్ధీ బలగాల ద్వారా తనకు వ్యతిరేకమైన నోళ్ళను మూసివేస్తాడు. మనిషి నైతిక జవాబు దారితనం ఉండేలా కోర్టును ఏర్పాటు చేయడం సాధ్యం కాదనే విషయం ఇలాంటి వ్యవహారాల ద్వారా అర్థమవుతుంది. అందుకోసం మరో ప్రపంచం అవసరమని, అక్కడ ఇటువంటి సంక్లిష్టమైన పనికి అవసరమైన సంపూర్ణమైన ఏర్పాట్లు అన్నీ ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది .

# 7. విషాదకరమైన ముగింపు

దైవం ఈ ప్రపంచాన్ని ఎంతో మనోహరంగా మనోజ్ఞంగా సృష్టించాడు. అందులో మనిషికి కావలసిన వర ప్రసాదితాలన్నింటినీ సమకూర్చాడు. ఆ తరువాత దైవం ఈ మనోజ్ఞమైన ప్రపంచంలో మనిషిని పంపి-మనిషి ఈ ప్రపంచాన్ని కేవలం చూడగలడు కానీ దాన్ని పొందలేడు అనే శాసనాన్ని రాసి పెట్టాడు.

ఈ ప్రపంచంలోని అందచందాలు సుఖ సౌఖ్యాలన్నీ మనిషిని తమ వైపు ఆకర్షిస్తుంటాయి. కానీ ఈ ప్రపంచంలోని సర్వ సౌలభ్యాలు సుఖ సౌఖ్యాలను మనిషి పొందడం అసాధ్యమైన విషయం అనేది మాత్రం వాస్తవం. ప్రపంచపు హంగు పొంగులన్నీ సాధించిన వ్యక్తి కూడా, ఈ ప్రపంచంలో ఏమి పొందలేని వ్యక్తి మాదిరిగానే తనను తాను కోల్పోయినట్లుగా భావిస్తాడు.

గుల్ ఆనంద్ ముంబాయి కి చెందిన ఒక సినీ నిర్మాత. అతను శోభ అనే అందమైన అమ్మాయిని వివాహమాడాడు. ఆ దంపతుల వద్ద ఒక వ్యక్తి కోరుకునే ప్రతిదీ ఉంది. ముంబైలో ఆనందాల స్వర్గాలలో తెలియాడేటటువంటి అనేక అద్భుతమైన గృహాలు అతనికి ఉన్నాయి.

కానీ కొన్ని రోజుల తర్వాత అతనికి తన జీవితంలో ఏదో లోటు గా అనిపించడం ప్రారంభించింది. వివాహం చేసుకొని వారిద్దరూ ఒక్కటైనప్పటికీ ఇంకా వారికి సంతానం కలగలేదు. సంతానం లేని లోటు వారిరువురి మధ్య ఎడబాటును సృష్టించింది. చివరికి వారు స్థానిక అనాధాశ్రమం నుండి ఓ మగ బిడ్డ, ఆడబిడ్డను తెచ్చుకున్నారు.

వారిని తమ సంతానంలా పెంచుకోసాగారు. అయినప్పటికీ ఈ కృత్రిమమైన ప్రణాళిక వారిరువురి అసంతృప్తి జ్వాలలను అంతం చేయలేక పోయింది. వారిద్దరి మధ్య ఎడబాటు ఎంతగా పెరిగిందంటే, ఇరువురూ వేర్వేరుగా ఉండసాగారు.

శోభకు మానసిక రుగ్మత ఉందని వైద్యులు నిర్ధారణ చేశారు. దాని ప్రకారం వారు 10 సంవత్సరాలు ఆమెకు చికిత్స చేస్తూ వచ్చారు అయినప్పటికీ ఏమీ లాభం లేక పోయింది. చివరికి ఫిబ్రవరి 8 1983న ఈ విషాదకరమైన కథ ముగిసింది. శోభ ముంబైలో పేడారు రోడ్ లోని "నీలం బార్" లో ఉన్న ఒక అపార్ట్మెంట్లోని 16 వ అంతస్తు లో ఉండేది. ఆమె ఫిబ్రవరి 8వ తేదీన లోపలి నుండి గడియ పెట్టుకుని, ముందు తన పిల్లలను కిటికీ నుండి బయటికి తోసేసి ఆ తర్వాత తాను కూడా పైనుండి దూకేసింది. ముగ్గురూ అక్కడికక్కడే మృతి చెందారు. ఆంగ్ల వార్తాపత్రిక రిపోర్టింగ్ ప్రకారం, శోభ భర్త (గుల్ ఆనంద్) ఆమె మృతి పై తన అభిప్రాయాలను వెల్లడిస్తూ ఇలా అన్నాడు:

I don't know the exact medical terms for my wife's mental disorders

నా భార్య మానసిక రుగ్మతలకు సంబంధించిన ఖచ్చితమైన వైద్య పరిభాష నాకు తెలియదు. (టైమ్స్ ఆఫ్ ఇండియా, ముంబై. ఫిబ్రవరి 9 1983)

# 8. 40 ఏళ్ల తర్వాత

31 జులై 1984 న ఢిల్లీలోని ఫైజ్ రోడ్డు సమీపంలో ఒక మృతదేహం దొరికింది. దాదాపు 60 ఏళ్ల వయసున్న అతన్ని దారుణంగా హత్య చేసి ఓ పార్కులో పడేశారు. పోలీసులు ఎన్ని ప్రయత్నాలు చేసినా, ప్రకటనలు ఇచ్చినా హతుడి వివరాలు తెలిసి రాలేదు. మృతుని శరీరంపై ఉన్న షర్టు పై "ఆజాద్ టైలర్స్" లేబుల్ ఉంది. తదుపరి విచారణలో దానిపై కోడ్ నెంబర్ 52 అని కూడా రాసి ఉందని తేలింది. ఎంతో విచారణ తర్వాత చివరికి పోలీసులు సావన్ పార్క్ లోని ఒక చిన్న పాటి దుకాణం వద్దకు చేరుకున్నారు. ఈ షాపు యజమాని సలావుద్దీన్ అతి కష్టం మీద "పాండే" అనే వ్యక్తిని గుర్తించాడు. ఆ తర్వాత పోలీసులందరూ సమీపంలోని "కమల్ క్లాత్ హౌస్" కి చేరుకున్నారు. అతను చెప్పిన వ్యక్తి పూర్తి పేరు దేవ్ నారాయణ్ పాండే అని, అతని స్వస్థలం ఫైజాబాద్ గా అతను పని కోసం ఢిల్లీలో ఉంటున్నాడని చెప్పుకొచ్చాడు.

దేవ్ నారాయణ్ పాండే మోనా ఫ్లోర్ పాలిషర్ గా పనిచేసేవాడట. పోలీసుల విచారణ కొనసాగింది .40 ఏళ్ళ క్రితం వ్యక్తిగత కక్షల కారణంగానే ఆ వ్యక్తిని హత్య చేసినట్లు చివరికి తెలిసింది. హంతకుని మేనల్లుడు మహేంద్ర కుమార్ చౌదరి (23 ఏళ్లు) చిన్నప్పటి నుండి తన సోదరున్ని పాండే హత్య చేశాడని తన ఇంట్లో వింటూ ఉండేవాడు. అతని గుండెల్లో ప్రతీకార జ్వాలలు రగిలిన కారణంగా అతను దేవ్ నారాయణ్ పాండేతో స్నేహం చేసి, ఓ రోజు అదును చూసి అతన్ని హత్య చేసేశాడు. హంతకుడు ఇప్పుడు పోలీసు కస్టడీలో ఉన్నాడు. తాను తన నేరాన్ని అంగీకరించాడు. (హిందుస్థాన్ టైమ్స్ సెప్టెంబర్ 14 1984)

మహేంద్ర కుమార్ చౌదరి కుటుంబం 40యేళ్ల తరువాత కూడా తమ హంతకుడిని మరువలేకపోయింది. హంతకుడిని చంపే వరకు వారి ప్రతీకార మంటలు చల్లారలేదు.

మన చుట్టూ ఉండే మన పరిసరాలలో ఒక వ్యక్తికి మరో వ్యక్తిపై ఏదో ఒక విషయంపై మనస్పర్ధలు ఏర్పడతాయి.. అలాంటప్పుడు పగ తీర్చుకోవడానికి బదులు మరిచిపోవడమే మేలుదాయకం . మనస్పర్ధలను మరచిపోతే సమస్య సమసి పోతుంది. అలా కాకుండా పగ తీర్చుకుంటే సమస్య మరింత జటిలమవుతుంది.

అయితే ఇదంత తేలికైన విషయం కాదు. మనిషి ఒక గొప్ప విషయాన్ని తన కోసం పొందగలిగినప్పుడే, తాను పోగొట్టుకున్న విషయాన్ని మరిచిపోతాడు. తన దౌర్భాగ్యాన్ని దురదృష్టాన్ని మరిచేందుకు మనిషికి ఎల్లప్పుడూ ఏదో ఒక పెద్ద "గొప్ప స్ఫూర్తి" అవసరమవుతుంది. ఆ స్ఫూర్తి పేరే పరలోకం. పరలోక విశ్వాసం మనిషిలోని స్ఫూర్తిని మరింత రెట్టింపు చేస్తుంది . దాంతో పోల్చితే మిగతావన్నీ తక్కువే కనుకనే పరలోకాన్ని పొందేవాడు తాను పోగొట్టుకున్న నష్టాలను చవిచూసేందుకు నడుం కట్టుకునేందుకు సైతం వెనుకాడడు.

# 9. 31 రోజుల కోసం

జనవరి 1983లో ఆంధ్ర ప్రదేశ్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది . అయితే ఆగస్టు 16 1984 న గవర్నర్ శ్రీ రామ్ లాల్ తెలుగుదేశం మంత్రి వర్గాన్ని రద్దు చేసి, నాదెండ్ల భాస్కరరావును కాంగ్రెస్ తో కలిపి

మంత్రి వర్గం ఏర్పాటు చేయమని కోరారు. రాజ్యాంగం ప్రకారం 293 మంది సభ్యులు ఉన్న అసెంబ్లీలో తమకు మెజారిటీ ఉందని 30 రోజుల్లోగా నిరూపించుకోవాలని గవర్నర్ ఆదేశించారు. ఆ తర్వాత సభ్యులపై విరుచుకుపడే ప్రయత్నం మొదలైంది. ఒక్కో సభ్యుని ధర 20 లక్షలు పలికింది. (హిందుస్థాన్ టైం సెప్టెంబర్ 13 1984) అయితే పదవి నుండి తొలగించబడిన ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు మంత్రివర్గాన్ని తొలగించిన తర్వాత తన పార్టీ ఎమ్మెల్యేలను తన రామకృష్ణ స్టూడియోలో బంధించారు. 30 రోజులు గడిచిపోయాయి అయినా భాస్కర్ రావు అసెంబ్లీలో తన మెజారిటీని నిరూపించుకోలేకపోయారు. ఆయన క్యాబినెట్ రద్దయింది కాబట్టి కొత్త గవర్నర్ శంకర్ దయాల్ శర్మ 16 సెప్టెంబర్ 1984 న మరో కొత్త ఉత్తర్వును జారీ చేశారు. దాని ప్రకారం శ్రీ భాస్కరరావు మంత్రివర్గం నుండి రాజీనామా చేయవలసి వచ్చింది. శ్రీ ఎన్టీ రామారావు తిరిగి ప్రభుత్వ పగ్గాలు చేపట్టారు.

ఈ విషయంలో టైమ్స్ ఆఫ్ ఇండియా సెప్టెంబర్ 19 1984 ఒక ప్రత్యేక నివేదికలో మిస్టర్ భాస్కర్ రావు తన మంత్రిత్వపు స్వల్ప వ్యవధిలోనే ఏమేమి చేశారో సమర్పించారు. కోటి రూపాయలకు పైగా ప్రభుత్వ నిధులను నిర్వీర్యం చేశారు, ఆపై పార్టీని వీడి వచ్చి మంత్రివర్గంలో చేరాలని అసెంబ్లీ సభ్యులకు ఓపెన్ ఆఫర్ ఇచ్చారు:

Defect and be a minister

ఈ విధమైన వివరాలను అందజేస్తూ వార్తాపత్రిక ప్రతినిధి "భాస్కర్ రావు రాష్ట్ర ముఖ్యమంత్రిగా 31 రోజుల అనిశ్చిత జీవితంలో వందేళ్ల

ఉండేందుకు వచ్చినట్లు ప్రవర్తించారని చెప్పుకొచ్చారు.

During his 31 day uncertain career as chief minister, Mr. Bhaskar Rao behaved and acted as if he had come to stay for a hundred year.

ఇదీ, ఈ ప్రపంచంలో ప్రతి మనిషి పరిస్థితి. ప్రతి మనిషి ఈ ప్రపంచంలో కేవలం 30 రోజుల కోసమే వచ్చినప్పటికీ, అతను ఓ వందేళ్లయినా ఇక్కడి నుండి వెళ్లనన్నట్లుగా జీవిస్తున్నాడు. మనిషి ఈ ప్రపంచంలో ఈ విధంగా రావడం ఇక్కడి నుండి వెళ్లడం ఎంత విచిత్రం గా ఉంది !

## 10. అతి పెద్ద వార్త

ఒక యువ ఎం.సి ఢిల్లీలో సివిల్ సర్వెంట్. అతనితో నాకు చాలా పాత స్నేహం ఉంది. ఒక రోజు నేను ఏదో పనిమీద బయటకు వెళ్లాను. రాత్రి తిరిగి వచ్చినప్పుడు ఆ యువకుడు నన్ను కలిసేందుకు చాలాసార్లు వచ్చాడని నా కుటుంబీకులు చెప్పారు. ఇంకా మాట్లాడుకుంటూనే ఉన్నాం ఇంతలోనే కాలింగ్ బెల్ మోగింది. తలుపు తెరిచి చూస్తే ఆ యువకుడు మూడవసారి నన్ను కలవడానికి తలుపు వద్ద ఉన్నాడు. నన్ను చూడగానే చిరునవ్వు నవ్వి "ఈ రోజు నీకు శుభవార్త చెప్పాలని వచ్చాను" ఆ తర్వాత అతను నాకు ప్రమోషన్ వచ్చిందని, ఇప్పుడు నా జీతం నెలకు వంద రూపాయలు పెరుగుతుందని చెప్పుకొచ్చాడు.

అప్పుడు నేననుకున్నాను, మనిషి ఏదైనా ముఖ్యమైన వార్త ఉంటే దాయలేడని, ఎవరో ఒకరికి చెప్పే తీరుతాడనీ. అంతేకాదు ఆ విషయం చెప్పేందుకు ఎవరు దొరుకుతారా అని వెతుకుతూ ఆత్రుతగా

ఉంటాడు. ఎవరైనా కొత్త కారు కొన్నా, కొత్త గృహాన్ని నిర్మించినా దాని గురించి చర్చించకుండా ఉండలేరు. ఏదైనా సభలో లేదా సమావేశంలో అతని కారు అతని ఇంటి గురించి మాట్లాడే విధంగా టాపిక్‌ను మార్చుతుంటాడు. ఇది మానవ స్వభావం. తన ముఖ్యమైన వార్తా విశేషాలను ఇతరులకు వినిపించేందుకు తహతహలాడని వ్యక్తి అంటూ ఎవడూ ఉండడు.

నేడు లెక్కలేనన్ని స్వరాలు వాతావరణంలో వ్యాపించి ఉన్నాయి. ప్రతి ఒక్కరి వద్ద ఏదో ఒక సందేశం ఉంది. దాన్ని అతను ఇతరుల వరకు చేరవేయ చూస్తుంటాడు. కానీ ఆ సందేశకుల సమూహంలో పరలోక వార్తా విశేషాలను వినిపించేవాడు లేడు, స్వర్గ నరకాల గురించి మాట్లాడేవాడు లేడు. అంటే వాగ్దాటిగా మాట్లాడే వ్యక్తులు, రాసే రచయితల వద్ద పరలోకపు వార్తలు లేనే లేవన మాట! ప్రతి ఒక్కరి వద్ద ప్రపంచపు వార్తా విశేషాలెన్నో ఉన్నాయి. కానీ పరలోకపు వార్తా విశేషాలు ఎవరి వద్దా లేవు. ఒకవేళ ఎవరి వద్దైనా ఉన్నట్లయితే అది అతను ఇతరులకు వినిపించకుండా ఉండలేడు. పరలోకానికి ఉన్న అసాధారణ ప్రాముఖ్యత కారణంగా అతను ప్రజల ముందు నిలబడి మాట్లాడేందుకు అతనికి వేరే వార్తలేమీ ఉండవు. పరలోక విశేషాలు చెప్పడంలోనే తన శక్తి సమయాన్నంతా వెచ్చించి స్వర్గపు శుభవార్తలు వినిపిస్తూ నరకాగ్ని నుండి హెచ్చరించడం తప్ప అతనికి వేరే పనేమీ ఉండదు.

ఇంకొన్ని క్షణాల తర్వాత ప్రళయం వస్తుందని, అగ్నిపర్వతం పేలబోతుందని తెలిస్తే ప్రతి ఒక్కరూ అదే విషయాన్ని ప్రస్తావించడంలో నిమగ్నమై ఉంటారు. రాబోయే భయంకరమైన క్షణం గురించి

మాట్లాడుకునే వ్యక్తులే అక్కడ కనిపిస్తారు. వక్తలు ప్రసంగాలు చేస్తూ రచయితలు రచనలు చేస్తున్నారు కానీ ఈ విషయాలన్నీ పరలోక దిన ప్రస్తావన లేకుండానే పూర్తవుతున్నాయి. రాబోయే భయంకరమైన రోజు గురించి ప్రజలకు అసలు ఏమీ తెలియనట్లుగానే వున్నారు.

మనిషి తరచూ తన పర్యావరణ సమస్యలు, తన చుట్టూ అనుభవించే వ్యక్తిగత లేదా జాతీయ, ఆర్థిక, రాజకీయ సామాజిక సంఘటనలలో పాల్గొంటాడు. అతను వాటిని ప్రధాన సమస్యలుగా పరిగణించి వాటి చర్చల్లో లీనమైపోతాడు. కానీ అతి పెద్ద సమస్య ఏదైనా ఉంటే అది ప్రళయ దిన సమస్య. ఈ వాస్తవం మన దృష్టి నుండి కనుమరుగైపోయినా అది జరగబోయే సంఘటనలలో కెల్లా అతిపెద్ద సంఘటన. అది అత్యంత చర్చనీయాంశమైన విషయం.

# 11. మీ రేపటిని గుర్తించండి

జియా వుర్రహ్మాన్ (1936 -1981) బంగ్లాదేశ్ మాజీ అధ్యక్షులు ఢాకా నుండి చాట్గామ్ వెళ్లారు. అక్కడ 1981 మే 30న ప్రభుత్వ విశ్రాంతి గృహంలో తాను సేద తీరుతున్న సమయంలో రాత్రివేళ ఆయన దాడికి గురై హత్యగావించబడ్డారు. ఆయన్ని హతమార్చిన వ్యక్తి బంగ్లాదేశ్ ఆర్మీ అధికారి, మేజర్ జనరల్ మంజూర్.

అధ్యక్షుడు జియావుర్రహ్మాన్ ను అధికారం నుండి తొలగించి, బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని స్వాధీనం చేసుకోవాలని భావించాడు కానీ అతని అంచనా తారు మారయ్యింది. సైన్యంలోని ఒక వర్గం తప్ప సాధారణ సైనికులు అతనికి మద్దతివ్వలేదు. కేవలం రెండు రోజుల స్వల్ప

వ్యవధిలోనే జూన్ 2 1981న ప్రత్యర్థి సైనికులు అతన్ని కాల్చి చంపారు.

"జనరల్ మంజూరు" కి పట్టిన గతే ఈ ప్రపంచంలోని ప్రతి వ్యక్తికి పడుతుంది. ఒకడు సైన్యం కాల్పులకు గురైతే మరొకడు మృత్యుదూత ద్వారా మరణమనే పర్యవసానాన్ని అనుభవిస్తాడు. కానీ ఏ ఒక్కరూ దాని నుండి గుణపాఠాన్ని గ్రహించరు. ఏ "జనరల్ మంజూరు" తన శత్రువుని హతమార్చిన మరుసటిరోజే తానూ హత్యకు గురవుతానని ఊహించడు. మరొకరిని మృత్యు గొయ్యిలో పడేసిన తరువాత తాను తప్పనిసరిగా మృత్యు గొయ్యిలోకి తోసేయబడతాడు.

ఈ ప్రపంచం ఒక పరీక్షా స్థలం. ఇక్కడ ప్రతి మనిషికి ఏదో ఒక రంగంలో అధికారం లభిస్తుంది. ఒకరి అధికార పరిధి పెద్దదైతే, మరొకరిది చిన్నది. అయితే ప్రతి మనిషి తన వలయాన్ని ఏర్పరచుకుని, మరొకడికి పక్కలో బల్లెంగా మారడం విచిత్రం. ఇక్కడ ప్రతి వ్యక్తి "జనరల్ మంజూరు" లాంటివాడే. ప్రతి వ్యక్తి ఇతరులను వశపరచుకునే ఆలోచనలోనే ఉంటాడు. ప్రతి వ్యక్తి ఇతరుల ప్రగతిని లాక్కొని తన ప్రతిభను చాటుకోవాలనుకుంటాడు. ఇతరుల స్థానాన్ని తొలగిస్తే, ఖాళీ అయిన ఆ స్థానాన్ని తాను చేజిక్కించుకోవాలనే పథకాలు రచిస్తుంటాడు. తన కోసం నిరీక్షిస్తూ ఎదురుచూసేది ఇతరుల ఖాళీ స్థలం కాదు తన సొంత గొయ్యే అనే విషయాన్ని మరిచిపోతాడు.

నేడు తానే విజేతనని భావించే ప్రతి వ్యక్తి రేపు పరాజయం పాలవుతాడు. ఇది నిత్యం ఈ ప్రపంచంలో జరుగుతూనే ఉంది. ఈ రోజు తరువాత రాబోయే రేపటిని ఎవరూ చూడరు కనుక ప్రతి వ్యక్తి తన "నేటి"నే తెలుసుకోవడంలో నిష్ణాతుడిగా మారాడు. కానీ వారి

''రేపటి'' గురించి ఎవరికి తెలియని పరిస్థితి.

తమ ''నేటి''ని గుర్తించే ఓ ప్రజలారా! మీరు ''రేపటి''ని కూడా గుర్తించండి. మీ ఫలితాలు పర్యవసానాల అసలు స్థానం రాబోయే మీ రేపటి దినానే, నేడు ఎంత మాత్రం కాదు.

## 12. రాబోయే తుఫాను కై అప్రమత్తంగా ఉండండి

ఆగస్టు 11 1979న మోర్వి (గుజరాత్) లో అకస్మాత్తుగా వరద వచ్చి, ఆ పట్టణం అంతా ముంచెత్తింది. పట్టణానికి ఓవైపు ఒక పెద్ద ఆనకట్ట ఉంది, అసాధారణమైన వర్షం కారణంగా నీటి ఉధృతి ఎక్కువయి ఆనకట్ట తెగిపోయింది. ఒక ప్రత్యక్ష వ్యక్తి కథనం మేరకు, దాదాపు ''20 అడుగుల ఎత్తులో ఉన్న నీటి గోడ'' ఎవరూ దాన్ని అడ్డుకోలేనంత వేగంగా ఆ ఊరిలోకి ప్రవేశించింది. కొన్ని గంటల వ్యవధిలో ఈ నీటి వరద నగరమంతటా అతలాకుతలం చేసి పోయింది. ఒక అంచనా ప్రకారం, 40 వేల జనాభా గల నగరంలో, ఈ ఆకస్మిక వరదలో దాదాపు 25 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. ఇతర విరాళాలు కాకుండా కేవలం కేంద్ర ప్రభుత్వమే తక్షణ సహాయంగా ఐదు కోట్ల రూపాయలు గుజరాత్ ప్రభుత్వానికి ఇచ్చిందంటే దాన్నిబట్టి విధ్వంసం అంచనా వేయవచ్చు.

ఒక ఆంగ్ల దినపత్రిక కరస్పాండెంట్ అరుణ్ కుమార్ (ఇండియన్ టైమ్స్ ఆగస్టు 19 1979 లో) ప్రచురించిన వివరాలు ఇలా ఉన్నాయి:

అందులో ప్రాణాలతో మిగిలిన ప్రతి ఒక్కరిదీ, ఒక విషాద గాథ. వారి పై ముంచుకొచ్చిన ఈ విపత్తు నుండి వారింకా తేరుకోలేకపోయారు.

వారి పరిస్థితి మాటల్లేని మూగ మనుషుల్లా అత్యంత దయనీయంగా మారింది. బిక్కు బిక్కు మంటూ అత్యంత దిగ్భ్రాంతికరమైన స్థితిలో కనపడుతున్నారు.

Some have lost their speech and look absolutely dazed and blank.

మరో వార్త కథనంలో, విధ్వంసానికి గురైన ఓ భూస్వామికి, తన ఇంటి లోపల దొరికిందని చెప్పి ప్రభుత్వాధికారులు 18 వేల రూపాయల నగదు, 225 గ్రాముల బంగారు ఆభరణాలు ఇచ్చినప్పుడు అతను ఎంతో ఆశ్చర్యంతో ఉక్కిరిబిక్కిరై పోయాడు. (హిందుస్థాన్ టైమ్స్, ఆగస్టు 20 1979)

ప్రతిరోజు జరిగే ఇటువంటి సంఘటనలు మనిషి అంతిమ దినాన్ని గుర్తుచేస్తాయి. ప్రళయదినపు విలయతాండవం కూడా ఆకస్మికంగానే వచ్చి పడుతుంది. ఆరోజు జరిగే హఠాత్ పరిణామాల వల్ల ప్రజలు తమ వద్ద ఎంతో సమృద్ధిగా ఉన్న పదజాలాన్ని సైతం కోల్పోతారు. వాగ్ధాటిగా మాట్లాడే వారి నోళ్లు మూగబోతాయి. తమ వినాశనాన్ని కళ్లప్పగించి చూస్తారు కానీ ఏమి మాట్లాడలేని అత్యంత దైన్య స్థితిలో ఉంటారు. మరోవైపు కొన్ని శుభాత్మలకు ఆ రోజు జరిగే వినాశనం వల్ల వారికి ఎటువంటి నష్టం చేకూరదనే శుభవార్తలు కూడా ఇవ్వబడతాయి. మీ అత్యున్నతమైన ప్రతిఫలం అల్లాహ్ బహుమానాల ద్వారా మీకు అప్పగించబడుతుందని హామీ ఇవ్వబడుతుంది. ఒక విలయతాండవం కొందరిని నరకాగ్నికి ఆహుతి చేస్తే, మరికొందరికి శాశ్వతమైన స్వర్గలోకాల ప్రవేశానికి అర్హత కల్పిస్తుంది. ఆ విలయతాండవానికి ముందు ప్రతి

మనిషి పరిస్థితి ఎలా ఉందంటే, తన దౌర్జన్యం దాష్టీకాలను కప్పిపుచ్చుకోవడానికి సరికొత్త పదజాలాన్ని ఉపయోగిస్తాడు. కానీ ఆ విలయతాండవం సృష్టించే వినాశనాన్ని చూసేసరికి, అతని బలాబలాలన్నీ ఆవిరైపోతాయి. తన ప్రవర్తనను సమర్థించుకునేందుకు అతని వద్ద ఎటువంటి పదజాలం కనిపించని పరిస్థితి ఆసన్నమవుతుంది.

# 13. ప్రళయ విలయం

బుఖారి హజరత్ అబ్దుల్లా బిన్ మసూద్ నుండి ఉల్లేఖించారు: ఆయన దైవ ప్రవక్త,నన్ను దివ్య ఖురాన్ నుండి కొంత భాగాన్ని చదివి వినిపించమని అడిగారని చెప్పారు. అప్పుడు నేను, ఓ ప్రవక్తా! దైవ గ్రంథం స్వతహాగా మీపైనే అవతరించింది కదా! మరి అలాంటప్పుడు నేను మీకు ఖురాన్ వినిపించడం ఏమిటి అనగా, దానికి అవును, నువ్వు చెప్పినది నిజమే కానీ ఇతరుల ద్వారా దివ్య ఖుర్ఆన్ వినడం అంటే నాకు ఇష్టం అని దైవ ప్రవక్త (సం)అన్నారు. నేను అన్ నిసా సూరాలోని వచనాలను చదవడం మొదలెట్టాను.ఈ ఆయత్ వరకు వచ్చేసరికి, ప్రవక్త మహమ్మద్ (సం) ఇక ఆపండి! అని అన్నారు. అప్పుడు ఆయన రెండు కళ్ళ నుండి అశ్రుధారలు కురవడాన్ని నేను చూశాను.

దేవుని న్యాయస్థానం ఏర్పాటయ్యే ఆ సమయం ఎంత అరుదైనది. అక్కడ ఎవరికీ తిరస్కరించే తిరుగుబాటు చేసే అవకాశం ఏ మాత్రం లభించదు. ఎవరైతే దైవం తరపు నుండి ఈ రాబోయే దినానికి ముందే ప్రజలను హెచ్చరించేందుకు ఎన్నికయ్యారో, ఎవరినైతే ఈ ప్రపంచంలో ఏమాత్రం విలువ లేని వ్యక్తిగా విస్మరించటం జరిగిందో, అతనికే ఆ దైవం తరపు నుండి ప్రత్యేక దాసుని హోదా లో అందరి ముందుకు

తీసుకురావడం జరుగుతుంది. ప్రజలు తమ మధ్య అత్యంత బలహీనంగా భావించిన వ్యక్తే దైవాజ్ఞ ప్రకారం అతని సాక్ష్యం పైనే అందరి స్వర్గ నరకాల తీర్పులు జరుగుతాయి.

ప్రపంచంలో అత్యంత వాక్చాతుర్యం గల వ్యక్తులు అక్కడ మూగమనుషులుగా తేలినప్పుడు వారి పరిస్థితి ఏమిటి? ప్రపంచంలో ఆధిక్యులుగా, గౌరవ మర్యాదస్తులుగా భావించబడే వారు అక్కడ అత్యంత నిస్సహాయకులుగా గోచరిస్తారు. వారి బాహ్య తెరలు తొలగివేయబడినప్పుడు, అక్కడ ధార్మిక అంగీలు ధరించిన వారు సైతం ధర్మానికి అతీతులని తెలిసిపోతుంది. తెలుపు రంగులన్నీ నల్లని నిశీధిగా, అందమైన ముఖారవిందాలు ఎంత అందవిహీనంగా మారిపోతాయంటే, ప్రజలు వాటిని చూసేందుకు కూడా భయపడతారు.

నేటి ఈ ప్రపంచంలో ప్రజలు కృత్రిమ ఛత్రాలలో దాక్కుని ఉన్నారు. ఒకరి అందమైన పదాలు వారి అంతర్గత స్థితికి తెరచాటుగా మారితే, మరొకరి భౌతిక వైభవాలు వారి అస్తిత్వానికి ఆసరా అవుతాయి. ఆ సమయంలో ప్రతి మనిషి తన అసలు స్వరూపంలో బయటికి వస్తాడు. ఇది ఎంత కఠినమైన రోజు! ఆ రోజు తీవ్రతను ప్రజలు అర్థం చేసుకోగలిగితే, వారి వాక్చాతుర్యము, మాటల తీవ్రత అంతమవుతుంది. వారికి దేనిలో, ఎలాంటి ఆసక్తి మిగలదు. ప్రాపంచిక అవమానం ఎంత కలచి వేస్తుందో ప్రాపంచిక పేరు ప్రతిష్టల లో కూడా ఎలాంటి వాస్తవం లేదనే విషయం ఇట్టే తేలిపోతుంది.

# 14. భవిష్యత్తు అగమ్య గోచరమే

మనిషి ఈ ప్రపంచంలో ఒక సుకుమారమైన మొగ్గలా పుడతాడు. అతని తల్లిదండ్రులు ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో అతన్ని పెంచి, పెద్దవాడిని చేస్తాడు. ఆ తర్వాత అనేక చేదు అనుభవాలు, అననుకూలమైన పరిస్థితులతో అతని జీవిత ప్రస్థానం మొదలవుతుంది.

మనిషి వాస్తవానికి వాటిని శాశ్వతంగా విడిచి పెట్టేందుకే ఎన్నో ఆశల సౌధాలను నిర్మిస్తాడు. ఎన్నో ఆశయాలను అల్లుకుంటాడు కానీ ఆ ఆశయాలన్నీ అతని మనస్సులో నే ఉండిపోతాయి. బాహ్య ప్రపంచంలో అవి వాస్తవ రూపం దాల్చవు. ఎన్నో కలలు కంటాడు కానీ అతి త్వరలోనే అతని కలలన్నీ కల్లలుగా మారాయనే విషయాన్ని అర్థం చేసుకుంటాడు. జీవితం ఒక పెళుసుగా ఉన్న గాజు ముక్క మాత్రమే, అది పరిస్థితుల పర్వతాలను ఢీకొని తునాతునకలయ్యేందుకే ఈ ప్రపంచంలోకి అడుగిడుతుందని బోధపడుతుంది.

మనిషి ఈ ప్రపంచంలో సుందరమైన స్వప్నాలతో తన బంగారు భవితవ్యాన్ని మొదలు పెడతాడు. చివరికి ఈ జీవితం తన ఆశలన్నీ మనసులో పాతిపెట్టిన స్వప్నాల స్మశానంగా మిగిలిపోతుంది.

ఎన్నెన్నో ఆశలు, ఎన్నెన్నో ఆశయాలు, ఎన్నెన్నో స్వప్నాల సరిగమలు మనిషి మనసులో నాటుకుంటాయి కానీ అవన్నీ అపరిపక్వంగానే మిగిలిపోతాయి. విచారం, వైఫల్యాల తన జీవిత ప్రస్థానాన్ని పూర్తిచేసుకుని చివరికి అగమ్యగోచరమైన భవిష్యత్తు వైపు అతను అడుగులు వేస్తాడు.

మనిషి గతం ఆశలు, ఆశయాలతో నిండితే అతని వర్తమానం

వైఫల్యాలు విచారాలతో నిండి ఉంటుంది. ఇక అతని భవిష్యత్తు అగమ్య గోచరమే. ఈ ప్రారంభం ఎంత విచిత్రమో ముగింపు అంతే విచిత్రము.

దైవం ఎందుకు ఇలా చేశాడంటే, మనిషి తన జీవితం పట్ల గంభీరతను ప్రదర్శించాలి. అతను జీవన మార్గంలో మునిగిపోకుండా తన ఆద్యంతాల గురించి ఆలోచించగలగాలి. ఎవరైతే ఈ విషయంలో గంభీరంగా ఆలోచిస్తాడో అతను అనుక్షణం సంకేత ప్రాయమైన ఈ ప్రపంచంలో ఒక సంపూర్ణమైన వివేకాన్ని పొందగలుగుతాడు.

# 15. వ్యతిరేక దిశలో

ఎక్స్ప్రెస్ రైలులోని ఫస్ట్ క్లాస్ విభాగంలో ఓ మౌల్వి స్వరూప వ్యక్తి ప్రవేశించాడు. అతను కాకుండా, మరో ముగ్గురు ప్రయాణికులు ఆ క్యాబిన్లో ఉన్నారు. ఆ ముగ్గురూ మిస్టర్లే. మౌల్వి సాధారణమైన దుస్తులు, షరియాను సూచించే అతని గడ్డం కారణంగా ఆ వాతావరణంలో అపరిచితునిగా మారాడు.

రైలు బండి ఎన్నో స్టేషన్లు దాటింది. ముగ్గురు మిస్టర్లు పరస్పరం మాట్లాడుకుంటూనే ఉన్నారు. అయితే మత గురువు వైపు ఎవరూ తిరిగి చూడలేదు. బహుశా వారి దృష్టిలో ఆ మౌల్వి మాట్లాడేంత విలువను సంతరించుకోలేదు. చివరికి ఆ మౌల్వి ఒక స్టేషన్లో, ఒక ఇంగ్లీషు వార్తాపత్రిక కొని చేతిలో తీసుకొని తలకిందులుగా చూడడం మొదలెట్టాడు. ఆ ముగ్గురు ఈ దృశ్యాన్ని చూసి నవ్వుకున్నారు. ఒక వ్యక్తి ఇంగ్లీషులో మరొకనితో ఇలా అన్నాడు: అతన్ని చూడండి, వార్తాపత్రికను తలకిందులుగా చేసి చదువుతున్నాడు.

రెండవ వ్యక్తి,అతనికి ఇంగ్లీషు రానప్పుడు ఆంగ్ల వార్త పత్రికను ఎందుకు కొనాల్సి వచ్చిందో అని నిట్టూర్చాడు.

మౌల్వీకి వారి సంభాషణ అర్థం కావడం లేదని ఆ ముగ్గురూ అనుకున్నారు. కానీ అతనికి తమ కంటే ఎక్కువ ఇంగ్లీషు వచ్చనే విషయం వారికి తెలియదు. ఆ తర్వాత మౌల్వి వారిని ఉద్దేశించి ఆంగ్లంలో మాట్లాడడం మొదలెట్టాడు. అతను ఆంగ్లంలో ఇలా చెప్పాడు: వార్తాపత్రికను తలక్రిందులుగా పట్టుకోవడం చట్ట రీత్యా నేరమా? అయినా, నాకు ఇంగ్లీషు భాష తెలియదని మీకు ఎలా అర్థమైంది అంటూ సంభాషణను మరోవైపుకు మలిచాడు. మీకు వార్తాపత్రికను తలకిందులుగా పట్టుకోవడం ఎంతో విచిత్రంగా, వింతగా తోచింది. కానీ క్షమించండి!మీరూ ,మీలాంటి అసంఖ్యాకమైన వ్యక్తులు మొత్తం జీవితాన్ని తలకిందులుగా పట్టుకొని వేలాడుతున్నారు అని అన్నాడు.

జీవితాన్ని ఆధ్యాత్మికంగా మలచాలి కానీ ప్రజలు భౌతిక ప్రయోజనాల లో మునిగి తేలుతున్నారు. దాన్ని మానసికంగా పట్టుకోవాలి కానీ ప్రజలు శారీరకంగా పట్టుకొని వేలాడుతున్నారు. జీవితాన్ని చూసే సరైన దిశ ఏమంటే దాన్ని పరలోక దృక్కోణంతో చూడగలగాలి కానీ ప్రజలు ప్రాపంచిక దృక్పథంతో చూస్తున్నారు. మనందరి అసలు సమస్య మృత్యువు, కానీ ప్రజలందరూ జీవితాన్నే ప్రధాన సమస్యగా మార్చుకున్నారు. దైవదృష్టితో మనిషిని చూడడం సరైన విషయం, కానీ నేడు ప్రజల పరిస్థితి ఎలా మారిందంటే మానవ దృష్టితో దైవాన్ని చూస్తున్నారు.

వార్తాపత్రిక తలకిందులైన విషయం ప్రతి ఒక్కరికి కనిపిస్తోంది కానీ జీవిత దిశ తలకిందులుగా మారిన విషయం ఎవరికీ కనపడటం లేదు. ప్రజలు తమను తాము ఎంతో గొప్పగా తలపోస్తున్నారు కానీ అన్నిటికన్నా అధికంగా గుర్తురెగాల్సిన చూడాల్సిన విషయాన్నే వారు చూడలేకపోతున్నారు.

# 16. కేవలం నైపుణ్యం సరిపోదు

డాక్టర్ ఫజ్లుర్రహమాన్ ఖాన్ ప్రపంచంలోనే అత్యంత ప్రసిద్ధ ఆర్కిటెక్ట్. ఆయన ఢాకాలో జన్మించారు. కలకత్తాలో ఆర్కిటెక్చరల్ ఇంజనీరింగ్ చదివారు. ఆ తరువాత ఆయన అమెరికా నుండి ఈ కళలో డాక్టరేట్ పట్టాను పొందారు. 1963 లో చికాగోలో 403 అంతస్తుల భవనం కాంట్రాక్టును తీసుకొని తన ప్రాక్టీసును ప్రారంభించారు. తన అసాధారణమైన తెలివితేటల వల్ల ఈ రంగంలో అపూర్వమైన విజయాలు సాధించగలిగారు. చికాగోలో 110 అంతస్తులు గల (sear Tower) బహుళ అంతస్తుల భవనాన్ని నిర్మించిన తరువాత, ఆయన ఆధునిక నిర్మాణంలో అంతర్జాతీయ ఖ్యాతిని పొందారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఈ భవనం తన సొంత సాంప్రదాయేతర సూత్రాలపై నిర్మించబడింది. దాన్ని tubular design అంటారు (హిందుస్తాన్ టైమ్స్, మే 9 1982)

అసాధారణమైన విజయం సాధించినప్పటికీ ఆయన సంతృప్తికరంగా లేరు. మిస్టర్ కె.ఎం అమలాది 1976 లో తన చికాగో కార్యాలయంలో ఫజ్లుర్రహమాన్ ఖాన్ ను కలిశారు. మిస్టర్ అమలాది అతని విజయాలను అభినందించారు కానీ డాక్టర్ ఆయన మాటలను

ఎంతో వినయంగా విన్నారు. సంభాషణలో ఆయన మిస్టర్ అమలాది తో మాట్లాడుతూ ఇంజనీరింగ్ కంటే జీవితం ఎక్కువ అని తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు:

Life is more than engineering

మార్చి 27 1982న డాక్టర్ ఫజ్లుర్రహమాన్ ఖాన్ తన 52 సంవత్సరాల వయసులో హఠాత్తుగా మరణించారు. నిర్మాణ ఇంజనీరింగ్ లో రహమాన్ ఖాన్ నిర్దేశించిన సూత్రాలను మరింత ముందుకు తీసుకువెళ్లి జర్మన్ ఇంజనీర్ రాబర్ట్ గాబ్రియేలు 365 అంతస్తుల భవనాన్ని భూమి నుండి ఒక మీటరు ఎత్తులో నిర్మించాలని ప్లాన్ చేశాడు. మిస్టర్ అమలాడి తన సంభాషణలో అటువంటి భవనాన్ని నిర్మించడం సాధ్యమేనా? అని డాక్టర్ని తన సమావేశంలో అడిగాడు. దానికి ఆయన సానుకూలంగా బదులిచ్చారు. ఆ సంఘటనను ప్రస్తావిస్తూ, భవిష్యత్తులో యూరప్, అమెరికాలో ఇలాంటి భవనాలే నిర్మితమవుతాయనీ, ప్రారంభంలో ఎవరి ద్వారానైతే ఇలాంటి భవన నిర్మాణాలు సాధ్యమయ్యాయో, దురదృష్టవశాత్తు ఆ భవనాలు కట్టిన వ్యక్తి వాటిని చూసేందుకు అక్కడ ఉండడనే వాక్యంతో మిస్టర్ అమలాడి తన కథనాన్ని ముగించారు.

The man who laid the foundation for making them possible, alas, will not longer be there to witness them.

# 17. ప్రపంచం - పరలోకం

మనిషి జీవితం ఎల్లప్పుడూ సుఖసౌఖ్యాలతో అలరారాలనేదే అతని అతిపెద్ద కోరిక. ఇది ప్రతీ కాలంలోని మనిషి అతిపెద్ద కలగానే ఉండింది. ప్రతి మనిషి ఈ కోరిక తోనే జీవిస్తాడు కానీ ఆ కోరిక పూర్తి కాకముందే మరణిస్తాడు. అన్ని తత్వాలు, సిద్ధాంతాలు, మానవ ప్రయత్నాలన్నీ ఈ విషయం చుట్టూనే తిరుగుతుంటాయి. కానీ నేటి వరకు మానవుడు దానిని మేధోపరంగా అన్వేషించలేకపోయాడు ఆచరణా పరంగా కూడా ఆ గమ్యాన్ని చేరుకోలేకపోయాడనేది కాదనలేని వాస్తవం.

ఈ వైఫల్యానికి కారణం ఒక్కటే. జనులందరూ తమ ఈ కలలు ఈ ప్రస్తుత ప్రపంచంలోనే నెరవేరాలని కోరుకుంటారు. కానీ వేల సంవత్సరాల అనుభవం ఒక్కటే నిరూపించింది. ఈ కోరికలు నెరవేర్చుకోవడానికి ఈ ప్రపంచం సరిపోదు. ప్రస్తుత ప్రపంచంలో ఉన్న పరిమితులు మానవ స్వేచ్ఛను దుర్వినియోగం చేసుకోవడానికి మానవ కలలను నెరవేర్చుకోవడానికి అతిపెద్ద అవరోధంగా మారాయనడం లో సందేహం లేదు.

మనం జీవితాన్ని సుసంపన్నం చేసుకునే ప్రయత్నంలోనే మరణాన్ని చవిచూస్తాం. యాంత్రిక ప్రగతిని సాధించే క్రమంలో, పారిశ్రామిక సమస్యలు తలెత్తి అభివృద్ధిని అర్థరహితం చేస్తాయి. ఎన్నో త్యాగాలను ధారబోసి రాజకీయ వ్యవస్థను పటిష్టం చేసే క్రమంలో అధికార పీఠంలో కూర్చున్న వారి అవినీతి మన కృషిని నీరుగార్చేస్తుంది. మన ఇష్టానుసారం జీవితాన్ని గడిపే ప్రయత్నం చేస్తాం కానీ ఇతరుల అసూయాద్వేషాలు, అహంకార దౌర్జన్యాలు, దోపిడీ దుర్మార్గాలు మనల్ని అతలాకుతలం

చేస్తాయి. కట్టుకున్న కలల గూడు చెదిరిపోయే ఈ దృశ్యాలను కళ్ళారా చూస్తూనే ఈ ప్రపంచం నుండి నిష్క్రమిస్తాం.

మన కలలు ఈ ప్రస్తుత ప్రపంచంలో నెరవేరవనీ, అందుకోసం మరో ప్రపంచం మరో విధమైన పరిస్థితులు అవసరమనే విషయాన్ని పలు అనుభవాలు రుజువు చేస్తున్నాయి. మనిషి కోరికలు స్వతహాగా సహజమైనవే అయినప్పటికీ ఆ కోరికలు నెరవేరాలంటే అది మరణానంతర జీవితంలోనే సాధ్యమవుతుంది తప్ప ప్రస్తుత ప్రపంచంలో ఎంత మాత్రం కాదు.

ప్రపంచంలో మన జీవితాన్ని సార్థకం చేయగలిగేది ఈ ఏకైక విషయమే. ఆ తర్వాత ఇహలోకం మన కృషికి కేంద్ర బిందువుగా, ఆ కృషికి దక్కే ఫలితం పరలోకం గా మారిపోతుంది. అప్పుడు మనిషి ఎంతో సంతృప్తికరంగా తన గమ్యం వైపు పయనాన్ని కొనసాగిస్తాడు... ఇహలోకాన్నే గమ్య స్థానంగా భావించిన మనిషి అశాంతి అలజడికి గురై నిరాశా నిస్పృహల్లో కూరుకుపోతాడు. దానికి భిన్నంగా పరలోక ప్రపంచాన్ని తన అసలు గమ్యస్థానమని భావించే విశ్వాసం అతని ముందు శాశ్వత శాంతి ద్వారాలను తెరిచేలా చేస్తుంది. పోగొట్టుకోవడం తప్ప పొందలేని ఈ ప్రపంచంలో సిసలైన సాఫల్య రహస్యాలను తెలిపే సిద్ధాంతమే మనిషికి అన్ని విధాలా సరైనది...

# 18. ఏదీ పనికిరాదు

ఈ మధ్య నేను ఓ వ్యక్తి తో మాట్లాడాను, రెండేళ్ల క్రితం అతను ఓ మెకానిక్.ఇప్పుడు అతని వద్ద దాదాపు రెండు డజన్ల యంత్రాలున్నాయి. ఎన్నో పరిశ్రమలను నడుపుతున్నాడు. ఓ సందర్భంలో అతన్ని కలిసినప్పుడు, మాషా అల్లాహ్! మీరు మీ వ్యాపారంలో బాగా వృద్ధి చెందారని మెచ్చుకున్నాను. దానికతను ఆనందం, ఆత్మవిశ్వాసాలతో ఉప్పొంగిపోతూ, నా పిల్లలు ఏమీ చేయకుండా వందేళ్ళ పాటు, హాయిగా కూర్చుని, తినగలిగేంత సంపాదించానండి, అన్నాడు.

ఇదొక వాస్తవ ఉదాహరణ. ప్రస్తుత ప్రపంచంలో ప్రతి మనిషి పరిస్థితి ఇలానే ఉంది. ప్రతి మనిషి తానుండే పరిధిలో తన వ్యవహారాలన్నిటిని చక్కదిద్దుకున్నాననే నమ్మకంతో ఉన్నాడు. కనీసం వందేళ్ళ పాటు ఎటువంటి అపాయం లేదనే ఆత్మవిశ్వాసంతో ఉన్నాడు.

ఒక వ్యక్తి తన పెద్దలను సంతోష పెట్టి సంతృప్తి పడితే, మరో వ్యక్తి తాను చట్టబద్ధమైన దస్తావేజులను తయారు చేసుకున్నాననే తృప్తిలో ఉన్నాడు. ఒక వ్యక్తి తన అభివృద్ధి చెందే వ్యాపారాన్ని చూసి, తాను కూడబెట్టే బ్యాంకు బ్యాలెన్సుపై సంతోషాతిశయంతో ఉవ్విళ్లూరుతుంటే, మరో వ్యక్తి తన బాహుబలం, డాబు దర్పాలపై ఆధారపడి ఉన్నాడు. ఎవరికీ ఏమీ లేకపోతే, అతను ఉన్న వ్యక్తితో సన్నిహితం ఏర్పరచుకొని, సయోధ్య కుదుర్చుకోవడం ద్వారా తానూ ఓ గొడుగును పొందానని, తనకు ఎలాంటి ఢోకాలేదనే ఆత్మ విశ్వాసంతో ఉన్నాడు.

కానీ అనుకోకుండా ఒక్కసారి ఉపద్రవం వచ్చి పడితే, ఊహించుకున్న భ్రమలన్నీ గంగలో కలిసిపోతాయి. ఉపద్రవానికి బంగళాలు, గుడిసెలు అనే తారతమ్యం ఏమీ ఉండదు. దాని ముందు బలవంతుడు బలహీనుడు అందరూ సమానమే. అది బలవంతులతో పాటు బలహీనుల నూ నాశనం చేస్తుంది. మొత్తానికి ఉపద్రవం మనిషి ఎంత నిస్సహాయుడో తెలియజేస్తుంది.

ఉపద్రవం అనేది చివరికి ఏం జరగబోతుందో అందరికీ తెలిసి వచ్చేలా చెప్పే భగవంతుని ఓ సూచన మాత్రమే. మరోలా చెప్పాలంటే అది పెద్ద ప్రళయాన్ని తలపించే ఓ చిన్న ప్రళయం వంటిది. ఇళ్ళు పేక మేడల్లా కూలిపోయి, ప్రళయం మానవ బీభత్సాన్ని సృష్టించినప్పుడు, భూమి లోపలి భాగం పైకి చొచ్చుకొని వచ్చి, ఉపరితలం కిందికి కూరుకుపోయినప్పుడు, దేవుని శక్తి ముందు మనిషి ఎంత అశక్తుడో అప్పుడర్థమవుతుంది. ఆ దృశ్యాలను నిస్సహాయంగా చూస్తూ ఉండిపోయి తన వినాశనానికి సిద్ధపడటం తప్ప మరో గత్యంతరం ఉండదు.

తీర్పు దినపు ఈ ఉపద్రవం ప్రపంచ ఉపద్రవాల కన్నా మిలియన్ రెట్లు అధికంగా ఉంటుంది. అప్పుడు అన్ని సహాయాలు తొలగించబడతాయి. ప్రతి మనిషి తన తెలివితేటలను మరిచిపోతాడు. గొప్పతనపు గోపురాలన్నీ కూలిపోతాయి. నేటి భౌతిక వస్తువులను నిస్సహాయమని భావించిన వ్యక్తి కే ఆరోజు సహాయ ద్వారాలు తెరవబడతాయి. ప్రజలందరూ దేవున్ని విస్మరించి, దైవేతర గొడుగుల కింద తలదాచుకున్న సమయంలో తన అసలైన దైవాన్ని గ్రహించిన వాడే ఆ రోజు సాఫల్యం పొందుతాడు.

# 19. మోసపూరిత ప్రపంచం

నేటి ప్రపంచమంతా మోసపూరిత ప్రపంచమే. ప్రజలు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల నిమిత్తం జాతి సేవా స్ఫూర్తి పేరు తో వివిధ నినాదాలను ఉపయోగిస్తున్నారు. తమ దుర్మార్గం దౌర్జన్యాలను కప్పిపుచ్చుకునేందుకు సత్యం న్యాయం అనే సుందరమైన పదాలను పలకడం నేర్చుకున్నారు. తాము చేసే నేరాలకు నిర్దోషిత్వ సర్టిఫికెట్లిచ్చే అన్ని చట్టాలు వారి వశమయ్యాయి.

ప్రాపంచిక ప్రయోజక పరుల పరిస్థితి ఇలా అయితే, దైవభక్తి పరుల పరిస్థితీ దీనికి భిన్నంగా లేదు. ఇక్కడ ప్రజలు తమ అధర్మ వ్యవహారాలను ధార్మిక ఖాతాలో వేసుకునేందుకు, తమ ఆచరణా శూన్యతను కప్పిపుచ్చుకునేందుకు, భక్తి ప్రపత్తుల పలు విన్యాసాలను కనుగొన్నారు.

ప్రజలు తాము భయపడాల్సిన అవసరం లేనటువంటి దైవాన్ని కనుగొన్నారు. ఎన్ని దుష్కర్మలు చేసినప్పటికీ దేవుని వద్ద సర్వ వ్యవహారాల సిఫారసులు చేసే దైవ ప్రవక్తను సైతం కనుగొన్నారు. కేవలం తమ కోసమే స్వర్గపు ద్వారాలు తెరవబడి, ఇతరుల కోసం నరకంతో నిండిన పరలోకాన్ని కనుగొన్నారు. అసూయ అహంకారాలకు ఆలవాలమైన నమాజులను కనుగొన్నారు. అబద్ధం అన్యాయాలకు పాల్పడినప్పటికీ భంగం కానటువంటి ఉపవాసాలూ వారికి అందివచ్చాయి. ఆదర్శవంతమైన జీవితానికి నోచుకోలేని, అసంబద్ధమైన చర్చలు వాదోపవాదాలు చేసే ధర్మం వారికి లభించింది. తమ నాయకత్వంపై,

రాజకీయ ప్రయోజనాలపై ఇస్లాం రంగును పులిమే సందేశ ప్రచారపు వింత  మార్గాలను కనుగొన్నారు.

నకిలీ బంగారాన్ని పరీక్షించనంత కాలం మాత్రమే బంగారం అని నమ్ముతారు. దేవుడు తన న్యాయ ప్రమాణాలను ఏర్పాటు చేసేవంతవరకు మాత్రమే ఈ దగా దౌర్జన్యాలంతా కొనసాగేది. నేడు వ్యక్తి కి స్వేచ్ఛ ఉంది కనుక అతను అనుకున్నది చేయగలడు. కానీ పరీక్షా కాలం ముగిసిన తర్వాత మనిషి పూర్తిగా అసహాయుడైపోతాడు. అతను మాట్లాడాలనుకుంటాడు కానీ అతని వద్ద చెప్పేందుకు నోట మాటలే ఉండవు. తనను తాను కాపాడుకోవాలనుకుంటాడు కానీ నడిచి పారిపోయేందుకు కనీసం కాళ్ళూ సహకరించని కఠోరమైన పరిస్థితి.

# 20. విజయాల జాబితా

సయ్యద్ ముహమ్మద్ కేరళలో జన్మించారు. అతను లండన్లో చదువుకున్నాడు,అతని అసాధారణమైన అతని సామర్థ్యాలను చూసి 80 ఏళ్ల అతని ఇంగ్లీషు టీచర్  proffessor Dr.cleveland stevans 1957లో అతనితో ఇలా అన్నాడు: ఓ యువ కిశోరా! ఏదో ఒక రోజు నువ్వు నీ దేశానికి ప్రతినిధిగా ఇక్కడికి వస్తావు, కానీ నిన్ను చూడడానికి అప్పుడు నేనుండను.

Young man, one of these days you will come here to represent your country, but I would not be there to see you

ఈ భవిష్య వాణి 23 ఏళ్ల తర్వాత నిజమయ్యింది. శ్రీ సయ్యద్ మహమ్మద్ హై కమిషనర్ ఆఫ్ ఇండియా హెూదా లో లండన్ వెళ్ళారు.

సయ్యద్ మహమ్మద్ బారిష్టర్ గా తన వృత్తిని ప్రారంభించారు. అప్పటినుంచి ఎన్నో ఉన్నత పదవులను అలంకరించారు. తను ఐక్యరాజ్యసమితిలో భారతదేశ ప్రతినిధిగా ఉన్నారు. కేరళ క్యాబినెట్లో మంత్రి అయ్యారు. మైనార్టీస్ కమిషన్ ఛైర్మన్ గా కూడా నియమితులయ్యారు. సయ్యద్ మహమ్మద్ ప్రత్యేక స్నేహితులలో కుష్వంత్ సింగ్ గారు ఒకరు. ఆయన సయ్యద్ మహమ్మద్ గురించి ఒక వ్యాసాన్ని రాసి దానికి ఈ విధంగా ముగింపు పలికారు:

> Syed's passion were politics and law. he had applied for the Congress I ticket to fight the last parliamentary elections. going by his records he would have undoutedly won it.Kerala State Congress bosses denied him the ticket. it broke Syed's heart and a month later the setback took his life.

రాజకీయం, శాసనాంగ విషయాలు ఆయన ఆసక్తికర రంగాలు. ఆయన రాబోయే పార్లమెంటరీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ ఐ టిక్కెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. తన పరిస్థితుల రీత్యా ఆయన విజయం సాధించే వారేమో, కానీ కేరళ రాష్ట్ర కాంగ్రెస్ అధికారులు ఆయనకు టిక్కెట్టును ఇచ్చేందుకు నిరాకరించారు. ఈ సంఘటన సయ్యద్ ముహమ్మద్ మనసును కలచి వేసింది. ఇది జరిగిన ఒక నెల తరువాత ఆయన ఈ ప్రపంచాన్ని వీడారు.( హిందుస్థాన్ టైమ్స్, మార్చి 23 1985)

నేడు మనిషి తన విజయాల జాబితాలో ఒక్క లోటును కూడా భరించలేకపోతున్నాడు. కానీ రేపు అతని విజయాల జాబితా మొత్తాన్ని తీసేసుకునే రోజు రాబోతుంది. ఆ రోజు మరి మనిషి పరిస్థితి ఎంత వింతగా విచిత్రంగా ఉండనుందో!

# 21. కూలిన పై కప్పు

ఇది 1968 నాటి సంఘటన. నేను ఆజమ్ గఢ్ లోని ఒక దుకాణంలో ప్రవేశించాను. అక్కడ నాకు తెలిసిన ఓ పెద్దాయన కూర్చుని ఉన్నాడు. నేనతన్ని సలాం చేశాను, కానీ దానికి అతని నుండి ఎలాంటి సమాధానం రాలేదు. నేను మళ్ళీ సలాం చేశాను కానీ ఈసారి కూడా మౌనం గానే ఉన్నాడతను. ఆయన నా వైపు తదేకంగా చూస్తున్నాడు కానీ ఏమీ చెప్పలేకపోతున్నాడు. ఈయన నాకు తెలిసిన వ్యక్తేనా లేక మరో వ్యక్తినా అనే ఆలోచనలో పడిపోయాను నేను. కానీ నా ముందు కూర్చున్న వ్యక్తి ఖచ్చితంగా నాకు 15 ఏళ్లుగా తెలిసిన వ్యక్తి, అలాంటప్పుడు ఆయన నన్ను మర్చిపోవడం అసాధ్యం అని నా కళ్ళు నా అనుమానాన్ని కొట్టి పారేస్తున్నాయి.

ఆ షాపు యజమాని నా ఆశ్చర్యాన్ని వెంటనే పసిగట్టాడు. ఆ పెద్దాయనకు తీవ్ర ప్రమాదం జరిగిందని దాంతో మతి స్థిమితం కోల్పోయాడని అసలు విషయం చెప్పుకొచ్చాడు. అతను తన ఇంటిని నిర్మిస్తున్న సమయంలో, గోడలు కట్టిన తర్వాత వాటిపై అచ్చు వేసి పై కప్పు కూడా పేర్చడం జరిగింది. అయితే, నెల రోజుల తర్వాత పై కప్పు తెరిచేసరికి స్లాబు మొత్తం కూలిపోయింది. ఈ ప్రమాదం అతని మనసును తీవ్రంగా కలచివేసింది. అప్పటినుండి అతను పిచ్చివాడైపోయాడు. ఏ పని చేయడం లేదు తినడు, తాగడు, మాట్లాడడు. ఎక్కడ పడుకుంటే అక్కడ అలాగే ఓ విగ్రహం లాగా మీరు చూస్తున్నట్లుగా చతికల పడిపోయి ఉంటాడు. పరిశోధన తర్వాత తెలిసిన విషయమేమిటంటే, ఇక్కడ కొంతమంది సిమెంటు రంగు మట్టిని మెత్తగా గ్రైండ్ చేసి బస్తాలలో

నింపుతారట! ఆ మట్టి చూడడానికి సిమెంటు లాగే ఉంటుంది కాబట్టి జనం దాన్ని సిమెంట్ గానే భావించి కొనుగోలు చేస్తారట. ఈ పెద్దాయనకు కూడా అనుకోకుండా అలాంటి సిమెంట్ దొరికింది ఆ సిమెంట్ తోనే అతను తన స్లాబును వేశాడు సహజంగానే అలాంటి సిమెంట్తో వేసిన పై కప్పు కుప్పకూలక ఎలా నిలబడుతుంది మరి!

ఈ విధంగా కొందరు తమ సంపదనే తమ పైకప్పుగా మార్చేసుకున్నారు. కొందరికి తమ పదబంధాలపై ఎనలేని నమ్మకం. కొందరు తమ సన్నిహితుల సహాయమే మాకు చాలన్నట్లు జీవిస్తుంటారు. కొందరు ఎవరో ఒకరు పెద్దలను ఆసరాలు చేసుకుని బతుకుతుంటారు, కానీ ఈ అబద్ధపు ఆసరాలు సహాయాలన్నీ అశాశ్వతమైనవే... ప్రళయ దినం వారి ఆ పైకప్పు తొలగించినప్పుడు అకస్మాత్తుగా అది ఊడిపడి ప్రజలపై ఎలా కుప్పకూలుతుందంటే అక్కడ మనిషిని రక్షించి అతనికి సహాయపడేందుకు కనీసం గడ్డి పరకైనా మిగలదు.

సత్యాన్ని చవిచూసే దినమది. ఆరోజున ప్రజలు ధరించే మోసపూరితమైన వేషాలన్నీ మటుమాయమౌతాయి. ప్రతి వ్యక్తి పరీక్షా స్వేచ్ఛను అనుభవిస్తూ,  వాస్తవికతను దాచినా, రేపు అతని అసలు స్వరూపం బట్టబయలవుతుంది. మనిషి అసలు స్వరూపం దైవానికి నేడు కూడా పూర్తిగా తెలుసు. కానీ పరలోక  జీవితంలో అది ప్రజలందరి ముందు బహిర్గతం అవుతుంది.

## 7వ భాగం

# దేవుని ప్రపంచం

# 1. దేవుని ప్రపంచం

మీరు మీ గదిలో ఉన్నప్పుడు, దాని పొడవు వెడల్పు ఎంత ఉందో, దాని పై కప్పును కొలిస్తే తెలిసిపోతుంది. కానీ మీరు ఆకాశం క్రింద సువిశాలమైన మైదానంలో ఉన్నప్పుడు, ఆకాశపు పొడవు వెడల్పులను కొలిచేందుకు మీ వద్ద ఉన్న ప్రమాణాలన్నీ సరిపడవని ఇట్టే తెలిసిపోతుంది. విశ్వ ప్రభువు యొక్క విశ్వమూ అంతే. ఒక విత్తు పెరిగి విశాలమైన చెట్టుగా మారే తీరును ఎవరైనా వర్ణించగలరా... సూర్యుని కాంతి, గాలి వ్యవస్థ, పక్షుల కిలకిల రావాలు, ప్రవహించే నదీ నదాలు వంటి ఎన్నో మహిమలను మాటల్లో వర్ణించలేని అసంఖ్యాకమైన వస్తువులను మనం కళ్ళారా చూస్తుంటాము...

సత్యం మనిషి మాటల్లో వర్ణించ గలిగే దానికన్నా అద్భుతమైనది . అసలు విషయం ఏమిటంటే ఎక్కడ మాట మూగబోతుందో అక్కడ మహిమలు మొదలవుతాయి. పదాలు సరిపోలని చోట పరమార్థాలు ప్రారంభమవుతాయి. దైవం నిశ్శబ్ద భాషలో మాట్లాడుతున్నాడు. మనం దాన్ని బిగ్గరగా వినాలనుకుంటున్నాము. అటువంటప్పుడు మనకు ఆ దివ్య స్వరాన్ని వినడం ఎలా సాధ్యపడుతుంది... ఈ ప్రపంచంలో అత్యంత విలువైన విషయాలు మౌన భాషలో ప్రసారమవుతున్నాయి. కానీ సందడి చేసే వారి మాటలు వినడం మాత్రమే తెలిసినవారు విలువైన విషయాలను గ్రహించే గుణాత్మక శక్తిని కోల్పోతారు. చెవిటి వానికి మంచి సంగీతం ఎలా వినపడదో అలాగే....

భగవంతుని ప్రపంచం ఎంతో మనోజ్ఞమైనది. దాని అందాలను అద్భుతాలను మాటల్లో వర్ణించలేం. మనిషి ఈ ప్రపంచాన్ని చూసినప్పుడు

అతను భగవంతుని ఈ శాశ్వత ప్రపంచంలో నివసించి తీరాలని తీవ్రంగా కోరుకుంటాడు..... గాలిలో తేలియాడాలనీ, పచ్చని పైరు పంటల్లో పరవశించాలనీ, గగనతనంలో విహరించాలనీ, ఇలా ఎన్నెన్నో అపరిమితమైన ఆలోచనలు అతని మనసును అతలాకుతలం చేస్తాయి... కానీ మానవ పరిమితులు అతని కోరికలకు అడ్డంగా నిలుస్తాయి. అతడు తనకు ప్రీతిపాత్రమైన ప్రపంచాన్ని చూస్తాడు కానీ అందులో పాలు పంచుకోలేడు. మనిషి తన పరిమితులను పరిత్యజించి భగవంతుని శాశ్వతమైన సుస్థిరమైన ప్రపంచంలో అడుగుపెట్టే పేరే బహుశా స్వర్గమేమో....

మానవుడు సృష్టించిన నాగరిక ప్రపంచం దేవుని ప్రపంచానికి ఎంతో భిన్నంగా ఉంది. మానవ నిర్మిత వాహనాలు ఎంతో పొగ, ఎన్నో శబ్ద కాలుష్యాలను సృష్టిస్తాయి. కానీ దేవుని ప్రపంచంలో కాంతి లక్షా 86 వేల మైళ్ళ వేగంతో ప్రయాణిస్తుంది. అందులో ఎటువంటి పొగా లేదు ఎలాంటి శబ్దమూ లేదు. ఒకరితో ఒకరు బాధపడుతూనే మానవులు మనుషుల మధ్య జీవిస్తున్నారు. కానీ భగవంతుని లోకంలో గాలి ఎవరికీ పట్టని విధంగా సాగిపోతుంది. మనిషి తన మురికిని కార్బన్, చెమట, పుప్పొడి రూపంలో విడుదల చేస్తాడు. కానీ దేవుడు తన ప్రపంచంలో పెంచిన చెట్లు దానికి విరుద్ధంగా ఆక్సిజన్ ను విడుదల చేస్తే, పువ్వులు పరిమళాన్ని వెదజల్లుతాయి. మానవ నిర్మిత నగరాలన్నిటిలో చెత్త పారవేయడం అనేది పరిష్కరించలేని సమస్యగా మారింది. ఏది ఏమైనప్పటికీ భగవంతుడు సృష్టించిన విస్తృత ప్రపంచంలో ప్రతిరోజూ పెద్ద మొత్తంలో వ్యర్థాలు ఉత్పత్తి అవుతాయి. ఆ తర్వాత వాటిని recycle చేసి ఎవరికీ తెలియని విధంగా విశ్వంలో ఉపయోగకరమైన

భాగాలుగా మార్చబడతాయి. సత్యం యొక్క వాస్తవికతను గ్రహించిన వ్యక్తికి దానిని వర్ణించడం సాధ్యపడక చతికిల పడి పోతాడు. పద ప్రవాహానికి బదులు అతనిపై నిశ్శబ్ద అలలు ఆవరిస్తాయి...

# 2. మనం దేవుని దేశంలో ఉన్నాం

విహార యాత్ర నిమిత్తం ఒక మహిళ రష్యా వెళ్ళింది. అక్కడ ఎక్కడ చూసినా కమ్యూనిస్టు పార్టీ అధినేత చిత్రాలే తగిలించి ఉన్నాయి. ఇది ఆమెకు నచ్చలేదు ఒకానొక సందర్భంలో కొంతమంది రష్యన్లతో ఆ విషయమై ఆమె విమర్శలు చేయనారంభించింది. ఆ మహిళతో పాటు ఉన్న ఆమె సహచరులు ఆమె చెవిలో ఏదో గుసగుసలు చెప్ప సాగారు: మేడం మీరు ప్రస్తుతం రష్యాలో ఉన్నారు, అమెరికాలో కాదు అంటూ...

మనిషి తన దేశంలో తన ఇష్టం వచ్చినట్లు జీవించగలడు. కానీ అతను విదేశానికి వెళితే అక్కడ ఆ దేశ వ్యవస్థను అనుసరించాల్సి ఉంటుంది. అక్కడి వ్యవస్థను ఉల్లంఘిస్తే అతను నేరస్తుడిగా పరిగణించబడతాడు. సృష్టికర్త సృష్టించిన విశాలమైన ప్రపంచం కూడా అలాంటిదే. మనిషి తాను సృష్టించని ప్రపంచంలో ఒక కీలుబొమ్మ లాంటి వాడు. ఇది పూర్తిగా దైవం సృష్టించిన ప్రపంచం కనుక మనిషి ఇక్కడ తన దేశంలో కాదు దేవుని దేశంలో ఉన్నాడు.

అటువంటి పరిస్థితిలో ఒక వ్యక్తి విజయం సాధించడానికి ఏకైక మార్గం దేవుని ప్రణాళికను తెలుసుకోవడం, ఆయా ప్రణాళికల ప్రకారం ఆ ప్రపంచంలో ఉండటమే. ఒకవేళ అతను దైవ ప్రణాళికలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే, తిరుగుబాటుదారునిగా ప్రకటించబడతాడు.

దైవానిచే కఠినంగా శిక్షించబడతాడు. అంతేగాక శాశ్వతమైన దైవానుగ్రహాలను కూడా కోల్పోతాడు.

ఈ ప్రపంచంలో భగవంతుని చిత్తానుసారం జీవించే మార్గం ఏమిటంటే, దేవుడు తన ప్రవక్తలను ప్రభవింప చేసింది ఈ ప్రశ్నకు సమాధానం గానే. ప్రవక్తలు మనిషికి అర్థమయ్యే భాషలో దైవం మనిషి నుండి ఏమి కోరుకుంటున్నాడో, అతిక్లుప్తంగా వివరించారు. మనిషి అనుసరించాల్సిన ఆ దైవ ప్రణాళిక ఏదో కూడా చక్కగా తర్ఫీదు నిచ్చారు.

దివ్య ఖురాన్ ఆ మార్గదర్శకత్వం యొక్క ప్రణాళికాబద్ధమైన సారాంశమే. ఎవరైతే తనను తాను దైవ విధేయులైన దాసులలో లెక్కించుకోవాలని అనుకుంటాడో, శాశ్వతమైన దైవానుగ్రహాలకు అర్హుడు కావాలనుకుంటాడో, అతను తప్పనిసరిగా దివ్య ఖురాన్ ను అధ్యయనం చేయాలి. దాన్ని తన జీవితానికి మార్గదర్శకంగా మలచుకోవాలి.

ఎవరైతే ఈ విధంగా చెయ్యరో వారు తీవ్రమైన పర్యవసానాన్ని చవిచూడాల్సి ఉంటుంది. రష్యాలో అమెరికన్లు ,అమెరికాలో రష్యన్లు అనుభవించే విధంగా.

## 3. మృత్యువుకు కూత వేటు దూరంలో

ఫిబ్రవరి 23 1983 ఉదయం, ‘‘అర్రిసాల’’కు అతి విషాద కరమైన వార్తను అందించింది. ఆ రోజు అర్రిసాల లేఖరి హాఫీజ్ అంజద్ అలీ షాజహాన్ పూరి కన్నుమూశారు. మరణించే నాటికి ఆయన వయసు దాదాపు 70 సంవత్సరాలు. హాఫిజ్ అంజద్ అలీ సాహెబ్ అర్రిసాల

లేఖనా ప్రక్రియను ఎంత ఆసక్తితో అంకితభావంతో చేపట్టే వారంటే అర్రిసాలకు అంజద్ అలీ సాహెబ్ కీ అవినాభావ సంబంధం ఏర్పడింది. ఆయన ఢిల్లీలో ఉన్నత స్థాయి లేఖరి. అర్రిసాలా పేజీలలో ఆయన భద్రపరిచిన కాలిగ్రఫీ నమూనాలు చిరస్మరణీయంగా మిగిలిపోతాయి. కానీ రచయిత కళ మాత్రం రచయితతో పాటు శాశ్వతంగా మూగబోయింది.

అర్రిసాలలోని ప్రతి ప్రచురణ పై మొట్టమొదట ఆయనే దృష్టి సారించేవారంటే అతిశయోక్తి కాదేమో. ఎందుకంటే ఆయన "అర్రిసాల" ను రాయడమే కాదు దాని పాఠకుడు కూడాను. "అర్రిసాల" లో వ్యాసాలు రాసేందుకు ఇవ్వబడితే మొట్టమొదట ఆయన దాన్ని అధ్యయనం చేసి, ఆ తర్వాత మరీ రాయడం మొదలెట్టే వారు ఆ విధంగా ఆయన లేఖరి మాత్రమే కాదు, పాఠకుడు కూడాను.

ఫిబ్రవరి 23వ తేదీ మధ్యాహ్నం ఆయన మరణ వార్త అందిన తరువాత, నేను ఆయన ఇంటికి చేరుకున్నాను. మృతదేహం ఓ మంచంపై పరుండబెట్టి ఉంది. నేను నిర్గాంత పోయి చాలాసేపు దాన్ని అలాగే చూస్తుండి పోయాను. ఎంత అమాయకమైన ముఖారవిందం, ఒక్కసారిగా మౌన రూపం దాల్చింది. అమాయకమైన ఆ కళ్ళు శాశ్వితంగా కాంతిహీన మయ్యాయి. నిత్యం కలాన్ని పట్టుకునే ఆ చేతులు ఇప్పుడు చచ్చుబడిపోయాయి.

ఫిబ్రవరి 23 జుహర్ నమాజ్ తర్వాత అంత్యక్రియలు జరిగాయి. ప్రజలు హాఫిజ్ అంజద్ అలీ మృతదేహాన్ని స్మశాన వాటిక వైపు మోసుకెళ్లారు. ఆ సమయాన నా మనసులో ఆయన జీవిత చిత్రం

మొత్తం కదలాడుతూ ఉంది. అందులో మనిషి తన ప్రస్థానం నుండి గమ్యం వైపుకు వెళుతున్న ఆయన అంతిమయాత్ర కళ్ళ ముందు కదలాడుతూ కనిపించింది. మనిషి కథ ఎంత విచిత్రంగా మొదలవుతుంది మరెంత విచిత్రం గా ముగుస్తుంది.

ఫిబ్రవరి 23 కి ముందు అంజద్ అలీ ప్రతిరోజు నాతో పాటే ఉండేవారు. ఫిబ్రవరి 23న ఆకస్మికంగా కన్నుమూశారు. ఆ విషయమై నేను ఆలోచించినప్పుడు మన నేటి ప్రపంచానికి భవిష్యత్తు ప్రపంచానికి మధ్య ఉన్న దూరం ఎంత స్వల్పమైనదని ఆలోచిస్తూ ఉండిపోయాను. మనిషి ఒక అడుగు ఈ లోకంలో ఉంటే మరో మెట్టు ఆ లోకంలో ఉన్నట్లు అనిపించ సాగింది.

## 4. జీవిత ముగింపు

మాస్తి వెంకటేశ అయ్యంగారు (94 సంవత్సరాలు) కన్నడ భాషలో ప్రసిద్ధ రచయిత. తన విద్యా భ్యాసాలు పూర్తయిన తర్వాత మైసూర్ సివిల్ సర్వీస్ లో చేరాడు. ఆయన అందించిన ఉన్నత సేవకులకు గానూ మైసూరు రాష్ట్ర మంత్రి గా ఉండాల్సింది కానీ అతనికి అన్యాయం జరిగింది. అందుకే మనసు మార్చుకొని సమయానికి ముందే రిటైర్మెంట్ తీసుకున్నాడు.

ఉద్యోగానికి స్వస్తి పలికి, కథలు నవలలు రాయుడం మొదలెట్టాడు. ఆ రంగంలో అసాధారణ కీర్తిని గడించాడు. నేడు ఆయన దాదాపు 150 పుస్తకాల రచయిత. ఆయన రాసిన చిక్క వీర రాజేంద్ర పుస్తకానికి భారత ప్రభుత్వం జ్ఞానపీఠం అవార్డును, అలాగే లక్షన్నర రూపాయల బహుమానాన్ని ప్రకటించింది.

ఆయన మిస్టర్ వి. శ్రీధర్ ని కలిసి అతనితో ఒక ఇంటర్వ్యూ చేశారు. (టైమ్స్ ఆఫ్ ఇండియా, ఆగస్టు 12 1984) మిస్టర్ మాస్తీ తన పుస్తకాలన్నిటినీ సాహిత్య కళాఖండాలుగా పరిగణించినప్పటికీ, ప్రభుత్వం ఇచ్చే అధిక పారితోషకంతో ఆయన సంతృప్తి చెంద లేకపోయారు. పైగా ఇలా అన్నారు:

I am too old to be happy

అంటే 94 ఏళ్ల వయసులో అడుగుపెట్టి నేను ఎంత వృద్ధాప్యానికి చేరుకున్నానంటే ఇప్పుడు ఏ సంతోషమూ నాకు సంతోషంగా తోచదు. మిస్టర్ మాస్తీ మొదటి కథ 1912లో ప్రచురించబడింది. ఈ కోణంలో అతని సాహిత్య విజయాలు గుర్తింపు పొందేందుకు 70 ఏళ్ల సుదీర్ఘమైన నిరీక్షణ చేయాల్సి వచ్చింది. అంత కాలం తర్వాత ఆయనకు పేరు ప్రతిష్టలు,బహుమతులు లభించినప్పుడు, వృద్ధాప్యం ఆయన ముఖంపై ముడతల దండను ధరించే సమయం ఆసన్నమైంది.

మిస్టర్ మాస్తి కథ ఈ ప్రపంచంలోని ప్రతి వ్యక్తి గాథ. ఈ ప్రపంచంలో ప్రతి మనిషి తన ప్రయత్నాల ప్రస్థానాన్ని ప్రారంభిస్తాడు. తన శక్తినంతా ధారబోస్తాడు. చివరికి 70 సంవత్సరాల సుదీర్ఘమైన వ్యవధి తర్వాత అతను ప్రపంచంలో పేరు ప్రతిష్టలు తన కష్టాల ప్రతిఫలాన్ని పొందగలుగుతాడు. కానీ అప్పటికే అతను వృద్ధుడైపోతాడు. అంతేకాకుండా మృత్యువు ఏ తెల్లవారి జామునో, సంధ్యాకాలమో ముంచుకొస్తుంది. తన జీవితకాల సంపాదనను విడిచిపెట్టి అతనేమీ కూడబెట్టని ప్రపంచానికి వెళ్లేలా చేస్తుంది.

# 5. ఎక్కడి నుండి ఎక్కడి వరకు

అక్టోబర్ 31 1984 న ఉదయం 9:15 గంటల సమయమది. న్యూఢిల్లీలోని భారత ప్రధాని అధికారిక నివాసంలో, సాధారణ పోలీసులు, సిబ్బంది కార్యకలాపాలు గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. ముందస్తు నియామకం ప్రకారం పెట్రో స్టానోఫ్ తన పార్టీతో ఓ గొప్ప విశాలమైన లానులో ఉన్నారు. అతను ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ (1917- 1982) పై సినిమా తీస్తున్నాడు. సమయానికి ప్రధాని తన గది నుంచి బయటకు వచ్చారు. ఆమె లాన్ లోకి ప్రవేశించ బోతున్న క్షణం లో తుపాకీ మోతలు వినిపించాయి. శ్రీమతి ఇందిరా గాంధీ పై అకస్మాత్తుగా ఇద్దరు సాయుధులైన భద్రతా సిబ్బంది దాడి చేశారు. ఒకరు పిస్టల్ తో పేల్చగా, మరొకరు స్టన్గన్ నుంచి ఏకం గా 20 బుల్లెట్లను పేల్చాడు. రక్తంలో మునిగిపోయిన ఇందిరా గాంధీ కనీసం చివరి పలుకులు చెప్పలేకపోయారు. ఆమెను "స్పృహ కోల్పోయిన" అత్యవసర పరిస్థితిలో ఆసుపత్రికి తరలించారు. చివరకు ఆమె చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ విషయంలో వార్తాపత్రికలలో ప్రచురితమైన నివేదికలలో మిస్టర్ పెట్రో స్టానోఫ్ ఉటంకించిన విషయం గుణపాఠం గ్రహించదగ్గది.

Peter Ustinov, world renowned actor, director, and writer, was sitting in the lawn at Mrs. Indira Gandhi's residence waiting to interview her( I wanted to ask her how as a single child she came to terms with her loneliness when he heard the "sound of death"

ప్రపంచ ప్రఖ్యాత నటుడు, దర్శకుడు, రచయిత అయిన మిస్టర్ స్టానోఫ్ ఇందిరా గాంధీ నివాసంలోని లాన్ పై కూర్చుని ఉన్నాడు. ఆమెను ఇంటర్వ్యూ చేసేందుకు వేచి వున్నాడు. తన తల్లిదండ్రులకు ఏకైక సంతానమైన ఆమె తన ఒంటరితనాన్ని ఎలా అనుభవించిందో అడగాలనుకున్నాడు, సరిగ్గా అదే సమయాన స్టైనోఫ్, 'మృత్యుకేక'ను విన్నాడు.( హిందుస్థాన్ టైమ్స్, నవంబర్ 1 1984)

నేను ఈ రిపోర్టు చదివినప్పుడు వెంటనే నాకు అనిపించింది. పదాల కొద్దిపాటి మార్పుతో, ఆ క్లిష్ట సమయంలో శ్రీమతి ఇందిరాగాంధీని అడగగలిగే అతి ముఖ్యమైన ప్రశ్న ఇదేనేమో బహుశా. పదాల కొద్దిపాటి మార్పు తర్వాత ఈ ప్రశ్న ఇలా ఉండాల్సింది. "మీరు 700 మిలియన్ల జనాభా గల ఈ దేశానికి ప్రియమైన ప్రధాని. మరుక్షణంలో పూర్తిగా ఒంటరిగా నిస్సహాయ ప్రపంచంలో అడుగిడినప్పుడు మీ పరిస్థితి ఎలా ఉండనుంది".

పోగొట్టుకోవడం తప్ప పొందలేని ఆ ముగింపు ఎంత అరుదైనది ఎంత విచిత్రమైనది.

# 6. ఈ ప్రపంచం మూగ కళా ఖండాల మ్యూజియం కాదు

అన్ని ప్రయాణాలలో రైలు ప్రయాణం అత్యంత అనుభవ పూర్వకమైనది. హై స్పీడ్ ఎక్స్ప్రెస్ మానవ సమూహాన్ని మోసుకుంటూ అతివేగంగా పరుగెడుతుంది. రైలు బండికి ఇరువైపులా ప్రకృతి దృశ్యాలు పరిపరి విధాలా మనకు సహాయపడుతున్నాయి. ఈ విధంగా రైలు

బండి ప్రపంచంలో మనిషి సాగించే జీవిత ప్రయాణానికి ఓ పెద్ద సంకేతంగా మారింది. కానీ రైలు బండి లోని ప్రయాణికులు తమ పరిసరాల్లో ఉన్న దృశ్యాలను పర్యవేక్షించక తమ వ్యక్తిగత వ్యాపకాలలో మునిగి తేలుతున్నారు. మనిషి ప్రస్తుత ప్రపంచంలో తన జీవిత ఘడియలను ఇలాగే కొనసాగిస్తున్నాడు. చుట్టూ మనకు దర్శనం ఇచ్చే దేవుని సూచనలపై ఆలోచన చేసే భాగ్యం బహు కొద్ది మందికి మాత్రమే లభిస్తుంది.

సూర్యుడు ప్రకాశమానంగా, తన చండ ప్రచండమైన కిరణాలతో, మనిషికి ఏదో సందేశం ఇవ్వదలుచుకున్నట్లు వెలుగుతాడు. కానీ ఏమీ చెప్పక ముందే అస్తమిస్తాడు. చెట్లు తమ పచ్చని కొమ్మలను పురివిప్పుతాయి. నదీ తన అలల ద్వారా గర్జిస్తుంది. ఇవన్నీ ఏదో చెప్పబోతున్నాయి. కానీ ఆ మాటలు తన చెవిలో పడనట్లుగానే మనిషి వాటిని దాటి వెళతాడు. ఆకాశం లోని ఔన్నత్యం భూమి యొక్క అందం అన్నీ ఒక గొప్ప ''సమావేశం''లో భాగస్వాములైనట్లు కనిపిస్తున్నాయి. కానీ వాటిలోని ప్రతిదీ నిశ్శబ్దంగా ఉంది. అవి మనిషితో మాట్లాడలేవు.

ఈ ప్రపంచం మూగ కళాఖండాల మ్యూజియం కాదు. వాస్తవం ఏమంటే వాటిలోని ప్రతి ఒక్కరి వద్ద ఒక సందేశం ఉంది. దాన్ని అవి నిత్యభాషలో ప్రసారం చేస్తున్నాయి. అయితే మనిషి ఇతర శబ్దాలలో ఎంతగా నిమగ్నమై ఉన్నాడంటే విశ్వంలో జరిగే ఈ మౌన భాషణను వినలేకపోతున్నాడు. ఓ ప్రయాణం మధ్యలో మేము ఒక స్టేషన్లో నమాజ్ చేసుకునేందుకు దిగాము. స్టేషన్ వ్యక్తులతో ''పశ్చిమ దిశ'' ఎటు అని అడిగాను. ఈ సాధారణ ప్రశ్నకు ఎవరి వద్దా జవాబు లేదు. అప్పుడు

నేననుకున్నాను. సూర్యుడు రోజూ దేదీప్యమానంగా ఉదయిస్తున్నాడు, అస్తమిస్తున్నాడు కానీ ప్రజలు తమ తమ వ్యాపకాలలో ఎంత నిమగ్నమై ఉన్నారంటే వారికి తూర్పు పడమరల దిశలు కూడా తెలియడం లేదు. మరి అటువంటప్పుడు సూర్యుడు అతని విశ్వ సహచరులు తమ నిశ్శబ్ద భాషలో ప్రసారం చేసే సున్నితమైన సందేశాన్ని వారు ఎలా గ్రహించగలరు.

మా రైలు బండి ఒక స్టేషన్ పై ఆగింది. నేను దిగి ప్లాట్ ఫామ్ పై నిలబడ్డాను. సూర్యుడు అప్పుడప్పుడే అస్తమిస్తున్నాడు. పచ్చని చెట్లు, వాటి వెనుక దాగి ఉన్న ఎర్రటి సూర్యకాంతి, వాటిపై అలుముకున్న మబ్బులు, అద్భుతమైన విశ్వ సౌందర్యాన్ని తలపిస్తున్నాయి. వాటిలోని ఈ సౌందర్యం దాని ఔన్నత్యం వల్ల ఏర్పడింది. అప్పుడు నేను ఆలోచించాను. మనిషి మాత్రం ఈ అత్యున్నతమైన స్థాయికి ఎదగడానికి సిద్ధపడటం లేదు. చెట్లు ఎదిగే స్థాయికి మనిషి ఎదగ లేకపోతున్నాడు మబ్బులు కమ్ముకున్న చోట, వెలుతురు వ్యాపించిన చోట మనిషి నివసించలేకపోతున్నాడు. దానికి భిన్నంగా అతను ఐహిక ప్రయోజనాలలో ఊపిరి పీల్చుకుంటున్నాడు.. కృత్రిమ స్నేహం, కృత్రిమ శత్రుత్వంలో జీవిస్తున్నాడు. ప్రకృతితో మమేకం కాకుండా తన స్వీయ చట్రంలో బందీగా మారుతున్నాడు. స్వర్గపు గాలులు వీచే సుందరమైన ప్రపంచం అతని కోసం నిరీక్షిస్తుంటే, అతను నరక కూపంలో మునిగి తేలియాడుతున్నాడు. మానవ ప్రపంచం విచ్ఛిన్నం కావడానికి ప్రధాన కారణం ఇదే. మనిషి అత్యున్నత స్థాయిలో జీవించినట్లయితే అతని జీవితంలో ప్రకృతి సహజ సౌందర్యాలే తలపిస్తాయనడంలో అతిశయోక్తి ఏముంది.... (16 మార్చి 1979)

# 7. అతి సున్నితమైన విషయం

ఓ ముస్లిం యువకుడు ఆధునిక విద్యనభ్యసించాడు. ఆ తరువాత అతను ప్రవాసంలో ఉద్యోగం చేసేందుకు బయలుదేరాడు. అతన్ని సాగనంపేందుకు తల్లిదండ్రులు విమానాశ్రయానికి వచ్చారు. బయలుదేరే సమయంలో ప్రాచ్య దేశానికి చెందిన ఆ నవ యువకుడి తండ్రి అతన్ని హితవు గరుపుతూ ఇలా అన్నాడు: చూడు నాయనా! విమానం లోపల కూర్చున్నప్పుడు, నీ చుట్టూ ఆయతుల్ కుర్సీ, దరూద్ షరీఫ్ ల వలయాన్ని ఏర్పరచుకో.

అది విని ఓ వ్యక్తి, ఎందుకు నువ్వు నీ కొడుకుని ఇలాంటి సలహా ఇస్తున్నావు అని అడిగాడు. దానికి ఆ పెద్దాయన, అది గాలిలో ఎగిరే వాహనం, దారిలో జరగరానిది ఏదైనా జరిగితే, అని తన ఆందోళనను వెలిబుచ్చాడు.

మనం ఉన్న ఈ భూమి విమానం కంటే ప్రమాదకరమైన స్వారీ అని బహుశా మీకు తెలియదేమో, మీరు, నేను నిలబడి ఉన్న ఈ భూమి విమానం కన్నా సున్నితమైన సవారి. ఈ భూమి ఒక స్థిరమైన దానిపై లేదు, అది ఒక అనంతమైన అంతరిక్షంలో వేలాడుతుంది. విమానం కన్నా అత్యంత వాయువేగంతో తన చుట్టూ తిరుగుతుంది. ఒక వైపు సెకండుకు 20 మైళ్ళ వేగంతో తన అక్షం మీద తిరుగుతూ, మరోవైపు దాని కక్షపై 15 సెకండ్లకు ఒక మైలు వేగంతో పరుగెడుతుంది.

ఈ విధమైన మాటలు చెప్పిన తర్వాత సదరు వ్యక్తి ఇలా అన్నాడు: ఈ భూలోక ప్రయాణం గురించి మీకు నిజంగా అవగాహన ఉండి

ఉంటే మీరు ఆయతల్ కుర్సీ ని అనునిత్యం చదువుతూనే ఉంటారు. మీలో అసంకల్పితమైన వణుకు పుడుతుంది. విమాన ప్రయాణం కంటే ఈ భూ ప్రయాణం మీకు మరింత ఆందోళనకి గురిచేస్తుంది.

ప్రజలు మానవ సంఘటనలచే ప్రభావితం అవుతారు. దైవిక సంఘటనల ద్వారా ఎలా ప్రభావితం అవ్వాలో వారికి తెలియదు. ఎవరైనా తమ కాళ్లు చేతులతో తల క్రిందులుగా వేలాడుతూ విన్యాసం చేస్తే, అసంఖ్యాకమైన ప్రజలు ఈ అద్భుతాన్ని ని చూసేందుకు గుమి గూడుతారు. ప్రజలకు తాము కూడా ఒక అద్భుతమైన సంఘటనకు ఉపమానమే అనే విషయం తెలియని పరిస్థితి. ఎందుకంటే మనలోని ప్రతి వ్యక్తి ఈ భూ ఉపరితలం పై వేలాడుతున్న పరిస్థితిలో ఉన్నాడు. భూమి గుండ్రంగా ఉంది. పైన చెప్పిన స్టంట్ మాన్ లాగా ఒక వ్యక్తి దానిపై వేలాడదీసిన స్థితిలో ఉన్నాడు. భారతదేశ ప్రజలకు అమెరికా ప్రజలు భూమి ఉపరితలం పై కాళ్లుండి వారి తలలు భూమి కింద వేలాడుతున్నట్లు, అలాగే అమెరికన్లల కొరకు భారతదేశ ప్రజలు తలక్రిందులుగా భూమిపై నడుస్తూ ఉన్న స్థితిలో ఉంటారు.

## 8. దైవానికి భయపడండి

ఒక మనిషి మరో మనిషిని నేడు హింసించని ఊరంటూ లేదు. ఒక మనిషి సాటి మనిషిని క్రూరత్వానికి గురి చేయని చోటంటూ లేదు. కానీ ప్రజలు హింసించేది ఎవరినంటే, వారి దృష్టిలో ఎవరైతే బలహీనుడో, ఎవరికైతే దాదాగిరీ చెయ్యడం తెలీదో, ఎవరి వెనుకైతే స్నేహితుల సైన్యం, బలగం ఉండదో, ఎవరైతే పోలీసులకు కోర్టులకు దూరంగా ఉండాలనుకుంటాడో వారినే తమ అస్త్రంగా చేసుకుంటారు. ప్రజలు

బలహీనుల కోసం నిస్సహాయుల కోసం ధీరులైపోతారు. బలవంతునిగా కనిపించే వ్యక్తికి ధీటుగా పోటీ చేసే దమ్ము ఎవరికీ ఉండదు.

దీన్ని అన్యాయానికి ఆలవాలం కాక మరేమంటారు. నిజానికి వారికి తరచి చూసే దృష్టి ఉంటే, అన్నిటికన్నా ఎక్కువగా బలహీనులను చూసి భయపడతారు. ఎందుకంటే ఒక నిస్సహాయ వ్యక్తికి నేరుగా దైవమే అండగా ఉంటాడు కాబట్టి.

ఈ ప్రపంచంలో జరుగుతున్నదంతా ప్రలోభాల ప్రణాళికల ప్రకారం జరుగుతుంది. దైవ ప్రామాణికతల ప్రాతిపదికన, వారిలో ఎవరు దేవుని పట్ల అత్యంత భక్తి పరాయణతలు గల వాడో, ఎవరు దైవభీతి పరుడు కాడో, తెలుసుకోగలగాలనీ ఇదంతా జరుగుతుంది. అయితే దీన్ని పరిశీలించేందుకు ప్రామాణికత ఏమిటంటే, తమ బుద్ధి బలగాల ద్వారా ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేటటువంటి వ్యక్తులలో దీన్ని మనం గుర్తించలేం, ఎవరి ఆధిపత్యం ధోరణి వల్ల ప్రజలు వారిని తాకేందుకు సైతం సాహసించరో వారికి వ్యతిరేకంగా ప్రజలు చెడు చేయకపోయినా, అది వారి ఆధిపత్య శక్తికి భయపడే తప్ప వారి దైవభీతి కారణం గా ఎంత మాత్రం కాదు.

కానీ ఒక వ్యక్తి వద్ద ఈ విషయాలన్నిటిలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేటటువంటి విషయం లేకపోయినప్పటికీ, అతను హింసించకుండా ఉంటే దానికి కారణం ఖచ్చితంగా నైతిక విలువలే అయి ఉంటాయి తప్ప భౌతిక కారణం ఎంతమాత్రం కాదు. దైవం కొందరిని ప్రజల్లో శక్తిహీనులుగా అధములుగా ఉంచి వారి పట్ల ప్రజలు ఎలా ప్రవర్తిస్తారో అని పరీక్షిస్తాడు. ఎవరైతే బలహీనమైన వ్యక్తి

పట్ల అన్యాయం చేసేందుకు భయపడతాడో అతను దైవానికి భయపడినట్లే. అతని శాశ్వత నివాసం స్వర్గమవుతుంది. ఎవరైతే బలహీనుడికి అన్యాయం చేసే విషయమై భయపడడో అతను దైవానికి భయపడనట్లే, అలాంటి వ్యక్తి సలసల కాగే అగ్నిజ్వాలల్లో విసిరి వేయబడతాడు.

ప్రతి మనిషి దైవానికి అతీతంగా అధ్వాన్నమైన జీవితాన్ని గడిపిన తర్వాత మరణిస్తాడు. మృత్యు తరువాత మరింత దుర్భరమైన జీవితం వైపు నెట్టబడవేసేందుకే.

# 9. విశ్వ సాక్ష్యం

నేను ఒకసారి లక్నోలో మామిడి తోటలున్న ప్రాంతానికి వెళ్లాను. అక్కడ చెట్లపై కాసి ఉన్న కాయలన్నీ నల్లగా మారిపోయాయి. అవి అలా ఎందుకయ్యాయని అడిగితే, పొగ కమ్ముకున్న కారణంగా మసిబారాయని తెలిసింది. ఆ తోటల దగ్గర ఇటుక బట్టీలు ఉండేవి, ఆ చిమ్నీల నుండీ ఎప్పుడూ పొగలు కక్కుతుండేవి, ఆ కారణంగానే పండ్లన్నీ దెబ్బతిని నల్లగా మారిపోయాయి. వాటి ఎదుగుదల కూడా ఆగిపోయింది. అవి మార్కెట్లో అమ్ముడుపోయే రకంగా లేవు.

ఈ ప్రపంచంలోని అన్ని విషయాల పరిస్థితీ ఇదే. ఈ విశ్వాన్ని సృష్టికర్త ఎంతో గొప్ప జ్ఞానంతో సృష్టించాడు. ఇక్కడి ప్రతిదీ చాలా సున్నితమైనది, సూక్ష్మమైనది. వాస్తవమేమంటే ఈ విశ్వం ఓ విలువైన కర్మాగారం. తన స్వభావానికి, సృజనాత్మక ప్రణాళికకు వ్యతిరేకమైన ఎటువంటి వస్తువును అది అంగీకరించదు. కానీ విశ్వంలోని పచ్చని

వాతావరణం, విలువైన భాగాలపై మనిషి అనునిత్యం అల్లకల్లోలానికి పాల్పడుతూనే ఉన్నాడు. సత్యం పేరిట సత్యానికి తిలోదకాలిస్తూనే ఉన్నాడు. అయినప్పటికీ ఎంతో సమభావంతో నడిచే ఈ విశ్వం మౌనంగా దీన్నంతటా చూస్తుంది. భూమిపై జరిగే ప్రతి విషయాన్ని చూసి ఊరుకుంటుంది. కానీ దాని గురించి ఎటువంటి ప్రకటన చేయదు కారణమేమంటే దేవుడు ఒక నిర్ణీత కాలానికై దాన్ని నిగ్రహించి ఉంచాడు. ఈ కాలం ముగిసినప్పుడు అకస్మాత్తుగా అది మాట్లాడ నారంభిస్తుంది. ఆ సమయంలో తను చూసిందంతా చెబుతుంది. కానీ నేడు మాత్రం చెప్పదు.

మనిషి తన రాజనీతిని నడిపిస్తూ దాన్ని దేవుని రాజకీయమని పేరు పెడతాడు. అతను సంపూర్ణ సంస్కరణల ధ్వజమెత్తుతాడు. తీరా పరీక్షించబడినప్పుడు కనీసం పాక్షిక సంస్కరణలకు కూడా సిద్ధంగా లేడని తేలిపోతుంది. తన పొరుగు వారిని హింసిస్తాడు. సుదూర హింసకు వ్యతిరేకంగా ప్రతిఘటనా ధ్వజమెత్తుతాడు. తన స్వంత అహాన్ని సంతృప్తి పరుచుకుంటాడు. ఇతరుల అహంకారాన్ని పక్షపాతాన్ని ప్రకటించేందుకు వేదికలను అలంకరిస్తాడు. తన స్వార్థం, దోపిడీకి పాల్పడుతూ న్యాయం, సమానవత్వాల పేరిట ప్రసంగాలు దంచుతాడు. పగలు, ప్రతీకారాలు విద్వేషాలతో రగులుతుంటాడు. నోటితో మాత్రం సత్యం కోసమే ఇదంతా చేస్తున్నానని భాషణం పలుకుతాడు. తన దుర్మార్గం, దౌర్జన్యాలను వివరించేందుకు సైతం అత్యంత మనోహరమైన పదాలను ఉపయోగిస్తాడు. ఇవన్నీ ఈ మానవ లోకంలో జరుగుతూనే ఉన్నాయి. అయినప్పటికీ ఈ విశ్వం తన సచ్ఛీలత, సౌశీల్యానికి నిదర్శనమైనప్పటికీ

మౌనంగానే ఉంటుంది. అసత్యాన్ని అసత్యంగా ప్రకటించేందుకు ముందుకు రాదు.

ఈ విశ్వంలో ఎందుకీ వైరుధ్యం? మాటలు రాని మూగ విశ్వమా ఇది? పక్షుల కిలకిల రావాలతో వీనుల విందు చేసేటటువంటి ఈ విశ్వం వద్ద సత్యాన్ని ప్రకటించే భాష లేదా? దివ్య ఖురాన్ ఈ ప్రశ్నకు ఇలా సమాధానం ఇస్తుంది. ఈ విశ్వంలోని మౌనం వెనుక ఉన్న పరమార్థం ఏమిటంటే, దైవం దాన్ని ప్రళయం వరకు నిశ్శబ్దంగానే ఉండేందుకు ఆజ్ఞాపించాడు. ప్రళయ దినాన బాకా ఊద గానే నోళ్ళన్నిటికీ పడి ఉన్న సీళ్ళు తొలగిపోతాయి. అప్పుడు విశ్వమంతా ఓ గొప్ప టేప్ రికార్డర్ అవుతుంది. ఆ తర్వాత దేవుని సాక్షిగా, న్యాయం సత్యాల ప్రకారం చెప్పవలసిన ప్రతిదాన్ని అది చెప్పేస్తుంది. నిశీధి చీకట్లను చీల్చుకుంటూ వెలుగులను విరజిమ్మే సూర్యుడున్న విశ్వం వద్ద , తెరచాటున దాగి ఉన్న మానవుల కర్మలను కూడా వెలుగులోకి తీసుకు రాగల సామర్థ్యం దానికి ఉందని ప్రజలు అప్పుడు తెలుసుకుంటారు

# 10. కడు శోచనీయమైన స్థితి

మీరు ఒక వ్యక్తికి ఒక డాలర్ ఇచ్చి, అతనితో మరింత ముందుకు వెళితే, ఓ కోటి రూపాయల నాణ్యాలు పడి ఉన్నాయని, వేగంగా వెళితే ఆ మొత్తాన్ని పొందవచ్చని చెప్పారనుకోండి. అతనేం చేస్తాడు? ఆ డాలర్ ని అక్కడ పెట్టి, కోటి రూపాయల వైపు పరిగు లంకిస్తాడు.

ఐహిక పారలౌకిక ప్రపంచాల పరిస్థితి ఇంచుమించు ఇంతే.

వర్ధమాన ప్రపంచం పరలోకానికి పరిచయం చేసే సాధనం మాత్రమే. ఇక్కడ మనిషి, దైవం అతనికోసం పరలోకంలో సంపూర్ణంగా సమకూర్చినటువంటి దైవానుగ్రహాలు, సుఖ సౌఖ్యాలను పొందుతాడు. ఇదంతా ఎందుకంటే మనిషి సాపేక్షికతను చూసి సంపూర్ణాన్ని గ్రహించాలనే ఉద్దేశంతోనే. అలాగే ఒక్క నీటి బొట్టు ను చూసి అనంతమైన సముద్రాన్ని అంచనా వేయాలనే...

మనిషికి ఈ ప్రపంచం పట్ల సరైన అవగాహన ఏర్పడితే, అతని కోసం ఈ ప్రపంచం ఆ డాలర్ లాంటిదే. మనిషి చిన్న ఆనందాన్ని వదిలి పెద్ద ఆనందం వైపు పరుగులు తీస్తాడు. ఈ లోకాన్ని మరిచి పరలోకం వైపు దూసుకుపోతాడు. దీనికి విరుద్ధంగా ప్రాపంచిక వాస్తవికతను అర్థం చేసుకోని వ్యక్తి ప్రపంచాన్నే సర్వస్వంగా భావించి, పరలోకాన్ని మైమరిచి, ప్రాపంచిక ప్రలోభాలలో పూర్తిగా మునిగిపోతాడు.

సూర్యుడు ఉన్నది ప్రకాశమానమైన వెలుగులతో విరజిమ్మే పరలోక జీవితాన్ని మనిషికి పరిచయం చేసేందుకే. కానీ మనిషి సూర్యుడిని చూడగానే దాన్నే తన దైవంగా చేసుకుంటాడు. చెట్లు,వాటికి కాసే పువ్వుల శోభ ఏమిటంటే అవి మానవునికి పరలోక సౌందర్యాన్ని గుర్తు చేస్తాయి. కానీ మనిషి ఆ పువ్వులు చెట్లు, పువ్వుల సింగారాన్నే సర్వంగా భావించి వాటిలోనే తన శాశ్వత స్వర్గాన్ని సృష్టించుకోవడం మొదలెడతాడు. ఈ ఐహిక సుఖ సౌఖ్యాలు మనిషిలో అనంతమైన పరలోకాన్ని పొందే జిజ్ఞాసనను ఏర్పరుస్తాయి. కానీ మనిషి ఐహిక ఆనంద డోలికల్లో ఎంతగా తేలియాడుతాడంటే తన శాశ్వతమైన జీవితాన్ని మరచిపోతాడు.

మనిషి తనని ముగ్దుణ్ణి చేసే ఈ ప్రాపంచిక వైభోగాలలో మునిగిపోతే అతను తన పరలోకాన్ని కోల్పోయినట్లే. అలాంటి వ్యక్తి పరలోకంలో అడుగుపెట్టినప్పుడు అక్కడ శాశ్వతమైన అనుగ్రహాలను చూసినప్పుడు, అతని హృదయం నిరాశ నిస్పృహాల సజీవ సమాధిగా మారినట్లనిపిస్తుంది. అప్పుడతను అయ్యో! నేను ఎంత అజ్ఞానినీ. ప్రాపంచిక మాయాజాలపు జీవితాన్ని అనుభవిస్తూ, శాశ్వతమైన సౌఖ్యాలను పోగొట్టుకున్నానే! తాత్కాలిక ఆనందాల వెనుక పరిగెత్తి, నిజమైన ఆనందాన్ని కోల్పోయానే! అబద్ధపు స్వేచ్ఛా స్వాతంత్ర్యాల భ్రమలో పడి నిజమైన స్వేచ్ఛను కోల్పోయానే అని నెత్తి నోరు బాదుకుంటాడు.

# 11. అందరూ నిష్క్రమించారు

ఇంగ్లాండ్లో ఓ 100 సంవత్సరాల క్రితం ఫేబియన్ సోషలిజం (Fabian socialism) ఏర్పడింది. బెర్నార్డ్ షా, సహా అనేక ఇతర మేధావులు ఆ ఉద్యమంతో చేతులు కలిపారు. ఫేబియన్ అనే పదం రోమన్ జనరల్ (Fabius Maximum) పేరు నుండి ఉద్భవించింది. వీరందరూ పేదరికం, అజ్ఞాన నిర్మూలన పై ఉద్ఘాటించారు. ఎలాంటి సంకోచం లేకుండా సోషలిజాన్ని నెలకొల్పాలని ధ్వజమెత్తారు. ఈ వర్గం ఫేబియన్ సొసైటీ పేరుతో ప్రసిద్ధిగాంచింది.

ఈ సిద్ధాంతాన్ని నమ్మే వారిలో, బీట్రైస్ వెబ్ అనే మహిళ ఉండేది. ఆమె నిత్యం రాసే డైరీ, ఆమె మరణం తర్వాత ప్రచురితమై ఎంతో ప్రజాదరణ పొందింది. ఆ డైరీలోని చివరి ఎంట్రీలలో ఒకటి

ఆమె 1943 లో రాసినది. అందులో ఆ మహిళ రాసిన వాక్యాలు ఇలా ఉన్నాయి.

> Everything and everyone is disappearing —Churchill, Roosevelt, Stalin. what an amazing happening, and Well worth recording in my diary, but that also will suddenly desappear (1943).

చర్చిల్, రూజ్ వెల్ట్, స్టాలిన్ ఇలా ఒక్కొక్కరూ నిష్క్రమిస్తున్నారు. ఎంత విచిత్రమైన విషయాలివి. నా డైరీలో రికార్డు చేయదగిన విలువైన విషయాలు. కానీ అది కూడా ఆకస్మాత్తుగా ఓ రోజు అదృశ్యం అయిపోతుంది .(1943)

ఈ ప్రపంచంలో ఎలాంటి మహాత్ములు వస్తారు. ఎన్నెన్ని అద్భుతాలు చేస్తారు. అకస్మాత్తుగా ఓ రోజు ఈ లోకాన్ని వీడుతారు. ఇక్కడికి రావడం పోవడంలో వారి ప్రమేయం ఏమీ లేనట్లుగానే... ఎవరో తన ఏకపక్ష నిర్ణయం ఆధారంగా వారిని ఇక్కడికి తీసుకొచ్చి తీసుకెళ్లినట్లుగానే..

ప్రవక్తలు చూపిన మార్గదర్శకం ప్రకారం పరలోకాన్ని నమ్మడం ప్రతి మనిషి జీవిత వాస్తవమని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. పరలోకాన్ని చేర్చిన తర్వాత ప్రస్తుత ప్రపంచంలోని ప్రతిదీ అర్థవంతమైపోతుంది. పరలోకాన్ని చేర్చనిదే, ప్రస్తుత ప్రపంచంలోని ప్రతిదీ నిరర్థకమైనది.

# 12. 21వ నిమిషం

ప్రస్తుత ప్రపంచంలో మనిషి పూర్తి స్వేచ్ఛను అనుభవిస్తున్నాడు. ఇక్కడ అతను తన ఇష్టానుసారం ఏదైనా చేయొచ్చు. అతన్ని పట్టుకునే వాడు ఎవడు లేడన్నట్లు ప్రవర్తిస్తున్నాడు. ఈ పరిస్థితి మనిషిని నిర్లక్ష్యానికి గురిచేసింది. ప్రతి మనిషి నిర్భయంగా తయారయ్యాడు. తన ఇష్టానుసారం ఏదైనా చేసేందుకు వెనుకాడడం లేదు.

కానీ ఈ పరిస్థితి పూర్తిగా తాత్కాలికమైనది. మనిషికి పరిమిత కాలం మాత్రమే ఉంది. ఈ ప్రత్యేక వ్యవధిలో తాను తిరుగుబాటు ధోరణిని అవలంబించగలడు. కానీ వ్యవధి అంతమవ్వగానే అతని యజమాని అతన్ని గట్టిగా పట్టుకుంటాడు. ఆ తరువాత తన తిరస్కారపు తుది పర్యవసానాన్ని శాశ్వతంగా అనుభవిస్తాడు.

విమానాన్ని నడిపేందుకు పైలెట్లు ఉంటారు. జులై 21 1983న జరిగిన ఓ సంఘటనలో, ఒక విమానం అట్లాంటిక్ సముద్రం మీదుగా ప్రయాణిస్తుంది, విమానం టేక్ ఆఫ్ అయిన తర్వాత దాని పైలెట్లు ఇద్దరూ 20 నిమిషాల పాటు నిద్రపోయారు. ఆ తర్వాత పైలట్ క్యాబిన్లో ప్రత్యేక అలారం మోగడం ప్రారంభించినప్పుడు వారు మేల్కొన్నారు. (హిందుస్థాన్ టైమ్స్, జూలై 22 1983)

ఈ విమానం ఏదో యాదృచ్ఛికమైన కారణంగా, తన సమయానికి 12 గంటల ఆలస్యం గా బయలుదేరింది. ఈ అసాధారణమైన మార్పు వల్ల పైలట్లిద్దరూ చాలా అలసిపోయి ఉన్నారు. వారు విమానాన్ని నడుపుతున్నప్పుడు, ఇంజన్ ను నిర్దిష్ట వేగంతో సెట్ చేశారు.

అలసిపోయిన పైలట్లిద్దరూ నిద్రమత్తులోకి జారుకున్నారు. సుమారు 20 నిమిషాల పాటు నిద్రిస్తూనే ఉన్నారు. కంట్రోల్ సిస్టం అస్తవ్యస్తమై, విమానం అసాధారణ వేగంతో దూసుకుపోతుంది. ఆ తర్వాత యాంత్రిక వ్యవస్థ ప్రకారం, విమానంలోని ప్రత్యేక అలారం మోగింది. అలారం మోగడంతో మేల్కొన్న పైలెట్ వెంటనే ఇంజన్ ను అదుపులోకి తీసుకున్నాడు.

ఫారెన్ బరో (ఇంగ్లాండ్) ఎయిర్ జనరల్ లోని ఒక ఏవియేటర్ ఈ సంఘటనను వివరిస్తూ ఈ విధంగా రాశాడు.

**కొద్దిపాటి అలక్ష్యం వల్ల ఏం జరిగేదో, ఆలోచించడానికే నేను వణుకుతున్నాను.**

I shuddered to think what could have happened

ప్రస్తుత జీవితాన్ని ఓ 20 నిమిషాల జీవితం గా భావిస్తే, ఆ తరువాత 21వ నిమిషంలో కి ప్రవేశించాల్సి ఉందని అనుకుంటే, ప్రకృతి మనిషిని కేవలం 20 నిమిషాల పాటే తప్పులు చేసేందుకు అనుమతించందని చెప్పగలం. ఆ చివరి వరకు మేల్కొనకపోతే ప్రకృతి 21వ నిమిషంలో తప్పు చేసేందుకుగాను అనుమతించదు. 20వ నిమిషం తర్వాత మనిషి తనను తాను సంస్కరించుకోవాలో లేదా మరణశిక్షను విధించాలో చెయ్యాల్సి ఉంటుంది.

# 13. ఆశయాల లోకం

స్వర్గాన్ని తిరస్కరించడం అంటే తనను తాను తిరస్కరించుకోవడంతో సమానమే. స్వర్గం పై నమ్మకం లేని వ్యక్తి తనను

తాను తిరస్కరించుకుంటాడు. స్వర్గాన్ని నమ్మి దానికోసం కృషి చేయని వ్యక్తి ఉపమానం ఎలాంటిదంటే, ఒక వ్యక్తి వస్తువును కొనుగోలు చేయదలుచుకుంటాడు కానీ దాని వెలను చెల్లించేందుకు సిద్ధ పడడు.

ప్రతి మనిషి తన కలల పంట పండాలనేదే అతని మహా కల. ఎలాంటి పరిమితులకు, కష్టాలకు తావులేని, ఆనందదాయకమైన సుఖశాంతుల జీవితం గడపాలనేదే అతని అతిపెద్ద ఆశయం.

ఇదే మనిషి అతిపెద్ద కోరిక. ప్రతి మనిషి తన కలల పంటను పండించుకునేందుకు పరుగులు పెడుతున్నాడు కానీ ఏ ఒక్కడూ తన ఆశయాన్ని నెరవేర్చుకోలేకపోతున్నాడు. మనిషి తన ఆరోగ్యాన్ని ఎంతో చక్కబెట్టుకుంటాడు కానీ అతి త్వరలోనే అతను ఏదో ఒక ప్రమాదానికి గురవడమో, వృద్ధాప్య ఛాయలో ఆవరిస్తాయి. మనిషి సంపదను కూడ బెడతాడు కానీ ఆ సంపద అతన్ని మనశ్శాంతి లేకుండా చేస్తుంది. ఎన్నో వైభోగాలను సమకూర్చుకుంటాడు కానీ అతి త్వరలోనే వాటితో విసుగి పోతాడు.

ప్రతి మనిషి తనకంటూ ఒక స్వర్గాన్ని నిర్మించుకోవడంలో తలమునకలై ఉన్నాడు. తన స్వర్గాల ఆ కలలను పరిపూర్తి చేయకముందే అతనికి మృత్యువు దాపురిస్తుంది. ఆ సంపూర్ణమైన ఆశలు ఆశయాల తోనే అతను ఈ లోకం నుండి నిష్క్రమిస్తాడు.

మనిషి మృత్యువు తరువాత ఎక్కడికి వెళ్తాడు? అంటే అతను ఎక్కడైతే తన కలల సౌధాలను నిర్మించుకున్నాడో అక్కడికి... కానీ మృత్యువుకు ముందు లభించిన జీవితంలో దాని మూల్యాన్ని చెల్లించిన వ్యక్తికే ఆ స్వర్గం లభిస్తుంది. ఎవరైతే దాని మూల్యాన్ని చెల్లించుకోడో,

అక్కడ తాను అన్నింటికన్నా ఎక్కువ గా పొందాలనుకున్నా, కోల్పోయేటటువంటి దౌర్భాగ్యకరమైన ప్రమాదాన్ని కొని తెచ్చుకుంటాడు.

మన ఆశలు ఆశయాల సౌధం స్వర్గమే. ఎవరైతే దాన్ని పరలోకంలో నిర్మించుకుంటాడో అతనికే ఆ స్వర్గపు అర్హత లభిస్తుంది. తన కలల స్వర్గాన్ని ప్రపంచంలోనే నిర్మించుకున్న వ్యక్తికి శాశ్వతమైన దౌర్భాగ్యం తప్ప మరేమీ కానరాదు.

ఎంత విచిత్రం! మనిషి తన గమ్యాన్ని చేరుకున్నప్పటికీ, తాను జీవితాంతం ఆశించిన కలల పంటను అందుకోలేకపోవడం కన్నా అతిపెద్ద దురదృష్టం మరేముంటుంది.

## 14. గ్రహించే వారికి ప్రతిదీ గుణపాఠమే

ఖాజా హసన్ నిజామీ (1878- 1955) రాసిన ''దోమల కథ'' అనే ఓ వ్యాసంలో ఖాజా సాహెబ్ ''మమ్మల్ని నిద్ర పోనివ్వకుండా, ఎందుకంత ఇబ్బందికి పెడుతున్నావని, దోమను విసుక్కున్నారట! దానికి దోమ ఇచ్చిన జవాబు ఇది, నిద్రపోయే సమయం ఇంకా వుంది. ఆ సమయం వచ్చినప్పుడు హాయిగా నిద్దుర పోదురు గాని, ఇప్పుడైతే మేలుకొని ఏదైనా చేయాల్సిన తరుణమిది. మనిషి గుణపాఠం గ్రహించ దలిస్తే ఝుమ్మని ముసురుకొనే దోమల మోతలో మనిషి జీవిత సందేశం దాగి ఉంది. గుణపాఠం గరిపే మనసు లేకపోతే అతి పెద్ద బాంబుల శబ్దాలు, ట్యాంకుల మోతలు కూడా మనిషి స్తబ్దతను ఛేదించేందుకు సరిపడవు. అలాంటి వారిని ప్రళయ భీబత్సమే మేల్కొలుపుతుంది. కానీ విచారకర విషయం ఏమంటే ప్రళయ తుఫాను ముంచుకొచ్చిన తరువాత

మేలుకుంటే ప్రయోజనం ఒనగూడదు. అది ప్రతిఫలం పొందే సమయం ఆచరణా సమయం కాదు కనుక.

దివ్యఖురాన్ లో ఈ విధంగా సెలవివ్వడం జరిగింది: మంచి మనసుతో దేవుని వద్దకు హాజరైన వ్యక్తి స్వర్గస్తుడు (26:89). ఒక ప్రవచనంలో ఈ విధంగా ఉంది: దేవుడు ఎవరికైతే మేలు చేయదలుచుకున్నాడో వారికి ధర్మావగాహన కలుగజేస్తాడు. దీని ద్వారా అవగతం అయ్యే విషయం ఏమంటే, మనిషి నిర్మలమైన మనసుతో సత్యాన్ని దాని నిజస్వరూపంలో చూడగలగాలి. మానసిక చిక్కుముడుల నుండి విముక్తుడై, అభిప్రాయాన్ని ఏర్పరచుకో గల సామర్థ్యం కలిగి ఉండాలి. అలాంటి వ్యక్తి ముందు సత్యం లేదా గుణపాఠాన్ని గరిపే విషయమేదైనా వచ్చినప్పుడు దాని అర్థం చేసుకునేందుకు అతనికి ఎక్కువ సమయం పట్టదు. అతను వెను వెంటనే దాన్ని గ్రహించి తన జీవితంలో చేర్చుకుంటాడు.

ప్రపంచంలో ప్రతి చోటా దైవ నిదర్శనాలు నిండి ఉన్నాయి. కొన్నిచోట్ల జంతువులు నిశ్శబ్ద భాషలో వాస్తవ విషయాలను వెల్లడిస్తుంటాయి. ఓ చోట "దోమ" తన భాషలో సందేశం ఇస్తే మరో చోట మానవుల మధ్య జరిగిన ఏదో ఒక సంఘటనలో గుణపాఠం దాగి ఉంటుంది. కొన్నిసార్లు దేవుని దాసుడు స్పష్టమైన హితోపదేశాల భాషణం ద్వారా ఓ వాస్తవ విషయం వైపు మనిషి దృష్టిని ఆకర్షింప చేస్తాడు. ఆ సందర్భాలన్నిటిలో ఎవరైతే తన హృదయాన్ని సత్యాన్ని కనుగొనేందుకు తెరిచి ఉంచుతారో అతనే ఆ సత్యాన్ని గ్రహించగలుగుతాడు. ఒకవేళ మనిషిలో మాటలను గ్రహించే,

గుణపాఠాన్ని నేర్చుకునే స్వభావం లేకపోతే దాని నుండి అతను ఏ మాత్రం ప్రయోజనం పొందలేడు. సచ్ఛీలనమైన హృదయం గల వ్యక్తి "దోమల" నుండి కూడా గుణపాఠాన్ని గ్రహిస్తాడు. ఎవరైతే తన మనస్సు యొక్క కిటికీలను మూసివేస్తాడో అతని కోసం దైవ గ్రంథం, దైవ ప్రవక్తల మార్గదర్శకత్వం కూడా అతను సన్మార్గం పొందేందుకు ఏమాత్రం సరిపడవు.... మనిషిలో గుణపాఠాన్ని గ్రహించే స్వభావం, సంకల్పం ఉండాలి. ఎవరిలోనైతే ఈ మానసిక స్థితి పెంపొందుతుందో, అతని కొరకు దేవుని ప్రపంచమంతా ఒక సజీవ గ్రంథంగా మారిపోతుంది. ఎవరైతే ఈ స్వభావాన్ని కోల్పోతారో ఆ వ్యక్తి ప్రతిదీ చూసిన, విన్న తర్వాత కూడా చూసినదేమిటో, విన్నదేమిటో తెలియని విచిత్రమైన జంతువు లాంటివాడు.

# 15. దానం వృథా కాదు

మిస్టర్ రామ్ రతన్ కపులా( 1980 జననం) 1937లో నెలకు 15 రూపాయల ఉద్యోగంతో తన జీవితాన్ని ప్రారంభించాడు. ఇప్పుడు అతనికి ఢిల్లీలోని నారాయణ ఇండస్ట్రియల్ ఏరియాలో ఒక ఫ్యాక్టరీ ఉంది. ఆసిఫ్ అలీ రోడ్డులో ఓ పెద్ద షోరూం ఉంది. అతను తన తొలి నాళ్లలో జరిగిన ఓ సంఘటనను ఇలా చెప్పుకొచ్చాడు:

నేను మెకానిక్ గా పని చేస్తున్నప్పటి 1945 నాటి సంఘటన. ఎంతో కష్టపడి ఒక్కొక్క రూపాయి కూడబెట్టి క్రమేణా 25వేల రూపాయలు బ్యాంకులో జమ చేశాను. నేను ఆ పని చేసి ఓ పెద్ద ఘనకార్యం చేసినంత సంబరపడ్డాను. ఆ తరువాత, ఆ రోజుల్లో ఓసారి రావుల్పిండికి చెందిన ఖాజా సాహెబ్ అనే ఓ వృద్ధ వ్యక్తి నా దగ్గరకు

వచ్చాడు. నాకు అతనికి ఎప్పటి నుంచో మిత్రబంధం ఉంది. నేను అతన్ని ఎంతో ఆదరించేవాడిని. ఆయన వచ్చినప్పుడు నా వృత్తి గురించి అడిగాడు. నేను ఎంతో గర్వంగా 25 వేల రూపాయలు ఆదా చేసి బ్యాంకులో జమ చేశానని చెప్పుకొచ్చాను. ఆ మాటకు ఆయన నన్ను బహుశా అభినందిస్తారేమోనని ఆశగా ఎదురు చూశాను. కానీ దానికి భిన్నంగా నువ్వు నీ సమయాన్ని వృధా చేసుకున్నావు. నీ దగ్గర 25 వేల రూపాయలు వృధాగా పడి ఉన్నందుకు, బ్యాంకులో కేవలం దాని వడ్డీని పొందుతున్నందుకు నువ్వు సిగ్గుపడాల్సిందని అదే పనిగా నన్ను తిట్టిపోశారు. దానికి బదులుగా నువ్వు బ్యాంకు రుణాన్ని తీసుకున్నాని చెబితే, ఎంతో సంతోషించే వాడనీ, ఇప్పటికిప్పుడు నువ్వు వెంటనే ముంబాయి లేదా కలకత్తా వెళ్ళు, అక్కడికి వెళ్లి ఏదో ఒక వ్యాపారం చేసి, ఏజెన్సీని తీసుకొని, అందులో పెట్టుబడి పెట్టు అని నచ్చ చెప్పారు.

ఆ తర్వాత 1946లో ఆయన ముంబై వెళ్లాడని శ్రీరామ్ రతన్ కపిల చెప్పుకొచ్చాడు. అక్కడ రిఫ్రిజిరేటర్ల ఓ పెద్ద కంపెనీలో ఏజెన్సీ తీసుకొన్నాననీ, వ్యాపారం బాగా వృద్ధి చెందిందని, ఎంతో ఆదాయం వచ్చిందని చెప్పుకొచ్చాడు. ఆ తర్వాత నెలకు 11 రూపాయల అద్దెను వదులుకొని వెయ్యి రూపాయలకు ప్రస్తుత షోరూం అద్దెకు తీసుకున్నానని చెప్పుకొచ్చాడు.

దైవం ఈ ప్రపంచ వ్యవస్థను ఎలా తీర్చిదిద్దాడంటే, ఇక్కడ ఖర్చు పెడితే మరింత ఆదాయం వస్తుంది. మీరు కొన్ని గింజలు పెట్టుబడి పెడితే దానికి బదులుగా పొలం వేల కొద్ది గింజలను తిరిగి ఇస్తుంది. సరిగ్గా ఒక వ్యక్తి వ్యాపారంలో తన పెట్టుబడి పెడితే అది రెట్టింపు

లాభంతో అతనికి తిరిగి వస్తుంది. సమాజంలో సత్కార్యాలు, దానధర్మాల రూపంలో వెచ్చించేది కూడా పెరిగి, అది తిరిగి వ్యక్తికే చేరడం వల్ల సమాజంలో పరస్పర విశ్వాసం, ఒకరి పట్ల మరొకరిని గౌరవించుకోవడం, హక్కులను నెరవేర్చడం, ఇతరుల వ్యవహారాలను తమ సొంత వ్యవహారాలుగా భావించడం లాంటి మంచి గుణగణాలు పెంపొందుతాయి. అవి అనేక విధాలుగా ప్రయోజనం చేకూరుస్తాయి.

పరలోకం కోసం ఖర్చు పెట్టడం కూడా అంతే. మీరు పరలోక మార్గంలో ఖర్చు చేస్తే అది మీకు పది రెట్ల నుండి 700 రెట్లు, అంతకంటే ఎక్కువ వృద్ధి చెంది తిరిగి మీకే వాపసు ఇవ్వబడుతుంది. పరలోక మార్గంలో చేసిన ఖర్చులో గొప్ప పెరుగుదల ఉంటుంది. ఎందుకంటే ఇది పరిమాణం రీత్యానే కాకుండా శాశ్వతంగా కూడా వృద్ధి చెందుతుంది కనుక. పరలోకం తప్ప మరో ఇతరత్రా పెరుగుదల ఏదీ శాశ్వతమైనది కాదు.

# 16. ముసుగులు తొలగిన వేళ

దైవం తరపు నుండి వచ్చిన ప్రవక్తలందరికీ ఒకే విధమైన పరిస్థితి ఎదురయ్యింది. ఆ కాలంలో సమాజంలో గొప్ప స్థానాన్ని స్థాయిని కలిగిన వ్యక్తులందరూ వారిని విస్మరించారు. అంతేకాక వారి పట్ల కనీస దృష్టి సారించే అవసరం కూడా భావించలేదు.

అప్పట్లో ఆ ప్రజలంతా దేవున్ని నమ్మేవారే. దైవం తరపు నుండి వచ్చే దైవ దూతలను కూడా నమ్మేవారు. అంతేకాక వారిలో రాబోతున్న ప్రవక్త కోసం అప్పటికే వేచి ఉన్నవారు కూడా ఉన్నారు. ఆయన జ్ఞాపకార్థం ఉద్వేగ భరితమైన ప్రసంగాలు చేసేవారు సైతం ఉన్నారు. కానీ ఆ

శుభవార్త నిచ్చే వాడు వచ్చినప్పుడు వారు అతన్ని గుర్తించలేదు. తమ తలబిరుసుతనం వల్ల అతన్ని అతి హీనంగా భావించి ధిక్కార స్వరాన్ని లేవనెత్తారు.

వారు తమ తాత ముత్తాతల పద్ధతులను అనుసరిస్తూ జీవించేవారు కనుక కేవలం తమ తాత ముత్తాతల మతంలో ఉన్న మునుపటి ప్రవక్తల పేర్లను మాత్రమే వారు గుర్తించగలిగారు. వారి చారిత్రక సాంప్రదాయాలు కొనసాగింపుగా వస్తున్న తరుణంలో, ఈ ధోరణి జాతి అనుకరణకు నిదర్శనంగా మారింది. ఆ కాలపు ప్రవక్త వారికి ఈ అదనపు గుణగణాలకు అతీతంగా గోచరించాడు కనుక దైవ ప్రతినిధిగా వచ్చిన ప్రవక్తను గుర్తించేందుకు అవసరమైన వైశిష్ట్యమైన గుణ సామర్థ్యాలను కోల్పోయారు. అలాంటప్పుడు తమ కాలపు ప్రవక్తను వారెలా గుర్తించగలుగుతారు.

ఇవన్నీ చేస్తూనే వారు మతతత్వపు ధ్వజమెత్తారు. పూర్వ ప్రవక్తల ను విశ్వసించే విశ్వాసులమని గర్వాతిశయానికి పాల్పడ్డారు. ప్రజల మధ్య దేవుని మతానికి అతి పెద్ద మద్దతుదారులుగా ఉండి కూడా దేవుని దృష్టిలో ఎలాంటి విలువ లేని వ్యక్తులుగా మిగిలిపోయారు. ఎందుకంటే వాస్తవికతను గుర్తించే స్థాయిలో కాక తమ తాత ముత్తాల విధానాలను అనుకరించే స్థాయిలో వారి మతపరమైన స్ఫూర్తి జనించింది

పరలోకంలో ఎవరి నోటి ద్వారా నైతే దైవం తన దివ్య వాక్యాన్ని జారీ చేస్తాడో, అతను వారు విస్మరించిన వ్యక్తే అని, దైవ ప్రతినిధుడిగా ఏర్పాటు చేయబడ్డ వ్యక్తే అని వాస్తవం వారి ముందు వెల్లడయినప్పుడు ఈ విషయం వారి శాశ్వత అగాధాలకు ఆలవాలంగా మారుతుంది.

అప్పుడు వాళ్ళు, మా అంధత్వం కారణంగా మేము అన్నిటికన్నా ఎక్కువగా చూడాల్సిన వ్యక్తిని చూడలేకపోయాము. అన్నిటికన్నా ఎక్కువగా గుర్తించాల్సిన వ్యక్తిని గుర్తించలేకపోయామని వాపోతారు.

# 17. కుహనా ప్రతిష్ట

నెపోలియన్ బోనా పార్టీ (1769 -1821) ఒక సైనికాధికారిగా ఉన్నాడు. అతను అవకాశాన్ని అదునుగా భావించి ఫ్రెంచి ప్రభుత్వాన్ని తన అధీనంలోకి తీసుకున్నాడు. 1804లో తనను తాను ఫ్రెంచి చక్రవర్తిగా ప్రకటించుకున్నాడు. ఆ తరువాత నెపోలియన్ విజయాల పరంపర ప్రారంభించి, ఒక్క ఇంగ్లాండు తప్ప మొత్తం ఐరోపా ఖండాన్ని జయించాడు. అతను జోసిఫిన్ అనే ఓ మనోహరమైన మహిళను వివాహమాడాడు. కానీ ఆమె యూరప్ కు వారసుడిని ఇవ్వడంలో విఫలమయ్యిందనే నెపంతో 1810 లో ఆమె కు విడాకులిచ్చాడు.

ఆ తర్వాత నెపోలియన్ ఆస్ట్రియా రాజు కుమార్తె మేరీ లూయిస్ ను వివాహమాడాడు. 1811 లో అతని కో కుమారుడు జన్మించాడు. ఫ్రాన్సిస్ జోసెఫ్ చార్లెస్ అని పేరు పెట్టాడు. నెపోలియన్ తన వారసత్వాన్ని కొనసాగించేందుకు ఒక యువరాజును కన్నందుకు ఎంతో సంబరపడ్డాడు. కానీ నెపోలియన్ రాజకీయ కక్కుర్తి అతన్ని రష్యాతో తలపడేటట్లు పురిగొల్పింది. రష్యా సైన్యాలు నెపోలియన్ సైన్యాలతో పోటీ పడలేక పోయినప్పటికీ రష్యా భౌగోళిక విభాగం అతని సహాయానికి వచ్చింది. నెపోలియన్ సైన్యాలు రష్యా యొక్క భారీ హిమపాతాన్ని తట్టుకోలేకపోయాయి. నెపోలియన్ రష్యా నుండి తిరిగి వచ్చాడు. అతని సైన్యం మార్గమధ్యంలోనే చాలా వరకు నాశనమయింది. ఈ సంఘటన

1812లో జరిగింది. తర్వాత ఉత్పన్నమైన పరిస్థితులు అతనికి మరింత ప్రతికూలంగా మారాయి. 1815 లో కూడా నెపోనియన్ బ్రిటిష్ బలగాల చేతిలో పరాజయం పాలయ్యాడు. అతన్ని అరెస్టు చేసి సెయింట్ హెలీనా ద్వీపానికి పంపారు. అక్కడ అతను 1821లో జైలులో ఖైదీ గా ఉండి మరణించాడు.

ఒక వ్యక్తి తన సంతానం కోసం గొప్ప గొప్ప కలలు కంటాడు. కానీ అతి త్వరలోనే తనకు లభించిన కీర్తిని పోగొట్టుకుంటాడు. ఈ ప్రపంచంలో ప్రతిరోజు ఒక "నెపోలియన్" అపహాస్య పాలై జీవితానికి స్వస్తి పలుకుతున్నాడు. కానీ అతని నుండి గుణ పాఠం నేర్చుకునే, తమ జీవితానికి ఆదర్శంగా తీసుకునే వారే కరువయ్యారు.

ప్రస్తుత ప్రపంచంలో ప్రతి మనిషికి పరిమితమైన అవకాశం మాత్రమే ఇవ్వబడింది. కానీ ప్రతి వ్యక్తి తన కోసం అపరిమితమైన అనంతమైన ప్రణాళికలను రచిస్తాడు. ప్రతి వ్యక్తి గొప్పతనం చివరికి మట్టిలో కలిసిపోయేదే. చూసేవారందరూ ఈ వాస్తవాన్ని చూస్తూనే ఉన్నారు. కానీ ఎవరూ దాని నుండి గుణపాఠాన్ని గ్రహించడం లేదు. ప్రతి మనిషి తన పూర్వీకులు లిఖించిన కథను మళ్ళీ తాను రాయాలని కోరుకుంటాడు కానీ రాయలేకపోతాడు.

# 8వ భాగం

# దేవుడు-మానవుడు

# 1. సత్యం ఆవిష్కృతమయ్యే రోజు

ప్రస్తుత ప్రపంచంలో మనిషి దైవాన్ని నమ్మినట్లయితే, అతను ఏదో ఒక నిదర్శనం ఆధారంగానే నమ్ముతాడు. పరలోకంలో దైవాన్ని నమ్మేవారు దేవుని శక్తి యుక్తుల అధికార ప్రాబల్యాల ప్రాతిపదికన నమ్ముతారు. అంటే ఈ ప్రస్తుత ప్రపంచంలో నిదర్శనం అనేది దేవుని ప్రతినిధి అని అర్థమవుతుంది. దానికి భిన్నంగా పరలోకంలో దైవం స్వతహాగా తన పరిపూర్ణ అస్థిత్వంతో అద్భుతమైన మహిమలతో తనను తాను ఒప్పించుకునేందుకు మనిషి ముందు ప్రత్యక్షమవుతాడు.

దైవాన్ని నమ్మే వ్యక్తి, నమ్మని వ్యక్తి ఎవరో దీన్ని బట్టి అర్థం అవుతుంది. దైవాన్ని నమ్మే వ్యక్తి హేతుబద్ధమైన ఆధారాలతో నమ్ముతాడు. సరైన ఆధారం తప్ప మరే ఒత్తిడి లేనప్పుడు సత్యం ముందు మోకరిల్లుతాడు. దానికి విరుద్ధంగా ఎవరికైనా ఏదైనా విషయం కేవలం దాని సత్యసంధత వాస్తవికత ప్రాతిపదికన ప్రభావితం చేయక, బాహ్య కారణాల వల్ల సత్యాన్ని నమ్మేందుకు తప్పనిసరి స్థితి ఏర్పడినప్పుడు, అలాంటి స్థితి, ఒత్తిడి ఏర్పడకపోతే నమ్మేందుకు సిద్ధం కాలేనటువంటి వ్యక్తి దైవాన్ని విశ్వసించే వ్యక్తి ఎంత మాత్రం కాజాలడు. అతని ఆరాధ్య దైవం కేవలం గోచరించే శక్తి తప్ప అగోచర శక్తి ఎంత మాత్రం కాదు కాబట్టి.

దైవం తనను ''అగోచరమైన'' స్థాయిలో నమ్మేందుకు ఆజ్ఞాపిస్తున్నాడు. కానీ ప్రజలు ప్రస్తుత ప్రపంచంలో సాక్షాధారాల ఆధారంగా నమ్ముతామంటున్నారు. దైవం సత్యం ముందు మోకరిల్లాలని

కోరుకుంటున్నాడు కానీ మనిషి ఆధిపత్య శక్తుల ముందు మోకరిల్లేందుకు సిద్ధమవుతున్నాడు. మనిషి దైవభీతి ప్రాతిపదికన న్యాయవిధానాన్ని అవలంబించాలని దైవం కోరుకుంటున్నాడు. కానీ మనిషి మాత్రం అత్యవసర పరిస్థితులలో న్యాయం చేసేందుకు అంగీకరిస్తున్నాడు. ఎక్కడైతే అలాంటి ఒత్తిడి వాతావరణం అత్యవసర పరిస్థితి ఉత్పన్నమవ్వదో అక్కడ అవకాశాన్ని అదునుగా భావించి అవిధేయతకు పాల్పడుతున్నాడు.

ప్రస్తుత ప్రపంచం పరీక్షా ప్రపంచం. ఇక్కడ మనిషికి తన నిజాలను దాచే అవకాశం ఉంది కానీ ప్రళయం ప్రతి వ్యక్తి బండారాన్ని బయటపెడుతుంది. అప్పుడు దైవ భక్తి పరులందరూ మిధ్యా దైవాల ముందు మోకరిల్లుతూ కనిపిస్తారు. సత్యాన్ని విశ్వసించే అనేకులు దాన్ని విశ్వసించని అపరాధులుగా పరిగణించబడతారు. స్వర్గపు టికెట్లను పొందిన అనేకమంది నరకాగ్ని ద్వారాల వద్ద నిలబడి కనిపిస్తారు.

మనిషి ఎంత నిర్భయంగా తయారయ్యాడు. అతను అత్యంత భయపడే ఆ క్షణాన్ని ఎదుర్కొన్నప్పుడు అతని పరిస్థితి ఏమిటి..

## 2. అరుదైన స్మారకం

శ్రీమతి ఇందిరాగాంధీ తొలిసారి 1966లో భారతదేశ ప్రధాని అయ్యారు. ఆ సమయంలో ఆమె అధికారిక నివాసం కోసం సఫ్దర్ జంగ్ రోడ్డులోని రెండు ఇళ్ళను కలిపి ఒక నివాసంగా ఏర్పాటు చేయడం జరిగింది. ప్రధాని ఇందిరా గాంధీ అధికారిక నివాసం అది. ఆ నివాసంలో దాని చుట్టుపక్కల ప్రధాని రక్షణ కోసం అసాధారణమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగింది. కానీ 31 అక్టోబర్ 1984న శ్రీమతి ఇందిరా గాంధీ

యొక్క అంగరక్షకులు (బియాంత్ సింగ్, సత్వంత్ సింగ్), ఆమె ప్రాణ రక్షణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన ఆయుధంతోనే ఆమెను లక్ష్యంగా చేసుకుని అంతమొందించారు.

సఫ్దర్ జంగ్ రోడ్డులోని ఆ ఇల్లు ఇప్పుడు శ్రీమతి ఇందిరా గాంధీ స్మారక చిహ్నంగా మార్చబడుతుంది. దీనికి సంబంధించి ప్రభుత్వ ప్రణాళికను పేర్కొంటూ (టైమ్స్ ఆఫ్ ఇండియా, నవంబర్ 10 1984)వార్తాపత్రిక నివేదికలోని ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి.

....That the house should be maintained as a place where people could come and pay their tributes to memory of the most powerful women in the world who died a martyr.

ప్రభుత్వం ఆ ఇంటిని ఒక స్మారక చిహ్నంగా ఉంచాలని భావిస్తుంది. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన మహిళ, అమరగతి నొందిన సందర్భంగా ఆమెను నివాళులర్పించేందుకు ప్రజలు ఇక్కడికి వచ్చే విధంగా తీర్చిదిద్దే సన్నాహాలు జరుగుతున్నాయి.

శ్రీమతి ఇందిరా గాంధీ జీవితానికి రెండు కోణాలు ఉన్నాయి. ఒకటి, ఆమె భారత ప్రధాన మంత్రి అవ్వడం, రెండవది, అత్యంత నిస్సహాయ మానవ స్థితిలో హత్య గావించబడడం. ఈ రెండు కోణాలను కలిపి పరిశీలిస్తే శ్రీమతి ఇందిరా గాంధీ జీవితం మనిషి దైన్యానికి దీనగాథలా స్ఫురిస్తుంది. ఈ ప్రపంచంలో ఒక ప్రధానమంత్రి కూడా ఒక సగటు మనిషి మాదిరిగానే అత్యంత నిస్సహాయుడనే వాస్తవం అర్థమవుతుంది.

కానీ శ్రీమతి ఇందిరా గాంధీ జీవితంలోని మొదటి కోణాన్ని రెండవ

కోణంతో వేరు చేసి చూస్తే, వారికి ఈ సంఘటన పూర్తిగా విరుద్ధమైన అర్ధాన్ని ఇస్తుంది.

ఎంత విచిత్రం! మనిషి కేవలం నిమిత్తమాత్రుడేనని గుణపాఠాన్ని గరిపే ఈ సంఘటన నుండి అమాయక ప్రజలు మానవ గొప్పదనపు పాఠాలను గ్రహిస్తున్నారు. మనిషి నిస్సహాయతకు నిదర్శనంగా నిలిచిన సంఘటనను మనిషి ఎంత శక్తిమంతుడో తలచుకునే విధంగా దీన్ని గుర్తు చేసుకుంటున్నారు.

# 3. నిదుర మత్తు వీడండి

ఒక ప్రవచనంలో మహా ప్రవక్త ఈ విధంగా పేర్కొన్నారు: నరకాగ్ని నుండి పారిపోయే వ్యక్తి నిద్దుర పోవడాన్ని నేను చూడలేదు. అలాగే స్వర్గ సౌఖ్యాలను కోరుకునే వ్యక్తి సుస్తీ చెయ్యడాన్ని నేను చూడలేదు.

నరకాగ్ని శిక్ష ఎంత వ్యధాభరితమైనది. కానీ మనిషి దాని గురించి ఎంత అలక్షానికి గురై ఉన్నాడు. స్వర్గ సౌఖ్యాలు ఎంత రసవంతమైనవి. కానీ మనిషి కి వాటి పట్ల ఏ మాత్రం అభిరుచి లేక పోవడాన్ని చూస్తుంటే నిజానికి దీన్ని ఈ భూమిపై జరిగే సంఘటనలలో అత్యంత ఆశ్చర్యకరమైన అరుదైన సంఘటన అని అనొచ్చు.

ప్రజలు నిదుర మత్తులో జోగుతున్నారు, నరకాగ్ని జ్వాలలు వారిని నిద్దుర పోనివ్వకుండా చేసేంతవరకు వారు ఆ నిద్రాణ వ్యవస్థలోనే ఉంటారు. దుర్భరమైన అవమానం వారిపై ముంచుకొచ్చి, దాని నుండి తప్పించుకునేందుకు ఎలాంటి మార్గం లేకుండా పోయేంతవరకు ప్రజలు అలసత్వంలోనే కొట్టుమిట్టాడుతారు.

నేడు ప్రతి మనిషి స్పృహ కోల్పోయిన వ్యక్తిగా ప్రవర్తిస్తున్నాడు. తనకు మించిన శక్తి ఏదీ లేనట్లుగా ప్రవర్తిస్తున్నాడు. కానీ పరిస్థితి ఏమిటంటే మృత్యువు ప్రతిరోజు మనిషి తాను నిస్సహాయుడనే వాస్తవాన్ని ఎదుర్కోవాల్సి ఉందనే సత్యాన్ని ఆవిష్కరిస్తోంది. మనిషి ఎంత అశక్తుడయినప్పటికీ, అతను తనను తాను ఎంతో బలవంతుడని భావిస్తున్నాడు.

మనిషి వాగ్దానం చేస్తాడు కానీ ఆ తరువాత దాన్ని విస్మరిస్తాడు. అతనిపై మరొకరి హక్కులు ఉంటాయి కానీ వాటిని నెరవేర్చడు. మనిషి పై ఒక సత్యం ఆవిష్కృతం అవుతుంది కానీ దాన్ని అంగీకరించడు. అలాగే అతను ఇతరులపై ఏకపక్షంగా నిందలు వేస్తూ తన తప్పును ఒప్పుకోవడానికి మాత్రం సిద్ధ పడడు. ఆపై చిన్న వారిని చూసి చూడనట్లుగా వదిలేసి, పెద్దవాళ్ళకు స్వాగత మాలలు వేస్తాడు. తన జీవితాన్ని దైవ నియమాలకు అనుగుణంగా గడిపేందుకు బదులు, మనోకాంక్షల దాస్యం చేస్తాడు. బలవంతుడిని చూసి సద్దుమనుగుతాడు .బలహీనుడిపై హింసకు చెలరేగుతాడు. దైవాన్ని కేంద్ర బిందువుగా మార్చుకునే బదులు, తన దృష్టినంతా తన స్వయంపై కేంద్రీకరించుకుంటాడు. స్వర్గాన్ని పొందాలనే ఆశయాలు, నరక జ్వాలలకు భయపడి జీవించే బదులు, ఐహికవాంఛలు ఐహిక ప్రలోభాలలో బతుకుతాడు.

మనిషి ఇవన్నీ చేస్తూనే, నరకాగ్నికి మరింత దగ్గరవుతున్నాడు. తనను తాను స్వర్గానికి అనర్హునిగా నిరూపించుకుంటున్నాడనే విషయాన్ని మరిచిపోతున్నాడు.

ఆహ్! అతను అత్యంత ఇష్టపడాల్సిన విషయంపై అభిమానం లేని వ్యక్తిగా, అత్యంత భీతి చెందాల్సిన విషయానికి భయపడని విధంగా జీవించడం ఎంత దౌర్భాగ్యపు విషయం.

# 4. దేవుడు -మానవుడు

ఈ ప్రపంచం దేవుని ప్రతిరూపం. ఇక్కడ దైవం తన సృష్టితాల రూపంలో ప్రస్ఫుటమవుతాడు. మనిషి సంవేదన సజీవంగా ఉన్నట్లయితే అతను తన చుట్టూరా దైవాన్ని పొందగలడు. నలువైపులా దైవాన్ని గ్రహించగలడు. విశ్వ ప్రభువుని విశాలమైన ఈ సృష్టి అతని కొరకు దేవుని సజీవ సాక్ష్యానికి నిదర్శనం అవుతుంది.

ప్రపంచంలోని ప్రకృతి ప్రణాళికలు ఈ ప్రపంచానికి ఒక సజీవ సృష్టికర్త ఉన్నాడని, ఆయన నిత్య జీవి అనే విషయాన్ని బాహాటంగా ప్రకటిస్తున్నాయి. నిశీధిని చీల్చుకొని సూర్యుడు ఉదయించినప్పుడు, దేవుడు తన కళ్ళు తెరిచినట్లు, ఆయన చూసే శక్తిగా, తన కళ్ళతో మొత్తం విశ్వాన్ని పరికిస్తున్నట్లుగా బోధపడుతుంది. నదుల్లో ప్రవహించే నీటి తరంగాల ఉధృతి ఈ ప్రపంచానికి ఒక కర్త ఉన్నాడనీ, ఆయన నెమ్మదిగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్నాడని ప్రకటిస్తుంది. అడవి పులి జంతువులపై తన పంజాను విసిరినప్పుడు, ప్రపంచాన్ని సృష్టించిన కర్త సర్వశక్తిమంతుడనీ, అవసరమైతే ఆయన తన పంజాను విసిరి సమస్త వస్తువులను విషయాలను తన అధీనంలో ఉంచుకోగలడనీ, అనంతమైన ఈ విశ్వాన్ని సృష్టించే సృష్టికర్త శక్తి విశ్వమంతా పరివేష్టించి ఉందనీ, ఆయన అనంతమైన లక్షణాలు గుణగణాలను కలిగి ఉన్నాడనే విషయాన్ని బోధపరుస్తుంది.

దేవుని ఈ విశ్వం ఓ వైపు మనిషిలో విశ్వాసాన్ని జనింప జేస్తుంటే మరోవైపు ప్రశ్నల వర్షాన్ని కురిపిస్తుంది. ఈ లోకంలో దేవుడుంటే ఆయన ఎందుకు కానరాడు. ప్రపంచంలో అనేక దుర్మార్గాలున్నాయి. ఇక్కడ ఒక వ్యక్తి మరో వ్యక్తిపై దౌర్జన్యం చెలాయిస్తాడు. అవకాశాన్ని అదునుగా భావించి ఒక వ్యక్తి సాటి మనిషిని హతమార్చుతున్నాడు. భగవంతుని ఈ లోకంలో ఇదంతా రోజూ జరుగుతూనే ఉంది. కానీ దైవం దుర్మార్గులను శిక్షించడం లేదు. పీడితుల పక్షానా నిలబడడం లేదు.

సృష్టితాల విషయంలో సృష్టికర్త ఔచిత్యాన్ని అవగతం చేసుకున్నప్పుడే ఈ ప్రశ్నలకు అర్థం లభిస్తుంది. ప్రపంచం దేవుని శాశ్వత ఏర్పాటు కాదు. ఇది కేవలం ఒక పరీక్షా స్థలమే. ఏది మంచి చెట్టు, ఏది పొద అని చూసేందుకు రకరకాల మొక్కలు పెంచే పొలం లాంటిది. ఆ తర్వాత మంచి వృక్షాలకు మంచి అవకాశం కల్పించడం ద్వారా చెడ్డ వృక్షాలన్నీ పెకిలించి వేయబడతాయి. దేవుని ప్రామాణికమైన నిర్వహణ రీత్యా, తద్వారా ప్రపంచం అందం ఆనందాల శాశ్వత స్వర్గధామంలా మారుతుంది.

## 5. మానవుని తప్పిదం

మనిషి తరచూ తనను తాను గ్రహించడంలోనూ దైవాన్ని గ్రహించడంలోనూ బహు తప్పిదానికి గురయ్యాడు . తనను దైవంగా భావిస్తూ దైవాన్ని తనలా భావించే ఈ ధోరణి ప్రతీ కాలంలోనూ ఉండింది కనుక మానవ చరిత్ర ఈ తప్పిదం వల్ల ఏర్పడిన విపరిణామాలు వైఫల్యాల గాథలతో నిండి ఉంది...

దేవుణ్ణి తనలా భావించడం అంటే దైవాన్ని మానవ స్థాయికి దిగజార్చడమే... నాస్తికత్వం, బహు దైవారాధనా నర్తనలన్నీ ఈ తప్పిదం వల్లనే పుట్టుకొచ్చాయి. మనిషిని దైవంగా భావించే మారుపేరే నాస్తికత్వం, బహు దైవారాధనలు.

మనిషి తల్లి తండ్రుల ద్వారా పుడతాడు, ఏదేని ప్రాణి ద్వారా జన్మం పొందుతాడు కనుక దేవుడు ఉంటే అతన్ని కూడా జన్మనిచ్చే వారు ఎవరో ఒకరు ఉండాలని భగవంతునికి ఉనికి నిచ్చే ఏదైనా శక్తి దేవుని కంటే ముందు ఉండాలనే భావన అతనిలో ఉంటుంది. అయితే మనిషికి తన నిత్యదైవాన్ని సృష్టించేవాడు కాన రాలేదు కనుక అతను దేవుని ఉనికినే తిరస్కరించాడు. మనిషి తన సృష్టికర్తను తన సృష్టి రూపంలోనే చూస్తున్నాడు కనుక అతని తప్పుడు ఊహల కారణంగా ఆయన్ని అంగీకరించేందుకు సిద్ధం కాలేకపోతున్నాడు.

దైవాన్ని నమ్మిన వారు కూడా అదే తప్పును వేరే విధంగా చేశారు. ఒక వ్యక్తి ఏదైనా పని చేస్తే అది అనేక మంది సహాయంతో జరుగుతున్నట్లు చూశాడు కనుక దీని ఆధారంగానే దైవానికి కూడా దైవత్వంలో భాగస్వాములు ఉంటారని నమ్మాడు మనిషి వద్ద పలుకుబడి గల ప్రభావశీల వ్యక్తుల సిఫార్సులు చెల్లుతాయి కనుక దేవుని దర్బారులో కూడా కొన్ని ప్రత్యేకమైన విశ్వసనీయమైన వ్యక్తులు ఉన్నారనీ, దైవం వారి సిఫార్సులను అంగీకరిస్తాడనే టటువంటి ఒక అభూత కల్పనను సృష్టించుకున్నాడు. మనిషి భావోద్వేగాలకు తలొగ్గుతాడు కనుక నిత్యం సత్య ధర్మ స్ఫూర్తికి అతీతంగా, తన సొంత భావోద్వేగాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటూ ఉంటాడు. ఆ ప్రాతిపదికన దైవం ఇతర

వర్గాలకు చెందిన వారితో వ్యవహరించని విధంగా కేవలం బంధుత్వం ఆధారంగా కొంతమందితో ఇలా వ్యవహరిస్తాడనే ఊహాగానాలు కూడా పుట్టుకొచ్చాయి. అటువంటి ఏ దృక్పథం అయినా దేవుని దైవత్వాన్ని తిరస్కరించడమే. కానీ మనిషి తన అజ్ఞానం కారణంగా ఇలాంటి విభిన్నమైనటువంటి , ఏక సమయంలో సమర్థించడం అసంభవమైనటువంటి ఎన్నో భావజాలాలను, తన మనోమస్తిష్కాలలో పాదుకున్నాడు.

తనకు తాను దైవత్వాన్ని ఆపాదించుకోవడం మనిషి తన విధిరాతలకు తానే యజమానినని, భావించడమే. తన ఇష్టాఅయిష్టాలకు అనుగుణంగా ఆచరించే స్వేచ్ఛా జీవినని, తన జీవితపు నియమాలకు తానే రూపకర్త నని, ధర్మాధర్మాలను తన బుద్ధీ బలాలతోనే నిర్ధారించుకోనగలనని నమ్మటమే. ఈ విధమైన ప్రతీ ప్రయత్నం తనను తాను భగవంతుని స్థానంలో నిలబెట్టుకోవడమే, భగవంతునికి గల హక్కులను తన హక్కులుగా భావించడమే. అయితే ప్రపంచంలో ఇలాంటి భావన ఏమాత్రం చెల్లుబాటు కాదు. ఎందుకంటే మనిషి కేవలం నిమిత్త మాత్రుడే. అతను ఏ విధంగానూ సృష్టికర్త స్థాయికి చేరుకోలేడు...

## 6. మానవునిలో అన్వేషణా స్ఫూర్తి

మరే జీవిలో లేని చిత్రమైన విలక్షణం మనిషిలో ఉంది. అదే నిరంతర అన్వేషణా స్వభావం...

ప్రతి మనిషీ తన సహజ స్వభావం రీత్యా తనకు తెలియని విషయాలను కనుగొనేందుకు తహతహలాడుతుంటాడు. ఎన్ని

విజయాలను సాధించినా అతని ఈ అన్వేషణా స్ఫూర్తి సంతృప్తి చెందదు. అలాగే ఎంత ఓటమికి గురైనా విషయాలను తెలుసుకునే ఈ కోరిక ఎప్పటికీ చావదు. తత్వవేత్తలు దీన్ని "ఆదర్శాన్ని కనుగొనే ఆకాంక్ష" అని పేరు పెట్టారు.

ఈ ఆదర్శాన్ని కనుగొనే జిజ్ఞాసే మానవ కార్యకలాపాలన్నిటికీ కేంద్ర బిందువు గా మారింది. మనిషిలో ఈ జిజ్ఞాసే లేకపోతే ప్రపంచ కార్యకలాపాలన్నీ ఒక్కసారిగా కుదేలైపోతాయి. అత్యంత శక్తివంతమైన మనిషిలోని మానసిక జిజ్ఞాసనే ఫ్రైడ్ తప్పుడు విధంగా లైంగిక కోరికనే పేరు పెట్టాడు. అడ్లెర్ దాన్ని తప్పుగా అధికారాన్ని పొందే కోరికగా పేర్కొన్నాడు. మెక్ డౌగల్ మనిషిలోని జంతు ప్రవృత్తుల కలయికల రహస్య ఫలితమని తప్పుగా వర్ణించాడు. కారల్ మార్క్స్ దాన్ని ఆర్థిక కోరికగా అభివర్ణించేందుకు ప్రయత్నించాడు. ఎందుకంటే అతని దృష్టిలో మానవ కార్యకలాపాలన్నిటిపై నియంత్రణ కొనసాగిస్తుంది అదే కాబట్టి. అయితే ఇవన్నీ వారికి అంది వచ్చిన తరువాత కూడా వారు సంతృప్తిని పొందలేకపోయారంటే ఆ ఒక్క విషయం చాలు ఈ తత్వాలన్నిటినీ తప్పని నిరూపించేందుకు. వీటన్నిటినీ కోల్పోయిన వారికి మనశ్శాంతి ఎలా కరువయిందో వారూ అలాగే కనిపిస్తారు.

మనిషి వేల సంవత్సరాలుగా తన ఈ ఆదర్శాన్ని ప్రాపంచిక వస్తువులలో అన్వేషిస్తున్నాడు. అయితే ఏ ఒక్కడూ ఈ అన్వేషణకు సరైన సమాధాన్ని కనుగొన్నాడనే సంతృప్తిని పొందలేకపోయాడు. ఈ విషయంలో ఒక పేద బలహీన వ్యక్తి ఎంత అసంతృప్తిగా ఉన్నాడో ఒక రాజు ఐశ్వర్య వంతుడు కూడా అంతే అసంతృప్తికి గురై ఉన్నాడు. అయితే

వ్యక్తి సాగించే ఈ అన్వేషణకు సమాధానం, కనిపించే ప్రపంచంలో లేదని నిరూపించడానికి మానవజాతి యొక్క ఈ సుదీర్ఘమైన అనుభవమే సరిపోతుంది. దీనికి సమాధానం మనిషి చూడలేకపోయినా, గ్రహించగలిగే ఆ కనిపించని ప్రపంచంలోనే లభిస్తుంది.

వాస్తవం ఏమంటే ఆ అన్వేషణే దైవాన్వేషణ. మనిషి ఎంతో ఆత్రుతగా వెతుక్కునే ఆ ఆదర్శం అతని సృష్టికర్తయే. మనిషి అన్వేషిస్తున్నది అతని ఆత్మలో నిగూఢమైన అతని దైవాన్నే. ప్రతి వ్యక్తీ తన స్వభావం రీత్యా నిరంతరం భగవంతుని అన్వేషణలో ఉంటాడు. తన ఈ అంతర్గత స్వభావం రీత్యా ప్రపంచంలోని పలు వస్తువుల వైపు పరుగెడుతూ బహుశా ఇదే తన అన్వేషణకు సమాధానమని అనుకుంటాడు. అది లభించిన తర్వాత దాన్ని నిశితంగా పరిశీలించినప్పుడు అతను వెతుకుతున్నది దాన్ని కాదనే విషయాన్ని గ్రహిస్తాడు..

# 7. రెండు రకాల జీవులు

దివ్య ఖురాన్లోని 91వ సూరాలో ఈ విధంగా ఉంది:

**నిశ్చయంగా తన ఆత్మను పరిశుద్ధపరచుకున్న వ్యక్తి సఫలుడయ్యాడు. దానిని అణచివేసిన వ్యక్తి విఫలుడయ్యాడు.**

ప్రస్తుత ప్రపంచం పరలోకానికి ముందు లభించిన పరీక్షా సందర్భం లాంటిది. ఎవరైతే ఇక్కడి నుండి సత్కర్మలతో, సచ్ఛీలమైన ఆత్మతో పరలోక ప్రపంచంలో అడుగిడుతాడో అతను స్వర్గపు సౌఖ్యాలను సొంతం చేసుకుంటాడు. ఎవరైతే ఇక్కడి నుండి దుష్కర్మలతో కూడిన ఆత్మతో

పరలోక ప్రపంచంలో అడిగిడుతాడో అతను నరక కూపంలో నెట్టివేయబడతాడు.

ప్రస్తుత ప్రపంచం దేవుని నర్సరీ లాంటిది. నర్సరీలో వివిధ రకాల మొక్కలను పెంచుతారు. తోటమాలి వాటన్నిటినీ తనిఖీ చేస్తాడు. తనకు అవసరంలేని వాటిని పెరికి పారవేస్తాడు. అవసరమైన వాటిని జాగ్రత్తగా తీసి అక్కడి నుండి వేరే చోట మరో తోటలో పెంచేందుకు తీసుకెళ్తాడు.

ప్రస్తుత ప్రపంచంలో మనిషి కోసం ఏక సమయంలో రెండు అవకాశాలూ ఉన్నాయి. అతను కోరుకుంటే తన ఆత్మను పరిశు ద్ధపరచుకోవచ్చు లేకపోతే వదిలివేయనూ వచ్చు. ఒక వ్యక్తి దేవుని ఔన్నత్యాన్ని అంగీకరించి, తనను తాను ఆ దైవానికి అంకితం చేస్తాడు. సత్యం అతని ముందు ఆవిష్కృతమైనప్పుడు, నిస్సంకోచంగా దాన్ని అంగీకరిస్తాడు. ఇతరులతో వ్యవహరించినప్పుడు, వారి పట్ల సదా శ్రేయోభిలాషతో మెలుగుతూ, సత్యప్రదమైన విధానాన్ని అవలంబిస్తాడు. స్నేహమైనా, శత్రుత్వమైనా అన్ని సందర్భాలలో దైవాభీష్టానికి అనుగుణంగా నడుచుకుంటాడు తప్ప తన మనోభావాలకు దాస్యం చెయ్యడు. ఇలాంటి వ్యక్తి ఆత్మను పరిశుద్ధ పరుచుకున్న వ్యక్తి...దైవం అతన్ని స్వర్గపు సరంజామాల ప్రపంచంలో సుఖసౌఖ్యాల జీవితాన్ని ప్రసాదిస్తాడు.

మరో వ్యక్తి తనను తాను గొప్పగా భావిస్తూ, తాను నమ్మిన ప్రపంచంలోనే మునిగిపోతాడు. సత్యం అతని ముందుకు వస్తే దాన్ని అంగీకరించేందుకు సంసిద్ధుడు కాడు. తన వ్యవహారాలలో అన్యాయం, అక్రమ విధానాలను అవలంబిస్తాడు. దైవా భీష్టానికి అతీతంగా తన

మనోభావాలకు అనుగుణంగా నడుచుకుంటాడు. ఇలాంటి వ్యక్తి తన ఆత్మను అపరిశుద్ధ పరచుకున్నట్టే. విశ్వప్రభువు అతన్ని తన సాంగత్యంలో ఉంచేందుకు ససేమిరా అంగీకరించడు. తుదకు తాను చేసిన నేరాలకు గాను, శాశ్వత శిక్షను అనుభవించేందుకు నరకంలో నెట్టివేయబడతాడు.

# 8. స్వీకృతి పొందిన దాసులు

ఎవరి శరీరంలోనైనా అతని బ్లడ్ గ్రూపు కాకుండా వేరే గ్రూపు బ్లడ్ ఎక్కించబడితే శరీరం దాన్ని అంగీకరించదు. శరీరం వెంటనే యాంటీ బాడీస్ (Anti bodies) ను ఉత్పత్తి చేస్తుంది. ఆ రక్తం మళ్లీ బయటకు తీయబడుతుంది. శరీరంలోని ఒక భాగం బాగా కాలిపోయినప్పుడు, కొన్నిసార్లు స్కిన్ గ్రాఫింగ్ (skin Grafting) ద్వారా, సొంత శరీరంలోని కొంత భాగంపై కుట్టడం ద్వారా చికిత్స చేస్తారు. కానీ మీరు మీ చర్మానికి బదులు వేరొకరి చర్మాన్ని ఈ ప్రయోజనం కోసం ఉపయోగించాలని ప్రయత్నిస్తే అతి త్వరలోనే మీ శరీరం దాన్ని తనది కాదనే విషయాన్ని గుర్తిస్తుంది. మీ శరీరంలోని ఆ భాగంలో రక్త ప్రసరణ ఆగిపోతుంది. చివరికి చర్మంలోని ఆ భాగం ఊడిపోయి వేరైపోతుంది. దీనిపై వ్యాఖ్యానిస్తూ ప్రొఫెసర్ విలియం బైడ్ (william Boyd) తన పాథాలజీ పుస్తకం (177)లో ఇలా రాసుకు వచ్చారు.

Self will not accept not self

స్వీయం తనది కాని దాన్ని అంగీకరించదు.

ఇది ఒక మనిషి స్వీయానికి సంబంధించిన ఉదాహరణ. ఇదే విషయం భగవంతుని స్వీయానికీ వర్తిస్తుంది. విషయం ఏమిటంటే

ఆత్మగౌరవాన్ని కోరుకునే మానవులందరి కంటే ఆ దైవం అత్యంత గౌరవప్రదుడు. ఆయన ఏకేశ్వరుడు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎలాంటి ద్వంద్వ వాదాన్ని సహించడు. ఆయన ప్రతిదీ క్షమిస్తాడు కానీ దైవేతరుల ఆరాధనను మాత్రం ఎన్నటికీ క్షమించడు.

తీర్పుదినాన దేవుని స్వీకృతిని పొందే ఆ అదృష్టమైన దాసులు ఎవరంటే, తమ స్వీయ చ(క్రా)న్ని తెంచుకుని, తమను తాము దైవానికి అంకితం చేసిన వారు, నిస్వార్ధంగా ఒకే దైవానికి సాష్టాంగ ప్రణామం చేసేవారు, అన్ని విధాలా బహుదైవోపాసనలను వీడి ఏకోన్ముఖులై ఆ దైవాన్నే అంగీకరించిన వారు... ఒక వ్యక్తి తనను కాదని వేరొకరిని అంగీకరించడం అతి కష్టమైన విషయం. అయినప్పటికీ అతను ఇతరులను ఎవరినైనా అంగీకరిస్తున్నాడంటే అది భయం వలనో లేదా మరో ఉద్దేశంతోనే జరుగుతుంది. తత్కారణంగానే మనిషి తన స్వయాన్ని ఇతరులకు సమర్పించుకోవడానికి వెనుకాడతాడు. కానీ సృష్టికర్త ఎవరికి ఇవ్వడానికి సిద్ధంగా లేని ఆ స్వీయ బహుమతినే తనకివ్వాలని మానవుడిని కోరాడు. దాని పేరే ఇస్లాం (దైవ విధేయత)... ముస్లిం (దైవ విధేయుడు). అంటే తన స్వీయ సంపదను తన సృష్టికర్తకు అంకితం చేసేవాడు. తాను పూర్తిగా దైవానికి అంకితమైపోతూ, అనునిత్యం దైవ విధేయుడు అయ్యే వాడు. తన శక్తికి మించిన దాన్ని చేసి తీరాలనే విషయాన్ని కంకణం కట్టుకునే వాడు. దాన్నే దైవం స్వర్గపు మూల్యంగా ప్రకటించాడు. తమ స్వయాన్ని మూల్యంగా చెల్లించుకున్న అదృష్టవంతులే అటువంటి అద్వితీయమైన స్వర్గపు అనుభూతిని పొందగలరు....

# 9. దృక్పథమే సర్వస్వం

వాల్టర్ డిలా మేర్ (Walter De La mare) ఆంగ్ల కవి. అతను 1873లో జన్మించాడు,1856లో మరణించాడు. తాను మనిషి గురించి ఒక వ్యంగమైన కవితను రచించాడు, అందులోని ఓ భాగం ఇది.

It is a very odd thing
As Odd as can be
That whatever Miss T eats
Turns into miss T

ఇది చాలా విచిత్రమైన విషయం. ఎంత విచిత్రమైన విషయం అంటే, మిస్ T ఏది తిన్నా, అది మిస్ T గా మారుతుంది.

ప్రతి మనిషిలో తనదైన ఒక ప్రత్యేక వ్యక్తిత్వం ఉంటుంది. అతని రంగు, శరీర నిర్మాణం, అతని మాట తీరు, ఆలోచన ధోరణి అన్ని ఒక మనిషిని మరో మనిషి నుండి వేరు చేయదగిన విధంగా, ఇతరులకు భిన్నంగా ఉంటాయి. మనిషి ప్రతి రోజు రకరకాల ఆహారాలు తింటాడు కానీ అతను తిన్నది అతని లోపలికి వెళ్లి అతని సొంత వ్యక్తిత్వంగా మారుతుంది. అది ఎలాంటి ఆహారం అయినా ఒకసారి మనిషి లోకి ప్రవేశిస్తే అతనిలో భాగమవుతుంది. ప్రతి మనిషి తను తినే ఆహారాన్ని లేదా నీటిని తన శరీరంలోకి కరిగించి తన జీవితంలో భాగంగా చేసుకుంటాడు.

మనిషి దృక్పథం, సిద్ధాంతాల వ్యవహారం కూడా ఇంచుమించు ఇంతే. మనిషి ఉన్నదాన్ని ఉన్నట్లు తాను చూసినా విన్నా ప్రతిదాన్ని

దాని అసలు స్వరూపంలో అనుభవించడం చాలా అరుదుగా చేస్తుంటాడు. తరచూ అతను విషయాలను తాను చూడాలనుకునే విధంగానే చూస్తాడు. ఆ విధంగా మనిషి మనసులో ప్రవేశించే ప్రతి ఒక్కటి అతని అభిరుచి ఆలోచనలకు అనుగుణంగా మారుతుంది.

ఈ ఉపమానం ద్వారా విశ్వాసి అవిశ్వాసికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని గ్రహించ వచ్చు. ఈ ప్రపంచం వివిధ సంఘటనలు వాస్తవాలతో నిండి ఉంది. ఈ సంఘటనలు వాస్తవాలు విశ్వాసి, అవిశ్వాసి ఇద్దరి ముందూ వస్తాయి. కానీ వారిరువురు ఆయా సంఘటనలను తమ తమ దృష్టి కోణంతో చూస్తారు. ఫలితంగా అవి ఒకరి విశ్వాసానికి ఆహారంగా మారుతాయి. మరొకరికి తప్పుదారి పట్టించే ఆయుధాలు గా, తిరుగుబాటు ధోరణికి నిదర్శనంగా మారుతాయి.

# 10. అల్పునిగా భావించడం

ముహమ్మద్ ప్రవక్త మక్కాలోని ఓ నిరుపేద కుటుంబంలో జన్మించారు. తన తల్లి కడుపులో ఉన్నప్పుడే తండ్రి చనిపోయారు. పుట్టిన వెంటనే తల్లి కూడా తనువు చాలించారు. దాయి హలీమా వారికి పాలు పట్టారు. హలీమా భర్త పేరు అబూ కబ్శా. కష్టపడి కూలి నాలి చేసుకునే అతి పేద కుటుంబం వారిది.

ప్రవక్త మక్కాలో ఒక అనాథ పిల్లవానిగా పెరిగారు. తక్కువ జీతంపై మక్కా వారి మేకలను మేపేవారు. ఆయన గతం అంత గొప్పదైనది కాదు. కనుక మక్కావాసుల దృష్టిలో ప్రవక్త చిత్రం ఒక అల్ప వ్యక్తిగా రూపుదిద్దుకుంది. ఆయన మక్కాలోని గొప్ప వ్యక్తులలో లేరు అపై చెప్పుకోదగ్గ ప్రస్తావించుకోదగ్గ వ్యక్తుల లో ఆయన పేరు లేదు.

ఈ నేపథ్యంలో తన 40వ ఏటకు చేరుకున్నప్పుడు, ప్రవక్త పై వహీ(దివ్యజ్ఞానం) అవతరించింది. ప్రవక్త మక్కాలో తన దైవదౌత్యాన్ని ప్రకటించారు. నిన్న మొన్నటి దాకా మక్కాలో సీదా సాదాగా ఉన్న వ్యక్తి అకస్మాత్తుగా దైవదౌత్యాన్ని ప్రకటించినప్పుడు, అది ప్రజలకు ఒక హాస్యాస్పదమైన విషయంగా తోచింది. నిన్నటిదాకా ఒక సాధారణ వ్యక్తి గా ఉన్న, తాను నేడు దైవదూత ఎలా అయ్యాడో మక్కా వాసులకు అర్థం కాలేదు. అత్యంత నిర్మోహమాటంగా వారు, అదిగో! అబూ కబ్షా కుమారుడిని చూడండి. ఆకాశం నుండి అతనికి దివ్య దర్శనం లభిస్తుందని చెప్పుకొస్తున్నాడు అని హేళన చెయ్యసాగారు.

ప్రతి యుగంలో ఈ విషయమే ప్రవక్తలకు వారి సమకాలికులకు మధ్య తిరస్కార ధోరణికి కారణమయ్యింది. దైవం ఎన్నడూ ఆయా కాలాల గొప్ప వ్యక్తిత్వాలను లేక రాజులను ప్రవక్తగా చెయ్యలేదు. ప్రజలలో అనామకులైన వ్యక్తిత్వాలను ప్రవక్తగా ఎన్నుకున్నాడు. ఎవరైతే ఆ వ్యక్తిని ప్రవక్తత్వానికి ముందు అల్పంగా భావించారో, ప్రవక్తత్వం తర్వాత కూడా అతన్ని తృణీకరిస్తూనే ఉన్నారు. దైవం వారిని గొప్ప వ్యక్తిత్వాలుగా మలచినప్పటికీ, వారికి ఆయా ప్రవక్తలు తమకన్నా అల్పులుగా తోచారు కనుక వారి గొప్పతనాన్ని గుర్తించి, తమ మార్గదర్శకులుగా నమ్మడం వారికి సాధ్య పడలేదు.

ప్రతి కాలంలో ప్రజలకు సత్యాన్ని విశ్వసించకుండా వారికి అడ్డుపడుతున్న అతిపెద్ద మానసిక ప్రలోభమిదే. ప్రస్తుత ప్రపంచంలో మనిషి నిజమైన పరీక్ష ఏమిటంటే, అతను వాస్తవాన్ని ''కనిపించని'' స్థాయిలో పొందడం. సత్యాన్ని సత్యం రూపంలో గుర్తించగలగడం.

ప్రజలు గొప్పతనపు స్థాయిలో గుర్తింపును రుజువు చేసుకుంటున్నారు కానీ ఆ గొప్పతనం గోచరించని చోట తమ గుర్తింపును రుజువు చేసుకోవాల్సి ఉంటుంది. ప్రజలు తేజస్సు లతో కాంతులీనే స్థానాలలో దైవభక్తిని ప్రదర్శిస్తున్నారు. కానీ భగవంతుడు తరచూ ఎలాంటి తేజస్సు కనిపించని చోటే గోచరిస్తాడు.

# 11. దైవ ధిక్కార ధోరణి

దేవుడు తన ప్రపంచంలో ఒక ప్రణాళికను రూపొందించాడు. ఆ ప్రణాళిక ప్రకారమే ఈ విశ్వాన్ని నడుపుతున్నాడు. ప్రపంచంలో దైవ ప్రణాళికకు అనుగుణంగా నడుచుకునే వారే దైవానికి విధేయులైన దాసులు. దైవం వారికి తన శాశ్వతమైన అనుగ్రహాలను వర్తింప చేస్తాడు. అందుకు భిన్నంగా, ఈ ప్రణాళికకు అనుగుణంగా నడుచుకోని వ్యక్తులు దేవుని ఈ విశ్వంలో అల్లకల్లోలానికి ఆద్యులవుతారు. అతి త్వరలోనే దైవం వారిని పట్టుకుని, శాశ్వతంగా విముక్తి సాధ్యం కానటువంటి శిక్షను విధిస్తాడు.

దైవం ప్రతి ఉదయం సూర్యుడిని ప్రకాశింప చేస్తాడు తద్వారా దాసులు దాని వెలుగులో నడిచేందుకు గానూ. కానీ ఇక్కడ మనిషి సాటి మనిషిని చీకటి కుహరంలో నెట్టాలని చూస్తాడు. దైవం ఈ భూమి నుండి జీవనోపాధిని ప్రసాదిస్తాడు తద్వారా దాసులు తమ ఆకలి తీర్చుకోవాలనీ... కానీ మనిషి మాత్రం సాటి మనిషిని ఆకలి చావులకు పురి గొల్పి పైశాచిక ఆనందం పొందుతాడు. దైవం తన కారుణ్యపు వర్షాన్ని కురిపిస్తాడు తద్వారా మానవులు జీవరాశులన్నీ దాని ద్వారా నీటిని పొందాలనీ... కానీ మానవుడు తన శత్రువులను ఆకలి దప్పికలతో

హింసించి పైశాచిక విజయాన్ని పొందుతాడు.

దైవం ప్రజల కోసం అవకాశాలను కల్పిస్తాడు తద్వారా ప్రజలు ఆ అవకాశాలను వినియోగించుకొని తమ జీవితాలను నిర్మించు కునేందుకు... కానీ మనిషి ప్రజలకు లభించిన అవకాశాలను దోచుకోవాలనే ప్రణాళికలు రచిస్తాడు. దైవం మనిషిని తన అనుగ్రహాలతో ఆశీర్వదిస్తే, వాటిని చూసి మనిషి సాటి మనిషి పట్ల అసూయ ఈర్షలకు లోనై, అతన్ని అవమానం పాలు చేసి వైఫల్యపు అట్టడుగులకు చేర్చాలని కంకణం కట్టుకుంటాడు.

దివ్య ఖురాన్ లో ఈ విషయాన్ని ''ఫసాద్ ఫిల్ అర్జ్'' భూమిపై కల్లోలం రేపటంతో సమానం గా అభివర్ణించడం జరిగింది. అంటే దైవం సృష్టించిన ఈ ప్రపంచంలోని నిర్దిష్ట స్వరూపానికి భిన్నంగా విఛ్ఛిన్నాన్ని రేపడం, దేవుని భువి పై దైవ ప్రణాళికకు వ్యతిరేకంగా జీవితం గడపడం. దేవుని భూమిపై దైవాభీష్టానికి భిన్నంగా మనిషి తన అభీష్టం ఆకాంక్షల కనుగుణంగా జీవించడం అన్న మాట.

మనిషి దేవుని ప్రణాళికలను కాదంటూ దైవ నిర్ణయాలను మార్చ తలుస్తాడు. ఇది దైవం సృష్టించిన ఈ విశ్వంలో దైవానికి వ్యతిరేకంగా తిరుగుబాటు ధోరణిని అవలంబించడమే. మనిషి ఈ భూమిపై చేయగలిగిన అతి పెద్ద నేరం ఇది. నేడు ఈ అతి పెద్ద ఘోరం దేవుని ఈ భువి పై పెద్ద ఎత్తున జరుగుతుంది. ఆశ్చర్యాస్పదమైన విషయమేమంటే, దీన్ని అంతం చేసేందుకు ప్రతిన బూనిన దైవ ధ్వజవాహకులు కూడా ఈ తిరుగుబాటు ధోరణినే అవలంబిస్తున్నారు.

# 12. యోగ్యత

ఒక వ్యక్తి ఒక మంచి కుటుంబంలో జన్మించాడు. కానీ ఆ తర్వాత అతని పరిస్థితులు తారుమారయ్యాయి ఆర్థికంగా అధ్వాన్న పరిస్థితికి చేరుకున్నాడు. ఆ సమయంలో అతని స్నేహితులు బంధుమిత్రులందరూ అతని నుండి విడిపోయారు. కనీసం అతన్ని కలిసి, యోగక్షేమాలు అడిగే వారు కూడా కరువయ్యారు.

కానీ పరిస్థితులు మారేందుకు ఎంతో సమయం పట్టదు. ఆ తర్వాత అతికొద్ది కాలంలోనే, తన గ్రామంలో అతను అత్యంత సంపన్న వ్యక్తిగా మారిపోయాడు. ఇక అతని సన్నిహితులు, బంధు మిత్రులంతా ఇప్పుడతని వద్దకు క్యూ కట్టసాగారు. మేమంతా నీ శ్రేయోభిలాషులమని నమ్మ బలికారు. కానీ ఆయా వ్యక్తుల మాటలు అతనిపై ఏమాత్రం ప్రభావం చూపలేదు సరి కదా, అతను వారి వైపు కన్నెత్తి కూడా చూడలేదు. అయితే చివరి వరకు తనకు తోడునీడగా నిలిచిన ఒక సన్నిహితున్ని మాత్రం అతను పెద్ద మొత్తంలో సన్మానించాడు. అతన్ని తన సన్నిహిత సహచరుడిగా, అంతరంగికుడిగా భావించాడు.

దైవం వద్ద కూడా ఇదే వ్యవహారం జరుగుతుంది. అత్యంత ప్రతికూలమైన పరిస్థితుల్లో కూడా తన స్థాయిని నిరూపించుకోగలిగిన వ్యక్తే దేవుని దృష్టిలో గౌరవనీయుడు. అపరిచితమైన వాతావరణంలో సైతం సత్య సందేశాన్ని గ్రహించిన వ్యక్తే గౌరవ ప్రదుడు. ధర్మం తన విలువను కోల్పోయిన అత్యంత ప్రతికూల పరిస్థితులలో సైతం దైవ ధర్మంతో తనను తాను మమేకం చేసుకున్న వ్యక్తియే అసలైన ఆదరణీయుడు.

దైవం మనుషుల శరీరాలను కాదు హృదయాలను చూస్తాడు . దేవుని దృష్టిలో వాస్తవానికి ఉన్న విలువ బాహ్య పటాటోపాలకు ఏ మాత్రం లేదు. అతని శక్తియుక్తులు మనిషికి గోచరించని విషయాల లో దాగి ఉన్న సమయంలో సాష్టాంగ పడే దాసులనే అతను అమితంగా ప్రేమిస్తాడు. అల్లాహ్ కు దూర దృష్టి, దార్శనికత గల దాసులు కావాలి. తమ నుదుటికీ, కంటికీ కనిపించేది తప్ప మరేదీ చూడలేని స్థూలదృష్టి గల దాసులు దేవునికి ఏమాత్రం అవసరం లేదు.

ఇవ్వని కాలంలో ఇవ్వబడే నిర్ణయం జరగడం అనేది వాస్తవం. గుర్తింపు పొందలేని ప్రతికూల పరిస్థితులలో తన గుర్తింపును రుజువు చేసుకున్న వ్యక్తి గుర్తింపు పొందిన వానిగా ప్రకటింపబడతాడు. ప్రజలు అతన్ని అల్పుడని భావించి విస్మరించిన క్లిష్టమైన సమయంలో వారికి మద్దతిచ్చినప్పుడే, అతను బహుమతికి అర్హుడిగా ప్రకటింపబడతాడు.

# 13. అన్నీ ఉన్నా వీడని దౌర్భాగ్యం

చార్లీ చాప్లిన్ (1889- 1977) చిత్ర ప్రపంచంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన వ్యక్తులలో ఒకడు. అతను సినిమాల్లో హాస్యనటుడిగా అద్భుతమైన పాత్రను పోషించాడు. 52 ఏళ్ల తన సినీ జీవితంలో, అతను అపారమైన సంపదను కూడ బెట్టాడు. చార్లీ చాప్లిన్ ఒక ఆంగ్లేయుడు. అతను అమెరికాలో సినీ ప్రపంచంలో అభివృద్ధిని సాధించి, ఆ తర్వాత స్విట్జర్లాండ్ లో 37 ఎకరాల భూమిని కొనుగోలు చేసి, తనకోసం ఒక అద్భుతమైన భవనాన్ని కట్టుకున్నాడు. చనిపోయినప్పుడు అతని ఆస్తి పది మిలియన్ల పౌండ్లు ఉంది. అపారమైన బిరుదులు సత్కారాలు పొందాడు.

చార్లీ చాప్లిన్ కి ప్రపంచంలోని ప్రతి మూలన ప్రజాదరణ లభించిందనేది నానుడి. దాదాపు అతని 80 చిత్రాలు ఎక్కడో చోట నిరంతరం ప్రదర్శించబడుతూనే ఉంటాయి. (1914- 1917) లో అతని జీవిత తొలి నాళ్లలో నటించిన చిత్రాలు కూడా ఇప్పటికీ వాణిజ్యపరంగా విజయవంతం అవుతూనే ఉన్నాయి. తొలి చిత్రాలను కూడా చిరస్మరణీయంగా, చూపించడమే కాక, ఆధునిక వినోదంతో కూడిన అత్యున్నతమైన ప్రమాణాలతో వీక్షించబడతాయంటే అతిశయోక్తి కాదేమో. నేటి ఆధునిక యుగంలో కూడా ప్రేక్షక ప్రజానీకం అత్యంత ఇష్టంగా చూసే ఏకైక సినిమా పాత్ర ఏదైనా ఉంటే చార్లీ చాప్లిన్ చిత్రం మాత్రమే. చార్లీ చాప్లిన్ 80 చిత్రాలలో ఒక్కొక్క చిత్రాన్ని చూసినవారు ప్రపంచవ్యాప్తంగా 300 మిలియన్ల మంది ఉన్నారనేది ఒక అంచనా.

చార్లీ చాప్లిన్ తొలి నాళ్ల జీవితం అత్యంత పేదరికంలో గడిచింది. అందువల్ల తర్వాతి కాలంలో అతను అత్యంత సంపన్నుడైనప్పటికీ నిత్యం పేదరిక భయం అతన్ని వెంటాడుతూనే ఉండేది. ఒకదాని తర్వాత ఒకటిగా నాలుగు పెళ్లిళ్లు చేసుకున్నాడతను తన జీవిత చరమాంకంలో మాత్రం పూర్తిగా వికలాంగుడయ్యాడు. అతని జీవితం వీల్ చైర్ (చక్రాల కుర్చీ)లో గడిచేది. క్రమంగా కంటి చూపుకూడా మందగించింది. మాట్లాడే, వినికిడి శక్తి కూడా సన్నగిల్లింది. కనుక పూర్తిగా మంచానికే పరిమితం అయిపోయాడు. అయినప్పటికీ, అతను చలనచిత్ర ప్రపంచంలో ప్రజలకు వినోదాన్ని పంచే హాస్యనటుడిగానే ఉన్నాడు.

ఇతర మానవులతో పోల్చితే ఎంతోమందికి ఆనందాన్ని హాస్యాన్ని పంచిన అరుదైన వ్యక్తి చార్లీ చాప్లిన్ అని చెప్పుకుంటారు. కానీ జీవిత

చరమాంకంలో విధి అతన్ని వెక్కిరించింది. తన వృద్ధాప్యాన్ని ఎంత నిస్సహాయత స్థితిలో గడిపాడంటే, హాస్యమే అతని శ్వాసగా గడిపిన ఆ వ్యక్తిత్వ నవ్వులాటలన్నీ అతన్ని వీడాయి. చివరికి 1977 డిసెంబరు 25న ఉదయం నాలుగు గంటలకు, తన కుటుంబమంతా క్రిస్మస్ వార్షిక వేడుకలకు సిద్ధమైన సమయం లో తుదిశ్వాస విడిచాడు.

చార్లీ చాప్లిన్ ఆత్మకథను రాసిన డేనిస్ గిఫ్టర్డ్ (denis gifford) అతని తుది పర్యవసానంపై రాసిన వాక్యాలివి.

అతను పని చేసినప్పుడు కేవలం చలనచిత్రం పైనే తన సృజనాత్మకతను పదును పెట్టేవాడు. నిత్యం నవ్వుతూ ప్రేమానురాగాలతో ఆశలు, ఆకాంక్షలతో జీవితాన్ని గడిపేవాడు.కానీ మనిషికి లభించే ఆనందాలు మరుక్షణమే ఆవిరవ్వటం తప్ప ఎల్లకాలం ఉంటాయా? (ఆర్ -డి జూన్ 1978)

చార్లీ చాప్లిన్ మరణం తర్వాత ఒక వ్యాఖ్యాత అతని గురించి ఈ విధమైన మాటలు రాశాడు.

> Chaplin's life has been filled to the brim with what most leaves consist of yearning after wealth and fame and creative play and beautiful women but he doesn't know how to enjoy any of the four.
>
> Max Eastman in ladies Home journal.

చార్లీ చాప్లిన్ జీవితంలో అందరూ కోరుకునే అతి విలాసమైన సాధనాలన్నీ ఉన్నాయి. సంపద, కీర్తి కండూతి, సృజనాత్మకత, అందమైన అతివలు ఇలా ఎన్నెన్నో.... అయినా ఆ నాలుగింటిలో ఏ ఒక్కటినీ ఎలా ఆస్వాదించాలో తెలియని పరిస్థితి అతనిది.

చార్లీ చాప్లిన్ కథ ఈ ప్రపంచంలోని మనుషులందరి దీన గాథ. కొద్దిపాటి వ్యత్యాసంతో కొంతమంది చార్లీ చాప్లిన్ మాదిరిగా అన్నీ ఉండి కూడా ఏమీ లేనటువంటి నిరాదరణకు గురవుతారు. మరి కొంతమంది ఏమీ పొందకుండానే దౌర్భాగ్యుల జాబితాలో చేరుతారు. వాస్తవం ఏమంటే ఈ ప్రపంచంలో పొందేవాడు కూడా పొందని వాడి మాదిరి గానే మిగిలి పోతాడూ. కానీ ఈ గొప్ప నిజాన్ని గ్రహించే వారు చాలా తక్కువ మంది ఉంటారు.

అమెరికా లో ఓ యువతి ఆత్మహత్య చేసుకుంది. ఆమె జేబులో తాను రాసిన ఓ నోటులో ఇలా ఉంది: నేను ఆనందం కోసం అన్వేషించే క్రమంలో, మత్తు పదార్థాలను వినియోగించాను. చివరికి లైంగిక విసృంఖలత్వానికి బానిసయ్యాను. కానీ ఎక్కడా నాకు సంతృప్తి లభించలేదు. ఇక నేను జీవితం నుండి విసుగు చెంది ఆత్మహత్య చేసుకుంటున్నాను.

తరచూ స్వేచ్ఛా వాదులైన స్త్రీపురుషుల పరిస్థితి ఇలాగే ఉంటుంది. వారు ఆనందం కోసం అన్వేషించే క్రమంలో ప్రతిదీ చేసేస్తారు. కానీ చివరికి వారి అన్వేషణకు సరైన సమాధానం లభించలేదని అర్థమైనప్పుడు నిరాశా నిస్పృహల్లో జీవితాన్ని గడిపి సహజ సిద్ధమైన మృత్యువు పొందే వారు కొందరైతే, జీవితంతో విసిగి వేసారి ఆత్మహత్య చేసుకునే వారు మరికొందరు.

తమకు అంతా తెలుసు అని అనుకునేవారు ఎంత అమాయకులు. మనుషుల జాబితాలో అగ్రస్థానంలో నిలిచిన ఆ విజేతలు ఎంత పరాజితులూ!

# 14. పరీక్షా స్థలం

ప్రస్తుత ప్రపంచంలో ఎవరికి ఏది లభించినా అది అతని హక్కు ఎంత మాత్రం కాదు, కేవలం ఆజమాయిషీ గానే లభిస్తుందనే భావన దివ్య ఖురాన్, హదీసులలో మనకు స్పష్టమవుతుంది. మనిషి ఒక నిర్ణీత కాలం వరకు మాత్రమే వీటిని ఉపయోగించుకోగలడు. ఆ తర్వాత అతన్ని మృత్యువు ఆవరించినప్పుడు, తాను అనుభవించే సకల సరంజామాను స్వస్తి పలుకుతాడు. మృత్యువుకు ముందు ఇవన్నీ ప్రతి వ్యక్తికీ లభిస్తాయి కానీ మృత్యువు తరువాత ఎవరైతే ఈ ఆజమాయిషిలో నెగ్గుతాడో, అతనికే అవి లభిస్తాయి. ఈ విషయాన్ని ఒక ఉపమానం ద్వారా మనం అర్థం చేసుకోవచ్చు.

ఒక విద్యార్థి పరీక్షా హాలులో ఉన్నాడు. తన విద్యాభ్యాసాల పరీక్ష రాస్తున్నాడు. ఆ సమయంలో అతను స్పష్టంగా ఒక స్థలంలో ఉన్నాడు. అతని వద్ద టేబుల్ కుర్చీ ఇతర అవసరమైన సామాగ్రి అంతా ఉంది సహాయం కోసం అతని సేవకులు కూడా ఉన్నారక్కడ.

సాధారణంగా చూసేవారికి అతను స్థితిమంతుడిగానే కనిపిస్తాడు కానీ అదంతా కేవలం తాత్కాలిక సరంజామానే. సమయం ముగిసిన వెంటనే టింగ్ టింగ్ అంటూ గంట మోగుతుంది. ఆ తర్వాత అక్కడ ఉన్నదంతా అతనిది కాదని తెలిసిపోతుంది. అక్కడ ఉన్నదంతా అతని నుండి వెనక్కి తీసుకోవడం జరుగుతుంది. ఏమాత్రం ఆలస్యం చేయకుండా అతను పరీక్షా హాలు నుండి బయటకు గెంటి వేయబడతాడు.

ప్రపంచ వ్యవహారం కూడా తన విస్తృతమైన పరమార్థం రీత్యా ఇంచుమించు ఇంతే. ఈ ప్రపంచం మనిషికి ఒక దైవిక పరీక్ష. ప్రతి మనిషి తన పరీక్ష ఇవ్వడానికి మాత్రమే ఇక్కడ ఉన్నాడు. దైవం ప్రతి మనిషికి ఒక పరీక్ష కాలాన్ని నిర్ణయించాడు. ఆ సమయం ముగిసిన వెంటనే మృత్యుదూత వచ్చి మనిషిని బలవంతాన ఈ ప్రపంచం నుండి తీసుకెళ్ళి, దైవ సన్నిధిలో చేర్చుతాడు తద్వారా ప్రతి వ్యక్తి కి అతని ఆచరణ రీత్యా ప్రతిఫలం లభిస్తుంది.

మృత్యువు ఆసన్నమైన ఆ క్షణం పరీక్షా కాలం ముగిసే క్షణం. మనిషికి ఆ క్షణం తారసమైనప్పుడు, తాను తనదని అనుకున్నదంతా, అతనిది కాదని అర్థమైపోతుంది. ఏ ఇంటినైతే అతను తన ఆశల పొదిరిల్లుగా నిర్మించుకున్నాడో దాన్నుండి అతను వేరు చేయబడతాడు. ఏ ఆస్తినైతే అతను తనదిగా భావించాడో అది అతని నుండి తీసుకోబడుతుంది. తన వారు అని అనుకున్న వారంతా అతన్నుండి దూరమవుతారు.

ఈ క్షణం ప్రతి వ్యక్తిపై రానున్నది. అది రాకముందే దాన్ని గ్రహించగలిగి, అందుకోసం ఆచరణాత్మకంగా సిద్ధమైన వాడే నిజమైన అదృష్టవంతుడు.

## 15. శాసనాంగ పరిధి

26 ఆగస్టు 1978లో ఢిల్లీలో దారుణమైన ఘటన ఒకటి జరిగింది. ఒక ఆర్మీ అధికారి అయిన ఎం.ఎం చోప్రా ఇద్దరు కుమారులు సంజయ్ (15) గీతా (17) అత్యంత అమాయకంగా హత్యగావించబడ్డారు. ఇద్దరు

యువ సోదరుల ఈ హత్యోదంతం పై దేశమంతా ఉలిక్కిపడింది. నిందితుల వేట మొదలయ్యింది. చివరికి హత్యకు పాల్పడిన ఇద్దరు నిందితులు జస్బీర్ సింగ్ (25) కుల్జిత్ సింగ్ రంగా (23) రైలులో ప్రయాణిస్తుండగా ఆగ్రా స్టేషన్ లో పట్టుబడ్డారు. ఆ ఇద్దరి పై హత్యాచార్జి షీటు దాఖలయ్యింది. సుదీర్ఘమైన న్యాయ విచారణ తరువాత వారిద్దరికి ఉరిశిక్ష ఖరారయ్యింది .విభిన్న దశలను దాటుకొని చివరికి జనవరి 31 1982న ఢిల్లీలోని తీహారు జైల్లో వారిని ఉరి తీయడం జరిగింది.

అడిషనల్ సెషన్ జడ్జి ఎం.కే చావ్లా ఐదు పేజీల తన తీర్పులో వారికి మరణశిక్ష విధిస్తూ ఈ విధంగా రాశారు:

> The ends of justice would be meant only if the two occursed were put to eternal sleep there by allowing others to leave in peace

ఈ ఇద్దరి నిందితులను శాశ్వతమైన నిద్రలోకి నెట్టితేనే, తద్వారా ఇతరులు శాంతియుతంగా జీవించడానికి వీలు కల్పిస్తేనే న్యాయం యొక్క ఉద్దేశాలు నెరవేరుతాయి. (హిందుస్థాన్ టైమ్స్, ఫిబ్రవరి 1 ,1982)

జడ్జి ఉటంకించిన ఈ పదాలు మానవ చట్టాల పరిమితులను బాగా ఉటంకిస్తున్నాయి. మానవ శాసనం నేరస్థుణ్ణి, సమాజాన్ని పరస్పరం వేరు చెయ్యడం వరికే పరిమితం. న్యాయమూర్తి నేరస్తుడినీ, అతను చేసిన నేరానికి నిజమైన శిక్ష విధించలేడు. ఒక వ్యక్తి ఒక అమాయక వ్యక్తి జీవితాన్ని అన్యాయంగా బలి తీసుకున్నప్పుడు, అది ఎంత పెద్ద నేరమవుతుందంటే ప్రస్తుత పరిమిత ప్రపంచంలో ఏ శిక్షా ఆ నేరానికి ప్రాయశ్చిత్తం కాజాలదు. ప్రాపంచిక జడ్జి ఏ వ్యక్తి లో నైతే ఈ విధమైన

నేరపూరితమైన స్వభావాన్ని పసిగడతాడో అతన్ని భవిష్యత్తులో సమాజం నుండి తొలగించి వేయడం మాత్రమే చెయ్య గలడు.

ప్రస్తుత ప్రపంచపు యొక్క ఈ పరిమితి పరిపూర్తి కావాలంటే ఈ ప్రపంచం అనంతరం మరో అనంతమైన ప్రపంచం ఉండాలి. అక్కడ జరిగే న్యాయ నిర్ణయం కేవలం దుర్మార్గుడిని బాధితుడు నుండి వేరుపరచడమే కాక ఆ దుర్మార్గునికి తన దుర్మార్గానికి తగిన న్యాయపరమైన శిక్ష పడి తీరాలి.

# 16. వాదం- వ్యక్తిత్వం

దివ్యఖురాన్ లో మోషే ఫరోల గాధ వివిధ ప్రదేశాలలో వివరంగా వివరించబడింది. ఫిరౌను, ఈజిప్టు మాంత్రికులను పిలిచి మోషేతో తలపడినప్పుడు జరిగిన సంఘటనలో, మాంత్రికులు ఇంద్రజాలికులంతా తమ తాళ్లు కర్రలను మైదానాల్లో విసిరారు. అవి వారి మాయాజాల శక్తితో నడుస్తూ కనిపించడం సాగాయి. అప్పుడు మోషే దైవాజ్ఞతో తన కర్రను విసిరారు. అది అన్ని పాముల కంటే అతి పెద్ద పాముగా మారి మైదానంలో పరుగులు తీయడం ప్రారంభించింది. మాంత్రికుల మాయాజాల పాములన్నిటిను మింగేసింది. అది ఎక్కడెక్కడ తిరిగిందో అక్కడ మాంత్రికులు తాంత్రికల కర్రలన్ని తమ అసలు స్వరూపానికి చేరుకున్నాయి.

అదంతా చూసిన ఆ మాంత్రికులు మోషే వ్యవహారం మాయాజాల వ్యవహారం ఎంత మాత్రం కాదు. అది దైవిక వ్యవహారమనే విషయానికి వచ్చారు. మోషే ప్రదర్శనలో వారు "దైవసాక్షాత్కారాన్ని" దైవిక జ్ఞానాన్ని కనుగొన్నారు కనుక ఆ సమయంలోనే వారు అప్పటికప్పుడు తమ

విశ్వాసాన్ని చాటారు. అయితే ఇది ఫరో బహిరంగ ఓటమికి నిదర్శనం అయ్యింది. అతను కోపోద్రేకాలతో,మీ అందరికీ ఈజిప్టులోని అత్యంత కఠినమైన శిక్ష అమలు చేస్తానని శషభిషలు పలికాడు.మీ చేతులు కాళ్లను వ్యతిరేక దిశలో నరికి, పోగులు పెట్టి, ఖర్జూరపు చెట్లకు వేలాడదీసి ఉరేస్తానని ఉద్ఘాటించాడు. అయితే ఈ శిక్షలు విన్న ఆ మాంత్రికుల నోటి నుండి అప్రయత్నంగానే ఈ మాటలు జాలువారాయి.

**స్పష్టమైన సూచనలు ముందుకు వచ్చిన తరువాత కూడా (సత్యం పై) నీకు ప్రాధాన్యం ఇవ్వడం అనేది జరగని పని. (20:20)**

మాంత్రికుల ముందు ఓవైపు గొప్ప వ్యక్తిత్వం ఉంది మరోవైపు స్పష్టమైన నిదర్శనాలు ఉన్నాయి. వ్యక్తిత్వము వాదనల పరస్పర ప్రతిఘటనలో వారంతా ఒక సత్యప్రదమైన వ్యక్తి చేయాల్సిన కార్యాన్ని పూనుకున్నారు. అదేమంటే వ్యక్తిత్వాన్ని విస్మరించి, వాదాన్ని విశ్వసించారు.

మనిషి ముందు ఒక సత్యసాక్షమైన వాదన వచ్చినప్పుడు దాన్ని ఖండించేందుకు అతని వద్ద ఎలాంటి ఆధారం లేనప్పుడు ఆ వాదాన్ని అంగీకరించి, దానికి భిన్నంగా వ్యక్తిత్వాలను వదిలివేయడం అతనికి అత్యవసరమైపోతుంది. ఈ విధంగా స్పష్టమైన నిదర్శనం

దైవ స్వరూపానికి సంకేతం. ఎవరైతే వాదం కంటే వ్యక్తిత్వానికి ప్రాధాన్యతను ఇస్తారో వారు భగవంతుని కంటే మిధ్యా దైవాలకే ప్రాధాన్యతను ఇచ్చిన వారవుతారు. అలాంటి వారి కొరకు భూమ్యాకాశాలలో ఎక్కడా ఎలాంటి స్థానము ఉండదు. ఇది దైవేతర

శక్తులను దైవంగా స్వీకరించడం లాంటిదే. ఎవరైతే దేవుని ఈ విశ్వంలో దైవేతరులను తన దైవంగా చేసుకుంటాడో, అతను సఫలం అవుతాడనేందుకు ఎలాంటి సాక్ష్యం లేదు.

# 17. వడ్డించిన విస్తరి

దైవం భూమ్యాకాశాల వెలుతురు అని ఖురాన్ లో ఉంది. నూర్ అంటే ప్రపంచమంతా దేవుని గుణ గుణాల అభివ్యక్తి అని అర్థం. సాధు స్వభావ వ్యక్తికి ఇక్కడి ప్రతి వస్తువులో దైవిక మహిమలు గోచరిస్తాయి. ఒక విధంగా చెప్పాలంటే ప్రపంచమంతటా దైవ ప్రసాదితాల సమాహారమే..

దైవాన్ని మనస్ఫూర్తిగా విశ్వసించిన కారణంగా, అతనిలో మేల్కొనే మనస్సాక్షి మూలంగా ప్రపంచమంతటా ప్రతిచోటా దేవుని దివ్య కాంతి కానవస్తుంది. చల్లని కోమలమైన గాలి తెంపర అతని శరీరాన్ని స్పర్శించగానే దైవికమైన ఏదో భాగం తనకు దక్కినట్లే, అతను తాదాత్మ్యం చెందుతాడు. పరవళ్ళు తొక్కే నదీనదాలపై దృష్టి పడగానే దైవ కారుణ్యం పొంగి పొరలుతున్న భావనే అతనికి కలుగుతుంది. పక్షుల కిలకిల రావాలు అతని చెవులకు సోకగానే దైవ కీర్తనలతో అతని హృదయ వీణ ఝుమ్మని మోగుతుంది. పూల పరిమళాలు అతని మనసును పరవశింపజేసినప్పుడు దివ్యమైన సువాసనలో తేలియాడే అనుభూతిని పొందుతాడు.

ఏ విధంగా నైతే విశ్వాసికి స్వర్గం వడ్డించిన విస్తరో, అదే విధంగా ఈ ప్రపంచం అతని కొరకు ఆధ్యాత్మిక సామాగ్రితో నిండి ఉన్న విస్తరి

వంటిది. ఈ ప్రపంచంలోని ప్రతి వస్తువును చూసినప్పుడు మనిషి దాని నుండి గుణపాఠం గరిపే విధంగా అది తయారు చేయబడింది. తద్వారా అందులో వారి కొరకు వొసగబడి ఉన్న దివ్యానుభూతులను పొంద గలుగుతారు.

వృక్షాన్నే చూడండి. అదొక మామూలు కొమ్మల సముదాయమే కానీ, దాని పైనే అత్యంత అందమైన పూలు వికసిస్తాయి. చూడ్డానికి అది ఎండి కొయ్య మాదిరిగానే ఉంటుంది. అంతకన్నా అది ఎండిపోయిన నేలపైనే నిలబడి ఉంటుంది. తరువాత నెమ్మదిగా ఒక ప్రశాంత విప్లవం వస్తుంది. దాని కొమ్మలపై అందాలు విరజిమ్మే పూలు వికసిస్తాయి. కొయ్య కొమ్మలన్నీ రంగురంగుల పూలలో దాక్కుంటాయి

ఇలా ఎందుకు జరుగుతుందంటే, దీన్ని చూసిన మనిషి హృదయం దేవుని పట్ల కృతజ్ఞతా భావంతో నిండిపోవాలని! దైవ స్తోత్రాన్ని ఆలపించాలని! భగవంతుడా!నేను ఒక కొయ్యనే, నువ్వు తలిస్తే నాపై కూడా పువ్వులను వికసింపజేయి. నేనొక మోడు వారిన జీవిని. నువ్వు కోరుకుంటే నా జీవితాన్ని చిగురింపజేయి. నేనొక అర్థరహితమైన ఉనికిని. నువ్వు తలపోస్తే నా జీవితాన్ని అర్థవంతంగా మలుచు. నేను నరకపు అంచులపై నిలబడి ఉన్నాను. నువ్వు కోరితే నన్ను స్వర్గంలో ప్రవేశం కల్పించు. నేను నీకు దూరంగా ఉన్నాను. నువ్వు తలిస్తే ముందుకు లంఘించి నన్ను నీ కారుణ్య ఒడిలోకి తీసుకో, అని మానవుడు వేడుకుంటాడేమోననీ దేవుడు పలుపలు విధాలుగా తన నిదర్శనాలను ప్రస్ఫుటం చేస్తూ ఉంటాడు.

# 18. కేవలం "చేస్తే" సరిపోదు

బక్కెట్టు అడుగు భాగాన రంధ్రం ఉండి, అందులో మీరు పై నుండి నీరు పోస్తే, ఆ నీరంతా బయటికే పోతుంది. బకెట్లో మాత్రం ఏమీ ఉండదు. మనుషులకు కూడా ఇదే వర్తిస్తుంది. మనిషి చేసే ప్రతి ఆచరణ అతని అభివృద్ధికి అర్ధాన్ని ఇవ్వగలిగితేనే అది అసలైన ఆచరణగా మన గలుగుతుంది. మీరు నిరంతరం ఏదో ఒక పనిలో నిమగ్నమై కనిపిస్తూ ఉన్నప్పటికీ, మీరు చేసే ఆ పనులు మీ అంతరంగాన్ని ప్రక్షాళన చేయడానికి దోహదపడకపోతే వాటికి ఏ మాత్రం విలువ లేదు. మిమ్మల్ని చైతన్యపరిచి, మీ అంతరంగాన్ని,మీ మనోమస్తిష్కాలను మేల్కొల్ప గలిగినప్పుడే, సత్యం యొక్క అత్యున్నత స్థాయికి మిమ్మల్ని ఆకర్షించినప్పుడే వాటికి ఒక అర్థం అంటూ ఉంటుంది. ఏదైనా ఆచరణ యొక్క విజయాన్ని, విలువను అంచనా వేయడానికి ఇదే నిజమైన ప్రమాణం. మీలో ఇలాంటి మార్పు ఏర్పడి, అది మీకు ఈ తరహా ఫలితాన్ని ఇవ్వగలిగితే ఆ ఆచరణ అర్థవంతమైనది. ఒకవేళ మీరు చేసే కార్యలు మీకు ఇలాంటి అనుభూతిని కల్పించకపోతే ఆ పని రంధ్రాలతో నిండిన బకెట్లో నీరు పోయడం లాంటిదే...

మీరు ఏం చేస్తున్నారనే విషయం ముఖ్యం కాదు. మీరేమవుతున్నారనేదే చూడదగిన విషయం.. మీరు నిత్యం ఏదో ఒక పనిలో నిమగ్నమై ఉండి, చెప్పుకునేందుకు చాలా ఘనమైన కార్యాలే చేస్తుండవచ్చు. కానీ మీ అంతరంగంలో వాటి స్ఫూర్తికి అతీతంగా శూన్యం ఏర్పడితే, మీరు చేసే కార్యకలాపాలన్నీ వృధా ప్రయాసాలు తప్ప మరేమీ కావు. దాని ఉపమానం ఎలాంటిది అంటే, గాలి ఉండీ ఆక్సిజన్

లభించకుండా, నీరుండీ దాహం తీరకుండా, ఆహారం ఉండీ శక్తిని అందించకుండా, సూర్యుడు ఉండీ వెలుతురు నివ్వకపోవడం లాంటిదే. అలాంటి ఉనికి, ఉనికి లేమితో సమానమే. మీ ఆచరణ మీకు ఆధ్యాత్మిక స్ఫూర్తి నివ్వకపోతే ఆ ఆచరణ నిరర్థకమైనది.

ఒక రాయి మీద నీరు పోస్తే అది తడిసిపోతుంది. దాని చుట్టుపక్కల నీరే కనిపిస్తుంది. కానీ రాయి మాత్రం ఆ నీటి రుచిని ఎరుగదు. ఆ నీటిలో ఉన్న ప్రాధాన్యత గురించి దానికి ఏమాత్రం అనుభవం కలగదు. దానికి భిన్నంగా ఒక దాహంతో ఉన్న వ్యక్తి ఆ నీరు త్రాగినప్పుడు అతని నరాలన్నీ నెమ్మదిస్తాయి. తద్వారా అతను నీటిలోని ఆ రుచిని ఆనందాన్ని ఆస్వాదిస్తాడు... ఈ ఉదాహరణ ద్వారా ప్రజలు మామూలుగా ఏం చేస్తారు? ఏం చేయాలి? అనే విషయం అర్థం అవుతుంది... మనిషి కొన్ని ఆచరణలను సాంప్రదాయ బద్ధంగా ఆచరిస్తుంటాడు. తన నోటి నుండి కొన్ని మాటలు పలుకుతాడు. కానీ అవి అతని గుండెచప్పుడుగా మారవు. మనిషి తన ఇంద్రియాల ద్వారా కొన్ని కార్యాలు చేస్తాడు కానీ అవి అతని ఆత్మను చేరవు. అతను చేసే ఆ చేతలు అతని మనోమస్తిష్కాలలో ఎటువంటి చైతన్యాన్ని కలిగించ లేవు. అయితే అసలు చేయాల్సిందేమిటంటే మనిషి చేసే ప్రతి పని అతని ఆధ్యాత్మిక స్ఫూర్తికి సంకేతంగా మారాలి. అనుక్షణం అతను చేసే పనితో అతని అంతర్గతం సమరసం చెందుతూ ఉండాలి. అతని భౌతిక చర్యలు ఆధ్యాత్మిక అనురక్తికి అవలీలగా మారాలి. మనిషి తాను చేసిన పనిలో పరమార్థం గ్రహించగలగాలి. మీరు చేసే కార్యాలు మీ మనో గతాన్ని మార్చేవై ఉండాలి. లేని యెడల నీటితో తడారినప్పటికీ

ఎలాంటి రుచి రసానుభూతిని ఎరుగని రాయి మాదిరి గానే అవి మిగిలి పోతాయి.

## 19. మాటలకు అందని మహిమలు

మిస్టర్ లెస్లీ బ్రౌన్ ఉత్తర ఇంగ్లాండు కు చెందిన ట్రక్కు డ్రైవర్. అతనికి సంతానం కలగలేదు. అతని భార్య శరీరంలో కొన్ని జన్యుపరమైన మార్పుల వల్ల వారిద్దరి వీర్య కణాలు గర్భంలో కలవలేదు. వారసులు లేరని నిరాశ చెందిన వారికి, సకాలంలో సైన్సు సహాయ పడింది. ఈ రంగంలో ఎన్నో ఏళ్లుగా ప్రయోగాలు చేస్తున్న లండన్ కి చెందిన డాక్టర్ ప్యాట్రిక్ స్టాప్ స్టో తన లేబరేటరీ లో లెస్లీ బ్రౌన్ వీర్య కణాలను తీసి, అతని సతీమణి గర్భం నుండి అండాన్ని తీసుకున్నాడు. ఆ రెండిటిని ఓ ప్రత్యేకమైన టెస్ట్ ట్యూబ్లో ఉంచాడు. ప్రకృతి సహజ వ్యవస్థ ప్రకారం ఆ రెండూ కలిసి ఫలదీకరణం చెందాయి. నాలుగు రోజులు తర్వాత ఆ డాక్టరే దాన్ని కృత్రిమంగా గర్భంలో ప్రవేశపెట్టాడు. ఇప్పుడు తల్లి గర్భంలో ఆ అండం పెరగనారంభించింది. ప్రయోగం విజయవంతమయ్యింది. ఆగస్టు 1978 న చరిత్రలోని మొదటి ‘‘టెస్ట్ ట్యూబ్ బేబీ’’ జన్మించింది. ఈ మొత్తం ప్రక్రియ ఫోటో తీయబడింది. జన్మనిచ్చిన తర్వాత దాన్ని పూర్తిగా టెలివిజన్ పై చూపించడం జరిగింది.

టెస్ట్ ట్యూబ్ బేబీ తండ్రి(లెస్లీ బ్రౌన్)ని ఈ మొత్తం ప్రక్రియ పై వ్యాఖ్యానించమని అడిగినప్పుడు అతను అద్భుతం... అన్నాడు. ఈ ఒక్క మాట తప్ప మరేమీ మాట్లాడలేకపోయాడు.

దుఃఖపు క్షణాలు సంతోషపు క్షణాల కన్నా దారుణంగా ఉంటాయి.

ఆగస్టు, 26, 1978న భారత నావికాదళ అధికారి భార్య శ్రీమతి ఓమా చోపడా తన ఇద్దరు పిల్లలైన గీత (17 )సంజయ్ (15)న్యూఢిల్లీలో దారుణంగా హతమార్చబడ్డారన్న విషయాన్ని తెలుసుకుని దాదాపు 7 గంటల దాకా నోటి ఒక్క మాట కూడా మెదల్లేని దారుణ స్థితిలో కి జారుకుంది.

విషయమేమిటంటే ప్రభావం ఎంత ప్రబలంగా ఉంటుందో మాటలు అంతే చతికిలపడి పోతాయి. మనిషి అమితమైన సంతోషంలో ఉన్నప్పుడు కూడా ఎక్కువ మాట్లాడలేడు. అత్యంత దుఃఖంలో ఉన్నప్పుడు కూడా అతనికి మాట్లాడడం సాధ్యపడదు. మరి ధర్మం , ముస్లిం సమాజ సమస్యలపై ప్రతిరోజూ పదాల నదులను ప్రవహింప చేసే వారిని చూస్తే, ప్రతిస్పందించే విషయంలో అందరికన్నా ఎక్కువ గా వారే వెనుకబడి ఉన్నారనే విషయం ఇట్టే తెలిసిపోతుంది. దుఃఖంలో మునిగి ఉన్న వ్యక్తి మౌనంగా ఉండిపోతాడు తప్ప తన పద ప్రయోగాలతో భాషాభావాల కుస్తీలు చేపట్టడు.

వాస్తవమేమిటంటే ప్రజలు తమ దైవాన్ని శ్రేయోభిలాషి రూపంలోనూ, నేరస్తులను పట్టుకునే నైపుణ్యుడి గానూ గ్రహించలేదు. ఈ రెండు రూపాలలో, దేవున్ని ఏ రూపంలో నైనా ఆదరించి ఉంటే అంతం కాని ఈ మాటల భండాగారానికి అలవాటు పడేవారు కాదు.

## 20. ఆజమాయిషీ

అబ్రహాము తన కుమారునికి బలి ఇస్తున్నట్లు కల గన్నారు. అంతే తడువుగా, తన కలను నిజం చేసేందుకు అబ్రహాము సన్నద్ధమయ్యారు. కానీ ఆయన తన కొడుకును వధ చేసేందుకు గొంతుపై కత్తిని పెట్టగానే

ఆకాశ వాణి వినిపించింది. ఇక చాలు! మీరు మీ కలను నిజం చేసి చూపారు అని. ఆ తరువాత ఓ ప్రత్యేకమైన పొట్టేలును దానికి బదులుగా ఇవ్వడం జరిగింది. ఆయన తన కుమారుని బదులు ఆ పొట్టేలును బలిచ్చారు.

ఈ సంఘటన ద్వారా తెలిసేదేమిటంటే, తరచూ త్యాగం కోరడం జరుగుతుంది కానీ ఆ త్యాగం తీసుకోబడదు. గొంతుపై కత్తిపెట్టి గొంతు కోసేందుకు సిద్ధపడిన మరుక్షణమే ఆ కత్తిని గొంతు నుండి వేరు చేయడం జరుగుతుంది.

ఈ ప్రపంచంలో మనిషి అసలు అజమాయిషి మానసికమైనదే తప్ప శారీరకమైనది కాదు. దైవం మనిషి సంకల్పాన్ని తరచి చూస్తాడు తప్ప త్యాగాన్ని కాదు. దైవం ఎప్పుడూ ఎవరినీ, అనవసరమైన కష్టాలకు గురి చెయ్యడు కానీ తనను తాను ఆ కష్టాలకు లొంగిపోయానని నిజమైన రుజువును ఇచ్చి నిరూపించుకున్నప్పుడే, అతనికి ఆ కష్టాల నుండి ఉపశమనం లభిస్తుంది.

ఎవరైతే త్యాగమార్గానికి భయపడి పారిపోతారో, వారు కేవలం కారుణ్య ప్రదాత దయామయుడయిన ఆ దైవాన్ని విశ్వసించడం లేదని నిరూపించుకుంటున్నారు. దైవం దయామయుడు. అందరిలో అత్యంత దయగలవాడు అతను తన ప్రియమైన దాసుల పట్ల, తండ్రి తనయుని పట్ల చూపే ప్రేమ వాత్సల్యాల కన్నా అమితమైన వాత్సల్యాన్ని చూపేవాడు. అలాంటప్పుడు త్యాగమార్గం నుండి పారిపోవడం దేవుని పట్ల విశ్వాస ఘాతుకానికి పాల్పడినట్లే. అయితే దేవుడు తీసుకునే దానికంటే ఇచ్చేదే ఎక్కువ. అబ్రహాము కేవలం తన కుమారున్ని మాత్రమే

దైవానికి సమర్పించారు. కానీ దైవం ఆయనకు మొత్తం ప్రాపంచిక నాయకత్వ బాధ్యతలను అప్పగించాడు.

మనిషి ఎలాంటి రక్షణ లేకుండా దైవ మార్గాన్ని అనుసరించాలని కోరుకోవాలి. ఆ మార్గంలో అవసరమైతే త్యాగం చేయాల్సి వచ్చినప్పుడు సైతం ఏ లోటు చేయకూడదు. దాంతోపాటు తన తండ్రి కన్నా అత్యంత దయామయుడు, తనను అనుక్షణం చూస్తున్నాడనే నమ్మకాన్ని మనసులో పాదుకోవాలి. దైవం ప్రతి మనిషిని కచ్చితంగా పరీక్షిస్తాడు. అతను నాశనానికి గురయ్యే ముందు మళ్లీ తానే చేరదీసి పైకి లేపుతాడు.

తండ్రి పిలుపును నమ్మని ఆ కొడుకు ఎంత వింతైన కొడుకు. దైవం పై తన నమ్మకాన్ని పోగొట్టుకున్న దాసుడు ఎంత వింతైన దాసుడు.

## 21. ఎలాంటి వ్యత్యాసం లేదు

ఒక వ్యక్తి చెట్టు కింద విశ్రాంతి తీసుకుంటున్నాడు. అటుగా అతని స్నేహితుడు వెళ్లాడు. ఆయన అతన్ని పిలిచి ఓ, నా సోదరా! నువ్వు వెళ్లి కొన్ని కట్టెలను కొట్టుకొని రాకూడదూ అన్నాడు.

దానికి, నిద్రిస్తున్న వ్యక్తి ఎందుకూ? సందేహంగా అడిగాడు. నువ్వు ఆ కట్టెలను అమ్మి డబ్బును కూడ బెట్టుకోవచ్చు. దానితో ఒక గాడిదనుకొని, మళ్లీ ఆ కట్టెలను గాడిదపై వేసుకొని ఇంటింటా తిరిగి అమ్ముకోవచ్చు. అలా ఆ విధంగా మరింత సంపాదించి ఒక ట్రక్కును కొనుగోలు చేసే సమయం వస్తుంది. అప్పుడు నీ వద్ద రంపపు యంత్రం, అలాగే నీ సంపద అభివృద్ధి చెంది ఇంకా అనేక ట్రక్కులు ఉంటాయి.

ఇదంతా ఎందుకు? అని మళ్లీ నిద్రిస్తున్న వ్యక్తి అడిగాడు.

దానికా వ్యక్తి, నువ్వు లక్షాధికారివి అవుతావు. సుఖంగా జీవితం గడుపుతావని అన్నాడు.

ఇప్పుడు నేనేం చేస్తున్నానని నువ్వు అనుకుంటున్నావు. అని మళ్ళీ అడిగాడతను.

అంటే ఇక్కడ మనిషి ఒక కోటను, బంగ్లాను నిర్మించి పొందాలనుకునే విశ్రాంతి చెట్టు నీడలో సైతం పొందగలుగుతున్నాడు. చూసేవారి దృష్టిలో వీరిద్దరి మధ్య ఖచ్చితంగా వ్యత్యాసం ఉంది కానీ ప్రశాంతంగా విశ్రాంతి తీసుకునే ఇద్దరు వ్యక్తుల మధ్యనైతే ఎలాంటి వ్యత్యాసము ఉండదని మనం చెప్పవచ్చు. ఎందుకంటే చెట్టు కింద నిద్రిస్తున్న మనిషికి ఉండే ప్రశాంతత బహుశా బంగ్లాలో నిద్రిస్తున్న వ్యక్తికి ఉండదేమో .

ఒక వ్యాపారవేత్త ఒక సారి నన్ను తను కొత్తగా కట్టిన ఇల్లును చూపించేందుకు తీసుకెళ్లారు. అది రెండంతస్తుల అతిపెద్ద భవనం. ప్రతి ఒక్కరికి ప్రత్యేక గదులు, అవసరమైన అన్ని సదుపాయాలు అందులో ఉన్నాయి. ఇల్లంతా విలువైన తివాచీలు, తలుపులు, కిటికీలు అందమైన కర్టెన్లతో కప్పబడి, ప్రతి గదిలో అత్యున్నతమైన ఫర్నీచర్ ఉంది. మొత్తానికి ఇల్లంతా ఆధునిక సరంజామాల షోరూమ్ లా కనపడింది.

కొంతసేపు, నేను అందమైన జైలులో బందీనయ్యానా అన్నట్లు అనిపించింది. ఈ భవనం ఓ బహిరంగ ప్రదేశంలో ఉంది కానీ ప్రకృతి సహజమైన వస్తువులన్నిటికీ అతీతంగా రకరకాల కృత్రిమ వస్తువులతో

నిండి ఉంది. ఎక్కడికక్కడ సూర్య రశ్మి జొరబడని విధంగా విద్యుత్ దీపాల అలంకరణలతో నిండి ఉంది. ప్రతి రూములో ఎయిర్ కండిషన్ అమర్చబడి ఉంది. ఎక్కడా ప్రకృతి సహజమైన గాలి వెలుతురు వచ్చే ఆస్కారమే లేకుండా ఉంది. గోడలపై అత్యున్నతమైన మానవ కళా సౌందర్యాలు తలపిస్తున్నాయి. కానీ ప్రకృతి కళను చూసేందుకు ఏ ఒక్క కిటికీ తెరిచి లేదు. గదిలో మ్యూజిక్ ఏర్పాటు కూడా ఉంది కానీ బయట చెట్లపై పక్షుల కిలకిలా రావాలు వినే మార్గాలన్నీ మూసుకుపోయాయి. అయ్యో! ఆధునిక నాగరికత మనిషిని ప్రకృతి సహజ సౌందర్యాల నుండి ఎంత దూరం చేసిందో!

## 22. 55 ఏళ్ల తర్వాత

ఢిల్లీలోని తయ్యిబా మెడికల్ కాలేజీలో ఓ రోజు రాత్రి పూట క్లాసులు జరిగాయి. తద్వారా ఉద్యోగస్తులు సైతం అందులో చేరి తమ విరామ సమయాల్లో మెడికల్ ప్రాక్టీసు చేసేందుకు గానూ ఈ విధమైన ప్రక్రియకు పూనుకున్నారు. అందులో ప్రవేశం పొందిన వారిలో మిస్టర్ రీచ్ దత్త ఒకరు. ఆయన అకౌంటెంట్ గా ఆఫీసులో పనిచేస్తారు. దాంతోపాటు రాత్రిపూట జరిగే తరగతులకు హాజరయ్యి బి .ఐ .ఎం. ఎస్ కోర్సు చేస్తున్నారు. 1955లో జరిగిన సంఘటన ఇది. ఆయన ఉపాధ్యాయుడు డాక్టర్ అన్వర్ అహ్మద్ సాహెబ్ ఓసారి ఆయన్ని ఇలా అడిగారట. మీరు మంచి ఉద్యోగంలో ఉన్నారు. అయినా ఈ బి. ఐ .ఎం. ఎస్ కోర్సులో ఎందుకు జాయిన్ అయినట్టు అని.

దానికాయన జవాబుగా, ఉద్యోగం 55 సంవత్సరాలది, కానీ

జీవితం వందేళ్లది. ఉద్యోగ విరమణ తర్వాత కూర్చొని ఏం చేయను అంటూ ఆయన తన ఆందోళనను వెలిబుచ్చాడు.... ఒక వ్యక్తి మరణాన్ని 55 సంవత్సరాలుగా పరిగణించి, ఇకపై సుదీర్ఘ జీవితాన్ని ప్రతీకాత్మకంగా "వంద సంవత్సరాలు"గా పరిగణిస్తే ప్రతి వ్యక్తి ఈ ప్రశ్నను విస్తృత కోణంలో ఎదుర్కొంటున్నట్లు తెలుస్తుంది. ప్రతి వ్యక్తికి ఈ ప్రపంచంలో తన "55 ఏళ్ల "చింతనే ఉంది తప్ప ఎవరికీ తన "వందేళ్ళ" గురించి ఎలాంటి ఆందోళన లేదు.

ప్రతి మనిషి ఈ 55 ఏళ్ల ప్రాపంచిక జీవితంలో ఎంతో చురుగ్గా ఉంటాడు. తన శక్తినంతా ధారబోసి దాని నిర్మాణంలో తలమునకలై ఉంటాడు. ఆ క్రమం లో జీవితం లో ఏర్పడే ఒడిదుడుకులు, ఎత్తు పల్లాలన్నిటినీ అతను క్షుణ్ణంగా అర్థం చేసుకుంటాడు. అందులో ఏ అవకాశాన్ని జార విడుచుకోడు.

మరోవైపు మరణం తర్వాత మొదలయ్యే వందేళ్ళ జీవితం గురించి ఎవరికీ ఏమీ పట్టదు. మనిషి ఆలోచించాల్సిన, క్రియాత్మక అవసరాన్ని కూడా గ్రహించడు. తన ముందు ఉండే జీవితం 55 ఏళ్ల జీవితమే, కానీ మృత్యువు తర్వాత అనుభవించే జీవితం "వందేళ్ళ జీవితం" అనీ, ఈ జీవితం కోసం ఎలాంటి సంసిద్ధత లేకపోతే మృత్యువు తరువాత వచ్చే "వందేళ్ళ"లో నేను ఏం చేయగలను అనే కనీసం నోటిమాట చెప్పేవాడు ఎవరూ కానరాడు. ఈ సంక్షిప్తమైన, సూక్ష్మమైన జీవితం కోసం ఎన్నెన్నో పాట్లు పడతాడు కానీ సుదీర్ఘమైన జీవితం కోసం ఏమీ చేయడానికి ఇష్టపడని మనిషి ఎంత విచిత్రుడు! (జనవరి 26, 1984)

ఇంచుమించు ఇదే పరిస్థితిని ప్రవచనంలో ఈ విధమైన పదాలలో

వివరించడం జరిగింది. నేను నరకం కన్నా తీవ్రమైన విషయాన్ని ఏదీ చూడలేదు. దాని నుండి పారిపోయే వ్యక్తి నిద్రిస్తున్నాడు. స్వర్గం కన్నా విలువైన వస్తువు ఏది చూడలేదు కానీ దాన్ని కోరుకునే వాడు నిదుర మత్తులో జోగుతున్నాడు.

# 9వ భాగం

# దైవదాస్యం

# 1. భక్తి ప్రపత్తులు అంటే

నీలిమా దేవీ భారతదేశానికి చెందిన నృత్యకారిణి. ఆమె నాట్యాన్ని ఒక దివ్యమైన కళగా భావిస్తుంది. ఆమె తన కళ లో ఎంత గా లీనమై పోయిందంటే తాను నృత్య రూపంలో వ్యక్తపరచు కోదలుచుకున్నది వ్యక్తపరచలేకపోతుందని భావిస్తుంది. ఈ మార్గంలో ఆమెకు శారీరక కదలికల పరిమితి అడ్డంకి గా మారుతుంది. ఒక ఇంటర్వ్యూలో ఆమె శారీరక కదలికలు ఎక్కడ ముగిస్తాయో అక్కడ నృత్యం ప్రారంభ మవుతుంది అని చెప్పుకొచ్చింది.

The dance starts where the gymnastics end

జిమ్నాస్టిక్స్ ముగిసే చోట నృత్యం ప్రారంభమవుతుంది.

తాను డాన్స్ ను తన వృత్తిగా చేసుకోలేదని నీలిమ దేవి చెప్పుకొచ్చింది. అది నాకు ఒక జీవన విధానం అంటూ, ఇంటర్వ్యూ చేసిన వ్యక్తి మాటల్లో చెప్పాలంటే, నృత్యం లేని జీవితాన్ని ఊహించుకోలేనని, తాను డాన్స్ చేయనప్పుడు తన జీవితంలో శూన్యం ఏర్పడుతుందనీ, అలాంటి క్షణాల్లో ఆమె జీవితంలో తాను దృష్టి సారించే కేంద్ర బిందువు అంటూ ఏదీ ఉండదని చెప్పుకొచ్చింది.

She says when she is not dancing she feels empty there is no focal point in her life at such moments.

ఆ నృత్యకారిణి దేన్నయితే, తన జీవిత విధానం (way of life) అని పేర్కొన్నదో దాని మారుపేరే భక్తి ప్రపత్తత అంటే. పైన పేర్కొన్న కోట్ తో తెలిసేదేమంటే, కళ యొక్క ఆరాధన ఒక నర్తకిలో పుడితే,

అది ఆమెలో లోతైన భావోద్వేగాలను జనిస్తుంది. ఆ భావోద్వేగాలు నృత్యమే తన జీవితంగా మలుచుతాయి. ఆమెలో భావోద్వేగాల ఎలాంటి తుఫాను తలెత్తుతుందంటే దాన్ని వ్యక్తీకరించేందుకు ఆమెకు మాటలు సరిపడవు. తన నృత్యం ద్వారా తను చెప్పాలనుకున్న దానికంటే చాలా తక్కువ చెప్పగలిగిందని ఆమె భావిస్తుంది. అది లేకుండా ఆమె జీవితం శూన్యంగా తోస్తుంది. దాని నుండి విడిపోతే తనను తాను కేంద్రీకరించుకునేందుకు కేంద్ర బిందువు అనేది ఏది ఉండదని అనుకుంటుంది.

భగవంతుని ఆరాధనా విషయం కూడా ఇంతే. ఇది దైవిక నృత్యం లాంటిది. దైవ దాసుడు తన ప్రభువును కనుగొన్నప్పుడు అతని కోసం ఆ విషయం అతని హృదయాల మాటలను మీటే వాయిద్యం అవుతుంది. పైన పేర్కొన్న ఉపమానంలో మాదిరి, ఒక కళాభిమాని పరిస్థితి ఎలా ఉంటుందో, అతని పరిస్థితి అలానే ఉంటుంది. దైవం అతని ఉనికి కి కేంద్రబిందువై పోతాడు. భగవంతుడి నుండి వేరైన తన జీవితం శూన్యంగా తోస్తుంది. భగవంతుని గురించి వర్ణించేందుకు పదాలు దొరకనంత లోతైన భావాలు అతనిలో తలెత్తుతాయి.

## 2. దైవానికి భయపడేవారు

ఈ ప్రపంచంలో మూడు విధాల వ్యక్తులు ఉంటారు. మొదటి రకం, దేవుని పట్ల భయం లేని వారు, తమ నోటితో దైవ నామాన్ని జపించినప్పటికీ, వారి హృదయ కవాటాలలో దైవభీతి కి ఏమాత్రం స్థానం ఉండదు. వారు తమ ఇష్టానుసారం స్వేచ్ఛగా జీవిస్తారు. వారి ముందు ప్రాపంచిక ప్రయోజనాలు తప్ప మరో విషయము ఉండదు.

చేసే పనిలో లాభం ఉంటే దాని వైపు పరిగెడడం, లేకపోతే నష్టపోతామనే భయం ఆవహించినప్పుడు, దాని నుండి నిష్క్రమించడం. ఇదీ వారి విధానం. సూత్రప్రాయంగా ఒక విషయ సత్యసంధత రుజువు అయితే, వారి దృష్టిలో ఏమాత్రం దాని ప్రాముఖ్యత ఉండదు. వారు నిత్యం "నిదర్శనాలకు" బదులు తమ "స్వప్రయోజనాలకే" ప్రాధాన్యం ఇస్తారు. ఏదైనా పని చేస్తున్నప్పుడు ఆ విషయంలో దేవుని అభీష్టం ఏమిటో దేవుని ముందు ఎందుకు నిర్దోషులుగా విడుదల కావాలో, దాని గురించి ఆలోచించరు. వారి ఆత్మ వారిని ఎక్కడ ప్రోద్బలం చేస్తే అక్కడ లొంగిపోతారు. వారి మనస్సాక్షి ఎక్కడ అహాన్ని ప్రదర్శించమని కోరుతుందో, అక్కడ తమ అహంభావాన్ని చాటుకుంటారు. దైవం పట్ల ఎంతో నిర్భయంతో తమ జీవితాలను గడుపుతారు. తుదకు ఈ ప్రపంచం నుండి నిష్క్రమించి దేవుని న్యాయస్థానంలో తమ కర్మల విచారణ కొరకు వెళ్లి పోతారు.

రెండవ వర్గం వారు ఎవరంటే, వారిలో ధర్మాధర్మాల విచక్షణా జ్ఞానం ఉంటుంది. మృత్యువు తరువాత దైవం ముందు తమ కర్మల గురించి జవాబు చెప్పుకోవాల్సి ఉందనే విషయం వారిని వెంటాడుతూ ఉంటుంది. సాధారణ పరిస్థితుల్లో వారు దైవానికి భయపడి జీవితం గడుపుతారు. దైనందిన జీవితంలో ఇతరుల హక్కులను హరించడం, లేక అనైతికతకు పాల్పడే ఎలాంటి పనులు వారు చేయరు. అయితే తమ మానసిక సందిగ్ధతల నుండి వారు పైకి లేవరు. వారి మనసుల్లో దాగి ఉన్న మనోభావాలను పరిగణనలోకి తీసుకునేంతగా వారి దైవభీతి భాసిల్లదు. అసాధారణమైనటువంటి సందర్భాలు తలెత్తినప్పుడు, అకస్మాత్తుగా వారు భిన్న మనుషులుగా మారిపోతారు. కొన్నిసార్లు ఒకరిపై

ప్రేమ, మరి కొన్ని సార్లు ఒకరిపై ద్వేష భావన, కొన్నిసార్లు తమ స్వంత గౌరవ ప్రపత్తుల ప్రశ్న వారిపై ఎంతగా ప్రబలుతుందంటే, వారి దైవభీతి దాని కింద ఖననమైపోతుంది. ఇలాంటి ప్రక్రియ తరచూ అవ్యక్తంగా సంకల్పితంగా జరిగిపోతుంది. కనుక తమ భావోద్వేగాలు వారి పై చేసిన దాడిని కనుగొనలేక పోతారు. స్వీయ నియంత్రణా మార్గం ద్వారా తమను తాము సచ్ఛీలమైన భక్తి పరాయణతల మార్గంపై ఉంచుకునే బహు కొద్ది అవకాశాలు మాత్రమే లభిస్తాయి. సాధారణ పరిస్థితుల్లో భక్తి పరాయణతతో జీవించే వ్యక్తి అసాధారణమైన పరిస్థితుల్లో మొదటి వర్గం వారి మాదిరిగా మారిపోతారు.

ఇక మూడవ వర్గంలోని మనిషి ఎలాంటి వాడంటే, అతను పూర్తిగా దైవానికి భయపడేవాడు అయి ఉంటాడు. దైవాన్ని కనుగొనడంతో పాటు తన స్వీయాన్ని పూర్తిగా కనుగొన్నవాడు. అలాంటి వ్యక్తి సాధారణ పరిస్థితుల్లో దైవానికి భయపడటమే, కాక అసాధారణమైన పరిస్థితుల్లో సైతం దైవభీతిభక్తి పరాయణతలకు ఆలవాలమై కనిపిస్తాడు. ఒకరి ప్రేమ అతన్ని నిర్భయ మార్గంలో నడిపించాలనుకున్నప్పుడు, తక్షణమే దాన్ని గమనిస్తాడు. ఒకరిపై దాగి ఉన్న ద్వేషం, అతని నరాల్లో తేలుతున్నప్పుడు, అన్యాయానికై ప్రేరేపించినప్పుడు వెంటనే అప్రమత్తమవుతాడు. దానికి వ్యతిరేకంగా నిలబడతాడు. వ్యక్తిగత గౌరవ మర్యాదల ప్రశ్న అతని ముందు ఉత్పన్నమైనప్పుడు, అతని మనస్సాక్షి సత్యాన్ని నొక్కి చెప్పకుండా నిరోధించినప్పుడు, ఏ మాత్రం ఆలస్యం చేయకుండా తన తప్పులన్నిటినీ తెలుసుకుంటాడు. ఆ విధంగా తన తప్పులను తెలుసుకొని తనను తాను మెరుగుపరుచుకుంటూ ఉంటాడు. నిరంతరం జవాబుదారీ తన భావం అతన్ని అత్యంత నిష్పక్షపాత దృష్టితో

చూసేంత స్థాయికి చేరవేస్తుంది. మరో మాటలో చెప్పాలంటే తనను తాను యదార్ధమైన దృష్టితో, ఆ దేవుడు అతన్ని గమనిస్తున్నాడనే భావంతో చూడడం ప్రారంభిస్తాడు.

## 3. ధర్మ పరాయణత

ధర్మపరాయణత అంటే వ్యక్తి తన స్వీయ స్థాయిలో ధార్మికుడిగా మారడం అన్నమాట. తన అహాన్ని అణచివేసి తనలో దైవ భీతిని పెంపొందింప చేసుకోవడమే ఇస్లాం యొక్క అసలు సారాంశం. ప్రజలు తమలో తాము జీవించడానికి బదులు దైవంలో జీవిస్తూ, ఇహ లోకానికి బదులు పరలోకమే తమ లక్ష్యంగా చేసుకున్నప్పుడే, పొందడం కంటే పోగొట్టుకోవడమే వారికి ప్రియప్రదమైనప్పుడే వారు ధర్మాన్ని పొందినట్లు. తమ దైవంతో తమ సంబంధాన్ని మెరుగుపరుచుకున్నట్లే.

మనిషి అనేక పరిస్థితుల్లో స్థూల జీవితాన్ని గడుపుతాడు. కనుక తన లోపలి కన్నా, వెలుపలి జీవితంలో ఏదైనా ఒక వ్యాపకాన్నిచ్చే ధర్మాన్ని అతను అతి త్వరగా అంగీకరించేందుకు సిద్ధమవుతాడు.

లౌడ్ స్పీకర్ల స్థాయిలో కేకలు వేసే కార్యక్రమాన్ని ఇచ్చే ధర్మం, లేక జల్సాలు ఊరేగింపు స్థాయిలో తమ ఘనకార్యాలను ప్రదర్శించే అవకాశాన్ని పొందే ధర్మం, ప్రయాణం, పర్యాటకాల మసాలాలు కలగలసిన మతం, పాలకులను తిట్టిపోసే అవకాశాన్ని అందించే ధర్మం, పరస్పరం చర్చా గోష్ఠిల అభిరుచులను పెంపొందించే ధర్మం, టెంట్లు షామియానాలు వేసి అన్న పానీయాల సందడి చేసే అవకాశాలున్న ధర్మం, ఇతరులను కాల్చి చంపి ప్రాణాలతో హాహాకారాలు చేసే దృశ్యాలను చూసే అదృష్టం ఉన్న ధర్మం, ఇతరుల డబ్బుతో తమ

స్వేచ్ఛా నాయకత్వాన్ని స్థాపించే అవకాశాలు ఉన్న ధర్మం. ధార్మిక స్వరూపాలు కలిగి ఉన్న ఈ రూపాలన్నీ తన స్వీయ ప్రపంచానికి వెలుపల ఉన్న రూపాలే.... అందుకే ఆయా వ్యక్తులు తమను తాము రక్షించుకునీ, తమ సత్యసంధతను చాటుకొని ధార్మికులుగా మారేందుకు అలాంటి ధర్మం వైపు దూసుకుపోతారు.

తనలో తాను ప్రయాణించడానికి మారుపేరే ధర్మం అంటే. తన నుండి అహంకారపు కిరీటాన్ని వేరు చేయడమే ధర్మం అంటే. ధర్మం అంటే తనలో తాను తొంగి చూసుకోవడమే ఇతరుల తప్పులను ఎంచడంలో ప్రావీణ్యం పొందడం కాదు. వృక్షం తనలో తానే జీవిస్తుంది. అలాగే ఒక విశ్వాసి తనలో తానే జీవిస్తాడు. ఒక వృక్షం సారవంతమైన నేలలో తన మూలాలను స్థాపించగలిగినప్పుడే, అది వృక్షంగా మారుతుంది. అలాగే విశ్వాసి దేవుని మట్టిలో పెరిగే, ఒక ఆధ్యాత్మిక వృక్షం లాంటి వాడు. అతను భూమ్యాకాశాల నుండి విశ్వాసం అనే జీవనాధారాన్ని తీసుకొని అభివృద్ధి వైపు వృక్షం మాదిరిగా అడుగులేస్తూ ఉంటాడు. చివరికి భగవంతుని లోకాలకు చేరుకుంటాడు.ఆ లోకానికి మారుపేరే స్వర్గం.

# 4. ఇంద్రియ వాదం

దివ్య ఖురాన్ లో దైవ స్వీకృతి పొందిన దాసుల గురించి ఈ విధంగా సెలవివ్వడం జరిగింది. వారు అగోచరమైన విషయాలను విశ్వసిస్తారు. స్వీకృతి పొందని దాసుల గురించి ఇలా సెలవివ్వడం జరిగింది. వారు కేవలం ప్రాపంచిక స్థూలప్రాయమైన విషయాలనే తెలుసుకుంటారు.

దీని ద్వారా దైవేతరుల ఆరాధన ఏమిటో, ఏకేశ్వరోపాసన అంటే ఏమిటో అర్థం చేసుకోవచ్చు. పదాన్ని మార్చి చెప్పదలుచుకుంటే ఈ విధంగా చెప్పవచ్చు. దైవేతరుల ఆరాధన అంటే యదార్ధ వాదాన్ని ఇంద్రియ స్థాయిలో కనుగొనడం. ఏకేశ్వరోపాసన అంటే యదార్థవాదాన్ని అతీంద్రియ స్థాయిలో కనుగొనడం. దైవేతరుల ఆరాధన చేపే వ్యక్తి తన ఊహ ద్వారా కళ్ళతో చూడగలిగే దేవుళ్ళనే తెలుసుకుంటాడు. దానికి విరుద్ధంగా ఏకేశ్వరోపాసకుడు అదృశ్యమైన అగోచరమైన భావనాత్మక దృష్టితో చూడగలిగే దైవాన్ని కనుగొంటాడు. ఏకేశ్వరోపాసక విశ్వాసి అగోచరమైన విషయాలను విశ్వసిస్తాడు. దైవేతరుల ఆరాధకుడు తన కళ్ళకు కనిపించే విషయాలనే విశ్వసిస్తాడు.

అవిశ్వాసి కనిపించే విషయాలలో జీవిస్తాడు. విశ్వాసి అగోచరమైన విషయాలలో జీవిస్తాడు. అవిశ్వాసి అన్వేషణ ఇంద్రియాల ఆధారంగా సాగుతుంది కానీ విశ్వాసి అన్వేషణ మేధోపరమైన స్థాయిలో జరుగుతుంది. అవిశ్వాసి తాను కళ్ళతో చూసి తెలుసుకునే విషయాల వరకే చేరగలడు కానీ విశ్వాసి తన మేధోపరమైన జ్ఞానం ద్వారా ఆలోచించి చేరగలిగే విషయాలను సైతం చేరుకుంటాడు.

చరిత్రలోని ప్రతి యుగంలో మనిషి మార్గభ్రష్టుడు అయ్యేందుకు ఇదే ఒక పెద్ద కారణం అయ్యింది. ప్రవక్తలు ప్రజలను దైవం వైపు పిలిచేవారు. కానీ దైవం అగోచరమైన శక్తి కనుక బహు కొద్ది మంది మాత్రమే ఆ దైవం వైపు దృష్టి సారించేవారు. అనేకమంది తమ కళ్ళతో చూడగలిగే ఇంద్రియ వస్తువులు విషయాలను తమ కేంద్ర బిందువుగా చేసుకున్నారు. కనుక వెలుగులను విరజిమ్మే నక్షత్రాల నుండి సముద్రాలు

పర్వతాలు అన్నిటినీ పూజించే మనస్తత్వం కలిగి ఉండేవారు. ఆయా ప్రవక్తల సందేశాన్ని తిరస్కరించేందుకు అతిపెద్ద కారణం ఆ రోజుల్లో ఏమై ఉండేదంటే, వారి సంబోధితులు కేవలం గోచరమైన దైవాలనే కనుగొన్నారు. కనుక ప్రవక్తల నోట అగోచరమైన దైవాల పిలుపు విని వారు ప్రభావితులు అవ్వలేకపోయారు.

నేటికీ పెద్దలను ప్రముఖులను పూజించే మానసికమైన ధోరణి కూడా ఇదే. దైవం కళ్ళకు కనిపించడు కాబట్టి భగవంతుని గొప్పతనాన్ని ఆ ప్రజలు గ్రహించలేరు. పెద్దలు, ప్రముఖ వ్యక్తిత్వాలు కనిపిస్తారు కాబట్టి ప్రజలు వారి గొప్పతనాన్ని గ్రహించి వారిని పూజించడం ప్రారంభిస్తారు. ఇంద్రియ వాదం అనేది ప్రముఖులను పూజించడానికి మారుపేరు. అతి తక్కువ మంది ఈ వాస్తవాన్ని కానగలుగుతారు.

# 5. దైవ సమర్పణకు కొలమానం

మనిషి తన స్వభావం, పరిస్థితుల రీత్యా ఎల్లప్పుడూ బాహ్య సహాయాన్ని కోరుకుంటాడు. తన లోపాలను పూడ్చే, ఆత్మవిశ్వాసానికి ఆలంబనగా ఉండేటటువంటి అస్తిత్వాన్ని జీవితంలో కి స్వాగతించడం అంటే అతన్ని తన దైవంగా చేసుకోవడమే. మనిషి ఏదైనా అస్తిత్వాన్ని తన దైవంగా చేసుకున్నప్పుడు ప్రేమ, వాత్సల్యం, భక్తి భావాలు ఆయనకే ప్రియతమమై పోతాయి. స్వతహాగా మనిషి తన స్వభావం రీత్యానూ మరొకరి పట్ల గాఢమైన ప్రేమకు లోనవుతాడు. అలా మరొకరిని గాఢంగా ప్రేమిస్తున్నట్లయితే ఆ అస్తిత్వం అతని దైవమే అయి ఉండాలి.

ప్రస్తుత ప్రపంచంలో దేవుడు కనిపించడు కాబట్టి భౌతికవాది అయిన మనిషి సహజంగా కనిపించేటటువంటి అస్తిత్వాలలో మరొకరిని

భగవంతునికి ఇవ్వాల్సిన ఆ స్థానాన్ని ఇచ్చేస్తారు. అయితే ఆ అస్తిత్వాలు తరచూ జాతి ప్రధాన నాయకులు అయి ఉంటాయి. వీరిని మనిషి మొదట "గొప్ప"గా భావిస్తాడు. ఆ తర్వాత ప్రజల దృష్టి వారిపైనే కేంద్రీకృతమైపోతుంది. దైవానికి దాసోహం అయ్యేంతగా ప్రజలు ఆయా నాయకులకు దాసోహం అయిపోతారు. మనిషి స్వభావంలో ఉన్న ఆంతర్యాన్ని దైవంతో నింపాల్సింది పోయి దైవేతర శక్తులకు స్థానమివ్వడం జరుగుతుంది.(2:165)

మతపరమైన భావోద్వేగాలు అత్యున్నతమైన స్థానానికి చేరుకున్నప్పుడు అవి ప్రేమకు చిహ్నంగా మారుతాయి. దైవం అన్ని సుగుణాల శ్రేష్టమైన సమాహారం కనుక మనిషికి వొసగబడిన అనుగ్రహాలన్నీ దేవుని బహుమానాలే. ఈ విశ్వాన్ని సునిశితంగా పరిశీలిస్తే, అద్భుతమైన అందమైన లక్షణాలతో కూడిన సృష్టికర్తను అది పరిచయం చేస్తుంది.

భగవంతుడు అంటే ఆయనే. అలాంటి భగవంతుడిని మనిషి పొందగలిగితే సహజంగానే అతని అంతరంగంలో ఆ దేవుని భక్తి భావాలు అల్లుకుపోతాయి.

మనిషి మరొకరికి ఇవ్వగలిగే గొప్పదనం ప్రేమే కదా. మరి అలాంటప్పుడు అద్వితీయమైన శక్తియుక్తులు గల ఆ దైవాన్ని పొంది, ఆయనకు అర్పించుకునే ప్రేమ తక్కువ స్థాయి గలదై ఉండటం సమంజసమేనా..? దైవ సన్నిధిలో దేవునిపై అచంచలమైన ప్రేమ కంటే అత్యల్ప స్థాయి గలది సమర్పించుకోవడం మనిషికీ శోభించదు, దైవమూ దాన్ని ఆమోదించదు. తన సంపద నుండి అతి తక్కువ విలువ గల

బహుమతి దైవానికి సమర్పించడం అంటే దానర్థం మనిషి దైవ ఔన్నత్యాన్ని గ్రహించాల్సిన విధంగా గ్రహించలేదనే కదా !

## 6. దైవ సహాయం

ఖురైషీయులు నజర్బిన్ హారిస్, ఉఖ్బా బిన్ అబూ ముయీత్ ను మదీనా పంపించిన వార్తను ఇబ్నే హిషామ్ ప్రవక్త జీవిత చరిత్ర గ్రంథంలో మక్కాలో జరిగిన సంఘటనగా ఉటంకించారు. అక్కడ ఆయన యూద పండితులను కలుసుకున్నాడు. ముహమ్మద్ గురించిన మీ అభిప్రాయం ఏమిటో చెప్పండి అని అడిగాడు. అస్హాబె కహఫ్, అలాగే జుల్ ఖర్నైన్ ల సంఘటన గురించి ఆయన్ని అడగండనీ, యూద పండితులు సలహా ఇచ్చారు. వారి గురించి ఆయన సమాధానం చెప్పగలిగితే దైవం తరపు నుండి పంపబడిన ప్రవక్త అని, చెప్పలేకపోతే వట్టి అబద్ధాల కోరి అని అన్నాడు.

ఆ ప్రజలు మక్కా తిరిగి వచ్చి ప్రవక్తను ఆయా విషయాల గురించి అడిగారు. దానికి ప్రవక్త, మీరు అడిగిన ప్రశ్నకు సమాధానం రేపటి వరకు ఇస్తానని చెప్పారు. అయితే ఈ వాక్యం చెబుతూ "ఇన్షాఅల్లాహ్" అని చెప్పలేదు. అయితే ప్రవక్త జిబ్రాయిల్ రేపు వస్తే ఆయన్ని అడిగి చెబుతాననే అర్థంలో చెప్పారు. కానీ "ఇన్షా అల్లాహ్" అని పలకనందున మరుసటి రోజు వహీ అవతరించలేదు. 15 రోజుల వరకు వహీ ఆగిపోయింది.

వహీ రాలేకపోయినందున, ప్రవక్త (స) మరుసటి రోజు సమాధానం ఇవ్వలేకపోయారు. ఇది మక్కాలోని బహు దైవారాధకులకు ఒక గొప్ప అవకాశంగా మారింది. వారంతా, ముహమ్మద్ తన వాగ్దానాన్ని

నెరవేర్చలేకపోయాడంటూ, రోజులు గడుస్తున్నా అతని నుండి ఎలాంటి సమాధానం రాలేదని ప్రజలకు చెప్పడం ప్రారంభించారు. మక్కా బహు దైవారాధకులు దీన్ని బాగా ఉపయోగించుకున్నారు. ఈయన ప్రవక్త కాదని ఇప్పుడు రుజువైపోయిందని, ప్రవక్త అయితే తన వాగ్దానాన్ని నిలబెట్టుకునే వాడనీ ప్రజల్లో ప్రాపగండా చేయనారంభించారు.

ప్రవక్త (సం)-రేయింబవళ్లు తీవ్రమైన ఆందోళనలో గడప సాగారు. ఒక్కొక్క క్షణం యుగం అవుతూ వచ్చింది. ఇది ప్రవక్తకు వ్యతిరేకమైన విషయం, అయినప్పటికీ దేవుడు దాన్ని అత్యంత అద్భుతంగా ఆయనకు అనుకూలంగా మలిచాడు. అది ఎలా అంటే 15 రోజుల పాటు దివ్యజ్ఞానం ఆగిపోవడం వల్ల ఖురైషీయులు ఈ విషయం ప్రతి మనిషికి తెలిసేలా నగరం అంతట దావానలంలా వ్యాపింప చేశారు. అయితే ఆ విషయమై ముహమ్మద్ ఏమి చెప్తారో తెలుసుకోవాలని ప్రతి మనిషి ఆసక్తిగా ఉన్నాడు. మక్కా వాసులు పెద్ద ఎత్తున ఆ విషయాన్ని వినే వాతావరణాన్ని సృష్టించారు కనుక. 15 రోజుల తర్వాత 18వ అధ్యాయం అవతరించినప్పుడు, అందులో అస్హాబె కహఫ్, జుల్కర్నైన్ ల గాథ వివరంగా చెప్పబడింది. ప్రజలందరూ దాన్ని వినేందుకు పరుగులు తీశారు. 18వ అధ్యాయం అవతరించిన వెంటనే నగరమంతా ఒక్కొక్క మనిషి నోటిలో అదే అధ్యాయం నానుతూ ఉంది. నెలల కొద్ది జరిగే ప్రచారం అంతా కేవలం ఒక్కరోజులోనే జరిగిపోయింది. దైవం తలిస్తే, తన దాసుల తప్పులను కూడా ఒప్పులుగా మార్చగలడు. ప్రతికూల పరిస్థితులను సైతం అనుకూలంగా మార్చగలడు.

# 7. మానసిక ప్రశాంతత

నేటి ప్రపంచం అభివృద్ధి చెందిన ప్రపంచం. కానీ ఈ పరిణామాలు అన్నీ ''వస్తువులకు'' సంబంధించినవే. మనిషి మాత్రం షరా మామూలుగా ఇంకా అభివృద్ధి చెందని స్థితిలోనే ఉన్నాడు. మనిషి వెనుక, విషయాలు ముందుకు పోయాయి.

మనిషి కాంక్షించే అతిపెద్ద విషయం మానసిక ప్రశాంతత. కానీ ఎవరికీ ఆ మనశాంతి లేదు. ఆధునిక భౌతిక పరిణామాలు మనిషి నుండి అతని మనశ్శాంతిని దోచుకున్నాయి అంతేగాక మనిషికి మనశ్శాంతినివ్వడంలో ఇవన్నీ పూర్తిగా విఫలమయ్యాయని అనడంలో అతిశయోక్తి లేదు.

ప్రస్తుత ప్రపంచంలో ఒక విచిత్రమైన వైరుధ్యం ఉంది. ఇక్కడ వస్తువుల సుఖమే కానీ మనశ్శాంతి ఏమాత్రం లేదు. ఇక్కడ నవ్వుల సందడి మాత్రమే ఉంది కానీ మానసిక సంతృప్తి లేదు. ఇక్కడ ఆనందానికి కావలసినన్ని నిధులన్నీ ఉన్నాయి కానీ వాస్తవమైన ఆనందం ఎక్కడా కానరాదు.

దీనికి కారణం ఏమిటి అంటే అత్యంత సులభం. మనం మన ఆత్మ లాంటి అత్యున్నతమైన అస్తిత్వాన్ని అధమ విషయాల ద్వారా శాంతింపజేయాలనుకుంటున్నాము. అయితే ఈ ప్రపంచంలో అదెప్పుడూ సాధ్యపడదు. నార్విచ్ కు చెందిన జూలియన్ (Julian of Norwich), మన ఆత్మ తనకన్నా అధమమైన విషయాలతో ఎప్పటికీ సంతృప్తి చెందదు అనే చక్కటి వాస్తవాన్ని తెలిపాడు.

Our soul may never rest in things that are beneath itself

మనిషి అన్ని జీవరాశుల్లోకెల్లా శ్రేష్ఠ జీవి. మనకు తెలిసిన ఈ ప్రపంచంలో అతనే సర్వోన్నతుడు. ఈ విశ్వంలో మనిషి కంటే పైన ఒకే ఒక అస్తిత్వం ఉంది. అది స్వయంగా ఆ సృష్టికర్తయే. మనిషి మనశ్శాంతికి ఏకైక మార్గం, తన సృష్టికర్తను గుర్తించడమే అని నిరూపించేందుకు ఈ విషయం చాలు. దానికన్నా అల్పమైనది ఏదీ అతని మనశ్శాంతికి దోహద పడజాలదు.

ఈ వాస్తవాన్ని దివ్య ఖురాన్ లో ఈ మాటల్లో వర్ణించడం జరిగింది.

**విశ్వసించిన వారి హృదయాలు దేవుని స్మరణ ద్వారా సంతృప్తి చెందుతాయి. మీరు తెలుసుకోండి! దేవుని స్మరణ ద్వారానే హృదయాలకు స్వాంతన లభిస్తుంది.(13:24)**

# 8. కృతజ్ఞతా భావం

చార్లెస్ రిక్టర్ (charless Richter) ఒక అమెరికన్ శాస్త్రవేత్త. ఆయన భూకంప నిపుణులలో ఒకరుగా పరిగణించబడతారు. ఎందుకంటే ఆయన భూకంపాల శక్తిని కొలవడానికి నేడు ప్రపంచవ్యాప్తంగా ఉపయోగించే ఓ ప్రత్యేక పరికరాన్ని (రిక్టర్ స్కేల్) ను కనుగొన్నారు.

చార్లెస్ రిక్టర్ కాలిఫోర్నియాలోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో అర్థ శతాబ్ది వరకు భూకంపాలపై అధ్యయనం చేశారు. భూకంప ప్రమాదాల నుండి రక్షించుకోవడానికి ఒక వ్యక్తి ఎక్కడికి పరుగెడాలి అనే ప్రశ్న తరచూ ఆయన్ని అడుగుతారట. కాలిఫోర్నియాలో ఎక్కడికీ కాదనే, దాని సులువైన సమాధానం... అమెరికాలోని 48 రాష్ట్రాల్లో

అన్నిటికన్నా ఫ్లోరిడా, టెక్సాస్ కోస్టల్ ప్రాంతాల్లో అతి తక్కువ భూకంప ప్రమాదం ఉంది. అయితే తుఫాను గురించి వారి అభిప్రాయం ఏమిటనే ప్రశ్నకు, ఆయన సమాధానం... ‘‘విషయమేమిటంటే ప్రతి ప్రాంతానికి కొన్ని ప్రతికూలతలున్నాయి. కనుక దానికి ప్రత్యామ్నాయం ఒక్కటే.. మనిషి వేరే ప్రాంతానికి వెళ్ళి అక్కడ ఉన్నటువంటి వేరే ప్రమాదాన్ని చవి చూడాలి’’... (హిందుస్థాన్ టైమ్స్, 7 అక్టోబర్ 1980).

అయితే మనిషి స్వభావం ఏమిటంటే అతను ఉన్న దానితో సంతృప్తి చెందడు. లేని దాని వెంట పరుగులు పెడతాడు. దాని ఫలితమే ప్రతి వ్యక్తి అసంతృప్తితో కూడిన జీవితం గడుపుతున్నాడు. ఒక అదృష్టవంతుడిని చూసి ప్రజలు అసూయపడితే అతను కూడా అతన్ని చూసి అసూయపడే వారిలాగే లోపలి నుండి అంతే సంతృప్తిగా ఉంటాడు. ప్రతి వ్యక్తికి ఏదో ఒక ‘‘ప్రత్యేకత’’ వొసగబడి ఉంది. అయితే ఎవరిలో కృతజ్ఞతా భావం ఉండదో వారి దృష్టి తమకు లభించని దాని పైనే ఉంటుంది. అతను అనుక్షణం తనకు లభించిన దానిని అల్పంగా భావిస్తుంటాడు. ఇటువంటి వ్యక్తిలో దైవం పట్ల కృతజ్ఞతా భావం జనించదు. దేనికైతే తన హృదయంలో స్థానమివ్వాలో సరిగ్గా అదే విషయాన్ని అతను విస్మరిస్తూ ఉంటాడు.

దైవం ఈ ప్రపంచాన్ని ఎలా తీర్చిదిద్దాడంటే, ఇక్కడ ఎవరికీ సంపూర్ణ సౌఖ్యం, సౌలభ్యం సాధ్యం కాదు. ఒక ప్రాంత వ్యక్తి అక్కడి సమస్యల నుండి పారిపోయి మరో ప్రాంతంలో నివసించినప్పటికీ అక్కడ కూడా అతను పలు సమస్యలను ఎదుర్కొంటాడు. ఒక నిరుద్యోగికీ సమస్యలుంటాయి. ఆర్థికంగా పుష్కలంగా ఉన్న వ్యక్తికీ

సమస్యలుంటాయి. పేదవాడికి సమస్యలుంటే ధనవంతుడికి కూడా సమస్యలు ఉంటాయి. పరీక్షా స్థలంగా తయారైన ఈ ప్రపంచంలో సమస్యల నుండి మినహాయింపు ఎవ్వరికీ లేదు. మరి మీరేం చేయాలంటే సమస్యలను ఎదుర్కొంటూనే తమ ప్రయాణాన్ని కొనసాగించాలి. తమ దృష్టిని దైవ ప్రసన్నత పై కేంద్రీకరిస్తూ ఉంచాలి. తప్ప సమస్యలు లేని జీవితాన్ని ఆస్వాదించాలనే దాని పై కాదు... ఎందుకంటే అది పరలోక జీవితానికి ముందు సాధ్యం కాదు...

# 9. దేవుని స్మరణ

మే 15 ,1982 లో ద హిందూస్తాన్ టైమ్స్ సంపాదకుడు భారతీయుల మనస్తత్వాన్ని అర్థం చేసుకునేందుకు క్షేత్రస్థాయి అధ్యయనం చేశాడు. తన పరిశోధన ఆధారంగా వారి గురించి అతను ఇలా ముగించాడు.

When a catastrophe strikes, god is tops. When all is tranquil, money manages to push God down to the second place...

విపత్తు సంభవించినప్పుడు దేవుడు అగ్రస్థానంలో ఉంటాడు. అంతా ప్రశాంతంగా ఉన్నప్పుడు డబ్బు దేవున్ని రెండవ స్థానానికి నెట్టివేస్తుంది.

ఇది కేవలం భారతీయులకే కాదు. నిజానికి ప్రపంచవ్యాప్తంగా చాలా మందికి వర్తిస్తుంది. ఒక వ్యక్తి కష్టంలో ఉన్నప్పుడు తనను తాను నిస్సహాయంగా భావించినప్పుడు భగవంతుడిని స్మరించుకుంటాడు. ఆ సమయంలో భగవంతుని గురించి మాత్రమే ఆలోచిస్తాడు. కానీ పరిస్థితి మెరుగుపడినప్పుడు, ఇకపై ఎటువంటి సమస్యను

ఎదుర్కోనప్పుడు ప్రాపంచిక ప్రయోజనాల వైపే అతని దృష్టి కేంద్రీకృతం అవుతుంది.

ఈ విధమైన స్మరణ దైవ స్మరణే కాజాలదు. ఇది తాను తన సృష్టికర్త పట్ల ఎంత ఏమరపాటుకు గురై ఉన్నాడో తెలియజేస్తుంది. అతను దైవాన్ని స్మరించాల్సిన సమయంలో స్మరించలేదు. చివరికి దైవం అతన్ని వివిధ పరీక్షలు, ఇబ్బందులకు గురయ్యేలా చేసి అతని కళ్ళ ను కప్పి వేసిన ఆ తెరను తీసి వేశాడు. తనపై ఎంత ఆధారపడి ఉన్నాడో గుర్తించేలా చేశాడు. కనుక అప్పుడు ఆందోళనకు గురై అతను అకస్మాత్తుగా దైవాన్ని పిలవనారంభించాడు.

మనిషి సంపూర్ణ స్వేచ్ఛా జీవి. అతను తన ఇష్టానుసారమే దైవాన్ని పూజించాలి తప్ప బలవంతంగా కాకూడదు. కనుక ఒక మనిషి సర్వ సౌఖ్యాలలో తేలియాడుతున్న సమయంలో చేసిన స్మరణే సిసలైన దైవ స్మరణ అవుతుంది. సుఖ సంతోషాలలో ఉన్నప్పుడు దైవాన్ని మరిచి, కష్టాలు కడగండ్లు వచ్చి పడినప్పుడు దైవాన్ని మొరపెట్టుకొనేవారికి దేవుని దృష్టిలో ఎటువంటి విలువ లేదు.

తమ సంపదను సర్వస్వంగా భావించేవారు అబద్ధపు దేవుడిని దైవంగా చేసుకున్నారనే విషయం కూడా ఇట్టే అర్థమవుతుంది. కష్టాల్లో ఉన్నప్పుడు మనిషికి ఆసరా ఇవ్వనటువంటి ఆ సంపద, సున్నితమైన సమయాల్లో సైతం మనిషికి ఎటువంటి సానుభూతినివ్వలేని భౌతిక వస్తువు ఎలా మనిషి దైవంగా మారగలుగుతుంది.

# 10. విశ్వాసి మనస్తత్వం

ఓ రోజు జరిగిన సంఘటన ఇది. నేను ఆంగ్ల దినపత్రిక చదువుతున్నాను. అకస్మాత్తుగా నాకు వింత అనుభవం ఎదురయ్యింది. పేపరు పై ఆంగ్ల భాషలో ముద్రితమైన పదాలను ఉర్దూ భాషలో అర్థం చేసుకుంటున్నాను. నాకళ్ళు ఇంగ్లీషు భాషలో చదువుతున్నా, మనసు మాత్రం ఉర్దూ భాషలోనే చదువుతుంది.

ఉర్దూ లేదా మరే ఇతర భాషా పరుడైనా, ప్రతి మనిషి పరిస్థితి ఇంతే. మనిషి ప్రతి విషయాన్ని తన మాతృభాషలో అర్థం చేసుకుంటాడు. చెవి లేదా కంటి మార్గం ద్వారా "టేబుల్" అనే పదం మనిషి లోకి ప్రవేశిస్తుంది. కానీ మనిషి ఆ "టేబుల్" అన్న పదాన్ని తన మెదడులో ఉర్దూలో మార్చుకున్నప్పుడే, దాన్ని అర్థం చేసుకోగలుగుతాడు. అదే విధంగా ఆంగ్ల భాషాపరుడు "మేజ్" అనే ఉర్దూ పదాన్ని విన్నప్పుడు, ఆంగ్ల భాష యొక్క "టేబుల్" అనే పదం లోకి మార్చుకోగలిగినప్పుడే ఆ పదాన్ని అర్థం చేసుకోగలుగుతాడు. ఒక అపరిచితమైన భాష యొక్క పదం మనిషి మెదడులో ప్రవేశించినప్పుడు, అక్కడ అద్భుతమైన పరిణామం చోటు చేసుకుంటుంది. చాలా సంక్లిష్టమైన వ్యవస్థ ద్వారా మనసు దాన్ని రహస్యంగా సొంతం చేసుకొని మాతృభాషలోకి మారుస్తుంది.

ఈ లోకంలో విశ్వాసి వ్యవహారాన్ని, ఈ ఉదాహరణ ద్వారా తెలుసుకోవచ్చు. విశ్వాసి ఈ ప్రపంచంలో ఎలా ఉంటాడంటే, తనలోకి ప్రవేశించే ప్రతిదీ తక్షణమే భగవంతుని "సాక్షాత్కారంగా" రూపాంతరం చెందుతుంది. బయట జరిగే భౌతిక సంఘటన విశ్వాసి మెదడులో

ఆధ్యాత్మిక సంఘటనగా మారుతుంది. బాహ్యంగా మానవ విషయం గా కనిపించే ప్రతిదీ విశ్వాసి మనసులోకి ప్రవేశించిన వెంటనే దైవిక విషయం అవుతుంది. ఒక ప్రాపంచిక విషయం మనిషిలో ప్రవేశించి పరలోక రూపాన్ని తీసుకుంటుంది. విశ్వాసి మనసు చాలా క్లిష్టమైన కర్మాగారం లాంటిది. అది ప్రతి సంఘటనను దైవిక సంఘటనగా మలిచేస్తుంది.

ఈ దైవ కర్మగారంలో నిత్యం ఒక గొప్ప ప్రక్రియ జరుగుతూనే ఉంటుంది. అందులో ''ముడి పదార్థం'' ప్రవేశించి ''స్వచ్ఛమైన పదార్థంగా'' బయటికి వస్తుంది. ఒక నిరర్థకమైన విషయం దాని గుండా వెళితే అది అత్యంత అర్థవంతమైన విషయంలా మారుతుంది. ఎవరి అస్తిత్వం అయితే అటువంటి దైవ కర్మాగారంగా మారిపోతుందో అతనే అసలైన విశ్వాసి.

# 11. దేవుని కర్మాగారం

సూర్యుడు పదార్థాన్ని కాంతిగా మార్చే ప్రకృతి కర్మాగారం లాంటి వాడు. ఆవు తాను తిన్న గడ్డిని మాంసం, పాలుగా మార్చే ఓ సజీవ కర్మగారం. అదేవిధంగా వృక్షం కూడా ప్రకృతి కర్మాగారమే. అందులో నేల నీరు ఆక్సిజన్లు ప్రవేశించి, అవి పువ్వులు, పండ్లుగా మారుతాయి.

ఈ ప్రక్రియ సూర్యుడు, చెట్లు, జంతువులలో విజయవంతంగా జరుగుతుంది. అయితే సృష్టికర్త అదే ప్రక్రియ ను మనిషి ద్వారా కూడా ఆశిస్తున్నాడు. అదేమిటంటే విశ్వంలోని ఇతర విషయాలలో, రూపాంతరం చెందే ఈ ప్రక్రియ ప్రకృతి శాసనానికి లోబడి జరుగుతుంది. మనిషిలో జరిగే మార్పు యొక్క ప్రక్రియ అతని స్వంత సంకల్పం

ఆధారంగా స్వచ్ఛందంగా జరుగుతుంది. ఇతర విషయాలలో భౌతికమైన మార్పు జరుగితే, మనిషిలో మాత్రం దైవిక ఆధారమైన మార్పు జరుగుతుంది.

మనిషి ద్వారా అతని సృష్టికర్త ఆశించేదేమిటంటే, అతను ప్రాపంచిక నిదర్శనాలను దైవిక నిదర్శనాలలో మార్చాలి. అతనిలో ‘‘సమాచారాలు’’గా ప్రవేశించిన విషయాలన్నీ, అతని మనసులో ‘‘దైవసాక్షాత్కారాలు’’గా రూపాంతరం చెందాలి. అతను ప్రపంచంలో ఏదైనా విజయాన్ని పొందినప్పుడు, దాన్ని దేవుని ఖాతాలో వేసేయాలి. అలాగే వైఫల్యాన్ని ఎదుర్కొన్నప్పుడు, దాని ద్వారా మానవ నిస్సహాయత ల వాస్తవాన్ని గ్రహించాలి. అతనికి మరొకరితో స్పర్ధలు ఏర్పడినప్పుడు, అతని అంతర్గత వ్యవస్థ దాన్ని క్షమాపణల రూపంలో మార్చేయాలి.

నేలను వృక్షాలుగా మార్చే భూమిని సారవంతమైన భూమి అంటారు. తన మట్టిని చెట్టుగా మార్చుకోలేని భూమిని బంజరు భూమి అంటారు.మనుషుల వ్యవహారం కూడా ఇంతే. ముడి పదార్థాలను స్వచ్ఛమైన పదార్థాలుగా మార్చే విధంగా తన అంతర్గత వ్యవస్థను మేలుకొల్పిన వ్యక్తి అసలైన విశ్వాసి. అంతర్గత కర్మాగారాన్ని ఈ విధంగా తీర్చిదిద్దుకునే విషయంలో విఫలమైన వ్యక్తి అవిశ్వాసి.

సారవంతమైన భూమికి బంజరు భూమికి ఎంత వ్యత్యాసం ఉందో, అంతే వ్యత్యాసం విశ్వాసికి అవిశ్వాసికి మధ్య ఉంది. సారవంతమైన భూమి పచ్చని పైరు పంటలా మారుతుంది .బంజరు భూమి నిర్జీవంగా పడి ఉంటుంది. అదేవిధంగా విశ్వసించే మనిషికై దేవుని సన్నిధిలో శాశ్వతమైన స్వర్గం ఉంది. అవిశ్వాసికి దేవుని వద్ద నిత్య నరకయాతన మిగిలి ఉంది.

# 12. సహనానికి ప్రతిఫలం

దివ్య ఖురాన్ లో సహనానికి ఎంతో ప్రాధాన్యత నివ్వబడింది. ఎవరైనా మీపై అతిగా ప్రవర్తిస్తే, మీరు సహనం వహించ లేకపోతే, అతనితో సమానంగా స్పందించ వచ్చని ఖురాన్ మనకు చెబుతుంది. కానీ ఇది రాయితీ మాత్రమే. లేకపోతే ప్రతిస్పందించే ఉన్నత స్థాయి అతనిని క్షమించడం, ప్రతీకారం తీర్చుకోవడానికి బదులుగా సంస్కరణా విధానాన్ని అవలంబించడం. మీరు ఈ విధంగా ప్రతిస్పందిస్తే మీ ప్రతిఫలాన్ని దేవుని నుండి పొందుతారు. మీకు ఎటువంటి హాని జరగదు (42:40)

ప్రాపంచిక జీవితంలో ఒకరు మరొకరి నుండి పదేపదే ఇబ్బందులను ఎదుర్కొంటుంటారు. ఒక వ్యక్తి మరో వ్యక్తికి వాగ్దానం చేస్తాడు కానీ దాన్ని పాటించడు. ఒక వ్యక్తి అధికార దుర్వినియోగానికి పాల్పడి, బలహీనుల పట్ల బాసటగా నిలిచే బదులు అన్యాయానికి పాల్పడతాడు. కొన్నిసార్లు చిన్నచిన్న విభేదాలు తలెత్తిన కారణంగా ఒకరినొకరు నాశనం చేసేందుకు నడుం బిగిస్తారు. ఒక వ్యక్తి అవకాశాన్ని అదునుగా భావించి, మరో వ్యక్తికి అతని చట్టబద్ధమైన హక్కును ఇచ్చేందుకు కూడా సిద్ధం కాడు. ఇతరుల్ని అభివృద్ధి పథంలో చూసి అతనిలో అసూయా ద్వేషాలు జనిస్థాయి. ఆ పై తన సోదరుడ్ని అన్యాయంగా అభాసు పాలు చేసేందుకు కంకణం కట్టుకుంటాడు.

చాలా సందర్భాల్లో అణచివేతకు గురైన వ్యక్తి ప్రతీకార జ్వాలలతో రగిలిపోతాడు. అతని అపరాధాలను మరిచిపోయి క్షమించడానికి ససేమిరా అంగీకరించడు. అలాంటి సందర్భాల్లో అతని మనసుకు

కలిగిన గాయాలను మాన్పడం అతి కష్టమైన పని అనడంలో సందేహం లేదు. అయితే ఆ విషయాన్ని దేవునికి వదిలేసి, దేవుని కోసం ఓర్పు వహిస్తే అతని ఈ ఆచరణ ఎప్పటికీ వృధా కాదు. దైవం నుండి అతను తప్పకుండా దాని ప్రతిఫలం పొందుతాడు.

మీరు ఎవరికైనా మాటిస్తే, మీరు చేసిన వాగ్దానానికి అనుగుణంగా పనిచేస్తానని అతనికి బ్యాంకు చెక్కు ను ఇచ్చినట్లే.. కానీ మీరు మాటను నిలబెట్టుకోవాల్సిన సమయం వచ్చినప్పుడు దాన్ని విస్మరిస్తే, చెల్లింపు కోసం సమర్పించిన మీ చెక్కును గౌరవించడానికి నిరాకరించిట్లే అవుతుంది... ఇటువంటి చర్య బాధితుడికి చాలా చేదు అనుభవంగా మిగిలిపోతుంది. అతను సహనం వహిస్తే దాని ప్రతిఫలం దేవుని వాగ్దానం ప్రకారం తప్పకుండా పొందుతాడు. మానవ బ్యాంకులో నగదు చేసుకోలేని "చెక్కు" దేవుని బ్యాంకులో నిక్షిప్తమై ఉంటుంది. అది ఇహ లోకంలో నైనా పరలోకంలోనైనా సరే...

# 13. స్వర్గం లో వికసించే కుసుమాలు

దివ్యఖురాన్ లోని 42వ లధ్యాయంలో విశ్వాసులకు వారు ప్రవేశించే స్వర్గం గురించి ఈ ప్రపంచంలోనే తెలియజేయడం జరిగిందనే విషయం ప్రస్తావితమైంది. మరోచోట స్వర్గ వాసుల గురించి ఈ విధంగా ఉంది.

**వారికి తినడానికి పండ్లు ఇచ్చినప్పుడు వారు ఇలా అంటారు: ఇది మాకు ముందే ఇవ్వబడింది అని. (2:25)**

స్వర్గ నరకాలు మనిషికి ఇవ్వబడే కర్మల ప్రతిఫలం అని ఒక ప్రవచనంలో తెలియజేయడం జరిగింది.

దీని ద్వారా స్వర్గానికి ప్రవేశించే ప్రక్రియ ఈ ప్రపంచం నుండే ప్రారంభమవుతుందనే విషయం అర్థమవుతుంది. స్వర్గ వాసి తన స్వర్గాన్ని ఈ ప్రపంచంలోనే పొందుతాడు. అంటే ఒక విధంగా ఈ ప్రపంచం స్వర్గపు ప్రతిబింబమే. అయితే ప్రపంచంలో స్వర్గపు ప్రతిబింబాన్ని పొందిన వ్యక్తే పరలోకపు స్వర్గం లోకి ప్రవేశించగలడు . స్వర్గానికి సంబంధించిన ఈ ప్రాపంచిక ప్రతిరూపం, నిజమైన ప్రతిఫలానికి ముందు నగదు పురస్కారం లా, స్వర్గపు జీవితానికి ప్రాథమిక సూచనలా అందించబడుతుంది.

అయితే ఈ స్వర్గపు వాసి ఎవరు? పరలోకంలో స్వర్గానికి అర్హులయ్యే మానసిక స్థితిని ఈ ప్రపంచంలో అనుభవించిన వారు, దేవుని ముందు నిలబడి తమ జీవిత కాల కర్మల జవాబు ఇవ్వాల్సి ఉందన్న విషయం గుర్తొచ్చినప్పుడు ఒళ్ళు గగుర్పొడిచే , హృదయాలను నిక్కబొడిచే టటువంటి భావోద్వేగాలకు గురయ్యేవారు, తమలో అసూయా ద్వేషాలను అణచివేసి, దైవిక క్షమాభిక్షను అనుభవించిన వారు, అత్యంత దీనావస్థ లోనూ తమ సేవకులను సైతం క్షమించివేసే దయార్థ హృదయం కలిగి ఉన్న వారు. ఆధిపత్యం లభించిన అత్యద్భుత సమయంలోనూ తమ అధీనంలో ఉన్న వ్యక్తులను విడుదల చేసి తద్వారా అనంతమైన నిస్సహాయ స్థితిలో ఉన్న ఆ రోజున వారి ప్రభువు వారిని విడిపించగలడని నమ్మేవారు. తీర్పుదినాన ప్రజలు దైవాన్ని చూసి లొంగిపోయే విధంగా, సత్యం ముందు మోకరిల్లేవారు... వీరే సిసలైన స్వర్గ వాసులు...

వాస్తవమేమంటే విశ్వాసి స్వర్గపు పుష్పం. ఈ లోకంలో అతను రాబోయే ప్రపంచంలో వికసించే ఒక మొగ్గ. ఇతరులు మృత్యువు తరువాత అనుభవించే విషయాలన్నిటినీ, విశ్వాసి ఈ ప్రపంచంలోనే అనుభవిస్తాడు. ఈ ప్రపంచంలో మనిషికి ఎదురయ్యే రకరకాల పరీక్షల్లో ప్రతి వ్యక్తీ స్వర్గ నరకాలు దాగి ఉన్నాయి. అటువంటి పరిస్థితుల నేపథ్యంలో మీరు పైశాచికంగా స్పందించినట్లయితే నరకానికి అర్హులని నిరూపించుకుంటారు. మూర్తిభవించిన దేవతా మూర్తుల మాదిరిగా స్పందిస్తే స్వర్గానికి అర్హులని నిరూపించుకుంటారు.

# 14. ఆత్మ ప్రక్షాళన

ఒక పొలంలో రైతు పంటను సాగు చేస్తున్నప్పుడు పంటతో పాటు రకరకాల కలుపు మొక్కలు కూడా పెరుగుతాయి. ప్రతి గోధుమ మొక్క తో పాటు ఒక కలుపు మొక్క పెరుగుతుంది. ప్రతి ఆవాల చెట్టుతో పాటు ఒక అనవసరమైన మొక్క కూడా పెరగడం మొదలవుతుంది. ఈ పెరిగే కలుపు మొక్కలు పంటను పూర్తిగా నాశనం చేస్తాయి. పొలంలోని నీరు ఎరువులను తమ ఆహారంగా చేసుకుని పంట మొక్కలను పెరగకుండా చేస్తాయి.

రైతు ఈ కలుపు మొక్కలను పెరగటానికి వదిలేస్తే అవి పంట మొత్తాన్ని నాశనం చేసేస్తాయి. పొలంలో పంట వేసి రైతు పెట్టుకున్న ఆశలన్నీ అడియాశలవుతాయి. రైతు పొలాన్ని దున్నిన తరువాత ఒక్కొక్క కలుపు మొక్కను తీసివేసి పంటను పూర్తిగా ఎదిగేలా చేస్తాడు. పొలంలో కేవలం ధాన్యం వేస్తే సరిపోదనీ, పంటతో పాటు పెరిగే కలుపు మొక్కలను తీసివేయడం అతి ముఖ్యమైన పని అనే విషయం ప్రతి

రైతుకి తెలుసు. ఆ మాత్రం అవగాహన లేకపోతే పొలం నుండి కావలసిన పంటను అతను పొందలేడు.

పొలంలో కలుపు తీసే ఈ ప్రక్రియ మానవ జీవితంలో కూడా అత్యవసరం. దాన్నే షరీయత్ (ధర్మ శాసనాంగ) పరిభాషలో "ఆత్మ ప్రక్షాళన"అంటాము. మనిషికి ఏదైనా మంచి లభించినప్పుడల్లా దానితోపాటు ఒక "కలుపు" తనంతట తాను లోపలి నుండి పెరగనారంభిస్తుంది. ఆ కలుపు ని గుర్తించి దాన్ని తన లోపలి నుండి పెరికి వేయడం అత్యంత అవసరం. అలా చెయ్యకపోతే కలుపు తీయని పొలం లాంటి పరిస్థితే మనకూ ఎదురవుతుంది.

మనిషికి ప్రాపంచిక వనరులు లభిస్తే అతనిలో అతి ఆత్మ విశ్వాసం ఉద్భవిస్తుంది. అధికారం చేజిక్కితే అహంకారం వస్తుంది. అలాగే సంపదతో పాటు లోభత్వం, జ్ఞానంతో పాటు అహంకారం, కీర్తి ప్రతిష్టలు, సామాజిక హెూదాతో పాటు ప్రదర్శనా బుద్ధి లాంటి పలు రకాల రుగ్మతలు చోటుచేసుకుంటాయి. ఇవన్నీ మనిషి వ్యక్తిత్వాన్ని నాశనం చేసేటటువంటి కలుపు మొక్కలే. కనుకనే ప్రతి వ్యక్తి తనపై తాను సొంత కాపలాదారునిగా మారాలి. తనలో పెరుగుతున్న కలుపు మొక్కలను గుర్తించినప్పుడల్లా వాటిని పెరికి వేయాలి. ఈ విధమైన ఆత్మ పరిశీలనలో నిరంతరం నిమగ్నం అవ్వకపోతే అతను వినాశనాన్ని ఎదుర్కోవలసి ఉంటుంది. ఏపుగా పెరిగిన కలుపు మొక్కలతో నాశనమైన పొలం లాగే అతని పరిస్థితీ అవుతుంది.

# 15. పుణ్యఫలం

దైవం ఎవరికైతే డబ్బు ను అనుగ్రహించాడో వారు సాధారణంగా తమ కింద పనిచేసే కార్మికులకు ఉద్యోగులకు, కేవలం సరాసరి జీతాలే ఇస్తారు. మరోవైపు కాన్ఫరెన్సులు, సహాయ కార్యక్రమాలకు, పెద్దపెద్ద సంస్థలకు పెద్ద మొత్తంలో విరాళాలు ఇస్తుంటారు. మీరు ఎందుకు ఇలా చేస్తారనే విషయమై వారిని అడిగితే, కార్మికులకు మనం ఇచ్చేది వారి పనికి చెల్లింపు మాత్రమే. ఈ పనికి మనం ఎటువంటి దైవిక ప్రతిఫలాన్ని ఆశించలేము. వారు మాకు సేవ చేశారు మేము వారికి పరిహారం అందజేశాము. దీనిపై దైవ ప్రతిఫలాన్ని ఎలా పొందగలం. మేము వారికి జీతమిచ్చి మా వ్యవహారాలను చక్కబెట్టుకున్నాం. సంస్థలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో విరాళంగా ఇచ్చే డబ్బుపై మనకు తప్పకుండా ప్రతిఫలం లభిస్తుందనేది వారి వాదన.

కానీ వాస్తవానికి విషయం మరోలా ఉంది. కేవలం అసలు విషయాన్ని కప్పిపుచ్చే ప్రయత్నమే ఇది. అసలు విషయం ఏమిటంటే, ఒక వ్యక్తి ఎవరికైనా ఏదైనా ఇస్తే దాని ప్రతిఫలాన్ని ప్రపంచంలోనే పొందాలనే కోరిక అతని మనో మస్తిష్కాల్లో కూరుకొని ఉంటుంది. పేదవాడు ఈ ప్రతిఫలాన్ని డబ్బు రూపంలో కోరుకుంటాడు. ధనవంతుడు సామాజిక హోదా రూపంలో తన ప్రతిఫలాన్ని కోరుకుంటాడు. ధనవంతులు వివిధ ముఖ్యమైన సంస్థలకు భారీ మొత్తంలో విరాళాలు ఇచ్చే వెనుక దాగివుండే ఉద్దేశమిదే.

సహజంగా ఓ పేద కార్మికుడు లేక ఉద్యోగి ద్వారా ఈ ప్రతిఫలాన్ని ఆశించలేం. అతనికి వార్తాపత్రికలు లేవు. హోదాను పెంచే వేదికలు

లేవు. అతని వద్ద పెద్ద పెద్ద అంతస్తులు గల సంస్థలు లేవు. స్వాగతం పలికే సిబ్బంది లేదు. కానీ ఒక వ్యక్తి ఒక ప్రముఖ సంస్థకు లేదా గొప్ప సామాజిక కార్యక్రమానికి విరాళం ఇస్తే అతనికి అద్భుతమైన ప్రతిఫలం లభిస్తుందని ఆశిస్తాడు. సమావేశాల్లో వేదికను అలంకరించే అధ్యక్షత, బహిరంగ కార్యక్రమాల్లో ప్రముఖ స్థానం, సంస్థలకు వెళితే ఘన స్వాగతం లభిస్తుందని సామాజిక హెూదా పెరుగుతుందని, మీడియాలో విస్తృత కవరేజీ లభిస్తుందనీ, తద్వారా పెద్దపెద్ద ప్రముఖుల మధ్యలో స్థానం లభిస్తుందని ఆశిస్తాడు.

మనిషి చేసే సత్కార్యాల సంబంధం అతని సంకల్పాల పై ఆధారపడి ఉంటుంది తప్ప సంస్థలపై కాదు. దైవ ప్రసన్నత కోసం చేసిన పుణ్య కార్యానికి మాత్రమే ప్రతిఫలం ఉంటుంది. ప్రజలకు కనపడని విధంగా పరలోక ప్రసన్నతా సంకల్పంతో చేసేదే అసలైన పుణ్యకార్యం. అన్ని మార్గాలూ మూసుకుపోయి ఎటువంటి సహాయం లభించని సందర్భంలో చేసేదే సిసలైన సత్కార్యం. ఇహలోక ప్రయోజనాలను కోరి చేసిన సత్కార్యానికి పరలోకంలో ప్రతిఫలం ఎలా లభిస్తుంది.

ప్రజలు కనిపించే ప్రదేశాలలో ఖర్చు చేస్తున్నారు కానీ దైవం మాత్రం వారి ఖర్చుల ప్రతిఫలం ఇచ్చేందుకు ప్రదర్శన కారులకు కనిపించని స్థలంలో నిలబడి ఉన్నాడు.

# 16. నకిలీ దైవభక్తి

కొన్నిసార్లు బండరాయి పై బురద పేరుకు పోతుంది. తర్వాత దానిపై ఆకుపచ్చ నాచు పెరగనారంభిస్తుంది. అది చూడటానికి గుబురుగా కనిపించినా, భారీ వర్షం కురిస్తే బురదతో పాటు నాచు ఇతర పచ్చదనం అంతా కొట్టుకుపోతాయి. బండరాయి మరోసారి నిర్మానుష్యంగా మారుతుంది.

సరిగ్గా అదే విషయం వ్యక్తులకూ వర్తిస్తుంది. చూడడానికి వారు బాగానే కనిపిస్తారు. బాహ్య విషయాలలో బహు గొప్ప గా పచ్చని పైరు పంటలా కనపడతారు. కానీ అకస్మాత్తుగా పరిస్థితులు కొన్ని సార్లు వారిని పూర్తిగా తారుమారు చేసేస్తాయి. తర్వాత వారి వ్యక్తిత్వం ఎండిన మోడులా మారిపోతుంది.

ఇతరులతో మాట్లాడేటప్పుడు ఒక వ్యక్తి వినయ విధేయతలు మర్యాదలకు మారుపేరుగా కనపడినప్పటికీ, ఆచరణాత్మక సందర్భంలో అకస్మాత్తుగా అహం కారానికి ప్రతిరూపం అవుతాడు. ఒక వ్యక్తి న్యాయం, ధర్మాల పై ప్రసంగాలు దంచినప్పటికీ ఆచరణా వ్యవహారం వచ్చినప్పుడు, అన్యాయమైన విధానాన్ని అవలంబిస్తాడు. ఒక వ్యక్తి నమాజులో అత్యంత అణకువను ప్రదర్శిసూ ప్రార్థన చేసినప్పటికీ, మసీదు బయటకు వచ్చిన తరువాత మనుషులతో వ్యవహరించినప్పుడు, అహంకారిగా ప్రదర్శిస్తాడు. ఒక వ్యక్తి ఉదారత్వాన్ని అవలంబించి, ఇతరుల హక్కులను నెరవేర్చాలనే విషయమై హితబోధలు చేస్తుంటాడు. కానీ తన సమయం వచ్చేసరికి అసూయ విద్వేషాలు, అణచివేత మార్గాలపై నడుస్తుంటాడు.

ప్రజలు మాటల్లో తమ భక్తి భావాన్ని ప్రదర్శించే ప్రయత్నం చేస్తారు. కానీ దైవభక్తి అనేది వారి ఆచరణలో ఉట్టిపడాలి. ప్రజలు స్నేహ సమయంలో తమ నైతికతను ప్రదర్శిస్తారు. కానీ శత్రుత్వ సందర్భంలో కూడా నైతికతను నిరూపించిన వ్యక్తే ఉత్తమ నడవడి గలవాడు. ప్రజలు దైవం ముందు అణకువను ప్రదర్శించి సంతోషిస్తున్నారు. కాని లోకం ముందు అణకువ చూపిన వాడే అసలైన సౌమ్యుడు.

బండి రాయి పై పెరిగే గుబురు చెట్లు బూటకపు చెట్లు. అలాంటి పైరు రైతు కు ఏ మాత్రం ఉపయోగపడదు. దాని బండారాన్ని బయట పెట్టేందుకు ఒక్క వరద సరిపోతుంది. అలాగే నకిలీ దైవభక్తి కూడా అసత్య వైఖరికి సంకేతమే. ఈ రోజు దాని గొప్ప గొప్ప రూపాలను ప్రదర్శించినా ప్రళయ తుఫాను ఆ వైఖరిని ఎలా తుత్తునియలు చేస్తుందంటే అక్కడ అతన్ని ఆదుకునేందుకు ఎలాంటి ఆధారమూ ఉండదు.

# 17. సజీవ స్మశానం

నేను హాస్పిటల్ లోపల నిలబడి ఉన్నాను, నా ముందు రకరకాల పేషెంట్లు ఉన్నారు. ప్రతి రోగిది ఏదో ఒక వ్యథ. ఒకరికి చెయ్యి నొప్పి అయితే, ఒకరికి కాళ్ల నొప్పి, మరొకరికి కడుపులో నొప్పి అయితే మరొకరి వెన్ను ప్రమాదానికి గురైన పరిస్థితి. అందరిదీ వర్ణనాతీతమైన గాథ. ఇక్కడి ప్రతి వ్యక్తి మానవ నిస్సహాయతకు మారుపేరుగా కనబడుతున్నాడు.

అప్పుడు నేననుకున్నాను, మనిషి శరీరంలోని ఏ భాగమైనా చెడిపోతే ఈ పరిస్థితి దాపురిస్తుంది. మరి తన సొంతంగా భావించి,

తిరుగుబాటు ధోరణిని అవలంబించే అతని సర్వావయవాలను అతని నుండి తీసుకున్నప్పుడు ఆ వ్యక్తి పరిస్థితి ఎలా ఉంటుందోననీ...

పూర్వకాలంలో మనిషి గుణపాఠం గరిపేందుకు స్మశానానికి వెళ్లేవాడు. ఇప్పుడు గుణపాఠాన్ని నేర్చుకునేందుకు ఆసుపత్రికి వెళ్లాల్సిన పరిస్థితి. స్మశానంలో “పీడితుడు” భూమి కింద ఉంటాడు అయితే ఆసుపత్రిలో “బాధితుడు” భూమి పైనే ఉంటాడు. స్మశానంలో గుణపాఠం గరిపే విషయాన్ని మనసులో ఆలోచించుకోవాల్సి ఉంటుంది. కానీ ఆసుపత్రిలో ఆ గుణపాఠం కళ్ళకు కట్టినట్లుగా సజీవ స్థితిలో కనబడుతుంది.

ఆసుపత్రి ఒక సజీవ స్మశాన వాటిక లాంటిది. ఆసుపత్రి ప్రపంచమంతా గుణపాఠాల ప్రపంచమే. ఏదో ఒక ప్రమాదం బారిన పడి అక్కడికి వస్తే, మరో వ్యక్తి తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ ఉంటాడు. ఒకరి శరీరంలో ఏదో ఒక ప్రధానమైన విషయ లోపం ఏర్పడితే, మరొక వ్యక్తి మూలుగుతూ, హాహాకారాలు చేస్తూ అత్యంత నిస్సహాయ స్థితిలో, గుణపాఠం గరిపే దృశ్యాలు నలువైపులా మన కళ్ళకు గోచరిస్తూ ఉంటాయి.

మనిషి ఆయా దృశ్యాలను చూసి, వాటి ద్వారా గుణపాఠం గరిపేందుకే ఈ దృశ్యాలన్నీ తారసపడుతుంటాయి. మనిషి ఇతరుల బాధను చూసి తద్వారా తన బాధ యొక్క ప్రతిరూపాన్ని గుర్తించాలనీ, అలాగే పాక్షిక విషయాలలో దాగి ఉన్న అసలు యదార్థ వాదాన్ని గమనించాలనీ, ప్రాపంచిక సంఘటనలలో పరలోక దృశ్యాలను తలచుకోవాలని ఇవన్నీ చూపించబడతాయి.

ఇలాంటి దృశ్యాలు ప్రతి మనిషి ముందు వస్తుంటాయి కానీ వాటి నుండి పాఠాలు నేర్చుకునే వారు బహు కొద్ది మంది మాత్రమే. కారణం, గుణపాఠం గరపాలంటే ఇతరుల స్థానంలో తాము ఉన్నట్లు తలచుకోవాలి. ఇంకా జరగనిది జరిగినట్లు భావించాలి. వర్తమానంలో భవిష్యత్తును చూడాలి. మరి ఈ వర్తమానంలో భవిష్యత్తును చూడాలనుకునే దృక్పథం గల వారు ఎంతమంది ఉన్నారు మనలో?

## 18. ఇస్మే ఆజమ్ (మహోన్నత నామం) అంటే?

ఒక సాధువును తన శిష్యులు దేవుని యొక్క గొప్ప పేరు ఏమిటని అడిగారట! దానికి ఆ గురువు ఇలా సమాధానమిచ్చాడు. ఒక వ్యక్తి కడుపు ఖాళీగా ఉన్నప్పుడు, అతని హృదయం ద్వేషానికి అతీతంగా ఉన్నప్పుడు, దేవుని పేర్లలోని ఏ పేరుతో అతను తన ప్రభువును పిలుస్తాడో అదే అతని గొప్ప పేరు అవుతుంది. అంటే పేరుకు సంబంధించిన గొప్పదనం ఆ పేరులో ఉండదు ఆ స్థితిలో ఉంటుంది. ఎంత అత్యున్నతమైన స్థితిలో మనిషి నోటి నుండి అతని ప్రభువు పవిత్ర నామాలను తలచుకుంటాడో, అదే దేవుని గొప్ప పేరు. అంటే గుణాల యొక్క గొప్పదనం నామవాచకాన్ని గొప్ప పేరుగా మార్చుతుంది తప్ప గొప్పతనం అనేది నామవాచకాల ద్వారా వ్యక్తమయ్యేది కాదు. కడుపు ఖాళీగా ఉండడానికి సంకేతం ఏమిటంటే, మనిషి భౌతిక వస్తువుల ఆధిపత్యం నుండి విముక్తుడై ఉన్నాడని అర్థం. అలాగే మనసులో ఎవరి గురించి ఎలాంటి స్పర్థలు లేవు అంటే ఆ వ్యక్తి తన మనసులో ఎలాంటి మానసిక సందిగ్ధతలకు తావు కల్పించలేదని అర్థం. ఒక వ్యక్తి తనను తాను భౌతిక పటాటోపాలు, మానసిక స్పర్థల నుండి అత్యున్నత

పరచుకున్నప్పుడు అతను దైవానికి చాలా దగ్గరయిపోతాడు. దేవుని విశేష అనుగ్రహాలలో భాగస్వాముడైపోతాడు. అలాంటి సమయంలో దేవుని గుణ విశేషాలకు సంబంధించిన పేర్లలోని ఏ పేరును నోటితో ఉచ్చరించినా అతను దైవిక గుణాలలో జలకాలాడే వాడైపోతాడు. అలాంటి అనుభూతులతో మనిషి నోటి నుండి దేవుని పవిత్రమైన నామం వెలువడుతుందో అదే అతనికి అతి గొప్ప నామం అవుతుంది.

కొంతమంది ఇస్లాం ధర్మాన్ని స్వచ్ఛమైన పదాల ఒక నిగూఢ వ్యవహారంగా భావిస్తారు. వారి దృష్టిలో ఇస్లాంలోని కొన్ని ప్రత్యేక అరబీ పదాలలో వాటి మహిమాన్విత లక్షణాలు దాగి ఉన్నాయని భావిస్తారు. ఒక వ్యక్తి ఈ పవిత్రమైన పదాలను స్మరించుకొని తన నోటితో ఉచ్చరిస్తే కేవలం వాటిని జపించడం ద్వారా మహిమాన్వితమైన ఫలితాలు వ్యక్తమవుతాయని అనుకుంటారు. ఇహలోకంలో తమ సంతానం, కుటుంబాలలో సమృద్ధి లభిస్తుందనీ, పరలోకంలో వారి కోసం స్వర్గపు రాజభవనాలు కట్టబడతాయని భావిస్తారు. వారి దృష్టిలో ఈ ఆశీర్వాద వచనాలలో అతిపెద్ద వచనం ఇస్మే ఆజం. కానీ ఇదంతా కేవలం ఒక బూటకపు ఆలోచన మాత్రమే. దివ్య ఖురాన్, సున్నతులలో ఆ విషయమై ఎలాంటి ఆధారము లేదు. ''ఇస్మే ఆజం (మహోన్నత నామం)''అది కేవలం కొన్ని అక్షరాల సమాహారం కాదు అది దేవుని గుణగణాల సమాహారం. దాసుడు అన్ని వైపుల నుండి ఏకోన్ముఖుడై కేవలం తన దైవం వైపే దృష్టి మరల్చుకుని, తన దైవంలో ఎంతగా లీనమవుతాడంటే, మానవుల కొరకు అతని మనసులో శ్రేయోదాయక భావం తప్ప మరే భావం మిగలదు. అలాంటప్పుడు అతని నోటితో వెలువడే వచనాల పేరే "ఇస్మే ఆజం (మహోన్నత నామం)" అంటే. కనుకనే దివ్య ఖురాన్

లో ఇలా చెప్పబడింది. మీరు దేవుడిని “కరుణామయుడు” అని పిలిచినా, ఏ పేరు పెట్టి పిలిచినా అన్నీ అతని పవిత్ర నామాలే. (17వ అధ్యాయం)

దేవుడు! అతను ప్రభువు, పరిపాలకుడు, సృష్టికర్త, అత్యంత దయాసాగరుడు, అందరికన్నా గొప్పవాడు. ప్రతిదీ అతనే. అలాంటప్పుడు మనిషి ఏ గొప్ప పేరుతో అతని పిలిచినా అతని కోసం అది సమంజసం అవుతుంది. అయితే పలికే వ్యక్తి నోటి నుండి వెలువడే ఒక పదం కొన్ని సార్లు అతని స్వయం కోసం “ఇస్మె ఆజం (మహోన్నత నామం)”గా మారిపోతుంది. అది పలికే వ్యక్తి స్థితిగతులు గుణ గణాలపై ఆధారపడి ఉంటుంది. దేవుని గుణ విశేషాలలో ఏదేని ఒక గుణంతో పిలవడం కొన్నిసార్లు సాధారణంగా జరిగితే మరికొన్నిసార్లు దైవ నామాన్ని స్మరించేటప్పుడు, మనిషి వ్యక్తిత్వం దద్దరిల్లిపోతుంది. దైవ నామాన్ని పఠించడం అతని ఆత్మలో చెలరేగే తుఫాను కు ధ్వనిగా మారుతుంది. మనిషి హృదయంలో ప్రకంపనలు పుట్టించేటటువంటి దైవ నామాన్ని స్మరించడం సాధారణ సమయాల్లో పఠించడం కన్నా, అది అత్యంత భిన్నంగా ఉంటుంది.

అతని నోటి ద్వారా ఉచ్చరించే ఆ నామవాచకం “ఇస్మే ఆజం” గా మారిపోతుంది. దాసుడు దేవుని ఔన్నత్యపు భావనలో లీనమైపోయినప్పుడు, అతని ఆ నిమగ్నత నోటిపై పదాల రూపంగా మారినప్పుడు, అదే దేవుడిని “ఇస్మే ఆజం (మహోన్నత నామం)” తో స్మరించడం అంటే.

# 19. బూటకపు కీర్తి

టైమ్స్ ఆఫ్ ఇండియా, మే 30 1985లో భారతదేశంలో జరిగే వివాహాల గురించి గుణపాఠాన్ని గరిపే ఓ నివేదిక ప్రచురితమైంది. దాని శీర్షిక ఇలా ఉంది. (Heli copter Barat).

మధుపూర్ లోని మీనా వంశం తప్ప, ఇప్పటి సంపన్న వర్గాల స్థితికి సంకేతం ఏమిటంటే, "బారాత్" వధువు ఇంటికి వస్తే హెలికాప్టర్ మీద వస్తుంది. వరుడి ఇంటి నుండి వధువు ఇల్లు కేవలం పది కిలోమీటర్ల దూరంలో ఉన్నా సరే.. అంతకు ముందు పెళ్లిళ్లలో వరకట్నం, కన్యాశుల్కాల ప్రహసనం ఎక్కువగా ఉండేది. ఇప్పుడు అంతకంటే ఎక్కువగా ముంబైలోని ఒక సంస్థ నుండి హెలికాప్టర్లను అద్దెకు కొనుగోలు చేయడం జరుగుతుంది.

అయితే పెళ్లిళ్లలో హెలికాప్టర్లను ఎందుకు వినియోగిస్తున్నారు అనే విషయమై వార్తాపత్రిక రిపోర్టర్ ఈ క్రింది సమాధానం ఇచ్చారు.

The parents of the bride expected the barat to reach their village with adequate pomp and show

వధువు తల్లిదండ్రులు "బారాత్" తగిన ఆడంబరాలతో తమ గ్రామానికి చేరుకోవాలని ఆశిస్తారట.

ఒక వ్యక్తి అతని వాహనం ఏ వరుని ఇంట్లోనో, లేక వధువు ఇంట్లోనూ దిగబోతుందని అనుకుంటాడు. అందుకే తన వాహనాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకుంటాడు కానీ మానవ సహజమైన వ్యక్తికి తను చేరుకోబోయే తుది గమ్యం తన విశ్వ

ప్రభువు న్యాయస్థానం అని తెలిసిపోతే, ఆడంబరపు పెళ్లికి నిరాడంబరపు పెళ్లికి ఎలాంటి వ్యత్యాసం లేదని తెలిస్తే, అతని ఆలోచనా ప్రపంచమే మారిపోతుంది.

ఏ వ్యక్తి తన మృత్యుస్థానానికి అంగరంగ వైభవంతో వెళ్లడు. ఏ వ్యక్తి తన న్యాయస్థానంలో, అతనికి వ్యతిరేకంగా తీర్పు చెప్పేందుకు నిరీక్షిస్తున్న అధికారి ''జడ్జి ''వద్దకు ఊరేగింపుతో వెళ్ళడు. అయితే మనిషి తన చివరి గమ్యం గురించి ఎంతో అజ్ఞానానికి గురై ఉన్న విషయం కాదనలేని నిజం.

దైవ సమక్షంలో ఎవరి వాహనం అయితే గౌరవ సంకేతం గా దిగుతుందో, అతనే విజయవంతమైన వ్యక్తి. దేవుని సన్నిధిలో అవాంఛనీయమైన స్థితిలో చేరుకున్న వ్యక్తి విఫలుడైన వ్యక్తి అని చెప్పడంలో సందేహం ఏముంది. అతన్ని స్వాగతించేందుకు లేదా అతని మంచి చెడ్డలు చూసుకునేందుకు అక్కడ ఎవ్వరూ ఉండరు.

## 20. సూక్ష్మ అనుభవాలు

అల్ అస్మయీ అబ్దుల్ మలిక్ బిన్ ఖరీబ్ ఉల్లేఖనం ప్రకారం, నేను బసరాలో రెండు సమాధులు చూసాననీ, వాటి మధ్యన ఓ అమ్మాయి కూర్చొని ఏడుస్తుందనీ చెప్పుకొచ్చారు. దుఃఖంతో ఆమె పరిస్థితి దారుణంగా మారింది. నేను ఆమెకు దగ్గరగా వెళ్లినప్పుడు ఆమె ఈ విధంగా ప్రార్థిస్తుంది.

ఓ అల్లాహ్! మొదటి వాడివి నువ్వే, చివరి వాడివి నువ్వే. నీవు ప్రతి దానికి సృష్టికర్తవు. ఓ నా ప్రభూ! నాకంటే ముందే నా తల్లిదండ్రులను

సృష్టించావు, తరువాత వారిద్దరి నుండి నన్ను సృష్టించావు, నీవు కోరుకున్నంత కాలం వారితో నన్ను ఓదార్చావు! నీవు కోరుకున్నప్పుడు వారిని నా నుండి దూరం చేశావు. ఓ అల్లాహ్! వారిద్దరినీ కరుణించి,వారి తర్వాత నన్ను కాపాడు.

అస్మయి ఉల్లేఖనం ప్రకారం, ఈ అమ్మాయి అద్భుతమైన ప్రసంగం నన్ను సంభ్రమాశ్చర్యాలకు గురిచేసింది. నేను, ఓ తనయా! నీ మాటలను మరోసారి పునఃశ్చరణ చేయి, అన్నాను. ఇది విని ఆమె తన తల పైకెత్తి, నా వైపు చూస్తూ, ఇలా అన్నది. ఓ పెద్దాయన! నేను దేవుడితో ప్రమాణం చేస్తున్నాను. దైవసాక్షిగా! మీరు నాతో ఇంత అసభ్యంగా ప్రవర్తించేందుకు నేను మీ భార్యను కాను. మీరు మీ కుటుంబ సభ్యులతో ఠీవిగా ప్రదర్శించండని చెప్పింది. దైవం సాక్షిగా! నేను ఎంతో సిగ్గుపడి, అక్కడి నుండి పారిపోయాను.

ఒక సాధారణ అమ్మాయికి అంత లోతుగా ప్రార్థించడం ఎలా సాధ్యమైంది అంటే, ఆమెకు జరిగిన ప్రమాదమే దీనికి కారణం. మనిషిపై ఆపదలు విరుచుకు పడినప్పుడు, అతనిలో దాగి ఉన్న సూక్ష్మ భావోద్వేగాలు మేల్కొంటాయి. అతను ఇంతకుముందు అనుభవించని విషయాలను కనుగొంటాడు. ఇంతకుముందు ఎన్నడూ నాలుక దాటని మాటలు మాట్లాడడం మొదలు పెడతాడు.  మనిషి సహజంగా సౌకర్యవంతమైన పరిస్థితులను ఇష్టపడతాడు. కానీ ఒక వ్యక్తి తన స్వభావపు లోతుల్లో దాగి ఉన్న ఆ దివ్యానుభూతులను కోల్పోయినప్పుడే, అతనికి ఆ సౌకర్యాలు అంది వస్తాయి.

# 21. వేడుకోలు

నాన్న"నాకొ సైకిల్ కొనిపెట్టు" అంటూ ఓ నిరుపేద కుటుంబానికి చెందిన కుర్రాడు, తన తండ్రిని కోరాడు. అయితే తండ్రికి ఆర్థికంగా సైకిల్ కొనేంత స్థోమత లేదు. అతను ఆ విషయాన్ని దాటవేశాడు. కానీ తనయుడు మాత్రం పదేపదే తండ్రి ని పురమాయించుకుంటూనే ఉన్నాడు. తండ్రి ప్రతిసారి తిరస్కరిస్తూనే ఉన్నాడు. చివరికి ఓ రోజు తండ్రి కుమారుడ్ని తిట్టిపోస్తూ, ఇలా అన్నాడు: సైకిల్ కొనేది లేదని నేను చెప్పేసాను కదా. ఇంకోసారి నాతో ఆ విషయమై మాట్లాడకు.

ఇది విన్న బాలుడి కళ్ళల్లో కన్నీ ళ్లు చెమర్చాయి. కాసేపు మౌనంగా ఉన్న అతను ఆ తర్వాత ఏడుస్తూ, నువ్వు నా తండ్రవి, నీతో చెప్పకపోతే ఇంకా నేనెవరితో చెప్పుకునేది నాన్నా అంటూ నిట్టూర్చాడు. ఈ పదాలు విన్న అతని తండ్రి తల్లడిల్లిపోయాడు. అకస్మాత్తుగా అతని శైలి మారిపోయింది. ఓ నా ముద్దు బిడ్డా! నువ్వు నిశ్చింతగా ఉండు, తప్పకుండా నీకు సైకిల్ కొనిస్తాను అంటూ తండ్రి కళ్ళల్లో కూడా కన్నీళ్లు చెమర్చాయి. మరుసటి రోజు కొడుకు కోసం అతను పైసల ఏర్పాటు చేసి, ఓ కొత్త సైకిల్ కొన్నాడు.

బాలుడు ఒకే ఒక మాట చెప్పాడు. ఆ మాటే అతని అస్తిత్వము, అతని జీవితానికి మూల్యమిచ్చుకున్న మాటగా మారింది. ఆ పదానికి అర్థం ఏమిటంటే, అతను తనను తాను తన తండ్రికి అంకితం చేసేసాడు. అతను చెప్పిన ఆ ఒక్క పదానికి, అతని అభ్యర్థన తన తండ్రి కోసం ఎంత సమస్యగా ఉందో, తన కోసమూ అంతే సమస్యగా మారినటువంటి పరిస్థితి కి చేరాడు.

జరిగిన ఈ మానవ సంఘటన దైవిక సంఘటనకు దృష్టాంతం. దీని ద్వారా తెలిసేదేమిటంటే, మనిషి చేసే ఏ వేడుకోలు తిరస్కరించబడదు. మనిషి ప్రార్థనలో తనను తాను ధారపోస్తాడు. అతని కళ్ళనుండి నిస్సహాయపు అశ్రువులు రాలుతున్నప్పుడు, భూమ్యాకాశాలు సైతం భరించలేకుంటాయి. తన ప్రభువుతో పాటు తాను లీనమై ఉన్నప్పుడు, "తండ్రి" "కొడుకు"లిద్దరూ ఒకే స్థాయికి చేరుకుంటారు.

నోటి నుండి ఆ క్షణం వెలువడే ప్రార్థనా వచనం కేవలం పదం మాత్రమే కాదు. మనిషిలోని వ్యక్తిత్వ విస్ఫోటనం జరిగే క్షణమది. ఆ సమయాన దైవానుగ్రహాలు తన దాసునిపై ఉట్టిపడతాయి. "దాస్యం" "దైవత్వం" పరస్పరం ఒకదానితో ఒకటి ఏకీభవిస్తాయి. ఆ క్షణాన సర్వశక్తిమంతుడైన ప్రభువు, అశక్తుడైన తన దాసున్ని తన ఔదార్యపు ఒడిలోకి తీసుకుంటాడు.

# 10వ భాగం

# దైవిక నైతికత

# 1. విశ్వ రాజనీతి

మనిషి ఈ పరిపూర్ణ ప్రపంచంలో అసంపూర్ణమైన జీవి. నక్షత్రాలు, గ్రహాలు గాలి, నీరు, చెట్లు, చేమలు, జంతువులు అన్నీ వారెలా ఉండాలో అలాగే ఉంటున్నాయి. ప్రకృతి నిర్ణయించిన మార్గం నుండి ఏ మాత్రం తప్పవు. దీనికి విరుద్ధంగా మనిషి ప్రకృతి రాజమార్గం నుండి తప్పుతుంటాడు. మనిషి ఎలా మసలుకోకూడదో అలానే మసలుకుంటాడు. ఏది చెయ్యకూడదో అదే చేసి తీరుతాడు.

మనిషిలో ఎందుకు ఈ విధమైన వైరుధ్యం అనే ప్రశ్న, అందులోనే సమాధానం రెండూ ఉన్నాయి. అయితే ఈ సమస్యలన్నిటికీ కారణం మనిషి ప్రకృతి రాజమార్గం నుండి తప్పుకున్నాడనీ, మళ్లీ ప్రకృతి రాజ మార్గాన్ని అవలంబించడంలోనే అతని సమస్యల పరిష్కారం ఉందనే విషయం అర్థమవుతుంది.

మిగిలిన విషయాలను ప్రామాణిక ప్రపంచంగా తీర్చిదిద్దేందుకు, ప్రకృతి రాజనీతి ఎలాంటి హామీ ఇస్తుందో, అదే రాజనీతి మానవ సమాజాన్ని ప్రామాణికమైన సమాజంగా మార్చగలదనే హామీని కూడా ఇస్తుంది.

మన అప్రామాణికమైన ప్రపంచం వెలుపల ఒక విస్తృతమైన ప్రామాణికమైన ప్రపంచం ఉన్నప్పుడు, కచ్చితంగా మనం ఈ ప్రపంచాన్ని అర్థం చేసుకోవడం, దాని నియమాలను మన జీవితాలలో అన్వయించుకోవడమే మన మొదట ప్రాధాన్యత అయి ఉండాలి.

ఈ విశ్వ అధ్యయనం ద్వారా తెలిసే అత్యంత స్పష్టమైన విషయం

ఏమంటే, ఈ భౌతిక విశ్వమంతా ఒక నిర్దిష్టమైన ప్రకృతి నియమానికి కట్టుబడి ఉంది. దాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ దాని నుండి మనం వేరు చేయలేము. హైడ్రోజన్ ఆక్సిజన్ల మాలిక్యులర్ల ద్వారా ప్రవహించే నీరు తయారయ్యే సూత్రం ఎల్లప్పుడూ ఒకేలా ఉంటుంది. రసాయన సమ్మేళనాలు, ఒకే నిర్దిష్ట సూత్రం ప్రకారం వివిధ మూలకాలను కలపడం ద్వారా ఏర్పడతాయి. ఖనిజాలు కరగడం, నీరు ఆవిరిగా మారడం ఎల్లప్పుడూ ఒకే నియమిత శాసనం ప్రకారం జరుగుతాయి. అయితే ప్రకృతి మనిషి ద్వారా కూడా ఆశించేది ఇదే. మనిషి పాత్ర కూడా అతన్ని అంచనా వేయగలిగే అంత మేరకు ఒక నిర్దిష్టమైన ప్రమాణంలో ఉండాలి. మనిషి పాత్ర ఊహించదగినదిగా ఉండాలి తప్ప భావోద్వేగాలకు లోనై, ఒకప్పుడు ఒక విధమైన పాత్ర, మరొకప్పుడు మరో విధమైన పాత్రను అవలంబించే ఆస్కారం ఉండకూడదు. ఇదే నైతికతల ఒక సరైన నిర్దిష్టమైన ప్రామాణికత. మనిషి కోసం కూడాను, ఈ ప్రపంచంలోని, మిగిలిన సృష్టి రాసుల కోసం కూడాను.

## 2. సత్ప్రవర్తన

సమాజంలో నిస్సహాయులుగా ఉన్న వారిని ఆదుకోవడం అతిపెద్ద ఆరాధన. తల్లిదండ్రులు వృద్ధాప్యానికి చేరుకున్నప్పుడు, ఎవరైనా పిల్లవాడు అనాథగా మారినప్పుడు, ఒక వ్యక్తి తన మాతృభూమి నుండి దూరంగా ప్రయాణించేటప్పుడు ఏదో ఒక ఆపదలో చిక్కుకుంటే, అలాంటి పరిస్థితుల్లో ఆ మనిషి అవసరాలన్నీ ఇతరులపై ఆధారపడిపోతాయి. ఆ సమయంలో ఎవరికైనా సహాయం చేయడం, అటువంటి క్లిష్టమైన పరిస్థితుల్లో ఇతరులకు చేయూతనందించడం

దైవానికి అత్యంత ఇష్టమైన కార్యం. దానికి ఎంతో పుణ్యఫలం లభించడమే గాక దీని ప్రాముఖ్యత దివ్య ఖురాన్ హదీసు గ్రంథాల నుండి కూడా మనకు తెలుస్తుంది.

అటువంటి ఆచరణకు అంత ప్రాధాన్యత ఎందుకు? అంటే దానికి కారణం, అది మనిషి నిస్సహాయత స్థితికి ఆచరణాత్మక ప్రతిరూపం. ప్రతి మనిషి దైవం ముందు పూర్తిగా అసహాయుడు. ప్రతి మనిషికి దైవానుగ్రహం ద్వారానే ఏదైనా లభిస్తుంది. దైవం దాన్ని తీసుకోదలుచుకుంటే ఆ లభించిన వాటన్నిటినీ అతను కోల్పోతాడు. దాన్ని గ్రహించ గలిగే పేరే విశ్వాసము. దానినే ఆరాధనల ఆచరణా రూపంలో నిర్వర్తించడాన్ని భక్తి అంటారు.

కానీ మనిషి తన విశ్వాసం ,ఆరాధనలో నిజమో కాదో, అది మనిషి ఒక బలహీనుడైన, నిస్సహాయుడైన వ్యక్తిని ఎదుర్కొన్నప్పుడు అర్థమవుతుంది. అలాంటి ప్రతి సందర్భంలోనూ, మనమే భగవంతుని ముందు ప్రత్యక్షం కావాల్సిన పరిస్థితిలో, ఒక వ్యక్తిని మన ముందుకు తీసుకు రావడం జరుగుతుంది. మనం మన ఏ అవసరం రీత్యా దైవాన్ని అతని సహాయానికై అర్థిస్తామో, అదే అవసరానికి గురైన ఒక వ్యక్తిని మన ముందుకు తీసుకురావడం జరుగుతుంది. తద్వారా మనం ఏదీ ఆశించకుండా, ఎలాంటి ఒత్తిడి లేకుండా అతని పట్ల సత్ప్రవర్తన కలిగి, దైవాన్ని వేడుకుంటాము. ఓ దేవా! నువ్వు కూడా మా పట్ల మేలైన వ్యవహారం చేయి, నిన్ను ఒత్తిడికి గురి చేసే, నీ పట్ల మాకు ఎలాంటి హక్కు లేదు.

సత్ప్రవర్తన కలిగి ఉండడం నిజానికి దైవం ముందు తమ

నిస్సహాయతా స్థితిని చాటుకోవడమే. దైవం ముందు మన వేడుకోలును ఆచరణా రూపంలో పునరావృతం చెయ్యడమే. ఇది దైవం ముందు తమ నిస్సహాయతను అంగీకరించడమే. ఒక విశ్వాసి ఇలాంటి వ్యక్తిని చూసినప్పుడు అతని రూపంలో తనను తాను దైవానికి ప్రతిగా చూసుకుంటాడు.

ఈ విషయ వాస్తవికత అతని కలవర పరుస్తుంది. ఫలితంగా ఆ నిస్సహాయ వ్యక్తికి అతని వద్ద ఉన్నదంతా ఇవ్వాలనుకుంటాడు. తద్వారా అతను తన దేవుని నుండి పెద్ద మొత్తంలో పొందాలనీ.... ఇతరులకు సహాయపడటం అంటే, ఓ దేవా! నాకు కూడా నువ్వు ఇదే విధంగా సహాయపడు అని దైవాన్ని వేడుకోవడం అన్నమాట!

## 3. పచ్చని వృక్షంలా ఎదగండి

చెట్టు పైకి ఎదిగే కొద్దీ గాలిలో తన కొమ్మలు పురివిప్పుకొని, ఒక పచ్చని పైరు రూపంలో నేలపై నిలబడితే, చూసేవారి దృష్టిలో అదెంతో మనోజ్ఞంగా ఉంటుంది. తన అస్థిత్వంలో ఒక సంపూర్ణ ఉనికిలా, అది పొందాలనుకున్న ప్రతిదీ పొందినట్లు,విశ్వంలో తనకు కావాల్సిన చోటును దక్కించుకున్నట్లు తలపిస్తుంది.

దీనికి విరుద్ధంగా, మీరు మనిషిని చూస్తే మానవుడు నిరుపయోగంగా, దేనికి పనికిరాని జీవిగా కనిపిస్తాడు. ఇక్కడ అన్నీ పొందిన వ్యక్తులు కూడా లోపలి నుండి ఎంతో శూన్యంగా కనిపిస్తారు. విజయవంతమైన వ్యక్తులను కూడా వైఫల్య భావన నిరంతరం వెంటాడుతోంది. మనిషి ఈ ప్రపంచంలో అత్యంత శ్రేష్టమైన జీవి. అతను అన్ని సృష్టి రాశుల కన్నా తనలో ఉన్నతమైన లక్షణాలను కలిగి

ఉన్నాడు. అటువంటి పరిస్థితిలో అతను ఇతర జీవరాసుల కంటే వెనుకబడి ఉండడం ఎంత చిత్రమైన విషయం.

ఒక చెట్టుకు మరో చెట్టుతో ఎలాంటి విభేదాలు ఉండవు. కానీ ఒక మనిషి మరో మనిషితో పోట్లాడుతాడు. మనం ఏ చెట్టు ద్వారా ఏ పండునయితే ఆశిస్తామో, ఆ చెట్టు కొమ్మపై ఎల్లప్పుడూ అవే ఫలాలను అందిస్తుంది. కానీ మనిషి పరిస్థితి ఏమిటంటే, అతను తన నుండి ఆశించిన వాటిని నెరవేర్చలేడు. చెట్టు తన శత్రువునికి, స్నేహితునికి నీడనిస్తుంది. కానీ మనిషి తన స్నేహితునితో ఒక విధంగా , మిత్ర భేదం ఉన్న వాడితో మరో విధంగా ప్రవర్తిస్తాడు.

ఈ వ్యత్యాసం వెనుక ఎలాంటి రహస్యం లేదు. రెండిటి అధ్యయనం ద్వారా దీన్ని సులభంగా గుర్తించవచ్చు. కారణమేమంటే చెట్లు, ఇతర విషయాలు వాటి సృష్టికర్త స్వరూపం పై ఆధారపడి ఉంటాయి. దీనికి విరుద్ధంగా మనిషి తన సృష్టికర్త స్వరూపానికి ప్రతిరూపంగా ఉండడు.

ఈ విశ్వం ఒక కేంద్రికరూపం, సంపూర్ణమైన స్వరూపం ప్రకారం నిర్మించబడింది. శాంతి సామరస్యాలను ఆ కేంద్రికరూపం, సంపూర్ణ స్వరూపానికి అనుగుణంగా ఉండడం ద్వారానే సాధించవచ్చు. విశ్వ ప్రణాళికతో సమరసం చెందితేనే ఇక్కడ మనకు విజయం వరిస్తుంది. ఆ విశ్వ ప్రణాళికతో సమరసం చెందకపోతే వైఫల్యమే చేతికందేది.

దైవం తరపు నుండి వచ్చే ప్రవక్తలు వాస్తవానికి ఆ శూన్యాన్ని భర్తీ చేసేందుకే వస్తారు. మనిషి తనను తాను ఈ విశ్వంలోని, సమగ్రమైన ప్రణాళికతో ఎలా సమరసం చెందాలి, ఏ జీవన మార్గాన్ని అవలంబిస్తే

అతను దేవుని ఈ ప్రపంచంలో "పచ్చని వృక్షంలా" నిలబడగలడో, ఆయా విషయాలను ప్రవక్తల బోధనలు తెలుపుతాయి.

# 4. మానవుడు - పశుపక్షాదులు

సలిం అలీ (వయసు 87 ఏళ్లు) పక్షుల అధ్యయనంలో అతిపెద్ద నిపుణుడు. ఆయనకు పదేళ్ల ప్రాయం నుండే పక్షుల అధ్యయనం పట్ల మక్కువ ఏర్పడింది. చేతిలో ఓ భూతద్దం, భుజానికి కెమెరా వేలాడుతూ, మరో భుజానికి ఓ బ్యాగును వేసుకొని, అందులో అవసరమైన సామాగ్రిని పెట్టుకొని, ఊరి వెలుపల పక్షుల పరిశోధన, అధ్యయనంలో తలమునకలై ఉంటూ, జీవితపు అతిపెద్ద భాగాన్ని ఆ విధంగానే గడిపాడు. ఆ విషయమై ఆయన జవహర్లాల్ నెహ్రూ కన్నా ఎక్కువ పర్యటనలు చేశాడని, ప్రజలు ఆయన్ని ఏకంగా బర్డ్ మ్యాన్ (Bird man) అని పిలుచుకుంటారని ఓ నానుడి. ఈ కళలో ఆయనకు ఉన్న ప్రావీణ్యత కారణంగా ఎన్నో దేశ విదేశాల అవార్డులు లభించాయి.

భారత దేశంలో రెండువేల కన్నా ఎక్కువ పక్షి జాతులు ఉన్నాయి. సలీం అలీ వాటిపై అధ్యయనం జరిపి ఎన్నో పుస్తకాలను రచించాడు. ఆయన రచించిన ఓ పుస్తకం పేరు The Handbook of Indian Birds అని ఉంది. ఈ పుస్తకాన్ని ఆయన 20ఏళ్ళ అధ్యయనం తరువాత రాశాడు.

ఓ వార్తా ప్రతినిధి ముంబైలో ఆయన నివాసానికి వెళ్లి అతన్ని కలిశాడు. అతను సలిం అలీను ఎంతో సౌమ్యుడు సంస్కారవంతునిగా గుర్తించాడు. సలిం అలీలో ఈ అసాధారణమైన సౌమ్యత పక్షుల అధ్యయనం వల్ల ఏర్పడిందని అతని నమ్మకం. అతను (టైమ్స్ ఆఫ్ ఇండియా సెప్టెంబర్ 25 1983) తన నివేదికలో మనిషి అత్యంత

మానవత్వం తో అలరారాలంటే, పక్షుల అధ్యయనాన్ని పాఠ్యాంశ ప్రణాళికలో భాగంగా చేయాలనే కచ్చితమైన ప్రతిపాదన తీసుకురావాలని రాశాడు.

Perhaps in word watching should be recommended to make men more human

ప్రపంచంలో ఎన్నో రకాల పక్షు జాతులు జంతువులు ఉంటాయి. ప్రాచీన కాలపు మనిషికి వాటి పట్ల అంతగా అవగాహన ఉండేది కాదు. ప్రస్తుత కాలంలో భూమిపై ఉండే వివిధ జంతువుల పై విస్తృతమైన అధ్యయనం జరిగింది. వాటి గురించి సమాచారాన్ని కూడా సేకరించడం జరిగింది. జంతువుల జీవన శైలి గురించి మనిషికి తెలిపేందుకు, నేడు వివిధ మార్గాలు అవలంబించబడ్డాయి. జంతువుల బహిరంగ పార్కులు, జంతుశాల లను ఏర్పాటు చేసే ఒక ఉద్దేశం ఇదే. ఇప్పటివరకు ఎన్నో విశ్వవిద్యాలయాల్లో వన్యప్రాణుల జీవితాలపై వివిధ వ్యాసాలు పాఠ్యాంశాలు చేర్చబడ్డాయి. జంతువుల్లో మనిషి కొరకు ఎన్నో మంచి ఆదర్శాలు ఉన్నాయి. ప్రతి జంతువు అత్యంత సహజమైన జీవితాన్ని గడుపుతుంది. కానీ మనిషి మాత్రం పదేపదే సహజమైన మార్గాన్ని వీడుతాడు. మనిషి పశువులను అనుకరిస్తే అది చాలు అతని విముక్తి కొరకు .

# 5. సహనం స్వర్గానికి ఆవల ఉంది

మనిషి మరో మనిషి పట్ల పరస్పరం తమను తాము అదుపులో ఉంచుకునే విధంగా ప్రవర్తించాలి. మనిషి ఒక మంచి సమాజాన్ని నిర్మించడం అనేది ఈ అతి చిన్న విషయం పైనే ఆధారపడి ఉంది.

ఇస్లామీయ వ్యవస్థ అని దేనినైతే మనం అంటామో అది రాజకీయ తిరుగుబాటు ద్వారా ఉనికిలోకి రాదు. లేదా బుల్లెట్లు ఉరికంబాలతో భయపెట్టో, దాన్ని మనం సాధించలేము. ఎవరైతే ఈ విధమైన కార్యాల ద్వారా ఇస్లామీయ వ్యవస్థను స్థాపించేందుకు పూనుకుంటారో వారు నిస్సంకోచంగా అవివేకులు బుద్ధిహీనులు.

ఇస్లామీయ వ్యవస్థ లేక ఇస్లామీయ సమాజం ఉనికిలోకి రావాలంటే, మానవ సంఘంలోని సాధారణ ప్రజానీకంలో తమను తాము అదుపులో ఉంచుకొని జీవించే స్వభావం అలవడాలి. ఇటువంటి వారే పరస్పర భేదాభిప్రాయాలు, స్పర్థలకు అతీతంగా జీవించడం తెలుసుకుంటారు. తమ స్వభావానికి వ్యతిరేకమైనటువంటి విషయాలను విస్మరించే శక్తి కలిగి ఉంటారు. తమ తప్పును వెంటనే తెలుసుకుని దాన్ని అంగీకరించేందుకు సిద్ధపడతారు. ఇతరులపై నిందారోపణలు వేసే బదులు, తామే తప్పును అంగీకరిస్తారు. అపార్థాలతో కూడిన సంక్లిష్టమైన సమయాల్లో కూడా సదభిప్రాయంతో పనిచేసే సంకల్ప ధైర్యాన్ని కలిగి ఉంటారు. మనిషిని అతని "నేటికి" బదులు అతని "రేపటి" ప్రకారం చూడగలిగే దృష్టాంతాన్ని అలవర్చుకుంటారు.

ఇదంతా ఏదో నెమ్మదిగా, ఆషామాషీగా జరిగే పని కాదు. దాని కోసం మనిషి ఎంతో సహనాన్ని పాటించాల్సి వస్తుంది. మనిషి దగ్గర

మాట్లాడేందుకు మాటలు ఉన్నా మౌనం వహించాల్సి వస్తుంది. అతని పై పడే ప్రతి దెబ్బను సహించాల్సి ఉంటుంది. తన మదిలో మెదిలే భావాలను అణచివేసి దాన్ని స్మశానంగా మార్చాల్సి వస్తుంది. ముక్తసరిగా, తన హక్కులన్నీ పరలోకపు ఖాతాలో వేసి తన బాధ్యతలన్నిటినీ ప్రాపంచిక ఖాతాలో వేయాల్సి ఉంటుంది.

ఓ ప్రవచనంలో ఇలా ఉంది, నరకాగ్నిని కోరికలతో కప్పేయడం జరిగింది. స్వర్గాన్ని అవాంఛనీయమైన విషయాలతో కప్పివేయడం జరిగింది. మనిషి తన ఇష్టానుసారం ఎవరి ప్రమేయం లేకుండా జీవిస్తే అతను ఏకంగా నరకంలో ప్రవేశిస్తాడు. దానికి విరుద్ధంగా ఎవరైతే స్వర్గంలో, తన స్థానాన్ని పదిల పరుచుకోవాలి అనుకుంటాడో అతను మనోకాంక్షలపై అదుపు సాధించాల్సి ఉంటుంది. తన మదిలో మెదిలే భావాలను అణచివేయాల్సి ఉంటుంది. తనకు అయిష్టమైన విషయాలను సహించాల్సి ఉంటుంది. బాధ్యతలను నెరవేర్చే విషయంలో అతను ఎన్ని అవరోధాలకు గురైనా సరే, వాటిని పరిపూర్తి చేయాల్సి ఉంటుంది. వాస్తవం ఏమంటే, స్వర్గం సహనానికి ఆవలే ఉన్నది. కానీ ప్రజలు తమ అజ్ఞానంతో దాన్ని అసహనానికి ఆవల ఉందని భావిస్తున్నారు.

## 6. ఆత్మ లేనిది అంతా వృధానే

తన రూపం రీత్యా అచ్చం మనిషిలా కనబడే ఓ కంప్యూటర్ ని మీరు తయారు చేయొచ్చు. దాన్ని మీరు నీళ్ల తీసుకు రమ్మంటే, అది నడుస్తూ తన నిర్ణీత ప్రదేశానికి వెళ్లి, అక్కడి నుండి "నీటి గ్లాసు"ను తీసుకొచ్చి మీకు అందివ్వ వచ్చు. కానీ కంప్యూటర్ చేసే ఈ పనికి

దానికి ఎలాంటి ప్రతిఫలం చేకూరదు .

మరోవైపు ఒక మనిషి ఉన్నాడు. అతను దాహంతో తల్లడిల్లుతున్న ఓ వ్యక్తిని చూసి, అతని పరిస్థితిపై జాలిపడి, చల్లటి నీరు తీసుకొచ్చి దాహంతో అలమటిస్తున్న వ్యక్తిని తాపించేందుకు వెళ్లాడు. అయితే ఆ సమయాన అతని హృదయంలో భావోద్వేగాల తుఫాను తలెత్తింది. అతని నోటి నుండి అప్రయత్నమైన మాటలు వెలువడ్డాయి. ఓ దేవా! ఏ రోజైతే నువ్వు తప్ప మరెవరెవ్వరూ నీటిని తాగించలేరో, ఆరోజున నాకు చల్లటి నీటిని తాగించు. నీ నీడ తప్ప మరే నీడా లభించని రోజు, నాకు నీ ఆశ్రయంలో చోటు కల్పించు, అంటూ అతను చల్లని నీటి గ్లాసును తీసుకొని, దాహంతో ఉన్న వ్యక్తి వద్దకు వచ్చాడు. అప్పుడు ఓ వైపు గ్లాసు నీటితో పొంగి పొర్లుతుంటే, మరోవైపు దైవభీతితో అతని కళ్ళల్లో కన్నీటి వరద ఉప్పొంగుతుంది. ఆ వ్యక్తి యొక్క ఈ చర్య దైవానికి ఎంతగా నచ్చిందంటే దాని ప్రతిఫలంగా అతనికి మన్నింపు లభించింది.

కంప్యూటర్ల కు మానవుల మధ్య ఈ వ్యత్యాసం ఎందుకుంది, మనిషి చేసిన పనే కంప్యూటర్ కూడా చేసింది కానీ మనిషికి ఓ గ్లాసు నీటికి బదులు స్వర్గం లభించింది. కంప్యూటర్ అదే విధమైన ఓ గ్లాసు నీరును అందిచినప్పటికీ, దానికి ఎలాంటి ప్రతిఫలం లభించలేదు. కారణం స్ఫూర్తి లోపం. కంప్యూటర్ చేసిన ప్రక్రియ అచేతన స్థాయిలో జరిగితే, మానవుని ప్రక్రియ చేతన స్థాయిలో జరిగింది. కంప్యూటర్ ఎంతో ఉదాసీనంగా తన పనిని నిర్వర్తించింది కానీ మనిషి దాన్ని అనుభూతి చెందుతూ చేశాడు. ఆ వ్యత్యాసం యొక్క ఫలితమే, ఒకరికి అతని పనిపై ప్రతిఫలం లభించలేదు. మరొకరికి అదే చర్య పై శాశ్వతమైన స్వర్గం కేటాయించబడింది.

ఈ వ్యత్యాసాన్ని షరియత్ లో ఖసావత్, ఇహ్తిసాబ్ అనే పదాల ద్వారా వివరించడం జరిగింది. ఖసావత్ అంటే ఉదాసీనత, దానర్థం ఏమిటంటే, మానసిక పరిస్థితికి అతీతంగా బాహ్య మూలాల నుండి మాత్రమే నిర్వహించబడే ప్రక్రియ అని అర్థం. దానికి ప్రతిగా ఇహ్తిసాబ్ అంటే దైవ ప్రసన్నతను కోరి చేసే పని అని అర్థం.

ఖసావత్ మరియు ఇహ్తిసాబ్ ల ఈ వ్యత్యాసం అన్ని వ్యవహారాలకు వర్తిస్తుంది. ఏ ధార్మిక కార్యమైనా దేవుని సన్నిధిలో స్వీకృతి పొందాలంటే, అది సున్నితమైన, సంవేదనా భరితమైన స్థాయిలో నిర్వర్తింపబడాలి. ఉదాసీనంగా చేసే పని ఒక రకమైన యాంత్రిక ప్రక్రియ. యాంత్రికమైన ప్రక్రియ దేవునికి ఏమాత్రం అవసరం లేదు.

## 7. ప్లాస్టిక్ పువ్వులు, పండ్లు

ఇప్పుడు ప్లాస్టిక్ పువ్వలు పండ్లు కూడా దొరుకుతున్నాయి. చూడడానికి అవి సహజమైన పువ్వుల్లాగే ఉంటాయి. కానీ వాటిలో ఎటువంటి సువాసనా ఉండదు. ఆ పండ్లను నోట్లో వేసుకుని కొరికితే ఎలాంటి రుచి ఉండదు. అదే విధంగా నేడు ధర్మంలో వింత వింత విధానాలు పుట్టుకొచ్చాయి. ధర్మం పేరిట వింత వింత పోకడలు చోటు చేసుకున్నాయి. చూడడానికి ఎంతో గొప్పగా కనిపిస్తాయి కానీ వాటిని నిశితంగా పరిశీలిస్తే అందులో అసలైన ధార్మిక స్ఫూర్తి, దైవభీతి, దేవుని దాసుల పట్ల సానుభూతి ఎలాంటి విషయాలు అగు పడవు... ప్లాస్టిక్ ప్రపంచంలో బహుశా ధార్మికత కూడా ప్లాస్టిక్ పువ్వుల మాదిరిగా మారిపోయిందేమో.

ఎంతో మంది ధార్మికులున్నారు... కానీ తమ తప్పులను మాత్రం అంగీకరించడానికి ఇష్టపడరు. దైవం కోసం తమ అహాన్ని అణచివేసేందుకు ఇష్టపడరు. తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం అన్ని విభేదాలనూ వీడి ఇతరులతో కలిసి ఉంటారు. కానీ ధార్మిక ప్రయోజనాల నిమిత్తం, దేవుని భువి పై దైవం కోసం పరస్పరం కలిసి మెలిసి ఉండేవారు లేరంటే అతిశయోక్తి కాదు.

ధర్మం అంటే వాస్తవంగా ఈ విశ్వానికి అధిపతి ఒక్కడేనని గ్రహించడమే... ఆయనే విశ్వంలోని సమస్త ప్రాణుల సృష్టికర్త, మరణం తరువాత మానవులందరినీ ఒకే చోట సమీకరించి వారితో లెక్క తీసుకుంటాడు. ప్రతి ఒక్కరికీ వారి కర్మల ప్రకారం స్వర్గం లేదా శాశ్వతమైన నరకం ప్రాప్తిస్తాడు. ఇది ఎంత కఠోరమైన వాస్తవం అంటే ఈ విషయం మనిషి మనసు లోతుల్లోకి చొచ్చుకుపోతే అతని జీవితమంతా మారిపోతుంది. అతన్ని నరకాగ్ని వైపు నడిపించే అన్ని విషయాల గురించి అప్రమత్తంగా ఉంటాడు. స్వర్గపు ఉద్యానవనాలకు అర్హునిగా చేసే విషయాలన్నిటి పట్ల అత్యంత ఆసక్తి కనబరుస్తాడు. అన్నిటికన్నా అమితంగా దైవానికి భయపడతాడు. దైవాన్ని అమితంగా ప్రేమిస్తాడు. తన ఉనికినే దైవానికి అంకితం చేస్తాడు.

దైవం పట్ల, పరలోకం పట్ల అతనిలో ఏర్పడే ఈ అవగాహన దేవుని దాసుల పట్ల కూడా అతను అతి జాగ్రత్తగా మసలుకునేటట్లు చేస్తుంది. అతను యాదృచ్ఛికంగా ఇతరుల గురించి చెడుగా భావిస్తే, తాను నరక జ్వాలలో తోసి వేయబడినట్లు భావిస్తాడు. ఇతరుల పట్ల తప్పుడు వైఖరిని అవలంబిస్తే, వారి వద్ద నరకపు దైవదూతల పెద్ద

సైన్యం ఉందన్న భయానికి గురవుతాడు. ప్రజలతో అన్యాయంగా వ్యవహరిస్తే దేవుడు అతన్ని నరకపు గాడాంధకార చీకట్లలో విసిరివేస్తాడనే భయం పట్టుకుంటుంది. మొత్తానికి మనిషి తన దృష్టిలో మనిషిగా కాకుండా, దేవుడు తన దైవదూతలతో కలిసి నిలబడినట్లుగా కనిపిస్తాడు...

## 8. ఇద్దరూ ఒకే స్థాయిలో

31 మార్చి 1981 న ప్రపంచవ్యాప్త వార్తాపత్రికలలో "అమెరికా అధ్యక్షునిపై హత్యాయత్నం".. అంటూ ఒకే హెడ్లైన్ వచ్చింది. అప్పటి అమెరికా అధ్యక్షుడు మిస్టర్ రోనాల్డ్ రీగన్ పై ఓ యువకుడు కేవలం రెండు సెకన్లలో ఆరు బుల్లెట్లను పేల్చాడు. ఒక బుల్లెట్ అతని ఛాతీని చీల్చుకొని ఊపిరితిత్తుల్లోకి దూసుకు పోయింది. అతన్ని ఆసుపత్రికి చేర్చే లోపే శరీరంలోని సగం రక్తాన్ని కోల్పోయాడు. అయితే సకాలంలో వైద్య సహాయం అందడంతో ప్రాణాలతో బయటపడ్డాడు.

అమెరికా ప్రెసిడెంట్ కాకముందు మిస్టర్ రోనాల్డ్ ఒక సినీనటుడు. అయితే సినిమా ప్రపంచంలో పెద్దగా స్థానం సంపాదించుకోలేకపోయాడు. ఆ తర్వాత రాజకీయాల్లోకి ప్రవేశించి 1980లో అమెరికా అధ్యక్షుని గా ఎన్నికయ్యాడు. తను ఆసుపత్రిలో కోలుకున్న తర్వాత రీగన్ వాషింగ్టన్ హాస్పిటల్ లోని వైద్యులు నర్సులతో తన మనోభావాలను ఈ విధంగా పంచుకున్నాడు:

If I'd got this much attention in Hollywood, I would never have left..

హాలీవుడ్లో నాకు ఇంత ఆదరణ లభిస్తే నేను ఎప్పటికీ దాన్ని వదులుకునే వాడిని కాదు. (హిందుస్థాన్ టైమ్స్, ఏప్రిల్ 1,1981)

రోనాల్డ్ రీగన్ పై కాల్పులు జరిపిన వ్యక్తి, (John Hinckly) జాన్ హింక్లీ జోడి ఫోస్టర్ అనే యువ నటితో ప్రేమలో పడ్డాడు. అతను ఆమెకు ఉత్తరాలు పంపేవాడు. కానీ ఆమె అతన్ని పట్టించుకోలేదు. చివరికి అతను మిస్టర్ రీగన్ పై దాడి చేయడానికి ఓ రోజు ముందు ఆమెకు ఓ లేఖ రాశాడు:

Now you will know who I am ...

నేను ఎవరో ఇప్పుడు నీకు తెలుస్తుంది...

రోనాల్డ్ రీగన్ పై ఆ బుల్లెట్లను పేల్చడం తో, అప్పటివరకు ఎవరికీ తెలియని జాన్ హింక్లీ అకస్మాత్తుగా ప్రపంచంలోని అన్ని వార్తాపత్రికల ముఖ్యాంశాల్లోకి దూసుకెళ్లాడు. అన్ని రేడియో, టెలివిజన్ స్టేషన్లు అతని చర్చలతో హోరెత్తాయి. ఒక్క తుపాకీ ట్రిగ్గర్ ని నొక్కి అసంఖ్యాకమైన ప్రజలు తమ జీవితమంతా కష్టపడి పనిచేస్తూ కూడా సంపాదించుకోలేని ‘‘పేరు’’ ను పొందాడు.

ఒక వ్యక్తి నేరస్తుడు, మరో వ్యక్తి అమాయకుడు.. కానీ ఇద్దరూ కీర్తి ప్రతిష్టల కోసం వెంపర్లాడుతున్నారంటే ఇద్దరూ ఒకే స్థాయిలో ఉన్నారని అర్థం. ప్రాపంచిక చట్టాలు వ్యక్తులతో వారి బాహ్య పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరిస్తాయి. కానీ పరలోకంలో వ్యక్తులతో వారి అంతర్గత వ్యక్తిత్వాల ఆధారంగా వ్యవహరించడం జరుగుతుంది. ఒక వ్యక్తి పేరు ప్రతిష్టల కోసం ధర్మయోధునిగా పాటుపడితే, మరో వ్యక్తి సరిగ్గా అదే ప్రయోజనం కోసం ప్రాపంచిక నాయకత్వం వహిస్తే, ఇద్దరూ ఎదుర్కొనే పరిణామాలు దేవుని దృష్టిలో ఒకేలా ఉంటాయి.

# 9. పశువు కన్నా హీనంగా

షేక్ సాదీ షీరాజీ ఇలా అంటారు. "నేను దేవునికి భయపడతాను, దేవుని తర్వాత దేవునికి భయపడని వ్యక్తికి భయపడతాను". ఇదే విషయాన్ని షేక్స్పియర్ "తాను భయపడే ఏకైక జంతువు మనిషి" అని మరోలా వ్యాఖ్యానించాడు.

ఈ ప్రపంచంలో ప్రతి వస్తువు ప్రతిస్పందించే విధానం మీకు ముందే తెలుసు. మీరు మీ చెయ్యి ని మండే అగ్ని లో వేస్తే అది మిమ్మల్ని కాల్చేస్తుందనే విషయం తెలిసిందే. మీ చెయ్యి ని మీరు దూరంగా ఉంచితే అది ఆ విధంగా ప్రవర్తించదని కూడా మీకు తెలుసు. అన్ని విషయాలకూ ఇదే సూత్రం వర్తిస్తుంది. ప్రమాదకరమైన వన్యప్రాణుల గురించి కూడా రెచ్చగొడితే తప్ప అవి మనుషులపై దాడి చేయవని, దాడి చేసినా తమ ఆత్మరక్షణ కొరకే చేస్తాయనే విషయం అందరికి తెలుసు.

అంటే ఈ ప్రపంచంలో ప్రతిదీ కొన్ని నిర్ణీత నిబంధనల ప్రకారం పని చేస్తుందని అర్థం. ఈ నిబంధనలను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా మీరు వాటికి హాని చేయకుండా మిమ్మల్ని మీరు కాపాడు కోవచ్చు. కానీ మానవులకు మాత్రమే వారి ప్రతిస్పందనల విషయమై ఎటువంటి స్థిరమైన నిబంధనలు లేవు. వారు స్వేచ్ఛా జీవులు, ఎప్పుడైనా ఏదైనా చేయవచ్చు.

ఈ ప్రపంచంలో ఎటువంటి కారణం లేకుండా ఇతరులపై దాడి చేసే లేదా ఏకపక్ష చర్యలో పాల్గొనే ఏకైక జీవులు మానవులు మాత్రమే. మనిషి దురాశ, ప్రతీకారానికి హద్దుల్లేవు. మీ మానాన మీరు, మీ పనిలో

నిమగ్నమై ఉన్నప్పటికీ, స్వయంకృషితో అభివృద్ధి సాధించినప్పటికీ మీరు సురక్షితంగా ఉండ లేరు. ఎందుకంటే ఇతరులు మీపై అసూయపడతారు. మిమ్మల్ని కిందికి లాగేందుకు ప్రయత్నిస్తారు. మనిషికి అపరిమితమైన కోరికలు ఉంటాయి. వాటిని నెరవేర్చుకునేందుకు సాధ్యమైనంత ఎక్కువగా ఇతరులను నాశనం చేసి పైశాచిక ఆనందాన్ని పొందుతాడు.

అత్యంత హానికరమైన జంతువు కూడా ఇతరులను అవమానించే ప్రణాళికను ఎరుగదు. ఇతరులను కించపరిచి తన అహాన్ని సంతృప్త పరచుకొని, అనవసరంగా ఇతరులను ఇబ్బందులకు గురి చేసి ఆనందం పొందే అలవాటుని ఎరుగదు. ఇలా చేసేది ఒక్క మనిషి మాత్రమే. దేవుడు మనిషిని అత్యుత్తమమైన శ్రేష్టమైన విధానం లో సృష్టించాడు. కానీ మనిషి తన మూర్ఖత్వంతో తనను తాను అధఃపాతాళానికి నెట్టి వేస్తున్నాడు.

# 10. పరీక్షా స్థలం

కాలేజీలో పరీక్ష జరుగుతోంది. ఓ విద్యార్థి పరీక్షా హాలు లోకి ప్రవేశించాడు. కానీ పరీక్ష కాపీలో మాత్రం ఏమీ రాయలేదు. మూడు గంటలు తాపీగా సిగరెట్ కాల్చుకుంటూ గడిపేశాడు. ఆ తర్వాత లైబ్రరీకి చేరుకొని అక్కడ పుస్తకాల మధ్య కూర్చొని పరీక్ష పేపర్ ను రాయడం మొదలెట్టాడు. పరీక్ష హాల్లో పేపర్ని ఖాళీగా వదిలి పెట్టి లైబ్రరీలో దాన్ని నింపి వేశాడు.

దీన్ని మీరు కల్పిత కథ అని అనొచ్చు. పరీక్ష హాలులో పేపరుని పూర్తి చేయకుండా లైబ్రరీలో కూర్చొని పూర్తి చేయడం విద్యార్థిని అవివేకం

తప్ప మరేమీ కాదు. ఒకవేళ ఈ సంఘటన వాస్తవమైనప్పటికీ తాను మానసిక స్థితి సరిగ్గా లేని మూర్ఖుడైన విద్యార్థి అయి ఉండాలి.

ఒక వెర్రి వెధవ అయినటువంటి విద్యార్థే ఈ పని చేయగలడన్నది వాస్తవం. అయితే ఈ ప్రాపంచిక పరీక్షా విషయాన్ని వింతగా చూసే ప్రజలు పరలోక విషయంలో కూడా అదే పద్ధతిని అనుసరిస్తున్నారు. కళాశాల అధికారులు దరఖాస్తు పరీక్షకు హాజరు కావాలని కోరే స్థలం పరీక్ష హాలు. లైబ్రరీ కాదు... అయితే దేవునికి కూడా పరీక్షా స్థలాలున్నాయి. కానీ దేవుడు పెట్టిన పరీక్షా స్థలాల్లో పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించేందుకు ప్రయత్నించని పరిస్థితి ప్రజలది. దానికి బదులుగా వారు ఇతరత్రా ప్రదేశాలలో తమ దైవభక్తిని, ధార్మికతను ప్రదర్శిస్తుంటారు.

మనిషిలోని విశ్వాస స్ఫూర్తిని దైవం అతని హృదయంలో చూడాలని కోరుకుంటున్నాడు. కానీ ప్రజలు విశ్వాసపు కలిమాను ఎంతో వినసొంపుగా పఠించి తమ విశ్వాసాన్ని చాటుకోవాలి అనుకుంటున్నారు. దేవుడు మనిషి ఆరాధనలలో ఆధ్యాత్మిక స్ఫూర్తిని పరికిస్తున్నాడు కానీ ప్రజలు వివిధ పంథాలను అనుసరిస్తూ, తమ ఆరాధనా పటిమను ప్రదర్శించుకుంటున్నారు. దైవం ప్రజల ధార్మికతను వారి నడవడి, వ్యవహారాల్లో చూడాలనుకుంటున్నాడు కానీ ప్రజలు ఇష్రాఖ్, చాష్త్ నమాజులను ఆచరించి తమ భక్తి ప్రపత్తులను చాటుకుంటున్నారు.. దేవుడు మనిషి స్వయంగా తనపై దైవ శాసనాన్ని స్థాపించాలని కోరుకుంటున్నాడు. కానీ ప్రజలు బయటి శక్తులకు వ్యతిరేకంగా పోరాడుతూ దేవుని శాసనాన్ని స్థాపించామనే క్రెడిట్ చేసుకోవడంలో నిమగ్నమై ఉన్నారు. మనిషి అణచివేతకు గురైన వ్యక్తులను

ఆదుకోవాలనేది దేవుని అభిలాష. కానీ ప్రజలు అల్లర్ల సామూహిక సంఘటనల పై ప్రతిస్పందిస్తూ, ప్రసంగాలు దంచి ప్రకటనలు చేస్తూ తమను తాము బలహీనుల బాసటగా నిరూపించుకునే ప్రయత్నంలో ఉన్నారు.

పరీక్షా హాలుకు బదులు లైబ్రరీలో కూర్చుని రాసిన ఆ విద్యార్థి పరీక్ష పేపరు కు ఎలాంటి విలువ లేదనే విషయం ప్రతి మనిషికీ తెలుసు. అలాగే దైవం కోరుకున్న స్థానానికి బదులు వేరొక స్థానంలో చేసి సమర్పించిన ఆచరణ కు ఎలాంటి విలువ లేదనే విషయం కూడా ప్రజలకు అర్థమైతే ఎంత బాగుండును....

# 11. ఆచరణా శూన్యం

నేడు కాగితం ఎంత విరివిగా లభ్యమవుతుందంటే ఎక్కడ చూసినా కాగితపు ముక్కలే పడి ఉంటున్నాయి. అయితే ఆ కాగితపు ముక్కలకు ఎలాంటి విలువ లేదు. నోటు కూడా కాగితమే కానీ దానికి ఒక విలువ ఉందనే విషయంలో మనిషికి ఎలాంటి సందేహం ఉండదు. ఈ వ్యత్యాసానికి కారణం సాధారణ కాగితానికి ఎలాంటి గ్యారెంటీ ఉండదు. కరెన్సీ నోటుకు ప్రభుత్వ బ్యాంకు హామీ ఉంటుంది. ప్రతి నోటుపై ప్రభుత్వ బ్యాంకు ముద్రణ, ఆ నోటు ఇచ్చిన వ్యక్తికి దానిపై ప్రింటయి ఉన్న రుసుము మొత్తం చెల్లించబడుతుందనే విషయం ధ్రువీకరణ అయి ఉంటుంది. ఈ ధ్రువీకరణ కరెన్సీ నోటు విలువను పెంచుతుంది.

మాటల సంగతీ అంతే. నేడు మాట్లాడుతున్న మాటలు చరిత్రలోని ఏ కాలంలోనూ మాట్లాడ లేదనేది వాస్తవం కానీ ఇలాంటి మాటలకు

విలువ లేదు. ఎందుకంటే వాటి వెనుక ఎలాంటి నిబద్ధత లేదు. ఒక వ్యక్తి మీకోసం ఏదైనా చేస్తానని వాగ్దానం చేస్తాడు. సరైన సమయంలో మీరు అతని మద్దతు కోరినప్పుడు మాత్రం ఎన్నెన్నో సాకులు చెబుతాడు. మీరు ఆ వ్యక్తి వద్దకు తీసుకెళ్లినవి అతని మాటలే కనుక అతను తన వాగ్దానాన్ని నెరవేర్చలేకపోయాడు అంటే దానర్థం తన మాటలకు అతను విలువనివ్వలేదనే కదా! మాటలు అయితే మహా మాట్లాడాడు కానీ తాను ఇచ్చిన హామీని నెరవేర్చ లేదంటే ఆ చెప్పిన మాటలు చెత్తబుట్టలోని చిత్తు కాగితాలతో సమానమే తప్ప బ్యాంకు విడుదల చేసిన కరెన్సీ నోటయితే కాదు.

నేటి ప్రపంచపు అతిపెద్ద సమస్య ఏమంటే చెప్పేందుకు మనిషి గొప్ప గొప్ప మాటలు చెప్పేస్తాడు. కానీ ఆ మాటకు మూల్యం చెల్లించుకునేందుకు మాత్రం సిద్ధపడడు.... లోకుల మాటలు వీధి మూలల్లో పడి ఉండే చెత్తకుప్ప లోని చిత్తుకాగితాలు లాంటివి. ప్రతి వ్యక్తి దాన్ని చూసి కూడా చూడనట్టుగానే వదిలేస్తాడు.

ఒక వ్యక్తి అణగారిన వర్గాలకు మద్దతుగా ఎన్నెన్నో ప్రసంగాలు ప్రతిపాదనలు కుమ్మరిస్తాడు. కానీ ఆ వ్యక్తి వద్ద కు వచ్చి అతని తలుపు తట్టి, సహాయం చేయమని అడిగినప్పుడు, దేనికీ పనికిరాని దద్దమ్మ లాగా వ్యవహరిస్తాడు. అంటే అతను మాట్లాడే మాటల వెనుక ఎలాంటి ఉద్దేశం లేదనీ, అవి కేవలం నోటి మాటలే తప్ప నిజమైన నిర్ణయాలు కావనే విషయం ఇట్టే తేలిపోతుంది. ఒక వ్యక్తి ప్రజల ముందు వినయానికి ప్రతీకగా కనిపిస్తాడు. కానీ అతని అహం దెబ్బతిన్నప్పుడు అకస్మాత్తుగా అసూయా ద్వేషాలను ప్రదర్శిస్తాడు. అతని వినయం కేవలం

బాహ్య ప్రదర్శన కోసమే తప్ప అంతర్గతంలో దానికి ఎలాంటి స్థానం లేదనే విషయం స్పష్టమౌతుంది.

## 12. లోక హితం కోసం పాటుపడేవారు

ప్రజలు మర్యాద పూర్వకంగా ఉంటారు. బహుమతులు ఇస్తారు. విందులు నిర్వహిస్తారు. ఇతరుల పనులు చేసేందుకు పరుగులు పెడతారు. ఇతరుల సమస్యలను తమ సమస్యలుగా భావిస్తారు. దుఃఖ సందర్భాలలో తమ బాధను వ్యక్తం చేసేందుకు, సంతోష సమయాల్లో అభినందించేందుకు వస్తారు. తమకు వారిపై ఎటువంటి ఫిర్యాదులు, భేదాభిప్రాయాలున్నప్పటికీ వాటన్నిటిని మరిచిపోతారు.

అంతా బాగానే ఉందని, అంతా సజావుగానే సాగుతుందని, వారు ఎలా ఉండాలో అలాగే ఉన్నారనే సంతృప్తిలో ప్రజలు ఉన్నారు.

అయితే ఈ విధమైన సద్వ్యవహారం ప్రజలు ఎవరి పట్ల కలిగి ఉంటారంటే, ఎవరి ద్వారానైతే వారి ప్రాపంచిక ప్రయోజనాలు ముడిపడి ఉన్నాయో, సమయానుకూలంగా తమకు ఉపయోగపడతారని ఆశిస్తారో, తాము భయ పడే వ్యక్తులతో, అధికారం గల వ్యక్తులతో, ఎవరి స్నేహ శత్రుత్వాలయితే వారికి సొంత లాభాలను చేకూర్చుతాయో వారి పట్లనే మంచిగా వ్యవహరిస్తారు.

అయితే ప్రజలు చూపించే ఈ నైతికత అంతా స్వార్థపూరితమైనది అనడంలో ఎలాంటి సందేహం లేదు. దానికి భిన్నమైన వ్యక్తి తారస పడినప్పుడు అతని స్వరూపం నైతికత లోని అసలు రహస్యం బయటపడుతుంది. ఉత్తమ నడవడి గల వ్యక్తిగా కనిపించిన ఆ వ్యక్తి అకస్మాత్తుగా అనైతికునిగా మారిపోతాడు.

ఇక ఇప్పుడతను కనీసం సలాం చేసేందుకైనా ఇష్టపడడు. విందులకు ఆహ్వానించడానికి సిద్ధపడడు. సహాయం చేసేందుకూ ముందుకు రాడు. చిన్న చిన్న విషయాలకు అలిగి కూర్చుండిపోతాడు. ఇప్పుడతనికి అతని మనోభావాలను అర్థం చేసుకునే అవసరమూ అనిపించదు. మొత్తానికి ప్రాపంచిక లాభం కోసం నీతులు చూపించే వ్యక్తి ఆ ప్రయోజనం పొందలేనప్పుడు అనైతికునిగా మారిపోతాడు.

ఇలాంటి మానవతా మర్యాదలు దేవుని దృష్టిలో ఎటువంటి విలువను పొందలేవనే విషయాన్ని ప్రజలు గ్రహించగలగాలి . అవి మనిషిలో ఎంత పెద్ద పరిమాణంలో ఉన్నప్పటికీ అతన్ని నరకాగ్ని నుండి రక్షించలేవు. దేవుని ప్రసన్నత పరలోక సాఫల్యం కొరకు చేసిన ప్రక్రియకు తప్ప దేవుని వద్ద ఇలాంటి వాటికి ఎటువంటి ప్రతిఫలం లేదు. ప్రపంచంలో ఎవరి పట్లనైనా మంచిగా వ్యవహరించినప్పటికీ, దైవం వద్ద అతనికి ఎటువంటి ప్రతిఫలం లభించదు. అలాంటి పనిని ఆసరాగా చేసుకుని దైవం వద్దకు వెళ్లేవానితో దైవం ఇలా అంటాడు. మీరు చేసిందంతా మీ ఐహిక ప్రయోజనాల కోసం చేశారు. కనుక దాని ప్రతిఫలం అక్కడే పొందారు. ఇక పరలోకంలో మీక ఎలాంటి ప్రతిఫలం లభించదు.

## 13. మనిషి స్వభావానికి సంకేతం

కర్నల్ జైపాల్ తన వేటాడిన జ్ఞాపకాలపై ద గ్రేట్ హంట్ అనే ఓ పుస్తకాన్ని ప్రచురించాడు.

Great hunt Lt.Col. Jaipal carlton press New York

జిమ్ కార్బెట్ అనే పేరు గల ఓ వేటగాడు ఉండేవాడు. అడవి జంతువులను వేటాడి, వాటిని హతమార్చడంలో అతను ప్రత్యేకమైన శ్రద్ధాసక్తులను కనబరిచే వాడు. ఈ క్రూరమైన కార్యానికి అతని వద్ద ఎంతో అందమైన వివరణలు ఉండేవి. ''నేను గ్రామస్తులను నరభక్షక పులుల నుండి కాపాడేందుకు వాటిని వేటాడుతాను'' అని చెప్పుకొచ్చేవాడు. అయితే తరచూ వేటగాళ్ల వద్ద వారి క్రూరమైన అకృత్యాలకు అందమైన వివరణలు ఉంటాయి. కానీ ఈ కర్నల్ జైపాల్ కి అటువంటి కల్పితమైన కారణాలను వెతికే అవసరమేమీ లేదు. ఇతర వ్యక్తులు అంగీకరించని వాటిని అతను చక్కగా అంగీకరించాడు.

కర్నల్ జైపాల్ కి మొసళ్లను అంత మొందించడం అతని ఇష్టమైన హాబి. మొసలి వెనుక పాకుతూ నడిచే ఆ దృశ్యం నాకు ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది, ఒక్క ఉదుటన ఆ మొసలి నీళ్లలో దూకేస్తుంది, దానికి బుల్లెట్ తగిలినప్పుడు అది తన తోకను ముడుచుకొని, నోరు తెరిచేది. ఇవన్నీ నాకు ఒక రకమైన వింత ఉత్సాహాన్నిచ్చే వని రాసుకొచ్చాడు.

All this gave me quite a lot of thrills

ఇతరుల పై మాటు వేసి దాడి చేయడం, ఇతరులను పీడించే ప్రణాళికలు చేసి, వారిని హింసించడంలో విజయం సాధించినప్పుడు తన విజయం పై సంతోషంతో ఉప్పొంగిపోవడం అనేది మనిషి స్వభావంలో నిబిడీకృతమై ఉంది. ఈ స్వభావమే ఒక వ్యక్తికి నిజమైన పరీక్ష. మనిషి ఇలాంటి స్వభావానికి దాసోహమై, తన తోటి సోదరుడిని వేటాడటం ప్రారంభిస్తే, అతను నరకప్రాయుడవుతాడు. ఎవరైతే తన

ఈ స్వభావాన్ని నియంత్రించుకొని, ప్రపంచంలో ఇతర మానవాళి కొరకు కారుణ్య స్వరూపునిగా మారుతాడో అతని కోసం పరలోకంలో స్వర్గపు ద్వారాలు తెరవబడతాయి.

# 14. రెండు రకాల మనుషులు

దివ్య ఖురాన్ లో ఈ విధంగా ఉంది.

**ప్రతి వ్యక్తి తాను సంపాదించే దానికి తాకట్టుగా ఉంటాడు.**

**(74:38)**

**ప్రజలు స్వయంగా తమ సంపాదించిన దాని ఫలితంగా పట్టుకోబడతారు. (6:70)**

**ప్రళయ దినాన ప్రజలతో,ఇక మీరు సంపాదించిన దానిని రుచి చూడండి. అని అనబడుతుంది (39:24)**

ఇదే విషయాన్ని ప్రవచనంలో ఈ పదాలలో చెప్పడం జరిగింది.

**ఇది మీరు చేసుకున్న కర్మల ఫలితమే తిరిగి మీకు ఇవ్వబడుతుంది.**

వాస్తవం ఏమంటే ప్రతి మనిషి ఒక ఇండస్ట్రీ (కర్మాగారం) లాంటివాడు. విశ్వాసి దైవకర్మగారం. అవిశ్వాసి దుష్ట కర్మాగారం. ప్రతి మనిషి వద్ద ఏదైతే ఉందో దానికి అనుగుణంగానే అతను పండించిన పంటను పోగు చేసుకుంటున్నాడు. దైవ జ్ఞానం ప్రకారం మనిషి తాను చేయాల్సిన పని చేసేసిన తరువాత అతనిపై మృత్యు ఆవరిస్తుంది. ఆ తరువాత అతని మరో జీవితం మొదలవుతుంది. అక్కడ శాశ్వతంగా

తాను పండించిన పంటను తిరిగి పొందుతాడు. ఎవరైతే ముళ్ళపంటను వేశాడో, అతను ఆ పంటలోనే ఇరుక్కుపోతాడు. ఎవరైతే పూల పరిమళాల పంటను పండించాడో, అతను శాశ్వతంగా సుగంధ ద్రవ్యాల వనాలలో సేదతీరుతాడు.

అసలు ఇండస్ట్రీ అంటే ఏమిటి? ఇండస్ట్రీ అంటే ముడి పదార్థాలను ఇన్పుట్ చేసి ఆపై వాటిని స్వచ్ఛమైన సామగ్రిగా మార్చే వ్యవస్థ. ఒక వ్యక్తికి దైవం కీర్తిని ప్రసాదిస్తే, అతను వినమ్రతా భావంతో దాన్ని ప్రతిస్పందించాడు. అతని ప్రక్షాళన జరిగినప్పుడు ఎంతో వినమ్రతా భావంతో దాన్ని అంగీకరించాడు. అతనికి సంపద చేజిక్కితే దాన్ని దైవ మార్గంలో వినియోగించే మార్గలను ఎన్నుకున్నాడు. అతనికి అవకాశం అంది వస్తే, ఆ అవకాశాన్ని తనను తాను దైవం కోసం ధారబోసేందుకు వినియోగించాడు. అతన్ని ప్రజలు నియంత్రించినప్పుడు, వారికోసం న్యాయం, శ్రేయోభిలాషానికి ప్రతీకగా మారాడు. తనలో దేవుని కర్మాగారాన్ని ఏర్పాటు చేసుకున్నానని నిరూపించుకున్న వ్యక్తి అతను. అతని అంతరంగంలోకి ప్రవేశించిన ప్రతి వస్తువు దేవుని దివ్య రూపానికి ప్రతీకగా మారి బయటికి వచ్చింది.

మరో వ్యక్తి తాను తన కర్మాగారం ద్వారా కేవలం నిప్పుల విషాన్నే చిమ్మితుండేవాడు. అవకాశం దొరికినప్పుడల్లా తాను తన గొప్పతనపు జెండాను ఎగురవేశాడు. తనకు సంపద చేజిక్కితే ప్రదర్శనా బుద్ధి కోసం దాన్ని ఖర్చు పెట్టాడు. ఒకరిపై నియంత్రణ సాధించినప్పుడు అతన్ని నాశనం చేసేందుకు ప్రణాళికలు రచించాడు. మరొకరితో భేదాభిప్రాయాలు తలెత్తినప్పుడు, తన విద్వేషపూరితమైన మాటలు, ఆవేశపూరితమైన చర్యల రుచిని చూపాడు. ఇతరులతో వ్యవహారం

జరిపినప్పుడు స్వార్ధం, అన్యాయం అక్రమాలకు ఆలవాలంగా మారాడు.

అలాంటి వ్యక్తి తనలో ఓ దుష్ట పరిశ్రమను ఏర్పాటు చేసుకున్నట్టే. అందులోకి ఏది ప్రవేశించినా అది విషంగా మారి అగ్నిజ్వాలల అసహ్యకరమైన వాసనలు వాటి ద్వారా వెలువడతాయి. అతని మృత్యువు తరువాత, అతను పండించిన ఈ పంట అతన్నే చుట్టు ముడుతుంది. ఇక తనకు తానే నిర్మించుకున్న ఆ నరక కూపంలో చిక్కుకు పోతాడు.

# 15. ఆపరేషన్

అమెరికాలోని ఫీనిక్స్ అనే పట్టణంలో ఒక వ్యక్తి ఆసుపత్రిలో చేరాడు. అతను తీవ్రమైన కడుపునొప్పి తో బాధపడుతుండగా వైద్యులు ఆపరేషన్ చేయాలని చెప్పారు. దీంతో అతని కడుపులో ఆపరేషన్ చేసిన వైద్యులు లోపల వజ్రాన్ని కనుగొనడంతో ఖంగు తిన్నారు. అదే అతనికి భరించలేని బాధకు కారణమయ్యింది. వజ్రాన్ని తీసివేసినప్పుడు దానిపై దాని ధర ట్యాగ్ కూడా ఉంది. అందులో ధర: 6,500 డాలర్లు అని రాసి ఉంది.

దీంతో ఒక్కసారిగా పోలీసులు రంగంలోకి దిగారు. వజ్రాన్ని బహుమతిగా గెలుచుకున్నానని పొరపాటున దానిని మింగినట్లు మొదట రోగి పేర్కొన్నప్పటికీ, అతి త్వరలోనే అసలు నిజం బయట పడింది. ఆ వ్యక్తి దాన్ని దుకాణం నుండి దొంగిలించాడు: అతను దుకాణం నుండి బయటకు వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా దుకాణదారుడికి అనుమానం వచ్చి అతని వెంటే వెళ్ళాడు. ఆ వ్యక్తి తనను పట్టుకుంటాడని గ్రహించి, వెంటనే ఆ వజ్రాన్ని మింగేసాడు. పోలీసులు అతని కోసం వెతుకులాటలో

ఉన్నారు. ఇప్పుడు వారు అతన్ని కనుగొని అరెస్టు చేశారు. (ది హిందుస్తాన్ టైమ్స్, నవంబర్ 5, 1981).

ఆ వ్యక్తి అక్రమంగా సంపాదించిన వజ్రాన్ని జీర్ణించుకోలేకపోయాడు. తాను దాచిన ఆ వజ్రాన్ని బయటికి తీసి చేసిన నేరానికి సజీవ సాక్షిగా మారాడు. సరిగ్గా ఇదే కఠినమైన చర్య పరలోక దినాన మానవుల పట్ల జరుగనుంది.

ఈ ప్రపంచంలో ఒక వ్యక్తి మరో వ్యక్తి హక్కును కాజేస్తాడు. అతనికి లభించాల్సిన ధర్మ సమ్మతమైన హక్కును ఇచ్చేందుకు అంగీకరించడు. ఇదంతా చేసి కూడా ఈ ప్రపంచంలో మనిషి విజేయుడవుతున్నాడు. తన శక్తియుక్తులను, చాకచక్యాన్ని ఉపయోగించుకుని తన నేరాన్ని కప్పిపుచ్చుకోవాలని ప్రయత్నిస్తున్నాడు. కానీ ఇదంతా మృత్యవు రానంతవరకే. ఒకసారి మృత్యు కౌగిట్లోకి జారుకుంటే అక్కడ భగవంతుని ఆ సహజమైన ఆపరేషన్ జరగాల్సిందే. లోపల ఉన్న వాటిని వెలుపలికి తీయాల్సిందే. దాచిన విషయాలను వెల్లడించాల్సిందే. మనిషి కడుపులో వజ్రం ఎలా జీర్ణం కాలేక పోయిందో అలాగే దౌర్జన్యం దుర్మార్గాలు దేవుని ఈ ప్రపంచంలో ఎన్నటికీ ఆమోద యోగ్యం కాజాలవు.

త్వరలో తీర్పుదినం రాబోతుంది. అక్కడ వాస్తవాలను వెల్లడించేందుకు దైవిక ఆపరేషన్ జరగబోతుంది.

అక్కడ నేరాలను అంగీకరించాల్సిందే తప్ప తప్పించుకునే ప్రత్యామ్నాయం మాత్రం ఏదీ ఉండదు మరి.

# 16. నరక యాత్రికులు

"ప్రతి మనిషి స్వర్గాన్వేషణలో ఉన్నాడు. కానీ తన స్వర్గాన్ని నరకంలో అన్వేషిస్తున్నాడు". అనే ఈ మాటలు నా నోటి నుండి అప్రయత్నంగా వెలువడ్డాయి. ప్రజలు ముళ్ళ మధ్య పువ్వులు వెతుకుతున్నారు. తమ జీవితాలను నాశనం చేసుకుంటూ, అతి త్వరలోనే ఒక అద్భుతమైన రాజభవనం వారి కోసం నిర్మించబడుతుందని ఊహల కలలు అనుకుంటున్నారు.

ప్రతి మనిషి తన జీవితాన్ని సుసంపన్నం చేసుకునేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నాడు. ఒకరు వ్యాపార, ఉపాధి రంగంలో ప్రయత్నిస్తుంటే మరొకరు నాయకత్వ రంగంలో తన పేరు గడించుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు. ప్రతి వ్యక్తి తన మనసులో భవిష్యత్తు గురించి ఓ అందమైన కలను కంటాడు. ఆ కలను నిజం చేసుకునేందుకు అహోరాత్రులు కష్టపడతాడు. కానీ ప్రజల్ని దగ్గరుండి చూస్తే, తమ కలల ప్రపంచాన్ని పండించుకునేందుకు వారి వద్ద ఎటువంటి సత్కార్యాల సరంజామా లేదని ఇట్టే తెలిసిపోతుంది.

మనిషి తన బంధుమిత్రుల హక్కుల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తూ, తన పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలనుకుంటాడు. తన ఇరుగుపొరుగు వారిని బాధ కలిగించి, సుదూరమైన ప్రజల మధ్య పేరు ప్రఖ్యాతులు సంపాదించాలనే పన్నాగాలు పన్నుతాడు. తన వ్యక్తిగత వ్యవహారాలలో అన్యాయానికి పాల్పడి, బయటి ప్రపంచంలో న్యాయం కోసం ధ్వజమెత్తుతాడు. తనకు వ్యతిరేకంగా ఒక్క మాట వినేందుకు సిద్ధపడకపోయినా ఇతరులకు వ్యతిరేకంగా తనకు తోచిందంతా చెప్పేందుకు, చేసేందుకు, తనను తానే ఓ దైవిక సైనికుడి గా భావిస్తాడు.

దైవం తన ప్రపంచంలో మనిషి కోరుకునే కన్నా ఎక్కువ గా అన్నిటిని ఏర్పాటు చేశాడు.. ఈ దైవిక ప్రపంచంలో సత్కార్యాలే సకల శుభాలను పొందే సాధనాలు. తమ బంధుమిత్రుల పట్ల తమ హక్కులను నిర్వర్తించే వారికి, తమ ఇరుగుపొరుగు వారిని చెడు నుండి రక్షించి, తమ వ్యవహారికుల మధ్యన న్యాయమైన విధానాన్ని అవలంబించే వారికి, ఆత్మస్తుతికి బదులు దైవప్రస్తుతికై తమ జీవితాలను అర్పించి, ప్రజల పట్ల అసూయ అహంకారాలు, స్వార్థానికి అతీతంగా సత్యం సమన్యాయాల ప్రాతిపదికన వ్యవహరిస్తూ, సత్యం ముందు అది వారికి వ్యతిరేకమైనప్పటికీ, మోకరిల్లే వారికి, తమ అహాన్ని దైవానికి అంకితం చేసి ఈ ప్రపంచంలో నిరహంకారులుగా జీవించేందుకు ఎవరైతే ఇష్టపడతారో, దేవుని బహుమానాలు వారికే లభిస్తాయి.

ప్రజలు నరక కూపంలోకి దూకి, అందమైన పువ్వులతో ఆడుకుంటున్నారని అనుకుంటారు వారు నరక మార్గాలలో పరుగులు తీస్తున్నారు. కానీ అతి త్వరలో స్వర్గ వనాలలో చేరుకుంటారనే సంతోషంలో ఉన్నారు. ఆహ్! ఎలాంటి యాత్రికులు వీరు! సదభిప్రాయం తప్ప మరో సామాగ్రి లేని, తమ కోసం దేవుని ప్రపంచంలో దైవం అనుమతించ నటువంటి ప్రపంచాన్ని సృష్టించాలని కోరుకునేవారు...

# 17. ద్వితీయ శ్రేణిలో

ఆయిన్ సర్విచ్ తోవర్జెనీఫ్ (1818 -1883) రష్యాలో ఓ ప్రసిద్ధ నవలా రచయిత. అతని స్నేహితుడు ఓసారి అతనికి ఇలా రాశాడు: నా దృష్టిలో మనం ఎల్లప్పుడూ ద్వితీయ శ్రేణి స్థాయిలో ఉండడాన్ని ఒప్పుకోవడంలోనే జీవిత ప్రాధాన్యతలన్నీ దాగి ఉన్నాయి. ఈ విషయం

100% సరైనది. వాస్తవమేమంటే అన్ని సామూహిక, జాతీయ దురాచారాలు ఎందుకు ఉత్పన్నమవుతాయంటే ప్రజలు ఇతరులకు ప్రతిగా, ద్వితీయ స్థాయిలో ఉండేందుకు ఇష్టపడరు. ప్రతి ఒక్కడూ తనను తాను ప్రధమ శ్రేణిలోనే చూడాలనుకుంటాడు. ఎక్కడైతే ప్రతి వ్యక్తి, ప్రతి జాతి తనను తాను ప్రధమ శ్రేణిలో చూడాలనుకుంటుందో, అక్కడ తప్పకుండా పరస్పర సంఘర్షణ ఏర్పడుతుంది. ఎవరూ ఏ ఒక్కరి శ్రేయోభిలాషుడు కాజాలడు.

మానవాళి అనేక దృక్పదాలు తరచూ ఈ మౌలిక దృక్పథం చుట్టూనే తిరుగుతుంటాయి. సామాజిక మేధావుల ప్రయత్నాల సారాంశం ఏమిటంటే, మనిషి ఎల్లప్పుడూ తనకన్నా ఉన్నతంగా భావించే కొన్ని ఉన్నతమైన ప్రమాణాలను ముందు ఉంచుకొని, తద్వారా తనను తాను కేంద్రంగా చేసుకోకుండా, ఉన్నతమైన ఆయా ప్రమాణాలనే తన దృక్పథాలకు కేంద్ర బిందువులుగా చేసుకుంటాడు. కానీ ఆచరణాత్మకంగా ఏ ఒక్క తత్వవేత్త ఇందులో విజయం సాధించలేకపోయాడు. దానికి కారణం, ఏ విషయాలనైతే వారు తమ దృష్టికి కేంద్ర బిందువుగా చేసుకునేందుకు కనుగొన్నారో (ఉదాహరణకు: శాంతి సామరస్యత, శ్రేయోభిలాష లాంటివి) అవి వారు స్వతహాగా సృష్టించుకున్నవి. మనిషి మనసు వెలుపల వాటికి ఎలాంటి వ్యక్తిగత ఉనికి లేదు. మరి అలాంటప్పుడు మనిషి తనను సృష్టించిన ఆ సృష్టికర్త గురించి గాంభీర్యంగా ఎలా ఆలోచించ గలుగుతాడు.

ఈ సమస్యకు ఏకైక పరిష్కారం భగవంతునిపై విశ్వాసమే. దైవం ఒక వాస్తవమయిన జీవి. ఆయనే మన సృష్టికర్త, యజమాని. ఆయనే

నేటికీ సజీవుడిగా, ఈ విశ్వమంతటా తన అధీనంలో ఉంచుకొని ఉన్నాడు. అన్ని విషయాలు పూర్తిగా అతనిపైనే ఆధారపడి ఉన్నాయి. అతను దేని పైనా ఆధారపడడు. అటువంటి దైవాన్ని నమ్మడం అంటే ఈ విశ్వంలో మనిషి తనను తాను ద్వితీయ స్థాయిపై ఉంచుకోవడమే. ప్రతి విషయంలోనూ దైవానికి మొదటి స్థాయి ఇవ్వడం ద్వారా, అన్ని విషయాలలో రెండవ స్థానాన్ని అంగీకరించాడనే కదా అతను. ఏ వ్యక్తి లోనైతే ఈ దృక్పథం పూర్తిగా పాదుకుంటుందో అతను తన మనోమస్తిష్కాలలో కూడా దైవానికి ప్రతిగా, తనను "ద్వితీయ స్థాయి"లో ఉంచేందుకు అంగీకరిస్తాడు. అప్పుడతను విశ్వవ్యాప్తంగా మానవ మేధావులంతా అన్వేషిస్తూ, ఎక్కడా దొరకని వ్యక్తి అయిపోతాడు.

మానవ మనస్తత్వం ఎంతో విస్తృతమైనది. మనస్తత్వ విభజన ఏ మాత్రం సాధ్యపడదు. ఎవరి మానసిక స్వభావమయితే, ఈ ప్రపంచంలో అతను దైవానికి ప్రతిగా, ద్వితీయ స్థానంలో ఉన్నాడనే వాస్తవం రూపుదిద్దుకుంటుందో, మనుషుల విషయంలో కూడా అతని స్వభావం అలాగే మారిపోతుంది. ఈ ప్రపంచంలో అతను ద్వితీయ స్థాయిలో ఉన్నాడనే వాస్తవాన్ని అంగీకరించడం అనే విషయం "ప్రథమ స్థాయి" గలవాడవ్వాలనే అతని ఆ భావాన్ని దోచుకుంటుంది. అతని అహం వినయంలో మారిపోతుంది. అతని తిరుగుబాటు ధోరణి నిస్వార్థ రూపాన్ని, అతని మొండితనం అంగీకార రూపాన్ని తీసుకుంటుంది. ఈ గుణ విశేషాలే ప్రజల్లో వ్యక్తిగత సామూహిక సంఘర్షణలకు తావులేని ఒక ఉన్నతమైన సమాజాన్ని నిర్మిస్తాయి.

# 18. రెండు రకాల ఆహారాలు

దివ్యఖురాన్ లో దైవ ప్రవక్త పరిశుద్ధమైన పదార్థాలను ధర్మ సమ్మతం చేసి అపరిశుద్ధమైన వాటిని నిషిద్ధం చేసేందుకు ప్రభవింప బడ్డారనే వాక్యం ఒకటి వివరించబడింది (7:157). అంటే విశ్వాసం ద్వారా మనిషిలో అపరిశుద్ధమైన పదార్థాలను అంగీకరించకుండా, పరిశుద్ధమైన పదార్థాలనే తన ఆహారంగా చేసుకునే సచ్ఛీలమైన స్వభావం ఏర్పడుతుంది. దీనికి విరుద్ధంగా ఎవరైతే అపరిశుద్ధమైన పదార్థాల్లో జీవిస్తూ, పరిశుద్ధమైన పదార్థాలను అతని ఆత్మకు ఆహారంగా మారకపోతే అతను అవిశ్వాసి కాజాలడని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

జంతువుల్లో రెండు రకాలు ఉంటాయి. ఒకటి మృతదేహాలను, మాలిన్యాలను వెతికి తినేవయితే మరొకటి పరిశుభ్రమైన పదార్థాలను తమ ఆహారంగా చేసుకుని భుజించేవి. అలాగే మనుషుల్లో కూడా రెండు రకాలున్నారు. ఒకరు గౌరవప్రదమైన భావాలతో జీవించేవారయితే, మరొకరు అపరిశుద్ధమైన భావాలతో జీవించేవారు. ఒక వ్యక్తి విద్వేషం శత్రుత్వ భావాల్లో జీవించేవాడయితే మరో వ్యక్తి స్వీయ ప్రదర్శన, స్వార్థ ప్రయోజనాల గాలుల్లో ఊపిరి పీల్చుకునే వాడు. ఎవరి ఆత్మకైతే సత్యాన్ని అంగీకరించ నటువంటి ఆహారం లభిస్తుందో, ఎవరి మనోమస్తిష్కాలైతే స్వార్థం, స్వీయ ధర్మం, కీర్తి కండూతుల ద్వారా పోషించబడతాయో అతను ఇతరులకు హాని కలిగించి సంతోషిస్తాడు. ఇతరుల బలహీనతలను ఆసరాగా చేసుకొని అతనిపై దాడికి పాల్పడమే గాక ఆపై తన విజయ డంకాను మోగిస్తాడు. ఇలాంటి వ్యక్తులే దేవుని ప్రపంచంలో పరిశుద్ధమైన ఆహారాన్ని వదిలి అపరిశుద్ధమైన

వాతావరణంలో జీవిస్తున్నారు.

మరో వ్యక్తి స్వచ్ఛమైన మనసుతో జీవిస్తాడు. అతని ఆత్మ ఇతరుల విజయాలను చూసి గర్వపడుతుంది. మరొకరిని నియంత్రించే స్థాయిలో ఉన్నప్పటికీ, వారిని వదలివేయడంలోనే అతను తృప్తిని పొందుతాడు. అతని మనసు ఇతరుల కోసం ప్రేమ సహృద్భావనా భావాలతో ఉవ్విళ్లూరుతుంది. అతని అస్థిత్వం వినయం లోనే ఆనందాన్ని పొందుతుంది. అతను దైవం, పరలోక వాతావరణం లోనే ఊపిరి పీల్చుకుంటాడు. పరస్పర భేదాభిప్రాయాల సమయంలో కూడా తాను లొంగిపోవడంలోనే తృప్తిని పొందుతాడు. ఇతరులు అతనిపై విమర్శనాస్త్రాలు సంధించినప్పుడు ఆ విమర్శలను అంగీకరించడంలోనే అతని హృదయం స్వాంతన పొందుతుంది.. అతనిపై ఇతరుల హక్కులు ఉంటే వాటిని నిర్వర్తించనంతవరకు రాత్రిళ్ళు సుఖంగా నిద్ర పట్టదు. అలాంటి వారే దేవుని ప్రపంచం ద్వారా పరిశుద్ధమైన ఆహారాన్ని తీసుకొని తమను అపరిశుద్ధమైన ఆహారం నుండి రక్షించుకుంటున్నారు.

ప్రాపంచిక స్వభావం ప్రకారం, ప్రతి వ్యక్తి జీవితంలో ఇలాంటి చిన్న చిన్న పరిస్థితులు పదేపదే తలెత్తుతూనే ఉంటాయి. ఇతరులతో ఏదైనా వ్యవహారం తలపడినప్పుడు, లేదా ఇతరులతో మనస్పర్థలు ఏర్పడినప్పుడు, అలాంటి అసాధారణమైన పరిస్థితుల ద్వారా దైవం ఆ రెండు రకాల జీవులను వేరుపరిచి ఒకరికి స్వర్గ సౌఖ్యాలు, మరొకరిని నరక కూపంలో నెట్టివేసే తీర్పును ప్రకటిస్తాడు. ప్రాపంచిక పరీక్షలో న్యాయం, నమ్రతల విధానాన్ని అవలంబించినటు వంటి స్వచ్ఛమైన జీవులు నివసించే స్థానం స్వర్గమైతే, వ్యవహారాల లావాదేవీల్లో

అన్యాయానికి పాల్పడి, దైవ ప్రసాదితమైన వనరులను తమ అహాన్ని సంతృప్త పరిచే విధంగా వాడుకున్నటువంటి అపరిశుద్ధమైన జీవులు ప్రవేశించే జైలుగా మారుతుంది నరకం. స్వర్గపు నైతికతలు గలవారు స్వర్గ సుఖాలను అనుభవిస్తారు. నరకపు నడవడి గలవారు నరక కూపంలో నెట్టివేయబడతారు.

# 19. దైవ శక్తి

అబుల్ అలా ముఅర్రీ రాసిన ఓ కవిత ఇలా ఉంది.

ఓ దేవా! నీ ఆశీర్వాదంతో ప్రపంచంలోని నదులన్నీ మంచినీటితో ప్రవహిస్తున్నాయి. జంజం ప్రత్యేకించి ఉప్పగా తయారయింది.

ఈ దృష్టాంతంలో ఓ గొప్ప వాస్తవం దాగి ఉంది. ఈ ప్రపంచ సృష్టికర్త దీన్ని ఎలా తయారు చేశాడంటే, ఇక్కడ కంటికి కనబడే బాహ్య విషయాలన్నీ రుచికరంగా, లోతైన విషయాలన్నీ పసలేనివిగా ఉన్నాయి. మీరు అత్యంత ఔన్నత్యాన్ని కనబరచాలంటే కోపం ద్వేషం లాంటి చేదు భావాలను అణచుకోవాలి. కానీ సంకుచిత మనస్తత్వాన్ని నిరూపించుకునేందుకు మనిషిలో తలెత్తే పగ విద్వేషాలను మరొకరిపై కుమ్మరిస్తే చాలు. మీరు యదార్థవాదమైన పని చేయాల్సి ఉంటే, అక్కడ మీరు సూత్రప్రాయకమైన వ్యక్తిగా కాఠిన్యాన్ని చవిచూడాల్సి ఉంటుంది. లక్షరహితమైన వ్యక్తిగా జీవించాలంటే, అవకాశాన్ని అదునుగా భావించి అదే వైఖరిని ప్రదర్శిస్తే సరిపోతుంది. ఒక ఉన్నతమైన లక్ష్యం కోసం జీవించాలనుకుంటే, మీరు మీ జీవితమంతా కొన్ని పరిమితులను విధించుకోవాల్సి వస్తుంది. అయితే లక్ష్యరహితమైన జీవితాన్ని

గడిపేందుకు మిమ్మల్ని మీరు స్వేచ్ఛా జీవిగా వదిలేసుకుంటే సరిపోతుంది.

స్వాతంత్ర్యం తరువాత భారతదేశంలో మొట్ట మొదట ఎన్నికైన పార్లమెంటు సభ్యులలో ప్రొఫెసర్ హిరన్ ముఖర్జీ ఒకరు. ఆయన పార్లమెంటులో జరిగిన ఓ సమావేశంలో హాజరైన తరువాత, ఢిల్లీ నుండి కలకత్తా వెళ్ళుతున్న సమయంలో ఆయనకు ఒక విచిత్రమైన పరిస్థితి ఎదురయ్యింది. వాయువేగంతో ప్రయాణిస్తున్న రైలు ఫస్ట్ క్లాస్ భోగి ఆయన్ను తీసుకొని, ఢిల్లీలోని దక్షిణ ప్రాంతం గుండా వెళుతుంది. అయితే ఆయన రైల్వే ట్రాక్ పక్కన ఎంతో దూరం విస్తరించి ఉన్న గుడిసెలు గుడారాలు, మురికివాడలను చూసి అత్యంత దిగ్భ్రాంతికి లోనయ్యారు. స్వాతంత్ర విప్లవం కొద్ది మంది ప్రజానీకానికి అదృష్టంగా వరిస్తే, కోట్లాదిమంది ప్రజానీకానికి ఆ విప్లవంతో ఒరిగిందేమీ లేదని ఆలోచించి అత్యంత ఆవేదనకు గురయ్యారు. కలకత్తా చేరుకున్న తరువాత ఆయన మాజీ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ కి ఓ లేఖ రాశారు. అందులో తన మనోభావాలను ప్రస్తావిస్తూ, నేను ఢిల్లీలోని ఈ మురికివాడల గుండా వెళుతున్నప్పుడు, ప్రజలు నన్ను నిలదీసి, మీరు సాధించిన స్వాతంత్రం వల్ల మాకు ఒరిగిందేమిటి అని అడిగితే, దానికి నేను ఏ సమాధానం చెప్పుకోవాలి అనే ఆలోచన నా మదిని తొలచి వేసిందని రాశారు. పండిత్ నెహ్రూ ప్రొఫెసర్ హిరన్ ముఖర్జీ రాసిన ఈ లేఖకు సమాధానంగా రాసిన ప్రతి లేఖలోని ఓ వాక్యం ఇలా ఉందిబీ

You are paying the price of being sensitive

మీరు మీ సున్నిత స్వభావానికి మూల్యం చెల్లించుకుంటున్నారు.

చిత్తశుద్ధి లేని, బాధ్యతారాహిత్యమైన మనిషికి కోట్లాది గుడిసెల

దృశ్యాలు చూసినప్పటికీ, ఎటువంటి ఇబ్బందీ కలగదు. కానీ మనస్సాక్షి సజీవంగా ఉన్న వ్యక్తి ఈ మురికి గుడిసెలను చూసి తల్లడిల్లి పోతాడు. తన మృదువైన మంచం కూడా అతని కోసం ముళ్ళకంపగా మారిపోతుంది. ఉన్నత వ్యక్తిత్వం ఎల్లప్పుడూ చేదు అనుభవాలను చవి చూడడం ద్వారానే అలవడుతుంది. కానీ అల్పమైన వ్యక్తిగా మారేందుకు మిడిమిడి జ్ఞానం, అవకాశవాదం తప్ప మరేమీ అవసరం ఉండదు.

# 11వ భాగం

# దైవం వైపు ప్రయాణం

## 1. మృత్యు ఘంటికలు మోగే వేళ

ఎక్స్ప్రెస్ రైలు సుదీర్ఘ ప్రయాణం తరువాత గమ్యస్థానానికి చేరుకోబోతుంది. రోడ్డుకు ఇరువైపులా కనిపించే బోర్డులు చివరి స్టేషన్ దగ్గర్లోనే ఉందని సూచిస్తున్నాయి. రైల్లో ప్రయాణిస్తున్న వందలాది మంది ప్రయాణికులు ఓ కొత్త ఉత్సాహంతో ఉన్నారు. ఒకరు తమ సామాన్లను సర్దుకుంటుంటే, మరొకరు తమ బట్టలను మార్చుకొని, కిటికీలోంచి అత్యంత ఆత్రుతతో బయటికి తొంగి చూడసాగారు. ప్రతి ఒక్కరూ రైలు దిగి గమ్యస్థానం చేరుకునే ఆ క్షణం కోసం ఎదురు చూస్తున్న అందరి గుండెలు వేగంగా కొట్టుకో సాగాయి.

అంతలోనే అకస్మాత్తుగా ఒక్కసారి పెద్ద శబ్దంతో పేలుడు సంభవించింది. ఎక్స్ప్రెస్ రైలు మరో రైలును ఢీ కొట్టింది. ఇక ఆ తరువాత ఏం జరిగిందో ఊహించడం కష్టమేమీ కాదు. ఒక్కసారిగా ఆనందాలన్నీ విషాద భరితంగా మారాయి. జీవితాలన్నీ మృత్యుకౌగిట్లోకి జారుకున్నాయి. ఆశల సౌధాల ఒక్కో ఇటుక రాలిపోసాగింది. ఆనందాలతో (comedy) ముగిసే ఓ కథ తన తుది దశకు చేరుకోవడంతో అకస్మాత్తుగా విషాదంగా (Tragedy) మారిపోయింది.

జీవిత వ్యవహారం కూడా ఇంచుమించు ఇంతే. మనిషి అష్ట కష్టాలు పడ్డ తర్వాత ఎంతో ఆత్మవిశ్వాసంతో కూడిన ఆర్థిక జీవితాన్ని నిర్మించుకుంటాడు. క్రమంగా నిర్మితమైన ఓ ఇంటి మాదిరిగా తన ఆత్మవిశ్వాసాన్ని ప్రోది చేసుకుంటాడు. తనకోసం ఓ విజయవంతమైన జీవిత సౌధాన్ని నిర్మించుకుంటాడు. కానీ ఆ సమయంలోనే అతన్ని మృత్యువు కబళిస్తుంది. తన ఇంటిని నిర్మానుష్యంగా వీడి, స్మశానంలో పడుకుంటాడు. అతని నున్నదైన సుకుమారపు శరీరం మట్టిలో

కలిసిపోయి పురుగుల పరం అవుతుంది. తన ప్రయత్నాల ఫలితంగా లభించిన సౌఖ్యాలన్నీ, వాటికి అతనికీ ఎలాంటి సంబంధం లేనట్లుగా విడిపోతాయి.

మేడలు మిద్దెల కలలుగనే మనిషి సమాధిలో పడుకొని,ఆ స్మశాన మార్గం గుండా హష్ర్ మైదానానికి చేరుకోవాల్సి వస్తుంది. ఈ ద్వితీయ ప్రపంచం అతని ఆశలు ఆకాంక్షల ప్రపంచానికి పూర్తి భిన్నంగా ఉంటుంది.ఇక్కడ అతను ఎంత దరిద్రుడిగా మారిపోతాడంటే అతని శరీరంపై కనీసం గుడ్డ కూడా మిగిలదు. అతని సంపాదనంతా అతన్నుండి వేరు చేయబడుతుంది. అతని సన్నిహితులంతా అతన్నుండి దూరమైపోతారు. అతని బలాబలాలన్నీ ఆవిరైపోతాయి. ఏ విషయాలపై నైతే అతను ప్రపంచంలో విర్రవీగేవాడో, వాటిలోని ఏ ఒక్క వస్తువు అతనికి సహాయపడేందుకు అక్కడ ఉండదు..

సరిగ్గా తన తుది దశకు కు చేరుకున్న తరువాత ప్రమాదానికి గురయ్యే ఆ జీవితం ఎంత చిత్రమైనది.

## 2. 25వ గంట

ఓ ఫ్రెంచ్ రచయిత ఒక పుస్తకాన్ని ప్రచురించాడు. దాని పేరు 25వ గంట.

**25th hour**

ఈ పుస్తకంలో రచయిత ప్రపంచంలోని ప్రస్తుత స్థితిని సమీక్షించాడు. ప్రపంచం రెండు వర్గాలుగా విడిపోయిందనీ, వారిద్దరూ ఒకరినొకరు నాశనం చేసుకునే ప్రయత్నంలో, ఏకంగా మొత్తం

మానవాళినే నాశనం చేసే కార్యాలకు పూనుకున్నారనే దృశ్యాన్ని చూపాడు. విచక్షణా రహితమైన ఆయుధాల సరఫరా ప్రపంచాన్ని ప్రమాదకర ఆయుధాల గోదాముగా మార్చివేసిందని, నిరంతర యుద్ధ సన్నాహాలు ప్రపంచాన్ని నాశనం చేసే చివరి అంచుకు చేర్చాయని రాశాడు.

అందులో రచయిత మన 24 వ గంట ముగిసిందని, (24th hour is past) 25 వ గంట ప్రారంభం కానుందని రాశాడు.

రచయిత మానవ యుద్ధం గురించి ఏ విషయాన్నయితే పేర్కొన్నాడో, అది దైవిక ప్రళయానికి బాగా సరితూగుతుంది. దైవం ప్రస్తుత ప్రపంచాన్ని పరిమిత కాలానికి పరీక్షగా సృష్టించాడు. ఈ పరిమిత కాలం ఎంతవరకు అనేది ఆ భగవంతునికి మాత్రమే తెలుసు. అది మనకు కచ్చితంగా తెలియదు. కానీ ఏ క్షణమైనా దైవం ఆ నిర్ణీత కాల ముగింపును ప్రకటించవచ్చు. ఆ తరువాత ఈ ప్రపంచం, అందులోని మొత్తం నాగరికత ప్రళయపు విలయతాండవం ద్వారా నాశనం అయిపోతుంది. ఆపై ఓ కొత్త శాశ్వతమైన సంపూర్ణమైన ప్రపంచం సృష్టించబడుతుంది.

ఈ దృక్కోణంలో, ప్రస్తుత భూమిపై మనకున్న ప్రతిక్షణం మన చివరి క్షణమే. మనం ఉదయం ఉంటే సాయంత్రం ఉంటామో లేదో, సాయంత్రం ఉంటే మళ్ళీ తిరిగి ఉదయాన్ని పొందుతామో లేదో చెప్పలేని పరిస్థితి.

ప్రస్తుత ప్రపంచంలో మన ప్రతిక్షణం చివరి క్షణమే. ఏ క్షణాన్నైనా మానవుడు తన జీవితకాల ముగింపుకు చేరుకోవచ్చు. మనిషి తన 24

గంటలు ముగించి, 25వ నిర్ణయాత్మకమైన గంటలోకి ప్రవేశించవచ్చు.

ప్రజలు అణ్వాయుధ ముప్పుతో భయపడుతున్నారు. అయితే వారు ప్రళయ ఘంటికల బాకా ఊదబడే ఆ రోజు గురించి భయపడాలి. ఎందుకంటే అణు యుద్ధం కచ్చితంగా జరుగుతుందో లేదో చెప్పలేము కానీ ప్రళయం రావడం మాత్రం తథ్యం. దాని పర్యవసానం కూడా శాశ్వతమైనదే.

## 3. తుది గమ్యం

ఎవరెస్టు ప్రపంచంలోనే ఎత్తైన శిఖరం. ఈ ప్రసిద్ధ హిమాలయ శిఖరం సముద్ర మట్టానికి 29028 వేల అడుగుల (8848 మీటర్ల )ఎత్తులో ఉంది. ఈ ఎత్తయిన శిఖరాన్ని అధిరోహించాలని తీవ్రంగా ప్రయత్నించిన మొదటి వ్యక్తి ఓ ఆంగ్లేయుడు మోరిస్ విల్సన్ అని చెప్పుకుంటారు. అతను 1934లో దాన్ని అధిరోహించాడు కానీ దేన్నయితే అతను తన జీవిత క్లైమాక్స్ గా భావించాడో అది అతని కొరకు యాంటీ క్లైమాక్స్ (anti -climax) గా మారింది.

మోరిస్ విల్సన్ మొదటి ప్రపంచ యుద్ధంలో ఓ సైనికుడు. అతను ప్రపంచంలోనే ''అగ్రస్థానాన్ని''అతి పెద్ద శిఖరాన్ని చేరుకునే అత్యుత్సాహంలో తన కుటుంబానికి చెందిన విజయవంతమైన వ్యాపారాన్ని దానికై త్యాగం చేసేసాడు. తాను తన మూలధనం మొత్తాన్ని ఖర్చు చేసి, ఓ సొంత సెకండ్ హ్యాండ్ విమానాన్ని కొనుగోలు చేశాడు. ఇంగ్లాండ్ నుండి భారతదేశానికి 6000 మైళ్ళు ప్రయాణించి పూర్ణియాలో దిగాడు అయితే అక్కడ విమానాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు

అనుమతి లభించలేదు. కనుక విమానాన్ని అమ్మి వేసి ఆ తర్వాత డార్జిలింగ్ టిబెట్ మీదుగా ఎవరెస్టు వైపు తన ప్రయాణం ప్రారంభించాడు.

చివరికి ఓ చిన్న గుడారం, కాస్త బియ్యం, ఆటోమేటిక్ కెమెరా, మరికొన్ని వస్తువులు మాత్రమే అతని వద్ద మిగిలాయి. 9500 అడుగుల ఎత్తును విజయవంతంగా అధిరోహించాడు ఏప్రిల్ 21 1934 న అతని 36వ పుట్టినరోజు తన జీవితంలో ఈ చారిత్రాత్మకమైన రోజున ఎవరెస్టు శిఖరం పై నిలబడాలనేది అతని ప్రణాళిక. దానికి కొన్ని రోజుల ముందు తన డైరీలో రాసుకున్న మాటలివి.

Only 13000 feet more to go. I have the distinct feeling that I will reach the summit on April 21

కేవలం 13 వేల అడుగులు మాత్రమే ఇక మిగిలి ఉన్నాయి. ఏప్రిల్ 25న శిఖరాన్ని అధిరోహిస్తాననే స్పష్టమైన అవగాహన నాకు ఉంది.

ఎంతో గర్వింపదగిన పంక్తులు రాసిన ఆ తరువాత, తీవ్రమైన హిమాలయ తుఫాను విపరీతమైన వాతావరణం అతనికి ప్రతికూలంగా మారాయి. బలవంతాన వెనక్కి వెళ్లాల్సి వచ్చింది. అలా దిగి తన మొదటి స్థావరానికి వచ్చాడు. కానీ ఆ తర్వాత మళ్లీ పైకి ఎక్కే భాగ్యం కలగలేదు. ఆ తరువాత ఏం జరిగిందో దాని గురించి ఎవరికీ తెలియ రాలేదు. ఒక సంవత్సరం తర్వాత టింగ్ జింగ్ నార్గే హిమాలయ శిఖరం పై ఎక్కుతున్నప్పుడు, ఓ చోట మోరిస్ విల్సన్ మృతదేహాన్ని, దాంతోపాటు అతని డైరీ ని కనుగొన్నాడు. మేము పైన పేర్కొన్న వాక్యం అందులో రాసిన చివరి వాక్యమది.

మోరిస్ విల్సన్ హిమాలయ శిఖరం పై నుండి తన చిత్రాన్ని తన

సొంత ఆటోమేటిక్ కెమెరాతో తీయాలనుకున్నాడు. ఆ కెమెరా కన్ను తన విజయ శిఖరాన్ని చూస్తుందనే కలలు కన్నాడు. కానీ ఆ తేదీ వచ్చినప్పుడు, తన విజయ వేడుకను జరుపుకునేందుకు అక్కడ విల్సన్ లేడు అతని విజయాన్ని రికార్డు చేయడానికి ఆ కెమెరానూ లేదు.

ఈ కథ కొద్దిపాటి మార్పులతో ప్రతి వ్యక్తి గాథను తలపిస్తుంది. ప్రతి మనిషి తాను విజయపు శిఖరాగ్రాన్ని చేరుకునే దిశగా పయనిస్తున్నానని అనుకుంటాడు. అయితే వాస్తవం దీనికి విరుద్ధంగా ఉంటుంది. ఇక్కడ ప్రతి మనిషి మరణం తప్ప మరేదీ స్వాగతం పలకలేని గమ్యం వైపు మాత్రమే పయనిస్తున్నాడు.

నేటి ప్రపంచంలో కొంతమంది కేవలం ప్రాపంచిక విజయాలను మాత్రమే కోరుకుంటారు. తమ కలల ప్రపంచాన్ని సాధించే దిశగా ప్రయాణం మొదలు పెట్టకుండానే మరణిస్తారు.

మరి కొంతమంది తమ జీవితంలో కొద్ది గొప్పో తమ కోరికలను నెరవేర్చుకుంటారు. అయినప్పటికీ వారు ఈ విషయాలను పొందని వారి మాదిరిగానే దూరంగా ఉంటారు. ఎందుకంటే పొందిన తరువాత మనిషికి ఈ విషయాలను ఆస్వాదించడానికి అవసరమైన అవకాశాలు శక్తి యుక్తులు లేవని అర్థం అవుతుంది. ఈ లోకంలో దాన్ని పొందిన వాడు పొందని వాడిలాగానే ఉన్నాడు. అయితే ఈ వాస్తవం తెలిసిన వారు చాలా తక్కువ మంది ఉంటారు.

మనిషి ఎంతో పొందవలసి ఉన్నప్పటికీ, తాను ఎంతో సాధించానని భావిస్తాడు. జీవితం ఎంత అనిశ్చితమైనదయినప్పటికీ మనిషి దాన్ని నిశ్చింతమైనదిగా భావిస్తాడు. మనిషి రేపటి తెలియని దారిలో

ప్రయాణిస్తూ ఈరోజు తెలిసిన ప్రపంచంలోనే అతను విజేత నయ్యానని ఊహించుకుంటాడు.

తమకు అంతా తెలుసు అనుకునే వాళ్ళు ఎంతటి అమాయకులు. ప్రాపంచిక విజేతల జాబితాలో అగ్రస్థానాన్ని పొందిన వారే, నిజమైన పరాజితులని తెలుసుకోలేని అమాయకత్వం వీరిది.

## 4. మృత్యువుకి ఆవల

అలెగ్జాండర్ ద గ్రేట్ గొప్ప గొప్ప విజయాలు సాధించాడు. కానీ తన చివరి సమయం ఆసన్నమైనప్పుడు, అతను చెప్పిన మాటలివి, నేను ప్రపంచాన్ని జయించాలనుకుంటున్నాను కానీ మృత్యువు నన్ను జయించింది. ఒక సామాన్యుడికి దక్కాల్సిన ప్రశాంతతను నేను పొందలేక పోయినందుకు నాకెంతో విచారంగా ఉంది.

నెపోలియన్ బోనాపార్టీ యొక్క చివరి భావాలివి. "నైరాశ్యపు భావానికి గురవడం నా దృష్టిలో నేరం. కానీ నేడు నాకంటే నిరుత్సాహపరుడైన వ్యక్తి ఈ ప్రపంచంలో లేడేమో. నాకు రెండు విషయాల ఆకలి ఉండేది. ఒకటి ప్రభుత్వం, మరొకటి ప్రేమ. రాజ్యం లభించినా అది నన్ను ఆదుకోలేకపోయింది. నేను ప్రేమ కోసం ఎంతో అన్వేషించాను కానీ అది కూడా దక్కలేదు. జీవితం అంటే నాకు లభించినదే అయితే కచ్చితంగా మానవ జీవితం నిరర్థకమైనది. ఎందుకంటే దాని ముగింపు నిరాశ నిస్పృహలు వినాశం తప్ప మరొకటి కాదు".

హారూన్ రషీద్ ఓ పెద్ద సామ్రాజ్యానికి పరిపాలకుడు. కానీ తన

జీవిత చరమాంకంలో అతనిలా అన్నాడు. నేను నా జీవితమంతా నా దుఃఖాన్ని అదుపు చేసేందుకు ప్రయత్నించాను కానీ చేయలేకపోయాను. నేను ఎంతో బాధ, ఆందోళనతో కూడిన జీవితాన్ని గడిపాను. నా జీవితంలోని ఏ ఒక్క రోజూ ఆందోళన పడకుండా గడిపిన రోజు లేదు. త్వరలో సమాధి నా శరీరాన్ని మింగేస్తుంది. ఇదే ప్రతి మనిషి తుది పర్యవసానం. కానీ మనిషి తన పర్యవసానాన్ని పట్టించుకోడు. ఖలీఫా మన్సూర్ అబ్బాసి సమయం ఆసన్నమైనప్పుడు అతనిలా అన్నాడుబీ నేను మరికొన్ని రోజులు జీవించి ఉంటే, నన్ను పదేపదే సత్యం నుండి మళ్ళించే ఈ ప్రభుత్వానికి నిప్పు పెట్టి ఉండేవాడిని. ఈ ప్రభుత్వాలన్నిటికంటే ఒక్క ధర్మం గొప్పదన్నది నిజం. కానీ మృత్యువు బారిన పడినప్పుడు నాకు ఈ విషయం తెలిసొచ్చింది.

ప్రపంచంలోని అత్యంత విజయవంతమైన వ్యక్తులలో అనేక మంది తాము ప్రపంచంలో వైఫల్యానికి గురైన వ్యక్తులమనే భావన తోనే తనువు చాలించారు. మృత్యువు సమీపానికి చేరినప్పుడు, మనిషి పై జరిగేదంతా, మరణానికి ముందే అతనిపై జరిగితే అతని జీవితమంతా మారిపోతుంది. ప్రతి మనిషి మృత్యువు అంచున నిలబడినప్పుడు, మరే విషయమైై ఆలోచించే సమయం కూడా లేనంతగా, అతను తలమునకలై ఉన్న ఆ విషయాలన్నీ బూడిద కుప్పకంటే అల్పమైనవని తెలుసుకుంటాడు. అతని వెనుక అతను కోల్పోయిన ప్రపంచం ఉంటుంది. అతని ముందు దానికోసం ఏమీ చేయలేని మరో ప్రపంచం ఉంటుంది.

మృత్యువు కబళించినప్పుడు, మరణాన్ని తలచుకోవడంలో

ప్రయోజనం ఏమీ లేదు. మృత్యువు తలుచుకోవలసిన సమయం అది రాక మునుపే. ఒక వ్యక్తి ఇతరులను అణచివేసి, తన క్రూరమైన చర్యలను న్యాయంగా సమర్ధించుకున్నప్పుడు అప్పుడేమీ ఆలోచించేందుకు అతను సిద్ధపడడు. ఆ సమయంలో తన అహాన్ని సంతృప్తి పరచుకునేందుకు, చెయ్యకూడని వన్నీ చేసేస్తాడు. కానీ అతని బలం అంతా నశించిపోయినప్పుడు, అతని మాటలు మూగ బోయినప్పుడు అర్థమవుతుందతనికి. తాను మరణానికి గురయ్యాననీ, మృత్యుదూత ఎంతో కర్కశంగా తన అధీనంలో తీసుకున్నాడనీ... అప్పుడు తన తప్పులను తలచుకుంటాడు. అయితే తప్పులు చేస్తూ, ఎవరి హిత బోధను అంగీకరించేందుకు సిద్ధంగా లేని,ఆ సమయంలో తలుచుకోవాల్సింది అవన్నీ.

# 5. పరలోకానికి వెళ్ళాల్సి ఉంది

మౌలానా అష్రఫ్ అలీ థాన్వీ ఓసారి రైల్లో ప్రయాణిస్తున్నారు. ఆయన ఆజంగఢ్ వెళ్లాల్సి ఉంది. స్టేషన్లో ఆయన్ని కలిసేందుకు, ఆయన అభిమాని అయిన ఓ రైల్వే గార్డు వచ్చాడు. అంతలో ఓ గ్రామస్తుడు కూడా అక్కడికి వచ్చాడు. అతను ఓ చెరుకు గుత్తిని మౌలానాకు కానుకగా సమర్పించాడు. మౌలానా దాన్ని అంగీకరించారు. దాన్ని తూకం వేసిన తర్వాత బుక్ చేసుకోమని తన మిత్రున్ని కోరారు. అప్పుడు అక్కడ ఉన్న గార్డు, బుక్ చేసుకోవాల్సిన అవసరం ఏముంది? ఈ రైలు నుండి వెళ్తున్న గార్డుకి నేను చెప్పేస్తాను అతనంతా చూసుకుంటాడు అన్నాడు. దానికి మౌలానా, మీ గార్డు ఈ రైలులోనే కదా ఉండేది, నేను మరింత ముందుకు వెళ్లాల్సి ఉంది అన్నారు. అయితే మౌలానా ఈ రైలు దిగి,

ముందు వచ్చే స్టేషన్ లో మరో రైలు ఎక్కాలేమో అని భావించాడతను. పర్వాలేదు నేను గార్డుకి చెప్తాను. అతను ముందున్న గార్డుకి కూడా చెప్పేస్తాడు. ఇబ్బందేమీ లేదు అన్నాడు. దానికి మౌలానా, నేను మరింత ముందుకు వెళ్లాల్సి ఉంది అనడంతో ఆశ్చర్య పోవడం అతని వంతయింది. ఇంకెంత దూరం వెళతారు మౌలానా? ఇప్పుడే కదా మీరు ఆజం గఢ్ వెళ్తున్నానని చెప్పింది అన్నాడు కొంచెం తమాయించుకుంటూ.. కొంతసేపు మౌనం పాటించిన తర్వాత మౌలానా, నేను పరలోకం వరకు వెళ్లాలి, అక్కడి వరకు ఏ గార్డు నాకు సహాయపడతాడు అన్నారు.

ఈ విషయం కేవలం రైలు ప్రయాణానికే వర్తించదు. అన్ని వ్యవహారాలకు సంబంధించిన విషయమిది. మనిషి ప్రతి వ్యవహారం పరలోకానికి సంబంధించినదే, ప్రపంచంలో ఏ గార్డు అయినా మీకు తాత్కాలికంగా సహాయపడవచ్చు కానీ పరలోక గమ్యాన్ని చేరుకున్నప్పుడు మిమ్మల్ని ఆదుకోవడానికి అక్కడ ఏ గార్డూ ఉండడు. ఎవరి మనసులోనైతే నేను పరలోకం వరకు వెళ్లాలి అనే భావన ఉంటుందో అతను పరలోకంలో విలువను సంతరించుకోని ప్రతీ విషయాన్ని అల్పంగా భావిస్తాడు. అది నేటి ఈ ప్రపంచంలో ఎంత విలువైనదిగా కనిపించినప్పటికీ. ఈ విధంగా పరలోకంలో బరువైనది గా కనపడే ప్రతి విషయాన్ని ఇక్కడ విలువ నిచ్చేందుకు సిద్ధపడతాడు. అది నేటి ప్రపంచంలో ఎంత తుచ్ఛమైనదైనా సరే.

నేడు సత్యాన్ని తిరస్కరించేందుకు మనిషి అందమైన పదాలను ఉపయోగిస్తున్నాడు. కానీ పరలోకంలో అవేవీ తనను ఆదుకోకుండా

వెనుకబడ్డాయన్న విషయం అతనికి అర్థం అయిపోతుంది. మనిషి అధికార బలంతో అన్యాయం చేస్తాడు. బలహీనుడు తనకు హాని తలపెట్టలేడని సంతోషిస్తాడు కానీ పరలోకంలో అతని బుద్ధి బలాలంతా ప్రపంచంలోనే వెనుకబడిపోయాయనీ, పరలోకంలో తన సహాయానికై తోడుగా లేవని తెలుస్తుంది. దేని గురించయితే అతను ప్రగల్భాలు పలికేవాడో, ఆ అష్టైశ్వర్యాలన్నీ అతన్ని మోసం చేస్తాయి.

విశ్వాసి అవిశ్వాసి మధ్య ఉన్న వ్యత్యాసం ఒక పదంలో చెప్పాలంటే, అవిశ్వాసి తాను ఈ లోకంలోనే ఉంటాడని భావించి బతుకుతాడు. కానీ విశ్వాసి తాను పరలోకం వరకు వెళ్లాల్సి ఉందనే మనస్తత్వంతో జీవిస్తాడు. ఇద్దరి మనస్తత్వాలలో ఉన్న ఈ వ్యత్యాసం ఇద్దరి జీవితాల్లో ఎంత ఆచరణాపరమైన తేడాను సృష్టిస్తుందంటే, ఒకడు నరకానికి అర్హుడైతే, మరొకడు స్వర్గానికి అర్హుడవుతాడు.

# 6. మృత్యువు వైపు

ఈరోజు అతను సమయం కాని సమయం లో నన్ను కలిసేందుకు వచ్చాడు. ఎక్కువసేపు ఉండలేదు. అలవాటుకు భిన్నంగా టీ కూడా అంగీకరించలేదు. “నేను త్వరగా ఇంటికి చేరాలి, అక్కడ నా భార్య నా కోసం వేచి ఉంటుంది” అంటూ తన స్కూటర్ స్టార్ట్ చేసి వేగంగా వెళ్ళిపోయాడు. అరగంట కూడా కాకుండానే టెలిఫోన్ మోగింది. అతని భార్య ఆందోళనా స్వరంలో మాట్లాడ సాగింది. మీ స్నేహితుడిది అంటూ.... ఏదో చెప్పబోయింది. ఆమె చెప్పిన వాక్యం అసంపూర్ణంగా ఉంది. కానీ ఆమె ఏడుపులంకించిన ఆ స్వరం తాను చెప్పకుండానే మాటను పూర్తి చేసేసింది. నేను ఫోన్ కట్ చేసి, వెంటనే అతని ఇంటికి

పరిగెత్తాను. అప్పటికే చనిపోయాడని తెలిసింది. నన్ను వదిలి అతను తన ఇంటికి వెళ్ళాడు. అతను మెట్ల పైనుండి జారి కింద పడ్డాడు. అక్కడున్న జనం ఆయన్ని ఎత్తుకెళ్ళి లోపలికి తీసుకెళ్లారు. వెంటనే డాక్టర్ని పిలిపించారు. కానీ డాక్టర్ వచ్చేలోపే అతను ఈ లోకాన్ని వీడిపోయాడనే వార్త చెప్పాడాయన.

అతను నా దగ్గర నుండి బయలుదేరి స్కూటర్ మీద తన ఇంటికి వెళుతున్నాడు కానీ నిజానికి అతను మృత్యువైపు వెళుతున్నాడు. ఇది యాదృచ్ఛికమైన సంఘటన ఏమీ కాదు. ఇలాంటి సంఘటనలు ప్రతిరోజూ ప్రతి చోట జరుగుతూనే ఉంటాయి. మే 26 1979లో అమెరికాలోని ఒక పెద్ద జెట్ విమానం ఓ'హేర్ విమానాశ్రయం నుండి 271 మంది ప్రయాణికులతో బయలుదేరిన కొద్దిసేపటికే అది నేల కూలింది. విమానంతో సహా ప్రయాణికులంతా కాలి బూడిదయ్యారు. ఇది కొంతమంది వ్యక్తుల వ్యవహారం కాదు మొత్తం మానవాళి వ్యవహారమిది. ఇక్కడ భూమిపై నడుస్తున్నట్లు పరుగెడుతున్నట్లుగా కనబడుతున్న మనుషులంతా మృత్యువు అనే గమ్య స్థానానికి పయనిస్తున్నారు. ప్రతి వ్యక్తి అన్నిటికన్నా మృత్యువుకి అత్యంత సమీపంలో ఉన్నాడు. ప్రతి వ్యక్తి మృత్యువు అంచున నిలుచొని ఉన్నాడు. ప్రతి మనిషికి నిత్యం తన చివరి క్షణం ఆసన్నమయ్యే, ఈ ప్రపంచం నుండి నిష్క్రమింపబడి మరో ప్రపంచం లోకి నెట్టి వేయబడే ప్రమాదం పొంచి ఉంది. అక్కడినుండి ఎవరికీ వాపసీ లేదు మనిషికి స్వర్గమైనా నరకమైనా అన్నీ అక్కడే.

ఒక గుడ్డివాడు నడుస్తూ నడుస్తూ నూతి అంచునకు

చేరుకున్నప్పుడు, ఆ సమయంలో అతన్ని ఆ నూతి ప్రమాదం నుండి అప్రమత్తం చేయడమే అత్యంత ముఖ్యమైన విషయమనీ ప్రతి వ్యక్తికీ తెలుసు. అటువంటి క్లిష్టమైన సందర్భంలో కూడా మనిషి ఆధరణీయులైన, పూజ్యులైన వంటి గౌరవర్ధక పదాలను గాని, వ్యాకరణ నియమాలను గాని మరిచి, అప్రయత్నంగానే “నుయ్యి నుయ్యి” అని కేకలేస్తాడు. కానీ మొత్తం మానవాళి మరింత ప్రమాదకరమైన నూతి కి అంచున నిలబడి ఉండడం ఎంత చిత్రమైన విషయం. కానీ ప్రతి మనిషీ తన ఇతరత్రా పనులలో నిమగ్నమై ఉన్నాడు. ఏ వ్యక్తీ “నుయ్యి నుయ్యి” అంటూ కేకలు వేయాల్సిన అవసరాన్ని గ్రహించడం లేదు. ఒక పిచ్చివాడు ఈ రకమైన కేకలు వేస్తే, కనీసం ప్రజల నుండి స్పందనైనా వస్తుంది. “ఈ వ్యక్తి జాతిని పిరికితనపు నిద్రలోకి నెట్టాలనుకుంటున్నాడు. నిరంతర శ్రమ యొక్క స్ఫూర్తిని నాశనం చేస్తున్నాడు. వాస్తవ సమస్యల నుండి ప్రజల దృష్టిని మళ్లించాలనుకుంటున్నాడు. అతను జీవిత బోధకుడు కాదు మృత్యుబోధకుడు. నిరాశ నిస్పృహల పాఠాలు బోధిస్తున్నాడు”అని.

ప్రజలు నూతి కి అంచునే నిలబడి ఉన్నారు. కానీ తాము సురక్షితమైన ప్రదేశంలోనే ఉన్నామని అనుకుంటున్నారు. ప్రజలు మృత్యువైపు పరుగెడుతున్నారు కానీ వారు తాము జీవిత ప్రయాణంలోనే ఉన్నామని సంతోషం గా వున్నారు.

## 7. మృత్యువుకి సమీపంగా

మన అసలు సమస్య ఏమిటి? మన అసలు సమస్య ఏమిటంటే, మనం మనుషుల మధ్య మన స్థానాన్ని సంపాదించుకునే ప్రయత్నంలో

ఉన్నాము. అయితే మనం త్వరలో దైవాన్ని కలుసుకోబోతున్నాం. మేము ప్రపంచంలో గౌరవ మర్యాదలు విజయం కోసం పరితపిస్తున్నాం కానీ అతి త్వరలోనే పరలోకం లో ప్రవేశించబోతున్నాం. మనలో ప్రతి ఒక్కరూ జీవితం కంటే మృత్యువుకు దగ్గరగా ఉన్నారు. కానీ ప్రతి ఒక్కరూ జీవిత సమస్యల్లో చిక్కుకొని, మరణ సమస్యల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అనుకుంటున్నారు .ఏ ఇస్లాం ధర్మం అయితే ప్రవక్త అనుయాయులను  అబ్బురపరిచిందో, ఆ ఇస్లాం నేడు ప్రజలకు అస్పృశ్యతా భావనలు, అలక్ష్యా సదృశ్యాన్ని మాత్రమే బహుమతిగా ఇస్తున్నది.

ఇలా ఎందుకు అంటే, దివ్య ఖురాన్ వాక్యాల్లో దీనికి కారణం తజ్యీన్ (అందంగా మలచుకోవడం) (35 : 8). ప్రతి మనిషికి తన ఇస్లామీయ వ్యాఖ్యానానికి, ఇస్లాం కు అతీతమైన అందమైన పదాలు అంది వచ్చాయి. ప్రతి మనిషి తన చుట్టూ తన స్వీయ సంతృప్త బొమ్మరిల్లును నిర్మించుకున్నాడు. అందులోనే సంతృప్తి చెందుతున్నాడు. అకస్మాత్తుగా వెూగే మృత్యుఘంటిక తన ఆ బొమ్మరిల్లును కూల్చివేస్తుందనీ, ఆ తరువాత దైవాగ్రహానికి వ్యతిరేకంగా తనను తాను రక్షించుకునేందుకు కనీసం గడ్డిపరకైనా అక్కడ మిగిలి ఉండదనే విషయాన్ని గ్రహించడం లేదు.

ఓ ముస్లిం సమాజ నాయకుడు ఒక ముస్లిం పై దౌర్జన్యం చేస్తాడు. కానీ అతను దౌర్జన్యపరుడనే కనీస ఇంగితం అయినా అతనికి ఉండదు. ఎందుకంటే అతను సభలు సమావేశాలు, వార్తాపత్రికల పేజీలలో తనను తాను ఇస్లాం ఛాంపియన్గా చూసుకుంటున్నాడు.

వర్తమాన ప్రపంచంలో జాతి నాయకుడిగా కనిపించే వ్యక్తి, పరలోకంలో ముస్లిం సమాజ అణచివేత దారునిగా నిలబడడం అతనికి అనూహ్యామైన విషయంగా తోచుతుంది. ఒక నాయకుడు ముస్లింలు రెండు వర్గాల్లో విడిపోయి, పరస్పరం రక్తపాతాన్ని సృష్టించుకునేటువంటి రాజకీయాన్ని ముస్లింల మధ్య నడుపుతాడు. దేశంలో మతపరమైన, నిర్మాణాత్మకమైన కార్యకలాపాలన్నీ ఛిన్నాభిన్నమైపోతాయి. ప్రపంచ దృష్టిలో ఇస్లాం అనాగరిక మతమనీ, అందులో పరస్పరం సంఘర్షించుకోవడం తప్ప మరేమీ బోధించడం జరగదనే దురభిప్రాయం పడిపోతుంది. అయినప్పటికీ ఆ నాయకుడి రాత్రిళ్ళ నిద్ర కరువవ్వదు. అలాగే అతని దైనందిన మనశ్శాంతికి ఎలాంటి భంగం వాటిల్లదు. ఎందుకంటే అతను తన నోటి ద్వారా తన కలం ద్వారా నిర్వర్తించిన ప్రచురణా ఘనకార్యాలకు బదులుగా లక్షల కొద్ది అభిమానుల హృదయాల్లో ఇస్లాం ధర్మ పరిరక్షకునిగా స్థానాన్ని సంపాదించుకున్నాడు కనుక. తన పాండిత్యం, ప్రసంగాల కారణంగా ఇస్లామీయ హీరోగా జీవితాన్ని గడుపుతున్నాడు. అలాంటి పరిస్థితిలో భగవంతుని దృష్టిలో అతను విలువ లేనివాడిగా ప్రకటించబడడం, ఇహలోకంలో సన్మానాలు పొందిన వ్యక్తిని పరలోకంలో దౌర్భాగ్యపు గొయ్యిలో పడవేయడం అతనికి అర్థం కాని విషయం గా మారుతుంది. అలాగే ఓ వ్యక్తి వాగ్దానాన్ని నెరవేర్చడు, తన పొరుగు వారిని హింసిస్తాడు, తన బంధుమిత్రుల హక్కులను నెరవేర్చడు, పరస్పర వ్యవహారాల్లో ప్రజల పట్ల పారదర్శకంగా వ్యవహరించడు. అయినప్పటికీ స్వర్గం అతని కోసం రిజర్వ్ అయిందని భావిస్తాడు. కారణమేంటంటే, నమాజు రోజాల నిర్వహణతో పాటు హజ్ చేసే సద్భాగ్యం కూడా తనకు లభించిందనీ, మస్జిదు మదరసాల

చందాదారుల్లో తన పేరు ప్రకటించబడి ఉందనీ భావిస్తాడు. అయినప్పటికీ ఒక ధార్మిక వ్యక్తి పర్యవసానం కూడా పరలోకంలో అధర్మ వ్యక్తికి అనుగుణంగానే మిగిలిపోతుందనీ, అతను ప్రళయ దినాన అధర్మ వ్యక్తిగా ప్రకటించబడి, దైవ కారుణ్యాలకు బహుదూరంగా తోసి వేయబడతాడనే విషయాన్ని గ్రహించలేకపోతున్నాడు.

## 8. సమాధి కాదది పరలోక వారధి

"హాఫీజ్ జి కుమారుడు మరణించాడు. జనాజా నమాజు సిద్ధంగా ఉంది. నేను మిమ్మల్ని పిలిచేందుకు వచ్చాను." ఆ మాటలు విన్న నేను పుస్తకం మూసేసి, వుజూ చేసుకుని అతనితో పాటు వెళ్లాను.

స్మశానానికి చేరుకున్నప్పుడు, అక్కడ నాతోపాటు మరి కొంతమంది మాత్రమే నిలబడి ఉన్నారు. లెక్కిస్తే చిన్నా పెద్ద అంతా కలిపి 17 మంది ఉన్నారు. అందులో మృతుని కుటుంబీకులు కూడా ఉన్నారు. నాకు ఓ నెల ముందు జరిగిన ఓ సంఘటన గుర్తుకొచ్చింది. సేటు ఫజల్ అలీ గారి ఓ బంధువుని జనాజాను అదే స్మశానానికి తీసుకొచ్చారు. స్మశాన వాటిక లోని ఓ ప్రత్యేక భాగంలో ఆయన్ని పూడ్చిపెట్టారు. అక్కడ లెక్కించేందుకు వీలుకానంత జన సందోహం ఉంది ఆ రోజు. ఆ ప్రాంతపు ముస్లిం జనాభా అంతా కదిలి వచ్చినట్లు అనిపించింది.

నేను అక్కడికి చేరుకున్న కొన్ని నిమిషాల తర్వాత, ఆ వీధిలోని ఇమాం సాహెబ్ జనాజా నమాజు కొరకు నిలుచున్నారు. నేను కూడా జమాఅత్ లో చేరి, నియ్యత్ చేసుకున్నాను కానీ ఇమాం సాహెబ్ నమాజును ఎంత త్వరగా పూర్తి చేశారంటే, నేను ఒక్క దువా కూడా పూర్తిగా పఠించలేకపోయాను. వడి వడిగా ఓ నాలుగు సార్లు అల్లాహు

అక్బర్ అన్నట్లు వినిపించింది. మరికొంతసేపటికే నమాజ్ పూర్తయి పోయింది. జనాజా నమాజు పేరుతో వారు చేయాల్సిందంతా, చేసేసారన్నట్లుగా అక్కడ ఉన్న జనం అంతా తమ పాదరక్షలు వేసుకొని నెమ్మదిగా నిలబడ్డారు.

ఆ సమాధి కూడా సమీపంలోనే ఉంది. అక్కడికి వెళితే సమాధి పూడిక తీస్తున్నారని తెలిసింది. జనం ఇద్దరిద్దరూ నలుగురు కలిసి అటూ ఇటూ నిలబడ్డారు. ఒకరు మతతత్వ దురాగతాల గాథలను వినిపిస్తుంటే, మరొకరు వాతావరణపు తీవ్రతల గురించి ప్రస్తావించ ప్రారంభించారు. ఒకరు మార్కెట్లోని ధరల సమాచారాన్ని అందించ సాగారు. ఇలా మొత్తానికి ఆ మాటా ఈ మాటా మొదలయ్యాయి.

నేను సమాధి ముందు నిశ్శబ్దంగా నిలబడి ఉన్నాను. నా మనసులో ప్రళయం, స్వర్గ నరకాల పరిణామాల గురించి తెలుపబడిన దివ్య ఖురాన్ వచనాలు హదీసు వాక్యాలు మెదులుతున్నాయి. నిజానికి సమాధి ఓ తెరువబడిన తలుపు మాదిరిగా ఉంది. దాని ముందు నిలబడి నేను మరో ప్రపంచపు దృశ్యాలను, నా కళ్ళారా చూస్తున్నట్లనిపించింది. నా మనసు చంచలంగా మారింది. నా నోటి నుండి ఇలా వెలువడింది: ప్రజలు ఏ విషయం లోనైతే చిక్కుకొని ఉన్నారో అసలు సమస్య అది కాదు. మృత్యు తరువాత ముందుకు వచ్చేదే అసలైన సమస్య. బహుశా ప్రజలు ఇప్పుడు వారెక్కడ నిలబడి ఉన్నారో వారికి తెలిస్తే ఎంత బాగుంగును. ఒక వ్యక్తి ఈ అశాశ్వతమైన ప్రపంచాన్ని వీడి, వాస్తవమైన ప్రపంచానికి పయనిస్తున్న సందర్భమిది. మన ముందు త్రవ్వబడుతున్న ఈ సమాధి, ఇది సమాధి కాదు ఒక వ్యక్తి మరో ప్రపంచంలోకి

ప్రవేశించేందుకు తెరవబడిన ఒక తలుపు లాంటిది. వెళ్లేవాడు ఈ తలుపు గుండా ప్రవేశించి ఆ వైపు వెళ్ళిపోతాడు.

ఎవరైనా మరణించినప్పుడు అది ఒక ప్రత్యేకమైన సందర్భం అవుతుంది. ఆ సందర్భంలో కొద్దిసేపటి కోసం మన దృష్టికి కానరాని ఆ ప్రపంచపు తలుపును తెరవడం జరుగుతుంది. తరచి చూసే దృష్టి ఉన్నట్లయితే, ఆ తెరవబడిన తలుపు ద్వారా, ప్రతి ఒక్కరూ ఏదో ఒక రోజు వెళ్లాల్సి ఉన్న, ఆ మరో ప్రపంచపు దృశ్యాన్ని స్పష్టంగా చూడవచ్చు. కానీ నేటి ప్రపంచ దృశ్యాలు మనిషి కళ్ళను ఎంతగా మిరుమిట్లు గొలిపాయంటే ఆ తలుపు ముందు నిలబడి ఉన్నప్పటికీ, ఆవలి వైపు ఉన్న ఏ వస్తువు కానరాకుండా ఉన్నది. వాస్తవానికి అతి దగ్గర కి చేరుకున్నప్పటికీ ఆ వాస్తవాన్ని తెలుసుకోలేక పోతున్నారు వీరు.

# 9. మృత్యు గుణపాఠం

న్యాయస్థానం ఒక నేరస్తుడికి వ్యతిరేకంగా తీర్పునిచ్చిందనీ, రేపు ఉదయం అతనికి ఉరిశిక్ష పడుతుందని తెలియజేయడం జరిగింది. నిజానికి అతనికి ఉరిశిక్ష పడాల్సింది రేపయితే, ఈ రోజే ఉరిశిక్ష విధించినట్లుగా మారిందతని పరిస్థితి. జీవితం అతని కోసం వ్యర్థమైపోయింది. అతని మాటలు నవ్వులు అన్నీ మటు మాయమయ్యాయి. ఇతరులకు వ్యతిరేకంగా ఎగిసే అతని చేతులు, ఇప్పుడు కనీసం లేవ లేకుండా ఉన్నాయి. అన్ని వైపులా స్వేచ్ఛగా పరిగెత్తే అతని పాదాలలో, ఇక ఎక్కడికి పరిగెత్తేందుకు ప్రయత్నించే శక్తి లేక పోయింది.

అందరి విషయం ఇలాగే ఉంటుందని మృత్యువు చాటి చెబుతుంది. ఈరోజు సజీవంగా కనిపించే ప్రతి వ్యక్తికి రేపు ఉరిశిక్ష తప్పదు కానీ ప్రతి మనిషికి ఈ విషయం తెలియదు. ప్రతి వ్యక్తి తనలో తానే తలమునకలై ఉన్నాడు. ఎవ్వరికీ రేపటి స్పృహలేనే లేదు. ఇక్కడ ప్రతి వ్యక్తి అపరాధియే, కానీ తాను అపరాధి అనే విషయాన్ని తెలుసుకునేవారు అతి కొద్ది మంది మాత్రమే.

మనిషి ఈ నేలపై నడుస్తాడు, చూస్తాడు, వింటాడు. తన సంపద, సహచరుల మధ్య ఉంటాడు. ఆ తరువాత ఓ చిత్రమైన సంఘటన జరుగుతుంది. అతని అనుమతి లేకుండానే అకస్మాత్తుగా అతని పై మృత్యు ఆపద దూసుకు వచ్చి పడుతుంది. అతను వేసే అడుగులు ఆగిపోతాయి. చూసే కళ్ళు కాంతిహీనమవుతాయి. అన్నిటినీ వీడి తుదకు అతను స్మశానపు నిశ్శబ్దానికి నివాసయోగ్యుడవుతాడు.

ఈ మరణ ఘటన మనిషి వాస్తవాన్ని చాటిచెబుతుంది. మనిషి శక్తి నుండి శక్తి హీనతవైపు పయనిస్తున్నాడని, వెలుతురు నుండి చీకటి వైపు వెళుతున్నాడని, అన్నిటినీ వదిలి ఏమీ లేని వైపు వెళుతున్నాడనే విషయాన్ని తెలియజేస్తుంది. మృత్యువుకి ముందు తాను తన ఇష్టా ఇష్టాలకు యజమాని అయినటువంటి ప్రపంచంలో ఉంటాడు. మృత్యువు తరువాత వేరొకరి అధీనాన్ని బలవంతంగా అంగీకరించే టటువంటి ప్రపంచంలోకి వెళ్ళిపోతాడు.

మనిషి ఈ నిజాన్ని గుర్తెరిగితే అతని జీవితం అంతా పూర్తిగా మారిపోతుంది. ఇతరులపై అదుపు సాధించి వారిని హింసకు గురి చేయడం అతనికి అసభ్యమైన విషయంగా తోస్తుంది . ఎందుకంటే ఏ

వ్యక్తి అయితే స్వతహాగా రేపు మరొకరి అధీనంలోకి వెళ్ళబోతున్నాడో అతను మరొకరిని ఎలా బాధ పెట్టగలుగుతాడు. తనను తాను గొప్పగా భావించడం అతనికి తలవంపుగా మారుతుంది. ఎందుకంటే ఏ గొప్పతనం అయితే తుదకు అతన్నుండి తీసుకోబడుతుందో, దానికి విలువ ఏమై ఉంటుంది .

# 10. జీవిత ప్రయాణం

ముస్తఫా రషీద్ షేర్వానీ, ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, పారిశ్రామికవేత్త, రాజ్యసభ సభ్యులు. ఆయన రైల్లో అలహాబాద్ నుండి ఢిల్లీ వెళుతున్నారు. ఆయన కంపార్ట్మెంట్లో కాశ్మీరు గవర్నర్ మిస్టర్ బీకే నెహ్రూ కూడా ఆయనతో పాటు ఉన్నారు. రైలు ఘాజియాబాద్ చేరుకోబోతుండగా, ముస్తఫా రషీద్ షేర్ షేర్వానీ తీవ్రమైన గుండెపోటుకి గురయ్యారు. ఎలాంటి వైద్య సహాయానికి నోచుకోకుండానే రైల్లోనే తక్షణమే కన్నుమూసేశారు. ఇది 1981 ఏప్రిల్ 8 న జరిగిన ఘటన. మరణించే నాటికి మృతుని వయస్సు 59 సంవత్సరాలు.

ఇలాంటి ఘటనలు ప్రతిరోజూ వివిధ రూపాల్లో జరుగుతూనే ఉంటాయి. ప్రతిరోజు లెక్కలేనంత మంది జనం మృత్య కౌగిట్లోకి జారుకుంటూనే ఉంటారు. ప్రతిరోజూ లక్షలాది మంది ప్రజలు తమ ప్రదేశాన్ని వదిలి ఏ ఢిల్లీకో బయలుదేరుతారు. కానీ మార్గమధ్యంలోనే వారిని మృత్యు దూతలు వచ్చి పట్టుకొని, ఢిల్లీకి కాకుండా పరలోక గమ్యానికి చేరవేస్తారు.

ప్రతి వ్యక్తి మనసులో ఎన్నో ఆశలు ఆకాంక్షల ఓ ప్రపంచం దాగి ఉంటుంది. అతను తన ఆశల ప్రపంచం వైపు అడుగెడుతున్నాడనే

భావిస్తాడు. తన కోరికలు, కలల ప్రపంచం వైపే కదులుతున్నానని అనుకుంటాడు. అతి త్వరలోనే అతను తన కోరికల ప్రపంచానికి బదులుగా భగవంతుని ప్రపంచం వైపు పయనిస్తున్నాడనీ, ఇహలోక గమ్యం వైపు కాకుండా పరలోక గమ్యం వైపు వెళుతున్నాడని అర్థమవుతుంది. మనిషి ఎక్కడికి వెళుతున్నాడు. ఎక్కడకు చేరుకుంటున్నాడనేది ఎవరికీ తెలియని పరిస్థితి.

మనిషి తన పిల్లల భవిష్యత్తు కోసం తన సర్వస్వాన్ని ధార బోస్తాడు, కానీ తన పిల్లల భవిష్యత్తును చూసి మురిసి పోక ముందే అతను తన కోసం ఎలాంటి సన్నాహాలు చేసుకోలేని భవిష్యత్తు వైపు నెట్టివేయబడతాడు. మనిషి తన సౌఖ్యాల కోసం అద్భుతమైన ఇంటిని నిర్మించుకుంటాడు. కానీ అతను ప్రపంచంలో హాయిగా జీవించకుండానే అతనికీ అతని ఇంటికి మధ్యన, మృత్యువు అవరోధంగా మారుతుంది. మనిషి తన జీవనోపాధిని పెంచుకుంటాడు. అభివృద్ధి, గౌరవోన్నతులను అలంకరించుకోబోతున్నానని అనుకుంటాడు. కానీ అతి త్వరలోనే రాబోయే రోజు అతని కోసం వేచి ఉందని, అవి కీర్తి, కండూతుల వేదిక కాదు నిశ్శబ్ద స్మశాన వాటిక అని గ్రహిస్తాడు.

దైవం ప్రతిరోజూ ఓ ఢిల్లీ యాత్రికుడ్ని సమాధికి చేర వేస్తున్నాడు కానీ మనిషి ఇలాంటి సంఘటన ద్వారా గుణపాఠాన్ని గ్రహించడు. అంతేకాక ప్రతి మనిషి తాను ఢిల్లీ వైపే వెళుతున్నాననీ, స్మశానపు గమ్య స్థానం చేరాల్సిన అవసరమే లేదని భావిస్తాడు.

# 11. అంతా చిత్రమే

జూన్ 3 1984న బ్యాంకాక్ నుండి ముంబయికి ఎయిర్ ఇండియా విమానం బయలుదేరింది. అది బోయింగ్ 747. అందులో నాలుగు ఇంజన్లు అమర్చ బడి ఉన్నాయి. విమాన సిబ్బంది కాకుండా 152 మంది ప్రయాణికులు అందులో ఉన్నారు. విమానం వాతావరణం లోకి ప్రవేశించగానే మంటలు రేగాయి. కెప్టెన్ వర్మ అత్యంత అప్రమత్తంగా విమానాన్ని సమీపం లోని ఓ విమానాశ్రయం (Don Muang) లో ల్యాండ్ చేశాడు. టేకాఫ్ అయిన 20 నిమిషాల్లోనే విమానం తిరిగి నేలపై ల్యాండ్ అయ్యింది.

పైలెట్ అప్రమత్తత కారణంగా రేడియో సిగ్నల్ ద్వారా అగ్నిమాపక యంత్రాలు ఉన్న రన్వే పై విమానం సురక్షితంగా ల్యాండ్ అయింది. అయితే పలువురు ప్రయాణికులు గాయపడగా వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. కారణం విమాన ప్రమాదం కాదు .ఒక వార్తాపత్రిక (టైమ్స్ ఆఫ్ ఇండియా, జూన్ 4 1984) ప్రకారం కారణాలు ఈ విధంగా ఉన్నాయి

> Most of the injuries were due to passengers rushing for the emergency exit from where they descended through a chute.

ఎక్కువ మంది గాయపడడానికి కారణం, ప్రయాణికుల్లో తొక్కిసలాట జరిగింది. విమానం ల్యాండ్ అయిన వెంటనే ప్రయాణికులు అత్యంత వేగంగా వారు ర్యాంప్ దిగవలసిన తలుపు దగ్గరకు వేగంగా పరిగెత్తారు.

విమానంలో మంటలు ఇంకా రాజుకోలేదు. కానీ మంటలు రాజుకొని మనుషులు కాలిపోతారన్న భయాందోళనలకు గురై, ప్రతి వ్యక్తీ అందరికన్నా ముందు తానే పారిపోవాలని, ఒకరినొకరు తోసుకొనేసరికి తొక్కిసలాట జరిగింది.

అంతకంటే పెద్ద ప్రమాదం మనిషిని వెంటాడుతుంది. అదే మృత్యువు... ఆ తర్వాత ప్రళయ దిన ప్రమాదం... కానీ దాని గురించి ఎవరూ భయాందోళనలకు గురికావడం లేదు. దాని నుండి తప్పించుకునే అవసరాన్నీ గ్రహించడం లేదు. అందుకనే ప్రవక్త (సం) ఎంత చక్కటి సత్యాన్ని వివరించారు. నేను నరకాగ్ని కన్నా భయంకరమైనటువంటి వస్తువుని చూడలేదు. దాని నుండి పారిపోవాల్సిన వ్యక్తి అలక్ష్యానికి గురై, నిద్రమత్తులో జోగుతున్నాడు.

ప్రస్తుత ప్రపంచంలో మనిషిని అత్యంత ఎక్కువగా ప్రేరేపింప జేసేది భయం మాత్రమే. భయాందోళనల మనస్తత్వమే మనిషిని ఆచరణకు ప్రేరేపించే అతిపెద్ద మూలం. పరలోక భయం అన్ని భయాలకన్నా అతిపెద్దది. అంటే నిజంగా పరలోక భయం ఎవరిలోనైనా పుట్టిందంటే, అది ఆ వ్యక్తి మొత్తం వ్యక్తిత్వాన్ని, శక్తియుక్తులన్నిటినీ మేల్కొలిపి, వాటిని సంఘటిత పరుస్తుంది.

## 12. జనాజా ను చూసి

మృతుని జనాజా ను ప్రజలు తమ భుజాలపై మోసుకొని స్మశాన వాటిక వైపు వెళుతున్నారు. నా మదిలో ఆ మొత్తం చిత్రం కదలాడుతూ ఉంది. మృతుని ఈ అంతిమయాత్రలో మనిషి తన మొదలు నుండి ముగింపుకు వెళ్లడం కనిపిస్తూ ఉంది.

మనిషి పుట్టి ఈ ప్రపంచంలోకి వచ్చిన వెంటనే తన తల్లి ప్రేమను, తండ్రి సంరక్షణను పొందుతాడు. తన ప్రియమైన సన్నిహితుల మధ్య పెరుగుతాడు. తను పెద్దవాడై ఓ స్వేచ్ఛా జీవిగా, భూమిపై తన జీవితాన్ని గడుపుతాడు.

మనిషి ప్రయాణం కొనసాగుతూ ఉండగానే, అతన్ని మృత్యువు ఆవహిస్తుంది. ఇక ప్రపంచంలో అతనికి సహాయంగా ఉన్న అతని ఆప్తులు, సన్నిహితులు, బంధుమిత్రులందరూ అతన్ని మోసుకొని వెళ్లి, అతను ఒంటరిగా ఉండే, భూమిలోని ఓ గుంతలో వేసి పాతి పెడతారు. అతనూ అతని దైవం తప్ప మరెవ్వరూ అక్కడ ఉండరు.

మనిషి ఇప్పటివరకూ తన లాంటి తోటి మానవుల ముందు ఉన్నాడు. ఇప్పుడు అతను సర్వోన్నతుడైన దైవం ముందు ఉన్నాడు. ఇప్పటివరకూ అతను తన స్వేచ్ఛా ప్రపంచంలో ఉన్నాడు. ఇప్పుడు తనను తానూ ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నాడు. ఒక అశక్తుడైన మనిషి సర్వశక్తివంతమంతుని ముందు నిలబడిన ఆ క్షణం ఎంత అరుదైనది.

ఇలాంటి మృత్యు ఘటనలు ప్రతిరోజు భూమిపై జరుగుతూనే ఉంటాయి. ప్రతిరోజు ఎవరో ఒకరు చనిపోతుండడాన్ని మనిషి చూస్తూనే ఉంటాడు. కానీ ఎలాంటి సంవేదన అతనిలో జనించదు.

మనిషి మనోమస్తిష్కాలలో స్వర్గ నరకాల దృశ్యాలు తలపించినప్పుడు, అతనిలో సంవేదన సజీవమవుతుందని గ్రహించాను. కానీ ప్రజల ఆలోచనా ధోరణి మాత్రం దానికి పూర్తి భిన్నంగా ఉంది. ప్రజల మనోమస్తిష్కాల్లో సంపాదన, స్నేహ సంబంధాలు, ఇల్లు

నిర్మించుకోవడం లాంటి సమస్యలే నిండిపోయి ఉన్నాయి. వారు ఏ మనిషినైనా ఆ కోణంలోనే గుర్తిస్తారు. ఒక మనిషి చనిపోయినప్పుడు, కేవలం తన సన్నిహితుడు విడిపోయాడని మాత్రమే ఆలోచిస్తారు. ఒక సంపాదించే వ్యక్తి మనల్ని విడిపోయాడనీ, కేవలం ప్రపంచంతో మనిషికి ఉన్న సంబంధాన్ని మాత్రమే గుర్తిస్తారు. పరలోకంతో మనిషికున్న సంబంధాన్ని గుర్తెరుగరు. అలాంటి పరిస్థితుల్లో అంత్యక్రియల్లో మనిషి దైవ సన్నిధిలో హాజరయ్యాడనే విషయాన్ని ఎలా గ్రహించ గలుగుతారు. మృత్యు ప్రయాణంలో మానవుని పరలోక ప్రయాణాన్ని ఎలా పరిశీలించగలుగుతారు?

# 13. రూపాయి నుంచి బూడిద అయ్యే దాక

ఘనశ్యాం దాస్ బిర్లా (1894- 1983) భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధిగాంచిన పారిశ్రామికవేత్త. అతని అత్యున్నతమైన విజయం వెనుక దాగి ఉన్న రహస్యం అతని సూత్ర ప్రాయక జీవితమే. ఓ సాధారణమైన వ్యాపారంతో తన జీవితాన్ని మొదలెట్టిన అతను అందులో గొప్ప అభివృద్ధిని సాధించాడు. నేడు అతని కుటుంబం భారతదేశంలో అతి పెద్ద వ్యాపార వేత్తల కుటుంబంగా మారింది.

మిస్టర్ బిర్లా ఉదయం ఐదు గంటలకు నిద్ర లేచి సాయంత్రం 9 గంటల వరకు నిరంతరం పనిచేసే వారు. ఆయన ఎంతో సాధారణ జీవితాన్ని గడిపేవారు. భోజనాల మధ్య నీరు తప్ప మరేమీ తీసుకోనేవారు కాదు తరచూ తన స్వహస్తాలతో తన ఆహారాన్ని వండుకునేవారు.

మిస్టర్ బిర్లా ప్రతిరోజు ఉదయం వాకింగ్ కి వెళ్లేవారు ఆయన భారత దేశంలో ఉన్నా విదేశాల్లో ఉన్నా ఆయన దినచర్యలో ఎక్కడా

తేడా వచ్చేది కాదు. 11 జూన్ 1983న లండన్ లో ఉన్న, ఆయన అల్పాహారం తర్వాత మామూలు ప్రకారం రీజెంట్ స్ట్రీట్ లో వాకింగ్కు వెళ్లారు. కాసేపు నడిచిన తర్వాత ఏదో నొప్పిగా అనిపించింది ఆ సమయంలో ఆయనతో పాటు ఉన్న ఇద్దరు సహాయకులకు చెప్పడంతో, వారు వెంటనే ఇంటికి తీసుకొచ్చారు. ఇంటికి రాగానే స్పృహ తప్పి పడిపోయారు. ఆ తర్వాత లండన్ లోని మిడిల్ సిక్స్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆసుపత్రిలో కొద్దిసేపటి తర్వాత స్పృహలోకి వచ్చారు. అక్కడ డాక్టర్ నాకేం అయ్యింది అంటూ అడిగారు.

What is wrong with me, doctor?

వైద్యులు ఐదు నిమిషాల్లో పరిశీలించి చెబుతాం అని చెప్పారు. అయితే వైద్యులు పరీక్షలు పూర్తి చేసే లోపే ఆయన మృతి చెందారు. నేను ఎక్కడ చనిపోతే అక్కడే నా అంత్యక్రియలు నిర్వహించాలని ఆయన చేసిన వీలునామా. మిస్టర్ బిర్లా మృతదేహాన్ని లండన్ లో విద్యుత్ తో కాల్చి వేయడం జరిగింది. అతని అస్థికలను భారతదేశానికి తీసుకువచ్చి ఇక్కడి నదులలో ప్రవహింపజేశారు. మిస్టర్ బిర్లా పాఠశాలలో చదువుకోలేదు కానీ తర్వాత వ్యక్తిగతంగా కష్టపడి, ఎంతో నైపుణ్యాన్ని సంపాదించుకున్నాడు. ఎన్నో పుస్తకాల రచయిత కూడా అయ్యారు. ఆయన రాసిన ఓ పుస్తకాలలో ఓ పుస్తకం లోని హిందీ శీర్షిక ఇలా ఉంది- "ఏక్ రూపియే కి కహాని"

మిస్టర్ బిర్లా "రూపియేకి కహాని " రాశాడు. కానీ చివరికి అతను "రాఖ్ కీ కహాని"గా మిగిలాడు. ఇదే ప్రతి మనిషి పరిస్థితి. ప్రతి మనిషి తన విజయ గాధను తానే లిఖించుకుంటాడు. కానీ చివరికి అక్కడ సంపూర్ణ వినాశనం తప్ప మరొకటి కానరాని పరిస్థితికి చేరుకుంటాడు.

# 14. పొంచి ఉన్న నరక ప్రమాదం

దైవం మనిషిని సృజనాపరంగా స్వర్గపు మనస్తత్వాలతో సృష్టించాడు. ఆ తరువాత అతన్ని ప్రస్తుత ప్రపంచంలో నరక ప్రాయమైన మనస్తత్వాన్ని ప్రేరేపింప జేసేటటువంటి పరిస్థితుల మధ్యన ఉంచాడు. ఎవరైతే నీచాతి నీచమైన స్థాయిలో ఉంటూ తనను తాను ఉచ్ఛ స్థాయికి తీసుకువెళతాడో, మరో విధంగా చెప్పాలంటే నరకప్రాయ మనస్తత్వాన్ని ప్రేరేపించే పరిసరాల్లో ఉంటూ తన లోపల దాగి ఉన్న స్వర్గలోకపు మనస్తత్వాన్ని మేల్కొలిపితే అలాంటి వ్యక్తి మరణం తరువాత దేవుని సాంగత్యాన్ని, అతని అనుగ్రహాలలో ఉన్నతమైన స్థాయిని పొందగలుగుతాడు. మిగిలిన వారు నరకాగ్నిలో శిక్షను అనుభవించేందుకు వదిలివేయబడతారు.

ప్రస్తుత ప్రపంచం ఓ పరీక్షా ప్రపంచం. కనుక మనిషికి పదేపదే ఆజమాయిషీలతో కూడిన పరిస్థితులు ఏర్పడే విధంగా అతన్ని రూపుదిద్దడం జరిగింది. ఇక్కడ లాభనష్టాలు మనిషిలో దుర్నీతి, దురాశ, స్వార్థ స్వలాభాపేక్షలను రేకెత్తిస్తాయి. ఇక్కడ మనిషిని కామం , క్రోధం ,విశృంలత్వాల వైపు తీసుకెళ్లే ఐహిక లాలసలే ఉంటాయి. ఇక్కడ మనుషుల్లో పరస్పరం పోటీల వాతావరణం ఏర్పడిన కారణంగా, మనిషిలో స్వార్థం అహంభావపు షైతాను మేలుకుంటాడు. ఇక్కడ స్వార్థ ప్రయోజనాల సంఘర్షణల ఫలితంగా కోపం, ద్వేషం, నీచత్వం లాంటి భావోద్వేగాలు పుట్టుకొస్తాయి. అదే ప్రస్తుత ప్రపంచంలోని "అత్యంత అధమ స్థాయి". మనిషి చేయాల్సిన పని ఏమిటంటే, అతను తనను తాను దాని నుండి పైకి లేపి "ఉచ్ఛ స్థాయి"కి తీసుకెళ్లాలి. అదే అతని జన్మతః అసలైన స్థాయి.

ఒక పండు లోపలి నుండి మంచిదా చెడ్డదా అనేది దాన్ని తుంచినప్పుడే తెలుస్తుంది .అదే పరిస్థితి మనిషిది కూడాను. ఒక వ్యక్తి స్వర్గపు మనో లోకంలో జీవిస్తున్నాడా లేక నరక ప్రాయక మనస్తత్వంలో జీవిస్తున్నాడా అన్నది అతని ఉనికి విస్ఫోటనం జరిగినప్పుడే తెలిసి వస్తుంది. ఒక వ్యక్తికి ఏవైనా అననుకూల పరిస్థితులు ఏర్పడినప్పుడు, అతని వ్యక్తిత్వం విస్ఫోటనం చెందుతుంది. అటువంటి సందర్భానికి మనిషి ఎలా ప్రతిస్పందిస్తాడో, దాన్నిబట్టి అతను స్వర్గలోకాల స్థాయిలో ఉన్నాడా లేక నరక లోకాల స్థాయిలో ఉన్నాడా అనేది తెలుస్తుంది. ఇద్దరు వ్యక్తుల మధ్య డబ్బు లేదా ఆస్తి విషయంలో వివాదం తలెత్తినప్పుడు, లేదా ఇద్దరు వేరు వేరు ఆలోచనా పరుల మధ్య అభిప్రాయ భేదం తలెత్తినప్పుడు, ఒక పదవి కోసం ఇద్దరు పోటీదారులు పరస్పరం గొడవ పడడం ప్రారంభించినప్పుడు, ఒక వ్యక్తి నిజంగా ఏమిటో బహిర్గతం అయ్యే సందర్భాలు ఇవే. ఇలాంటి సందర్భాల్లో ద్వేషం, స్వార్థం, అన్యాయం అహంభావాలను ప్రదర్శించి మనిషి తన ఆచరణ ద్వారా తను నరక ప్రాయక ప్రపంచంలో జీవిస్తున్నట్లు నిరూపించుకుంటే అతను షైతాను సాంగత్యంలో ఉన్నాడని అర్థం. దానికి విరుద్ధంగా అలాంటి సందర్భాల్లో ఏ వ్యక్తి ప్రతిస్పందన అయితే, న్యాయం, నిస్వార్థం ప్రేమ వినయాలకు ప్రతిరూపంగా ఉంటుందో, అతను స్వర్గపు మనో లోకాల్లో జీవిస్తున్నాడని రుజువు చేస్తున్నాడు. అతని రేయింబవళ్లు దైవం, అతని దైవదూతల సాంగత్యంలో గడిచి పోతాయి. ఎవరైతే ఈ ప్రపంచంలో షైతానుకు పొరుగున ఉంటాడో, అతను పరలోకంలో కూడా షైతాను పొరుగు వాడే అవుతాడు. ఎవరైతే ఈ ప్రపంచంలో దైవం, దైవదూతల సాంగత్యంలో నివసిస్తాడో అతను పరలోకంలో కూడా దైవం దైవ దూతల సాంగత్యంలోనే ఉంటాడు.

# 15. గొయ్యి లో కాలు

శ్రీ పి. వి వెంకటేశ్వరన్ ఓ ప్రభుత్వ సంస్థలో చీఫ్ మార్కెటింగ్ మేనేజర్ గా ఉన్నాడు. మే 29 1982 న సాయంత్రం ఢిల్లీలోని గోపాల టవర్ లో జరిగిన ఓ సమావేశానికి హాజరయ్యారు. ఎనిమిదవ అంతస్తులో మీటింగ్ ను ముగించుకుని, కరెంటు పోవడంతో ఆఫీసు నుండి బయటకు వచ్చి, తన సహెూద్యోగులతో కలిసి లిఫ్ట్ వద్దకు వచ్చాడు. తను లిఫ్టు తలుపు తెరిచి ఉండడాన్ని చూసి, లిఫ్ట్ తొమ్మిదో అంతస్తులోనే ఉన్నప్పటికీ, లిఫ్ట్ వచ్చేసిందని అనుకున్నాడు. మిస్టర్ వెంకటేశ్వర్ గబాలున లిఫ్ట్ తలుపు వద్దకు, వెళ్లినప్పుడు ఆయన సమావేశాల నిర్ణయాల పట్ల చాలా సంతోషంగా ఉన్నారు. పరధ్యానంలో చూసుకోకుండా తన ఓ కాలును లిఫ్ట్ లో పెట్టేశారు. కానీ అక్కడ ఖాళీగా ఉన్నందున అకస్మాత్తుగా ఎనిమిదవ అంతస్త నుండి కింద పడిపోయారు. ఆయన వ్యక్తిగత వైద్యుడు అతనితో ఉన్నాడు. కానీ అతను కిందికి దిగి ఆయన మృతదేహాన్ని పరిశీలించి చనిపోయాడని ప్రకటించడం తప్ప మరేమీ చేయలేకపోయాడు. మరణ సమయంలో ఆయన వయస్సు 51 సంవత్సరాలు. (హిందుస్థాన్ టైమ్స్ మే 30 1982)

శ్రీ వెంకటేశ్వరన్ అత్యంత విజయవంతమైన అధికారి. ఇటీవల ఒక అధికారిక జర్నల్లో అతని గురించి ఈ విధంగా ప్రచురితమైంది. ధైర్యవంతుడు, అత్యంత చాకచక్యంగా పనిచేసే వినూత్నమైన నిర్వాహకుడు, మనోమస్తిష్కాల్లో రగిలే అగ్నిజ్వాల, ఆలోచనల నిధితో నిండి ఉన్న ఒక తెలివిగల జనరల్.

Thoroughbred professional and a dashing innovative manager with fire in his belly and ideas in his mind and astute general.

ప్రాపంచిక పరంగా శ్రీ వెంకటేశ్వరన్ కేసు ఒక అరుదైన కేసు. కానీ పారలౌకికం దృష్ట్యా, ప్రతి మనిషి ఇలాంటి పనే చేస్తున్నాడు. ప్రతి మనిషి వివేకం, విజయాల మోజులో తన కాలును ఎలాంటి చోట మోపుతున్నాడంటే, అది సరిగ్గా అతనికి పరలోకపు గొయ్యిలో పడవేసేటట్లు ఉంటుంది. ఇతరులను అవమానపరిచే మాటలు మాట్లాడడం, హాని చేసేటటువంటి చర్యలు తీసుకోవడం, ఇతరులకు వ్యతిరేకంగా ప్రతీకారం తీర్చుకునేందుకు కాఠిన్యతను ప్రదర్శించడం, అన్యాయం అక్రమంగా ప్రవర్తించడం, ఇతరులపై బలవంతంగా తమ అధికారాన్ని రుద్దడం, ఎలాంటి ఆధారం లేకుండానే ఇతరులను పరిహసించడం లాంటివన్నీ ఎనిమిదవ అంతస్తు నుండి ఖాళీ ప్రదేశంలోఅడుగుపెట్టడంతో సమానమే. ఇలాంటి ప్రతి చర్య మనిషిని వినాశపు అట్టడుగుకు చేరవేస్తుంది. ఆ తర్వాత అతని సన్నిహితులు అతన్ని కాపాడలేరు. అతని సదభిప్రాయాలు అతన్ని కాపాడలేవు. ప్రతి మనిషి సురక్షితమైన స్థానంలో కాలు మోపాడని అనుకుంటూనే గొయ్యిలో కాలు మోపుతున్నాడు.

## 16. అతి గంభీరమైన విషయం

వార్తాపత్రిక ఒక విధంగా మరణం యొక్క వార్తా లేఖ. ప్రతిరోజు వార్తాపత్రికల్లో ప్రజల మరణాల వార్తలు వస్తూనే ఉంటాయి. ఉదాహరణకు నా ముందు 24 ఫిబ్రవరి 1985 నాటి వార్తాపత్రిక ఉంది. అందులో చక్రధర్ పూర్ నాగపూర్ లోని రెండు భోగిల్లో మంటలు చెలరేగాయనే వార్త ఉంది. అది అర్ధరాత్రి సమయం. బలమైన గాలి వీస్తుండడంతో మంటలు వేగంగా వ్యాపించాయి. కానీ బ్రేకు పని

చేయకపోవడం వల్ల ప్రయాణికులు రైలును ఆపలేకపోయారు. తదుపరి స్టేషన్లో రైలు ఆగింది. అప్పటికే జనంతో నిండి ఉన్న ఓ భోగిలో దాదాపు 100 మంది కాలి బూడిదయ్యారు.

ఇతర వార్తల్లో ఢిల్లీ గురించి మాత్రమే ఉంది. హిందీ రచయిత చంద్రగుప్త విద్యాలంకరు 78 ఏళ్ల వయసులో మరణించారు. అజిత్ సింగ్ (14 ఏళ్లు) జీపులో ప్రయాణిస్తుండగా ప్రమాదానికి గురై మరణించాడు. 25 ఏళ్ల ఓ వ్యక్తి మృతదేహం గోనెసంచలో కట్టి పడేయబడి ఉంది. వగైరా వగైరా...

ఇలాంటి సంఘటనలు ప్రతిరోజూ, ప్రతి చోటా జరుగుతూనే ఉంటాయి. అవి సాధారణ అర్థంలో మరణ సంఘటనలు కాదు. సృష్టి రాశులు తమ ప్రభువు పరిపాలకుని సన్నిధిలో హాజరయ్యే సంఘటనలు. ఒక వ్యక్తి దేవుని న్యాయస్థానంలో చేర్చబడే సంఘటనలు. ఇవి పరీక్ష దశను పూర్తి చేసుకుని శాశ్వతమైన పర్యవసానపు దశలో ప్రవేశించే సంఘటనలు.

మరణం యొక్క ఈ కోణం ఎంత తీవ్రమైనది. ఇది మరణ సంఘటనను అత్యంత గంభీరంగా మలిచేస్తుంది. ఇంతకంటే తీవ్రమైన సంఘటన మరొకటి లేదంటే అతిశయోక్తి కాదు.

మరణం యొక్క ఈ అంశం మనిషిని మరణం గురించి మరింత ఆలోచించే దిశగా చేస్తుంది. రాసే వారు, మాట్లాడేవారు అన్నిటికన్నా దీనిపైనే రాసేటట్లు మాట్లాడేటట్లు, వ్యక్తిగత సమావేశాలు బహిరంగ సభలలో ఈ విషయమే ఎక్కువగా చర్చనీయాంశం అయ్యేటట్లు చేస్తుంది. నిజానికి పరిస్థితి మాత్రం దీనికి భిన్నంగా ఉంది. మరణం

ప్రతి వ్యక్తిని, "ఒక వ్యక్తి ఈ ప్రపంచం నుండి నిష్క్రమించాడు" అని తెలియజేస్తుంది. కానీ నేను కూడా "ఈ ప్రపంచం నుండి నిష్క్రమించే వాడినే" అన్న విషయం మాత్రం ఎవ్వరికీ చెప్పదు. ప్రతి వ్యక్తి మరణ ప్రయాణాన్ని ఇతరుల ప్రయాణంగా భావిస్తాడు. మృత్యు సంఘటనలో ఎవరికీ తన ప్రయాణం కనిపించదు.

ఏ వ్యక్తి తనను బలవంతంగా మేలుకొల్పే వరకూ, స్పృహ లోకి రావడానికి సిద్ధంగా లేకపోవడం ఎంత శోచనీయమైన విషయం.

# 17. మాటలు మూగబోయాయి

అల్రిసాలా ఏప్రిల్ 1984 (ఆఖరి సఫర్) సంచికలో కొన్ని వ్యాసాలు పునర్ముద్రించ బడ్డాయని ఫిర్యాదు చేస్తూ మాకు చాలా లేఖలు వచ్చాయి. మేమైతే అలాంటి వ్యక్తులతో మీరు ఇప్పటివరకు ఆ సంచికను చదవనేలేదని అంటాము. ఒకవేళ మీరు నిజంగా దాన్ని చదివినట్లయితే మీకే మతిపోతుంది. ఆ సంచికలో జీవితం యొక్క అత్యంత గంభీరమైన ఏ సమస్య పైన అయితే దృష్టి సారించడం జరిగిందో, అది మనిషికి అర్థమైతే అతను ఏ వ్యాసం మొదటిసారి ప్రచురించబడిందో, ఏది రెండవసారి ప్రచురించబడిందో, ఏది ముందు చెప్పబడిందో, ఏది మళ్లీ చెప్పబడిందో కనీసం గుర్తు లేనంత ఆందోళన ఆవహిస్తుంది.

మీరు రోడ్డుపై నడుస్తున్నప్పుడు, హఠాత్తుగా ఎవరైనా వచ్చి "మీ ముందు పాము పాము" అని అరిస్తే, మీరు పాము అనే పదాన్ని రెండుసార్లు ఎందుకు చెప్పారు అని ఆ వ్యక్తితో వాదించేంత స్పృహ మీకు ఉంటుందా? వాస్తవం ఏమంటే, ప్రజల అజ్ఞానం వారిని పదే పదే పునరావృత్తం అయిన, పునరావృత్తం కాని చర్చల్లో పడవేస్తుంది .

వారు తలచుకుంటే, ఆ "పునరావృత్తం"అనే పదాన్ని మరెప్పుడూ విననట్లు గానే మరచిపోతారు.

రిసాలా పాఠకుల్లో ఎంతోమంది దాన్ని చదివి, వాటి ద్వారా వారు పొందాల్సిన ప్రభావాన్ని పొందుతున్నందుకు సర్వ సృష్టికర్త అయిన దైవానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము. కాబట్టి పైన పేర్కొన్నటువంటి లేఖలు ఓవైపు ఉంటే, దాంతోపాటు మాకు మరో రకమైన లేఖలు కూడా వచ్చాయి. ఉదాహరణకు, అౖరిసాలాకు చెందిన ఓ పాత కొనుగోలుదారుడు తాను 6 ఏప్రిల్ 1884న ఆకోల నుండి రాసిన ఓ లేఖలో ఇలా రాశారు:

ఏప్రిల్ సంచిక (ఆఖరి సఫర్) అందింది. చదివి మా మతి చలించినంత పనైంది. నిజానికి దేవుడు మీ కలంలో ఎంతో గొప్పగా ప్రభావిత పరిచే శక్తిని ప్రసాదించాడు. రిసాల చదువుతూ ఎన్నోసార్లు నా కళ్ళు అశ్రుపూరితమయ్యాయి. రిసాలాను కొనియాడేందుకు నా వద్ద మాటలు లేవు. ముస్లింలకు మంచి సద్భాగ్యాన్ని ప్రసాదించమని, మీ కలంలో హృదయాలను మలిచే ప్రాభావాన్ని ఇవ్వమని ఆ దైవాన్ని కేవలం ప్రార్థించగలను.

ప్రజలకు వారి తుది ప్రయాణపు భయానక స్థితిగతులపై ఎలాంటి అవగాహన లేదు. ఒకవేళ వారికి దానిపై అవగాహన ఉన్నట్లు ఉంటే వారి మాటలు మూగబోయేవి. కనీసం వారి ముందు మీరు ప్రచురించిన వ్యాసాన్ని మళ్లీ ప్రచురించారని చెప్పేందుకు పదాలు కూడా ఉండేవి కావు.

# 18. రాంగ్ నెట్వర్కింగ్

ఏదైనా విమానం ఆపదను ఎదుర్కొన్నప్పుడు, అది రేడియో ద్వారా ప్రత్యేక సిగ్నల్ లను పంపుతుంది. దాన్ని పారిభాషిక పదంలో sos అంటారు. దాని అర్థం మేము ఆపదలో ఉన్నాము, మాకు సహాయం చేయండి అని. కానీ ఇలాంటి సిగ్నల్స్ స్వీకరించే స్టేషన్ దానికి విలువను ఇచ్చినప్పుడు మాత్రమే అది విలువైనది. ఒకవేళ రిసీవ్ చేసుకునే స్టేషన్ దాన్ని ప్రాధాన్యత నివ్వకపోతే, అది వాతావరణంలో ఉండిపోతుంది. ఆ స్పీకర్ కు తప్ప మరెవరికి వినిపించని మాటగా మారిపోతుంది.

ప్రస్తుత కాలంలో మన రచయితలు, వక్తలు కూడా దేవుని పేరిట sos లు పంపుతూ, ఓ దేవా! దుర్మార్గులకు వ్యతిరేకంగా మాకు సహాయం చెయ్యి అంటూ ప్రార్థిస్తున్నారు. కానీ వందేళ్ళ ప్రార్థన తర్వాత కూడా ఆపద నుండి బయట పడడం లేదు. అయితే ఏ దేవుని స్టేషన్ కైతే మన ఎస్ ఓ ఎస్ లు పంపిస్తున్నామో? అతని దృష్టిలో మన ఎస్ఓఎస్ లకు ఎలాంటి విలువ లేదు అని దీని ద్వారా అర్థం అవుతుంది.

మనం దైవంతో ఇతరుల వినాశనాన్ని కోరుకుంటున్నాము. కానీ దైవం, మేము అతన్ని, ఇతరుల సన్మార్గానికై వేడుకుంటామని నిరీక్షిస్తున్నాడు. మేము జాతి ప్రయోజనాల కోసం దైవాన్ని ప్రార్థిస్తున్నాము కానీ దైవం మాత్రం కేవలం ధార్మిక ప్రయోజనాల కొరకు చేసిన ప్రార్థననే ఆలకిస్తాడు. మేము ప్రజల్ని నరకాగ్నిలో పడవెయ్యమంటూ ప్రార్థిస్తున్నాము కానీ ప్రజల్ని ఆ నరకాగ్ని బారి నుండి కాపాడే ప్రార్థనలు చేయాలని మనల్నుండి దైవం కాంక్షిస్తున్నాడు. అలాంటి పరిస్థితిలో మన ఎస్ఓఎస్ దేవుని దృష్టిలో ఎలా ఆదరణ పొందగలుగుతుంది.

ఫైర్ బ్రిగేడ్ నీరు తీసుకుని కూర్చున్న అతనితో మనం అగ్నిని కురిపించమంటే అతను మన మాటను ఎలా వింటాడు.

ప్రజలు వారికి వారి స్వర్గం రిజర్వు చేయబడి ఉందని భావిస్తున్నారు. కనుకనే ఇతరులను నరకాగ్ని నుండి రక్షించే చింతన లేదు. ప్రజల్లో దైవభీతి ఉంటే ప్రళయ దినాన దేవుని శిక్ష నుండి ఎవరైతే ఇతరులను కాపాడేందుకు ఆలోచిస్తాడో అతనే ఆ శిక్ష నుండి తప్పించుకోగలడనే విషయాన్ని గుర్తించగలుగుతాడు.

ప్రజల వద్ద కేవలం మాటలే ఉన్నాయి. ఎందుకంటే వారు ప్రళయ దిన భీకరమైన వాతావరణాన్ని ఇతరుల ఖాతాలో వేసి ఉన్నారు. వారు కూడా ప్రళయపు వినాశనానికి అంచునే నిలబడ్డారని, వారికి తెలిస్తే వారి మాటలు మూగబోతాయి. అలాగే దైవ శిక్ష పడుతుందన్న భీతి వారిని ఎంతగా కలచివేస్తుందంటే, వారు నవ్వే కన్నా ఎక్కువ ఏడుస్తారు. మాట్లాడే కన్నా మౌనంగా ఉండడాన్నే ఇష్టపడతారు.

# 12వ భాగం

# దైవ శాసనం

# 1. చట్టం నుండి తప్పించుకునేందుకు

మనదేశంలో చట్ట శిక్ష నుండి తప్పించుకునేందుకు ప్రధాన మార్గం లంచగొండితనమే. లంచగొండితనం ద్వారా ఇక్కడ ఏదైనా చేయవచ్చు. జేబునిండా డబ్బున్న మనిషి ఎలాంటి తప్పు చేసినప్పటికీ, చట్టపరమైన పరిణామాలకు భయపడాల్సిన అవసరమే లేదు.

అభివృద్ధి చెందిన పాశ్చాత్య దేశాలలో ఈ రకమైన లంచగొండితన సాంప్రదాయం లేదు. కానీ అసలు రుగ్మత అక్కడ కూడా పూర్తిస్థాయిలో ఉంది. ఆయా దేశాల్లో చట్టం నుండి తప్పించుకునేందుకు ఒక శాశ్వతమైన వ్యాపారమే కొనసాగుతుంది. దాన్నే లొసుగుల వ్యాపారం (loop hole business) అంటారు.

యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని వాషింగ్టన్ లో ఒక వ్యక్తి నగరంలో అనేక కొత్త కార్యాలయాలు నిర్మితమవడం చూసి ఆశ్చర్యపోయాడు. ఎందుకంటే ఇటీవల అమెరికా అధ్యక్షుడు ఆఫీసు సిబ్బందిని తగ్గిస్తున్నట్లు ప్రకటించాడని ఆయన వార్తాపత్రికలో చదివాడు. మరి ఈ భవనాలను ఎలాంటి వ్యక్తులు అద్దెకు తీసుకుంటున్నారని, ఓ భవన నిర్మాణ కాంట్రాక్టర్ను అడిగాడు. దానికి ఆ కాంట్రాక్టర్, లూప్ హోల్ బిజినెస్ కు సంబంధించిన వ్యక్తులు తీసుకుంటారని చెప్పుకొచ్చాడు. ఆ వ్యక్తి ఆశ్చర్యపోయి, ఈ లూప్ హోల్ బిజినెస్ ఏమిటి? అనడిగాడు. దానికి కాంట్రాక్టర్ బదులిచ్చాడు. వాషింగ్టన్లో ప్రపంచంలోనే అతిపెద్ద లూప్ హోల్ ఇండస్ట్రీ ఉందనే విషయం మీకు తెలియదా.

Washington has the largest loop hole industry in the world

ఇంకా అతను చెప్పిందేమిటంటే, అమెరికాలోని లెజిస్లేటివ్ అసెంబ్లీ చట్టాన్ని రూపొందిస్తుంది. కొంతమంది ఆ చట్టాలకు పట్టుబడతామని భావించినప్పుడు, వాటి నుండి తప్పించుకునేందుకు, ఆయా చట్టాలలోని చట్టపరమైన లొసుగులను (legal loop holes) కనుగొనడానికి ప్రయత్నిస్తారు. ఈ కార్యాలయాల్లో ఇలాంటి ఉన్నతాధికారులు, ఈ చట్టపరమైన లొసుగులను కనుగొనడమే పనిగా చేసుకున్న వేల కొద్ది మేధావులు ఉన్నారు. కాబట్టి నేడు loop hole business అమెరికాలో అతిపెద్ద వ్యవస్థీకృతమైన వ్యాపారంగా మారింది. (ది హిందూ, డిసెంబర్ 16 1984)

ప్రపంచంలో మనిషి మనిషితో పోటీ పడతాడు. ఇక్కడ అతను ఒక నేరం చేసి ఆపై లంచం చెల్లించి లేదా చట్టంలోని లొసుగులను కనుక్కొని దాని నుండి తప్పించుకుంటాడు. కానీ అతను దైవంతో తలపడినప్పుడు అక్కడ ఎలాంటి సంపద, ఎలాంటి చట్టపరమైన నైపుణ్యం ఏమాత్రం ఉపయోగపడని ఆ సమయంలో మనిషి పరిస్థితి ఏమిటి?

# 2. మనిషి చేసే అతిపెద్ద తప్పు

ఒక నవ ముస్లిం ఆంగ్లేయుడు తన స్థితిగతులను వివరిస్తూ, ఇస్లాం స్వీకరించిన తరువాత 1974లో నేను హజ్ బాధ్యతను నిర్వర్తించాననీ, ఈ ప్రయాణాన్ని తన స్వస్థలమైన ఇంగ్లాండ్ నుండి మోటారు కారు ద్వారా చేశానని చెప్పుకొచ్చాడు.

1972లో డిసెంబర్లోని ఓ తేదీన నేను నా కారును నడుపుకుంటూ స్విజర్లాండ్ వెళ్లాను. అక్కడ జ్యూరిచ్ లో నా సోదరిని కలవాల్సి ఉంది.

ఇంగ్లాండ్లో కీప్ లెఫ్ట్ (keep Left) నియమం ఉంది. స్విట్జర్లాండ్ లో కీప్ రైట్ (keep Right) నియమం ఉంది. నేను జ్యూరిచ్ లోకి ప్రవేశించినప్పుడు, నాకు కారును రోడ్డుకు కుడివైపున నడపాలనే విషయం గుర్తులేదు. ఎప్పటిలాగే నేను కారును రోడ్డుకు ఎడమవైపున నడపడం ప్రారంభించాను.

కొంత దూరం వెళ్ళగానే ఓ చోట ట్రాఫిక్ కానిస్టేబుల్ ఈల ఊదుతూ నన్ను ఆపేశాడు. నేను ఆగగానే నా దగ్గరికి వచ్చాడు. అతను నా బండి పై ఉన్న లైసెన్స్ ప్లేట్లు చూశాడు. నా డ్రెస్ ని చూసి, నేను ఆంగ్లేయుడినని, అందుకే ఎడమవైపు నడుపుతున్నానని వెంటనే అర్థం చేసుకున్నాడు. అతను నా వైపు అర్థవంతంగా చూసి ఇలా అన్నాడు. సార్ మీరు ప్రస్తుతం ఇంగ్లాండ్లో లేరు.

Sir you are not in England now

ఈ సంఘటన చూసేందుకు ఒక ట్రాఫిక్ సంఘటనలా కనపడుతుంది. కానీ ఇందులో ఒక గొప్ప పరలోక పాఠం దాగి ఉంది. మనం ఉండే ప్రస్తుత ప్రపంచం దేవుని ప్రపంచం కానీ మనిషి తరచూ దాన్ని తన ప్రపంచం గానే భావిస్తాడు. దేవుని అభీష్టానికి అనుగుణంగా మసులుకోకుండా తన అభీష్టం మేరకు కోరికల వైపు పరుగులు పెడుతూ ఉంటాడు.

రోడ్డు పక్కనే నిలబడి ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్ "మీరు మీ దేశంలో లేరు మరొకరి దేశంలో ఉన్నారు" అని ప్రజలకు చెప్పినట్లే, దైవ ప్రవక్తలు ప్రజలను హెచ్చరిస్తున్నారు. మీరు మానవ ప్రపంచంలో కాదు భగవంతుని ప్రపంచంలో ఉన్నారనీ. ఎవరైతే ఈ హెచ్చరికలను

పాటిస్తాడో, తన అహాన్ని వీడి, దేవుని ఈ ప్రపంచంలో దైవాదేశాలకు కట్టుబడి ఉంటాడో అతనే విజయవంతమైన వ్యక్తి. దీనికి విరుద్ధంగా దైవాన్ని మరిచి, దేవుని ఈ ప్రపంచంలో మనోకాంక్షల దిశలో పరిగెత్తడం ప్రారంభించేవాడు ఏమాత్రం సఫలుడవుతాడు.

ప్రపంచంలో ట్రాఫిక్ చట్టాలను ఉల్లంఘిస్తే వెంటనే శిక్ష పడుతుంది. కనుక మనిషి ఇక్కడ ట్రాఫిక్ కానిస్టేబుల్ హెచ్చరికలను చూసిన వెంటనే తనను తాను సరి చేసుకుంటాడు. కానీ భగవంతుని ధర్మాన్ని అతిక్రమించినందుకు శిక్ష ఇక్కడ కాదు పరలోకంలో పడుతుంది. కనుక ఈ విషయంలో అతను హెచ్చరికలను విన్నప్పటికీ వాటిని ఖాతరు చెయ్యడు. మనిషి చేసే ఇంతకంటే పెద్ద తప్పు మరేమై ఉంటుంది.

# 3. లెక్క తీసుకోబడక ముందే లెక్కించుకోండి

ప్రస్తుత ప్రపంచంలో వస్తువుల రెండు రూపాలుంటాయి. ఒకటి బాహ్య రూపం, రెండవది అంతర్గత రూపం. ఇక్కడ ప్రతి మనిషి తన అంతరంగంలో చెడు తలంపు ఉన్నప్పటికీ నోటితో మాట్లాడేటప్పుడు మాత్రం అందమైన మాటలు మాట్లాడి తనను తాను మంచి మనిషిగా వ్యక్త పరచు కోవచ్చు. అంతర్బాహ్యాల మధ్య ఉన్న ఈ అగాధాన్ని చెరిపి వేసేందుకే ప్రళయం వస్తుంది. ప్రళయ బీభత్సం బాహ్య తెరలన్నిటినీ చీల్చుకొని మనిషి లోపలి అసలు స్వరూపాన్ని బయట పెడుతుంది.

నిజాల నిగ్గు తేల్చే ఆరోజు ఎంత అద్భుతమైన రోజు. నేడు న్యాయస్థానాల కుర్చీలలో కూర్చున్న న్యాయశీలురందరూ ఆ రోజు నేరస్తుల కోర్టులో కనపడతారు. నేడు ప్రముఖ వ్యక్తిత్వాలుగా పేరు

గాంచిన వారందరూ రేపు పురుగుల కన్నా హీనంగా కనిపిస్తారు. నేడు ప్రతి దానికీ అద్భుతమైన జవాబులిచ్చే వారందరూ రేపు నోట మాటరాక నీళ్ళు నములుతారు.

ఇక్కడ ఒక వ్యక్తి తన పొరుగు వారిని హింసించినప్పటికీ, అతనికి ధార్మిక వేదికల పై కూర్చొనే ప్రఖ్యాత స్థానం లభించొచ్చు. ఇక్కడ ఒక వ్యక్తి తన పేరు ప్రతిష్టలను పెంచుకోవడానికి తాపత్రయ పడినప్పటికీ అతను ఇస్లాం ధర్మయోధుడిగా పేరొంద వచ్చు. ఒక వ్యక్తి తన సంబంధీకుల పట్ల అన్యాయ వైఖరిని అవలంబించినప్పటికీ, అతనికి శాంతి సమన్యాయాల సమావేశాలలో సారథ్యం వహించే అవకాశం మెండుగా లభించొచ్చు. ఒక వ్యక్తి వ్యక్తిగత జీవితం దైవభక్తికి బహు దూరమైనప్పటికీ, అతను సామూహిక జీవితంలో దేవుని భువిపై దైవ ధర్మాన్ని స్థాపించే ధీరయోధుడిగా భావింపబడొచ్చు. ఒక వ్యక్తిలో అణగారిన వారిని ఆదుకునే స్ఫూర్తి సామర్థ్యాలు లేకపోయినప్పటికీ వార్తాపత్రికల్లో బలహీనుల బాసటగా కనిపించొచ్చు.

ప్రతీ వ్యక్తి అంతరంగం దేవుని జ్ఞానంలో ఉంది. కానీ ఈ ప్రపంచంలో దైవం మనుషుల అసలు నైజాన్ని దాచినప్పటికీ పరలోకంలో ప్రతి ఒక్కరి నిజస్వరూపాన్ని బహిర్గతం చేస్తాడు. దేవుని త్రాసుతో ప్రతి వ్యక్తి కర్మలను తూచే ఆరోజు త్వరలోనే రానుంది. అది తథ్యం. దాని నుండి ఎవరూ తప్పించుకోనూ లేరు. తమను తాము కాపాడుకోనూ లేరు. లెక్కలు తీసుకోబడక ముందే తమ లెక్కలు తాము వేసుకునే వారే విజేతలు. ఎందుకంటే రేపు భగవంతుని న్యాయస్థానంలో నిలబడిన వ్యక్తికి వినాశనం తప్ప మరేమీ మిగలదు.

# 4. చేసుకున్న వారికి చేసుకున్నంత

ఘనశ్యాం దాస్ బిర్లా (1894 -1983) రాజస్థాన్ లోని పళని అనే గ్రామంలో జన్మించారు. అతని తండ్రి కలకత్తాలో జ్యూట్ బ్రోకర్ గా పనిచేసేవారు. 14 ఏళ్ల వయసులో బిర్లా కూడా కలకత్తా వెళ్ళిపోయి అక్కడ తండ్రికి పనిలో సహాయం చేయడం మొదలెట్టాడు.

మిస్టర్ బిర్లా కలకత్తాలోని ఒక వాణిజ్య కార్యాలయ భవనంలో ఒకరోజు మేడ పైకి వెళ్ళవలసి వచ్చింది. ఆయన లిఫ్టులో ఎక్కగానే ఎవరో ఆయన్ని అడ్డుకోవడం జరిగింది. ఎందుకంటే ఈ లిఫ్టు కేవలం బ్రిటిష్ అధికారుల వినియోగానికి మాత్రమే పరిమితం. మెట్ల పైకి ఎక్కి రాగానే అక్కడ కూడా కుర్చీలో కూర్చునేందుకు అనుమతి నివ్వలేదు. అక్కడ ప్యూన్ల కోసం రిజర్వ్ చేయబడిన ఒక బెంచ్ పై కూర్చోమని అతన్ని సైగ చేయడం జరిగింది. అయినా యువకుడైన బిర్లా ఆ బెంచ్ పై కూర్చోకుండా పని పూర్తయ్యే వరకు నిటారుగా నిలబడే ఉన్నారు.

ఆంగ్లేయుల కాలంలో జరిగిన పైన జరిగిన పరిణామాలతో మిస్టర్ బిర్లాలో జాతీయ స్వాతంత్ర ఆలోచనలు పుట్టుకొచ్చాయి. ఆయన స్వాతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీకి తోడునీడగా ఉన్నారు. ఆ కాలంలో సంపన్న వర్గాలు కాంగ్రెస్కు దగ్గరయ్యే విషయంలో జాగ్రత్తపడేవారు. కానీ మిస్టర్ బిర్లా ఎంతో దూర దృష్టి, దార్శనికత గల వారు కావడంతో ఆయన 1947కు ముందు ఉన్న కాంగ్రెస్లో 1947 తర్వాత ఆవిర్భవించే కాంగ్రెసు ను పసిగట్టారు. ఆయన జాతీయోద్యమ యుగంలోని భారతదేశంలో స్వాతంత్రానంతర భారతదేశాన్ని చూశారు

కనుక ఆయన నేటి “నాయకులు” రేపటి “మంత్రులు” అవుతారనే రహస్యాన్ని కనిపెట్టారు. ఈరోజు ఈ నాయకులకు సహాయం చేస్తే రేపు వారి ద్వారా విపరీతమైన ప్రయోజనాలు పొందవచ్చనే ఉద్దేశంతో ఆయన స్వాతంత్రోద్యమంలో నేరుగా ఆర్థిక సహాయాన్ని అందించడం మొదలెట్టారు. 1947 వరకు గాంధీజీకి కాంగ్రెస్ పార్టీకి ఈ విషయంలో దాదాపు 20 కోట్ల రూపాయలు ఇచ్చారని ఆయన గురించి చెప్పుకుంటారు.

తర్వాత మిస్టర్ బిర్లా కు విపరీతమైన ప్రయోజనం చేకూరింది. కొత్త ప్రభుత్వం ద్వారా అన్ని రకాల అసాధారణమైన సౌలభ్యాలు పొందడం ప్రారంభించాడు. అతను ఎంతగా అభివృద్ధి చెందాడంటే, స్వతంత్ర భారతదేశంలోని అతి పెద్ద పారిశ్రామిక వేత్తగా మారాడు. నేడు బిర్లా కుటుంబం భారతదేశంలో అత్యంత సంపన్న కుటుంబంగా పరిగణించబడుతుంది.

నేడు మనిషి ఏదైతే చేస్తాడో రేపు అదే పొందుతాడు. నేటి ప్రపంచానికి కూడా అదే విషయం వర్తిస్తుంది అలాగే రేపటి ప్రపంచానికి కూడా.

## 5. ప్రస్తుత ప్రపంచం సరిపోదు

33 ఏళ్ల గెర్సన్ విలోరియా (Gerson Viloria) ఫిలిప్పీన్ వాసి. అతను ఒక ట్రెజరీలో గుమాస్తా. అతను ప్రజల తరపున ఫోర్జరీ సంతకాలు చేసి, పలువురి నుంచి డబ్బులు వసూలు చేసుకున్నాడు. ఫిలిప్పీన్ లోని ఓ కోర్టులో అతని కేసును వెయ్యడం జరిగింది. జడ్జి పేరు రోమియో ఎం. ఎస్కేరియల్ (Romeo M.Escarial). జడ్జి విచారణ పూర్తయిన

తర్వాత గెర్సన్ విలోరియా 17 కేసుల్లో దోషి గా తేలాడు. చట్టం ప్రకారం ఇలాంటి నేరానికి ఒక వ్యక్తి పదేళ్ల కారాగార శిక్ష ను అనుభవించాలి. దాని ప్రకారం జడ్జి దోషికి 170 ఏళ్ల శిక్షను విధించాడు. దాంతోపాటు అతను దోషికి 4625 డాలర్ల జరిమానా కూడా విధించాడు. జరిమానా చెల్లించని పక్షంలో జైలు శిక్ష మరింత రెట్టింపు అవుతుంది.(టైమ్స్ ఆఫ్ ఇండియా, నవంబర్ 9 1979)

దోషికి 34 ఏళ్లు పూర్తయ్యాయి. అతను అకాల మరణానికి అతీతంగా, తన సహజ వయస్సును పూర్తి చేసుకుని మరణించినప్పటికీ, అతని శిక్షా కాలంలో మరో వందేళ్లు మిగిలిపోతాయి..... మనిషి మనస్తత్వం ఏదేని ఒక చర్యకు బదులుగా, లేదా ఏదైనా నేరానికి శిక్షను కోరితే అది ప్రస్తుత పరిమితమైన ప్రపంచంలో అసాధ్యమే అవుతుంది. ఏం జరగాలి, ఏం జరుగుతుంది మధ్యన ఉన్న ఈ వ్యత్యాసం, ప్రస్తుత ప్రపంచం అసంపూర్ణమైన ప్రపంచమని తెలియజేస్తుంది. దాని పరిపూర్ణతకై, ఈ వైరుధ్యం ముగిసి, ఏదైతే జరగాలో అదే జరిగేందుకు మరో ప్రపంచం ఉండాలి.

ఇలాంటి ఘటనే థాయిలాండ్లో ఒకటి చోటు చేసుకుంది. థాయిలాండ్లో ఓ మహిళా పోలీసు ఓ కేసును ఎదుర్కొంటుంది. ఆమె పేరు Mrs. Phenphanchong Imsap. ఆమెను పెట్చాబున్ సరిహద్దు ప్రాంతంలో నియమితమై ఉంది. విదేశీయుల రిజిస్ట్రేషన్ కార్యాలయంతో ఆమెకు సంబంధం ఉన్న కారణంగా ఆమె రిజిస్ట్రేషన్ పేరుతో ప్రజలను మోసం చేసి లంచం తీసుకోవడం ప్రారంభించింది. దాదాపు 17 ఏళ్లుగా ప్రభుత్వాన్ని, ప్రజలనూ మోసం చేస్తూనే వచ్చింది.

ఈ లోపు ఆమె చట్ట విరుద్ధంగా దాదాపు 25 వేల డాలర్లు సంపాదించింది. న్యాయస్థానం పోలీసు మహిళను దోషిగా నిర్ధారిస్తూ, 1001 సంవత్సరం కఠిన కారాకార శిక్షను విధించింది. జడ్జి దానికి అదనంగా దోషిని పెరోల్ పై విడుదల చేయడం లేదా, కారుణ్య విడుదల అభ్యర్థన నుండి మినహాయించాలని, తద్వారా ఇతరులకు గుణపాఠం కలగాలని రాసింది.(టైమ్స్ ఆఫ్ ఇండియా 21 మార్చ్ 1981)

అయితే మహిళా పోలీసు న్యాయస్థానం ఖరారు చేసిన శిక్ష అనుభవించేందుకు అదనంగా వెయిన్ని ఒక ఏండ్లు బతకదని తెలిసిందే. ఆమె కచ్చితంగా దానికన్నా ముందే చనిపోతుంది. మరి జడ్జి ఎందుకు ఇంతటి సుదీర్ఘమైన శిక్షను విధించాడు. కారణం ఏమిటంటే, ఎవరైనా ఓ పెద్ద నేరానికి ఒడిగడితే, అతనికి అతని నేరానికి తగినంత సుదీర్ఘమైన శిక్ష వేయాలని మానవ ధర్మం కోరుకుంటుంది. కానీ ప్రస్తుత ప్రపంచంలో ఏ న్యాయమూర్తి ఇలా చేయలేడు. అతను దోషికి1000 ఏండ్ల శిక్ష ను విధించాలనుకుంటాడు. కానీ మనిషి పరిమితమైన వయసు అతన్ని అలా చేయడానికి అనుమతించదు. మనిషి నేరం యొక్క వయస్సు 1000 సంవత్సరాలు, అతను జీవితం మాత్రం 50 సంవత్సరాలే. మనిషి వయసు అతని ఆచరణ రెండింటిలోనూ ఎలాంటి సారూప్యత లేదు. ఈ పరిస్థితి మరో విస్తృతమైన ప్రపంచం ఉండాలనీ, అక్కడ మనిషి సుదీర్ఘమైన వయసు పొందాలని తద్వారా న్యాయ ప్రమాణాల ఆధారంగా తన కర్మల శిక్షను అనుభవించాలని తెలియజేస్తుంది.

# 6. పరలోక విశ్వాసం

వర్షం పడితే ఆ నీరంతా నదుల్లోకి ప్రవహిస్తుంది. అది పరిమితికి లోబడి ఉంటే, మానవునికి వివిధ రకాల ప్రయోజనాలను చేకూరుస్తుంది. కానీ పరిమితి దాటితే మాత్రం వరదలు సంభవించి అపారమైన నష్టాన్ని కలుగజేస్తాయి. దీన్ని నివారించేందుకు నదులపై ఆనకట్టలను నిర్మిస్తారు.

డ్యాం లను నిర్మించే ఉద్దేశం నదిలో నీటి ప్రవాహాన్ని ఆపివేయడం, అలాగే నీరు పరిమితికి మించి పెరగడం కనిపించినప్పుడల్లా, దాన్ని నదిలోకి ప్రవహింప చేసే బదులు, ప్రత్యేకంగా నిర్మించబడిన ఓ పెద్ద గుంటలో చేరే విధంగా, మరొకవైపునకు మళ్ళింపచేయడం జరుగుతుంది. దాన్నే సాధారణంగా మనం నీటి రిజర్వాయర్ (reservoir) అంటాము.

మనుషుల విషయంలో కూడా ఇలాగే జరుగుతుంది. వ్యక్తులు కలిసి జీవిస్తున్నప్పుడు, తరచూ ఒకరిపై ఒకరికి ఫిర్యాదులు, పరస్పరం హృదయాల్లో స్పర్ధలు తలెత్తుతాయి. ఈ పరస్పర స్పర్ధలను అలాగే వదిలేస్తే, అది అసమ్మతి, పరస్పర శత్రుత్వం, పోటీ మరియు యుద్ధానికి దారితీస్తాయి. మానవ సమాజం లేదా మానవ సమూహం సక్రమంగా పనిచేయడం అసాధ్యమైపోతుంది.

ఇలాంటి పరిస్థితుల్లో మనిషిలో పెరిగే ఈ ప్రతికూల భావాలను మళ్ళింపజేసేందుకు ఏదో ఒక విషయం అవసరమవుతుంది. దైవం, పరలోక విశ్వాసం అదే పని చేస్తాయి. అవి సంఘటితత్వానికి నష్టం చేకూర్చే భావోద్వేగాలను మనిషి నుండి వేరు చేసి దైవం వైపు మళ్లింప చేస్తాయి.

యేసేపు సవతి సోదరులు ఆయన్ను అతని తండ్రి నుండి వేరు చేశారు. ఆ తర్వాత ఆయన మరో సోదరుడు బిన్ యమీన్ పట్ల కూడా అదే ప్రమాదం జరిగింది. ఆ ఘటనల తరువాత యేసేపు తండ్రి అయిన యాకోబులో సహజంగానే తీవ్రమైన భావోద్వేగాలు తలెత్తాయి. ఆయన యేసేపు యొక్క సవతి సోదరులను తన భావాలకు లక్ష్యంగా చేసుకున్నట్లయితే, మరింత వైషమ్యం, విభేదాలు ఏర్పడేవి కానీ తన భావోద్వేగాలన్నిటినీ దైవం వైపుకు మళ్ళించారు ఆయన ఇలా అన్నారు........

**నేను నా ఆందోళనను గురించి నా ఆవేదనను గురించి దైవానికే తప్ప మరి ఎవరికీ ఫిర్యాదు చెయ్యను. (12:86)**

మానవ సమాజం కొరకు పరలోక విశ్వాసపు సిద్ధాంతం అతిపెద్ద వరం లాంటిది. పరలోక విశ్వాసమే ప్రతి మనిషిలో diversion pool పెట్టేస్తుంది. తద్వారా అతను తన భావోద్వేగాల వరదను అటుగా మళ్ళించాలనీ.

అతనికి నష్టం చేకూరితే భగవంతుని నుండి శుభం కలుగుతుందని ఆశించాలి. కోపం వస్తే దేవుని కొరకు తన కోపాన్ని దిగమింగుకోవాలి. ఎవరితోనైనా మనస్పర్థలు ఉంటే ఆ వ్యవహారాన్ని దైవానికి అప్పగించాలి.

# 7. బూడిద ఇచ్చిన సాక్ష్యం

ఢిల్లీలోని ఓ వీధి పేరు నబీ కరీం అని ఉంది. అక్కడ అశోక్ అనే ఓ యువ కూలీ ఉండేవాడు. అతను 5 సెప్టెంబర్ 1980న తన ఇంటి దగ్గర శవమై కనిపించాడు. అయితే అకస్మాత్తుగా గుండె ఆగిపోవడం

వల్లే చనిపోయాడని డాక్టర్ తన నివేదికలో తెలిపాడు. ఈ ఘటనపై పోలీసుల వద్ద ఎలాంటి రిపోర్టు నమోదు కాలేదు. మరుసటి రోజు అశోక్ మృతదేహాన్ని జమునా నది ఒడ్డుకు తీసుకెళ్లి, కాల్చి నదిలో పడేశారు.

అయితే వ్యవహారం అంతా అక్కడితో ముగిసిపోయింది. అందులో ఏదైనా నేరపూరిత కుట్ర ఉండి ఉంటే అది కనిపెట్టే అవకాశం కూడా లేకపోయింది. కానీ దహనం చేయబడిన మృతదేహపు బూడిద మూలాలు విశ్వసనీయమైన ఆధారాలు తెలుపలేని విషయాలన్నీ తెలిపాయి.

అశోక్ సహజంగా మరణించలేదని, అతని స్నేహితుల్లో ఒకరైన సురేష్ (26 ఏళ్ళు) మద్యంలో విషమిచ్చి హత్య చేసి ఉంటాడని అశోక్ తల్లి చమేలీ దేవి అనుమానం వ్యక్తం చేసింది. అతని తల్లి సెప్టెంబర్ 7న పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇక పోలీసుల ముందు ఉన్న ఏకైక మార్గం ఆ మృతదేహపు బూడిదను కనుగొని దాని ఆధారంగా విచారించడమే. నివేదిక తర్వాత అదే రోజు ఒక పోలీసు బృందం దహనం చేసిన ఘాట్కు చేరుకుంది. అది సెప్టెంబర్ 7వ తేదీ. అయితే అదృష్టవశాత్తు ఆ స్మశాన వాటిక ప్లాట్ఫామ్ పై మరో మృతదేహాన్ని ఇంకా దహనం చేయలేదు. పోలీసులు ఆ బూడిదను సేకరించి మిశ్రమ బూడిదను పరీక్షల నిమిత్తం సెంట్రల్ ఫోరెన్సిక్ లేబరేటరీకి (ఆర్కే పురం) పంపారు. ఆరు నెలల తర్వాత 1981 మార్చి 13న నివేదిక వచ్చింది. మృతునిది సహజ మరణం కాదని విషం ఇవ్వడంతో చనిపోయాడని నివేదిక నిర్ధారించింది. మార్చి 16న సురేష్ హత్యా నేరం కింద అరెస్టయ్యాడు. (హిందుస్థాన్ టైమ్స్, మార్చి 17 1981).

ఒక వార్త రిపోర్టరు ఈ సంఘటన పూర్వాపరాలను పేర్కొంటూ ఈ విధంగా రాశాడు. మృతులు ఎలాంటి విషయాన్ని చెప్పలేరు కానీ వారి కాలిపోయిన శరీరపు బూడిద అన్నీ చెప్పేస్తుంది.

Dead man tell no tales, but their ashes May

మనిషి దౌర్జన్యం చేస్తాడు. "రికార్డు"ను కాల్చి తన చర్యలకు సంబంధించిన సాక్ష్యాలను చెరిపి వేశాడని భావిస్తాడు. అతను చెడు చేసి అత్యంత చాకచక్యంగా, తెలివితేటలతో దాన్ని కప్పి ఉంచి, అతను చేసిన చెడును శాశ్వతంగా దాచి పెట్టాననే నమ్మకంతో ఉంటాడు. కానీ అతను తాను సృష్టించిన ప్రపంచంలో కాదు దేవుని సృష్టించిన ప్రపంచంలో ఉన్నాడనే విషయాన్ని మరిచిపోతాడు. ఇక్కడ ప్రతి చర్య ఉనికి లోకి రాగానే దానిని చెరిపేయడం ఎవరికీ సాధ్యం కాని రీతిలో సృష్టి ప్రతులలో నమోదయ్యే విధంగా ఈ ప్రపంచాన్ని దైవం సృష్టించాడు. ప్రతి మనిషికి కార్యకలాపాలు నిర్వర్తించే స్వేచ్ఛ ఉంది. కాని తాను చేసిన ఆ చర్యను చెరిపేసేందుకు అతనికి స్వేచ్ఛ లేదు. మనిషి తన ఈ నిస్సహాయతను అర్థం చేసుకుంటే అతను దుర్మార్గం దౌర్జన్యాలకు ఆమడ దూరంలో జీవిస్తాడనడానికి ఇంతకన్నా నిదర్శనం మరేం కావాలి.

## 8. మనిషి యొక్క విషాదం

అది జులై నెల. అందమైన ఉదయం. సూర్యుడు ఇంకా ఉదయించలేదు కానీ సువిశాలమైన ఆకాశంలో వ్యాపిస్తున్న వెలుతురు కిరాణాలు అతి త్వరలోనే అది ఉదయించనుందనే సంకేతాన్నిస్తున్నాయి. మేఘాల మాటు నుండి ప్రస్ఫుటమవుతున్న సూర్య కిరణాలు అద్భుతమైన దృశ్యాన్ని తలపిస్తున్నాయి. చెట్ల పచ్చదనం,

పక్షుల కిలకిలలు, ఉషోదయపు చల్లని గాలులు వాతావరణాన్ని మరింత వర్ణశోభితం చేస్తున్నాయి. ఆ రమణీయమైన దృశ్యాన్ని చూసి అప్రయత్నంగానే నా నోటి నుండి ఈ మాటలు వెలువడ్డాయి. దేవుని ప్రపంచం ఎంత అర్థవంతమైనది... కానీ ఈ ప్రపంచంతో పాటు పరలోకాన్ని చేర్చకపోతే అంతే నిరర్థకమైనది కూడాను.

ప్రపంచం చాలా మధురమైనది కానీ దాని ఈ మాధుర్యం కొన్ని క్షణాల కంటే ఎక్కువ కొనసాగదు. ఇది ఎంతో అందమైనదైనప్పటికీ దాన్ని చూసే కన్ను అతి త్వరగా కాంతిహీనమవుతుంది. మనిషి ఈ ప్రపంచంలో ఎంతో ఖ్యాతిని సుఖసంతోషాలను సొంతం చేసుకోవాలని ఉవ్విళ్లూరు తుంటాడు. కానీ వాటన్నిటినీ అనుభవించక పూర్వమే అతను అంతమైపోతాడు. ఈ ప్రపంచంలో మనిషికి కావాల్సినవన్నీ ఉన్నప్పటికీ వాటన్నిటినీ పొందడం అతని తరం కాదు. అన్నీ ఉన్న అదృష్టవంతునికి కూడా అది సాధ్యపడదు.

మనిషి పరిపూర్ణ జీవి. కానీ అతని విషాదమేమిటంటే అతను అనేక పరిమితులకు లోబడి ఉంటాడు. అనేక అననుకూల పరిస్థితులు అతనిని చుట్టుముడు తుంటాయి. పరిపూర్ణ జీవి అయినప్పటికీ అన్ని అపరిమితులను దాటుకోలేనంత వరకు అతని జీవితం సార్థకం కాజాలదు

దైవం ఈ పరిపూర్ణమైన శాశ్వతమైన జీవితాన్ని స్వర్గ రూపంలో సృష్టించాడు కానీ ఎవరూ ఆ ప్రపంచాన్ని స్వతహాగా పొందలేరు. ప్రస్తుతం ఉన్న ఈ అపరిపూర్ణ ప్రపంచానికి మూల్యం చెల్లించుకుంటేనే ఆ పరిపూర్ణ ప్రపంచం లభించేది. రాబోయే ఆ పరలోక ప్రపంచం కోసం తనను తాను త్యాగం చేయలేని వ్యక్తి రాబోయే స్వర్గానికి అర్హుడు కాలేడు. ఈ

త్యాగానికి సంసిద్ధుడు కాని వ్యక్తి మృత్యువు తర్వాత మరో ప్రపంచంలోకి అడుగిడినప్పటికీ అతని ఆ శాశ్వత ప్రపంచం నిరాశా నిస్పృహల నరక కూపంగా మారుతుంది. తప్ప ఈ ప్రపంచం లో మాదిరిగా సుఖసౌఖ్యాలతో నిండి అయితే కాదు.

# 9. మృత్యువు ముంగిట

ఫ్రాన్స్ కు చెందిన లూయిస్ XI(1423-1483) 60 ఏళ్ల పాటు రాజుగా జీవించినా అతను చనిపోవాలనుకోలేదు. కాబట్టి తన జీవిత చరమాంకంలో మూతబడిన ఓ కోటలో నివసించడం ప్రారంభించాడు. అందులో బహు కొద్ది మందికి మాత్రమే ప్రవేశించే అనుమతి ఉండేది. కోట చుట్టూ ఎవరూ రాకుండా లోతైన కందకం తవ్వడం జరిగింది. కోట గోడల పై 40 మంది విలుకాడులు ఎల్లప్పుడూ కూర్చుని ఉండేవారు. ఓ 40 మంది గుర్రపు స్వారులు దాని చుట్టూ గస్తీ తిరిగేవారు. ఎవరైనా అనుమతి లేకుండా కోటలోకి ప్రవేశించ ప్రయత్నిస్తే వెంటనే పట్టుకొని చంపాలని రాజు గారి ఆజ్ఞ. కోట లోపల రాజు గారి హృదయం ఎప్పుడూ విచారానికి లోను కాకుండా అన్ని రకాల విలాస వైభోగాల సామాగ్రి అంతా సమకూర్చబడింది.

లూయిస్ XI కు జీవించడంపై ఎంత మక్కువ ఉండేదంటే మరణం అనే పదాన్ని అతని ముందు అస్సలు మాట్లాడకూడదనే ఆదేశాన్ని ఇచ్చాడతను. నిష్ణాతుడైన ఓ వైద్యుడు నిత్యం ఆ రాజు సేవలో ఉండేవాడు. ఆ వైద్యునికి నెలకు పదివేల బంగారు కిరీటాలు అందజేయడం జరిగేది. అప్పట్లో ఒక ఆర్మీ అధికారి 40 ఏళ్లు యూరప్ లోని యుద్ధ రంగంలో పనిచేసినా అంత జీతం పొందలేకపోయే వాడు.

అయినప్పటికీ వాటిలోని ఏ ఒక్కటీ ,రాజు ను వృద్ధాప్య ఛాయలు బలహీనతల నుండి రక్షించలేకపోయాయి. చివరికి అతను ఎంతగా బలహీనుడైపోయాడంటే, బహు కష్టంగా ఏదైనా ఆహారాన్ని తీసుకొని తన నోటిలో వేసుకోగలిగేవాడు. అయినా జీవించాలనే అతని కోరిక పిచ్చిపట్టిన స్థాయికి చేరుకుంది. తాబేలు 500 సంవత్సరాల వరకు జీవిస్తాయనీ, అలాగే ప్రాణాన్నిచ్చే లక్షణాలను కలిగి ఉంటాయని ఎవరో అతనికి చెప్పారు. అందువల్ల అతను అక్కడి నుండి తన కోసం సముద్ర తాబేలు తీసుకురావడానికి కొంతమందికి మూడు సముద్ర ఓడలనిచ్చి జర్మనీ, ఇటలీకి పంపాడు. ఈ తాబేళ్లు అతనికి జీవన ఔదార్యాన్ని ఇచ్చేందుకు అతని సమీపంలోని ఓ పెద్ద ట్యాంకులో పెట్టారు.

చివరికి లూయిస్ పక్షవాతంతో బాధపడుతూ, ఆగస్టు 30 1483న మృత్యువు అతన్ని జయించింది. మరణాన్ని ఎవరూ జయించలేరని అప్పుడతనికి తెలిసి వచ్చింది. అతని నోటి నుండి వెలువడిన చివరి మాటలివి.

నేను మీరు అనుకున్నంత వ్యాధిగ్రస్తుడిని కాదు.

తుదకు అతని ప్రయత్నాలన్నీ ఫలించలేక పోయాయి. ఆగస్టు 30 1483న చనిపోయాడు. చివరికి ఫ్రాన్స్ రాజుకు ఏ వ్యక్తీ మృత్యువును జయించలేడనే విషయం అర్థమైంది.

# 10. బుద్ధి జీవి ఎవరు

మనిషిని అతని సృష్టికర్త అత్యుత్తమమైన కూర్పుతో సృజించాడు. కానీ వృద్ధాప్యం ఆవరిస్తే, అది అతని అత్యుత్తమమైన ఆకృతినంతా

తినేస్తుంది. మనిషికి అత్యుత్తమమైన ఆనందాల అనుభూతిని కూడా వొసగబడడం జరిగింది. కానీ 1000 ప్రయత్నాల తర్వాత కూడా, తాను తన ఆనందాల పంటను పండించుకున్నప్పుడు, అతని సహజమైన పరిమితుల వల్ల ఆ ఆనందాలను అనుభవించలేనని తెలుసుకుంటాడు. మనిషికి అందమైన వాతావరణం, వైభవోపేతమైన వస్తువులతో ఈ భూమిని విశ్వంలోనే ఒక అరుదైన వరంగా ఇవ్వడం జరిగింది కానీ మనిషి ఈ ప్రపంచాన్ని పూర్తిగా వినియోగించుకోకముందే మృత్యువు అతన్ని కబళించి వేసి తాను ఎంచుకున్న ప్రపంచం నుండి వేరు చేసేస్తుంది.

ఇలా ఎందుకు అంటే, దానికి కారణం: ప్రస్తుత ప్రపంచం మన అసలు ప్రపంచం కాదు. మృత్యువు తర్వాత వచ్చేదే అసలైన ప్రపంచం. ప్రస్తుత ప్రపంచం రాబోయే ప్రపంచానికి ప్రాథమిక పరిచయం. ఇది ఆనందాల అసలు నిధికి క్షణికానుభవం. ఇది శాశ్వత స్వర్గం యొక్క తాత్కాలికమైన అభివ్యక్తి మాత్రమే. మనిషి వర్తమానంలో భవిష్యత్తు యొక్క గొప్ప అవకాశాలను చూసి, అసంపూర్ణమైన సాఫల్యంలో సంపూర్ణమైన సాఫల్యపు రహస్యాన్ని పొందేందుకే ఇదంతా....

బుద్ధి జీవికి ఈ తాత్కాలికమైన ప్రపంచం యొక్క అనుభవం శాశ్వతమైన ప్రపంచాన్ని గుర్తింప చేస్తుంది. రాబోయే జీవితం కోసం తనను తాను సంసిద్ధం చేసుకుని, తన ప్రస్తుత జీవిత దశను తదుపరి దశలో విజయానికి నాందిగా ఉపయోగించుకుంటాడు.

దీనికి విరుద్ధంగా అవివేకి తాత్కాలికమైన ఐహిక సౌఖ్యాలలో మునిగితేలుతూ, తన ‘‘నేటి’’ లో నిమగ్నమై ‘‘రేపటి’’ని మరిచిపోతాడు.

ఇలాంటి వ్యక్తి ఓ రైల్వే స్టేషన్ లోని ఖాళీగా ఉన్న బెంచిని గుర్తించి దానిపై పడుకునే అజ్ఞాన ప్రయాణికుడిలా ఉంటాడు. అతని ట్రైన్ తన సమయానికి వచ్చి తనను తీసుకోకుండానే ముందుకు వెళ్ళిపోతుంది.

వర్తమాన ప్రపంచమే పరలోకానికి మార్గం. ఒక సాధారణ ప్రయాణికుడు తన దారిలో ఉన్న వస్తువులలో తప్పిపోతే, అతను తన అసలైన గమ్యాన్ని చేరుకోలేడు. అదేవిధంగా ప్రాపంచిక ప్రయోజనాలలో తప్పిపోయిన వ్యక్తి పరలోకంలోని ఉన్నత స్థానాలకు ఎప్పటికీ చేరుకోలేడు. అతను ప్రపంచంలో కూడా మార్గభ్రష్టుడైపోతాడు. ఆ తరువాత కూడా. తుదకు అతని వాటాలో పశ్చాత్తాపం తప్ప మరేది మిగలదు.

# 11. వైఫల్యాల మృత్యువు

మిస్టర్ బీడీ కోబ్రా గాడ్ 9 ఏప్రిల్ 1984న ఢిల్లీలోని ఓ హాస్పిటల్ లో మరణించారు. అతను ఒక హరిజన నాయకుడు. తన జాతి పట్ల అగ్రవర్ణాల వివక్షను చూసిన ఫలితంగా అతనిలో ప్రతిఘటనా జ్వాలలు రగిలాయి. ఈ వివక్షకు ఆధారం భారతీయ మతంలోనే ఉందని తెలుసుకున్న తర్వాత, అప్పటివరకు తనను తాను ఆ మతావలంబీకునిగా భావించిన అతను మతాన్ని మార్చుకోవాలని నిర్ణయించుకున్నాడు. డాక్టర్ అంబేద్కర్ అలాగే లక్షలాది ఇతర హరిజనులతో కలిసి ఆయన బౌద్ధ మతంలోకి మారాడు. అయినప్పటికీ హరిజనుల పట్ల ఎలాంటి సామాజిక వివక్ష రూపుమాపబడలేదు.

ఇక కోబ్రా గాడ్ అతని సహచరులు మరో ప్రణాళికను రచించారు. వారు రిపబ్లికన్ పార్టీ అనే ఓ రాజకీయ పార్టీని స్థాపించి, మతమార్పిడితో

పరిష్కారం కాని సమస్యను ప్రభుత్వ మార్పిడి ద్వారా పరిష్కరించదలిచారు. కానీ ఈ ప్రయత్నం కూడా సఫలం కాక పోగా, స్వయంగా ఆ రిపబ్లికన్ పార్టీలోనే అంతర్గత విభేదాలు తలెత్తాయి. అది అనేక ముక్కలుగా విడిపోయింది. దాంతో నిరాశ చెందిన కోబ్రాగార్డ్ 59 ఏళ్ల వయసులో కన్నుమూశారు.

మిస్టర్ కోబ్రా గాడ్ 59 ఏళ్ల లో ముగియబోతున్న తన జీవిత సమస్య పరిష్కారానికై ఎంతో ప్రయత్నించారు. నేడు ఎవరైనా ఆయన్ని అడిగితే ఆయన తప్పకుండా ఇలా అని ఉండే వారు: తాత్కాలిక జీవితపు సమస్యల్లో తలమునకలై ఉండి, రేపు ఎదుర్కోబోయే శాశ్వతమైన జీవితం కోసం ఏమీ చేయలేకపోయాననీ విచారం వ్యక్తం చేసేవారు.

ప్రజలు నేటి సమస్యలలో ఎంతగా లీనమై ఉన్నారంటే, రేపటి సమస్యలపై ఆలోచించే సమయమే వారికి లేకపోయింది. వారు వర్తమానంలో ఎంతగా మునిగిపోయారంటే, భవిష్యత్తు గురించి ఆలోచించే విషయంలో నిర్లక్ష్యానికి గురయ్యారు. ప్రజలు ఈ విధమైన ఏమరు పాటులోనే పడి ఉంటారు. చివరికి మృత్యువు వచ్చేస్తుంది. మనుషుల మధ్య అయోమయంలో ఉన్న ఆ వ్యక్తి అకస్మాత్తుగా దేవుని ముందు నిలబడి ఉంటాడు. ప్రాపంచిక సమస్యలనే అసలైన సమస్యగా భావించేవాడు పరలోక సమస్యలే సర్వస్వం గా తోచే ఆ ప్రపంచానికి చేరుకుంటాడు. బాహ్య విషయాలను ప్రాధాన్యతను ఇచ్చే వ్యక్తి తనను తాను, సత్యం తప్ప మరేది ముఖ్యం కాని ఆ ప్రపంచంలో ఉంటాడు.

మనిషిని చూస్తే ఎంతో అబ్బురపరిచే ఉనికిగా మనకు అనిపిస్తుంది. మనిషి సామర్థ్యాలు ఎంత అద్భుతంగా ఉంటాయంటే,

ఈ ప్రపంచంలో అంతకన్నా అద్భుతమైన విషయం మరొకటి లేదేమో. కానీ మనిషి ముగింపు పర్యవసానం కూడా అంతే విషాదకరమైనది. ఎంతో విలువైన జీవితం విలువ లేని జీవితం గా ముగియడం ఎంత విచారకరమైన విషయం. కానీ ఈ విషయమై ఆలోచించి జీవితాన్ని సార్థకం చేసుకునేందుకు శ్రద్ధ వహించే వాడే ఎవరూ మనలో కానరావడం లేదు.

# 12. ఎవరూ కాపాడలేరు

పాశ్చాత్య దేశాల్లోని ప్రజలు సాధారణంగా గొడ్డు మాంసం తినడానికి ఇష్టపడతారు. నేటి కాలంలో పాశ్చాత్య దేశాల ప్రజలు తరచూ భారతదేశానికి వస్తున్నారు. వీరు ఇక్కడ ఏ ఫైవ్ స్టార్ హోటల్లోనో బస చేసినప్పుడు హోటల్ యాజమాన్యం వారికి అవసరమైన అన్ని వస్తువులను అందజేస్తుందని వారు ఆశిస్తారు. అందులో తప్పనిసరిగా ఉండాల్సిన విషయం రుచికరమైన భోజనం. కనుక హోటల్ యాజమాన్యం తమ విదేశీ కస్టమర్లకు అందించే మెనూ కార్డులో, బీఫ్ స్టిక్ (Beef Stick) అనే పదాన్ని కూడా చేర్చారు.

భారతదేశంలో ఆవు మాంసం నిషేధం. అయితే ఈ వార్త వార్తాపత్రికల్లో ప్రచురితమైనప్పుడు, ఈ విషయం తీవ్రమైన విమర్శలకు తావుగా మారింది. దీనిపై ఓ ఎం.పీ పార్లమెంటులో కూడా నిలదీశారు. భారత ప్రభుత్వం ఈ విషయంలో హోటల్ యాజమాన్యాలను నిలదీసింది. హోటల్ యాజమాన్యం ఇచ్చిన సమాధానం ఏమంటే: మేము కస్టమర్లకు బీఫ్ అందిస్తాము. బీఫ్ అనే పదం ఇంగ్లీషు డిక్షనరీ ప్రకారం, ఆవు గొడ్డు రెండు మాంసాలకు ఉపయోగిస్తారు.

వార్తాపత్రిక నివేదిక ప్రకారం (టైమ్స్ ఆఫ్ ఇండియా, మే5 1984) భారత ప్రభుత్వ పర్యాటక శాఖ మంత్రి 4 మే 1982న పార్లమెంటులో ఒక ప్రకటన చేశారు. ఆయన ఆక్స్ఫర్డ్ డిక్షనరీలో ఉన్న ఈ పదానికి అర్థాన్ని చదివి వినిపించారు. అందులో ఆవు లేదా ఎద్దు మాంసం మాత్రమే కాకుండా గేదె మాంసం కూడా ఉంది.

The minister read out the Oxford dictionary meaning of beef which included the flesh of buffalo as well, and not merely that of cow or ox.

ఈ వార్తపై వార్తాపత్రిక,"డిక్షనరీ ఫైవ్ స్టార్ హెూటల్ ను కాపాడింది". అని ఈ శీర్షికను పెట్టింది. ప్రస్తుత ప్రపంచంలో ఇలాంటి సంఘటనలు చూసి ఒక వ్యక్తి అపార్థానికి గురవుతాడు. అతను మృత్యువు తరువాత వచ్చే ప్రపంచంలో కూడా ఇలాగే ఉంటుందని అనుకుంటాడు. ఏ విధంగానైతే డిక్షనరీ ప్రస్తుత ప్రపంచంలో మనల్ని కాపాడుతుందో, అలాగే అక్కడ కూడా మనల్ని మన ఆపదల నుండి కాపాడగలిగే ఏదో ఒక డిక్షనరీ ఉంటుందని భావిస్తాడు. ఇంతకంటే పెద్ద తప్పుడు భావన మరేదీ లేదు. ప్రస్తుత ప్రపంచంలో మనిషి తనలాంటి మరో మనిషిని ఎదుర్కొంటాడు. కనుక ఇక్కడ పదాల పాండిత్యాన్ని చూపి దాన్నుండి తప్పించుకుంటాడు. కానీ పరలోకంలో అతని వ్యవహారం విశ్వ ప్రభువైన దైవంతో తలపడుతుంది. కనుక ఆ విశ్వ ప్రభువు ముందు ఎలాంటి ఉపాయాలు అక్కడ పని చేయవు.

పరలోక ప్రపంచంలో వ్యక్తికి రక్షించగలిగేది అతని వాస్తవమైన ప్రణాళికే తప్ప ఎలాంటి పదప్రయోగము కాదు.

# 13. రేయి తర్వాత పగలు

**చంద్రుడు సాక్షిగా, మరలిపోయే రాత్రి సాక్షిగా, ప్రకాశించే ఉదయం సాక్షిగా, ఈ నరకం కూడా గొప్ప విషయాలలోని ఒక గొప్ప విషయం, మానవులకు భీతిగొలిపే విషయం, మీలో ముందడుగు వేసే ప్రతి వ్యక్తికీ వెనుక ఉండి పోయే ప్రతి వ్యక్తికి భీతి గొలిపే విషయం. ప్రతి వ్యక్తి తాను సంపాదించే దానికి తాకట్టుగా ఉంటాడు. (74:32-38)**

ఈ భూమండలంపై ప్రతిరోజు రాత్రి ఏర్పడుతుంది. భూమి పై గాఢాంధకారమైన చీకటి అలుముకుంటుంది. ఆ తర్వాత ఉషోదయం రాగానే సూర్యకాంతిలో ప్రతిదీ కంటికి కనిపిస్తుంది. పరలోక దృష్టాంతానికి సంకేతమిది. ప్రస్తుత ప్రపంచంలో మనిషి అసలు వాస్తవికత కనుమరుగై ఉంది. పరలోకంలో ప్రతి మనిషి నిజం అక్కడ పగటి వెలుతురిలా ప్రకాశితమవుతుంది. మన జీవితం చీకటి యుగంలో గడుస్తోంది. మృత్యువు తరువాత మనం పగటి యుగానికి చేరుకుంటాము.

నేడు మనిషి ఒక రకమైన ముసుగులో ఉన్నాడు. అతను సత్యం పై లేనప్పటికీ, మాటల గారడి చేసి, తన గురించి ప్రజల్ని మభ్యపెడుతుంటాడు. అతని ప్రాపంచిక కీర్తి ఖండూతి అతని నేరపూరితమైన స్వభావం పై ముసుగు వేస్తుంది. అతను వాస్తవానికి దారిద్రమైన జీవితం గడుపుతున్నప్పటికీ, అతని పదవీ పలుకుబడులు భౌతిక పటాటోపాలలో తన ఆధ్యాత్మిక దారిద్ర్యాన్ని కప్పిపుచ్చుకునే అవకాశాన్ని ఇచ్చాయి. ఒకరు అంతర్గతంగా అధర్మపరాయణుడు ఐనప్పటికీ, కొన్ని సాంప్రదాయిక ఆచరణలు పాటించి తాను దైవభక్తి

పరాయణుడిననీ ధర్మ పరిరక్షకుడిననీ చూపించు కుంటున్నాడు. అన్యాయం దౌర్జన్యాలకు ఒడిగట్టినప్పటికీ, ప్రదర్శనా బుద్ధి ప్రగల్భాలతో ప్రజలకు వారు సత్యం, సమ న్యాయం ధ్వజవాహకులని మభ్యపెడుతున్నారు.

కానీ పరలోక సూర్యుడు ఉదయించినప్పుడు, అజ్ఞానపు ముసుగులన్నిటినీ అది తొలగివేస్తుంది. అప్పుడు ప్రతి వ్యక్తి తన నిజరూపంలో కనిపిస్తాడు. ఏ వ్యక్తి అయితే లోపలి నుండి పాశవికుడైనప్పటికీ బయటికి మానవ రూపంలో నడుస్తున్నట్లు నటించాడో, అక్కడ అంతా స్పష్టమైపోతుంది. ఎవరు అసత్యపు ముసుగులో అందమైన పదాలు మాట్లాడి, తనను తాను నీతిమంతుడని నిరూపించుకున్నాడో, నోటితో అదే పనిగా దైవ నామాన్ని ఉచ్చరిస్తూ, దైవానికి అతీతంగా మిథ్యా దైవాల ఆరాధనలో లీనమై ఉన్నాడో అంతా తెలిసిపోతుంది.

దానికి ప్రతిగా, కొంతమంది వాస్తవికత పరలోకంలో ప్రజల ముందు ప్రస్ఫుటమవుతుంది. అక్కడ వారు ఏ వ్యక్తినయితే, అతని సాధారణ స్వరూపం కారణంగా అతన్ని అప్రధానంగా భావించారో అతను తనలో ప్రాధాన్యపు పర్వతాన్ని కలిగి ఉన్నాడనే విషయాన్ని చూస్తారు. ఏ వ్యక్తికైతే ప్రాపంచిక సమావేశాలలో ఎక్కడా గౌరవాదరణ లభించలేదో, అతను దైవదూతల అత్యంత గౌరవప్రదమైన సమావేశాలలో తన రేయింబవళ్లు గడుపుతున్నట్లు చూస్తారు. ఏ వ్యక్తి అయితే తమ కాలపు పెద్దల దృష్టిలో విస్మరించబడ్డాడో అతనికి దైవం తరపు నుండి ఆమోదయోగ్యపు సర్టిఫికేటు లభిస్తుంది. ఏ వ్యక్తికైతే ప్రపంచంలో ప్రజలు మార్గభ్రష్టుడని ప్రకటించి, ధిక్కార పెట్టెలో పడవేశారో భగవంతుని భక్తుల

జాబితాలో అతని పేరు అగ్రస్థానంలో రాయబడి ఉండడాన్ని చూస్తారు.

# 14. అతి పెద్ద నయ వంచన

ఓ యువకుడు సి. ఏ కోర్సు చేశాడు. ఆ తరువాత అతను యూ.ఎస్.ఏ నుండి ఎం.బీ.ఏ పట్టా పొందాడు. రెండు పరీక్షల్లో మొదటి స్థానంలో నిలిచాడు. ఆ తరువాత అతని కొరకు అభివృద్ధి బాటలు తెరుచుకున్నాయి. అతను యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వెళ్లాడు. అక్కడ నెలకు 5వేల దిర్హములు పొందే ఉద్యోగం వచ్చింది. అతి త్వరలోనే అతన్ని ఓ సౌదీ గ్రూపు ఇంటర్వ్యూ కోసం పిలిచింది. ఇంటర్వ్యూ విజయవంతం అయ్యింది. తక్షణమే సౌదీ అరేబియాలో నెలకు 15 వేల రియాళ్ళ ఉద్యోగం లభించింది. ఆ విధంగా అభివృద్ధి చెందుతూ, చివరికి అతని జీతం భారతదేశ కరెన్సీలో నెలకు లక్ష రూపాయలకు చేరుకుంది.

ప్రస్తుత కాలంలో తెరుచుకున్న ఈ అభివృద్ధి అవకాశాలు ఈ కాలపు గొప్ప ప్రలోభాలంటే అతిశయోక్తి కాదేమో. దీని ఫలితంగా మనిషి తనను తాను "ఫస్ట్ క్లాస్" లో ఉన్నాడనే భ్రమలో ఉంటాడు. వాస్తవానికి అతను "థర్డ్ క్లాస్" లో ఉన్నాడు. అతను విజయ గమ్యానికి చాలా దూరంలో ఉన్నప్పటికీ తప్పుడు ఆధారాల ప్రాతిపదికన విజయం సాధించాడని అనుకుంటాడు.

ప్రస్తుత కాలపు ఈ అవకాశాలు ఎంతోమందికి తాము నివసించేందుకు ఆడంబరమైన గృహాలను సమకూర్చుకునే టటువంటి వాతావరణాన్ని కల్పించాయి. ప్రయాణం కోసం గొప్ప గొప్ప వాహనాలు, బ్యాంకు బ్యాలెన్సులు జేబుల్లో క్రెడిట్ కార్డులు అన్నీ అంది వచ్చాయి.

తద్వారా ప్రపంచంలో ఎక్కడికైనా వెళ్లొచ్చు, ఎంతైనా డబ్బులు సంపాదించవచ్చు.

ఈ విషయాలన్నీ ఆధునిక మనిషికి గొప్ప టెంప్టేషన్గా మారాయి. ప్రతి మనిషి తనను తాను భౌతిక వాదపు తాత్కాలిక మార్కెట్లో అమ్మకానికి పెడుతున్నాడు. ప్రతి మనిషి విజయం సాధించాడని తప్పుడు అపోహకు గురై ఉన్నాడు. ప్రతివ్యక్తి తన చుట్టూ తన స్వీయ సృష్టిత ఊహలలో బతుకుతున్నాడు.

అమెరికా లాయల్టీ మెడల్ కు రష్యాలో విలువ లేనట్లు, వాస్తవానికి అలాంటి విషయాలకు ఏ మాత్రం విలువ లేదు. ప్రస్తుత ప్రపంచపు నైపుణ్యాలు పరలోకంలో పూర్తిగా విలువ లేనివిగా ప్రకటింపబడతాయి. అయ్యో! మనిషి ఎంత అబద్ధపు ఊహల్లో బతుకుతున్నాడు. అయినప్పటికీ అతను నిజమైన కొండపై తన సురక్షితమైన కోటను నిర్మించుకున్నాడనే సంబరపడుతున్నాడు.

## 15. మరణానంతర జీవితం లేకుండా

ఎర్నెస్ట్ హెమింగ్ వే (Ernest Hemingway) ఒక అమెరికన్ సైనికుడు. అతను 1961 లో చనిపోయాడు 1918లో ఇటలీలో జరిగిన యుద్ధంలో పాల్గొన్నాడు. తన సైనిక జీవితం మధ్య అతను రాసిన ఉత్తరాలు పుస్తక రూపంలో ప్రచురించబడ్డాయి...

అతను ఇటలీలో యుద్ధంలో గాయపడినప్పుడు ఆసుపత్రి నుండి తన కుటుంబానికి కొన్ని లేఖలు రాశాడు. ఆ లేఖల్లోని ఒక లేఖలో ఈ క్రింది పదాలు ఉటంకించబడి ఉన్నాయి:

There are no heroes in this war. all the heroes are dead and the real heroes are the parents they suffer a thousand times more .and how much better to die in all the happy period of undisillusioned youth, to go out in a blaze of light, than to have your body worn out and illusions shattered.

ఈ యుద్ధంలో హీరోలు లేరు. అందరూ చనిపోయారు. నిజమైన హీరోలు వారి తల్లిదండ్రులే వారు వెయ్యిరెట్లు ఎక్కువ బాధపడతారు. ఒక వ్యక్తి ఇంత యుక్త వయస్సులో చనిపోవడం ఎంత మంచిది. మీ శరీరం వృద్ధాప్యానికి గురై, అన్ని భ్రమలు తొలగిపోయే కంటే ప్రకాశమానమైన మంటలో ప్రవేశించడం మంచిది. (లైఫ్ జూన్ 1981)

ఈ మాటల వెనుక జీవితం యొక్క ఎంతటి నైరాశ్యపు భావన దాగి ఉంది. ఈ ప్రపంచంలో పుట్టిన వ్యక్తి అంతిమ పర్యవసానం ఏమిటంటే, వందేళ్లు లేక అంతకన్నా తక్కువ వయసులో అతను వృద్ధాప్యానికి గురై అస్వస్థతతో చనిపోతాడు. జీవితం అంటే ఇదేనైతే, ఎన్నో ఆశలు ఆశయాలతో ఉవ్విళ్లూరే యవ్వన దశ లోనే మనిషి వీరోచిత కార్యాలు చేసి కడకు అంతమైతే గొప్పదని భావిస్తాడు.

జీవితాన్ని పరలోకంతో కలిపి చూస్తే వృద్ధాప్యానికి గురై మరణించడం కూడా అర్థవంతంగా మారుతుంది. యవ్వనంలో ప్రవేశించి కూడా అర్ధవంతమే అవుతుంది. ఏ వ్యక్తి అయితే జీవితాన్ని పరలోకం నుండి వేరు చేసి చూస్తాడో, అతనికి నలువైపులా నిరాశ తప్ప మరేమీ కనిపించదు.

వాస్తవం ఏమంటే పరలోక భావనను మనిషి జీవితంలో చేర్చుకోకపోతే ప్రస్తుత జీవితం దాని పరమార్థాన్ని కోల్పోతుంది. ఆ తర్వాత

అది ఎంత అర్ధరహితంగా మారిపోతుందంటే, ఈ ప్రపంచంలో జీవించడం కూడా మనిషికి నిరర్థకమైనదిగా కనబడుతుంది.

# 16. వృద్ధాప్యం ఓ వ్యధాభరిత జీవితం

ప్రొఫెసర్ ముజీబ్ (1902-1985) భారతదేశంలోని అగ్రశ్రేణి మేధావులలో ఒకరు. ఆయన విద్యాభ్యాసం అంతా పాశ్చాత్త తరహా సంస్థలలోనే జరిగింది. అయనకు షేక్స్పియర్ డ్రామాలలోని చాలా భాగాలు గుర్తుండి పోయాయి. భారతదేశంలో విద్యాభ్యాసం పూర్తి చేసిన తర్వాత ఆయన ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్ళారు. అతను ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండే వ్యక్తి. తన సహచరుల్లో ఎవరైనా బాధపడడం చూస్తే, సోదరా కొంచెం నవ్వుతూ, దూరంగా చూడు అనేవారు. ఆయనకు ఉర్దూ ,ఇంగ్లీషు, ఫ్రెంచ్ , జర్మన్, రష్యన్ భాషలన్నీ సమంగా తెలుసు.

డిసెంబర్ 1972లో ప్రొఫెసర్ ముజీబ్ అనారోగ్యం పాలయ్యారు. వైద్యుల నిర్ధారణ ప్రకారం, అతని మెదడుకు ఆపరేషన్ చేశారు. ఆపరేషన్ విజయవంతం అయ్యింది. కానీ ఆ తర్వాత ఆయన జ్ఞాపకశక్తి తగ్గిపోయింది. ప్రొఫెసర్ ముజీబ్ కు ఐదు భాషల్లో ప్రావీణ్యం ఉంది కానీ ఆపరేషన్ తర్వాత ఆయన ఉర్దూతో సహా అన్ని భాషల అక్షరాలను కూడా గుర్తుపట్టనంతగా మరిచిపోయారు. (జామియా డిసెంబర్ 1984)

పదేళ్లకు పైగా ఆయన ఓఖ్లా లోని తన ఇంట్లో అదే స్థితిలో పడి ఉన్నారు. చివరికి జనవరి 20 1984న 82 ఏళ్ల వయసులో మరణించారు. ఆయన 1948 నుండి 1973 వరకు జామియా మిల్లీయా వైస్ ఛాన్సలర్గా కొనసాగారు.

దివ్యఖురాన్ లో మనిషిని ఉద్దేశించి ఈ విధంగా చెప్పడం జరిగింది. **"దేవుడు మిమ్మల్ని పుట్టించాడు, ఆయన మీకు మృత్యువును కలుగజేస్తాడు. మీలో ఒకడు అతి నికృష్టమైన వయసుకు చేర్చబడతాడు. అంతా తెలిసిన తర్వాత కూడా ఏమీ తెలియని వాడుగా అయ్యేందుకు, సత్యం ఏమిటంటే దేవుడు మాత్రమే జ్ఞానంలో కూడా పరిపూర్ణుడు శక్తిలో కూడా."**

**(16:70)**

యవ్వనం తర్వాత వృద్ధాప్యం రావడం మనిషికి ఓ గుణపాఠం వంటిది. అలా ఎందుకు జరుగుతుందంటే, మనిషి తన అసలు వాస్తవాన్ని గ్రహించాలనీ తనకు వొసగబడిన ఆ జ్ఞానం అతని సొంతం కాదనీ, ఇతరుల ప్రసాదితమనీ, దాన్ని అతను కోరుకున్నప్పుడు ఇస్తాడు. మళ్ళీ అతను కోరుకున్నప్పుడు తీసేసుకుంటాడనే విషయాన్ని గ్రహించాలనీ... మనిషి శక్తి యుక్తులు అతని సొంతమైతే, వాటిని అతని నుండి ఎవ్వరూ తీసుకోకూడదు. మనిషికి శక్తి యుక్తులు లభించడం మళ్ళీ వాటిని అతను కోల్పోవడం జరుగుతుంది. అంటే మనిషి అది ఇతరుల ద్వారా పొందుతున్నాడన్న దానికి సంకేతం. తనంతట తానుగా దాన్ని అతను పొందలేడు.

ఇలాంటి సంఘటనలు ప్రతి రోజు జరుగుతూనే ఉంటాయి. అయితే ఈ పరిస్థితిని చవిచూసే ఆ "వృద్ధులు" దీని ద్వారా గుణపాఠాన్ని గ్రహించరు. అలాగే తమ ముందు జరిగే వాటిని చూసి ఆ యుక్త వయస్కులు గుణపాఠాన్ని గ్రహించరు.

# 17. అజమాయిషీ శాసనం

ఒక వ్యక్తి నిజంగా విశ్వాసినా? కాదా? అనే విషయం అతని పరీక్ష ద్వారా నిర్ణీతమవుతుంది. అందరి హృదయాల స్థితిగతులు దేవుడికి తెలిసినప్పటికీ, దేవుడు ఆజమాయిషీల పరిస్థితులను నెలకొల్పి, ప్రతి వ్యక్తి ఆంతర్యాన్ని బయటికి తీయాలని అభిలషిస్తాడు. తద్వారా పరలోకంలో అతని గురించి ఏ నిర్ణయం జరిగినా దాన్ని తిరస్కరించే ఆస్కారం ఉండకూడదు....

ఆజమాయిషి అంటే, మనిషి ముందు సదాచరణకు సంబంధించిన ఒక్క దేవుని మార్గం తప్ప అదనపు మార్గాలన్నీ మూసి వేయబడే పరిస్థితులను సృష్టించడం... అందుకనే సాధారణ పరిస్థితిలో లేదా దైనందిన జీవితపు కార్యాల్లో మనిషి ఆజమాయిషి జరగదు. ఆజ్మాయిషి కోసం అసాధారణమైన పరిస్థితులను నెలకొల్పాల్సిన అవసరం ఉంటుంది.

మీరు మంచివారో కాదో తెలుసుకోవాలంటే, ఎవరైతే మీ పట్ల విధేయతా భావంతో ఉంటారో, అలాంటి వ్యక్తి ద్వారా పరీక్షించడం జరగదు. ఎందుకంటే విధేయతా భావాన్ని ప్రదర్శించే వ్యక్తి పట్ల ప్రతి మనిషి సత్ప్రవర్తననే కలిగి ఉంటాడు, అలాగే ఓ బలవంతుడైన వ్యక్తి ద్వారా కూడా పరీక్షించడం జరగదు. ఎందుకంటే బలవంతుడైన వ్యక్తి ముందు ప్రతి వ్యక్తి సత్ప్రవర్తననే కలిగి ఉంటాడు. ఎవరి మంచితనాన్ని అయినా పరీక్షించాలంటే అతన్ని ఓ సాధారణమైన బలహీనమైన వ్యక్తి ద్వారా పరీక్షించాల్సి ఉంటుంది. ఆ వ్యక్తి అతనితో అసహనం కలిగించే విధంగా మాట్లాడినప్పుడు అతని అసలు స్వరూపం బయటపడుతుంది.

అదే విధంగా ఒక గొప్ప సమావేశాన్ని నిర్వహించి, ఆపై అలంకరించబడిన ఆ వేదికపై నిలబడి మీరు మానవతా వాదం పై ప్రసంగం చేయమని కోరడం ద్వారా అతని మానవతావాదాన్ని పసిగట్టలేరు. ఒక దైన్య స్థితిలో ఉన్న వ్యక్తి అతని ఇంటి వద్దకు వచ్చి నేను ఫలానా ఆపదలో ఉన్నాను, మీరు నాకు మానవతా దృక్పథంతో సహాయం చేయండి అని చెప్పినప్పుడు, అతని అసలు మానవతా స్వరూపం బయటపడుతుంది. ఒక గొప్ప జాతీయ అంశం ముందుకు వచ్చినప్పుడు, అందులో అడపాదడపా డబ్బును ఇచ్చి, కీర్తి ప్రతిష్టలను కూడగట్టుకుంటుంటే, దాని ద్వారా ఎవరు దాతృత్వం గలవాడనే విషయాన్ని అంచనా వేయలేము. వార్తాపత్రికలలో పేరు ప్రతిష్టలకు ఆస్కారం లేని విధంగా, ఏ నిశ్శబ్ద మార్గంలోనో డబ్బులివ్వాల్సి వచ్చినప్పుడు మనిషి యొక్క దాతృత్వ గుణం తెలిసి వస్తుంది. సంబంధిత వ్యక్తితో మంచి సంబంధాలు కలిగి ఉన్నప్పుడు ఒక వ్యక్తి యొక్క న్యాయ స్వభావాన్ని తెలుసుకోలేము. రెండు వర్గాల మధ్య విద్వేషం తలెత్తినప్పుడు, న్యాయం తన ప్రత్యర్థికి ప్రయోజనకరంగా మారినప్పుడు, మనిషి న్యాయ అన్యాయాల అసలు నైజం బయటపడుతుంది. ఒక వ్యక్తి దేవుడికి భయపడుతున్నాడా లేదా అనేది అతను మనుషులకు దూరంగా ఉండి చేసే ఆరాధనల ద్వారా వ్యక్త మవ్వదు. మనిషి మరో మానవుడితో తలపడినప్పుడు, అతనిలో దైవ భీతి ఏ మేరకు ఉందనే విషయాన్ని గ్రహించవచ్చు. తాను సాటి వ్యక్తి వ్యవహారంలో దైవానికి ఎంతగా భయపడేవాడై ఉండాలంటే తన అహాన్ని అణచివేసి, తన ప్రయోజనాలను ఫణంగా పెట్టేందుకు సిద్ధపడాలి. మనిషి సాధారణ పరిస్థితుల్లో భక్తి పరాయణతా ఆచరణలు చేస్తాడు. దైవం అసాధారణమైన

పరిస్థితులను నెలకొల్పి అతని దైవభక్తిని పరీక్షించాలనుకున్నప్పుడు, తన భక్తి భావాన్ని చాటుకోవడంలో పూర్తిగా విఫలమవుతాడు.

# 18. మృత్యువు ఆవరిస్తే

జే. ఏ. దేవ్ 1923లో షిమ్లాలో జన్మించాడు. ఆయన ఎంతో కష్టపడి చదువుకున్నాడు. చివరికి ఐ.ఏ.ఎస్ పరీక్ష లో ఉత్తీర్ణత సాధించాడు. ఉన్నత విద్య కోసం యూ.కె వెళ్లాడు, ఆ తర్వాత అతనికి మంచి ప్రభుత్వ ఉద్యోగం లభించింది. ఆయన జులై 1979లో డిఫెన్స్ సెక్రటరీగా పదోన్నతి పొందినప్పుడు, అభివృద్ధిలో అత్యున్నత స్థాయికి చేరుకున్నాడు. కానీ ఈ పరిణామానికి ఏడాది కూడా పూర్తి కాకుండానే ఏప్రిల్1 1980న 57 ఏళ్ల వయసులో ఆయన కన్నుమూశాడు. ఏప్రిల్ 11న మిస్టర్ దేవ్ మృతదేహాన్ని నిగంబోధ్ ఘాట్లో దహనం చేశారు. భారత సైన్యానికి చెందిన ముగ్గురు చీఫ్లు నివాళులర్పించేందుకు ఘాట్ వద్ద ఉన్నారు. ఆర్మీ, నావికా, వైమానికా దళాల అత్యున్నతమైన అధికారులు, 60 కోట్ల మానవులు ఉండే దేశ సార్వభౌమాధికారాన్ని రక్షించేందుకు పూర్తి శక్తి యుక్తులు గల సైన్యం తన ఉన్నతాధికారిని మృత్యు దాడి నుండి కాపాడలేక పోయారు.

1980లో కేంద్ర పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికల్లో ఇందిరా గాంధీ ఆమె కుమారుడు సంజయ్ గాంధీకి అపూర్వమైన విజయం వరించింది. ఆ తర్వాత సాధారణంగా సంజయ్ గాంధీ భారత ప్రధాని అవుతారని అందరూ భావించడం జరిగింది. కానీ ప్రధానమంత్రి పదవికి చేరుకోగానే 33 ఏళ్ల వయసులోనే ఆయన హఠాన్మరణం చెందారు. జూన్ 23 1980 ఉదయం ,సంజయ్ గాంధీ ఓ కొత్త అమెరికన్ విమానంలో

వినోద విహారానికై (joy Ride) బయలుదేరారు. ఆయన రెండు సీట్ల విమానం సఫ్దర్ జంగ్ విమానాశ్రయం నుండి పైకి ఎగిరి వాతావరణం లో ప్రవేశించక ముందే, అకస్మాత్తుగా దాని ఇంజన్ పనిచేయడం ఆగిపోయి అతిపెద్ద శబ్దంతో నేలపై కూలి పోయింది. శిథిలాల నుండి ప్రయాణికులిద్దరి (సంజయ్ గాంధీ, కెప్టెన్ సక్సేన) మృతదేహాలు ఛిద్రమైన స్థితిలో వెలువడ్డాయి. సంజయ్ గాంధీ ఎంత ఆత్మవిశ్వాసంతో ఉన్నారంటే, ప్రమాదానికి ఓ రోజు ముందు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ మిస్టర్ జగన్మోహన్ తో కలిసి కారులో ప్రయాణిస్తున్నప్పుడు ఆయన ఇలా అన్నారు: ఆందోళన పడాల్సిన అవసరం ఏమీ లేదు. కార్ అయినా విమానమైన, నేను దేనిపై నున్నా నాకేమీ జరగదు. రాబోయే మరుసటి ఉదయం తన ఈ ఆత్మవిశ్వాసాన్ని శాశ్వతంగా అణచివేసేందుకే రాబోతుందని అతనికి బహుశా తెలియదు.

టైమ్స్ ఆఫ్ ఇండియా (జూన్ 24 1980) సంజయ్ గాంధీ ఏ అత్యద్భుతమైన అవకాశాల అంచునకు చేరుకున్నారో వాటిని ప్రస్తావిస్తూ, ఇలా రాసింది.

What an irony that he should die so soon afterwards.

సరిగ్గా మనిషి తన అభివృద్ధిలో పరాకాష్టకు చేరుకున్నప్పుడు, అతను ఏ విజయాల వైపైతే పరుగెడుతున్నాడో, వాటిని నిరాకరించే విధంగా మరణం అతనికి అతను సాధించిన విజయాలకు మధ్యన అవరోధంగా మారుతుంది ...

# 19. విలువ లేని జీవి

మనిషి జీవితాన్ని కోరుకుంటాడు. కాని అతనికి స్వాగతం పలికేందుకు ఈ ప్రపంచంలో మరణం మాత్రమే ఉందనే విషయాన్ని అతి త్వరలోనే తెలుసుకుంటాడు. జూన్24 సాయంత్రం సంజయ్ గాంధీ మృతదేహాన్ని శాంతి వనంలో చితి పై పేర్చి నిప్పంటిస్తుంటే, మరోవైపు అక్కడ నిలబడి ఉన్న వేలాది మంది అతని అభిమానులు ఈ విధమైన నినాదాలు చేస్తున్నారు:

మండుతున్న సూర్యుడు ఉన్నంతకాలం నీ పేరు సంజయ్నే...

మనిషి సూర్యచంద్రులు ఉన్నంతకాలం జీవించాలని కోరుకుంటాడు. కానీ మరణం అతన్ని అత్యంత కర్కశంగా, దాని దృష్టిలో అతని కోరికలకు ఎలాంటి ప్రాధాన్యం లేదన్న విధంగా ఈ ప్రపంచం నుండి తీసుకు వెళుతుంది.

మనిషి తన గొప్పతనపు కోటను నిర్మిస్తాడు కానీ మృత్యువు అతన్ని గడ్డి పరకల మాదిరిగా ఎగరేసుకుంటూ వెళ్లి ఈ ప్రపంచంలో మనిషికి ఎంత నిస్సహాయుడో చాటి చెబుతుంది. విధిరాత అతని యజమాని మరొకడనీ, అతన్ని అణచివేసి మరీ చెబుతుంది. మనిషి ప్రస్తుత ప్రపంచంలో తన ఆశలు ఆకాంక్షల ఓ ఉద్యానవనాన్ని పెంచాలని కోరుకుంటాడు. కానీ మృత్యువు అతని ప్రణాళికలను తుడిచివేసి, తనకోసం మరొక ప్రపంచాన్ని అన్వేషించమనే పాఠాన్ని నేర్పుతుంది. ఎందుకంటే ప్రస్తుత ప్రపంచంలో మీ కోరికలు నెరవేరవు కాబట్టి.

జీవితంలో గొప్ప పాఠం మరణం ద్వారానే లభిస్తుంది. మృత్యువు మన జీవితానికి గొప్ప గురువు లాంటిది. మృత్యువు ప్రతి మనిషికి ఓ ప్రశ్న గురించి ఆలోచించేలా చేస్తుంది. దానికి సమాధానం జీవిత రహస్యం

లో దాగి ఉంది. మనకు మనం సొంత యజమానులం కాదనీ, ప్రస్తుత ప్రపంచంలో మన జీవితం తాత్కాలికమైన జీవితమనీ, మన కోరికలను సాధించాలని ఆశించే ప్రదేశం ఈ ప్రస్తుత ప్రపంచం కాదని మృత్యువు చాటి చెబుతుంది. మరణం నిజానికి జీవిత సందేశం. మరణం మనకు బతకడం నేర్పుతుంది. మన వాస్తవ జీవితాన్ని నిర్మించుకోవడానికి మనం చేయాల్సిందేమిటో తెలుపుతుంది.

మరణం మానవ జీవితంలో అత్యంత బాధాకరమైన సన్నివేశం, గుణపాఠం గ్రహించే ఘటన. అది మనిషిని ఆకాశం నుండి భూమి పైకి పడ వేస్తుంది. అది మనిషిని ఈ భూమిపై అంతం చేసేసి అతని బూడిదను గాలిలో ఎగరేస్తుంది. మృత్యువు ముందు ప్రతి మనిషి నిస్సహాయుడే.. మృత్యువు ముందు ఏ మనిషికీ ఎలాంటి విలువ లేదు. ఇలాంటి ఘటనలు మన భూమిపై రోజు లక్షల సంఖ్యలో జరుగుతాయి. అయితే మనిషి ఎంత నిర్లక్ష్యపు మత్తులో జోగుతున్నాడంటే ఇటువంటి ఘటనలను చూసయినా అతని నిదుర మత్తు వీడదు. మనిషి సాటి మనిషిని తుడిచి పెట్టేందుకు ప్రణాళికలు రచిస్తాడు. కానీ మృత్యువు అతన్ని తుడిచి పెట్టేందుకు అతని వెనుకే నిలబడి ఉంటుంది. మనిషి సాటి మనిషిని నాశనం చేసేందుకు సన్నాహాలు చేస్తాడు. కానీ తన ఈ ప్రణాళికలు పరిపూర్తి కాకముందే అతను స్వయంగా మరణానికి బలి అవుతాడు. మనిషి ఇతరులను గుర్తించడు. అతను ఈ విధంగా తన ఔన్నత్యాన్ని కాపాడుకుంటున్నాడని భావిస్తాడు. కానీ తదుపరి క్షణంలోనే మృత్యువు ఆపద అతనిపై వచ్చిపడి అతని ఔన్నత్యాన్ని మట్టిలో కలిపేస్తుంది. మనిషి "దేవుడు" గా మారాలని కోరుకుంటాడు. కానీ మృత్యువు అతను ఏ మాత్రం విలువ లేని అస్థిత్వం తప్ప మరేమీ కాదని చాటి చెబుతుంది.

# 13వ భాగం

# దైవ ప్రణాళిక

# 1. దైవ ప్రణాళిక

దేవుడు తనకు నచ్చిన ప్రపంచాన్ని సృష్టించాడు. దానికి స్వర్గం అనే సుందరమైన పేరును పెట్టాడు. స్వర్గం శాశ్వతమైన సుఖ సౌఖ్యాల జగత్తు. అక్కడ ఎలాంటి దుఃఖం కానీ, గందరగోళం కానీ ఎలాంటి ప్రమాదం కాని ఉండదు. అన్ని రకాల ఆపదల నుండి దూరంగా ఉండే ప్రపంచమది. అన్ని విధాల అనుగ్రహాలు అక్కడ అసంఖ్యాకమైన పరిమాణంలో సమీకరించబడి ఉన్నాయి. అక్కడ మనిషికి చావు లేదు. అలసట ఉండదు. ఎలాంటి దుఃఖంతో బాధపడే ఆస్కారమే ఉండదు.

ప్రతి వ్యక్తి సహజంగా ఇలాంటి ప్రపంచాన్నే కోరుకుంటాడు. ప్రతి వ్యక్తి ఓ కనిపించని స్వర్గానికై అన్వేషణలో ఉన్నాడు అయితే ఆ శాశ్వతమైన స్వర్గాన్ని ఏ వ్యక్తి ఈ పరిమిత ప్రపంచంలో పొందలేడు. దైవం ఈ స్వర్గాన్ని మృత్యువు తరువాత వచ్చే ప్రపంచంలో ఉంచాడు.

అయితే ఈ స్వర్గం ఎవరికీ స్వతహాగా లభించేది కాదు. ప్రస్తుత జీవితంలో స్వర్గపు ఆచరణలు చేసే అదృష్టవంతులకే అది సొంతమవుతుంది. దేవుడు మన జీవితాన్ని రెండు భాగాలుగా విభజించాడు. మన జీవితంలో ముక్తసరి భాగం ప్రస్తుత ప్రపంచంలో ఉంటే, మిగిలిన భాగమంతా మృత్యు తరువాత వచ్చే ప్రపంచంలో ఉంది. ప్రస్తుత ప్రపంచాన్ని దైవం క్రియాత్మక ప్రదేశంగా, ఆ తర్వాత ప్రపంచాన్ని చేసిన కర్మలకు ప్రతిఫలాన్ని పొందే ప్రపంచంగా సృష్టించాడు.

ప్రస్తుత ప్రపంచంలో మనిషిని పరీక్షించే ఉద్దేశంతో ఇక్కడ అతనికి అధికారం ఇవ్వబడింది. తనకు ఏది కావాలంటే అది చేయడానికి అతనికి స్వేచ్ఛ ఉంది ఇక్కడ. కానీ ఈ స్వేచ్ఛ పరీక్షా పూర్వకంగానే

తప్ప బహుమతిగా ఇవ్వబడలేదు. ఏ వ్యక్తి అయితే ఈ తాత్కాలిక స్వేచ్ఛను చూసుకొని అపార్థానికి లోను కాకుండా తనను తాను వాస్తవికతకు అనుగుణంగా మలచుకుంటాడో అతను స్వర్గంలో స్థిరపడతాడు. ఎవరైతే ఈ స్వేచ్ఛను పొంది అవిధేయతకు పాల్పడతాడో అతని నివాసం నరకం అవుతుంది.

ఈ విశ్వంలోని అధికారమంతా కేవలం దైవానికే చెందుతుంది. ప్రతి దానికి ప్రభువు ఆయనే. ప్రతి మనిషి అనుక్షణం అతని అధీనంలోనే ఉన్నాడు. ఏ వ్యక్తి అయితే ఈ వాస్తవాన్ని అంగీకరిస్తూ తనను తాను దైవానికి అంకితం చేస్తాడో అతను స్వర్గానికి అర్హుడవుతాడు. ఎవరైతే ఈ వాస్తవికత నుండి వైదొలగి, తన స్వీయ నిర్మిత పద్ధతులను అనుసరిస్తాడో అతను దేవుని దృష్టిలో దోషిగా నిలబడతాడు. పరలోకపు అనుగ్రహాలలో అతనికి ఎలాంటి భాగం ఉండదు.

## 2. భవిష్యత్తుపై నమ్మకం

డార్లింగ్ హాల్ (Darling Hall) ఇంగ్లాండులోని ఒక ప్రత్యేక పాఠశాల. అక్కడ ఒక విద్యార్థి సంవత్సరానికి 5 వేల పౌండ్లు విద్యా రుసుమును చెల్లించాల్సి ఉంటుంది. దాని ప్రిన్సిపల్ బ్లాక్ షా (Dr.Lyn Blackshaw) 11 జులై 1983లో స్కూలు స్టాఫ్ ముందు మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులకు వారి డిగ్రీ పనికిమాలినదిగా కనిపిస్తుందనీ, చదువుకున్న తర్వాత వారు తమ ఇష్టపూర్వకమైన ఉద్యోగాన్ని సాధిస్తారనే నమ్మకం వారికి లేదనీ, ఈ అనిశ్చితి ఫలితంగానే వారిలో ఓ విధమైన మానసికమైన చిరాకు తలెత్తిందనీ, తరచూ వారు నేరాలకు పాల్పడుతున్నారని చెప్పుకొచ్చారు:

The worst thing we can do for our children is to destroy their faith in the future.

మనం మన పిల్లల కోసం చేయగలిగే అన్నిటికన్నా అత్యంత చెడు విషయం ఏమిటంటే, వారి భవిష్యత్తుపై వారి నమ్మకాన్ని వమ్ము చేయడమే... (సండే టైమ్స్, లండన్ సెప్టెంబర్ 4 1983)

ప్రిన్సిపల్ ఉటంకించిన ఈ వాక్యానికి అదనంగా మేము మరో విషయాన్ని జోడించాలనుకుంటున్నాము. విద్యాభ్యాసాల తర్వాత ఉద్యోగం పొందడం అనే సమస్య మనిషి భవిష్యత్తులో కేవలం ఓ చిన్న భాగమే. భవిష్యత్తు సమస్య అక్కడి నుండి పరిపూర్తవదు. అది ప్రస్తుత జీవిత దశ నుండి మృత్యువు తరువాత ఉండే శాశ్వతమైన జీవితం వరకు కొనసాగుతుంది.

ఒక వ్యక్తి తన మొత్తం భవిష్యత్తు పట్ల ఆశావాద దృక్పథాన్ని కలిగి ఉన్నప్పుడే పూర్తి సంతృప్తిని పొందగలడు. ఆధునిక మనిషి యొక్క అతి పెద్ద సమస్య ఏమిటంటే, ప్రస్తుత యుగంలో ఉన్న ఆధిపత్యపు భావజాలాలన్నీ మృత్యువు తరువాత వచ్చే శాశ్వతమైన భవిష్యత్తు గురించి మనిషి నమ్మకాన్ని నాశనం చేశాయి. ఇదే ఆధునిక మానవుని అసంతృప్తికి ప్రధానమైన మానసిక కారణం.

మనిషికి తన వర్తమానాన్ని, భవిష్యత్తను శాశ్వతంగా ఆశాజనకంగా మార్చే పరిపూర్ణ దృక్పథాన్ని అందించనంత వరకు నిజంగా అతను సంతృప్తి చెందలేడు. ఒక యువకుడు తన ప్రాపంచిక భవిష్యత్తు విషయమై కలవరపడతాడు కానీ అతను తన ప్రాపంచిక భవిష్యత్తును నిర్మించుకున్నప్పుడు ఆ సమస్య అంతటితో ముగియదు. ఇప్పుడు

వేరొక విధమైన ఇతరత్రా సమస్యలు అతన్ని వేధించడం ప్రారంభిస్తాయి. వాస్తవమేమంటే ఒక వ్యక్తి తాత్కాలిక జీవితానికి మాత్రమే కాకుండా శాశ్వత జీవితానికి సంబంధించిన తన ప్రశ్నలకు సమాధానాలు కనుగొన్నప్పుడే అతను కష్టాల నుండి విముక్తి పొందగలడు.

## 3. మానవ వాస్తవికత

వాస్తవాన్ని అంగీకరించడమే అతి గొప్ప ధర్మం. ఈ ప్రపంచంలో అధికారం అంతా భగవంతునికే చెందుతుంది. దైవంతో పోలిస్తే మనిషి పూర్తిగా అశక్తుడు అసహాయుడు. కానీ ఈ ప్రపంచంలో మనిషి పూర్తిగా స్వేచ్ఛగా స్వతంత్రంగా భావించే పరిస్థితిలో ఉంచబడ్డాడు. ఇదే అతని నిజమైన పరీక్ష. ఎవరైతే ఈ వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకొని, దాన్ని అంగీకరించి, దైవం ముందు మోకరిల్లుతాడో అతనే ప్రతిఫలానికి అర్హుడవుతాడు. దానికి విరుద్ధంగా ఎవరైతే ఈ పరీక్షా పేపరుని చింపివేసి, విజయం సాధించకుండా దేవుని ఔన్నత్యం ముందు తనను తాను అంకితం చేసుకోడో, అతను దోషిగా నిర్ధారితమవుతాడు. అలాంటి వ్యక్తి అతి త్వరలోనే కఠినమైన శిక్షకు గురవుతాడు.

ప్రపంచంలో చెడు అనే రుగ్మత (problem of evil) ఎల్లప్పుడూ పెద్ద పరిమాణంలో చోటు చేసుకుని ఉంది. మనిషితో పాటు ఈ ప్రపంచంలో లెక్కలేనన్ని దుఃఖాలు కూడా ఉన్నాయి. ఒక వ్యక్తి ఆరోగ్యంగా దృఢంగా ఉంటాడు కానీ అకస్మాత్తుగా మృత్యువు అతన్ని కబళిస్తుంది. ఒక వ్యక్తి ప్రమాదానికి గురై అతని అద్భుతమైన శరీరం అధోగతి పాలవుతుంది. అలాగే వ్యాధులు, కరువు కాటకాలు, భూకంపాలు రకరకాల విపత్తులు వచ్చి మనిషి ప్రణాళికలను ఊహించని రీతిలో చిన్నాభిన్నం చేసేస్తాయి.

ఇది చూడడానికి ఎంతో నిర్దాక్షిణ్యమైన విషయంగా గోచరిస్తుంది కానీ అందులో ఓ పెద్ద ఔచిత్యం దాగి ఉంది. ఈ విపరీణామాలన్నీ మనిషి కళ్ళు తెరిచేందుకు, మనిషి స్వతహాగా ఎంత నిస్సహాయుడో, అతను సర్వస్వాన్ని సాధించినప్పటికీ, ఎంత అశక్తుడో తెలిపేందుకు జరుగుతుంటాయి. ఈ వైఫల్యాలన్నీ నిజానికి పెద్ద ప్రళయానికి ముందు చిన్నచిన్న ప్రళయాలు లాంటివి. ఈ విధంగా బాహ్యతెరలను చీల్చివేసి, మనిషికి నిజమైన వాస్తవికతను చూపడం జరుగుతుంది. ప్రళయ దినాన పూర్తిగా తొలగిపోయే తెరను ఇలాంటి విపత్తుల ద్వారా పాక్షికంగా చీల్చి వేయడం జరుగుతుంది.

ప్రాపంచిక కష్టాలు, కడగండ్లు మనిషి నిస్సహాయతను గుర్తుచేస్తాయి. అతను మానసికంగా అసలు వాస్తవికతను గుర్తెరిగి, అంగీకరించి తద్వారా దేవుని బహుమానాలకు అర్హుడయ్యే విధంగా అతన్ని తీర్చిదిద్దుతాయి. రాబోయే శాశ్వతమైన ప్రపంచంలో మనిషి వాస్తవంగా స్వేచ్ఛను అనుభవిస్తూ, స్వతంత్రుడిగా ఉంటాడు. అక్కడ అతను అన్ని రకాల ఆపదలు కష్టాల నుండి పూర్తిగా కాపాడబడతాడు. అయితే ఇవి ఒకరికి బహుమాన పరంగా లభిస్తే మరొకరికి అర్హత పరంగా లభిస్తాయి. ఎవరైతే తన నిస్సహాయతను తెలుసుకుంటాడో, అతనే ముక్తి దాయక వరాన్ని పొందేందుకు అర్హుడవుతాడు. ఎవరైతే తన శక్తి హీనతను అంగీకరిస్తాడో, దైవం ద్వారా అతను ప్రామాణికమైన ప్రపంచంలో అధికారం పొందేందుకు అర్హుడని నిరూపించుకుంటాడు.

# 4. ఈ వైరుధ్యం దేనికి

ఈ ప్రపంచంలో జరిగే వింత విషయమేమిటంటే, ఇక్కడ ప్రజలు ఆధిపత్య సామర్థ్యాలను అధికంగా ఉపయోగించుకుంటారు. సున్నితంగా వ్యవహరించే సామర్థ్యాలను ఎవరూ ఉపయోగించుకోలేరు. అసత్యం అబద్దానికి లభించిన ఆదరణ, నీతి నిజాయితీలకు లేదంటే అతిశయోక్తి కాదు. ముఖ స్తుతి చేస్తూ ప్రశంసల వర్షం కురిపించే వారికి లభించే ఆదరణ చాకచక్యంగా వ్యవహరిస్తూ, నిజానిజాలు మాట్లాడేవారికి లభించదు. సత్యాన్ని సత్యంగా అసత్యాన్ని అసత్యంగా అంగీకరించే వారికి ఎటువంటి ఆదరణా ఉండదు.

ఇదంతా ఒక దోషరహితమైన ప్రపంచంలో జరుగుతుంది. ఇక్కడ అత్యంత అద్భుతమైన దృశ్యాలను తలపించే పచ్చని చెట్లు ప్రశాంతతకు ఆలవాలంగా కనిపిస్తాయి. పక్షులు శాంతి శ్రేయాల శ్రావ్యమైన రాగాలు ఆలపించడం తప్ప మరే విషయాన్ని ఎరుగరు, సూర్య చంద్ర గ్రహాలు అంధకార చీకట్లను తరిమికొడుతూ వెలుతురు కిరణాలను విస్తరింప చేయడం తప్ప మరే విషయం ఎరుగరు, ఏ నక్షత్రము మరొకరి కక్ష్య లోకి తన ఆధిపత్యాన్ని చాటేందుకు ప్రవేశించదు. ప్రతిదీ తమ కక్ష్య లో తిరుగుతుంటుంది.

మనిషికీ విశ్వానికీ మధ్య ఉన్న ఈ వైరుధ్యాన్ని చూసి కొంతమంది ఇక్కడ ఇద్దరు దేవుళ్ళున్నారని, ఒకటి కాంతి దేవుడు మరొకటి చీకటి దేవుడు అని పేర్కొన్నారు. కొందరు అసలు దేవుడే లేడని, నిజంగా దేవుడే గనక ఉంటే ఈ ప్రపంచంలో ఇంత అధర్మం ఎందుకుందని వాదించారు.

కానీ వాస్తవమేమిటంటే, ఈ ప్రపంచం ఒక పరీక్షా నిలయం. మనం నిరంతరం పరీక్షించబడుతూనే ఉన్నాము. ఆదర్శ ప్రపంచం అనేది మరణం తర్వాత ఉంటుంది. మనిషి తప్ప మిగతా సృష్టి అంతా ఈ ఆదర్శ ప్రపంచానికి ఒక ప్రాథమిక అవగాహన మాత్రమే. మనిషి పరీక్షలో నెగ్గాలంటే అతనికి పూర్తి ఆచరణా స్వేచ్ఛ కావాలి. ఆ స్వేచ్ఛా స్వాతంత్రాల ఫలితమే ఒక వ్యక్తి సరళమైన మార్గాన్ని అవలంబిస్తే మరో వ్యక్తి వక్రమార్గాన్ని అవలంబిస్తాడు. కానీ ప్రళయం తరువాత ఆరంభమయ్యే ఆదర్శ ప్రపంచంలో సాఫల్యం పొందేది కేవలం ప్రస్తుత ప్రపంచంలో ఆదర్శవంతమైన రీతిలో ఆలోచించి, ఆదర్శంగా నడుచుకుంటూ జీవనం సాగించే సామర్థ్యమున్న వ్యక్తులే. మిగతావారు వ్యర్థ విసర్జితాలను పారబోసినట్లుగానే సద్వర్తనుల నుండి దూరంగా నరకపు జ్వాలలలో తోసెయ్యబడతారు.

## 5. విశ్వ ప్రణాళికా రచన

ఆధునిక కాలంలో ధ్వని వేగం కంటే వేగంగా ప్రయాణించే విమానాలు తయారు చెయ్యబడ్డాయి. విమానాలు తయారైన తర్వాత వాటిని అమెరికాలో నడిపినప్పుడు, గాలిలో వాయువుల నిష్పత్తిలో మార్పులు సంభవిస్తున్న కారణంగా వాటి ద్వారా మానవ ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందనే విషయాన్ని కనుగొనడం జరిగింది. కనుక అమెరికాలో ఈ విధమైన విమానాలను నడపడాన్ని నిషేధించారు.

మానవ ప్రణాళికల పరిస్థితి కూడా ఇంచుమించు ఇంతే. మనిషి ఓ గృహాన్ని నిర్మిస్తాడు. అతను అందులో నివాసం ఉండడం మొదలెట్టిన తర్వాత అక్కడక్కడా లోటుపాట్లు ఉన్నాయనే విషయం తెలుస్తుంది.

అతను రహదారులు, రైల్వే లైన్లు నిర్మిస్తాడు కానీ కొన్నాళ్ల తర్వాత అవసరానికి అనుగుణంగా అందులో ఫలానా ఫలానా సవరణల అవసరం ఉందని గుర్తిస్తాడు. అదేవిధంగా మానవ నాగరికత లోని ప్రతి రంగంలో మార్పులు సంస్కరణల పని నిరంతరం కొనసాగుతూనే ఉంటుంది.

ఇది మానవ నిర్మాణాల విషయం. కానీ ఈ విశ్వం యొక్క అతి గొప్ప కర్మాగార వ్యవహారం దీనికి పూర్తి భిన్నంగా ఉంది. ఈ విశ్వంలో లెక్కలేనన్ని వస్తువులు ఉన్నాయి. నక్షత్రాలు, భూమి, పర్వతాలు, ఖనిజాలు, ధాతువులు, వాయువులు చెట్లు, జంతువులు, కాంతి వేడి గురుత్వాకర్షణ మానవులు మొదలైనవి... ఈ విషయాలన్నీ విస్తృతమైన ఈ ప్రపంచంలో అసంఖ్యాకమైన రూపాలలో విస్తరించి ఉన్నాయి కానీ అవి మొదటి రోజు నుండి పరిపూర్ణ స్థితిలో ఉన్నాయి. వాటి సృష్టికర్తకు వాటిని సృష్టించిన తర్వాత సవరించాల్సిన అవసరం ఏర్పడలేదు.

భూమి సూర్యుని మధ్య ఉన్న దూరం, ఖనిజాలలో అణువు కూర్పు, చెట్లు మొక్కల పెరుగుదల సూత్రం, మానవ జంతు జాతుల భౌతిక నిర్మాణం, ప్రతిదీ మొదటి రోజు నుండి సంపూర్ణంగా పరిపూర్ణ స్థితిలో ఉంది. దేనినీ ఎక్కడా సవరించాల్సిన అవసరం ఏర్పడలేదు. ప్రతిదీ ఎలా ఉండాలో అలాగే ఉంది.

ఈ విశ్వాన్ని సృష్టించిన వాడు సర్వశక్తివంతుడనీ అంతేకాక అతను అగోచరమైన విషయాలను కనిపెట్టేవాడని ఈ విషయం రుజువు చేస్తుంది. పరిపూర్ణమైన ఆ శక్తి అగోచర విషయాల పట్ల పరిపూర్ణమైన అవగాహన లేకుండానే ఇంతటి ప్రామాణిక మైనటువంటి, ఎప్పుడూ

ఎలాంటి సవరణలకు తావులేని ప్రణాళిక రచించడం ఆషామాషీ విషయం కాదు.

## 6. సృష్టిలోని ఔచిత్యం

1984లో రష్యా సహాయంతో భారత్ తన ఇద్దరు వ్యక్తులను అంతరిక్షంలోకి పంపింది. వారి పేర్లు ఎస్.ఆర్ రవిష్ మల్హోత్రా, రాకేష్ శర్మ. వీరివురు ఏవియేటర్లు1983లో రష్యాలోని స్టార్ సిటీ (Star City) అంతరిక్ష కేంద్రంలో 10 నెలలు గడిపారు. 10 నెలల శిక్షణలో వారికి నేర్పిన అంశాల్లో రష్యన్ భాష కూడా ఒకటి.

(హిందుస్థాన్ టైమ్స్ జూలై 24 1983) ప్రకారం బెంగళూరులో జరిగిన విలేకరుల సమావేశంలో ఈ వ్యోమగాములు అంతరిక్షం గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలు తెలిపారు. అంతరిక్షంలో ప్రయాణించే సమయంలో మనిషి దాదాపు 6 మీటర్ల పొడవు పెరుగుతాడని, కానీ అతను భూమిపైకి తిరిగి చేరుకోగానే తన అసలు ఎత్తుకి చేరుకుంటాడని, మనిషి పొడవులో వచ్చే ఈ వ్యత్యాసం శరీరం పైన వాతావరణ పీడనం వల్ల ఏర్పడుతుందని చెప్పుకొచ్చారు.

> One would gain about 6 CM in height during a space flight but would get back to once normal height soon after returning to earth with the atmospheric pressure acting on the vertebrate.

అంతరిక్షంలో మానవ శరీరం పొడవు పెరగడం బరువుహీనత కారణంగా ఏర్పడుతుంది. బరువు లేదా బరువుహీనత రెండూ గురుత్వాకర్షణ శక్తి వల్ల ఉత్పన్నమవుతాయి. మన భూమి చాలా

ఖచ్చితమైన అంచనా ప్రకారం చేయబడింది. అందుకని ఇక్కడ ప్రతి మనిషి చిన్న, పెద్ద కాకుండా అనుకూలమైన రూపంలోనే ఉంటాడు. భూమి పరిమాణం ప్రస్తుత పరిమాణంలో సగానికి తగ్గితే దాని గురుత్వాకర్షణ శక్తి తగ్గిపోతుంది. ఫలితంగా మానవులు అసమానమైన పొడవులో ఉంటారు. ఇప్పుడున్న ఓ మోస్తరు ఎత్తున్న మనుషులకు బదులుగా ఎక్కడ చూసినా పొడవాటి మనుషులే కనిపిస్తారు. ప్రస్తుతం నగటు ఎత్తు గల మానవులకు బదులు మరో ప్రపంచాన్ని ఊహించుకోండి. ప్రతి చోట ఒంటెల్లాంటి ఎత్తైన మానవులు నిలబడి ఉన్నట్లు కనిపిస్తారు.

దీనికి భిన్నంగా భూమి పరిమాణం దాని ప్రస్తుత పరిమాణం కన్నా పెరిగితే గురుత్వాకర్షణ శక్తి బాగా పెరుగుతుంది. ఫలితంగా మనిషి శరీర ఎదుగుదల ఆగిపోతుంది. పులి పరిమాణం తగ్గిపోయి పిల్లిలా మారుతుంది. మనిషి ఇప్పుడున్న తన పొడవును కోల్పోయి పొట్టిగా మారిపోతాడు. పొట్టి మనుషులను చూసి మరుగుజ్జులని మేం నవ్వుకునే విధంగా చిన్న చిన్న మానవుల ఓ ద్వీపముగా మారిపోతుందీ భూమి.

దేవుని సృజనలో దాగి ఉన్న ఈ ఔచిత్య ప్రస్తావన దివ్య ఖురాన్ లో ఈ పదాలలో వివరించడం జరిగింది...

**ఆయన వద్ద ప్రతి వస్తువు కొరకు ఒక పరిమాణం నిర్ణయం అయి ఉన్నది . (13:8)**

# 7. జీవిత వేదిక

ఇది హైదరాబాదులో జరిగిన సంఘటన. సెప్టెంబర్ 21 1981న మిస్టర్ బీ.కే రామారెడ్డి (90 ఏళ్ళు) అతని భార్య పూలాబాయి (87ఏళ్ళు) రాత్రి సమయాన బంజారాహిల్స్ లోని తమ ఇంట్లో నిద్రిస్తున్నారు. వీళ్లు కాకుండా వీరితోపాటు ఇంట్లో వారి సేవకుడు రామయ్య (50ఏళ్లు) కూడా ఉన్నాడు. అయితే రామయ్య నిద్రిస్తున్న వృద్ధ దంపతులపై గొడ్డలితో దాడి చేసి ఇద్దరినీ దారుణంగా హతమార్చాడు. ఆ తర్వాత పెట్టెలో నుండి సుమారు లక్ష రూపాయల విలువైన వజ్రాలు నగలు తీసుకొని ఆ చీకటి రాత్రినే ఇంటి నుండి పారిపోయాడు.

వెళ్తూ వెళ్తూ మార్గమధ్యంలో ఇద్దరు పోలీసులు నైట్ డ్యూటీ చేస్తున్న చోటుకి చేరుకున్నాడు. వారికి అనుమానం రావడంతో వారు రామయ్యను పట్టుకుని, అతన్ని విచారించి బెదిరించడంతో తాను చేసిన నేరాన్ని అంగీకరించి చోరీ సొత్తును పోలీసులకు అప్పగించాడు. ఇద్దరు పోలీసులు రామయ్యను అతని ద్వారా అందిన సొత్తును పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు. వారి పేర్లు షేక్ మహబూబ్, ఎస్.ఎం రషీద్ గా తెలుపబడ్డాయి.

ఈ ఘటన పోలీసు శాఖ అధికారులకు తెలియడంతో షేక్ మహబూబ్, ఎస్.ఎం.రషీద్ ల పనితీరు వారి నిజాయితీని మెచ్చుకొని చాలా సంతోషించారు. ఆ తర్వాత వారిద్దరికీ నగదు బహుమానాలతో సత్కరించారు. దాంతో పాటు వారిద్దరికీ పదోన్నతి కూడా లభించింది. మహబూబ్ ను స్టేషన్ ఆఫీసర్గా, ఎస్.ఎం రషీద్ ను హెడ్ కానిస్టేబుల్ గా నియమించారు.

జరిగిన ఒక సంఘటన ఇద్దరు వ్యక్తుల విషయంలో ఏక సమయంలో రెండు పరిణామాలకు దారి తీసిందనే విషయం ఈ ఉదాహరణ ద్వారా తెలుస్తుంది. ఒకే సంఘటన ద్వారా ఓ వ్యక్తికి మంచి పదోన్నతి లభిస్తే మరో వ్యక్తి అపాఖ్యాతి పాలయ్యాడు. ఒక వ్యక్తి హంతకుడిగా నిరూపితమై నేరస్తుడిగా నిలబడితే, మరో వ్యక్తి నీతి నిజాయితీ తత్పరత ద్వారా బహుమతికి అర్హునిగా ప్రకటించబడ్డాడు.

ప్రపంచంలో జరిగే వివిధ సంఘటనల స్వరూపమంతా ఒకేలా ఉంటుంది. ఒక వ్యక్తికి ఇక్కడ ఎలాంటి అధికారం ఉండదు. ఒక వ్యక్తి మరొకనికి ఎలాంటి ప్రయోజనము లేదా హాని తలపెట్టడు. మరొకడికి ప్రాణము లేదా మృత్యువును ఇవ్వలేడు. కానీ ఈ సంఘటనలన్నీ ఇక్కడ పరస్పరం జరుగుతూనే ఉంటాయి. ప్రపంచం ఓ విధమైన దేవుని వేదిక. ఇక్కడ దైవం విభిన్నమైన పరిస్థితులను నెలకొల్పి, ప్రతి ఒక్కరికి అతనిలో ఉండే ఆంతర్యాన్ని బహిర్గతం చేయడానికి పలు అవకాశాలు ఇస్తూ ఉంటాడు. ఎవరైతే నేరపూరిత మనస్తత్వానికి అనుకూలమైన పరిస్థితులను చూసి, నేరం చేస్తాడో దైవ శాసనం ప్రకారం శిక్షకు గురవుతాడు. ఎవరైతే తనలో సత్యసంధతా మనస్తత్వాన్ని అలవర్చుకున్నాడో అతడు తన అనుకూల పరిస్థితుల్లో న్యాయం, సత్య సంధతా వ్యవహారాన్ని అలవలంబించి దేవుని వద్ద ప్రతిఫలం ప్రశంసలకు అర్హుడిగా మారుతాడు.

## 8. తమస్సు తొలగిపోతుంది

దేవుని ప్రపంచంలో తరచి చూస్తే మనిషి లో అంతా వైరుధ్యమే కనిపిస్తుంది. ప్రతి రోజూ సూర్యుడు సమయానికి ఉదయించే ఈ ప్రపంచంలో మనిషి పరిస్థితి ఏమిటంటే నేడు ఒక మాట చెప్తాడు రేపు

దాన్ని తూలనాడుతాడు. రాతి శిలల నుండి సైతం నీరు ప్రవహించే ఈ ప్రపంచంలో మనిషి మరో మనిషి పట్ల అత్యంత దయనీయంగా ప్రవర్తిస్తాడు. చంద్రుడు ప్రాణులన్నింటిపై ఎలాంటి పక్షపాతం లేకుండా ప్రకాశించే ఈ ప్రపంచంలో మనిషి ఒక వ్యక్తితో ఒక విధంగా మరో వ్యక్తితో మరో విధంగా ప్రవర్తిస్తాడు. పూరేకుల పరిమళాల అందాలతో అలరించే ఈ ప్రపంచంలో మనిషి ముళ్ల కన్నా క్రూర స్వభావాన్ని ప్రదర్శిస్తాడు. నిస్వార్థ సేవకుల మాదిరిగా గాలి పవనాలు వీచే ప్రపంచంలో మనిషి తన స్వార్థ ప్రయోజనాలను నెరవేర్చుకోవడానికి తహతహలాడుతాడు తప్ప ఇతరుల గోడు అతనికి పట్టదు. చెట్టు మరో చెట్టుని హాని చేయని ఈ ప్రపంచంలో, మనిషి ఇతరులను హింసిస్తాడు. మనిషి మరో మనిషిని నాశనమవుతూ చూసి పాశవిక ఆనందానుభూతిని పొందుతాడు.

ఇదంతా ఈ లోకంలో రోజూ జరుగుతుందే కానీ దైవం ఎక్కడా జోక్యం చేసుకోడు. ఈ వైరుధ్యాన్ని అంతం చేయడు. సృష్టిలోని సార్వత్రిక స్వరూపంలో దేవుడు ఎంత అందంగా కనిపిస్తాడు. కానీ మనిషి జీవిత విషాద ఘట్టాలలో మాత్రం అతని స్వరూపం విభిన్నంగా ఉంటుంది. దేవుని ముందు ఎన్నో దుర్భలమైన సంఘటనలు జరుగుతున్నప్పటికీ అతనిలో ఎలాంటి కనికరం కానరాదు. మనిషి ఇతర మనిషిని హతమార్చుతున్నప్పటికీ అతనిలో ఎటువంటి ఆందోళన అగుపడదు. విశ్వంలోని అతి సున్నతమైన సృష్టి పట్ల దారుణమైన ప్రవర్తనను చూస్తున్నప్పటికీ అతనిలో ఎటువంటి అశాంతి అలజడులు కానరాక పోవడానికి దైవమేమైనా రాతి విగ్రహమా.. అన్నీ చూస్తున్నప్పటికీ వాటి

పట్ల ఎటువంటి స్పందన వ్యక్తం చేయలేని స్టాచ్యూనా??

ఈ ప్రశ్న ప్రతి కాలంలోని ఆలోచనపరులకు అత్యంత ఆందోళనకు గురిచేసింది. కానీ సృష్టితాల గురించి దేవుని ఔన్నత్యాన్ని గ్రహించలేని కారణంగానే ఇటువంటి ప్రశ్నలు ఉత్పన్నమవుతాయి. సృష్టికర్త ప్రణాళిక ప్రకారం ఈ ప్రపంచం పరీక్షా నిలయం. కానీ మనం దాన్ని మూర్ఖత్వంగా ప్రజలు చేసే మంచి చెడుల ప్రతిఫలాన్ని ఇక్కడే చూడాలనుకుంటున్నాం. రేపు జరగబోయే దాన్ని ఈరోజే కళ్ళారా చూసి తీరాలనుకుంటున్నాం.

ప్రతిరోజూ నడిరేయి నిశీధి తరువాత వెలుగులు విరజిమ్మే సూర్యుని ఉషోదయం ఎలా తథ్యమో, అలాగే జీవితపు అంధకారం అంతమయ్యే రోజు రావడం కూడా తథ్యం. దుర్మార్గులు, దౌర్జన్యానికి గురైన వారు పరస్పరం వేరై, తలబిరుసు వ్యక్తులు తలలు వంచుకునే, సద్గుణ సంపన్నులకు వారి సత్కార్యాల బహుమానాలు పొందే రోజు ఒకటి రానుంది. ఇదంతా సంపూర్ణ స్థాయిలో జరగనుంది కానీ అది ఇక్కడ కాదు, మరణానంతర జీవితంలోనే....

## 9. అంధకార ప్రయాణం

లండన్ లోని గార్డియన్ వార్తాపత్రిక (మార్చి 13 1983)లో ప్రచురితమైన మూడు పేజీల ఓ కథనం యొక్క శీర్షిక ఈ విధంగా ఉంది: అంధకారంలో ధీరత్వాన్ని తలపించే ప్రయాణం

A brave journey through the dark.

ఈ వ్యాసం ఆర్థర్కోస్లర్ (Arther koestler) గురించి ఉంది. అతను

ఇంగ్లాండుకు చెందిన ప్రసిద్ధ రచయిత, మేధావి. అతను, అతని భార్య సింథియా, మార్చి 1983లో లండన్ లోని తమ ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నారు. మరణించే సమయానికి కొస్లర్ వయసు77 సంవత్సరాలు.

ఆర్థర్ కొస్లర్ అనేక పుస్తకాల రచయిత. అతను రాసిన ఓ పుస్తకం పేరు, మధ్యాహ్నంలో అంధకారము (darkness at noon). ఈ పుస్తకం 33 భాషల్లో ప్రచురించబడింది. ఈ పుస్తకం కమ్యూనిజానికి వ్యతిరేకం. పేరుగాంచిన ప్రజా వ్యవస్థగా చెప్పుకునే వ్యవస్థలో కూడా మనిషి మనిషిపై అణచివేత ఎలా కొనసాగుతుందో, ఒక మనిషి మరో మనిషిని ఎలా దోపిడీ చేస్తాడో రచయిత అందులో చక్కగా చూపారు.

ఆర్థర్ కొస్లర్ వ్యక్తిగతంగా ఒక మనిషి కోరుకునే అన్ని ప్రాపంచిక సౌఖ్యాలను కలిగి ఉన్నాడు. అతను సుప్రసిద్ధ పండితుడు. తన వారసత్వంలో నాలుగు లక్షల పౌండ్లను విడిచి అందులో 12 పౌండ్లను పారా సైకాలజీ (para psychology) పరిశోధనలో పెట్టుబడి పెట్టడానికి బ్రిటిష్ విశ్వవిద్యాలయానికి ఇవ్వమని వీలునామా ఇచ్చాడు.

అయితే ఆర్థర్ కొస్లర్ ఎందుకు ఆత్మహత్య చేసుకున్నట్లు అంటే దానికి కారణం అతనిలో దాగి ఉన్న నిరాశ నిస్పృహలే. అతను ప్రపంచంలో జరుగుతున్న దుర్మార్గాలను చూసి ఎంతో ఆందోళనకు గురయ్యాడు. ఆయా దుర్మార్గాలను ఎలా సమర్థించాలో అతనికి అర్థం కాలేదు. 1974లో అతని వ్యాసాల ఓ సంకలనం ప్రచురించబడింది. అందులో సాంకేతిక అభివృద్ధి, నైతిక ప్రవర్తనల మధ్య ఎంతో ప్రతీకాత్మకమైన అసమానత ఉందని వాదించాడు.

There is striking symptomatic disparity between the growth

curves of technology achievement on the one hand and of ethical behaviour on the other.

ఆ తర్వాత అతను ఆధునిక సంస్కృతి పట్ల తన నిరాశ నిస్పృహలను వ్యక్తపరుస్తూ, మనం సుదూర గ్రహాల చుట్టూ తిరిగే అంతరిక్ష నౌకల కదలికలను నియంత్రించగలమని, కానీ ఉత్తర ఐర్లాండ్ లోని పరిస్థితులను నియంత్రించడం మన చేతుల్లో లేదని వ్యాఖ్యానించాడు.

# 10. ఇద్దరూ ఒకే స్థాయిలో

We can control the motions of the satellite orbiting the distant planets but can not control the situation in Northern Ireland.

జంతువులు తమ జాతిని కడతేర్చవు కానీ మనిషి తన జాతిని తానే చంపుకుంటాడు. దీనికి కారణం, ఈ ప్రశ్న పై పరిశోధిస్తున్నప్పుడు ఆర్థర్ కొస్లర్ పరిణామ సమయంలో మానవ మెదడులోని వివిధ కణాలలో అసమతుల్యత ఏర్పడడమే కారణం అనే నిర్ధారణకు వచ్చాడు. ఈ అసమతుల్యతే పెద్ద పెద్ద మారణ హోమాల ఘటనలు జరిగేందుకు అసలు కారణం.

అయితే ఈ పరిశోధనలు అతనికి సంతృప్తిని ఇవ్వలేకపోయాయి. చివరకు ఇప్పుడున్న పరిస్థితుల్లో మనిషి చేయాల్సిన గొప్ప విషయం ఆత్మహత్య చేసుకోవడమే అని అభిప్రాయానికి వచ్చాడు. అతని చివరి తత్వమేమిటంటే, మనిషి దుఃఖం మరియు బాధకు ప్రత్యామ్నాయం అతన్ని స్వాగతించేది సహజమైన ఊరట నిచ్చేది మృత్యువే.

Death could be a welcome a natural relief for someone whose only alternative was pain and suffering

(The guardian London March 13 1983)

ఆర్థర్ కొస్లర్ తన సొంత సిద్ధాంతాన్ని అనుసరించి, తన అభిష్టానికి అనుగుణంగా లేని, తాను మార్చగల శక్తి లేని ప్రపంచం నుండి తనను తాను వేరుపరచుకున్నాడు. ఒక ప్రకాశవంతమైన వాతావరణంలో మనిషి తన కళ్ళు తెరవడం, ఆ తరువాత మళ్ళీ మృత్యువు యొక్క అంధకార కుహరంలోకి వెళ్ళిపోవడం అతను చూశాడు. ఇంకా సాంకేతికతలో అసాధారణమైన అభివృద్ధిని సాధించినప్పటికీ మానవుని యొక్క నైతిక అభివృద్ధి సాధ్యం కాలేక పోయిందనీ, మనిషి అంతరిక్షంలో తిరిగే యంత్రాన్ని నియంత్రిస్తున్నాడు కానీ తనను తాను నియంత్రించడం అతనికి సాధ్యం కాలేదని, అలాగే జంతువులు సైతం తమ జాతిని కడతేర్చవు అలాంటిది మనిషి తన జాతిని వినాశపరిచే ప్రణాళికలు రచించడాన్ని చూసి, మనిషి తన వనరులన్నిటినీ ఉపయోగించి ఓ సంక్షేమ వ్యవస్థను సృష్టించినప్పటికీ, వెలుగులో చీకటికి పర్యాయపదంగా మారడాన్ని చూసిన ఈ పరిస్థితులంతటితో అతను మనస్థాపం చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

మనిషి ముందు పరలోక భావన లేకపోతే అతని జీవితం ఎంత నిరర్థకంగా మారిపోతుందో చెప్పడానికి ఇదొక ఉదాహరణ మాత్రమే. ప్రస్తుత ప్రపంచాన్ని పరలోకంతో కలిపి చూస్తేనే దాని పరమార్థం బోధపడుతుంది. మృత్యువు తరువాత ఆసన్నమయ్యే ఆ పరలోకం లేకుండానే ఈ ప్రపంచం ఎంత అర్థరహితంగా కనిపిస్తుంది అంటే ఒక సున్నిత మనస్కుడైన మేధావి అతని అభిప్రాయం ప్రకారం అర్థరహితమైన ఈ ప్రపంచం నుండి సెలవు తీసుకునేందుకు ఆత్మహత్య చేసుకోవడం తప్ప మరేం చేయగలడు.

# 11. ఈ ప్రమాదాలు ఎందుకు జరుగుతాయి

రైలు ప్లాట్ఫామ్ పై నుండి బయలుదేరుతున్నప్పుడు, కూత కూస్తుంది. ఆ కూత కూయడంలో ఉద్దేశ్యం ఏమిటంటే కొంతమంది ప్రయాణికులెవరైనా ప్లాట్ఫాం పై ఉంటే వెంటనే వచ్చి అందులో కూర్చోవాలంటూ జనాన్ని అప్రమత్తం చేయడమే... అయితే ఈ కూతను రెండు కోణాల్లో చూడవచ్చు. మీరు దీన్ని ధ్వని అర్థంలో తీసుకొని శబ్దం (noise pollution) అని పిలిస్తే, అది పూర్తిగా అర్థం లేని విషయంగా తోచుతుంది కానీ దాన్ని మీరు "అలారం" అంటే అది మీ దృష్టిలో ఖచ్చితమైన సరైన అర్థమవుతుంది.

ప్రకృతి ప్రమాదాలలోనూ ఇదే విషయం వర్తిస్తుంది. ప్రకృతి వైపరీత్యాలను రెండు కోణాల్లో చూడవచ్చు. తుఫానులు, భూకంపాలు, కరువు కాటకాలు అలాగే ఇతర విపత్తులు మన భూమిపై సంభవిస్తుంటాయి. కొంతమంది తత్వవేత్తలు వాటిని ప్రత్యేకంగా చూస్తే ఆ సంఘటనలలో ఎలాంటి పరమార్ధము కానరాలేదు. అందుకని వారు దాన్ని కల్లోలిత సమస్య (problem of evil) గా పేరు పెట్టారు.

కానీ ప్రవక్త ఈ విషయాలను మరో కోణం నుండి చూస్తాడు. ఆ మరో కోణం మనిషిని గుణపాఠం గరిపే కోణమే. ఈ విధంగా చూడడంలో ఇలాంటి సంఘటనలన్నీ ప్రకృతి హెచ్చరికలుగా మారుతాయి.

ప్రవక్త వ్యాఖ్యానం ప్రకారం ఈ సంఘటనలు పెద్ద ప్రళయానికి

ముందు చిన్న ప్రళయం వంటివి. అవి మనిషిని అతను ఓ కఠినమైన రోజు వైపునకు పయనిస్తున్నాడని, అక్కడ దైవం తన అద్భుతమైన శక్తులతో గోచరిస్తాడని, మానవులంతా అత్యంత నిస్సహాయ స్థితిలో అతని సన్నిధిలో హాజరవుతారని, అక్కడ మనిషి పారిపోవాలని చూసినా అతను పారిపోయే చోటు ఉండదని, ఆరోజు మనిషి సహాయం కోసం గగ్గోలు పెట్టినా అతనికి సహాయ పడేందుకు ఎవరూ ముందుకు రారని గుర్తు చేసేందుకే ఇవన్నీ జరుగుతాయి.

ప్రళయ దినాన పెద్ద పరిమాణంలో జరిగే ఈ ఘటనలు ప్రస్తుత ప్రపంచంలో చిన్న పరిమాణంలో జరుగుతుంటాయి. అవి పెద్ద ప్రళయానికి ముందు చిన్న ప్రళయాన్ని గుర్తుచేసే ఘటనలు. రేపటి రోజు ఏదైతే ముసుగు పూర్తిగా తొలగిపోనుందో దాన్ని నేడు ఈ ప్రమాదాల ద్వారా పాక్షికంగా తొలగించి చూపడం జరుగుతుంది.

బుద్ధి జీవి ఎవరంటే ఈ విధమైన సంఘటనలను హెచ్చరికలుగా భావిస్తాడు తప్ప ప్రకృతి వైపరీత్యాలుగా భావించడు. వాటిని ప్రమాద హెచ్చరికల దృష్టి కోణంతో చూస్తే మనిషిలో వినయ భావం తనను తాను సంస్కరించుకునే స్ఫూర్తి జనిస్తుంది. కానీ వాటిని ప్రకృతి యొక్క వైఫల్యంగా భావిస్తే దాంతో మానసిక గందరగోళం, తిరుగుబాటు భావాలు జనిస్తాయి. మొదటి మనస్తత్వం మనిషిని స్వర్గం వైపు తీసుకెళ్తే రెండవ మనస్తత్వం నరకం వైపు తీసుకెళ్తుంది.

## 12. వాస్తవం పట్ల ఏమరుపాటు

పరీక్షా హాల్లో ప్రతి విద్యార్థికి అందరితోపాటు సమానంగా ప్రవేశించే, కూర్చునే అవకాశం ఇవ్వబడుతుంది. కానీ సర్టిఫికెట్ పంపిణీ

సమయంలో ఆ సర్టిఫికెట్ ను పొందే భాగ్యం అందరికీ దక్కదు. ఈ ఆనందం కష్టపడిన విద్యార్థులకే సొంతమవుతుంది. ఎవరైతే తన మొత్తం సంవత్సర కాల సమయాన్ని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకున్నారో అలాంటి విద్యార్థే అన్ని ప్రశ్నలు విజయవంతంగా పూరిస్తాడు. పరీక్షలో ఉత్తీర్ణత సాధించి సర్టిఫికెట్ కు అర్హుడవుతాడు.

విస్తృతమైన అర్థంలో జీవితానికి సంబంధించిన పరిస్థితి కూడా ఇంతే. ప్రస్తుత ప్రపంచం అసంఖ్యాకమైన అనుగ్రహాలతో నిండి ఉంది. ప్రతి మనిషి వాటిని అనుభవిస్తున్నాడు కానీ ఈ ప్రస్తుత ప్రపంచంలో మనిషికి లభించినది ప్రతిదీ పరీక్షకు మూల్యంగానే లభిస్తుంది దానికి భిన్నంగా పరలోకంలో ప్రతిదీ మనిషి ఆచరణకు ప్రతిఫలంగా లభిస్తుంది.

అంటే దానర్థం ఏమిటంటే, ప్రస్తుత ప్రపంచంలో ప్రతి మనిషి భగవంతుని అనుగ్రహాల నుండి ఎంతో కొంత తన కొరకు పొందగలుగుతున్నాడు కానీ పరలోకంలో తమ ఆచరణల ద్వారా తమ ప్రత్యేకతను నిరూపించుకునే వారే దైవానుగ్రహాలను పొందుతారు. మిగిలిన వారందరూ వాటినుండి మినహాయించబడతారు.

మనిషి నేలపై ఎలా విర్రవీగుతూ నడుస్తాడు. ఈ భూమి మీద నడిచే హక్కు తనది కాదని, ఇది దైవం తరపునుండి లభించిన పరీక్షా వ్యవధి మాత్రమే అనే విషయాన్ని మరిచిపోతాడు. మనిషి ఇక్కడ గాలి నీరు వెలుతురు ఆహారం ఇలా లెక్కలేనన్ని ఇతరత్రా వస్తువులను వినియోగించుకుంటాడు. అవన్నీ తన కోసమేనని అనుకుంటాడు. కానీ అవి ఈ పరీక్షా వ్యవధి వరకే అతనివి. ఆ తర్వాత ఎవరైతే తమ పరీక్షలో

నెగ్గారో వారివే అవన్నీ. మిగతా వారందరికీ శాశ్వతమైన లేమి తప్ప మరేమీ లభించదు. మనిషి పదవీ అధికారాలను పొంది ప్రగల్భాలు పలుకుతాడు. ఈ అధికారం సర్వజ్ఞుడైన ఆ భగవంతుని అప్పగింత అనే విషయాన్ని గుర్తెరుగడు. వాటిని పొంది విర్రవీగడం దైవం ప్రసాదించిన అప్పగింత పట్ల నమ్మకద్రోహానికి పాల్పడడమే. దానికి కనీస శిక్ష ఏమిటంటే అతన్ని శాశ్వతంగా అన్ని విధాల పదవి హెూదాల నుండి నిష్క్రమింపజేయడమే.

ఇది అత్యంత క్లిష్టమైన పరిస్థితి. ప్రతి మనిషి భయంకరమైన ముగింపు అంచున నిలబడి ఉన్నాడు. ఈ ప్రపంచంలో చేయదగిన అతిపెద్ద పనేమిటంటే, ప్రజలకు ఈ పరిస్థితి పట్ల అవగాహన కల్పించాలి.

ప్రస్తుత ప్రపంచ వస్తువులను ఎవరైతే తమ సొంత సరంజామాగా భావించి వాటిని యధేచ్ఛగా వినియోగించుకుంటారో, వారి పరిస్థితి పరలోకంలో బ్యాంకు లోని అల్మారా లో నిండి ఉన్న నోట్లను చూసి తన సొంత నోట్లుగా భావించే బ్యాంకు అకౌంటెంట్ మాదిరిగా తయారవుతుంది.

## 13. లోక భ్రాంతి

ఎయిర్ మార్షల్ అబ్దుల్లతీఫ్ కు 40 ఏళ్లు విమానం నడిపిన అనుభవం ఉంది. 1981 ఆగస్టు 25న అతను రష్యాలో తయారు చేసిన అత్యంత వేగవంతమైన MIG 25 యుద్ధ విమానాన్ని పరీక్షించడానికి ఎగురవేశాడు. అరగంట ఎగరవేసిన తర్వాత కిందికి దిగాడు. అతను విమానం నుండి బయటకు వచ్చినప్పుడు తన అభిప్రాయాన్ని ఇలా

వెలిబుచ్చాడు...

విమానం ముందు హిమాలయాలు కూడా చిన్నబోయాయి.

The flight made even the Himalayas look small...

వాయు వేగంగా ప్రయాణించే విమానం హిమాలయాల మీదుగా ఎగిరినప్పుడు లోపల కూర్చున్న ప్రయాణికుడికి సహజంగా హిమాలయాలు చిన్నవిగానే కనిపిస్తాయి. తద్వారా తన గొప్పతనం గురించి విచిత్రమైన ఊహలు పెంచుకుంటాడు. అయితే అదే విమానం హిమాలయ శిఖరాలను ఢీ కొట్టి కూలి పోతే  అతని భ్రమలంతా తొలగిపోతాయి. పర్వతానికి చిన్నపాటి ఢీ కొట్టినా వెంటనే విమానంలో మంటలు చెలరేగుతాయి. హఠాత్తుగా విమానంతో పాటు అందులో ఉన్న ప్రయాణికులందరూ ఎలాంటి ఆనవాళ్లు లేకుండా మంటల్లో కాలి బూడిదవుతారు.

ఈ ప్రపంచంలో కూడా ఎవరికైనా గొప్పదనం అధికారం లభిస్తే అతను అతి త్వరగా అపార్థానికి గురవుతాడు. ప్రపంచంలో మనిషికి లభించే గొప్పతనం కూడా అత్యంత ఎత్తులో వాయువేగంతో ఎగిరే విమానంలో కూర్చుని మనిషి పర్వతాలను చూసినట్లు గానే కనిపిస్తుంది. అలాంటి ప్రయాణికుడు విమానంలో ప్రయాణించడాన్ని చాలా పెద్ద విషయంగా భావిస్తాడు కానీ అదంతా ఒక భ్రమ తప్ప మరేమీ కాదు. కొద్దిపాటి పరిస్థితులు తారు మారైనా అతని ఈ ఊహలో ఏమాత్రం నిజం లేదనే విషయం ఇట్టే తెలిసిపోతుంది.

ఈ ప్రపంచంలో ఏదైనా పొందేందుకు అవసరమైన అసంఖ్యాకమైన అనుకూలమైన వస్తువులను కారకాలను స్వయంగా

పొందగల సామర్థ్యం ఎవరికీ లేదు. భగవంతుడు మాత్రమే వివిధ అనుకూలమైన కారణాలను ఒకచోట చేర్చి ఏదైనా ప్రత్యేక అభివృద్ధిని అందించగలడు. ఈ మొత్తం వ్యవహారంలో బాహ్య కారణాలు ఒక తెర లాంటివే. కాబట్టి నిజంగా వాస్తవికంగా ఉండాలంటే దేవుని దైవత్వాన్ని అంగీకరించాలి. ఆయన ముందు అతను కేవలం నిమిత్తమాత్రుడిననే విషయాన్ని గుర్తించగలగాలి. తన సొంత ప్రయత్నాల ద్వారా అతను ఏదైనా సాధించవచ్చు కానీ అది వాస్తవానికి దైవం నుండి వచ్చిన వరమని భావించాలి. అతను ఎంత గొప్ప స్థానంలో ఉన్నా తనను తాను చిన్న వ్యక్తిగా గుర్తించాలి. తాను ఆకాశంలో ఎగురుతున్నట్లు కనిపించవచ్చు కానీ తనను తాను అల్పస్థాయి గల వాడిననే భావించాలి.

మనిషి భ్రమల లోకాన్ని దాటి వాస్తవ లోకాన్ని పొందడంలోనే అతని పరీక్ష దాగి ఉంది. ఇక్కడ ప్రతి గొప్పదనాన్ని తప్పుగా పరిగణించాలి. అయితే ఈ భ్రమల లోకాన్ని చీల్చుకొని బయటికి రావడంలో అతి కొద్ది మంది మాత్రమే విజయం సాధిస్తారు...

# 14. ఆలోచనా వైరుధ్యం

దివ్య ఖురాన్ లో ఈ విధంగా సెలవు ఇవ్వడం జరిగింది:
**దేవుడు ఏ వ్యక్తి శరీరంలోనూ రెండు హృదయాలను పెట్టలేదు. మీరు జిహార్ చేసే మీ భార్యలను ఆయన మీకు తల్లులుగా చేయలేదు. ఇంకా ఆయన మీ దత్తపుత్రులను మీ సొంత పుత్రులుగా చేయలేదు. ఇవి మీరు పలికే మీ నోటి మాటలు మాత్రమే. కానీ దేవుడు మాత్రం సత్యం పునాదిగా ఉన్న మాటనే అంటున్నాడు. ఆయనే సరి అయిన విధానం వైపునకు మార్గం**

**చూపుతున్నాడు. దత్తపుత్రులను వారి తండ్రులతో ఉన్న సంబంధం ప్రకారం పిలవండి. ఇది దేవుని దృష్టిలో ఎంతో న్యాయ సమ్మతమైన విషయం. (33:4-5)**

ప్రాచీన అరబ్బు సాంప్రదాయాల్లో ఒక వ్యక్తి అజ్ఞానంతో తన భార్యను తల్లి అనే పిలిస్తే ఆమె అతని కొరకు నిజమైన తల్లి మాదిరిగా నిషేధమైపోయేది. ఈ మాటతో ఆమె నిజంగా అతనికి తల్లిగా అయిపోయేది. అలాగే ఒక వ్యక్తి ఎవరినైనా తన దత్తపుత్రునిగా చేసుకుంటే అతన్ని తమ సొంత పుత్రునిగా భావించేవారు. అతనిపై తమ స్వంత పుత్రులకు సంబంధించిన ఆదేశాలే వర్తింపజేసేవారు. ఇస్లాం ఈ విధమైన అజ్ఞానపు సంప్రదాయాన్ని అంతమొందించాలని ప్రకటించింది.

ఒక వ్యక్తి హృదయంలో రెండు మనసులు అంటే, ఒక వ్యక్తి ఏక సమయంలో రెండు విరుద్ధమైన అభిప్రాయాలను కలిగి ఉండడం అని అర్థం. దైవం మనిషి హృదయంలో రెండు మనసులను ఉంచనప్పుడు, దానర్థం ప్రకారం మనిషి ఆలోచించే విధానంలో కూడా ద్వందవైఖరి ఉండకూడదు. ఒక వ్యక్తి ఏకకాలంలో రెండు భిన్నమైన విరుద్ధమైన అభిప్రాయాలను కలిగి ఉండడం ఒకవైపు అతను అసలు తల్లి కొడుకులనూ తన తల్లీ కొడుకులు గా భావిస్తూ, మరోవైపు కేవలం నోటి ద్వారా ఎవరినైనా తల్లిగా లేదా తనయుడిగా పిలిచినందుకు వారిని కూడా తల్లీ కొడుకులు గా భావించడం దైవ ప్రణాళికకు వ్యతిరేకమైనది.

ఏ వ్యక్తి అయితే ఈ విధంగా చేస్తాడో అతను ఆలోచనాపరమైన ద్వందత్వాన్ని ప్రదర్శించినట్టే. ఒకవైపు అతను ఒక వాస్తవ విషయాన్ని

వాస్తవంగా భావించి, మరోవైపు ఒక అవాస్తవమైన విషయాన్ని కూడా వాస్తవంగా ప్రకటించాడు. ఈ రెండు విరుద్ధమైన ఆలోచనలకు ఒకే హృదయంలో స్థానం కల్పించడం ప్రకృతి ఏకాంక స్వరూపానికి పూర్తిగా వ్యతిరేకం. ఇది సత్యాన్ని, పక్షపాతాన్ని రెండిటిని ఏక సమయంలో అంగీకరించడమే అవుతుంది. యదార్థవాదాన్ని, మూఢనమ్మకాన్ని ఏక సమయంలో మనసులో చోటు కల్పించడమే అవుతుంది. ఒక సాంప్రదాయక దృక్కోణాన్ని కూడా పూర్తిస్థాయిలో హేతుబద్ధమైన దృక్కోణాన్ని అంగీకరించిన విధంగానే అంగీకరించడం అవుతుంది .అదే విధంగా ఏకేశ్వరోపాసనతో పాటు బహు దైవారాధక దృక్పథాన్ని కూడా అంగీకరించడం అవుతుంది. వాస్తవికతను మూఢనమ్మకాలను ఒకే సమయంలో తన మనసులో స్థానం కల్పించడం అవుతుంది. సూత్ర ప్రాయక సత్య సంధతను అంగీకరించడంతోపాటు వ్యక్తిత్వ వాదాన్ని అవలంబించడం అవుతుంది. దివ్య ఖురాన్ యొక్క విశ్వసనీయమైన వచనాలను విశ్వసిస్తూ, వింత విచిత్రమైన కథల్లో నిమగ్నమవ్వడం అవుతుంది. ఒక్క హృదయం గల మనస్తత్వాలన్నిటినీ రెండు హృదయాలు గల మనస్తత్వాలుగా మార్చడం ఖచ్చితంగా వైరుధ్యానికి పాల్పడడమే.. ఇలాంటి వైరుధ్యం, వైరుధ్యానికి అతీతమైన దైవం సృష్టించిన ఈ ప్రపంచంలో చోటు పొందేందుకు అర్హత లేదు.

# 15. ఈ విశ్వాన్ని చదవండి

దివ్య ఖురాన్ విశ్వం యొక్క నిఘంటువు. ఇదే విషయాన్ని దివ్య ఖురాన్ లో ఈ పదాలలో చెప్పడం జరిగింది.

**దేవుడే ఈ మొత్తం వ్యవహారాన్ని నడుపుతున్నాడు ఆయన తన సూచనలను స్పష్టంగా వివరిస్తున్నాడు. (13:2)**

ఒక వ్యక్తి ఈ విశ్వాన్ని చూసి తన అర్థ జ్ఞానంతో, ఈ విశ్వం ఒక యాదృచ్ఛికమైన ఘటన ఫలితమని భావిస్తాడు. అయితే ఇక్కడ దివ్య ఖురాన్ దీన్ని ఖండిస్తూ ఇది సరైన భావన కాదని, ఈ విశ్వం ఒక సంకల్పకర్త చే ఉద్దేశపూర్వకమైన ప్రణాళిక ద్వారా ఉనికిలోకి వచ్చిందని చెబుతుంది.

ఒక వ్యక్తి ఈ విశ్వం కొన్ని హేతువుల ద్వారా నడుస్తున్నట్లు చూసి, అతను విశ్వం తనకు తాను స్వయంగా నడిచే ఓ గొప్ప యంత్రాంగమని భావిస్తాడు. అయితే ఖురాన్ దీన్ని కూడా ఖండిస్తూ, ఈ విశ్వాన్ని దేవుని దైవదూతలు దైవాజ్ఞల ద్వారా నడుపుతున్నారని చెబుతుంది.

ఒక వ్యక్తి జీవితంలోని కొన్ని స్పష్టమైన కోణాల ఆధారంగా అన్ని రకాల జీవులు పరిణామ క్రమం ద్వారా ఉనికిలోకి వచ్చాయనే అభిప్రాయాన్ని ఏర్పరచుకుంటాడు. అయితే దివ్య ఖురాన్ అతనికి మార్గనిర్దేశనం చేస్తూ, ఆ భావన సరైనది కాదని, సృష్టికర్త యొక్క సృజన నుండి వివిధ రకాల జీవితాలు ఉద్భవించాయని అతనికి తెలియజేస్తుంది.

ఈ విశ్వాన్ని చూస్తే ఎంతో కళాత్మకంగా, అద్భుతమైన అనేక రూపాలు గోచరిస్తాయి ఇక్కడ. ఇక్కడ అణువులు నృత్యం చేస్తాయి. రెండు నిర్జీవ పదార్థాలు పరస్పరం కలిసి మూడో కొత్త పదార్థాన్ని ఏర్పరుస్తాయి. అసంఖ్యాకమైన నక్షత్రాలు ప్రయాణిస్తున్నాయి. వాటి వేగం లో ఒక్క సెకండ్ కూడా తేడా రాదు. ఒక విత్తనం పచ్చని చెట్టులా పెరుగుతోంది. జీవన ప్రవాహం నలు మూలలూ ప్రవహిస్తూ కనిపిస్తోంది. ఇలాంటి అసంఖ్యాకమైన ప్రక్రియలు ఇక్కడ జరుగుతున్నాయి. కానీ

ఆయా ప్రక్రియలన్నీ నిశ్శబ్దంగానే జరుగుతున్నాయి. విశ్వంలోని ఏ పాత్ర కూడా తనను తాను పరిచయం చేసుకోదు. మనుషులతో మమేకమై తన గురించి ఏమాత్రం చెప్పుకోదు.

మనిషి ఇదంతా చూసి ఈ విశ్వం ఓ మూగ కళాఖండాల మ్యూజియం అని భావిస్తాడు. అయితే దివ్య ఖురాన్ ఈ ప్రస్తుత ప్రపంచపు హొయలన్నీ పనికిమాలినవి కావనీ, ఈ ప్రపంచం యొక్క పూర్తి పరమార్థం ప్రస్ఫుటమయ్యే ఓ రోజు రానుందని, అప్పుడు ఏ విధంగానైతే ఓ నిశ్శబ్ద రికార్డు గ్రామోఫోను ముల్లు కింద కు వచ్చిన వెంటనే విషయాలన్నిటినీ చెప్పడం ప్రారంభిస్తుందో, అలాగే ఆ రోజు అన్ని వస్తువులు మాట్లాడడం మొదలు పెడతాయి. ఆ రోజున ప్రపంచంలో కనిపించే ఆ లోటు పాట్లన్నీ భర్తీ అయిపోతాయి. మనిషి తన ప్రశ్నలన్నిటికీ సమాధానం పొందుతాడు ప్రతి మనిషి వాస్తవంగా అతను ఎక్కడికి చేరుకోవాలో ఆ ముగింపు పర్యవసానానికే చేరుకుంటాడు.

## 16. ప్రామాణిక ప్రపంచం

మనిషి జన్మతః ఆదర్శవాది (Idealist). ప్రతి మనిషి ఒక ప్రామాణికమైన ప్రపంచపు అన్వేషణ( ideal world) లో ఉన్నాడు. కానీ ఈ ప్రపంచంలో ప్రామాణిక ప్రపంచానికి చోటు లేదు. ఈ ప్రపంచంలో మనిషికి ప్రామాణికమైన దృక్పథం లభిస్తుంది కానీ ప్రామాణికమైన ప్రపంచం లభించడం మాత్రం సాధ్యపడదు.

ప్రామాణిక ప్రపంచ స్థానం కేవలం పరలోకానికే చెందుతుంది. ప్రస్తుత ప్రపంచం పరీక్షా ఉద్దేశంతో సృష్టించడం జరిగింది. ఈ కారణం

చేతనే ఇక్కడ అనేక పరిమితులు (limitations) ఉన్నాయి. ఈ పరిమితులు సృష్టికర్త తరపు నుండి ఉన్నాయి. కనుక వాటి సమక్షంలో ఎటువంటి ప్రామాణికమైన ప్రపంచాన్ని ఇక్కడ మనం నిర్మించలేము.

దాంతోపాటు పరీక్షా ఔచిత్యం కారణంగా ఇక్కడ ప్రతి వ్యక్తికీ స్వేచ్ఛ ఉంది. ఇక్కడ మంచివారికి స్వేచ్ఛ ఉంటే చెడ్డవారికి కూడా వారు కోరుకున్న విధంగా ఏ పనైనా చేసే యదేచ్ఛమైన స్వేచ్ఛ ఉంది. కనుక ఇక్కడ మంచి వాళ్ళు పదేపదే ఒక మ్యాప్ ను తయారు చేస్తే చెడ్డవాళ్ళు చిలిపి చేష్టలు చేసి ఆ మ్యాప్ ను చిన్నాభిన్నం చేస్తారు.

పరీక్షా భావన ఈ ప్రస్తుత ప్రపంచాన్ని అవగాహన చేసుకునే ఓ తాళం చెవి లాంటిది. తత్వవేత్తలు మేధావులంతా ఈ ప్రపంచాన్ని అర్థం చేసుకోవడంలో విఫలమయ్యారు. ప్రస్తుత ప్రపంచంలో తమకు నచ్చిన ప్రపంచాన్ని సృష్టించుకోవాలనుకున్నారు కానీ ఈ "అసంపూర్ణమైన ప్రపంచం" "సంపూర్ణమైన ప్రపంచం" గా ఏర్పడలేదు. కాబట్టి వారిలో మానసిక గందరగోళం తప్ప మరేమీ సాధ్యపడలేదు.

వాస్తవం ఏమంటే ప్రస్తుత ప్రపంచంలో ప్రామాణికమైన ప్రపంచాన్ని మనం సృష్టించలేము. పరలోకమే ప్రామాణిక ప్రపంచంగా మారే ప్రదేశం. ఇక్కడ కేవలం దేవుని ప్రణాళిక గురించి ప్రజలకు అవగాహన కల్పించి, తద్వారా వారిని పరలోక జీవితం వైపు తమ దృష్టి నంతా సారింప చేయాల్సిన అవసరం ఉంది. ఈ సందేశం ఫలితంగా మానవాళిలోని ఓ పెద్ద సంఖ్య సత్యధర్మం వైపునకు వస్తే, వారి సంఘటితత్వం ద్వారా తప్పకుండా ఒక మంచి మెరుగైన సమాజం ఏర్పడుతుంది. అంతేగాక పరిస్థితులు అనుకూలిస్తే ఈ వర్గం అధర్మ

వ్యవస్థకు వ్యతిరేకంగా ఆధిపత్యాన్ని కూడా సాధించగలదు. ఆ పై "ధార్మిక రాజ్యం" అని అనబడే ఆ వ్యవస్థ కూడా స్థాపితం అవ్వవచ్చు.

అయితే ఆ సమాజం కచ్చితంగా "ప్రామాణికమైన సమాజం" గా ఉంటుందన్న గ్యారెంటీ మాత్రం లేదు. అది స్థిరంగా శాశ్వతంగా ఉండిపోతుందన్న గ్యారెంటీ కూడా లేదు. ఈ విషయాలన్నిటినీ దైవం పరలోక ప్రపంచంలోనే ఉంచాడు. ఏ విషయాలనైతే ఈ సృష్టికర్త మరో ప్రపంచంలో వొసగి పెట్టాడో వాటిని మనం ప్రస్తుత ప్రపంచంలో పొందడమనేది అసాధ్యం.

## 17. దుర్వినియోగానికి పాల్పడితే

జూన్ 1984లో అమృత్సర్లోని స్వర్ణ మందిరానికి వ్యతిరేకంగా సైనిక చర్య జరిగింది. భారత సైన్యం ఈ ఆపరేషన్ యొక్క రహస్యమైన పేరు ఆపరేషన్ బ్లూ స్టార్ (operation Blue Star) అని పెట్టింది. స్వర్ణ మందిరం సిక్కుల అత్యంత పవిత్రమైన ప్రదేశం. ఈ సంఘటన తరువాత కొంతమంది సిక్కులలో "అమరవీరుల" స్ఫూర్తి వెల్లి విరిసింది. కనుక 31 అక్టోబర్ 1984న ఇందిరా గాంధీని ప్రధాని అధికారిక నివాసం వద్ద భద్రత కోసం మోహరించిన సిక్కు సైనికులే ఆమెను కాల్చి చంపారు.

ఆ తరువాత విచారణ కొనసాగింది. 11 ఫిబ్రవరి 1985న చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ మిస్టర్ ఎస్.ఎల్ ఖన్నా నేతృత్వంలో కోర్టులో నిందితులకు వ్యతిరేకంగా 20 పేజీల చార్జి షీటును సమర్పించడం జరిగింది. ఈ విషయంలో వార్తాపత్రికలో నివేదితమైన ఓ రిపోర్టు లోని కొంత భాగమిది:

Satwant Singh has further been charged under section 27 of the arms act for using a weapon lawfully supplied to him to commit murder.

సత్వంత్ సింగ్ కు చట్టబద్ధంగా అందించిన ఆయుధాన్ని హత్య చేయడానికి ఉపయోగించినందుకు ఆయుధ చట్టంలోని సెక్షన్ 27 కింద అతని పై అభియోగాన్ని మోపారు. (టైమ్స్ ఆఫ్ ఇండియా ఫిబ్రవరి 12 1985)

సత్వం సింగ్ కు లభించిన ఆటోమేటిక్ ఆయుధం ప్రధానిని రక్షించేందుకు తప్ప ప్రధానిని చంపేందుకు కాదు, అయితే అది అతని కోసం చట్టబద్ధమైన ఆయుధమే అయినప్పటికీ అతను దాన్ని దుర్వినియోగం చేసి చట్టం దృష్టిలో దోషిగా తేలాడు. అదే ఆయుధాన్ని అతను సద్వినియోగం చేసుకుంటే బహుమతికి అర్హుడయ్యేవాడు. కానీ దాని దుర్వినియోగానికి పాల్పడిన కారణంగా అతను శిక్షకు గురయ్యాడు.

అదేవిధంగా దేవుడు మానవునికి ఇచ్చిన వస్తువులన్నీ అతని ధర్మ సమ్మతమైన హక్కులే. అయితే అవి సరైన ఉపయోగం కోసం మాత్రమే. ఒక వ్యక్తి ఈ విషయాలను తప్పుడు మార్గంలో ఉపయోగిస్తే అతను దేవుని దృష్టిలో దోషిగా ప్రకటించబడతాడు. పరలోక న్యాయస్థానంలో కూడా కఠినమైన శిక్షకు అర్హుడవుతాడు. దాని నుండి అతను ఎప్పటికీ రక్షింపబడడు కూడాను.

# 18. విజయవంతమైన జీవితం

స్టువర్టు కెల్లి (stuart kelli) అంటారియో కు చెందిన ట్రక్ డ్రైవర్. అతను ఒక లాటరీ టికెట్టు ను కొనుగోలు చేశాడు. జనవరి 1984లో దాని ఫలితాన్ని ప్రకటించినప్పుడు అతనికి మొదటి బహుమతి గా 13.9 మిలియన్ డాలర్లు లభించాయి. ఇది కెనడాలో ఇప్పటివరకు లభించిన అన్ని లాటరీ బహుమతులలో అత్యధికమైనది.

స్టువర్టు కెల్లి కి సంతానము లేరు. ఇంత పెద్ద బహుమతిని చూసి, ఇది నా అవసరాల కంటే అధికమైనదని అన్నాడు. అయితే అతని ఆనందాల ప్రస్థానం ప్రారంభమవ్వకముందే తన జీవితంలో అతిపెద్ద విషాదానికి గురయ్యాడు. ఆ బహుమతి అందుకున్న మూడు నెలల తరువాత వైద్యులు అతనికి క్యాన్సర్ ఉందని నిర్ధారించారు. లాటరీ తగలిన ఆరు నెలలకే అతను చనిపోయాడు. అప్పుడతని వయసు 50 ఏళ్లు. అతను 35 సంవత్సరాలుగా ట్రక్కు డ్రైవింగ్ చేస్తూ, బహుమతి అందుకున్న ఆరు నెలలకే ఈ ప్రపంచం నుండి నిష్క్రమించాడు.

ప్రస్తుత ప్రపంచంలో ప్రతి వ్యక్తి తన కోరిక ప్రకారం తన కోసం ఒక విజయవంతమైన జీవితాన్ని నిర్మించుకునేందుకు తగిన సంపదను కోరుకుంటాడు. కానీ ప్రస్తుత ప్రపంచంలో మనిషి యొక్క నిజమైన సమస్య సంపద కాదు, అతని అసలు సమస్య పరిమితత్వం మాత్రమే. ఏ వ్యక్తయినా అతనెంత పెద్ద మొత్తంలో సంపదను పొందినప్పటికీ, అది తాత్కాలికమే... కనుక ఏ వ్యక్తీ ఈ ప్రపంచంలో తన ఇష్టపూర్వకమైన జీవితాన్ని గడపలేడు.

ఈ ప్రపంచంలో మనిషికి ఎంత సంపద లభించినప్పటికీ అది మనిషిని అనారోగ్యం, ప్రమాదాల బారిన పడకుండా కాపాడలేదు. కొద్దికాలం జీవించినాక అతను మరణించక తప్పదు. అతనికి అనారోగ్యం ప్రమాదం మరణం పై ఎలాంటి అధికారం లేనప్పుడు తన ఇష్ట పూర్వకమైన జీవితాన్ని ఎలా గడపగలడు?

సంపద సర్వస్వం కాదు. సంపద జీవితానికి ఓ మూలం వంటిది. వనరుల ప్రాముఖ్యత ఎప్పటికీ ద్వితీయ స్థాయిలోనే ఉంటుంది. ప్రాణం ఉంటే వనరు కూడా ముఖ్యమే కానీ ఆ ప్రాణమే లేనప్పుడు ఆ వనరుకు కూడా ఎలాంటి ప్రాముఖ్యత లేదు. కానీ చాలామంది ఈ వ్యత్యాసాన్ని మర్చిపోతారు. ప్రాపంచిక ఐశ్వర్యమే పరమావధిగా అదే సర్వస్వంగా ప్రాపంచిక సంపదను కూడబెట్టడంలో మునిగిపోతారు.

మానవుని విజయవంతమైన జీవితానికి సంబంధించిన ఏ మ్యాపు కూడా పరలోకాన్ని చేర్చకుండా తయారు కాదు. మనిషి ఈ రెండిటిలో ఏదో ఒకదాన్ని ఎన్నుకోవాలి. ప్రస్తుత ప్రపంచాన్ని సర్వస్వంగా భావించి వైఫల్యపు మృత్యువును అనుభవించాలి లేదా ప్రస్తుత జీవితాన్ని పరలోకం దాకా విస్తృత పరిచి తనకోసం ఓ విజయవంతమైన జీవిత రహస్యాన్ని కనుగొనాలి.

# 19. పరీక్ష

మనిషి దృష్టి ఎంత అద్భుతమైనది. మీరు కళ్ళు మూసుకుంటే ఏదీ కనిపించదు, ప్రపంచమంతా మీకోసం తెలియని చీకటి లా మారి పోతుంది. ప్రపంచం ఉంటుంది కానీ మీరు దాన్ని చూడలేరు, వస్తువులు ఉంటాయి కానీ మీరు వాటిని గ్రహించలేరు.

అయితే కళ్ళు తెరిచినప్పుడు మాత్రం అబ్బురపరిచే విధంగా అన్ని వస్తువులను చూడగలరు. ఇప్పుడు కంటికి కనిపించే నల్లని వస్తువులన్నీ తెల్లటి వస్తువుకు వేరుగా కనిపిస్తాయి. కదిలే వస్తువు కదులుతున్నట్లు కనిపిస్తుంది. చలనం లేని వస్తువు విచలనమైన స్థితిలోనే కనిపిస్తుంది. మనిషి మనిషి రూపంలో జంతువు జంతు రూపంలో కనిపిస్తాయి.

ఇదే మనిషి యొక్క విశిష్టత. అతను విషయాలను పరస్పరం వేరు చేసి గుర్తిస్తాడు. మంచి చెడుల విచక్షణను కనుగొంటాడు. వెలుతురును చీకటి నుండి చీకటిని వెలుతురు నుండి వేరు చేసి చూస్తాడు. సత్యాన్ని సత్యం రూపంలో, అసత్యాన్ని అసత్యం రూపంలో గుర్తించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాడు. ఏ విషయం వాదం ద్వారా నిరూపితమయ్యిందో, ఏది వాదం ద్వారా నిరూపితం కాలేదో ఆ వ్యత్యాసాన్ని గుర్తిస్తాడు .

మనిషిలో ఉన్న ఈ విశిష్టత అతనికోసం అతని పరీక్షా పేపరు లాంటిది. దైవం అతన్ని పరీక్షించ గోరే ప్రత్యేక స్థాయి ఇదే. మనిషి మంచిని చెడు నుండి వేరు చేసి చూశాడని, న్యాయం దౌర్జన్యాల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని గుర్తించాడని, అతని ముందు ఏదైనా విషయం వస్తే దాన్ని నిదర్శనా స్థాయిలో పరిశీలించాడని, అది నిరూపితం కాకపోతే దాన్ని తిరస్కరించాడని, నిదర్శనం ద్వారా నిరూపితమవుతుంటే, దాన్ని మనస్ఫూర్తిగా అంగీకరించాడని నిరూపించుకోవాల్సి ఉంటుంది.

ఈ పరీక్ష చూసేందుకు ఎంతో సులభంగా ఉంటుంది. కానీ దానికి మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది ఈ మూల్యమే, తనను తాను త్యాగం చేసుకోవాలి. ఏ వ్యక్తయితే తన స్వార్థాన్ని బలి

చేసుకుంటాడో, అతనికే సత్యం అవగతమవుతుంది. మనిషి ఈ మూల్యాన్ని చెల్లించుకోకపోతే, తరచూ అతను పరీక్షలో విఫలమవుతూ ఉంటాడు.

మనిషి ముందు సత్యం ప్రస్ఫుటమవుతుంది కానీ అతను దాన్ని చూడలేడు. అతని ముందు సత్య స్వరం ప్రతిధ్వనించినా అతను దాన్ని వినలేడు. సత్యం అతని వద్దకు నడిచి వచ్చినప్పటికీ అతను దాన్ని పొందలేడు. ఆహ్! మనిషి ఎక్కడైతే అతను అత్యంత విజయవంతమైన వ్యక్తిగా మారాలో అక్కడే అన్నిటికన్నా అత్యధికమైన వైఫల్యాన్ని చవి చూస్తున్నాడు.

## 20. రెండు రకాల విత్తనాలు

కుళ్ళిన విత్తనాన్ని భూమిలో వేస్తే అది మరింత కుళ్ళి నశించి పోతుంది. దానికి పచ్చని ఆకు తొడగదు అది ఎప్పటికీ వసంతమునూ సంతరించుకోదు. దాని భాగాలు భూమిలో ఉన్నప్పటికీ వాటి ఉనికికి ఎలాంటి విలువ ఉండదు. వాటికి లోకంలో ఎలాంటి స్థానముండదు లోకంలోని వస్తువుల్లో ఎలాంటి భాగముండదు.

దానికి విరుద్ధంగా, భూమిలో మంచి విత్తనం నాటితే అది మళ్లీ ఒక సజీవ ఉనికిగా బయటపడుతుంది. అది పచ్చని చెట్టుగా మారి ముందు కన్నా మరింత మెరుగైన స్థితిలో నేలపై నిల దొక్కుకుంటుంది. ఈ విశ్వమంతా దానికి వడ్డించిన విస్తరిలా మారిపోతుంది. అది భూమిపై తన స్థానాన్ని పరిపూర్ణమైన స్థితిలో పదిల పరుచుకుంటుంది.

పరలోక వ్యవహారాన్ని మనకు సంఘటనల రూపంలో తెలియజేసి,

మన కళ్ళ ముందు పరలోక విషయాన్ని చిత్రీకరించే ఇదో దైవిక సూచన వంటిది.

ఒక వ్యక్తి అధర్మపరుడయితే, అటువంటి వ్యక్తి ఉపమానం చెడు విత్తనం లాంటిది. అతను చనిపోయిన తరువాత, మట్టిలో కలిసి మట్టిగా మారి, ఒక కుళ్ళిపోయిన వస్తువు తప్ప ఈ ప్రపంచంలో అతనికి ఎలాంటి స్థానము లభించని విధంగా భూమిలో పాతి పెట్టబడతాడు.

మరో వ్యక్తి నీతిమంతుడయితే అతని ఉదాహరణ చక్కని విత్తనం లాంటిది. మరణానంతరం అతన్ని కూడా భూమిలో పాతి పెట్టడం జరుగుతుంది. కానీ అతను మునుపటి కంటే ఇప్పుడు మరింత మహోన్నతుడుగా, ఓ కొత్త జీవిత రూపంలో ప్రస్ఫుటమయ్యేందుకు, ఈ విశ్వంలో తిరిగి ఓ ఉత్తమమైన స్థానాన్ని పొందేందుకు, దేవుని ఉద్యానవనంలో మహిమాన్వితమైన వృక్షంలా మారేందుకు పూడ్చబడతాడు.

దీని ద్వారా స్వర్గ నరకాల వ్యవహారాన్ని అర్థం చేసుకోవచ్చు. నరకం ఓ చెడిపోయిన భూమి లాంటిది. అక్కడ కుళ్ళిపోయిన విత్తనాలు విసిరి వేయబడతాయి. దానికి విరుద్ధంగా స్వర్గం అత్యుత్తమమైన సారవంతమైన భూమి లాంటిది అక్కడ ఉత్తమ విత్తనాలన్నిటినీ ఏర్చి సమీకృతం చేయడం జరుగుతుంది. తద్వారా అవి ఓ పచ్చని పంటగా పెరిగి అత్యుత్తమమైన అనుకూలమైన వాతావరణంలో వెల్లి విరుస్తాయి.

# 21. తదుపరి పేరా గ్రాఫ్

ఇది ఒక నవలా రచయితకు సంబంధించిన కథ. అతను ఓ నవల రాశాడు. అది అతిపెద్ద నిడివి గలది. దాన్ని చూసి అతని స్నేహితుల్లో ఒకడు, వామ్మో! ఇంత సుదీర్ఘమైన నవల, దీన్ని రాస్తూ రాస్తూ నువ్వు అలసిపోలేదూ అన్నాడు. దానికి నవలా రచయిత వెంటనే ఇలా సమాధానమిచ్చాడు: ససేమిరా, నా దృష్టి ఎప్పుడూ తదుపరి పేరాగ్రాఫ్ పైనే ఉండేది.

మనిషి జీవితం కూడా అలసటకు గురి చేసే ఓ సుదీర్ఘమైన గాథ. మన విజయాలు వైఫల్యాల సంఘటనలతో అది నిత్యం వ్రాయబడుతూ ఉంటుంది. ఈ సుదీర్ఘమైన శుష్క మైన గాధను నిరంతరం ఆసక్తిగా మలిచేందుకు ఒకే ఒక మార్గం ఉంది. అదేమిటంటే మనిషి దృష్టి ఎల్లప్పుడూ ఆ కథ తదుపరి పేరాగ్రాఫ్ పై ఉండాలి.

పరలోక దృష్ట్యా కూడా ఈ విషయం సరైనదే. ఒక వ్యక్తి ప్రస్తుత ప్రపంచంలో సత్యానికి అనుగుణంగా జీవితం గడిపేందుకు నిర్ణయించుకుంటే, ఏది చెయ్యాలో అదే చేస్తాడు. ఏది చేయకూడదో దాన్ని విస్మరిస్తాడు. అలాంటి వ్యక్తికి అతి త్వరలోనే అతను పొందేందుకు బదులు కోల్పోయే మార్గాన్ని అవలంబించుకున్నాడనీ, ప్రస్తుత ప్రపంచంలో తన ప్రయత్నాలు త్యాగాలకు ప్రతిఫలం లభించదని తెలిసిపోతుంది.

అతను ఎవరినైతే కలపాలనుకున్నాడో వారు ఫిర్యాదులు చేసి అతన్నుండి విడిపోతారు. ఎవరినైతే తన సన్నిహితులుగా భావించాడో వారు అతన్ని వీడుతారు ఎవరి కోసమైతే తన జీవితాన్ని తృణం గా

పెట్టాడో వారి నుండి నేరారోపణల బహుమతులు మాత్రమే అందుకుంటాడు. ఇతరులు అతని కన్నా తక్కువ కష్ట పడి తమ “ప్యాలెస్” ను నిర్మించుకుంటారు. అతని పరిస్థితి ఏమిటంటే వారి కన్నా ఎక్కువ కష్టపడి పనిచేసినప్పటికీ అతని “గుడిసె” కూడా రూపొందదు.

అలాంటి పరిస్థితిలో సత్యం పై స్థిరంగా ఉండేందుకు ఒకే ఒక్క మార్గం. అదేమిటంటే మనిషి పరలోకం పై దృష్టి పెట్టాలి. అతని దృష్టి కథకు ముందుకు తీసుకు వెళ్ళే “తదుపరి పేరా గ్రాఫ్” పై ఉండాలి.

నేటి “లేమి”కి బదులు రేపటి “లాభం” పై దృష్టి పెట్టి రేపటిని పొందేందుకు తన నేటిని విస్మరించే వ్యక్తికే, ఏదైనా గొప్ప విజయం వరించేది.

## 14వ భాగం

# దేవుని పిలుపు

# 1. దైవ సందేశకర్త

ఒక శాస్త్రవేత్త ఒక బిల్డింగు లోపల ఉన్నాడు. అయితే కొన్ని క్షణాల్లోనే అక్కడ ఉపద్రవం రానుందని అతని వద్ద ఉన్న పరికరాలు తెలియజేస్తాయి. మరోవైపు భవనం లోపల మరికొన్ని మానవ పరమైన సమస్యలు ఉన్నాయనే విషయాన్నీ కనుగొంటాడు. అలాంటి పరిస్థితిలో శాస్త్రవేత్త ఏం చేస్తాడు? ఆ సమయంలో ఇతర సమస్యలు అతని దృష్టిలో అల్పమైపోతాయి. అతను వాటిని మర్చిపోయి, ఒకే ఒక్క కేక వేస్తాడు: ఓ ప్రజలారా! కొన్ని క్షణాల్లో ఓ పెద్ద విలయం ఈ భవనాన్ని కూల్చివేయనుంది, మీరంతా వెంటనే భవనం నుండి బయటికి రావాలని హెచ్చరిస్తాడు. శాస్త్రవేత్త ఆ సమయంలో భవన సమస్యలపై ఉపన్యాసాలు ఇవ్వడు కేవలం భవనాన్ని వీడడం పైనే ప్రచారం చేస్తాడు.

ఇప్పుడు మరొక ఉదాహరణను తీసుకోండి. విశ్వంలోని ఒక స్థానం వద్ద నిలబడి ఉన్న ఓ వ్యక్తిని ఊహించుకోండి, అక్కడి నుండి అతను ఒక వైపు మన ప్రస్తుత ప్రపంచాన్ని మరొకవైపు స్వర్గపు ఉద్యానవనాలు నరకాగ్ని యొక్క దృశ్యాలను స్పష్టంగా చూస్తున్నాడు. అలాంటి వ్యక్తి ఆ సమయంలో ఏం చేస్తాడు? ఏ విషయాన్ని సంబంధించి ప్రజలకు అప్రమత్తం చేయదలుస్తాడు?

కచ్చితంగా అతను ప్రాపంచిక సమస్యలపై ఉపన్యాసాలు ఇవ్వడమో లేదా ప్రజలకు వారి సాంస్కృతిక శ్రేయస్సుకై చిట్కాలను చెప్పడమో చేయడు. అతని వద్ద చెప్పేందుకు అతిపెద్ద విషయం ఏదైనా ఉంటే అది కేవలం, ఓ ప్రజలారా! నరకాగ్ని నుండి రక్షించుకోండి మిమ్మల్ని మీరు స్వర్గానికి అర్హులుగా చేసుకోండి అనేదే అయి ఉంటుంది.

ఓ పెద్ద తీవ్రమైన ఉపద్రవం మరికొన్ని క్షణాల్లో భవనాన్ని కూల్చివేయనుందనే విషయం గురించి తెలియకపోతే అతను ఇతర విషయాలను సమస్యలుగా పరిగణించవచ్చు. కానీ ఉపద్రవం రావడాన్ని చూసిన వ్యక్తికి ఆ ఉపద్రవం తప్ప మరే విషయం గుర్తుండదు. తుదకు అతను సాహిత్య కోణానికి అనుగుణంగా, ప్రజలారా! ఓ పెద్ద ఉపద్రవం రాబోతుంది, మిమ్మల్ని మీరు ఆ ఉపద్రవం నుండి కాపాడుకోండి. అనే ఆ వాక్యాన్ని మలిచే విషయాన్ని కూడా మరిచిపోయి, కేవలం ఉపద్రవం, ఉపద్రవం అంటూ కేకలు వేస్తూ పరిగెత్తుతాడు.

దేవుని సందేశకర్త విషయం కూడా ఇలాంటిదే. దేవుని సందేశకర్త ఎవరంటే: అతను పరదా ఆవల వెదజల్లుతుండే స్వర్గపు పరిమళాన్ని ఆస్వాదిస్తుంటాడు. నరకపు మండే అగ్ని జ్వాలలను తన కళ్ళారా చూస్తూ ఉంటాడు. అలాంటి వ్యక్తి ఖచ్చితంగా పరలోకం గురించి మాత్రమే మాట్లాడుతాడు. ఇతర విషయాలన్నీ, అతని మనోమస్థిష్కాల నుండి వాటి ఉనికే లేనట్లుగా తొలగిపోతాయి.

## 2. కర్తవ్య నిర్వహణ

జీవితంలో అత్యంత శక్తివంతమైన భావన భయాందోళనపు భావనే. భయాందోళన యొక్క భావన మనిషి ఆలోచన ఆచరణా సామర్థ్యాలను మేల్కొలిపే విధంగా ఇతర విషయాలేవి అతన్ని మేల్కొల్ప జాలవు.

ఈ ప్రపంచంలోని కార్యాచరణలన్నీ ఏదో ఒక భయాందోళన ఫలితం గానే జరుగుతాయి. ఆర్థిక దారిద్రపు భయం, అవమానపు భయం, ఆధిపత్య శక్తుల భయం, బలమైన శత్రువుని భయం లేదా మరేదైనా భయం వగైరా. ప్రతి వ్యక్తి తనకు తెలిసినా తెలియకపోయినా ఏదో ఒక కనిపించే లేదా కనిపించని భయంతో ప్రవర్తిస్తాడు.

కానీ ఇవన్నీ బూటకపు భయాలే. మనిషిని మేల్కొల్పాల్సిన అసలైన భయం, దైవ భీతి మాత్రమే. మనిషి దేవునికే భయపడాలి, అతను తన ఆందోళనలన్నిటినీ అతనికే అంకితం చేయాలి. ఇతరత్రా భయాందోళనల కారణంగా వెల్లువెత్తిన కార్యాలన్నీ అధర్మమైనవే. కేవలం దైవభీతి ప్రాతిపదికన ఏర్పడిన కార్యమే నిజమైన కార్యం.

దైవం అన్నిటినీ సృష్టించాడు. ఆయనే సర్వస్వానికి అధిపతి, అన్ని రకాల అధికారాలు అతని వద్ద ఉన్నాయి. మనిషి ఒక్క దేవునికి మాత్రమే భయపడేందుకు ఈ విషయం చాలు. కానీ విషయం ఇది మాత్రమే కాదు ఇంత కన్నా ఘోరమైన విషయం ఏమిటంటే: దైవం మానవున్ని కేవలం సృష్టించి వదిలియలేదు అతను తుదకు అందరికీ తన దగ్గరకు పిలుస్తాడు. ఆ రోజు ఆయన అతని మాటలకు చర్యలకు లెక్క తీసుకుంటాడు. ప్రతి ఒక్కరూ తమ జీవిత కర్మల ప్రకారం మంచి లేక చెడు ప్రతిఫలాన్ని పొందుతారు.

సంఘటన యొక్క ఈ కోణం జీవిత వ్యవహారాన్ని మరింత కఠినతరం చేస్తుంది. కనుక చేయాల్సిందేమిటంటే, మనిషి తనను తాను దైవానికి అప్పగించుకోవాలి, అలా చెయ్యకపోతే అతను కఠినమైన శిక్ష నుండి తప్పించుకోలేడు.

చేయాల్సిన పని ఏమిటి? అంటే ఈ ప్రశ్నకు సమాధానం ఒక్కటే, మిమ్మల్ని మీరు, ఇతర దైవ దాసులను నరకాగ్ని జ్వాలల నుండి కాపాడుకునేందుకు ప్రయత్నం చేయాలి. దేవుని ప్రవక్తలు ఏ జీవిత వాస్తవాన్నయితే తెలిపారో, దానికి అనుగుణంగా జీవితంలోని అసలు సమస్య, మనిషి పరలోకంలో దేవుని శిక్ష నుండి రక్షించబడాలి. రాబోయే

దినం ఏర్పడే తీవ్రతల నుండి తమను తాము కాపాడుకుంటూ ఇతర మానవాళిని దాని నుండి రక్షించేందుకు హితబోధలు గరపాలి. ఇదే ప్రస్తుత ప్రపంచంలో చేయాల్సిన అసలు పని. ఇక మనం ఆశించే విషయాలన్నీ ఈ పనికి ఫలితం గానే లభిస్తాయి.

## 3. ఆదరణ లో దాగి వున్న రహస్యం

బెంజమిన్ ఫ్రాంక్లిన్ (Benjamin Franklin) తన బాల్యంలో అవివేకత తెలివితక్కువ తనంలో పేరు పడిన వాడు. కానీ ఆ తరువాత అతను అమెరికా నుండి ఫ్రాన్స్ లో రాయబారిగా పంపబడే స్థాయికి చేరుకున్నాడు. అతని విజయ రహస్యం ఏమిటని అడిగితే, ప్రజలు తమకు వ్యతిరేకమైన విమర్శలకు కోపోద్రిక్తులవుతారనే విషయాన్ని తన అనుభవాల ద్వారా తెలుసుకున్నాడు. కనుక అతను ఎవరికీ వ్యతిరేకంగా ఏ తప్పునూ చెప్పననీ, అందరి మంచి గుణాలనే ప్రస్తావిస్తానని నిర్ణయించుకున్నాడు.

I will speak ill of no man, and speak all the good I know of everybody.

సూత్రప్రాయమైన మనిషి ఎల్లప్పుడూ అందరి దృష్టిలో ద్వేషిగా నిలబడతాడు, నిబద్ధతలేని వ్యక్తి ప్రజల దృష్టిలో ఎక్కువ ప్రజాదరణ పొందేందుకు కారణం ఇదే. నియమ బద్ధుడైన వ్యక్తి అతను ఎవరికైనా అనుకూలంగా లేదా వ్యతిరేకంగా ఉన్నప్పటికీ ఎల్లప్పుడూ సత్యమే పలుకుతాడు. కానీ నియమ బద్ధుడు కాని మనిషి సందర్భోచితంగా ప్రజలను సంతోష పరిచే మాటలను అందరి ఇష్టానికి అనుగుణమైన మాటలను పలికి అందరి దృష్టిలో ఆదరణను కూడగట్టుకుంటాడు.

ఈ పద్ధతి వ్యాపారవేత్తకు కచ్చితంగా ఉపయోగపడుతుంది. కానీ ఒక సందేశకర్త, సంస్కరణా ప్రదాతకు విషంతో సమానమైనది. ఇలాంటి మాటలు మాట్లాడే వ్యక్తిలో, షరియత్ భాషలో కపటుని పిలువబడేటు వంటి వ్యక్తి స్వభావం జనిస్తుంది. అలాంటి వ్యక్తి లోపలి నుండి ఒకలా బయటి నుండి మరోలా ఉంటాడు. అతను మనసులో ఒక విషయాన్ని సత్యంగా భావించినప్పటికీ, తన నోటితో దానికి వ్యతిరేకంగా మాట్లాడుతాడు. అతని బుద్ధి అతనికి ఓ మార్గం వైపు నిర్దేశనం చేస్తే అతను కేవలం తన నాయకత్వాన్ని కొనసాగించుకునేందుకు ప్రజల ముందు మరో విధమైన మార్గాన్ని సూచిస్తాడు. అతని కంటికి ఏ విషయం అయితే కటిక చీకటిగా కనిపిస్తుందో దాన్ని తన నోటి ద్వారా వెలుగుగా మలిచి చూపిస్తాడు. ఇలాంటి వ్యక్తి చూడటానికి అతను ఎంతో సజీవంగా సంతోషంగా కనిపిస్తున్నప్పటికీ వాస్తవ పరంగా అతను మరణించిన వ్యక్తికి సమానం.

సందేశకర్త దేవుని రాయబారి. ప్రాపంచిక ప్రభుత్వాల రాయబారుల్లో దేవుని రాయబారిలో చాలా వ్యత్యాసం ఉంటుంది. ప్రాపంచిక ప్రభుత్వ రాయబారి ప్రజలను సంతోషపరిచే మాటలు చెప్పేందుకు పంపబడతాడు. కానీ దేవుని రాయబారి ప్రజల ముందు దైవాన్ని సంతోషపెట్టే మాటలను చెప్పేందుకు వస్తాడు. ఒకడు ప్రయోజనాన్ని ముందు పెట్టి మాట్లాడుతాడు. మరొకడు సత్యసంధత ప్రాతిపదికన మాట్లాడుతాడు. దానివల్ల అతను ప్రజల మధ్య ఆదరణ పొందక పోయినప్పటికీ...

# 4. సందేశకర్త ఎవరు?

సందేశ దాత కేవలం దేవుని సందేశాన్ని చేరవేసేవాడు మాత్రమే, ప్రవక్త కాదు. దేవుని మాటేమిటో అతను అదే చెప్పాల్సి ఉంటుంది. అసత్యంతో కలగాపులగమైన విషయాలకు అతీతంగా కేవలం సత్యాన్నే ముందుంచాల్సి ఉంటుంది. దైవ సందేశం అంటే దేవుని దాసుల ముందు దేవుని ప్రాతినిథ్యం వహించడమే. ఈ దేవుని ప్రాతినిథ్యం ఎప్పటికీ సమర్థింపు కలగాపులగాలతో సాధ్యపడదు.

రేడియో సెట్ చెల్లాచెదురుగా పడి ఉన్న నిశ్శబ్ద ప్రసారాలను ధ్వని తరంగంలో మార్చే ఒక పరికరం లాంటిది. అది వాతావరణం లోని కనిపించని తరంగాలను పదాలుగా మార్చుతుంది. సత్య సందేశకుని వ్యవహారాన్ని అర్థం చేసుకునేందుకు ఇది ఒక భౌతిక దుష్టాంతం వంటిది. రేడియో సెట్ చేసే పనే సందేశ కర్త చేసేది కూడా. తేడా ఏమిటంటే మొదటిది తన పని ఒక ఆత్మలేని యంత్రాంగం రూపంలో నిర్వర్తిస్తుంది. సందేశకర్త ఒక సజీవ మానవుని రూపంలో దాన్ని నిర్వర్తిస్తాడు.

ఎవరి పైనైతే దివ్య ఖురాన్ సరికొత్తగా ప్రభవింపబడుతున్న విధంగా దాని భావాలు అతని పై వెల్లడవుతాయో అతనే సందేశకర్త కాగలుగుతాడు. ఎవరికైతే ఈ విశ్వం జిబ్రయీల్ అమీన్ యొక్క ప్రతినిధిగా మారుతుందో అతనే సందేశకర్త కాగలడు. రేడియో సెట్ ప్రసార సందేశాన్ని స్వీకరించే విధంగా దేవుని ఈ ప్రపంచంలో దైవ సందేశాన్ని స్వీకరించగలవాడే సందేశకర్త కాగలుగుతాడు. శాస్త్రవేత్త ఈ విశ్వంలో ప్రకృతి శాసనాన్ని చదువుతాడు. ఈ విశ్వంలో దైవిక శాసనాన్ని చదవ గలవాడనే సందేశకర్త కాగలడు.

సందేశం అంటే దైవ సంభాషణను మానవ సంభాషణలో మలచడమే. సందేశం అంటే ఈ విశ్వంలో నిశ్శబ్ద రూపంలో ప్రసారమయ్యే దేవుని కీర్తి ప్రస్తుతులను పదాల రూపం తొడిగించడమే. సత్యాన్ని పూర్తిగా స్పష్టమైన రూపంలో చూపించబడేదే సందేశం. కానీ సత్య సంధతను స్పష్టం చేసేందుకు సందేశ కర్త కూడా స్వయంగా "స్పష్టమైన భీతిగొలిపే వాడి" గా మారిపోవాల్సి ఉంటుంది. సందేశకర్త గా మారాలంటే ఎల్లప్పుడూ తనను తాను నశింప చేసుకోవాల్సి ఉంటుంది. తల్లి గర్భం నుండి పుట్టిన మనిషి నశించి అతనిలో నుండి ఓ కొత్త మనిషి బయటికి వస్తాడు అతనే సందేశకర్త. సందేశకర్త మనిషి రూపంలో అమానుషుడు. సందేశకర్త ప్రజల మధ్య ఉండి తనను తాను ప్రజల నుండి వేరు చేసుకుంటాడు. అప్పుడే అతను సందేశకర్తగా మారడం సాధ్యపడుతుంది.

సందేశ కర్తగా మారేందుకు తనను తాను నశింప చేసుకోవాలి. ధర్మాన్ని గర్వ కారణంగా చేసుకునేందుకు బదులు ధర్మాన్ని తన ధ్యేయంగా చేసుకోవాలి. ఆ తర్వాతే ఎవరికైనా సందేశ దాత స్థానం లభించేది. ఏ ధర్మం పట్లనైతే మీకు ఆసక్తి ఉంటుందో, ఆ ధర్మం ద్వారానే ఇతర వ్యక్తులకు ఆదర్శం లభిస్తుంది. ఏ ధర్మమైతే మీకు గర్వకారణంగా మారుతుందో ఆ ధర్మం పట్ల ఇతరులకు ఎలాంటి ఆసక్తి ఉండదు. సందేశం గర్వాతిశయం రెండూ ఒకే చోట మనగలగలేవు.

# 5. సందేశాత్మక నడవడి అవసరం

ఒక వ్యక్తి వ్యాపారిగా జీవించాలని నిర్ణయించుకున్నాడు. మరొక వ్యక్తి దాదాగిరీని తన వృత్తిగా ఎంచుకున్నాడు. అయితే ఇద్దరి నడవడి ఒకేలా ఎంత మాత్రం ఉండదు. వ్యాపారి యొక్క నైతికత ఓ విధంగా, మోసగాడి నైతికత మరో విధంగా ఉంటుంది. సందేశ దాత వ్యవహారం కూడా ఇలాంటిదే. ఏ వ్యక్తి లేక వర్గం సత్య సందేశకర్తగా మారుతారో వారి నడవడి కూడా దానికి అనుగుణంగా ఉండాల్సిన అవసరం ఉంది. అతను నోటితో తాను సందేశ దాత అని ప్రగల్భాలు పలికి తన నీతి నడవడికల ద్వారా సందేశరహితమైన పనులకు పాల్పడితే ప్రజల దృష్టిలో పరిహాసం పాలవుతాడు. పైగా ఓ సందేశకుడిగా తన స్థానాన్ని స్థిరపరచుకోలేడు.

సందేశ దాత, సందేశ గ్రహీత మధ్య సందేశానికి అతీతమైన వివాదాలు లేవనెత్తకుండా ఉండడం అత్యంత ఆవశ్యకం. సందేశ రహితమైన వివాదాలు సందేశ దాత తన సందేశాన్ని అందించే, తద్వారా సందేశ గ్రహీత దాన్ని సాదరంగా సానుభూతితో వినే వాతావరణాన్నే కోల్పోయేలా చేస్తాయి.

ఈ సందేశాత్మక వాతావరణం సందేశ దాత నుండి ఓ పెద్ద మూల్యాన్ని ఆశిస్తుంది. ఆ మూల్యమే సహనం. ఓ సందేశ దాత తన పై వచ్చే ఆపదలు కష్టాలపై సహనం వహించేందుకు మానసికంగా సంసిద్ధమవ్వాల్సి ఉంటుంది. గురువైన ఏసు క్రీస్తు ఉటంకించిన ఉపమానం దృష్ట్యా, సందేశ గ్రహీత అతని చొక్కాను లాగితే అతని జుబ్బాను కూడా ఇచ్చేందుకు వెనుకాడకూడదు. సందేశ గ్రహీత మిమ్మల్ని

ఓ రెండు మైళ్ళు నడవమని బలవంత పెడితే, మీరు నాలుగు మైళ్ళ దూరం నడిచేందుకు సిద్ధమవ్వాలి. తద్వారా అసంబంధితమైన గొడవలు తలెత్తకుండా ఇద్దరి మధ్య వినే వినిపించే వాతావరణం సమసి పోకుండా ఉండాలి.

తల్లి తన బిడ్డకు మందు తినిపించాలనుకుంటే, ఆ సమయంలో బిడ్డ మరో విషయమై మారాం చేయడం మొదలెడితే, తల్లి బిడ్డ మొండితనానికి అడ్డుపడితే, మందు తినిపించాల్సిన తన పని ఆగిపోయి తల్లి బిడ్డల మధ్య అసంబంధితమైన సమస్యపై వివాదం తలెత్తుతుంది. అలాగే సందేశకర్త, సందేశ గ్రహీత చేసే ప్రతి దాడిని సహిస్తూ, పరస్పరం ఇరువురి మధ్య సమతుల్యమైన వాతావరణాన్ని ఏర్పరచుకుంటూ సందేశ దాత తన అసలు విషయాన్ని సందేశ గ్రహీత మనసులో పాదుకొల్పగలగాలి. ఎవరి మనోమస్తిష్కాల్లోనైతే సందేశ కార్య స్ఫూర్తి, చైతన్యం మసకబారి పోతుందో, తమ సందేశాత్మకమైన కర్తవ్యాన్ని కోల్పోయి, ఇతర జాతుల మాదిరిగా కేవలం ఒక జాతిగా మిగిలిపోతారో వారే సందేశ గ్రహీత అయిన వర్గంలో ఇతరత్రా విషయాలపై సంఘర్షణా వాతావరణాన్ని సృష్టిస్తారు.

ప్రస్తుత కాలంలో ముస్లింలలో సందేశాత్మకమైన స్ఫూర్తి కనుమరుగైపోయింది. ఆ కారణం చేతనే వారి కార్యకలాపాలన్నీ జాతి పరమైన కార్యాలుగా మారిపోయాయి. ఈ వైఖరి ముస్లింలకు దేవుని సహాయం లభించకుండా చేసింది. ఎందుకంటే దైవ సహాయం దైవం వైపు పిలిచే వారికే లభిస్తుంది తప్ప జాతి పరమైన సంఘర్షణలు చేసే వారికి ఎంత మాత్రం కాదు.

# 6. మార్గదర్శకుని అవసరం

మనకు ఆకలైనప్పుడు ఆకలిని తీర్చుకోవడానికి ప్రయత్నిస్తాం. దాహమయినప్పుడు దాహార్తిని తీర్చుకునే ప్రక్రియ చేపడతాము. అయితే ఇక్కడ మన ఆకలిని తీర్చే ఆహారం, దాహాన్ని తీర్చేందుకు నీరు ఉందనే విషయం బోధపడుతుంది. ఇదే విషయం సత్యానికీ వర్తిస్తుంది. మానవుడు అనాది నుండి సత్యాన్వేషణ లోనే ఉన్నాడు కనుక మనిషి అవగాహన చేసుకునేందుకు ఈ ప్రపంచంలో సత్యం ఉందనే విషయం ఈ అన్వేషణ ద్వారా రుజువవుతుంది. అయితే సత్యం అన్నపానీయాల కన్నా అతి ప్రధానమైనది. మన చిన్న అవసరాలకు ఈ ప్రపంచంలో సమాధానం దొరికినప్పుడు పెద్ద అవసరాలకు సమాధానం ఎందుకు సాధ్యపడదు...

సత్యశోధన అంటే స్వీయ శోధనే. మనిషి అకస్మాత్తుగా ఒక రోజు పుడతాడు. అయితే ఈ జన్మను సొంతంగా పొంద లేదు. తనకన్నా ముందే ఉనికిలో ఉన్న ఈ ప్రపంచంలో ఓ 50 ,60 ఏళ్ళు జీవిస్తాడు ఆపై చనిపోతాడు. మరణం తర్వాత అతని గమ్యమేమిటో అతనికే తెలియదు. జీవన్మరణాల ఈ వాస్తవికతను శోధించడాన్నే సత్యశోధన గా పేర్కొంటాం.

అయితే మనిషి అన్నపానియాలను గ్రహించినంత సులభంగా సత్యాన్ని గ్రహించలేడు. వాస్తవంగా సత్యం శాశ్వతమైనది, అపరిమితమైనది. అది శాశ్వతం, సుస్థిరం కాకపోతే సత్యమే కాజాలదు. కానీ మనిషి ఆయుషు, అతని బుద్ధీ జ్ఞానాలు రెండూ పరిమితమైనవి.. పరిమితమైన జ్ఞానం అపరిమిత సత్యాన్ని గ్రహించ జాలదు, శాశ్వత సత్యాన్ని కనుగొనలేదు.

సత్యాన్ని స్వయంగా చేరుకోలేని ఈ అసమర్థతే మనిషికి సత్యాన్ని తెలుసుకోవాలంటే ప్రవక్తల అవసరమని రుజువు చేస్తుంది. ప్రవక్తత్వం అంటే ఏమిటి? ఒక వ్యక్తి తనంతట తాను చేరుకోలేని స్థాయికి చేర్చగలిగేదే...ఏ సత్యాన్నయితే అతను తన ప్రయత్నాల ద్వారా శోధించలేకపోయాడో, అది దానంతట అదే ప్రస్ఫుటమవడమే ప్రవక్తత్వం

ప్రవక్తల ద్వారా, దేవుడు ప్రజలకు సత్యాన్ని ముందుగానే తెలుసుకునేలా చేస్తాడు. ప్రస్తుత పరీక్షా సమయం ముగియకముందే అతను ప్రతి వ్యక్తికి స్వతహాగా తెలియపరుస్తాడు. ప్రపంచంలోని ప్రతిదీ అసంకల్పితంగా దైవ విధేయతను పాటిస్తుంటే మనిషి సంకల్పితంగా ఈ పని చేయాలనేదే ప్రవక్తల ఉద్దేశం. అతను తన స్వేఛ్ఛా ఎంపికల ద్వారా దైవానికి అంకితమైపోవాలన్నదే వారి ఉద్దేశం. దైవ స్వేచ్ఛ అతనికి లభించినప్పటికీ, తన స్వయాన్ని దైవం ముందు స్వతహాగా సమర్పించిన వానికే స్వర్గ ప్రాప్తి కలుగుతుంది .స్వేచ్ఛను పొంది స్వయం కృతాపరాధానికి పాల్పడిన వానికి నరక జ్వాలలే శరణ్యం...

## 7. దైవ సందేశకర్త

దైవ సందేశకర్త గా మారడం అంటే దైవ సందేశాన్ని చేరవేసే ప్రవక్తగా మారడమే. ఎవరైతే దైవాన్ని పొంది, దైవం ద్వారా విని మాట్లాడుతాడో అతనే దైవ సందేశకుడు గా మార గలుగుతాడు.

దైవం వాక్యాల రూపంలో కూడా మాట్లాడుతాడు. వాక్యరహితమైన రూపంలో కూడా. దైవం చేసే వాక్కుపరమైన సంభాషణ ప్రవక్తల కొరకే ప్రత్యేకం. అది ప్రవక్త ముహమ్మద్ పై అంతమైంది. ప్రస్తుత ప్రపంచంలో ఇక దైవం ఎవరితో వాక్కు భాషలో మాట్లాడడు.

కానీ వాక్యరహితమైన దేవుని సంభాషణ నేటికీ కొనసాగుతూనే ఉంది. ఒక వ్యక్తి ప్రవక్త అయ్యేందుకు అతని వద్దకు వాక్కుపరమైన దేవుని సందేశం చేరాల్సిన అవసరం ఎలాగైతే ఉందో, అలాగే ఎవరైతే దేవుని వాక్య రహితమైన సంభాషణను స్వీకరిస్తాడో, ఎవరికైతే దేవుని తరపు నుండి నిరంతరం వాక్యరహితమైన సంభాషణ లభిస్తుందో అతనే సందేశకర్తగా మారగలడు. ఏ వ్యక్తి వహీ లేకుండా ప్రవక్త కాజాలడు. అలాగే దేవుని వాక్య రహితమైన సంభాషణను చేరుకోలేని వాడు కూడా సందేశకర్త కాజాలడు.

దైవం వాయువులను తన రాయబారిగా చేసి పంపుతాడు. అలాగే పక్షుల రూపంలో తన రాగాన్ని ఆలపింప చేస్తాడు. సముద్రాల ద్వారా తన స్వరాన్ని ఉచ్చరిస్తాడు. సూర్యుని కాంతి ద్వారా తన చిత్తాన్ని తెలియజేస్తాడు. ఎవరైతే ఈ ప్రకటనలను విని వాటిని ఇతరులకు తెలియజేసేందుకు కంకణం కట్టుకుంటాడో అతనే దైవ సందేశకర్త కాగలడు. వాటికి అతీతంగా ఎవరైతే దైవ సందేశ కర్తగా గొప్పలు చెప్పుకుంటూ నిలబడతాడో, అతను దేవుని దృష్టిలో దోషిగా మిగిలి పోతాడు తప్ప దైవ సందేశకర్త కాజాలడు.

ఓ దేవా! ఇతను నీ దాసుడు. నీ నుండి పొందిన దాన్ని ఇతరులకు చేరవేయడానికి నిలబడ్డాడనీ, ఎవరి గురించయితే దేవుని దూతలు సాక్ష్యం ఇస్తారో అతనే అసలైన సందేశకర్త. నీవు సప్తాకాశాల ద్వారా ఏ వాస్తవాన్ని అయితే వ్యక్తీకరించ దలిచావో దాన్ని అతను విని నీ దాసులకు వినిపించాడు. నీవు ఏ సూర్యచంద్రుల ద్వారానైతే నీ మార్గదర్శకత్వాన్ని వెల్లడించావో దాన్ని నీ దాసుడు గుర్తించి ప్రజలకు ప్రబోధించాడు. నీవు వృక్షాలు పర్వతాల ద్వారా ఏ అభీష్టాన్ని ఉదహరించదలిచావో

దాన్ని గుర్తించి ప్రజలకు తెలియజేశాడు.

సందేశ ప్రక్రియ ఓ అత్యంత సజీవమైన ప్రక్రియ. ఒక సందేశకుడు ప్రతిరోజు కొత్త విషయాన్ని కనుగొనాలి. ప్రతిరోజు దేవుని నుండి కొత్త ఆశీర్వాదాన్ని పొందాలి. ఈ విశ్వమంతా అతనికి అంతులేని వడ్డించే విస్తరిగా మారిపోవాలి. అలా కాకపోతే సత్య సందేశ కర్త స్తబ్దతకు లోనవుతాడు. ఎవరైతే స్తబ్దతకు లోనవుతాడో అతను మృత్యువుకి చేరువవుతాడు. ఇక అలాంటి వ్యక్తి ఇతరులకు ఏ విధమైన జీవిత సందేశాన్ని అందించగలడు?

## 8. అపార్థం చేసుకోకండి

మోషే, అహరోన్లు ఈజిప్టు లోని ఫరో ముందు ఏకేశ్వరోపాసనా సందేశాన్ని వినిపించినప్పుడు అతనిలా అన్నాడు:

**వీరిద్దరూ భూమిలో తమ గొప్పతనాన్ని చాటుకోవాల నుకుంటున్నారు. (10:78)**

మోషే తన ప్రసంగంలో కేవలం దైవ ఔన్నత్యాన్ని ప్రకటిస్తే, ఫిరౌను దాన్ని ఎందుకు మోషే అతని సోదరుడు స్వతహాగా తమ గొప్పతనాన్ని చాటుకోవాలనుకుంటున్నాడని అర్థం చేసుకున్నాడు? దేవుని గొప్పతనాన్ని సందేశకర్తల కీర్తికాంక్షగా అర్థం చేసుకున్నాడు.

దానికి కారణం, ఫరోకు దేవుని గొప్పతనం గురించి తెలియకపోవడమే. అతనికి కేవలం మానవ గొప్పతనం గురించి మాత్రమే తెలుసు. మానవుల కీర్తి, ఘనతల గురించి మాత్రమే తెలిసిన అతనికి దైవం ఎంత గొప్ప వాడో తెలియలేకపోయింది .

అలాంటి వ్యక్తుల స్పందన ఎప్పుడూ అదే రూపంలో ఉంటుంది. భగవంతుని గొప్పతనం గురించి వారికి వర్ణించినప్పుడు, సందేశ కర్తయే స్వతహాగా తన గొప్పతనాన్ని ప్రకటించుకుంటున్నాడని అపార్థం చేసుకోవడం తప్ప మరో అర్థాన్ని గ్రహించలేరు.

అసలు నిజం వారికి తెలియదు. దేనిపైనైతే వారి ప్రియప్రదమైన వ్యక్తిత్వాల ముద్ర పడి ఉంటుందో ఆ నిజం గురించి మాత్రమే వారికి అవగాహన ఉంటుంది. కనుక సందేశకర్త వారి ముందు భగవంతుని ముద్ర వేసిన స్వచ్ఛమైన సత్యాన్ని చెప్పినప్పుడు, వారు దాన్ని గుర్తించలేరు. దాన్ని సందేశకర్త ఆధిక్య భావనగా తలచుకొని విస్మరిస్తారు.

వారు అత్యున్నతమైన సత్యాన్ని అవగాహన చేసుకోలేరు. ఏ సత్యమైతే వారి జాతి ప్రయోజనాలతో ముడిపడి ఉందో దాని గురించి మాత్రమే వారికి తెలుసు. కనుక సందేశకర్త అత్యున్నతమైన సత్య సంధత గురించి వారి ముందు ప్రకటించినప్పుడు వారు దాన్ని విని ఆందోళనకు గురవుతారు. వారి జాతి ఆశయాలకు అతీతమైన మరో సత్యం కూడా ఉంటుందనే విషయాన్ని వారు అర్థం చేసుకోలేరు.

అలాంటి వ్యక్తులు తమ అజ్ఞానపు అభియోగాన్ని సందేశకర్తపై మోపుతారు. అతను అహంకారానికి గురై ఉన్నాడంటూ, తన పేరు ప్రఖ్యాతులను కాంక్షిస్తున్నాడంటూ అతన్ని విస్మరిస్తారు. సందేశ కర్త దేవుని ఔన్నత్యాన్ని ప్రకటిస్తాడు కానీ అజ్ఞానపు వ్యక్తులు సందేశకర్త స్వయానా తన కీర్తినే కాంక్షిస్తున్నాడని భావిస్తారు. సందేశకర్త దైవ అస్తిత్వానికి సంబంధించిన అత్యద్భుతమైన కీర్తి ప్రస్తుతులను కొనయాడుతుంటే అజ్ఞానానికి గురై ఉన్న ప్రజలు తన స్వీయ కీర్తిలో

అతను నిమగ్నమై ఉన్నాడని అభిప్రాయ పడుతుంటారు. సందేశకర్త సత్య సంధతను నొక్కి చెబితే అవివేకులు అతను తన అహంభావాన్ని చాటుకుంటున్నాడని భావిస్తారు.

# 9. సత్య సందేశ పిలుపు

నేడు ప్రతి ఒక్కరూ సత్య సందేశ పేరును ఉపయోగిస్తున్నారు కానీ సత్య సందేశం అయితే ఇంకా ఉనికి లోకి రాలేదు. దానికి కారణం ప్రజలు తాము చెప్పే మాటలకు తగిన మూల్యాన్ని చెల్లించుకోజాలరు. ప్రతి వస్తువుకు ఒక ధర ఉంటుంది. సత్య సందేశానికి ఒక ధర ఉంది. దాన్ని చెల్లించుకోకపోతే సత్య సందేశం ఎన్నటికీ ఉనికిలోకి రాదు.

సత్య సందేశ కార్యాన్ని చేసేందుకు అత్యవసరమైన షరతు ఏమిటంటే, మనిషి అసత్యాన్ని వదిలివేయాలి... దేవుని గొప్పతనాన్ని కొనియాడేందుకు కంకణం కట్టుకొని మానవుల కీర్తి ప్రస్తుతులలో మునిగిపోవడం. పరలోకపు సందేశకుడిగా మారి ప్రాపంచిక ప్రయోజనాల కోసం జాతులతో సంఘర్షణ పడడం. శాశ్వతమైన సమస్యల విషయాలను వివరిస్తూ దాంతో పాటే తాత్కాలికమైన సమస్యల్లో కొట్టుమిట్టాడటం. ఇవన్నీ వైరుధ్యాలను కలిగి ఉన్న విషయాలు. ఎవరైతే తమలో వైరుధ్యాలను కలిగి ఉంటారో వారెప్పటికీ సత్య సందేశ దాతలుగా మనగలగలేరు.

ప్రజలు సత్య సందేశపు టైటిల్ తీసుకునేందుకు పరుగులంకిస్తారు కానీ దాని మూల్యాన్ని చెల్లించుకునేందుకు సిద్ధంగా లేరనే విషయాన్ని ఇటువంటి ప్రతి సంఘటన తెలియజేస్తుంది.

ప్రజలు వారి ఊహాత్మక వ్యక్తిత్వాలను ఎంతగా ప్రేమిస్తారంటే, వారిపై చిన్న విమర్శలను కూడా తట్టుకోలేరు. ప్రజలకు తమ ప్రాపంచిక స్వార్థ ప్రయోజనాలపై ఎంతగా ఆసక్తి ఉంటుందంటే వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకునేందుకు సిద్ధపడరు. ఏ జాతులయితే ఇస్లాం కారుణ్యపు సందేశ ప్రబోధనలకు అర్హులో వారితో భౌతిక పరమైన జాతి పరమైన సంఘర్షణలను లేవనెత్తి వారిలో ఇస్లాం నుండి ఎడబాటును సృష్టిస్తున్నారు. ఇలాంటి విషయాలతో పాటు సత్య సందేశ పేరును ప్రకటించుకోవడం అంటే మనిషి సత్య సందేశం వ్యవహారంలో సీరియస్ గా లేడన్న విషయం రుజువవుతుంది.

సత్య సందేశ పిలుపు శాశ్వత సత్యాల వైపునకు పిలిచే పిలుపు లాంటిది. సత్య సందేశ పిలుపు దైవం పరలోకాలకు సంబంధించిన పిలుపు. ఇది అత్యంత సున్నితమైన కార్యం. దీనితో పాటు మరే ఇతర కార్యాన్ని చేర్చలేము.

సత్య సందేశ కర్త ప్రజలకు మరణం గురించి ప్రళయ దిన భయంకరమైన సమస్యల నుండి అప్రమత్తం చేస్తాడు. అతనికి ప్రతి సంఘటనలో పరలోకపు చిత్రమే కనిపిస్తుంది. అతను ఎండ వేడిమి తీవ్రతను చూసినప్పుడు అందులో అతనికి నరకం యొక్క తీవ్రత కనిపిస్తోంది. అలాగే అతనికి ఆర్థిక ఇబ్బందులు తలెత్తినప్పుడు అతను దాన్ని పరలోకపు బాధను గుర్తించేదిగా తలచుకుంటాడు. అతను ప్రజలకు దౌర్జన్యానికి వ్యతిరేకంగా ఆర్తనాదాలు చేస్తూ చూసినప్పుడు, వారిని చూసి ఇలా అంటాడు: ప్రజలారా! మీకు మాట్లాడడానికి నోరు కూడా సహకరించలేని ఆ రోజును గుర్తుంచుకోండి. మీ గుండె

మంటలను చల్లార్చుకునేందుకు ఒక గ్లాసు నీరు కూడా అందని ఆ రోజును గుర్తించుకోండి.

# 10. పరలోక పిలుపు

ఒక సమస్య మనిషి మనసును శాసిస్తే మిగతా సమస్యలన్నీ అతని దృష్టిలో అదృశ్యమైపోతాయి. అతను తన ప్రత్యేక సమస్యనే అసలు సమస్యగా, అంతకుమించిన సమస్యలేవీ లేనట్లుగా ప్రచారం చేస్తాడు.

కారల్ మార్క్స్ మనసును ఆర్థిక సమస్య ఆవహించింది. ఫలితంగా అతను మతం, నైతికత, తత్వశాస్త్రం ఇతరత్రా విషయాలన్నిటినీ విస్మరించాడు. టాల్ స్టాయి మనసులో ''మానవత్వ'' భావన అత్యధికంగా రూపుదిద్దుకొంది. తను మానవత్వం గురించి పదేపదే ఎంతగా చెప్పుకొచ్చాడంటే ఇతరత్రా రాజకీయ, ఆర్థిక అంశాలకు ఎలాంటి ప్రాధాన్యత లేకపోయింది. భారతదేశంలో చాలామంది నాయకులు జాతీయ స్వాతంత్ర ఉద్యమ ఆలోచనలతో ప్రభావితమయ్యారు. ఫలితంగా ఇతర విషయాలన్నీ వారి దృష్టిలో అలక్ష్యపు ఖాతాలోకి వెళ్ళిపోయాయి.

వేరొక సందర్భంలో సందేశ కర్త వ్యవహారం కూడా ఇంచుమించు ఇలాంటిదే. సత్య సందేశకుని దృష్టిలో పరలోకం అత్యంత ముఖ్యమైనది అతను నరకాగ్నికి అమితంగా భయపడతాడు. స్వర్గాన్ని అమితంగా కోరుకుంటాడు. దీని సహజ పర్యవసానంగా అతని దృష్టిలో మిగతా సమస్యలన్నీ వాటి ఉనికి లేనట్లుగానే మారిపోతాయి.

కార్మికులు పారిశ్రామికవేత్తల సమస్యలు ఏమిటి? దేశంపై ఏ వ్యక్తి లేదా ఏ జాతి పరిపాలన కొనసాగుతుంది? పదవుల పంపకంలో ఎవరు ఎక్కువ వాటాను పొందుతున్నారు? ఎవరు తక్కువ వాటాను? ఏ జాతి ఇతర జాతికి వ్యతిరేకంగా దూకుడు ప్రణాళికలు రచిస్తోంది? ఇత్యాది విషయాలన్నీ సత్య సందేశకుని దృష్టిలో అప్రధానమైపోతాయి. ఏ విధంగానైతే సాధారణ నేతలకు మృత్యువు, తదనంతరం పరలోక సమస్యలు చెప్పుకోదగ్గవి కానటువంటివిగా మారుతాయో, అలాగే ఐహిక సమస్యలన్నీ అతని కోసం చెప్పుకోదగ్గవి కాని విధంగా మారిపోతాయి.

వాస్తవం ఏమంటే, ఇక్కడ రెండే రెండు పిలుపులు ఉన్నాయి. ఒకటి ప్రాపంచిక పిలుపు, మరొకటి పారలౌకిక పిలుపు. నేటి పిలుపుకర్తల పరిస్థితి ఏమిటంటే, వారు ప్రజలను ప్రపంచం వైపు పిలుస్తున్నారు. రాజకీయ ఆర్థిక సామాజిక ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన పరుస్తున్నారు. చూడడానికి వారిలో ఒకడు లౌకిక పరంగా మాట్లాడితే, మరొకడు మతపరమైన కోణంలో మాట్లాడుతున్నాడు. కానీ నిజానికి వాస్తవంగా అందరూ ఒక్కటే. ఎందుకంటే ప్రతి ఒక్కరూ ప్రాపంచిక సమస్యలపైనే తమ దృష్టిని కేంద్రీకృతం చేస్తున్నారు.

## 11. ఓ సున్నితమైన ప్రశ్న

ఆర్థర్ కొస్లర్ మృత్యువు వైపు వెళ్లే ప్రయాణాన్ని అజ్ఞాత దేశం వైపునకు ప్రయాణమని (unknown country) అంటాడు. వాస్తవం ఏమంటే మృత్యువు మన జీవితంలో అత్యంత విచిత్రమైన నిగూఢమైన ఘటన. ప్రతి మనిషి మరణించిన తర్వాత అతనెక్కడికి వెళతాడో తెలుసుకునే ఆత్రుతలో ఉంటాడు.

ఓ ప్రఖ్యాత అమెరికన్ మిషనరీ డాక్టర్ బెల్లీ గ్రాహం రచించిన ఆనంద రహస్యం (The secret of happiness) అనే పేరుగల ఓ పుస్తకం లో అతనిలా రాశాడు: ఓసారి నాకు ప్రపంచంలోని ఓ గొప్ప నాయకుడి నుండి ఓ అర్జెంటు మెసేజ్ వచ్చింది. అందులో వెంటనే తనను కలవమని రాసి ఉంది.

నేను వెంటనే బయలుదేరి ఆ చెప్పిన నాయకుడిని చేరుకున్నాను. అతని కార్యాలయంలో నేను ఆ నాయకున్ని కలిసినప్పుడు వెంటనే అతను నాకు ఓ ప్రత్యేక గదిలోకి తీసుకెళ్లాడు. నన్ను ఉద్దేశించి అత్యంత ప్రభావంతమైన స్వరంలో ఇలా అన్నాడు:

I am an old man. life has lost all meaning. I am ready to take a fateful leap in the unknown. Young man can you give me a Ray of hope..

నేనొక వృద్ధ వ్యక్తిని, జీవితం దాని సార్ధకాన్ని కోల్పోయింది. త్వరలో నేను ఓ తెలియని ప్రపంచంలోకి నిర్ణయాత్మకంగా దూసుకెళ్ళ బోతున్నాను. ఓ యువకుడా! నువ్వు నాకు ఏదైనా ఆశాకిరణాన్ని అందించగలవా?

మృత్యువు ప్రతి వ్యక్తిని వెంటాడుతుంది. బాల్యం, యుక్త వయసులో మనిషి దాన్ని మరిచిపోతాడు. కానీ అంతిమంగా విధి మనిషిని వెంటాడుతూనే ఉంటుంది. వృద్ధాప్యంలో మనిషి శక్తియుక్తులన్నీ క్షీణించినప్పుడు, అతి త్వరలోనే అతను చనిపోతాడని గ్రహిస్తాడు. అప్పుడు ఆ సమయంలో అతను మరణం తర్వాత ఏం జరుగుతుందో ఆలోచించాల్సిన పరిస్థితికి చేరుకుంటాడు. మరణానంతరం ఏర్పడే

పరిస్థితుల్లో అతని జీవితాన్ని దేదీప్యమానం చేసుకునేందుకు ఏదైనా ఆశా కిరణాన్ని పొందాలనే అన్వేషణలో ఉంటాడు.

వాస్తవం ఏమంటే దైవ ప్రవక్తలు ఈ ఆశా జ్యోతిని అందివ్వడానికే వచ్చారు. ప్రవక్తలు మనిషికి మరణం తర్వాత మరో శాశ్వతమైన, ప్రామాణికమైన ప్రపంచం ఉందని చెప్పారు. అంతకు ముందు తాను ప్రపంచంలో చేసిన సత్కర్మల ప్రకారం తన యోగ్యతను నిరూపించుకున్న వాడే మృత్యువు తర్వాత సంపూర్ణమైన ప్రపంచంలో ప్రవేశం పొందుతాడు.

నిజానికి మరణం జీవిత ముగింపు కాదు. మృత్యువు మరో ప్రపంచం వైపు దూసుకెళ్లే మార్గం. మృత్యువు ఒక జీవితం నుండి మరో జీవితానికి చేసే ప్రయాణం. ఎవరి మృత్యువైతే అతన్ని తన గమ్యస్థానానికి చేర్చేందుకు వారధిగా మారుతుందో అతనే విజయవంతమైన మనిషి.

## 12. సందేశకర్తగా మారేందుకు

మైకేల్ ఫెరాడే (Michael faraday) లారెన్స్ బ్రాగ్ (Lawrence bragg) ఆధునిక యుగంలోని అత్యంత విజయవంతమైన ఉపాధ్యాయులుగా పరిగణించ బడతారు. వీరిద్దరూ రాయల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లండన్ లో లెక్చర్లు ఇచ్చేవారు.

విజయవంతమైన లెక్చర్ లోని రహస్యం ఏమిటి అనే విషయమై వారిద్దరి జ్ఞాపకార్థములు కూడా ప్రచురితమయ్యాయి. వారిద్దరి అనుభవాల సారాంశంగా తలపించే ఒక వాక్యాన్ని వరుసగా ఇక్కడ ఉటంకిస్తున్నాము.

I am sorry to say that the generality of mankind cannot accompany us one short hour unless the path is strewn with flowers

దారంతా పూలతో నిండిపోతే తప్ప ఒక్క గంట కన్నా తక్కువ వ్యవధిలో కూడా  చాలా మంది మన సహ ప్రయాణికులు కాలేరని చెప్పడానికి చింతిస్తున్నాను.

The essential feature for success of the lecture is the emotional contact between the lecturer and the students

ఒక ఉపన్యాసం విజయవంతం కావడానికి ప్రధాన విషయం ఏమిటంటే, ఉపాధ్యాయునికి విద్యార్థికీ మధ్య భావోద్వేగ పరమైన సంబంధం ఏర్పడాలి.

సందేశ దాత సందేశ గ్రహీత మధ్య ఉండే సంబంధం కూడా అత్యంత సున్నితమైనది. ఆ సున్నితత్వాన్ని పరిగణలోకి తీసుకోకపోతే ఆ సంబంధం ఎంత మాత్రం  సాధ్యపడదు. మన సందేశ గ్రహీతను మన సహ ప్రయాణికునిగా మార్చేందుకు అతని మార్గంలో పువ్వులను వెదజల్లాల్సి ఉంటుంది. దారిలో ముళ్ళు రాళ్లను పేర్చితే సందేశ గ్రహీతను మన సహ ప్రయాణికుడిగా చేసుకోలేము.

అలాగే మనం  చెప్పే విషయాన్ని అతనికి  వినసొంపుగా చేసేందుకు దాన్ని ప్రభావంతమైన శైలిలో చెప్పాల్సి ఉంటుంది. మన మాట కేవలం ఒక శుష్క ప్రబోధం కాకుండా, వినే శ్రోతలకు అందులో ఒక గుణాత్మకమైన ఆకర్షణను కనుగొనే అనుభూతిగా మారాలి.

# 13. సత్యం యొక్క పిలుపు

ప్రవక్త పై సత్య సందేశ బాధ్యత మోపబడినప్పుడు ఆయన మక్కా వాసులను సఫా కొండపైకి చేర్చి ఈ విధంగా అన్నారు: ఓ ప్రజలారా! మీరు నిద్రిస్తున్నట్లుగానే మరణిస్తారు. మీరు మేల్కొన్న విధంగానే మళ్లీ లేపబడతారు. ఆ తర్వాత శాశ్వతమైన స్వర్గం లేదా శాశ్వతమైన నరకం ఉంటుంది... ఈ విషయాన్ని విన్న అబూ లహబ్, నువ్వు నాశనమవుగాక! ఈ మాట చెప్పేందుకేనా మమ్మల్ని ఇక్కడికి పిలిచింది, అన్నాడు.

ప్రవక్త మదీనా పరిపాలకునిగా మదీనాలో ప్రవేశించినప్పుడు, ఆ సమయంలో కూడా ఇలాంటి ప్రసంగాన్నే చేశారు. అప్పుడు కూడా ప్రవక్త వద్ద చెప్పేందుకు అతి ముఖ్యమైన విషయం ఏదైనా ఉంటే అది ఈ విషయం మాత్రమే: ఓ ప్రజలారా! ఒక ఖర్జూరపు ముక్కను ఇచ్చినైనా సరే, మీరు మిమ్మల్ని నరకాగ్ని శిక్ష నుండి కాపాడుకోండి.

ప్రవక్తల సందేశాన్ని పునరుద్ధరించడమే మన అసలు ధ్యేయం. ప్రజలు జీవన సమస్యల కోసం ధ్వజమెత్తుతారు, మేము మృత్యు సమస్యలపై ధ్వజమెత్తుతాం. ఈ మిషన్లో మాకు మద్దతివ్వగలవారు ఎవరైనా ఉన్నారా? ప్రజలకు యుద్ధం, అల్లకల్లోలపు అగ్నిజ్వాలలే కనబడుతున్నాయి. నరకం యొక్క మండుతున్న అగ్ని జ్వాలలు ఎవరికైనా కనిపిస్తున్నాయా? తద్వారా అతను మాకు చేయూత నందించి ప్రాపంచిక ప్రజలను నరకాగ్ని జ్వాలల నుండి కాపాడగలుగుతాడు..

ప్రజలకు నగరాల వైభవాలు కనిపిస్తున్నాయి. కానీ స్మశాన వాటికల వైరాగ్యాలను తలచుకునే వ్యక్తిత్వాల అన్వేషణలో మేము బయలుదేరాము. ఏ సంస్థలోనూ ప్రవేశం లభించలేదనే దౌర్భాగ్యం వెంటాడేటటువంటి మనుషులతో ఈ ప్రపంచం నిండి ఉంది. స్వర్గ ప్రవేశానికి అర్హులు కాకుండా పోతామేమోననే ఆందోళనకు గురయ్యేటటువంటి మనుషుల అవసరం ఉంది మాకు. ప్రజలు ప్రపంచ వినాశనం పై విలపిస్తున్నారు. పరలోక వినాశ భయంతో వెర్రి తలలు వేసే మనుషులను వెతుకుతున్నాం మేము.

దేవుని ఈ ప్రపంచంలో ప్రతిదీ జరుగుతోంది కానీ దేవుడు అన్నిటికన్నా ఎక్కువగా కోరుకునే ఆ కార్యం మాత్రం జరగడం లేదు. అదే రాబోయే భీకరమైన ఆ రోజు గురించి ప్రజలకు తెలియజేయడం... మనిషి ఈ పిలుపుకు స్పందించకపోతే రేపు ఇస్రాఫీలు బాకా అతన్ని పిలుపునిస్తుంది. కానీ మేలుకొనే సమయమైతే కాదది. వినాశనపు ప్రకటన వెలువడే సమయమే తప్ప అప్రమత్తం చేసే అలారమైతే కాదు.

# 14. మనిషి ఎంత నిర్లక్ష్య జీవి

ఏసు క్రీస్తు హిత బోధల్లో సందేశ దాత, సందేశ గ్రహీతకు సంబంధించిన ఓ ఉపమానం ఇలా ఉంది..

ఈ కాల ప్రజలను నేను దేనితో పోల్చను? వీధుల్లో కూర్చొని తమ స్నేహితులను పిలిచి, మేము మీ కోసం వీణను వాయించాము కానీ మీరు నృత్యం చేయలేదు. మేము సంతాప పాటలు పాడాము కానీ మీరు దుఃఖ సాగరంలో మునగ లేదు.. అనే మాటలు పలికే పిల్లల మాదిరిగా ఉన్నారు.

ఒక దాయీ దేవుని మహిమల సముద్రంలో ఈదుతాడు. ఆ విధంగా అతను ప్రకృతి సంగీత వాయిద్యం పై, భగవంతుని శాశ్వతమైన సుమధురమైన గీతాలను ఆలపిస్తాడు. దైవిక మహిమల దివ్యమైన మెరుపులు మెరిపించే గానామృతాన్ని విని మనిషి మైమరపించి పోతాడు. మరో వైపు శ్రావ్యమైన ఆ శృతి గానాలలో దేవుడు మనల్ని గమనిస్తున్నాడనీ, ఒక రోజు మన కర్మలకు అతని ముందు జవాబుదారులమనే హెచ్చరికలూ సున్నితమైన హృదయాలను ద్రవింప జేస్తాయి. సందేశకర్త దేవుని అందం ఔన్నత్యాలకు ప్రతీక అయి ఉంటాడు. కానీ మనిషి ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తాడంటే, అలాంటి వాటి ద్వారా ఏమాత్రం ప్రభావితమవ్వడు. సందేశ దాత మాట్లాడుతున్నప్పుడు దైవం అతనికి దగ్గరగా వస్తాడు. కానీ అప్పుడూ అతను దైవాన్ని గ్రహించడు. దేవుని స్తుతి గీతాలు పాడుతూ మానవుడు ఉప్పొంగిపోయే స్థితికీ లోను కాడు. దైవభీతితో అతని కళ్ళూ చెమ్మగిల్లవు. అతి సున్నితమైన సందేశాలను విన్నప్పటికీ, విషయాల లోతులోకి వెళ్లి, వాస్తవాన్ని గ్రహించి , హృదయం ద్రవించేటటువంటి వివేకం పొందినప్పటికీ అతను సజీవ శిలా విగ్రహం లానే ఉంటాడు.

దాయీ అస్తిత్వం సంగీతంలో ప్లే చేసే రికార్డు లాంటిది కాదు. అగ్నిపర్వతం కంటే కఠినమైన మానవ హృదయాలలో విప్లవ ధారలను సృష్టించేవాడతడు. దాయీ మాటలు అతని హృదయ కవాటాలను తెరుచుకుని బయటికి వస్తాయి. అతని రాతలు తన రక్తాన్ని సిరా చేసుకుని ఉబికి వచ్చే గాథలు. అతని పాటలు కేవలం పాటలు మాత్రమే కాదు మానవ ఆత్మను కదిలించే దైవిక ఉపద్రవపు తరంగాలు.

అలాంటి దివ్యమైన గీతాలు కూడా ఈ ప్రపంచంలో మనిషిని ప్రభావితం చేయకపోవడం బహుశా ఈ ప్రపంచంలోనే చిత్రమైన విషయం కాబోలు. సత్య సందేశ దాత తన పూర్తి అస్తిత్వంతో అతని ముందు "బహిరంగ హెచ్చరిక" గా మారుతాడు. అయినప్పటికీ అతను గుడ్డివానిగా చెవిటి వాని మాదిరిగానే వ్యవహరిస్తాడు. మనిషి ముందు స్వర్గపు ద్వారాలు తెరువబడినప్పటికీ అతను ఆనంద పారవశ్యానికి లోను కాడు. జ్వలించే నరకపు చిత్రాన్ని అతని ముందు ఉంచబడినప్పటికీ కనీసం అతనికి ఏడుపైనా లంకించదు. అతని ముందు దైవం స్వయంగా వచ్చి నిలబడినా అతను సాష్టాంగ పడడు. మనిషి కన్నా మృదువైన సృష్టిని దేవుడు మరొకదాన్ని సృష్టించలేదు. తన ఉదాసీనతను నిరూపించుకోవడంలో ఈ ప్రపంచంలో మనిషికి మించిన మరొక సృష్టి లేదంటే అతిశయోక్తి కాదు.

ఒక వ్యక్తి తన చుట్టూ ఉన్న దేవుని సంకేతాలపై మనసు పెడితే, ఈ విశ్వం అతనికి, భగవంతుని వైభవం యొక్క అభివ్యక్తి అవుతుంది. వాటిని గమనించడం ద్వారా అతను తన ప్రభువును కనుగొంటాడు. భూలోక నివాసంలో నివసిస్తున్నప్పుడు, అతను ఘనుడైే భగవంతుడిని తప్ప మరేమీ కానలేడు, ఆ పరాత్పరుడిని అనుభూతి చెందుతాడు. ప్రతిదీ దేవుని నుండి వచ్చిందని అతను అంగీకరిస్తాడు. ఈ లోకంలో తను శక్తిహీనుడనీ గ్రహించి సహాయం మరియు రక్షణ కోసం దేవుని వైపు చూస్తాడు.

ఈ ప్రపంచంలోని సౌందర్యం అతనికి భగవంతుని సౌందర్యాన్ని గుర్తుచేస్తుంది. ఈ చరాచర సృష్టితాల ఘనత వాటి సృష్టికర్త ఘనతకు అతను ప్రభావితం అయ్యేలా చేస్తుంది. అతడు దేవుని మహిమలో ఎంతగా లీనమై ఉంటాడంటే, అతడు ప్రభువును స్తుతిస్తూ తన సమయాన్ని గడపడం తప్ప మరేమీ ఇష్టపడడు.

CPS International
centre for peace & spirituality
www.cpsglobal.org
info@cpsglobal.org

Goodword
www.goodwordbooks.com
info@goodwordbooks.com

ISBN 93-91481-05-1
9789391481056